studybizz.com

# FEBRUARY-MARCH - APRIL

# 2020

# CURRENT AFFAIRS

3 Months

కరెంట్ అఫైర్స్

# విషయ సూచిక


| | |
|---|---|
| 1. ఎకానమీ | 1 |
| 2. ప్రభుత్వ పథకాలు | 13 |
| 3. వార్తల్లో వ్యక్తులు | 30 |
| 4. అవార్డులు | 39 |
| 5. డిఫెన్స్ | 49 |
| 6. ఎన్నికలు & రాజకీయాలు | 53 |
| 7. విదేశీ సంబంధాలు | 54 |
| 8. పర్యావరణం | 61 |
| 9. తీర్పులు | 70 |
| 10. సైన్స్ & టెక్నాలజీ | 77 |
| 11. క్రీడాంశాలు | 86 |
| 12. జనరల్ కరెంట్ అఫైర్స్ | 89 |

## 6.7% తగ్గిన బంగారం దిగుమతులు

★ఈ ఆర్థిక సంవత్సరం తొలి 3 త్రైమాసికాల కాలంలో బంగారం దిగుమతులు 6.77 శాతం తగ్గాయి.

★గత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్–డిసెంబర్ కాలానికి 2,473 కోట్ల డాలర్లుగా ఉన్న బంగారం దిగుమతులు ఈ ఆర్థిక సంవత్సరం ఇదే కాలానికి 2,300 కోట్ల డాలర్లకు తగ్గాయి.



★వాణిజ్య లోటు -- వాణిజ్య లోటు 14,823 కోట్ల డాలర్ల నుంచి 11,800 కోట్ల డాలర్లకు తగ్గింది.

★కరంట్ అకౌంట్ లోటు --2018 , జూలై–సెప్టెంబర్ కాలానికి 2.9 శాతంగా ఉన్న కరంట్ అకౌంట్ లోటు(క్యాడ్) గత ఏడాది ఇదే కాలానికి 0.9%కి తగ్గింది.

★క్యాడ్ 1,900 కోట్ల డాలర్ల నుంచి 630 కోట్ల డాలర్లకు చేరింది.

★2019 జూలై నుండి బంగారం దిగుమతులు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి.

★ప్రపంచంలో బంగారం ఎక్కువ దిగుమతి చేసుకునే దేశాల్లో భారతదేశం మొదటి స్థానంలో ఉంది. వార్షికంగా దిగుమతులు 800–900 టన్నుల వరకు దిగుమతి చేసుకుంటాం.

★బంగారం దిగుమతులు తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని 10% నుంచి 12.5 శాతానికి పెంచింది.

★బంగారం దిగుమతి సుంకం పెంచడం వల్ల బంగారం నగల తయారీ కేంద్రాలను వేరే దేశాలకు వ్యాపారులు మారుస్తున్నారు.జెమ్స్ అండ్ జువెలరీ ఎక్స్ పోర్ట్స్ కౌన్సిల్ (జీజేఈపీసీ) దిగుమతి సుంకాన్ని 4 శాతానికి తగ్గించాలని కంపెనీలు డిమాండ్ చేస్తున్నాయి.

★గత ఆర్థిక సంవత్సరం జెమ్స్ అండ్ జువెలరీ ఎగుమతులు 6.4 శాతం తగ్గి ఎగుమతుల విలువ 2,790 కోట్ల డాలర్లకు పతనం అయ్యింది.

★ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్–నవంబరులో దేశంలోకి 20.57 బిలియన్ డాలర్ల (సుమారు రూ.1.45 లక్షల కోట్ల) విలువైన బంగారం దిగుమతి అయ్యింది.

★2018–19 ఇదే కాలం నాటి 22.16 బి.డా. (సుమారు రూ.1.57 లక్షల కోట్ల) దిగుమతులతో పోలిస్తే, ఈసారి 7 శాతం తగ్గింది.

2019 జులై–ఆగస్టు–సెప్టెంబరులలో పసిడి దిగుమతులు ఏడాది క్రితంతో పోలిస్తే తగ్గాయి.

★ అక్టోబరులో 5 శాతం పెరిగి 1.84 బి.డా.కు, నవంబరులో 6.6 శాతం అధికంగా 2.94 బి.డా.కు చేరాయి.

★ఆభరణాల తయారీ కోసం అధికంగా పసిడిని మనదేశం దిగుమతి చేసుకుంటోంది. ఏడాదికి 800–900 టన్నుల బంగారం దేశంలోకి దిగుమతి అవుతోంది.

★ఏప్రిల్–నవంబర్ మధ్యకాలంలో ఆభరణాల ఎగుమతులు 1.5 శాతం తగ్గి 20.5 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి.

## రికార్డు స్థాయిలో విదేశీ కరెన్సీ నిల్వలు

★ఫారిన్ ఎక్స్చేంజ్ నిల్వలు గరిష్ట స్థాయికి చేరాయి.భారత్ విదేశీ కరెన్సీ నిల్వలు 462.15 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.

★గత నాలుగు నుండి ఐదు నెలలుగా ఫారిన్ ఎక్స్చేంజ్ నిల్వలు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. 943 మిలియన్ డాలర్లు పెరిగి గరిష్ట స్థాయికి చేరాయి.



★విదేశీ మారక నిల్వలు పెరగడానికి గల కారణాలు--

విదేశీ ప్రత్యేక్ష పెట్టుబడిదారులు భారత్‌లో పెట్టుబడులు ఎక్కువగా పట్టడం

స్థిరంగా ఉన్న చమురు ధరలు

జనవరి నెలలోనే ఫారిన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్ట్‌మెంట్ల(ఎఫ్‌పీఐ) రూపంలో 234 మిలియన్ డాలర్లు భారత్‌కు వచ్చాయి.

ఆర్‌బీఐ లెక్కల ప్రకారం,2019లో ఎఫ్‌పీఐ రూపంలో మొత్తం 19.4 బిలయన్ డాలర్లు భారత్‌కు వచ్చాయి.

## తగ్గనున్న ప్రత్యక్ష పన్నుల వసూళ్లు

★కేంద్ర ప్రభుత్వం అంచనా --2019-20 ఆర్థిక సంవత్సరానికి ప్రత్యక్ష పన్నుల ద్వారా రూ.13.5 లక్షల కోట్ల వసూలు కావచ్చని అంచనా వేసింది.




★ప్రభుత్వ లక్ష్యం -- 2018-19లో నమోదైన రూ.11.5 లక్షల కోట్ల వసూళ్లతో పోలిస్తే 17 శాతం అధికంగా రాబట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.(రూ.13.5 లక్షల కోట్లు)

★ప్రస్తుత పరిస్థితి- గత ఆర్థిక సంవత్సరం కంటే 10 శాతం వరకు తగ్గే అవకాశం ఉంది.ఈసారి వసూళ్లు రూ.10 లక్షల కోట్లకు పరిమితమయ్యే అవకాశం ఉంది.




★ బడ్జెట్ అంచనాలతో పోలిస్తే రూ.3 లక్షల కోట్లకు పైగా తగ్గవచ్చు.

★గడిచిన 20కి పైగా సంవత్సరాల్లో ప్రత్యక్ష పన్నుల వసూళ్లు అంతకు ముందు సంవత్సరం కంటే ఎప్పుడూ తక్కువగా వసూలు కాలేదు.

★జనవరి 23 వరకు ప్రత్యక్ష పన్నుల ద్వారా కేంద్రానికి సమకూరిన ఆదాయం రూ.7.3 లక్షల కోట్లు.

★ఆర్థిక మందగమనం వల్ల ప్రత్యక్ష పన్నుల వసూలు తగ్గుతున్నాయి.

## ఒకే వాహన రోడ్డు పన్ను

★వాహనం కొనేటప్పుడు రోడ్డు పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

★ రోడ్డు పన్ను అంశం రాష్ట్రాల జాబితా కిందకు వస్తుంది. ఈ పన్ను ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉంటుంది.




★కర్ణాటకలో అతి ఎక్కువగా 13 నుంచి 18 శాతం వరకు ఉంది.

★త్రిపురలో అత్యల్పంగా రూ.410 నుంచి రూ.825 దాకా ఉంటుంది.

★వేరు వేరు వాహన పన్నుల వల్ల కలిగే నష్టం –

తక్కువ పన్ను ఉన్న రాష్ట్రాల్లో వాహనాలను ఎక్కువగా కొంటుంటారు.

ఎక్కువ పన్ను ఉన్న రాష్ట్రాల్లో వాహనాల అమ్మకాలపై ప్రభావం చూపుతుంది.




వాహన సంస్థకు నష్టం కలుగుతుంది.

కేంద్రం తీసుకుంటున్న చర్యలు --

అన్ని రాష్ట్రాల్లో ఒకే పన్ను విధానం తెచ్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది.

2018లో నియమించిన మంత్రుల కమిటీ 'ఒకదేశం-ఒకే రోడ్డు పన్ను' విధానం కింద విధించాల్సిన పన్నులకు సంబంధించి కొన్ని ప్రతిపాదనలు చేసింది.

మంత్రుల కమిటీ వాహనం ఖరీదు రూ.10 లక్షలలోపు ఉంటే 8 శాతం పన్ను, రూ.10-20 లక్షల మధ్య ఉంటే 10 శాతం పన్ను, రూ.20 లక్షలకు మించిన వాహనాలపై 12ు పన్ను విధించాలని సిఫారసు చేసింది.

## పాన్ కార్డ్ వివరాలు ఇవ్వకపోతే 20% టీడీఎస్

★ఆదాయపు పన్ను చట్టం ప్రకారం ఉద్యోగులు తమ పాన్ కార్డు వివరాలను యాజమాన్యాలకు అందజేయాలి.

★ ఒక వేళ ఇవ్వకపోతే 20 శాతం మొత్తం కానీ, చట్టంలో వర్తించే రేటు ప్రకారం గానీ ఏది ఎక్కువ అయితే అంత మొత్తాన్ని పన్ను రూపంలో వారి వద్ద నుంచి వసూలు చేయాలి.

★ సాధారణంగా 20 శాతం శ్లాబు కంటే తక్కువలోకి వచ్చే ఉద్యోగులు పాన్, లేదా ఆధార్ నంబర్ ఇవ్వకపోతే వారికి జీతంలో 20 శాతం పన్ను కోత విధిస్తారు.



★20 శాతం శ్లాబు దాటితే ఎంత అయితే అంత కోత విధించడంతో పాటు 4 శాతం హెల్త్, ఎడ్యుకేషన్ సెస్ కూడా వసూలు చేస్తారు.

★పాన్‌కార్డు గానీ, ఆధార్ కార్డుగానీ ఇవ్వని ఉద్యోగులకు 20 శాతం వరకు లేదా అత్యధిక రేటుతో పన్ను మొత్తాన్ని జీతాలు ఇచ్చే సమయంలో టీడీఎస్ (మూలం వద్ద పన్ను కోత) చేయాలని ఆదాయపు పన్ను శాఖ అన్ని సంస్థల యాజమాన్యాలకు మరోసారి వెల్లడించింది.

★ఉద్యోగి యొక్క ఆదాయం 2.5 లక్షల పన్ను పరిధిలోకి వచ్చినట్లయితే, టిడిఎస్ అవసరం లేదు.

★చలాన్లు, టిడిఎస్–సర్టిఫికెట్లు, స్టేట్‌మెంట్లు, జారీ చేసిన ఇతర పత్రాలలో యజమానులు పన్ను మినహాయింపు సేకరణ ఖాతా సంఖ్య (టిఏఎన్) ను పొందాలి. విఫలమైతే రూ.10,000 జరిమానా విధిస్తారు.

## రాష్ట్రాలకు తగ్గనున్న నిధుల బదలాయింపు

★15వ ఆర్థిక సంఘం తయారు చేయనున్న నివేదికలోని అంశాలు ––

★ఆర్థిక సంఘం నివేదిక ప్రకారం,రాష్ట్రాలకు ఇచ్చే నిధుల్లో భారీగా కోత విధించనుంది.

★ప్రస్తుతం ఉన్న 42 శాతం నిధుల బదలాయింపును తగ్గిస్తూ సిఫారసులు చేయనుంది.

★ ప్రత్యక్ష కేటాయింపులు తగ్గించి వివిధ రూపాల్లో రాష్ట్రాలకు అందించే గ్రాంట్లను పెంచే అవకాశం.

★ఎన్ కె సింగ్ నేతృత్వం వహించిన ఆర్థిక సంఘం తన నివేదికను గత ఏడాది డిసెంబర్ లోనే రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ కు అందించింది.




★పథకాలకు నిధులను తగ్గించి రెవిన్యూ లోటు, విపత్తునిధి మున్సిపల్, పంచాయితీలు ఇతర స్థానిక సంస్థలకు ఇచ్చే గ్రాంట్ లను పెంచింది.

★ రాష్ట్రాల పని తీరు ఆధారంగా ప్రోత్సాహకాలను కూడా ఇవ్వాలని సిఫారసు చేసే అవకాశం.

★ గ్రామీణ, సామాజిక రంగాలతో పాటు మౌలిక సదుపాయాల కల్పనలో ఉత్తమ విధానాలు అమలు చేసే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు ఇచ్చే అవకాశముంది.

★14వ ఆర్థిక సంఘం చేసిన సిఫార్సులకు భిన్నంగా 15వ ఆర్థిక సంఘం సిఫార్సులు ఉండే అవకాశం ఉంది.

★గతంలో ఉన్న 32 శాతం నిధుల కేటాయింపును 14 వ ఆర్థిక సంఘం 42 శాతానికి పెంచి గ్రాంట్లను తగ్గించింది.

★నిధుల్లో తగ్గుదల వల్ల అనేక రాష్ట్రాలు చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఇబ్బంది కలుగుతుంది.

★ కేంద్ర ఖజానాపై భారం తగ్గుతున్నప్పటికీ రాష్ట్రాలకు భారం పెరుగుతుంది.

★2020–2021 వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టబోతున్న సమయంలో ప్రస్తుతం ద్రవ్యలోటు జిడిపిలో 3.6 ఉంది.అంచనా 3.3 శాతం కంటే ఇది ఎక్కువ.

★ రెవిన్యూ కూడా భారీగా తగ్గి, ఆదాయం, వ్యయం మధ్య వ్యత్యాసం 114 శాతానికి పెరిగి పోయింది.

## 3.3 శాతం ప్రపంచ వృద్ధిరేటు

★అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) అంతర్జాతీయ వృద్ధి రేటు అంచనాలను తగ్గిస్తూ వస్తోంది.

★ఐఎంఎఫ్ వార్షిక నివేదికలోని అంశాలు ––

2019లో 2.9 శాతం వున్న ప్రపంచ ఆర్థికాభివృద్ధి 2020లో 3.3 శాతానికి, 2021లో 3.4 శాతం వుంటుందని అంచనా వేయగా, ఈ అంచనాలో 0.1 శాతం మేర తగ్గించింది.

ముఖ్యమైన కారణాలుగా,వాణిజ్య విధానాల అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, వర్ధమాన ఆర్థిక వ్యవస్థల మార్కెట్లలో వ్యక్తిగత వత్తిడిలను పేర్కొంది.




2019 ద్వితీయార్థం నుండి వస్తువుల తయారీ, వాణిజ్య రంగాలలో కొనసాగుతున్న అనిశ్చితి ఆధారంగా అంచనాలను తగ్గించింది.

★ఆర్థికాభివృద్ధికి సవాళ్ళు --పెరుగుతున్న సామాజిక అశాంతి, కరీబియన్ దేశాలలో హరికేన్‌లు, ఆస్ట్రేలియాలో కార్చిచ్చులు, తూర్పు ఆఫ్రికాలో వరదలు, దక్షిణాఫ్రికాలో కరువు ఇటీవల సవాళ్ళుగా ఎదురయ్యాయి.

## ప్రతి నలుగురిలో ఒక నిరుద్యోగి

★భారత్‌లోనూ నిరుద్యోగిత రేటు పెరుగుతూ వస్తోంది.2019-20 ఆర్థిక సంవత్సరంలోని మూడో త్రైమాసికానికి (సెప్టెంబర్- డిసెంబర్) గానూ ఇది 7.5 శాతంగా నమోదైంది.

★2016 నవంబర్ నెల తర్వాత నిరుద్యోగ రేటు క్రమంగా పెరుగుతూ వస్తోంది.



★సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) నివేదికలోని అంశాలు - 2017 మే-ఆగస్టులో ఇది 3.8 శాతం వద్ద నమోదుకాగా అప్పటి నుండి క్రమంగా పెరుగుతూ వస్తోంది.

దేశంలోని 1.74 లక్షల గృహాల నుండి సమాచారం సేకరించారు.

దేశంలో ప్రతి నలుగురిలో ఒకరికి నిరుద్యోగులుగా ఉన్నారు.

చదువుకున్న యువతలో ఇది ఎక్కువగా ఉంది. గ్రామీణ భారతంలో నిరుద్యోగిత రేటు 6.8 శాతం ఉండగా.. పట్టణాల్లో ఇది 9 శాతంగా నమోదైంది.

20-24 ఏళ్ల వయస్సు ఉన్నవారిలో నిరుద్యోగ రేటు 37 శాతం నమోదైంది.వీరిలో గ్రాడ్యుయేట్లే 60 శాతానికి పైగా ఉన్నారు.

2019లో పట్టణ యువతలో నిరుద్యోగిత రేటు 63.4 శాతం గత మూడు సంవత్సరాలలో ఇది అత్యధికం. 20-29 ఏండ్ల మధ్య ఉండి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినవారిలో నిరుద్యోగిత రేటు 42.8 శాతంగా ఉంది.

నిరుద్యోగం పై అంతర్జాతీయ కార్మిక సంస్థ నివేదిక - ముఖ్యమైన అంశాలు

'వరల్డ్ ఎంప్లాయిమెంట్ అండ్ సోషల్ అవుట్‌లుక్' నివేదిక

2019 వరకు ప్రపంచవ్యాప్తంగా 18.8 కోట్ల మంది నిరుద్యోగులు రిజిష్టర్ అయి ఉన్నారు.

2020 మరో రెండు కోట్ల వీరందరూ కలిసి 47.3 కోట్ల మంది.

ప్రపంచ కార్మిక శక్తిలో 13 శాతం మంది ఉన్నారు.

ప్రపంచవ్యాప్తంగా నిరుద్యోగిత రేటు గత దశాబ్దం నుంచి తగ్గడం లేదు.

గతేడాది అది 5.4 శాతం నమోదైంది. 47 కోట్ల మందిలో సుమారు 26.7 కోట్ల మంది నిరుద్యోగులు 15-24 ఏళ్ల మధ్య వయసు ఉన్నవారు.వీరు నిరుద్యోగులే గాక ఎలాంటి ఉపాధి శిక్షణా కోర్సులలోగానీ, వృత్తి విద్యా కోర్సులలో గాని శిక్షణ పొందడం లేదు.

ప్రపంచ కార్మిక శక్తిలో 60 శాతానికి పైగా మంది అసంఘితరంగ ఆర్థిక వ్యవస్థలోనే పనిచేస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 63 కోట్ల మంది తీవ్ర పేదరికంలో ఉన్నారు. వీరి కనీస ఆదాయం రోజుకు రూ. 210 (3 యూఎస్ డాలర్లు) కూడా ఉండటం లేదు.

2004-2017 మధ్య కాలంలో వేతనాలు, ఇతర శ్రమ ఖర్చుల నిమిత్తం చెల్లించే జాతీయాదాయం వాటా కూడా 54 శాతం నుంచి 51 శాతానికి తగ్గింది.

ప్రజల మధ్య ఉన్న ఆదాయ అసమానతలు పెరుగుతున్నాయి.

## భారత వృద్ధిరేటు 4.8శాతం-ఐఎంఎఫ్

★అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) మరోసారి భారత వృద్ధిరేటు అంచనాను తగ్గించింది.

★ఐఎంఎఫ్ ప్రకారం,2020లో భారత వృద్ధిరేటు 4.8శాతంగా ఉంటుంది.

★కారణాలు -

నాన్ బ్యాంకింగ్ ఫైనాన్సియల్ సెక్టార్,

బలహీన గ్రామీణ ఆదాయం పెరుగుదల వృద్ధిరేటు తగ్గించడానికి గల కారణాలు

★వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్(డబ్ల్యూఈఎఫ్) వార్షిక సమావేశం జరుగనున్న నేపథ్యంలో అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థపై ఈ సంస్థ తాజా నివేదికలను వెల్లడించింది.

★నివేదికలోని అంశాలు




2022 ఆర్థిక సంవత్సరం నాటికి భారత వృద్ధిరేటు 6.5 శాతానికి చేరుకుంటుంది.

నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సెక్టార్, క్రెడిట్ గ్రోత్ క్షీణత కారణంగా భారత వృద్ధిరేటు అంచనాల తగ్గుదలకు కారణాలు భారత దేశీయ డిమాండ్ అనుకున్నదానికంటే వేగంగా పడిపోతుంది

అంతర్జాతీయ వృద్ధిరేటును కూడా ఐఎంఎఫ్ తగ్గించింది.

2019లో అంచనా వృద్ధిరేటు 2.9శాతానికి, 2020కి 3.3శాతానికి, 2021 ఆర్థిక సంవత్సరానికి 3.4శాతానికి తగ్గించింది.




వచ్చే రెండేళ్లు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రతికూలంగా ఉన్నప్పటికీ భారత్ లాంటి దేశాలు వృద్ధిరేటును సల్పంగా పెంచుకునే అవకాశం.

ఎమర్జింగ్ మార్కెట్, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు 2019లో 3.7శాతం ఉంటే, 2020 నాటికి 4.4శాతంగా, 2021లో 4.6శాతానికి పెరుగుదల నమోదు చేస్తాయి.0.2శాతం పెరుగుదులను నమోదు చేస్తాయి.

అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు కూడా వృద్ధిరేటు అంచనాలు మందగమనంలోనే ఉన్నాయి. 2019లో వృద్ధి 1.7శాతం ఉండగా.. ఇది 2020, 2021 నాటికి 1.6శాతానికి పడిపోయే అవకాశం ఉంది.

★ఐఎంఎఫ్ చీఫ్ ఎకనామిస్ట్ గీతా గోపినాత్

## జీడీపీ వృద్ధి 5.7శాతం – ఐక్యరాజ్యసమితి

★ ఐక్యరాజ్యసమితి భారత జీడీపీ గణాంకాల్ని తగ్గించింది. 2019–20లో జీడీపీ వృద్ధి 5.7శాతం నమోదుకావొచ్చని తాజాగా అంచనావేసింది.

★ఇంతకుముందు ఆర్‌బీఐ, ఎస్ బీఐ, ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు, మూడీస్, నోమురా (రేటింగ్ సంస్థలు)...భారత జీడీపీ వృద్ధి తగ్గుతుం దని అంచనావేశాయి.




★ప్రస్తుత ఆర్థిక సంవత్సరం, వచ్చే ఏడాదికి సంబంధించి వివిధ దేశాల వృద్ధి అంచనాలను తెలియజే స్తూ ఐరాస నివేదిక (ప్రపంచ ఆర్థిక పరిస్థితి అవకాశాలు– 2020)ను విడుదలచేసింది.

★ చైనా 2019లో 6.1శాతం జీడీపీ వృద్ధి సాధించవచ్చునని ఐరాస అంచనావేసింది.

★కూరగాయల ధరలు 60.5శాతం, పప్పు దినుసుల ధరలు 15.44శాతం పెరిగాయి.




★ డిసెంబరు 2019లో రిటైల్ ద్రవ్యోల్బణం (టోకు ధరల ఆధారిత) 7.35శాతానికి పెరిగింది.

★జులై 2014 తర్వాత అత్యధికస్థాయిలో రిటైల్ ద్రవ్యోల్బణం నమోదైంది.

★సీఎంఐఈ తాజా గణాంకాల ప్రకారం, 13 జనవరి 2020నాటికి నిరుద్యోగం 7.6శాతానికి (45ఏండ్ల గరిష్టం) పెరిగింది.

★దేశ జీడీపీలో 7శాతం వాటా, తయారీరంగంలో 49శాతం వాటా కలిగివున్న వాహనరంగం అనేక కొత్త సవాళ్లను ఎదుర్కొంటున్నది.

★గత రెండు సంవత్సరాలుగా వాహన అమ్మకాలు క్షీణించాయి. అమ్మకాలు 19ఏండ్ల కనిష్టానికి పడిపోయాయి.

★ఐఐపీ సెప్టెంబరులో 4.3శాతం, అక్టోబరులో 3.8శాతం నమోదైంది. గణాంకాలు 8ఏండ్ల కనిష్టానికి చేరుకున్నాయి.

## డిసెంబర్‌లో భారీగా పెరిగిన ద్రవ్యోల్బణం

★2019 డిసెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ 7.35 శాతానికి పెరిగింది.

★ముఖ్యంగా కూరగాయలు, ఉల్లి ధరలు పెరగడంతో రిటైల్ ధరలు పెరిగాయి.




★ జాతీయ గణంకాల కార్యాలయం (ఎన్ఎస్ఓ) వెల్లడించిన రిపోర్టు ప్రకారం,డిసెంబర్ నెలలో కూరగాయల ధరలు భారీగా 60.5 శాతం పెరిగాయి.

★ ఇంతక్రితం రిటైల్ ద్రవ్యోల్బణం 2014 జులైలో గరిష్టంగా 7.39 శాతంగా చోటు చేసుకుంది.

★ ఆ తర్వాత ఇంత భారీ స్థాయిలో పెరగడం ఇదే తొలిసారి.

★2018 ఇదే డిసెంబర్ మాసంలో వినియోగదారుల ద్రవ్యోల్బణం సూచీ (సిపిఐ) 2.11 శాతంగా నమోదయ్యింది. క్రితం డిసెంబర్‌లో స్థూలంగా అహారోత్పత్తులు 14.2 శాతం ప్రియమయ్యాయి.




★ఏడాది ఇదే నెలలో ఈ ద్రవ్యోల్బణం సూచీ –2.65 శాతంగా నమోదయ్యింది.

★2019 నవంబర్ నెలలో అహారోత్పత్తుల ద్రవ్యోల్బణం 10.01 శాతంగా ఉంది. 2019 డిసెంబర్‌లో పప్పులు 15.44 శాతం, మాంసం, చేపలు 10 శాతం చొప్పున పెరిగాయి.

★ రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ద్రవ్యోల్బణ సూచీని 4 శాతానికి పరిమితం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

★. ఈ పరిణామం వచ్చే ఫిబ్రవరిలో ఆర్‌బిఐ నిర్వహించనున్న ద్రవ్య పరపతి విధాన సమీక్షలో వడ్డీ రేట్ల పెంపునకు వీలు లేకుండా చేయనుంది.ద్రవ్యోల్బణ కట్టడికి గాను వడ్డీ రేట్లను తగ్గించాల్సిన పరిస్థితి నెలకొంది.

## జనవరి 3వ తేదీ నాటికి 461.16 బి.డాలర్ల విదేశీ మారక నిల్వలు

★దేశ విదేశీ మారకపు (ఫారెక్స్) నిల్వలు జనవరి నెల 3తో ముగిసిన వారానికి 3.69 బిలియన్ డాలర్లు పెరిగి, జీవన కాల గరిష్ఠ స్థాయి అయిన 461.16 బి.డాలర్లకు పెరిగాయి.★సమీక్షా వారంలో, విదేశీ కరెన్సీ ఆస్తులు 3.01 బి.డాలర్లు పెరిగి, 427.95 బి.డాలర్లకు చేరాయి. పసిడి నిల్వలు 666 మిలియన్ డాలర్లు పెరిగి 28.06 బి.డాలర్లకు చేరాయి.



★ఐఎంఎఫ్ వద్ద మన దేశ ప్రత్యేక ఉపసంహరణ హక్కులు 7 మి.డాలర్లు పెరిగి 1.45 బి.డాలర్లకు, దేశ నిల్వల స్థితి 3 మి.డాలర్లు పెరిగి 3.70 బి.డాలర్లకు చేరాయి.

## నవంబర్ లో 1.8 శాతం అభివృద్ధి సాధించిన ఐఐపీ

★భారత్ పారిశ్రామిక రంగం నవంబర్‌లో మూడు నెలల తర్వాత క్షీణత నుంచి వృద్ధి బాటలోకి వచ్చింది.

★పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ) 1.8 శాతం వృద్ధిరేటును నమోదుచేసుకుంది.

★ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్‌లలో భారత్ పారిశ్రామిక రంగంలో అసలు వృద్ధినమోదుకాకపోగా, క్షీణ రేటు నెలకొంది.




★ మొత్తం సూచీలో మెజారిటీ వాటా ఉన్న తయారీ రంగం కూడా క్షీణతలో నుంచి బయటపడ్డం మొత్తం గణాంకాలకు కొంత సానుకూలమైంది.

★జాతీయ గణాంకాల కార్యాలయం విడుదల చేసిన గణాంకాల్లో ముఖ్యాంశాలు––

2018 నవంబర్‌లో పారిశ్రామిక రంగం ఉత్పత్తి వృద్ధి రేటు కేవలం 0.2 శాతం.

సూచీలో దాదాపు 77 శాతం వెయిటేజ్ ఉన్న తయారీ రంగం 2.7 శాతం వృద్ధి రేటును నమోదుచేసుకుంది. 2018 ఇదే నెలలో ఈ విభాగం అసలు వృద్ధిలేకపోగా –0.7 శాతం పడింది. నవంబర్ తయారీ రంగంలోని మొత్తం 23 పారిశ్రామిక గ్రూపుల్లో 13 సానుకూల ఫలితాలనే ఇచ్చాయి.

విద్యుత్ రంగం విషయానికి వస్తే పరిస్థితి నిరాశాజనకంగా ఉంది. 2018 నవంబర్‌లో కనీసం 5.1 శాతం వృద్ధి

నమోదయితే, 2019 ఇదే నెలలో అసలు వృద్ధిలేకపోగా –5 శాతం క్షీణత నమోదయ్యింది.

మైనింగ్ విషయంలో క్షీణ రేటు 1.7 శాతంగా ఉంది. అయితే ఈ రేటు 2018 నవంబర్‌లో పోల్చితే (–2.7 శాతం) తక్కువగా ఉంది.




భారీ యంత్రపరికరాలు, పెట్టుబడులను సూచించే క్యాపిటల్ గూడ్స్ విభాగంలో –8.6 శాతం క్షీణత నమోదుకావడం జరిగింది.

ఎఫ్ఎంసీజీ (కన్జూమర్ నాన్–డ్యూరబుల్ సెగ్మెట్) వస్తువుల విభాగంలో 2 శాతం స్వల్ప వృద్ధి (2018 నవంబర్‌లో –0.3 శాతం) నమోదయ్యింది. అయితే రిఫ్రిజిరేటర్లు, ఏసీల వంటి కన్జూమర్ డ్యూరబుల్స్ విభాగంలో మాత్రం వృద్ధి నమోదుకాలేదు.

★ఆర్థిక సంవత్సరం ప్రారంభం ఏప్రిల్ నుంచి నవంబర్ వరకూ చూస్తే, వృద్ధి రేటు కేవలం 0.6 శాతంగా నమోదయ్యింది. 2018 ఇదే కాలంలో ఈ రేటు 5 శాతంగా ఉంది.

## భారత వృద్ధి రేటు 5 శాతం – ప్రపంచ బ్యాంకు

★2019–20 ఆర్థిక సంవత్సరానికి గాను భారత వృద్ధి రేటును 5 శాతంగా ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది.




★అయితే మరుసటి ఏడాది మాత్రం (2020–21) 5.8 శాతానికి పెరిగే అవకాశం ఉన్నట్లు పేర్కొంది.

★ వివిధ రేటింగ్ ఏజెన్సీలు భారత వృద్ధి రేటు తగ్గిస్తూ వస్తుండగా ప్రపంచ బ్యాంకు కూడా 5 శాతానికి పరిమితం చేసింది.

★గతంలో భారత వృద్ధి రేటును ప్రపంచబ్యాంకు ఆరు శాతంగా అంచనా వేసింది.

★కారణాలు –

రుణాల జారీ మందగించడం

ప్రయివేటు వినిమయం పడిపోవడం

ప్రాంతీయ సమస్యలు

★బంగ్లాదేశ్‌లో వృద్ధిరేటు 7 శాతానికి పైగా ఉంటుందని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది.

★పాకిస్తాన్‌లో వృద్ధిరేటు 3 శాతానికి పరిమితమయ్యే అవకాశం ఉంది.




★ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు 2.5 శాతంగా అంచనా వేసింది.

★అమెరికా వృద్ధి రేటు 1.8 శాతం తగ్గే అవకాశం ఉందని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది.ముఖ్యమైన కారణాలు టారిఫ్ రెట్లు, అస్థిరత.

## మలేషియా శుద్ధి చేసిన పామాయిల్ పై ఆంక్షలు

★కాశ్మీర్, పౌరసత్వ చట్టం విషయంలో మలేసియా పాలకులు ప్రధాని మోదీని విమర్శించడంతో... దానికి ప్రతిచర్యగా కేంద్ర ప్రభుత్వం మలేసియా నుంచీ పామ్ ఆయిల్, పామోలిన్ దిగుమతులపై ఆంక్షలు విధించింది.



★ ఇదివరకు స్వేచ్ఛగా దిగుమతి చేసుకునే అవకాశం ఉండేది. ఇప్పుడు కొన్ని పరిమితులకు లోబడి మాత్రమే దిగుమతి చేసుకునే అవకాశం ఉంది.

★ ఈ ఆంక్షల కారణంగా... ఇప్పుడు శుద్ధి చేసిన పామాయిల్‌ను మలేసియా నుంచీ దిగుమతి చేసుకోలేం. కేవలం క్రూడ్ పామాయిల్ మాత్రమే దిగుమతి చేసుకోగలం.

★విదేశీ వాణిజ్య డైరెక్టరేట్ జనరల్ (డీజీఎఫ్‌టీ) ––శుద్ధి చేసిన బ్లీచ్డ్ డియోడరైజ్డ్ పామాయిల్, శుద్ధి చేసిన బ్లీచ్డ్ డియోడరైజ్డ్ పామోలిన్ దిగుమతుల విధానాన్ని 'ఉచితం నుంచి పరిమితం' చేసింది.

★ఈ కమొడిటీని పరిమిత జాబితాలో చేర్చడంతో దిగుమతిదారు రవాణా కోసం తప్పనిసరిగా లైసెన్సు లేదా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.

★కూరగాయల ద్వారా తయారయ్యే ఆయిల్‌ను (వెజిటబుల్ ఆయిల్స్) ప్రపంచంలోనే అత్యధికంగా ఏడాదికి 15 మిలియన్ టన్నులను భారత్ దిగుమతి చేసుకొంటోంది.ఇందులో 9

మి.టన్నులు పామాయిల్ కాగా, మిగతా 6 మి.టన్నులు సోయాబీన్, పొద్దుతిరుగుడు ఆయిల్ ఉంటుంది.

★ మలేషియా, ఇండోనేషియా మనకు పామాయిల్‌ను సరఫరా చేస్తున్న దేశాలు.




★భారత్ ఎక్కువగా పామాయిల్, పామోలిన్‌ను మలేసియా నుంచే దిగుమతి చేసుకుంటోంది.

★మలేసియాలో ముస్లిం వర్గ ప్రజలు ఎక్కువ. వాళ్లను ఆకట్టుకునేందుకూ, వారి ఓటు బ్యాంకును రాబట్టుకునేందుకూ... మలేసియా ప్రధాని మహతిర్ మహమద్... భారత ప్రధాని నరేంద్ర మోదీని టార్గెట్ చేశారు అని భారత్ విమర్శిస్తోంది.

★ ఇండియాలో వాడుతున్న వంట నూనెలో... 66 శాతం పామాయిలే ఉంటోంది.

★ప్రపంచంలో ఎక్కువగా పామాయిల్‌ను ఉత్పత్తి చేస్తున్న దేశం ఇండొనేసియా. ఆ తర్వాతి స్థానం మలేసియాదే.

## త్వరలో లిటిగేషన్ సెటిల్మెంట్ స్కీమ్

★మరో మూడు వారాల్లో పార్లమెంటుకు ప్రతిపాదించనున్న 2020–21 సంవత్సర బడ్జెట్‌లో లిటిగేషన్ సెటిల్మెంట్ స్కీమ్ ప్రకటించే అవకాశం ఉంది.




★ఆ స్కీమ్ కింద పన్ను వివాదాల్లో ఉన్న కంపెనీలు రెవిన్యూ శాఖ కోరుతున్న సొమ్ములో కొంత మొత్తాన్ని చెల్లించి ఆ వివాదాలకు తెరదించుకునే అవకాశం ఉంది.

★కంపెనీలకు, ప్రభుత్వానికి కూడా ఇది ఉభయతారకంగా ఉంటుంది. కంపెనీలు పన్ను వివాదాల నుంచి బయటపడే అవకాశం లభించడంతో పాటు ప్రభుత్వం విత్త లోటును తగ్గించుకునే ఆస్కారం కలుగుతుంది.

★దేశంలో సుమారు 5 లక్షల పన్ను వివాద కేసులు వివిధ స్థాయిల్లో కోర్టుల ముందు నలుగుతున్నాయి.

★ఇలాంటి వివాదాల్లో చిక్కుకున్న మొత్తం కూడా 7 నుంచి 8 లక్షల కోట్ల మేరకు ఉన్నట్టు తెలుస్తుంది.

★కేసులు పరిష్కారమై వివాదంలో ఉన్న సొమ్ము వసూలు కావాలంటే దీర్ఘకాలమే పడుతుంది.

★ఇలాంటి స్కీమ్ ఒకటి ప్రకటించినట్టయితే వివాదాలు కోర్టుల వెలుపలే సత్వరం పరిష్కారమై ఆ మొత్తంలో అధిక భాగం వసూలయ్యే ఆస్కారం ఉంటుందని ప్రభుత్వం గత జూలైలో ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ సిఫారసు చేసింది.

★ అలాగే సీబీడీటీ కూడా పన్ను వివాదాల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనానికి ఏర్పాటు చేసిన ప్యానెల్ కూడా ఇదే తరహా అభిప్రాయం ప్రకటించింది.

★. ఈ పథకం ద్వారా సర్వీస్‌ట్యాక్స్, సెంట్రల్ ఎక్సైజ్ కేసులతో పాటు వివిధ పరోక్ష పన్నులకు సంబంధించిన వివాదాలను వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేసుకొనే అవకాశం కల్పించనున్నారు.

★కేంద్ర ప్రభుత్వం తాజాగా రూపొందిస్తున్న పన్ను వివాదాల పరిష్కార పథకం ద్వారా దేశంలోని కార్పొరేట్ సంస్థలకు దాదాపు రూ.ఏడు లక్షల కోట్ల మేర లబ్ధి చేకూరుతుంది.

★ కొత్తగా తీసుకురానున్న ఈ పథకం ద్వారా కార్పొరేట్ సంస్థలు అతి తక్కువ సొమ్ము కట్టి పన్ను వివాదాల నుంచి బయటపడేలా నిబంధనల రూపకల్పన జరుగుతుంది.

★ కొత్త పథకంలో భాగంగా మొత్తం పన్ను బకాయిలో కేవలం 10 నుంచి 20 శాతం సొమ్ము చెల్లిస్తే చాలనే విధంగా నిబంధనల రూపాకల్పన జరుగుతుంది.

★ దీనికి అదనంగా వడ్డీ సొమ్మును ఇతర అపరాధ రుసుములను కూడా చెల్లించాలనే నిబంధనలను తీసుకురానున్నారు.

★ లేదంటే వివాదాస్పద కేసుకు సంబంధించిన మొత్తం చెల్లింపులో 40–50 శాతం సొమ్మును తక్షణ చెల్లింపులు జరుపుకొని కేసును మూయించేసుకొనేలా మరో వెసులుబాటును కల్పించనున్నారు.

## ఫార్మా ఎగుమతులు రెండంకెల వృద్ధి

★ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చాలా రంగాలు వెనుకబడి నప్పటికీ ఫార్మా మాత్రం రెండంకెల వృద్ధితో ఆశాజనకంగా ఉంది.

★ భారత్ నుంచి ఔషధ ఎగుమతులు 2019 నవంబరులో రూ.12,530 కోట్లు నమోదు చేశాయి.

★ అంత క్రితం ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 20.60 శాతం అధికం.



★జూన్ తర్వాత అత్యధిక ఎగుమతులు నమోదు చేసింది నవంబరులోనే. జూన్‌లో రూ.12,810 కోట్ల విలువైన ఎక్స్‌పోర్ట్స్ జరిగాయి.

★2019-20 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-నవంబరులో భారత్ నుంచి విదేశాలకు సరఫరా అయిన ఔషధాలు రూ.95,848 కోట్లుగా ఉన్నాయి.

★2018-19 ఏప్రిల్-నవంబర్‌తో పోలిస్తే ఇది 11.46 శాతం ఎక్కువ.

★2019-20లో భారత ఫార్మా ఎగుమతులు 14.5 శాతం అధికమై రూ.1,54,000 కోట్లు నమోదయ్యే అవకాశం ఉంది.

★ఫార్మాస్యూటికల్స్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఫార్మెక్సిల్) డైరెక్టర్ జనరల్ రవి ఉదయ్ భాస్కర్

## దేశ వృద్ధి రేటు 5 శాతమే

★ఈ ఆర్థిక సంవత్సరంలో(2019-20)లో వృద్ధి రేటు 5 శాతానికి పరిమితమైందని నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ విడుదల చేసిన తొలి ముసాయిదా నివేదికలో వెల్లడైంది.

★గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 1.8 శాతం తక్కువగా ఉంది.




★ఇది గడిచిన 11 ఏండ్లలో అత్యంత కనిష్ఠ స్థాయి .

★అంతర్జాతీయ ఆర్థిక మాంద్యం నేపథ్యంలో 2008-09 ఆర్థిక సంవత్సరంలో దేశ జీడీపీ 3.1 శాతానికి పరిమితమైంది. మళ్లీ ఆ తర్వాత ఈసారి వృద్ధిరేటు అంచనాలే అత్యంత బలహీనంగా కనిపిస్తున్నాయి.

★కీలకమైన తయారీ రంగంలో వృద్ధిరేటు గణనీయంగా పడిపోవచ్చని జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) పేర్కొన్నది.

★గత ఆర్థిక సంవత్సరంలో 6.2 శాతంగా ఉన్న తయారీ రంగం పనితీరు.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2 శాతానికి పడిపోవచ్చని జాతీయ ఆదాయపు తొలి ముందస్తు అంచనాల్లో తెలిపింది.

★వ్యవసాయ, నిర్మాణ, విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా తదితర రంగాల్లో వృద్ధి మందగించనున్నట్లు వెల్లడించింది. గతంతో పోల్చితే నిర్మాణ రంగంలో వృద్ధిరేటు 8.7 శాతం నుంచి 3.2 శాతానికి, వ్యవసాయ రంగంలో 2.9 శాతం నుంచి 2.8




శాతానికి దిగజారావచ్చు .

★గనులు, ప్రభుత్వ పరిపాలన, రక్షణ రంగాల తీరు స్వల్పంగా మెరుగైయ్యే వీలున్నది.

★ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో జీడీపీ గణాంకాలు ఆరేండ్ల కనిష్ఠాన్ని తాకుతూ 4.5 శాతానికి పతనం అయింది.

★2013 తర్వాత ఇదే కనిష్ఠం. అంతకుముందు త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో 5 శాతంగా ఉన్నది.

★గత నెల డిసెంబర్‌లో దేశంలోని నిరుద్యోగం 7.7 శాతానికి పెరిగింది. 2018 డిసెంబర్‌లో ఇది 7 శాతంగానే ఉన్నట్లు ముంబైకి చెందిన సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ గణాంకాలు చెబుతున్నాయి.

★అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం, అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు భారతీయ ఆర్థిక వ్యవస్థపై పెను ప్రభావాన్నే చూపుతున్నాయి.

★ పెరుగుతున్న ముడి చమురు ధరలు సైతం దేశీయ మార్కెట్లను కుదిపేస్తున్నాయి. ద్రవ్యోల్బణం పెరుగుదలకూ దారి తీస్తున్నాయని పలు రేటింగ్ ఏజెన్సీలు ప్రస్తుత పరిస్థితులను విశ్లేషిస్తున్నాయి.

## ఉద్యోగుల భవిష్యత్తును నిధి పై వడ్డీ రేటు తగ్గే అవకాశం

★ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను ఉద్యోగుల జమపై ఇచ్చే వడ్డీరేటును 15 బేసిస్ పాయింట్ల నుంచి 25 బేసిస్ పాయింట్ల వరకు తగ్గించే అవకాశాలున్నాయి.

★ భవిష్యనిధి సంస్థ తీసుకోనున్న ఈ నిర్ణయంతో 2019-20లో వేతన జీవులకు రిటర్నులు భారీగా తగ్గనున్నాయి.

★2018–19 ఆర్థిక సంవత్సరానికిగాను 8.65 శాతం వార్షిక వడ్డీని చెల్లించింది.

★ఈ ఏడాది ఇది 8.50 శాతానికి తగ్గే అవకాశం ఉంది.




★ఆర్థిక మందగమన పరిస్థితులు, మరోవైపు వడ్డీరేట్లు తగ్గుతుండటంతో ఈపీఎఫ్‌వోపై చెల్లించే వడ్డీరేట్లను కూడా కుదించే అవకాశం ఉంది.

★ జనవరి నెల చివరిలోగా వడ్డీరేట్ల తగ్గింపుపై నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి.

★బ్యాంకులు వడ్డీరేట్లను ఒక్క శాతం మేర తగ్గిస్తే ఈపీఎఫ్‌వోపై ఈ ప్రభావం 55 నుంచి 70 బేసిస్ పాయింట్ల వరకు ఉంటుంది.

★ ఈ నేపథ్యంలో ఈపీఎఫ్‌వో వడ్డీరేటును 8.65 శాతం చెల్లించడం కష్టతరమవుతున్న నేపథ్యంలో వడ్డీరేట్లను తగ్గించే అవకాశం ఎక్కువగా ఉంది.

## రెండు కంపెనీల ఆస్తులను వేలం వేయనున్న సెబీ

★రాయల్ ట్వింకిల్ స్టార్ క్లబ్ లిమిటెడ్, సిట్రస్ చెక్ ఇన్స్ లిమిటెడ్ సంస్థల ఆస్తులను ఈ నెల 23న సెబీ వేలం వేయనుంది.



★మోసపూరిత ప్రకటనలతో ఇన్వెస్టర్ల నిధులను ఈ సంస్థలు కొల్లగొట్టడంతో, వాటి వసూలుకు సెబీ ఈ చర్య చేపడుతోంది.

★సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆస్తులను వేలం వేస్తుంది.

★ వేలానికి ఉంచే ఈ రెండు సంస్థల ఆస్తులు ముంబై, బెంగళూరు, కేరళలో ఉన్నాయి.

★ముంబైలోని లోయర్‌పారెల్‌లో ఉన్న ప్రాపర్టీ రిజర్వ్ ధర రూ.25.6 కోట్లు కాగా, లోనవాలాలో ఉన్న ప్రాపర్టీ రిజర్వ్ ధర రూ.35.25 కోట్లు, బెంగళూరులో ప్రాపర్టీ రిజర్వ్ ధర రూ.32 కోట్లు, కేరళలోని అలప్పుజలో ప్రాపర్టీ రిజర్వ్ ధర 15.3 కోట్లుగా ఉంది.

★ టైమ్ షేర్ హాలిడే ప్లాన్ల పేరుతో అక్రమంగా రూ.2,656 కోట్లను సమీకరించడంతో రాయల్ ట్వింకిల్‌పై, ఆ సంస్థ నలుగురు డైరెక్టర్లపై నాలుగేళ్లపాటు సెబీ నిషేధం విధిస్తూ 2015 ఆగస్టులోనే ఆదేశాలు జారీ చేసింది.

★ నిబంధనలు ఉల్లంఘించడంతో సిట్రస్ చెక్ ఇన్స్‌పై రూ.50 లక్షల జరిమానా విధించడంతోపాటు.. ప్రజల నుంచి నిధులు సమీకరించకూడదని గతంలో ఆదేశించింది.

## గరిష్టస్థాయికి విదేశీ మారక నిల్వలు

★దేశ విదేశీ మారక నిల్వలు మరో రికార్డు గరిష్ఠాన్ని చేరాయి. డిసెంబరు 27తో ముగిసిన వారంలో 2.520 బిలియన్ డాలర్లు పెరిగి 457.468 బిలియన్ డాలర్లకు చేరాయి.



★ అంతకుముందు వారంలోనూ విదేశీ మారక నిల్వలు 456 మిలియన్ డాలర్లు అధికమై 454.948 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

★విదేశీ మారక నిల్వలు జీవన కాల గరిష్ఠానికి చేరడంలో విదేశీ కరెన్సీ ఆస్తులు ముఖ్య పాత్ర పోషించాయి.

★సమీక్షా వారంలో విదేశీ కరెన్సీ ఆస్తులు.. 2.203 బిలియన్ డాలర్లు పెరిగి 424.936 బిలియన్ డాలర్లకు పెరిగాయి.

★ పసిడి నిల్వలు కూడా 260 మిలియన్ డాలర్లు పెరిగి 27.392 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

★అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) వద్ద స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 2 మిలియన్ డాలర్లు తగ్గి 1.441 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి.

★ఐఎంఎఫ్ వద్ద దేశ నిల్వల స్థితి 58 మిలియన్ డాలర్లు పెరిగి 3.7 బిలియన్ డాలర్లకు చేరింది.

## కృష్ణపట్నం పోర్ట్‌లో అదానీ వాటా

★ దేశంలో అతిపెద్ద మల్టీపోర్ట్ ఆపరేటర్ అయిన అదానీ గ్రూప్ కంపెనీ అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనమిక్ జోన్ కృష్ణపట్నం పోర్ట్ కంపెనీలో (కేపీసీఎల్) 75 శాతం వాటాను కొనుగోలు చేయనుంది.

★కేపీసీఎల్‌ను ప్రమోట్ చేస్తున్న సీవీఆర్ గ్రూప్ నుంచి ఈ వాటాను దక్కించుకుంటోంది.

★కేపీసీఎల్‌ను రూ.13,572 కోట్లుగా విలువ కట్టారు. డీల్ అనంతరం మిగిలిన 25 శాతం వాటా కేపీసీఎల్ చేతిలోనే ఉంటుంది.



★మల్టీ కార్గో ఫెసిలిటీ కలిగిన ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణపట్నం పోర్టు ద్వారా 2018–19లో 5.4 కోట్ల మెట్రిక్ టన్నుల సరుకు రవాణా జరిగింది.

★దీనిని ఏడేళ్లలో 10 కోట్ల మెట్రిక్ టన్నుల స్థాయికి తీసుకు వెళ్లాలని అదానీ పోర్ట్స్ భావిస్తోంది.

★కృష్ణపట్నం పోర్టు గత ఆర్థిక సంవత్సరంలో రూ.2,394 కోట్ల టర్నోవర్ సాధించింది.

★తూర్పు తీరంలో అదానీకి ఇది అయిదవది కాగా, ఆంధ్రప్రదేశ్‌లో మొదటిది.

★2025 నాటికి 40 కోట్ల మెట్రిక్ టన్నుల సరుకు రవాణా స్థాయికి చేరాలన్న అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనమిక్ జోన్ లక్ష్యానికి ఈ కొనుగోలు దోహదం చేయనుంది.

★120 రోజుల్లో ఈ లావాదేవీని పూర్తి చేస్తారు.

## ఆర్బీఐ లిక్విడిటీ చర్యలు

★తగిన ద్రవ్య లభ్యత (లిక్విడిటీ) చర్యల ద్వారా ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ పెంపునకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక నిర్ణయం తీసుకుంది.




★ ఓపెన్‌మార్కెట్ ఆపరేషన్స్ (ఓఎంఓ) ద్వారా జనవరి 6న ప్రభుత్వ బాండ్ల కొనుగోలు, అమ్మకం చర్యలను చేపట్టనుంది.

★ఆర్‌బీఐ రూ.10,000 కోట్ల చొప్పున బాండ్ల కొనుగోలు, అమ్మకానికి చర్యలు

★బాండ్ల కొనుగోలు ద్వారా బ్యాంకింగ్‌సహా ఫైనాన్స్ సంస్థల్లోకి మరింత నిధులు పంప్ చేయడానికి వీలు కలుగుతుంది.

★అలాగే బాండ్ల విక్రయ చర్య వ్యయాలకు సంబంధించి కేంద్రానికి మరిన్ని నిధులు సమకూరడానికి దోహదపడుతుంది.

★ఇప్పటికే ఈ తరహా ఓఎంఓ చర్యలను రెండుసార్లు ఆర్‌బీఐ చేపట్టింది.

## మరోసారి లక్ష దాటిన జీఎస్టీ వసూళ్లు

★జీఎస్‌టీ వసూళ్లు మళ్లీ రూ.లక్ష కోట్లు దాటాయి. గత ఏడాది డిసెంబర్ నెలలో జీఎస్‌టీ కింద రూ.1,08,184 కోట్లు వసూలయ్యాయి.




★ 2018 డిసెంబరులో వసూలైన రూ.94,728 కోట్లతో పోలిస్తే ఇది 16 శాతం రూ.8274 కోట్లు ఎక్కువ.

★2019లో జీఎస్‌టీ వసూళ్లు రూ.లక్ష కోట్లు దాటడం వరుసగా ఇది రెండో నెల గత ఏడాది నవంబర్ నెలలో జీఎస్‌టీ వసూళ్లు రూ.1,08,492 కోట్లకు చేరాయి.

★ గత ఏడాది డిసెంబరు నెలలో వసూలైన రూ.1,08,184 కోట్ల జీఎస్‌టీ రూ.19,962 కోట్లు సీజీఎస్‌టీ రూ.26,792 కోట్లు ఎస్‌జీఎస్‌టీ రూ.48,099 కోట్లు ఐజీఎస్‌టీ రూ.8,331 కోట్లు సెస్సు ద్వారా వసూలయ్యాయి.

★జీఎస్‌టీ వసూళ్లు వరుసగా రెండు నెలలపాటు రూ.లక్ష కోట్లు దాటడంతో వినియోగ డిమాండ్ పెరుగుతున్నట్టు చెప్పవచ్చు.

★ ప్రస్తుతం జీడీపీ వృద్ధి రేటు తగ్గడానికి, పెట్టుబడుతలోపాటు వినియోగ డిమాండ్ తగ్గడం ప్రధాన కారణం.

★2019–20 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ వసూళ్లు వరుసగా ఏప్రిల్‌లో రూ.1,13,865 కోట్లు, మేలో రూ.1,00,289 కోట్లు, జూన్‌లో రూ.99,939 కోట్లు, జూలైలో రూ.1,02,083 కోట్లు ఆగస్ట్‌లో రూ.98,202 కోట్లు, సెప్టెంబర్‌లో రూ.91,916 కోట్లు, అక్టోబర్ నెలలో రూ.95,380 కోట్లు, నవంబర్‌లో రూ.1,03,492 కోట్లు, డిసెంబర్‌లో రూ.1.03,184 కోట్లు వసూలయ్యాయి.

## ఫిక్కీ వృద్ధిరేటు అంచనా 5%

★వ్యాపార, పారిశ్రామిక సంఘం ఫిక్కీ --

★ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2019–20)లో దేశ జీడీపీ 5 శాతంగానే ఉండొచ్చని వ్యాపార, పారిశ్రామిక సంఘం ఫిక్కీ అంచనా వేసింది.

★సర్వేలో జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్వో) అంచనాలకు తగ్గట్లుగా వృద్ధిరేటు అంచనాల్ని వెల్లడించింది.
★ ఫిక్కీ అంచనాలు --
వ్యవసాయ, దాని అనుబంధ రంగాల్లో వృద్ధిరేటు 2.6 శాతం
పరిశ్రమరంగాల్లో 3.5 శాతం
సేవా రంగాల్లో 7.2 శాతంగా




ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో దేశ వృద్ధిరేటు 4.7 శాతంగా

వచ్చే ఆర్థిక సంవత్సరం (2020-21)లో దేశ జీడీపీ 5.5 శాతంగా అంచనా వేసింది.ఈసారితో పోల్చితే 0.5 శాతం పెరుగడానికి అవకాశం ఉన్నట్లు అంచనా వేసింది.
ఎగుమతులు మరింత తగ్గవచ్చు.ఈ ఆర్థిక సంవత్సరం గతంతో పోల్చితే 2.1 శాతం తగ్గవచ్చు.
దిగుమతులు సైతం 5.5 శాతం తగ్గవచ్చు.
కరెంట్ ఖాతా లోటు (క్యాడ్) జీడీపీలో 1.4 శాతానికి పెరిగే అవకాశం ఉంది.
★అంతకుముందు త్రైమాసికంలో 4.5 శాతంగానే వృద్ధి రేటు ఉంది. తొలి త్రైమాసికంలో 5 శాతంగా ఉంది.

## జనవరి 31న ప్రారంభమైన బడ్జెట్ సమావేశాలు

★జనవరి 31 నుంచి ఏప్రిల్ 3 వరకు బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి.




★రెండు విడతలుగా సమావే శాలు కొనసాగనున్నాయి. తొలి దశను జనవరి 31 నుంచి ఫిబ్రవరి 11 వరకు, రెండో దశను మార్చి 2 నుంచి ఏప్రిల్ 3 వరకు నిర్వహిస్తారు.
★సమావేశాల తొలిరోజు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రసంగించారు.
★ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ దేశ వార్షిక బడ్జెట్‌ను ప్రవేశ పెడతారు.
★రైల్వే పద్దును కూడా వార్షిక పద్దులోనే కలిపి ప్రకటించనున్నారు.

★ కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఆర్థిక సర్వేను జనవరి 31వ తేదీన ప్రవేశపెట్టారు.
★ వచ్చే ఆర్థిక సంవతసర్ంలో వృద్ధి రేటు 6 శాతం నుంచి 6.5 శాతం ఉంటుందని ఈ నివేదికలో పేర్కొన్నారు.
★ఆర్థిక సర్వే నివేదికను చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ కృషణ్మూర్తి సుబర్మణియన్ తన టీమ్‌తో కలిసి తయారు చేశారు.

## ఇండియన్ ఎకనమిక్ సర్వే

**★ఇండియన్ ఎకనమిక్ సర్వే లోని అంశాలు--**

2020-21 ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ది రేటు 6 నుంచి 6.5 శాతం ఉంటుంది.




గత ఏడాది కాలంలో నెలకొన్న ఆర్థిక పరిస్థితి ఆధారంగా ఆర్థిక సర్వే నివేదికను తయారు చేస్తారు. ఇది కేంద్ర బడ్జెట్‌తో సమానంగా ఉంటుంది.
చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ కృష్ణమూర్తి సుబ్రమణియన్ తన టీమ్‌తో కలిసి ఈ నివేదికను తయారు చేశారు.
2018 -19 సంవత్సరంలో 6.8% గా ఉన్న ఆర్థిక వృద్ధి 2017 -18 లో 7.2 శాతంగా ఉంది.
2011 -12 నుండి 2017- 18 మధ్యలో 2.62 కోట్ల ఉద్యోగాల సృష్టి జరిగింది.

## 100% రైళ్ల విద్యుదీకరణ

★A.ఢిల్లీలో జరిగిన ఇండియా–బ్రెజిల్ బిజినెస్ ఫోరం సదస్సులో పీయూష్ గోయల్ పేర్కొన్న అంశాలు

★రైల్వేల అంశంపై కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ మంత్రి పీయూష్ గోయల్ ––



దేశంలో 2024 నాటికి ప్రతి రైలు విద్యుత్తు ఆధారిత నెట్‌వర్క్‌పై నడిచేలా చర్యలు

మొత్తం రైల్వే నెట్‌వర్క్‌ని విద్యుదీకరణ చేసేందుకు వేగంగా పనుల కొనసాగింపు

2030 నాటికి భారత్‌లో అన్ని 'శుద్ధ ఇంధన' ఆధారిత రైళ్లే ఉండేలాగా చర్యలు

'శుద్ధ ఇంధన' ఆధారిత రైళ్ల కొరకు బ్రెజిల్‌తో కలిసి పనిచేయడానికి ప్రణాళిక

బ్రెజిల్ మరియు భారత్ మధ్య క్రీడలు, మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్, పండుగలు, వాణిజ్యంలో అనేక సారూప్యతలు

B.★ముంబయి–దిల్లీ సహ 100 మార్గాల్లో 150 రైళ్లను ప్రైవేటు

ఆపరేటర్ల ఆధ్వర్యంలో నడిపేందుకు నీతీ ఆయోగ్, భారతీయ రైల్వే సంస్థలు ఒక చర్చా పత్రాన్ని వెలువరించాయి.

★ఈ రైలు మార్గాల ప్రైవేటీకరణ ద్వారా సుమారు రూ.22,500 కోట్లు పెట్టుబడులు రానున్నాయి.

★దిల్లీ–పట్నా, ఇండోర్–ఓక్లా, లఖ్‌నవూ– జమ్మూ–తావీ, చెన్నై–ఓక్లా తదితర 100మార్గాల్లో ప్రైవేటు రైళ్లను నడపాలని ఈ పత్రంలో ప్రతిపాదించారు.

★ఈ మొత్తం 100 మార్గాలను పది క్లస్టర్ల పరిధిలోకి తెచ్చారు.

## లైంగికదాడుల నియంత్రణపై జైరాం రమేశ్ కమిటీ

★పిల్లలపై లైంగికదాడుల నియంత్రణపై రాజ్యసభ కమిటీ నివేదిక

★కమిటీ ఏర్పాటు,నేపథ్యం––సమాజంలో పెరుగుతున్న అత్యాచారాలు, ముఖ్యంగా పిల్లలపై పెరుగుతున్న అత్యాచారాల పట్ల ఆందోళన చెందిన రాజ్యసభ చైర్మన్ వెంకయ్యనాయుడు ఈ కమిటీని నియమించారు.

★నివేదికలోని అంశాలు –



సోషల్ మీడియాలో పిల్లల అశ్లీల చిత్రాలను ప్రసారం చేయకుండా, చూడకుండా అడ్డుకునేందుకు వాటిని పర్యవేక్షించే యాప్‌లను మనదేశంలో అమ్మే అన్ని ఎలక్ట్రానిక్ పరికరాల్లో తప్పనిసరి చేయాలని రాజ్యసభ కమిటీ సూచించింది.

కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ నేతృత్వంలోని ఈ కమిటీ జనవరి 25వ తేదీన 40 సిఫారసులతో ఒక నివేదికను సమర్పించింది.

లైంగిక నేరాల నుంచి పిల్లలను రక్షించే చట్టం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టాన్ని సవరించాలని కమిటీ సూచించింది.

సమాజంలో పిల్లలతో అశ్లీల కృత్యాలు చేయించడం వంటి భయానకమైన దుర్మార్గాలను అరికట్టేందుకు సాంకేతికపరమైన చర్యలే కాక, సంస్థాగత, సామాజిక, విద్యాపరమైన చర్యలను చేపట్టాలి.

ఈ దుర్మార్గాలు పిల్లల మనస్థితిపైనే కాక మొత్తం సమాజంపై దుష్ప్రభావం చూపిస్తాయి.సోషల్ మీడియా ద్వారా కూడా దీన్ని ఎదుర్కోవాలి.

పిల్లలకు అశ్లీల చిత్రాలు, అందుకు సంబంధించిన అంశాలు అందుబాటులోకి రాకుండా చూడడంలో ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు, ఆన్‌లైన్ వేదికల్ని బాధ్యత వహించేలా చూడాలి.
ఆన్‌లైన్ సైట్ల నుంచి అశ్లీల దృశ్యాలను తొలగించడం వంటివి చేయాల్సి ఉంది.
ప్రభుత్వమే ఈ విషయంలో గట్టి నివారణ చర్యలు తీసుకుని, చట్టం ద్వారా కఠిన శిక్షలు అమలు చేసేలా చూడాలి.

## కనీస పెన్షన్ పెంపు అవకాశం

★కొత్త పెన్షన్ పథకం (ఈపీఎస్ )లో వారి కనీస పెన్షన్‌ను పెంచాలని కేంద్రం భావిస్తోంది.




★పెన్షన్ పెంపు కోసం యూనియన్లు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నాయి.

★ప్రస్తుతం నెలకు రూ.1,000 ఉన్న కనీస పెన్షన్‌ను రూ.6,000కు పెంచే అవకాశం ఉంది.

★ప్రభుత్వం వద్ద దాదాపు రూ.3 లక్షల కోట్లు పెన్షన్ నిధులు ఉన్నాయి.

★ అసంఘటిత కార్మికులతో పాటు వ్యాపారులకు సైతం ఇస్తున్న పెన్షన్ అయినా ప్రైవేటు రంగ ఉద్యోగులకు ఇవ్వడం లేదు.

★గతంలోని కమ్యుటేషన్ పద్ధతిని పునరుద్ధరించే అవకాశం ఉంది.

★ఈ విధానంలో ఉద్యోగులు రిటైర్మెంట్ సమయంలో ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్)తో పాటు కొంత పెన్షన్ మొత్తాన్ని కూడా తీసుకోవచ్చు.

★ ఇలా తీసుకుంటే 15 ఏళ్ల పాటు నెలవారీ పెన్షన్ మూడోవంతు తగ్గుతుంది.

★ 2009లో నిలిపివేసిన ఈ పద్ధతిని పునరుద్ధరించాలని ఈపీఎఫ్‌వో కోరింది. 6.5 లక్షల మంది ఉద్యోగులకు ఇది లబ్ధి చేకూరుస్తుంది.

## 'పర్యాటన్ పర్వ్' ఆఫర్

★కోణార్క్‌లో ఫిక్కీ సహకారంతో ఒడిశా ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెండు రోజుల జాతీయ పర్యాటక సదస్సు జరిగింది.

★ ఈ సదస్సులో కేంద్ర పర్యాటక మంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్ చేసిన ప్రకటన లోని అంశాలు——
సంవత్సరంలో దేశీయంగా 15 పర్యాటక ప్రదేశాలను సందర్శించిన ప్రయాణికులకు కేంద్రం ఆఫర్ అందించనుంది.



ప్రయాణ ఖర్చులను బహుమతిగా ఇవ్వాలని కేంద్రం నిర్ణయించింది.
సంవత్సరం లోపు 15 పర్యాటక ప్రదేశాలను సందర్శించిన టూరిస్టులకు ప్రభుత్వం రివార్డుతో సత్కరిస్తుంది.
కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'పర్యాటన్ పర్వ్' కార్యక్రమంలో భాగంగా అతడు /ఆమె 2022 నాటికి భారతదేశంలోని కనీసం 15 పర్యాటక ప్రదేశాల్లో పర్యటించాలి.
స్వరాష్టం తప్ప ఇతర రాష్ట్రాల్లో 15 ప్రదేశాలను సందర్శించాలి ప్రోత్సహకక బహుమతిగా ప్రయాణ ఖర్చులను పర్యాటక మంత్రిత్వ శాఖ భరిస్తుంది. ఇది నగదు రూపంలో కాకుండా ప్రోత్సాహక బహుమతిగా ఉంటుంది.
ఎంపికైన వారిని భారతీయ పర్యాటక బ్రాండ్ అంబాసిడర్లుగా గుర్తిస్తారు.
టూరిస్టు గైడ్స్‌గా పనిచేయాలనుకునే అభ్యర్థుల కోసం పర్యాటక మంత్రిత్వశాఖ సర్టిఫికేట్ ప్రోగ్రామ్ కూడా నిర్వహిస్తోంది.

## ఉజ్వల పై అధ్యయనం

★ఉజ్వల యోజన పథకంపై అధ్యయనం –నివేదికలోని అంశాలు



★ఈ అధ్యయనం చేసిన వారు– కెనడాలోని బ్రిటిష్ కొలంబియా వర్సిటీ పరిశోధకులు ఈ అధ్యయనంచేశారు.

ఉజ్వల పథకం కింద ప్రజలను సిలిండర్లను కొనేలా చేయగలిగినా.. వాటిని పూర్తిగా వినియోగించేలా చేయడంలో యంత్రాంగం విఫలమయ్యింది.

పథకం కింద కేంద్రం పేద మహిళలకు సబ్సిడీతో ఎల్పీజీ సిలిండర్లు అందిస్తారు.
పథకం ప్రారంభమైన తొలి 40 నెలల్లో 8 కోట్ల మందికి పైగా ఎల్పీజీ సిలిండర్లను తీసుకున్నారు.
గ్రామీణ ప్రాంతాల్లో కట్టె పొయ్యిలనే వాడుతున్నారు. వంటకు ఎల్పీజీని మాత్రమే వాడితేనే సత్ఫలితాలు అందుతాయి.




★ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని మే 1, 2016 సంవత్సరంలో ప్రారంభించారు.
★ దారిద్ర్య రేఖ దిగువన ఉన్నకుటుంబాలకు 50 మిలియన్ల ఎల్పీజీ కనెక్షన్లు అందించడం కొరకు ఈ పథకాన్ని ప్రారంభించారు.

## మూఢ విశ్వాస నిషేధ చట్టం

★కర్ణాటకలో మూఢ విశ్వాస నిషేధ చట్టాన్ని అమలులోకి తెచ్చే ఉత్తర్వులు జారీ.
★2017లో సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మొదటగా ఈ బిల్లును ప్రతిపాదించింది.




★తాజా బిల్లులో కొన్ని మార్పులు చేపట్టారు.
★కొత్త బిల్లు జనవరి 4,2020 నుండి అమలులోకి వచ్చింది.
★ఈ కొత్త చట్టంలో నిషేధించబడిన అంశాలు--చేతబడి, దిగంబర పూజలు, నిప్పులపై నడక, విడిచిన భోజన విస్తర్లపై పొర్లటం, వశీకరణం వంటివి నిషేధించారు.ప్రమాదకరమైన మూఢనమ్మకాలను నిషేధించారు.
★ చట్ట అతిక్రమణ కు శిక్ష --ఈ ప్రక్రియల్లో పాల్గొనే వారికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ.50 వేల జరిమానా విధిస్తారు.
★నిషేధించబడనివి -- ప్రదక్షిణ, ఆధ్యాత్మిక యాత్ర, జ్యోతిష, వాస్తుశాస్త్రం, పరిక్రమ, మధ్వ బ్రాహ్మణుల సంప్రదాయంలో భాగమైన ముద్రధారణ (శరీరంపై కాల్చిన బంగారు, వెండి ముద్ర)వంటి ప్రక్రియలను నిషేధించలేదు.
★16 రకాల మూఢనమ్మకాల చర్యలను ఈ చట్టం నిషేధిస్తుంది.
★చేతబడి పేరుతో జరిపే నరహత్యలకు ఉరిశిక్ష విధిస్తారు.
★ 2017 లో ఈ బిల్లు ఉభయసభల్లో ఆమోదం పొందింది.
★ఈ బిల్లు మొదటి ముసాయిదాను నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ తయారుచేసింది.
★ ఈ చట్టాన్ని అతిక్రమించిన వారిని ఐపీసీ సెక్షన్ 302 (హత్య),సెక్షన్ 307(హత్యా ప్రయత్నం )కింద శిక్ష విధిస్తారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బిల్లు ఆమోదం

★ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిషు మీడియంను ప్రవేశపెట్టేందుకు తీసుకువచ్చిన బిల్లు (ఎడ్యుకేషన్ యాక్ట్ సవరణ బిల్లు) కు అసెంబ్లీ ఆమోదం తెలిపింది.




★మండలిలో సూచించిన సవరణలు తిరస్కరించిన అసెంబ్లీ.. ఎలాంటి సవరణలు లేకుండానే శాసన సభ ఆమోదించింది.
★దీని ద్వారా ప్రాథమిక స్థాయిలోనే ఆంగ్ల విద్యాబోధన అందిస్తారు.
★పేద విద్యార్థుల కోసం రైట్ టు ఇంగ్లీష్ విధానంగా దీన్ని ప్రభుత్వం పేర్కొంది.
★36 లక్షల మంది విద్యార్థులకు ఈ ఏడాది జూన్‌లో విద్యా కానుక కిట్ అందించనున్నారు.
★ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, అగ్రవర్ణాల్లో పేదలకు ఆంగ్ల మాధ్యమంలో విద్య అభ్యసించడానికి ఉపయోగపడుతుంది.

## సెలెక్ట్ కమిటీకి రాజధాని బిల్లు

★ఏపీ లో మూడు రాజధానుల బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపాలని శాసనమండలి నిర్ణయం తీసుకుంది.
★సెలెక్ట్ కమిటీకి బిల్లు చేరుకోవడంతో బిల్లూ మూడు నెలలు పాటు పెండింగ్‌లో ఉండనుంది.
★ చైర్మన్ తనకు ఉన్న విచక్షణ అధికారంతోనే రాజధాని బిల్లుని.. సీఆర్డీఏ బిల్లుని చైర్మన్ సెలెక్ట్ కమిటికి పంపించారు.

★మండలి చైర్మన్ షరీఫ్ వికేంద్రీకరణ, సీఆర్డీఏ రద్దు బిల్లులను సెలెక్ట్ కమిటీకి పంపారు.సెలెక్ట్ కమిటీలో ఈ బిల్లు ప్రక్రియ ముగియడానికి కనీసం మూడు నెలలు పడుతుంది.



★నిబంధనల ప్రకారం వచ్చిన బిల్లులను పరిశీలించి వాటిపై అభిప్రాయం చెప్పే అధికారం సెలెక్టు కమిటీకి ఉంటుంది. అంటే సెలెక్టు కమిటీని శాసనమండలిలో ఉన్న పార్టీల ఆధారంగా దామాషా పద్ధతిలో నియమిస్తారు.

★ కమిటీ వేసిన తరువాత బిల్లును లోతుగా అధ్యయనం చేయాలనే అభిప్రాయం వ్యక్తంచేస్తే మూడు నెలల తరువాత మరికొంత సమయం అడిగే అవకాశం ఉంది. అప్పటి వరకూ ఛైర్మన్ కాలాన్ని పొడిగించుకుంటూ వస్తారు. ఈ కాలంలో సెలెక్టు కమిటీ 13 జిల్లాల్లోనూ పర్యటించవచ్చు.

★ స్టాక్ హోల్డర్ల అభిప్రాయాలు తీసుకోవచ్చు. 13 జిల్లాల్లో ఈ బిల్లులకు సంబంధించిన అంశాలపై వినతులు తీసుకుని వాటిని క్రోడీకరించడానికి మరికొంత సమయం అడగొచ్చు.

★కమిటీ నిర్ణయం తెలిపేందుకు కనీసం సంవత్సరం కాలం తీసుకోవచ్చు. అంతకుమించి తీసుకునేందుకు వీల్లేదు. కమిటీ నిర్ణయం వచ్చిన తరువాత దానిపై అసెంబ్లీ మరలా నిర్ణయం తీసుకునే అధికారం ఉంటుంది.

★ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మూడు రాజధానుల ఏర్పాటును ప్రతిపాదిస్తూ అసెంబ్లీ ఆమోదించిన అభివృద్ధి వికేంద్రీకరణ, సమ్మిళిత అభివృద్ధి బిల్లు 2020ను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి శాసన మండలిలో జనవరి 21వ తేదీన ప్రవేశపెట్టారు.

★ఈ బిల్లును వ్యతిరేకిస్తూ తెలుగుదేశం పార్టీ రూల్ 71 కింద తీర్మానం ప్రవేశపెట్టింది. రాజధాని మార్పుపై చర్చించాలని, బిల్లును తిరస్కరించాలని కోరింది.

★రూల్ 71 విధానం--ఆంధ్రప్రదేశ్ శాసన మండలి నిబంధనల్లో 71వ నిబంధన ఇది.

★రాష్ట్ర ప్రభుత్వంలోని ఏదైనా మంత్రిత్వ శాఖ తీసుకున్న విధానపరమైన నిర్ణయాన్ని వ్యతిరేకించే అధికారాన్ని ఈ నిబంధన శాసన మండలి సభ్యులకు ఇస్తోంది.

దీని ప్రకారం.. ఏదైనా మంత్రిత్వ శాఖ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఎవరైనా సభ్యుడు చైర్మన్ అనుమతితో తీర్మానం ప్రవేశపెట్టవచ్చు.

★ఆ రోజు సభా కార్యకలాపాలు ప్రారంభం కావడానికి ముందే ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు అనుమతి కోరాలి. ఈ మేరకు సంబంధిత సభ్యుడు, సంబంధిత తీర్మానాన్ని లిఖితపూర్వక నోటీసు రూపంలో శాసన మండలి కార్యదర్శికి అందజేయాలి.

★ఈ నోటీసు నిబంధనలకు అనుగుణంగానే ఉందని చైర్మన్ భావిస్తే.. దానిని చదివి సభలోని మిగతా సభ్యులకు వినిపించాలి. దీనికి ఎంత మంది మద్దతు ఇస్తున్నారో.. ఆయా సభ్యులంతా తమతమ స్థానాల్లో నిలబడాలని కోరాలి.

ఒకవేళ తీర్మానం నోటీసుకు అనుకూలంగా 20 మంది లేదా అంతకు మించి సభ్యులు అనుకూలంగా ఉంటే, సదరు తీర్మానాన్ని చర్చకు స్వీకరించాలి.

★తీర్మానం నోటీసులో కోరిన తేదీ నుంచి ఏడు పని దినాల్లోపు, లేదంటే సభా సమావేశాలను నిరవధిక కాలంపాటు వాయిదా వేసేలోపు ఎప్పుడైనా ఒకరోజు ఈ చర్చను చైర్మన్ అనుమతించాలి.

★ఒకవేళ తీర్మానానికి అనుకూలంగా కనీసం 20 మంది సభ్యులు కనుక లేచి నిలబడకపోతే అప్పుడు ఆ తీర్మానం నోటీసు చెల్లదని చైర్మన్ ప్రకటిస్తారు.

★శాసన మండలిలో మొత్తం స్థానాల సంఖ్య 58.

★ఈ తీర్మానం తర్వాత బిల్లును చర్చకు స్వీకరించి, దానిని శాసన మండలి వ్యతిరేకిస్తే.. ఆ బిల్లు తిరిగి అసెంబ్లీకి వెళుతుంది.

నిబంధనల ప్రకారం.. రెండోసారి అదే బిల్లును శాసనసభ ఆమోదిస్తే, మళ్లీ బిల్లు శాసన మండలికి వెళుతుంది. రెండోసారి కూడా మండలి బిల్లును తిరస్కస్తే, నిబంధనల ప్రకారం బిల్లు ఆమోదం పొందినట్లుగానే పరిగణిస్తారు.

దీనికి గవర్నర్ ఆమోదం లభించిన తర్వాత చట్టంగా మారుతుంది.

## కేంద్ర బ్యాంకు పారదర్శకత

★'పబ్లిక్ మినిట్స్'-- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బిఐ) లో పారదర్శకత పెంచేందుకు పబ్లిక్ మినిట్స్' ప్రక్రియను ఆర్‌బిఐ ప్రారంభించింది.

★పారదర్శకత ఎలా? సంస్థ నిర్వహణకు సంబంధించిన వివరాలను ఇకమీదట ఆర్‌టిఐ చట్టం ద్వారా కోరే అవకాశం లేకుండా ఉండడంతో పాటు పారదర్శకతతో సంస్థ పనితీరునకు సంబంధించి వివరాలను మినిట్స్ ద్వారా అందుబాటులోకి తెస్తారు .



★ మొదటగా బోర్డు సమావేశాల వివరాలను ఇటీవల నమోదు చేశారు.

★2019 అక్టోబర్ లో ఛండీఘడ్‌లో జరిగిన సెంట్రల్ బోర్డు డైరెక్టర్ల సమావేశానికి సంబంధించిన మినిట్స్‌ను ఆర్‌బిఐ అందుబాటులో ఉంచింది.

★అందులో కొన్ని భాగాలను మాత్రం బ్లాక్ చేసింది.

★ఆర్‌టిఐ చట్టం ప్రకారం ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఇకమీదట డైరెక్టర్ల సమావేశాల మినిట్స్‌ను ఆర్‌బిఐ వైబ్‌సైట్‌లో ఉంచనుంది.

★మినిట్స్ అనగా ముఖ్యంగా ఏదైనా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ,ప్రోటోకాల్, నోట్స్ ,సమస్యలు, పాల్గొన్నవారు, స్పందనలు, స్టేట్మెంట్లు అని అర్థం

## ఆర్బీఐ ద్వారా ఎన్పీఆర్

★జాతీయ జనాభా పట్టిక (ఎన్పీఆర్) అప్‌గ్రెడేషన్‌పై కేంద్రం 2015 నాటి ప్రతిపాదనలను తెరపైకి తెచ్చి, తాజాగా బ్యాంకుల ద్వారా వివరాలను సేకరించేందుకు ప్రయత్నిస్తుంది.

★ మనీల్యాండరింగ్ నిబంధనలు–2005ను సవరిస్తూ కేంద్ర ఆర్థిక శాఖలోని రెవెన్యూ విభాగం 2015 జూలై 7వ తేదీన రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ)కి ఒక సర్క్యులర్ జారీ చేసింది.



★ వినియోగదారుల నుంచి అధికారిక ధ్రువీకరణ పత్రాలతోపాటు 'నో యువర్ కస్టమర్' వివరాల్లో భాగంగా ఎన్పీఆర్‌ను సేకరించాలని అందులో సూచించింది.

★మూడేళ్ల తర్వాత ఆర్బీఐ 2018 ఏప్రిల్‌లో కేవైసీలో ఎన్పీఆర్‌ను భాగంగా మార్చుతూ ఆదేశాలిచ్చింది.

★బ్యాంకింగ్ కార్యకలాపాలు, కొత్త అకౌంట్లకు ఈ వివరాలు తీసుకోవాలన్న ఆర్బీఐ సూచనలను అమలు చేయబోతున్నారు.

## సీఆర్డీఏ రద్దు బిల్లుకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఆమోదం

★రాష్ట్రాన్ని నాలుగు జోన్లగా విభజించే మంత్రివర్గ నిర్ణయాన్ని శాసనసభ ఆమోదించింది.




★నాలుగు బిల్లులకు ఆమోదం

★పాలన వికేంద్రీకరణ, అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి బిల్లుకు ఆమోదం

★ విశాఖ పాలనా రాజధాని, శాసన రాజధానిగా అమరావతి బిల్లుకు ఆమోదం

★అమరావతిలోనే కొనసాగనున్న అసెంబ్లీ

★విశాఖ కేంద్రంగా సచివాలయం కార్యకలాపాలు

★ హైకోర్టు కర్నూలు తరలింపునకు ఆమోదం

★రాష్ట్రాన్ని 4 పరిపాలన జోన్లుగా విభజించాలని నిర్ణయం

★ జిల్లాల విభజన తర్వాత సూపర్ కలెక్టరేట్ వ్యవస్థ ఏర్పాటు

★మంత్రులు రెండుచోట్ల అందుబాటులో ఉండాలని నిర్ణయం

★ రాజధాని ప్రాంతంలో ప్లాట్లు అభివృద్ధి చేసి రైతులకు ఇవ్వాలని నిర్ణయం

★రాజధాని రైతు కూలీలకు పరిహారం పెంపునకు మంత్రివర్గం ఆమోదం

★ రైతు కూలీలకు ఇచ్చే పరిహారం రూ.2,500 నుంచి రూ.5 వేలకు పెంపు

★భూములిచ్చిన రైతులకు ప్రభుత్వమిచ్చే కౌలు పదేళ్ల నుంచి 15 ఏళ్లకు పెంపు

★సీఆర్‌డీఏ రద్దుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం

★ఏఎంఆర్డీఏ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం

★ రాష్ట్రవ్యాప్తంగా 11,158 రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుకు ఆమోదం

★రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుకు రూ.199 కోట్లు కేటాయింపునకు ఆమోదం

★ఇన్‌సైడర్ ట్రేడింగ్ ఆరోపణలపై లోకాయుక్త విచారణ జరిపించాలని నిర్ణయం

★పులివెందుల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటుకు ఆమోదం

★సీఆర్డీఏను రద్దు చేస్తూ కొత్త బిల్లు ----సీఆర్డీఏ చట్టాన్ని రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో కొత్త బిల్లు ప్రవేశపెట్టింది. సీఆర్డీఏ స్థానంలో 'అమరావతి మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ'ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించింది.

★ సీఆర్డీఏ చట్టాన్ని రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో కొత్త బిల్లు ప్రవేశపెట్టింది. పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ శాసనసభ ప్రత్యేక సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టారు.

★సీఆర్డీఏ స్థానంలో 'అమరావతి మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ'ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించింది. సీఆర్డీఏకు సంబంధించిన ఆస్తులు, అప్పులు అన్నీ ఏఎంఆర్డీఏకు బదలాయింపు చేస్తూ ప్రతిపాదన చేసింది.

★భూ సమీకరణ విధానంలో అసైన్డ్ భూములు ఇచ్చిన రైతులకూ.. పట్టా భూములు ఇచ్చిన రైతులతో సమానమైన ప్లాట్లను ఇవ్వాలని ప్రతిపాదించారు.

★రాజధాని ప్రాంతంలో రైతుల కౌలును మరో ఐదేళ్లు పొడిగించాలని బిల్లులో ప్రతిపాదించారు. భూములు లేని కూలీలకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌ను 5వేలకు పెంచాలని ప్రతిపాదన చేశారు.

## తూత్తుకుడి లో చమురు శుద్ధి కేంద్రం

★తూత్తుకుడి రూ.40 వేల కోట్ల వ్యయంతో ముడిచమురు శుద్ధీకరణ కేంద్రం నెలకొల్పేందుకు రాష్ట్ర మంత్రి వర్గం అంగీకరించిది.అల్‌కెరాఫీ సంస్థ ఆధ్వర్యంలో కొత్త చమురు శుద్ధీకరణ కేంద్రం నెలకొల్పేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.



★ అదే విధంగా శ్రీపెరుంబుదూరులో చైనాకు చెందిన వింటెక్ ఎలక్ట్రికల్ వాహనాల తయారీ కర్మాగారం ఏర్పాటు చేయడానికి కూడా మంత్రివర్గం అంగీకరించిది.

★దక్షిణాది జిల్లాల్లో కొత్త ఆరు పరిశ్రమలను ప్రారంభించడానికి కూడా మంత్రివర్గం అంగీకరించింది.

★'హైడ్రోకార్బన్' పథకం–

★కేంద్రం నిర్ణయం––హైడ్రోకార్బన్ పథకానికి కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ అనుమతి పొందాల్సిన అవసరం లేదని, ప్రజల అభిప్రాయాలు కోరాల్సిన అవసరం లేదని కేంద్రం ప్రకటించింది.

★తమిళనాడు డిమాండ్ ––

హైడ్రోకార్బన్ బావులు ఏర్పాటు చేసేందుకు సంబంధిత సంస్థ కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ అనుమతి పొందాలి. ఆ ప్రాంతానికి చెందిన ప్రజల అభిప్రాయాలు కోరాలి.

ఈ పథకంతో కావేరి పీఠభూమి ప్రాంతంలో ప్రజల జీవనాధారం దెబ్బతింటుంది. సముద్రతీర జిల్లాల్లో హైడ్రోకార్బన్ ప్రాజెక్టులను అమలు చేస్తే తమిళ రైతులు తీవ్రంగా నష్టపోతారు.

హైడ్రోకార్బన్ ప్రాజెక్టులను అమలు చేయదలచిన ప్రాంతాల్లో తప్పనిసరిగా ప్రజాభిప్రాయసేకరణ చేపట్టాలి.

## దాడుల్లో కేంద్ర సహాయానికి ఆధార్ తప్పనిసరి

★ఉగ్ర దాడులు, మతకలహాల్లో గాయపడిన వ్యక్తులు లేదా వారి కుటుంబీకులకు కేంద్ర ప్రభుత్వం అందించే పథకం నుంచి ఆర్థిక సాయం పొందాలంటే ఆధార్ తప్పనిసరి అని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.




★ఉగ్ర దాడిలో గాయపడిన వారు లేదా వారి కుటుంబీకులు, నక్సల్ దాడి బాధితులు, మతకలహాలల బాధితులు, భారత సరిహద్దుల్లో కాల్పులు, పేలుళ్ల బాధితులు భారత ప్రభుత్వం అందించే పథకానికి అర్హులవ్వాలంటే తప్పనిసరిగా తమ ఆధార్ గుర్తింపును తెలియపరచాలి.

★ఈ పథకం కింద అర్హులైన వ్యక్తులకు ఆధార్ గుర్తింపు సంఖ్య లేకపోతే వెంటనే దానికి దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది.

★అసోం, మేఘాలయలో తప్ప దేశంలో మిగిలిన అన్ని రాష్ట్రాలకు ఈ నియమం వర్తిస్తుంది.

★ఆ రెండు రాష్ట్రాలలో ఆధార్ నమోదు ఇంకా పూర్తికానందున వాటికి ఈ సూచన వర్తించదు.

★ ఈ సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అర్హులకు అందజేస్తాయి. వారి నుంచి కేంద్రానికి ప్రతిపాదన అందినప్పుడు రాష్ట్రాలకు కేంద్రం ఆ మొత్తాన్ని చెల్లిస్తుంది.

## భద్రత పై కేంద్రం ముందుకు

★ప్రజా రవాణా వాహనాల్లో మహిళలు, చిన్నారుల భద్రతకు ఉద్దేశించిన పర్యవేక్షణ కేంద్రాల ఏర్పాటులో రాష్ట్రాలు తగినంత పురోగతి సాధించలేదని కేంద్రం పేర్కొంది.



★వీటిని త్వరితగతిన నెలకొల్పేందుకు తోడ్పాటు అందించడానికి కేంద్రం ముందుకు వచ్చింది.

★ఇందుకు ఫిబ్రవరి 15లోగా తమకు సమాచారమివ్వాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కోరింది.

★ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, రవాణా కమిషనర్లకు కేంద్రం లేఖలు రాసింది.

★2019, జనవరి 1, ఆ తర్వాతి నుంచి నమోదైన వాహనాలన్నింటికీ వాహనాల ట్రాకింగ్ వ్యవస్థలను, అత్యవసర మీటలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

★వీటి ద్వారా వాహనాల రాకపోకలను పర్యవేక్షించేందుకు సుమారు రూ.463.90 కోట్లతో పర్యవేక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని భావించింది.

## సీఏఏను వ్యతిరేకిస్తూ పంజాబ్ అసెంబ్లీ తీర్మానం

★పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ కేరళ ప్రభుత్వం ఇటీవల అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించగా.. తాజాగా పంజాబ్ ప్రభుత్వం కూడా అదే నిర్ణయం తీసుకుంది.



★సీఏఏను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అధికార కాంగ్రెస్ తీసుకొచ్చిన తీర్మానానికి పంజాబ్ అసెంబ్లీ ఆమోద ముద్ర వేసింది.

★పంజాబ్‌కు మంత్రి బ్రహ్మ మోహీంద్ర ఈ తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. "కేంద్రం ప్రవేశపెట్టిన సీఏఏ, దేశ వ్యాప్తంగా అశాంతికి, నిరసనలకు కారణమైంది. స్వేచ్ఛా, సమానత్వంతో ఉన్న ప్రజాస్వామ్యానికి ఈ బిల్లు వ్యతిరేకం. మతం ఆధారంగా పౌరసత్వాన్ని కల్పించడంతో దేశంలోని కొన్ని వర్గాల భాష, సంస్కృతి ప్రమాదంలో పడే అవకాశం ఉంది." అని పంజాబ్ ప్రభుత్వం ఆ తీర్మానంలో పేర్కొంది.

★కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రవేశపెట్టగా.. ఒక్క భాజపా ఏకైక ఎమ్మెల్యే మినహా మిగతా సభ్యులంతా ఆమోదముద్ర వేశారు.

★మరోవైపు ఈ చట్టాన్ని సవాల్ చేస్తూ కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. సీఏఏకు వ్యతిరేకంగా సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ వేసిన తొలి రాష్ట్రం కేరళనే.

★ కేంద్రం ప్రవేశపెట్టిన పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ తీర్మానం చేయాలని మహారాష్ట్ర ప్రభుత్వం జనవరి 19వ తేదీన నిర్ణయించుకుంది.

## రెండో తేజస్ ప్రారంభం

★దేశంలోనే మొట్టమొదటి ప్రైవేటు రైలుగా గుర్తింపు పొందిన లక్నో – ఢిల్లీ తేజస్ ఎక్స్‌ప్రెస్ రైలు విజయవంతం అవడంతో జనవరి 17వ తేదీన అహ్మెదాబాద్ నుంచి ముంబై మార్గం మధ్య రెండో తేజస్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించారు.



★ రైల్వే, వాణిజ్య శాఖ మంత్రి పీయుష్ గోయల్, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కలిసి అహ్మెదాబాద్–ముంబై తేజస్ ఎక్స్‌ప్రెస్ రైలును జనవరి 17 న ప్రారంభించారు.

★అన్ని రైళ్ల టికెట్స్ తరహాలో ఈ రైలు టికెట్స్‌ని రైల్వే రిజర్వేషన్ కౌంటర్స్‌లో బుక్ చేసుకునే వీలు లేదు. కాకపోతే ఐఆర్‌సీటీసీ అధికారిక ఏజెంట్స్ ద్వారా టికెట్ బుక్ చేసుకోవచ్చు.

★రైలు సామర్థ్యం ––పూర్తి ఏసి సౌకర్యంతో నడిచే ఈ రైలులో ఒక్కోదాంట్లో 56 సీట్ల కెపాసిటీతో రెండు ఎగ్జిక్యూటివ్ క్లాస్ చైర్ కార్స్, 78 సీట్ల సామర్థ్యంతో 8 చైర్ బోగీలు ఉన్నాయి.

★అహ్మదాబాద్ నుంచి బయలుదేరే ఈ ఎక్స్‌ప్రెస్ నదియాద్, వడోదర, బరూచ్, సూరత్, వాపి, బొరివలి మీదుగా ముంబైకు చేరుకుంటుంది.

## అరుదైన వ్యాధులకు పదిహేను లక్షల సహాయం

★ అరుదైన వ్యాధులతో సతమతమవుతున్న రోగులకు 'రాష్ట్రీయ ఆరోగ్య నిధి పథకం' కింద ఏకకాలంలో సహాయం అందించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.

★ఈ పథకం కింద రూ.15 లక్షల వరకు ఆర్థిక సాయం అందించనున్నారు.




★ దీనిపై కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇప్పటికే ముసాయిదా కూడా రూపొందించింది.. దానిపై ప్రజల తమ అభిప్రాయాలు తెలిపేందుకు ఫిబ్రవరి 10 వరకు గడువు పెట్టింది.

★ ఈ పథకానికి దేశంలోని నిరు పేద కుటుంబాలతో పాటు జనాభాలోని 40 శాతం మంది అర్హులు అయ్యే అవకాశం ఉంది.

★ప్రభుత్వ పరిధిలోని మూడో అంచెలో ఉన్న ఆస్పత్రుల్లో పొందే చికిత్సలకే ఈ సాయం పరిమితం చేయనున్నారు.

★వీటిలో ఎముకలు పెళుసుబారి విరిగిపోతుండడం, థలసేమియా, హీమోఫిలియా వంటి వ్యాధులు ఈ పథకం పరిధిలోకి తీసుకురానున్నారు.

★ సంబంధిత వ్యక్తులు, సంస్థల నుంచి వచ్చే ఆన్‌లైన్ విరాళాల ఆధారంగా రోగుల చికిత్స వ్యయాన్ని ప్రభుత్వం భరించనుంది.

★సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి సాయం పొందుతున్నా అది కూడా అంతంత మాత్రంగానే వస్తుంది.

## నిజామాబాద్ లో పసుపు ప్రమోషన్ హబ్

★తెలంగాణలో పసుపు ప్రమోషన్ హబ్ ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

★నిజామాబాద్ కేంద్రంగా సుగంధ ద్రవ్యాల మార్కెటింగ్ ప్రమోషన్ హబ్ కార్యకలాపాలు కొనసాగనున్నాయి.

★ఈ క్రమంలో తెలంగాణ ప్రాంతానికి చెందిన అన్ని రకాల సుగంధ ద్రవ్యాల అభివృద్ధి, మార్కెటింగ్ కోసం బోర్డు తరహాలో పూర్తి అధికారాలతో కూడిన ఆధునిక వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు.



★టీఐఈఎస్ పథకం కింద ద్రవ్యాల మార్కెటింగ్ హబ్ కోసం మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్రం భారీగా నిధులు కేటాయించనుంది.

★నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో పసుపు పంట బాగా పండుతుంది. దీంతో ఈ ప్రాంతంలో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని చాలా కాలంగా డిమాండ్ ఉంది.

## సివిల్ డ్రోన్ల ధృవీకరణ పథకం

డ్రోన్లకు రిజిస్ట్రేషన్--

★భారత విమానయాన మంత్రిత్వశాఖ సివిల్ డ్రోన్ల ధ్రువీకరణ కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ పథకాన్ని ప్రారంభించింది.

★జనవరి 31 వరకు ఆపరేటర్లందరూ తమంతట తాము ఈ వాలంటరీ రిజిస్ట్రేషన్ పథకం కింద డ్రోన్లను రిజిస్టర్ చేసుకోవాలని సూచించింది.



★ఈ నిర్ణయం వెనుక నేపథ్యం--ఇరాన్ అగ్రశ్రేణి మేజర్ జనరల్ సులేమానీని అమెరికా దళాలు డ్రోన్ దాడితో హత్య చేసిన ఘటన తర్వాత కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.

★రిజిస్టర్ చేసుకోని వారిపై భారతీయ శిక్షా స్మృతి, విమానయాన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటారు.

★రిజిస్ట్రేషన్ విధానం,అంశాలు--సివిల్ డ్రోన్లను, ఆపరేటర్లను గుర్తించడానికి కేంద్ర ప్రభుత్వం వన్‌టైమ్ రిజిస్ట్రేషన్ అవకాశాన్ని కల్పించింది.

★డ్రోన్ వినియోగదారులందరూ జనవరి 31లోగా ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి.

★ఆన్‌లైన్‌లో ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసుకోవడం ద్వారా డ్రోన్ రసీదు సంఖ్య(డీఏఎన్), యాజమాన్య రసీదు సంఖ్య(ఓఏఎన్) పొందుతారు.

★ఈ నంబర్లు దేశంలోని డ్రోన్లను ధ్రువీకరించడానికి తోడ్పడతాయి.

★ఫిక్కీ కమిటీ సహ వ్యవస్థాపకులు అంకిత్ మెహతా తెలిపిన ప్రకారం ,దేశంలో దాదాపు 50వేల నుంచి 60వేల అక్రమ డ్రోన్లు ఉన్నాయి.

★జనవరి 3వ తేదీన అమెరికా దళాలు డ్రోన్ సాయంతో ఇరాన్ మేజర్ జనరల్ సులేమానీని హత్య చేసింది. దీంతో భారత్‌కు చెందిన ఓ సీనియర్ అధికారి అనుమతులు లేని డ్రోన్లపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని వెల్లడించారు.

★డీజీసీఏ 2018 ఆగస్టు 27న భారత్‌లోని సివిల్ డ్రోన్ల నియంత్రణకు (సివిల్ ఏవియేషన్ రిక్వైర్‌మెంట్స్)సీఏఆర్‌ను జారీ చేసింది.

★దీని నిబంధనల కింద ఆపరేటర్లు ఏకీకృత గుర్తింపు నంబర్(యూఐఎన్) సహా ఇతర అనుమతులు తీసుకోవాలని సూచించింది.

## జమ్మూకాశ్మీర్లో ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన

★జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలోని ఉద్ధంపూర్‌లో ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెనను నిర్మిస్తున్నారు.

★ఈ వంతెనను వచ్చే 2021 నాటికి పూర్తి చేయనున్నారు.

★కొంకణ్ రైల్వేస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ గుప్తా

★ఇప్పటికే బ్రిడ్జ్ ఆర్చ్ చాలా వరకు పూర్తి అయ్యింది. దాని ఎత్తు ఈఫిల్ టవర్ కంటే 35 మీటర్లు ఎక్కువ.




★బ్రిడ్జిని, టన్నెళ్లను నిర్మించడం చాలా కష్టంతో కూడుకున్న పని.

★ జమ్మూకాశ్మీర్‌ను దేశంలో ఇతర ప్రాంతాలతో కలిపేందుకు 1997లో అప్పటి ప్రధాని దేవెగౌడ ప్రపంచంలోనే ఎత్తైన ఈ వంతెన నిర్మాణానికి పునాదిరాయి వేశారు.

★ఈ రైల్వే వంతెన పొడవు 1.3 కిలోమీటర్లు.

★ఈ వంతెనను చీనాబ్ నదిపై నిర్మిస్తున్నారు. కాశ్మీర్ లోయ ప్రాంతాన్ని మిగతా ప్రాంతాలతో అనుసంధానం చేయడానికి ఉపయోగపడుతుంది.

★జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని కవూరి గ్రామం ప్రాంతంలో కాట్రా –బనిహాల్ రైల్వే లైన్ మీద ఈ వంతెనను నిర్మించనున్నారు.

★ నదిపై 359 మీటర్ల ఎత్తు, 1.3 కిలోమీటర్ల పొడవైన ఈ రైల్వే వంతెన కశ్మీర్ లోయలోని రియాసీ జిల్లాలో మారుమూల గ్రామాలను కలుపుతుంది.మరియు ఫ్రాన్స్‌లోని ప్యారిస్‌లో ఉన్న ఈఫిల్ టవర్ కన్నా దాదాపు 30 మీటర్లు ఎక్కువ ఎత్తు ఉంటుంది.



★రూ.12వేల కోట్లతో కొంకణ్ రైల్వే ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపట్టింది. 2004లో ప్రారంభమైన ఈ వంతెన పనులు అధిక గాలుల ప్రభావంతో భద్రతా కారణాల దృష్ట్యా 2008లో నిలిచిపోయాయి.

★ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఈ వంతెన గంటకు 260 కిలోమీటర్ల వేగంతో వచ్చిన గాలులను కూడా తట్టుకోగలదు.

★దాదాపు దీని జీవిత కాలం 120 సంవత్సరాలు.

★ కాట్రా, బనిహాల్ ప్రాంతాల మధ్య ఈ వంతెన కీలక మార్గం కానుంది. నదికి రెండు చివరల్లో కాకుండా మధ్యలో ఎలాంటి సపోర్టు లేకుండా ఉన్న వంతెనల్లో ఇది ప్రపంచంలోనే ఏడోది కానుండటం విశేషం.

★ఈ వంతెన పూర్తయిన అనంతరం భారత రైల్వే దీని మీది నుంచి బంగీ జంప్ వంటి సాహస కృత్యాలు నిర్వహించనుంది.

★ భారత రైల్వే ప్రపంచంలోనే అతి ఎత్తైన రైల్వేను నిర్మిస్తోంది.భారత దళాలకు ఇదో వ్యూహాత్మక ఆస్తిగా ఉంటుంది.

## సోలార్ విద్యుత్ ఉత్పాదక రంగంలోకి 'సింగరేణి'

దేశంలోనే థర్మల్, సోలార్ విద్యుత్ ఉత్పాదక రంగంలోకి అడుగుపెట్టిన తొలి బొగ్గు కంపెనీగా 'సింగరేణి' నిలిచింది.



★ఈ సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న 220మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ పవర్ ప్లాంటులలో తొలి ప్లాంటు (ఐదు మెగావాట్లు) విద్యుత్‌ను 33కిలోవాట్స్ పవర్‌లైనుకు సింక్రనైజ్ చేసి, సోలార్ విద్యుత్ ఉత్పాదకతను ప్రారంభించింది.

★మంచిర్యాలలోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో పూర్తయిన తొలిదశ ఐదు మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంటు

విద్యుత్ ఉత్పాదనను గ్రిడ్‌కు జనవరి 10వ తేదీన అనుసంధానం చేశారు.

★సంస్థ సీఎండీ ఎన్.శ్రీధర్

★ఈ ఏడాది ఆగస్టు నాటికి 220మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తి చేయనున్నారు.

## అమలులోకి వచ్చిన 'పౌరసత్వ (సవరణ) చట్టం

★పౌరసత్వ సవరణ చట్టం (CAA)జనవరి 10,2020 నుంచి అమల్లోకి వచ్చింది.




★ ఈ మేరకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ అధికారికంగా తెలిపింది. 'పౌరసత్వ (సవరణ) చట్టం 2019 (47)లోని సెక్షన్ 1లోని సబ్ సెక్షన్ (2) ప్రకారం దాఖలైన అధికారాల మేరకు ఈ చట్టంలోని నిబంధనల అమలుకు 2020 జనవరి 10వ తేదీని కేంద్ర ప్రభుత్వం ఖరారు చేసింది' అని తెలుపుతూ నోటిఫికేషన్ జారీ చేసింది.

★ఈ చట్టానికి సంబంధించిన నిబంధనలను ఇంకా ఖరారు చేయలేదు. 2019 ఏడాది డిసెంబర్ 11న సీఏఏకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది.

★పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్‌లో మతపరమైన అణిచివేతను ఎదుర్కొని 2014 డిసెంబర్ 31 నాటికి భారత్‌కు వచ్చిన హిందూ, సిక్కు, బౌద్ధ, జైన మతాలకు చెందిన వారికి భారత పౌరసత్వం కల్పిస్తామని ఈ చట్టంలో ఉంది.

★కాగా, సీఏఏ పేరుతో దేశంలో తొలిసారి మతం ఆధారంగా పౌరసత్వాన్ని కల్పిస్తున్నారని, రాజ్యాంగంలోని మౌలిక సిద్ధాంతాలను ఈ చట్టం ఉల్లంఘిస్తోందని ఆరోపిస్తూ ముస్లింలతోపాటు విపక్ష పార్టీలు ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నాయి.

## బొగ్గు తవ్వకాల నియమాల సరళీకరణ

★ఖనిజ చట్టాల సవరణ –ఆర్డినెన్స్ జారీకి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

★పెట్టుబడులను ఆకర్షించేందుకు, దేశీయంగా బొగ్గు ఉత్పత్తిని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఖనిజ చట్టాలను మారుస్తున్నది.

★జనవరి 8న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో సమావేశమైన కేంద్ర క్యాబినెట్ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.



★ ఇది బొగ్గు గనుల కోసం ఏ సంస్థ అయినా పోటీపడేందుకు దోహదం చేస్తున్నది. ప్రస్తుతం బొగ్గు గనుల వేలంలో బొగ్గు తవ్వకాలు చేస్తున్న సంస్థలే పాల్గొనాలి.

★ఈ క్రమంలో గనులు, ఖనిజాల (అభివృద్ధి, నియంత్రణ) చట్టం 1957, బొగ్గు గనులు (స్పెషల్ ప్రొవిజన్స్) చట్టం 2015లను సవరిస్తూ ఖనిజ చట్టాల సవరణ ఆర్డినెన్స్ 2020 జారీకి క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

★ దీంతో నిర్దేశిత సూచనలను పాటించిన ఏ సంస్థ అయినా బొగ్గు గనుల కోసం బిడ్లను దాఖలు చేయవచ్చు.

★ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి

★సవరించిన నిబంధనల ప్రకారం ఈ నెలలోనే తొలి వేలం నిర్వహించనున్నారు.

★ గరిష్ఠంగా 40 బొగ్గు గనులు వేలానికి వచ్చే వీలు ఉంటుంది.

★ తాజా నిర్ణయం వల్ల విదేశాల నుంచి బొగ్గు దిగుమతులు తగ్గిపోయి, దేశీయంగా పోటీ వాతావరణం నెలకొననుండగా, ప్రభుత్వ రంగ సంస్థ కోల్ ఇండియా లిమిటెడ్ గుత్తాధిపత్యానికీ తెర పడనున్నది.

★ కోల్ ఇండియాకు ప్రభుత్వం నుంచి తగిన మద్దతు కల్పిస్తూ, 2023 నాటికి 100 కోట్ల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకునేలా గనులను ప్రభుత్వం కేటాయిస్తుంది.

★బొగ్గు నిల్వలపరంగా ప్రపంచంలో భారత్ నాలుగో స్థానంలో ఉంది.అయినప్పటికీ గత ఆర్థిక సంవత్సరం 235 మిలియన్ టన్నుల బొగ్గను దిగుమతి చేసుకున్నాం .

★1973లో భారతీయ బొగ్గు రంగం జాతీయకరణ జరిగింది.

★ దీంతో విదేశీ పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుందన్న ఆశాభావాన్ని ఇండియన్ స్టీల్ అసోసియేషన్ (ఐఎస్ఏ) వ్యక్తం చేసింది.

★ ఏటా 15 బిలియన్ డాలర్లకుపైగా బొగ్గు దిగుమతులు భారత్‌లోకి వస్తున్నాయి.

★ ఈ మార్చి 31తో ప్రస్తుత గనుల లీజు గడువు తీరిపోతుండటంతో ఉత్పత్తికి విఘాతం కలుగకుండా ఇనుప ఖనిజం, ఇతర ఖనిజాల గనుల వేలాన్ని ముగించేందుకు అనుమతి ఇచ్చింది.

★ ఈశాన్య గ్యాస్ గ్రిడ్‌కు రూ.5,559 కోట్లను అందించాలని నిర్ణయించారు.

★ ఈశాన్య రాష్ట్రాల వ్యాప్తంగా 1,656 కిలోమీటర్ల మేర ఈ నాచురల్ గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్టు నడుస్తోంది.

★ నీలాచల్ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్‌లో వ్యూహాత్మక వాటా విక్రయానికీ కేంద్ర క్యాబినెట్ అంగీకారం తెలిపింది.

★ ఈ సంస్థలో వాటాలున్న ఆరు ప్రభుత్వ రంగ సంస్థలకు వాటిని అమ్ముకోవచ్చు.

★ నీలాచల్ ఇస్పాత్‌లో ఎంఎంటీసీకి అత్యధికంగా 49.78 శాతం వాటా ఉన్నది. ఓఎంసీకి 20.47 శాతం, ఐపీఐసీవోఎల్‌కు 12 శాతం, ఎన్ఎండీసీకి 10.10 శాతం వాటాలున్నాయి. ఎంఈసీవోఎన్, బీహెచ్ఈఎల్‌కు 0.68 శాతం చొప్పున వాటాలున్నాయి.

## చిత్తూరు జిల్లాలో అమ్మఒడి పథకం ప్రారంభం

★ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పేదింటి తల్లులకు ఇచ్చే కానుక గా అమ్మఒడి పథకాన్ని జనవరి 9వ తేదీన ప్రారంభించారు.

★ ఈ పథకం కింద అర్హులైన లబ్దిదారులకు యేడాదికి రూ.15వేలు ఇస్తారు.



★ఈ పథకాన్ని జనవరి 9వ తేదీన చిత్తూరు జిల్లాలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు.

★ పిల్లల్ని బడికి పంపే పేద తల్లులకు ఈ పథకం కానుకగా ఇస్తున్నారు.

★అమ్మ ఒడి పథకం కింద ప్రతి తల్లికి ఏటా రూ.15 వేలు అందజేస్తారు.

★ రాష్ట్రంలో 82 లక్షల మంది విద్యార్థులకు అమ్మ ఒడి మేలు చేస్తుంది.

★. నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తారు .

★ ఆర్టికల్ 21ఏ ప్రకారం 6 నుంచి 14 ఏళ్ల పిల్లలకు విద్యా ప్రాథమిక హక్కని, ప్రపంచంతో పోటీపడి విద్యార్థులు చదువుకోవాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

★ అమ్మ ఒడి సొమ్మును బ్యాంకులు.. పాత అప్పులు సరిచేసుకునేందుకు వాడే వీలు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

## దివాలా స్మృతి కి సవరణలు

★దివాలా పరిష్కార ప్రక్రియ సమర్పించకుండా నిషేధానికి గురైన వ్యక్తులకు, లిక్విడేషన్ ప్రక్రియలో ఉన్న కంపెనీ ఆస్తులను రుణదాత విక్రయించకుండా నిబంధనలను ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఐబీబీఐ) సవరించింది.

★లిక్విడేషన్‌ను ప్రకటించిన 90 రోజుల్లోగా రుణదాత సైతం




దివాలా ప్రక్రియ, లిక్విడేషన్ ప్రక్రియ ఖర్చుల్లో తన వాటా ఇవ్వాల్సి ఉంటుంది.

★ దివాలా స్మృతి(ఐబీసీ) అనేది వ్యాపారం చేయలేక ఒత్తిడిలో పడ్డ కంపెనీలకు ఒక నిర్దిష్ట సమయానికి లోబడి పరిష్కార ప్రణాళికను అందజేస్తుంది.

★ ఒక వేళ ఆ పరిష్కార ప్రక్రియ కార్యరూపం దాల్చలేని పక్షంలో కంపెనీలు లిక్విడేషన్ ప్రక్రియకు వెళ్లవచ్చు. ఈ నిబంధనల మార్పులు జనవరి 6 నుండి అమల్లోకి వచ్చాయి.

## అమ్మఒడి పథకంలో మినహాయింపులు

★అమ్మఒడి పథకంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రస్తుతానికి స్వల్ప ఊరటని కల్పించింది. అయితే ఇది ఒక్కసారికి మాత్రమే వర్తిస్తుంది.

★అమ్మఒడికి ఉన్న అర్హతల్లో ఏడాదిలో 75 శాతం అటెండెన్స్ ఉండాలి.

★ అయితే ఈ పథకాన్ని ఇప్పుడే తీసుకు వస్తున్నందున, ప్రజల్లో అవగాహన లేనందున ఈ అర్హత నుంచి ఈసారికి మినహాయింపు ఇస్తున్నారు. వచ్చే ఏడాది నుంచి మాత్రం ఇది తప్పనిసరి.

★అమ్మఒడి పథకంలో 75 శాతం హాజరు నిబంధనకు ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది.




★హాజరుతో సంబంధం లేకుండా అర్హులైన వారందరికీ అమ్మఒడి పథకం కింద ఆర్థిక సాయాన్ని అందించనుంది.

★అనాథ పిల్లల విషయంలోను అమ్మఒడి పథకంలో భాగంగా సగం డబ్బు అనాథాశ్రమానికి, మిగతా సగం పిల్లల పేరుపై డిపాజిట్ చేస్తారు.

★ అమ్మఒడి పథకం అర్హతకు 300 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగించవద్దు.

## రాష్ట్రాలకు జాతీయ విపత్తు సహాయ నిధులు

★జాతీయ విపత్తు సహాయ నిధి (ఎన్డీఆర్ఎఫ్) కింద కేంద్ర ప్రభుత్వం ఏడు రాష్ట్రాలకుగానూ రూ.5,908 కోట్లు విడుదల చేసింది.

★ అయితే వరద సాయానికి కేంద్రం ఎంపిక చేసిన రాష్ట్రాల్లో కేరళ రాష్ట్రం పేరు లేదు.



★ గత రెండేళ్లుగా కేరళ భారీ వరదలు సంభవించాయి.

★ కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలోని అత్యున్నత స్థాయి కమిటీ ఈ ఏడు రాష్ట్రాలను ఎంపిక చేసింది.

★వీటిలో ఉత్తర ప్రదేశ్, కర్నాటక, త్రిపుర, అసోం సహా నాలుగు బీజేపీ పాలిత రాష్ట్రాలు ఉండగా... మిగతా వాటిలో మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ ఉన్నాయి.

★ఎన్డీఆర్ఎఫ్ నుంచి ఏడు రాష్ట్రాలకు విడుదల చేసిన రూ.5908.56 కోట్లలో... ఒక్క కర్నాటకకే రూ.1869.85 కోట్లు దక్కాయి. అసోంకు రూ. 616.63 కోట్లు, హిమాచల్ ప్రదేశ్‌కు రూ.284.93 కోట్లు, మధ్య ప్రదేశ్‌కు రూ. 1749.73 కోట్లు, మహారాష్ట్రకు రూ. 956.93 కోట్లు, త్రిపురకు రూ.63.32 కోట్లు, ఉత్తర ప్రదేశ్‌కు రూ. 367.17 కోట్లు మేర నిధులు విడుదలయ్యాయి.

★ఇంతకు ముందు కేంద్రం మధ్యంతర సాయం కింద నాలుగు రాష్ట్రాలకు రూ.3200 కోట్ల నిధులు విడుదల చేసింది.

★మధ్యంతర సాయం అందుకున్న రాష్ట్రాల్లో కర్నాటక (రూ. 1200 కోట్లు), మధ్య ప్రదేశ్ (రూ.1000 కోట్లు), మహారాష్ట్ర (రూ.600 కోట్లు), బీహార్ (రూ. 400 కోట్లు) ఉన్నాయి.

★2018లో కేరళలో మొదటిసారి వరదలు వచ్చినప్పుడు రూ.20 వేల కోట్ల నష్టం వచ్చినట్టు అంచనా వేస్తే.. అప్పట్లో కేంద్రం రూ.600 కోట్లు ఇచ్చింది.

★నీటిమట్టాలు తగ్గిన తర్వాత మొత్తం నష్టం రూ.40 వేల కోట్లుగా ఉండింది.

★ 2019 వరదల్లో రూ. 2101 కోట్ల మేర నష్టం వాటిల్లినట్టు కేరళ విపత్తు నిర్వహణ సంస్థ అంచనా వేసింది.

★గతేడాది సెప్టెంబర్‌లో ఏడుగురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం వరద ప్రాంతాల్లో పర్యటించి వెళ్లింది.

★జాతీయ విపత్తు సంఘటిత నిధి పేరును జాతీయ విపత్తు సహాయనిధి గా 2010 సెప్టెంబర్లో మార్చారు.

★రాష్ట్ర విపత్తు సహాయ నిధికి కేంద్రం చెల్లించే వాటా 25 శాతం నుండి తొంభై శాతానికి పెంచింది.

## సామాజిక ప్రభావ కంపెనీ'ల ఏర్పాటు చట్టం

★నూతనంగా 'సామాజిక ప్రభావ కంపెనీ'లను ఏర్పాటు చేస్తూ కొత్త చట్టం తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.




★సామాజిక ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేసే ఈ కంపెనీల్లోకి మరిన్ని ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించేలా చూడాలని కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ భావిస్తోంది.

★బ్రిటన్ వంటి దేశాల్లో ఇలాంటి కంపెనీలు ఉన్నా, భారత్‌లో ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నాయి. సమీప ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ఇవి కృషి చేస్తాయి.

★ప్రస్తుతం ఎలాంటి లాభాపేక్ష లేకుండా పనిచేసే కంపెనీలను 'సెక్షన్–8 కంపెనీ'లుగా వ్యవహరిస్తుంటారు.

★వీటికి వచ్చే లాభాలను వాటాదార్లకు పంపిణీ చేయరు.

★ కేవలం సామాజిక కార్యక్రమాలకే ఉపయోగిస్తారు. నూతనంగా ఏర్పాటు చేయనున్న 'సామాజిక ప్రభావ కంపెనీ'ల లాభాల్లో కొంత మొత్తాన్ని వాటాదార్లకు ఇవ్వడానికి వీలుకలిగించేలా ప్రభుత్వం నిబంధనలు రూపొందించనుంది.

★ సెక్షన్–8 కంపెనీల పరిధిని మరింత విస్తరించి 'సామాజిక ప్రభావ కంపెనీ'లకు రూపకల్పన చేస్తారు.

## ఆరోగ్య శ్రీ పైలెట్ ప్రాజెక్ట్ అమలు

★ఆరోగ్య శ్రీ కింద 2059 వైద్య సేవలు అందనున్నాయి.

★పశ్చిమగోదావరి జిల్లాలోని ఏలూరులో ఆరోగ్యశ్రీ పైలెట్ ప్రాజెక్ట్ ను జగన్ ప్రారంభించారు.

★రాష్ట్రవ్యాప్తంగా 1.42కోట్ల ఆరోగ్య శ్రీ కార్డులు అందజేశారు.

★300 ఇళ్లకు ఒక ఆశా వర్కర్ ఉంటారు.గ్రామ సచివాలయాలతో ఆశావర్కర్లు అనుసంధానంగా పని చేస్తారు.

★విశ్రాంతి సమయంలోనూ రోగులకు రూ.5వేలు సాయం చేస్తారు.



★వైద్యం ఖర్చు రూ.1000 దాటితే ఆరోగ్యశ్రీ వర్తింపచేస్తారు.

★ఇంతకు ముందు 1059 వైద్యసేవలు ఉండేవి.. మరో వెయ్యి సేవలకు పెంచారు.

★ఫిబ్రవరి 1 నుంచి క్యాన్సర్ రోగి రూపాయి కూడా ఖర్చు పెట్టక్కర్లేదు. క్యాన్సర్ రోగులకు పూర్తిగా వైద్య ఖర్చు ప్రభుత్వమే భరిస్తుంది.

★ఆరోగ్య శ్రీ కార్డులకు క్యూఆర్ బార్ కోడ్ ఉటుంది. ప్రతి నెలా ఒక్కో జిల్లాలో అమలు చేసుకుంటూ వెళ్తారు.

★ఏప్రిల్ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ అమలు చేయనున్నారు.

## త్రిభుజాకారంలో పార్లమెంట్

★ కేంద్ర ప్రభుత్వం కొత్త పార్లమెంట్ భవనాన్ని త్రిభుజాకారంలో నిర్మించనుంది.

★త్రిభుజాకార పార్లమెంటు భవనంలో నిర్మించే నూతన లోక్‌సభను దాదాపు తొమ్మిది వందల మంది కూర్చునేందుకు వీలుగా తీర్చిదిద్దుతారు.

★త్రిభుజాకారా పార్లమెంటుకు ఎదురుగా ప్రధాన మంత్రి కొత్త కార్యాలయం, నివాసం ఉంటుంది. దాని పక్కనే కేంద్రీకృత సచివాలయాన్ని నిర్మించే ప్రతిపాదన పరిశీలనలో ఉంది.

★ప్రస్తుతం రైల్ భవన్ ఉన్న ప్రాంతంలో ప్రధాన మంత్రి నూతన కార్యాలయం, నివాస భవనాల నిర్మాణం జరగవచ్చు.

★ప్రస్తుత పార్లమెంటు భవనంలోని వాహనాలు నిలిపే ప్రాంతంలో కొత్త పార్లమెంటు భవనాన్ని త్రిభుజాకారంలో నిర్మిస్తారు.

★రాజ్‌పథ్‌లోని వ్యవసాయం, సమాచార తదితర శాఖల భవనాలను కూల్చివేసి అక్కడ కేంద్రీకృత సచివాలయ భవనాన్ని కట్టాలనుకుంటున్నారు.



★ఎనిమిది అంతస్థులతో నిర్మించే నూతన సచివాలయం ఆత్యంత ఆధునికంగా ఉంటుంది.

★ నూతన త్రిభుజాకార పార్లమెంట్ ముందు 75 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవ జ్ఞాపికగా ఒక దిగ్గజ స్థూపాన్ని (ఐకానిక్ టవర్) నిర్మించే ప్రతిపాదన పరిశీలనలో ఉంది.

★. రాష్ట్రపతి భవనం ఎదురుగా ఉన్న రాజ్‌పథ్ (సెంట్రల్ విస్టా) ఉన్న దాదాపు రెండున్నర కిలోమీటర్ల రోడ్డు ప్రాంతాన్ని నూతన భారత దేశానికి చిహ్నంగా రూపాంతరం చేయనున్నారు.

★ఈ నిర్ణయానికి అనుగుణంగా రాజ్‌పథ్ రోడ్డు, దానికి ఇరుపక్కల ఉన్న భవనాలను కూల్చివేసి వాటి స్థానంలో దేశ సంస్కృతికి అద్దం పట్టే కట్టడాలను నిర్మించే ప్రతిపాదనలు సిద్ధవౌతున్నాయి.

★ ఈ నిర్మాణ ప్రతిపాదనల ప్రకారం త్రిభుజకార పార్లమెంటుతోపాటు పలు దిగ్గజ భవనాలు, స్థూపాన్ని నిర్మించనున్నారు.

★ రాష్ట్రపతి భవన్ ముందు భాగంలో ఇరువైపుల ప్రధాన మంత్రి కార్యాలయం, రక్షణ, ఆర్థిక, హోం శాఖల భవనాలుండే సౌత్ బ్లాక్ నార్త్ బ్లాక్‌లను ప్రదర్శన శాలలుగా మార్చనున్నారు.

★. త్రిభుజాకార నూతన పార్లమెంటు, కేంద్ర సచివాలయం, మంత్రుల శాఖా కార్యాలయాల మధ్య రాకపోకల కోసం భూగర్భ రైల్‌ను ఏర్పాటుచేసే ప్రతిపాదన కూడా పరిశీలనలో ఉన్నది.

★నార్త్ బ్లాక్ (ప్రస్తుతం ఆర్థిక, హోంశాఖలున్నాయి), సౌత్ బ్లాక్ (ప్రస్తుతం పీఎంవో, రక్షణ, విదేశీ వ్యవహారాల శాఖలున్నాయి)లను 2 మ్యూజియాలుగా మార్చుతారు. 1857కు ముందు భారత్‌ను ఒకదానిలో, ఆ తర్వాతి భారత్‌ను మరోదానిలో ఆవిష్కరిస్తారు.

★రైల్ భవన్, శాస్త్రి భవన్, వాయు భవన్ సహా పలు భవనాలను కూల్చివేస్తారు. వాటి స్థానంలో రాజ్‌పథ్ వెంబడి 2024 కల్లా 8 అంతస్థులతో కూడిన 10 నూతన భవనాలను నిర్మిస్తారు.

★వాటి ఎత్తు ఇండియా గేట్ కంటే తక్కువగా ఉంటుంది. కొత్తగా నిర్మించే కేంద్ర ఉమ్మడి సచివాలయం దాదాపు లక్ష మంది ఉద్యోగులు విధులు నిర్వర్తించేందుకు వీలుగా ఉంటుంది.

## 6 సరికొత్త రైల్వే కారిడార్ల గుర్తింపు

★దేశవ్యాప్తంగా వేగవంతమైన పలు రైల్వే కారిడార్లను రైల్వేబోర్డు గుర్తించింది.

★హైదరాబ్-పూణే-ముంబాయి (711 కెఎం), ముంబయి-నాసిక్-నాగపూర్ (753), చెన్నై-బెంగళూరు-మైసూరు (435), ఢిల్లీ-చండీగడ్-లుధియానా-జలంధర్-అమృత్‌సర్ (459), ఢిల్లీ-నోయిడా-ఆగ్రా-లక్నో-వారణాసి (865), ఢిల్లీ-జైపూర్-ఉదయ్‌పూర్-అహ్మదాబాద్(886) రూట్లలో హై స్పీకర్ రైళ్లను నడిపించేందుకు సంబంధించిన డి.పి.ఆర్ (డిటేల్డ్ ప్రాజెక్టు రిపోర్టు) ఒక సంవత్సరంలో పూర్తి చేయనున్నారు.



★ ఆరు హై స్పీడ్ రైల్వే కారిడార్లను ముంబాయి-అహ్మదాబాద్ మధ్య నిర్మిస్తున్న హై స్పీడ్ బుల్లెట్ ట్రేన్ రూట్‌తో అనుసంధానం చేస్తారు.

★ హైస్పీడ్ రైల్వే కారిడార్లలో రైళ్లు గంటకు మూడు వందల కిలో మీటర్ల వేగంతో నడుస్తాయి.సెమీ హై స్పీడ్ కారిడార్లలో రైళ్లు గంటకు 160 లేదా అంతకంటే ఎక్కువ వేగంతో నడుస్తాయి.




★భూమి లభ్యత, అమరిక, ప్రయాణికుల రద్దీ అంచనాలను అధ్యయనం చేసిన అనంతరం ఈ మార్గాల్లో హై స్పీడ్ రైళ్లను నడిపించడం అనే అంశంపై నిర్ణయం తీసుకుంటారు.

★ముంబయి-అహమదామాద్ మధ్య నిర్మిస్తున్న హై స్పీడ్ బుల్లెట్ ట్రైన్ పనులు 2023 డిసెంబర్ నాటికి పూర్తి చేయనున్నారు.

## ఎన్‌జిఒల లైసెన్స్ రద్దు

★పలు స్వచ్ఛంద సంస్థల (ఎన్‌జిఒ) లైసెన్స్‌లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది.

★వాటికి అందే విదేశీ విరాళాలపై కూడా చర్యలకు దిగింది.

★ఎన్‌జిఒలను బహిష్కరించడంతో పాటు వేలాది సంస్థల లైసెన్సులను రద్దు చేసింది.




★విదేశాల నుండి అందే విరాళాలకు నిబంధనలను కఠినతరం చేయడంతో పాటు నిధులను కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి తీసుకుంది.

★ఎన్జీవోలు --విరాళాల వివరాలు

1998-99 నుండి 2017-18 వరకు విదేశీ సహాయ నియంత్రణ చట్టం (ఎఫ్‌సిఆర్‌ఎ) కింద మొత్తం రూ. 2.88 లక్షల కోట్లు విరాళాలుగా ఎన్‌జిఒలు స్వీకరించాయి.

1998-99లో విదేశీ విరాళాలు రూ.3,925 కోట్లు కాగా, 2017-18లో రూ.16,902 కోట్లు అంటే నాలుగు రెట్లు పెరిగాయి.

ఒకే ఏడాదిలో రూ.18 వేలకోట్లకు పైగా విదేశీ నిధులు వచ్చాయి.

విదేశీ వనరుల నుండి వచ్చిన విరాళాలలో కూడా పెరుగుదల కనిపించింది. 2014-15లో విదేశీ విరాళాలు రూ.15,297 కాగా, మరుసటి ఏడాదిలో రూ. 17,765కు పెరిగాయి.

2016-17లో గరిష్టంగా రూ. 18వేల కోట్ల రూపాయలను దాటి నిధులు రూ.18,109 కోట్లు అందాయి.

విదేశీ విరాళాలు 1999-2000లోరూ. 4,535 కోట్లు కాగా, మరుసటి ఏడాది రూ. 4,871 కోట్లు.

2001-02లో రూ. 5.047 కోట్లు కాగా, 2002-03లో రూ. 5, 105 కోట్లు వచ్చాయి. ఈ సంఖ్య 2003-04లో రూ.6,257 కోట్ల రూపాయలకు పెరిగింది.

మరుసటి ఏడాది రూ. 7,877 కోట్లకు పెరిగింది. అలాగే 2005-06లో రూ.11 వేల కోట్ల రూపాయలను దాటి 2005-06లో రూ. 11,007 కోట్లకు చేరుకుంది. అయితే 2006-07లో రూ. 9,663కి పడిపోయింది.

2007-08లో రూ. పది కోట్లను దాటి రూ. 10,802 కోట్లకు, మరుసటి ఏడాది రూ. 10,338 కోట్లకు చేరుకోగా, ఆ తర్వాతి సంవత్సరంలో రూ.10,334 కోట్లు.

విదేశీ విరాళాలు 2012-13లో మొదటిసారి రూ. 12వేల కోట్లను దాటి రూ. 12, 614 కోట్లకు చేరుకున్నాయి.

మరుసటి ఏడాదిలో మరింత పెరిగి రూ. 14,853 కోట్లకు చేరుకున్నాయి.

## హోమ్ డెలివరీ పెన్షన్

★ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు 54 లక్షల మంది పేదలకు ఫిబ్రవరి 1వ తేదీ నుండి ఇంటివద్దే పింఛన్లు పంపిణీ చేయనున్నారు.



★ఎన్నికలకు ముందు రాష్ట్రంలో 39 లక్షల మంది మాత్రమే పింఛన్లకు అర్హులుగా ఉండగా,ఇప్పుడు 54.64 లక్షల మందికి ప్రభుత్వం పెన్షన్లు ఇవ్వనున్నారు.

★15.64 లక్షల మందికి కొత్తగా ప్రయోజనం కలగనుంది.

★ గ్రామ, వార్డ్ వాలంటీర్లు పెన్షన్ సొమ్మును అర్హుల ఇంటి దగ్గరకు వచ్చి పంపిణీ చేస్తారు.

★స్పందన కార్యక్రమంలో ఎక్కువగా పెన్షన్లు, ఇళ్లు, రేషన్ కార్డులకు సంబంధించిన ఫిర్యాదులే రావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

★ఫిబ్రవరి 15వ తేదీ నుండి ఫిబ్రవరి 21వ తేదీ వరకు కొత్తగా రేషన్ కార్డులకు, పెన్షన్ కు అర్హులైన వారికి రేషన్, పెన్షన్ కార్డులను అందజేయనున్నారు.

★ఫిబ్రవరి 2వ తేదీలోపు సామాజిక తనిఖీ పూర్తి చేసి వెంటనే కార్డుల పంపిణీ చేపట్టనున్నారు.

★అర్హులెవరైనా మిగిలిపోయి ఉంటే కొత్త కార్డుల మంజూరు గ్రామ సచివాలయాల ద్వారా చేస్తారు.

## వైఎస్ఆర్ కాపు నేస్తం — మార్గదర్శకాలు

వైఎస్ఆర్ కాపు నేస్తం పథకం -- 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు ఉన్న కాపు మహిళల జీవన ప్రమాణాలకు పెంచడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం.ఒక్కో మహిళకు ఏడాదికి రూ. 15వేలు చొప్పున ఐదు సంవత్సరాలకు రూ. 75వేలు ఆర్థిక సహాయం అందించనున్నారు. దీని కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.




1101.69 కోట్లు కేటాయించారు.

★వైఎస్ఆర్ కాపు నేస్తం పథకం మార్గదర్శకాలు --బిసి సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ కరికాలవలవన్ ఉత్తర్వులు జారీ చేశారు.

లబ్ధి పొందే మహిళ కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన వారై ఉండాలి.

కుటుంబ నెలవారి ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో అయితే రూ. 10వేలు, పట్టణ ప్రాంతాల్లో అయితే రూ. 12 వేలు కంటే తక్కువగా ఉండాలి.

మూడు ఎకరాల కంటే తక్కువ మాగాణి లేదా 10 ఎకరాల కంటే తక్కువ మెట్ట లేదా మాగాణి, మెట్ట కలిపి 10 ఎకరాల కంటే తక్కువ కలిగి ఉండాలి.

. కుటుంబ సభ్యుల్లో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులైనా లేదా పెన్షన్ దారులైనా అటువంటి వారు అనర్హులు.

పై నిబంధనలు పారిశుధ్య కార్మికులకు మినహాయింపు ఉంటుంది.

కుటుంబంలో ఎవరి పేరు మీద నాలుగు చక్రాల వాహనం కలిగి ఉండరాదు.ట్యాక్సీలు, ట్రాక్టర్లు, ఆటోలకు మినహాయింపు ఉంటుంది.

కుటుంబ సభ్యులు ఆదాయ పన్ను చెల్లించే వారికి ఈ పథకం వర్తించదు.

మునిసిపాలిటీ ప్రాంతాల్లో ఎలాంటి ఆస్తులు లేని వారు, 750 చదరపు అడుగుల కంటే తక్కువ విస్తీర్ణంలో నివాస గృహాలు కానీ వ్యాపార సంబంధిత భవనాలు కలిగిన వారు అర్హులు.

తప్పని సరిగా లబ్ధిదారుని వయసు 45 ఏళ్లు నుంచి 60 ఏళ్ల లోపల ఉండాలి.

వయసును ధృవీకరించే కులం, పుట్టిన తేది, స్థానికత వివరాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ కుల సర్టిఫికేట్, పుట్టుక ధృవీకరణ పత్రం లేదా పదో తరగతి మార్కుల జాబితా, ఓటర్ ఐడి కార్డు, రాష్ట్ర ప్రభుత్వం చేత జారీ చేయబడిన పెన్షన్ కార్డును ఆధారాలుగా కలిగి ఉండాలి.

లబ్ధిదారుని పేరుతో ఆధార్ కార్డుతో పాటు బ్యాంకు ఖాతా కలిగి ఉండాలి.

ఇంటింటి సర్వే ఆధారంగా గ్రామ, వార్డు వలంటీర్లు అర్హులను గుర్తిస్తారు.

★నగదును లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారు. పథకానికి ఎంపికైనట్లు, నగదు బ్యాంకులో జమచేస్తున్నట్లు తదితర వివరాలతో పాటు ముఖ్యమంత్రి సమాచారంతో కూడిన పత్రాన్ని లబ్ధిదారులకు వలంటీర్లు అందజేస్తారు.ఈ పథకం అమలు కోసం కాపు కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక వెబ్ పోర్టల్‌ను రూపొందించనున్నారు.

## దేశంలో మొదటి అండర్‌వాటర్ మెట్రో

★నూతన ప్రాజెక్ట్ -- తొలి అండర్‌వాటర్ మెట్రో ఈస్ట్-వెస్ట్ ప్రాజెక్టు

★ఏ నదిలో ?--హుగ్లీ నది

★1984లో చేపట్టిన ప్రాజెక్టుకు విస్తరణగా ముందుకొచ్చిన భారత్‌లో తొలి అండర్ వాటర్ మెట్రో సుదీర్ఘ కాలం తర్వాత మార్చి 2022 నాటికి అందుబాటులోకి రానుంది.

★భారత రైల్వే బోర్డు నుంచి చివరి వాయిదాగా రూ 20 కోట్లు మెట్రో రైల్ అథారిటీకి అందిస్తుంది.

విస్తరణలో భాగంగా చేపట్టిన అండర్‌వాటర్ మెట్రో పనులు తుది దశకు చేరుకున్నాయి.



★ప్రాజెక్టు వ్యయం – రూ 10,000 కోట్లు

★ ఈ ప్రాజెక్టులో 49 శాతం మేరకు జపాన్ ఇంటర్నేషనల్ కో ఆపరేషన్ ఏజెన్సీ నిధులు సమకూర్చింది.

★న్యూలైన్‌లో రోజుకు 9 లక్షల మంది అంటే నగర జనాభాలో 20 శాతం మంది ప్రయాణిస్తారు.

★520 మీటర్ల అండర్‌వాటర్ టన్నెల్‌ను ఈ రైలు కేవలం నిమిషం లోపే దాటుతుంది.

★అనుకున్న రూట్ ప్లాన్ కూడా మారిపోవడంతో అంచనా వ్యయం రెట్టింపు అయింది. మొదటిగా 14 కిలోమీటర్లకు గానూ రూ.49 బిలియన్లు ఖర్చు అవుతుంది అని అంచనా వేశారు.

★చివరికి ప్రాజెక్టు వ్యయం రూ.86 బిలియన్లుగా మారింది. కాగా, ఈ మెట్రో అందుబాటులోకి వస్తే సుమారు 9,00,000 మంది ప్రజలు రోజు ప్రయాణిస్తారు.హౌరా బ్రిడ్జిని అతి తక్కువ సమయంలోనే దాటవచ్చు.

## సిఎఎ నూతన నిబంధనలు

★ సిఎఎ పై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ రూల్స్ --

: పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) ద్వారా పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకునే వారు తమ మతాన్ని కూడా నిరూపించుకోవాల్సి ఉంటుంది.




ప్రభుత్వ రికార్డుల ప్రకారం దీనికి సంబంధించిన ఆధారాలు కచ్చితంగా సమర్పించేలా సిఎఎ నిబంధనలు.

సిఎఎలో పేర్కొన్న విధంగా ముస్లిం మతం కాకుండా ఇతర ఆరు మతాల్లో ఏదొకదానికి చెందినట్లు నిర్ధారించే పత్రాలను ఇవ్వాల్సి ఉంటుంది.

దీంతో పాటుగా వారు 2014, డిసెంబర్ 31 నాటికి దేశంలోకి ప్రవేశించినట్లు నిరూపించుకోవాల్సి ఉంటుంది.

అస్సాంలో ఉన్న వారికి మాత్రం ప్రభుత్వం భారత పౌరసత్వం పొందేందుకు మూడు నెలల సమయం మాత్రమే ఇవ్వనున్నారు.

★నేపథ్యం --. పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ దేశాల నుంచి వచ్చిన అక్కడి మైనార్టీలైన హిందువులు, సిక్కులు, బౌద్ధులు, క్రిస్టియన్లు, జైనులు, పార్సీలకు పౌరసత్వం కల్పించేలా కేంద్ర ప్రభుత్వం పౌరసత్వ చట్టానికి సవరణలు తీసుకువచ్చింది. డిసెంబర్ 11న పార్లమెంట్‌లో ఆమోదం పొందిన సిఏఏ జనవరి 10నుంచి అమల్లోకి వచ్చినట్లు కేంద్రం ప్రభుత్వం ప్రకటిం చింది.

★ముస్లిములకు చోటుకల్పించక పోవడం కచ్చితంగా మతవివక్ష కిందకు వస్తుందని, రాజ్యాంగ విరుద్ధమని ప్రతిపక్షాలు, హక్కుల, ప్రజాసంఘాలు విమర్శిస్తున్నాయి.

★అసోం వాదన -1985లో కేంద్ర ప్రభుత్వం తమ రాష్ట్రంతో చేసుకున్న ఒప్పందాన్ని సిఏఏ ఉల్లంఘించేదిగా ఉంది.అస్సాం ఒప్పందం ప్రకారం1971 తర్వాత ఎవరైతే అక్రమంగా ఇతర దేశాల నుంచి అస్సాంకు వచ్చి అక్కడ నివాసముంటున్నారో వారిని గుర్తించి తిరిగి తమదేశాలకు పంపి వేయాలి.కేంద్రం 31 డిసెంబర్ 2014లోపు వచ్చిన వారికి భారత పౌరసత్వం లభిస్తుందని సీఏఏలో పేర్కొంది.

## మండలి రద్దు తీర్మానానికి శాసనసభ ఆమోదం

★శాసనమండలి రద్దు తీర్మానాన్ని శాసనసభ ఆమోదం తెలిపింది.




★అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఆ తీర్మానాన్ని కేంద్ర కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌడకు పంపించింది.

★ఈ తీర్మానాన్ని కేంద్ర న్యాయశాఖ పూర్తిగా పరిశీలించి..ఒక బిల్లును రూపొందించనుంది.

★అనంతరం ఈ తీర్మానం పార్లమెంట్ కు పంపించి..పార్లమెంట్ ఉభయసభల్లోను అంటే లోక్ సభ, రాజ్యసభల్లో చర్చ జరిపి ఆమోదం పొందాల్సి ఉంది.

★పంజాబ్, తమిళనాడు వంటి రాష్ట్రాలు శాసన మండలి కావాలని కోరుతున్నాయి.

★1985లో అప్పటి సీఎం ఎన్టీఆర్ శాసనమండలిని రద్దు చేయగా..దాన్ని తిరిగి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో మండలిని పునరుద్ధరించారు. అప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధాని రాజీవ్ గాంధీ వ్యతిరేకించారు.

★రాజ్యాంగంలో ఉన్న రూల్స్ ప్రకారంగా..పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన అనంతరం మండలి పునరుద్ధరణకు మూడు సంవత్సరాల సుదీర్ఘ సమయం పట్టింది.




★ఈ క్రమంలో శాసనమండలి రద్దు తీర్మానం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టి దాన్ని పునరుద్ధరించటానికి ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంది.

★ఏపీ మండలి రద్దు తీర్మానం బిల్లును పార్లమెంట్ ఉభయ సభల్లోను ఆమోదం లభించిన పక్షంలో అది రాష్ట్రపతి సంతకం పొందిన తరువాతనే ఏపీ మండలి రద్దు అనే ప్రక్రియ పూర్తవుతుంది.

## భువన్ వెబ్‌సైట్ ఆవిష్కరణ




★ఇస్రో నూతన వెబ్ సైట్ ఆవిష్కరణ --

★ఉద్దేశ్యం -

1.గ్రామపంచాయతీల అభివృద్ధి కొరకు

2.భూగర్భ జలాలు, విద్య, సామాజిక, వైద్య, భౌగోళిక అంశాలపై సమాచార సేకరణ

★వెబ్ సైట్ -భువన్ పంచాయత్ జియో వి-3.0 వెబ్‌సైట్

## బాస్కెట్ బాల్ క్రీడాకారులు కోబ్ బ్రయంట్ మృతి

★ బాస్కెట్ బాల్ క్రీడాకారులు కోబ్ బ్రయంట్ హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు.




★ లాస్‌ఏంజిలిస్‌లోని కలాబాసాస్‌లో జరిగిన ఈ దుర్ఘటనలో ఆయన 13 ఏళ్ళ కుమార్తె జియానా కూడా మృతి చెందింది.

★ 41 ఏళ్ళ కోబ్ బ్రయంట్.. బాస్కెట్ బాల్ క్రీడలో ఎన్నో రికార్డులు సొంతం చేసుకున్నారు. అయిదు సార్లు ఎన్‌బీఏ ఛాంపియన్‌గా గెలిచారు.

★ రెండు సార్లు ఒలంపిక్ స్వర్ణ పతకాలను సాధించారు.

★రెండు దశాబ్దాలుగా బాస్కెట్‌బాల్‌లో మెరిసిన ఈ అమెరికా ప్లేయర్ 2016లో రిటైర్మెంట్ ప్రకటించాడు.

★బ్లాక్ మాంబా'గా బాస్కెట్ బాల్ ప్రపంచంలో సుప్రసిద్ధుడైన కోబ్, దాదాపు 20 సంవత్సరాలకు పైగా బాస్కెట్ బాల్ క్రీడలో ఉన్నారు.

★చరిత్రలో అత్యధిక గోల్స్ చేసిన టాప్-3 ప్లేయర్లలోనూ చోటు దక్కించుకున్నారు.

## గణతంత్ర దినోత్సవానికి ముఖ్యఅతిథి

2019 గణతంత్ర దినోత్సవాలకు ముఖ్య అతిథిగా బ్రెజిల్ అధ్యక్షుడు జైర్ బోల్సోనారోను కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించింది.

★2004లో అప్పటి భారత ప్రభుత్వం బ్రెజిల్ అధ్యక్షుణ్ని ముఖ్య అతిథిగా ఆహ్వానించింది.

★భారత గణతంత్ర వేడుకలకు బ్రెజిల్ అధక్షుడు ప్రత్యేక అతిథిగా విచ్చేయడం ఇది మూడోసారి.

★ జైర్ బోల్సోనారో జనవరి 24న ఇండియా వచ్చి 27 వరకూ భారత దేశంలో ఉంటారు.అదే విధంగా భారత ప్రధాని నరేంద్ర మోదీతోనూ భేటీ కానున్నారు. ఈ సమావేశంలో



వారు ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు.

★ బోల్సోనారో జనవరి 1, 2019న అధ్యక్షుడయ్యారు.1964– 85 మధ్య బ్రెజిల్‌లో సైనిక నియంత పాలన కొనసాగడాన్ని ఆయన బహిరంగంగా సమర్థించిన బోల్సోనారో.. పలుమార్లు జాతి విద్వేష వ్యాఖ్యలు చేసి వార్తల్లో నిలిచారు.

★భారత పర్యాటకులు వీసా లేకుండానే తమ దేశాన్ని సందర్శించవచ్చని బ్రెజిల్ అధ్యక్షుడు జేర్ బోల్సోనారో 2019 అక్టోబర్ నెలలో ప్రకటించారు.

## ఎస్‌బీఐ ఎండీగా చిత్తూరు జిల్లా వాసి

★స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) కొత్త ఎండీగా చిత్తూరు జిల్లాకు చెందిన చల్లా శ్రీనివాసులు శెట్టి బాధ్యతలు స్వీకరించారు.



★ఈయన మూడేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారు.

★చల్లా శ్రీనివాసులు శెట్టి నేపథ్యం--

గతంలో ఈయన ఎస్‌బీఐ డిప్యూటీ ఎండీగా బాధ్యతలు నిర్వర్తించారు.ఆ సమయంలో చమురు, ఇంధనం, మౌలిక సదుపాయాలు, ఆటో, టెలికం రంగాల్లో నిరర్థక ఆస్తులను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారు.

1988లో అహ్మదాబాద్ ఎస్‌బీఐలో ప్రొబెషనరీ అధికారిగా ఉద్యోగంలో చేరారు.

హైదరాబాద్‌లోని ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో (ప్రస్తుతం ప్రొఫెసర్ జయశంకర్ వర్సిటీ) వ్యవసాయ విద్యను అభ్యసించారు.

★స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా --భారతీయ స్టేట్ బ్యాంకు లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారతదేశంలోనే అతిపెద్ద బ్యాంకు. బ్రాంచీల సంఖ్య మరియు పనిచేయు సిబ్బంది ప్రకారం చూస్తే ఇది ప్రపంచంలోనే అతిపెద్ద బ్యాంకు. 1806లో కోల్‌కతలో స్థాపించబడిన ఈ బ్యాంకు భారత ఉపఖండంలోనే అతి పురాతనమైన బ్యాంకులలో ఒకటి. ఈ బ్యాంకు దేశీయ, అంతర్జాతీయ మరియు ప్రవాస భారతీయ సేవలను అందిస్తుంది. 1955లో భారత ప్రభుత్వము ఈ బ్యాంకును జాతీయం చేసి తన అధీనం లోకి తీసుకుంది.

★ 21 జూన్, 1806: కలకత్తా బ్యాంకు స్థాపన.

21 జనవరి, 1809: దీనిని బ్యాంక్ ఆఫ్ బెంగాల్ గా .

15 ఏప్రిల్, 1840: బ్యాంక్ ఆఫ్ బాంబే స్థాపన .

11 జూలై, 1843: బ్యాంక్ ఆఫ్ మద్రాస్ స్థాపన .

1861: పేపర్ కరెన్సీ చట్టం జారీ .

27 జనవరి, 1921: మూడు బ్యాంకులను కలిపి ఇంపీరియల్ బ్యాంకుగా మార్పు .

11 జూలై, 1955: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపన (జాతీయం చేయబడిన తొలి బ్యాంకు) .

1959: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుబంధ బ్యాంకుల చట్టం జారీ, దీనితో 8 పూర్వపు రాష్ట్ర అనుబంధ బ్యాంకులను వాటి శాఖలను తన అధీనంలోకి తెచ్చుకుంది .

1980 కేరళలో బ్యాంక్ ఆఫ్ కొచ్చిన్ ఆర్థిక ఇబ్బందిలో ఉన్నప్పుడు దానిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో విలీనం చేశారు. .

29 జూన్, 2007: స్టేట్ బాంకులో ఉన్న మొత్తం రిజర్వ్ బ్యాంకు షేర్ హోల్డింగ్ ను స్వాధీనం చేసుకుంది .

★ఇటీవల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో విలీనమైన బ్యాంకులు --

స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనూర్ & జైపూర్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాలా

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ట్రావన్‌కోర్

## గ్రీస్ కు మొదటి మహిళ అధ్యక్షురాలు

★గ్రీస్ తొలి మహిళా అధ్యక్షురాలిగా ప్రముఖ న్యాయమూర్తి ఎకాటెరీనీ సాకెల్లారోపౌలు (63) ఎన్నికయ్యారు.



★ఎన్నిక విధానం-అధికార కన్జర్వేటీవ్ పార్టీ సభ్యులు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఎన్నిక ప్రతిపాదనకు 261 మంది పార్లమెంట్ సభ్యులు మద్దతు తెలపగా, 39 మంది వ్యతిరేకించారు.

★ప్రస్తుత అధ్యక్షుడు ప్రోకోపిస్ పావ్లోపౌలస్ పదవీ కాలం మార్చి13న ముగియనుంది.అదే రోజు పావ్లోపౌలస్ నుంచి ఎకాటెరీనీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించనున్నారు.

★ఎకాటెరీనీ సాకెల్లారోపౌలు నేపథ్యం--

ఎకాటెరీనీకు న్యాయశాస్త్రంలో నిపుణురాలు.

ఆమె తండ్రీ సాకెల్లారోపౌలు సుప్రీంకోర్టు న్యాయమూర్తి కావడంతో బాల్యం నుంచే ఆమె కూడా న్యాయశాస్త్రంపై ఆసక్తి కనబరిచేవారు.

పర్యావరణ పరిరక్షణ అంశంపై వందలాది ఆర్టికల్స్ రాశారు. ప్రజలను చైతన్యపరిచేందుకు అనేక చోట్ల ఉపన్యాసాలు ఇచ్చారు.




కాన్‌స్టిట్యూషన్ లా లో ఆమెకు నిపుణురాలు.

★గ్రీస్ దేశం--- గ్రీస్ హెలెస్ అనికూడా అంటారు. ఆగ్నేయ ఐరోపాలోని ఒక దేశం. గ్రీస్ ఐరోపా, ఆసియా, ఆఫ్రికా కూడలి వద్ద ఉంది. బాల్కన్ ద్వీపకల్పం దక్షిణ కొనలో ఉంది. వాయవ్య సరిహద్దులో అల్బేనియా భూభాగ సరిహద్దులను, ఉత్తర సరిహద్దులో " రిపబ్లిక్ ఆఫ్ మాసిడోనియా ", బల్గేరియా, ఈశాన్య సరిహద్దులో టర్కీ ఉన్నాయి. ప్రధాన భూభాగానికి

తూర్పు సరిహద్దులో ఎజియన్ సముద్రం, పశ్చిమ సరిహద్దులో అయోనియన్ సముద్రం పశ్చిమాన ఉన్నాయి. దక్షిణసరిహద్దులో క్రెటెన్ సముద్రం మరియు మధ్యధరా సముద్రం. 13,676 km (8,498 మైళ్ళు) పొడవుతో, మధ్యధరా సముద్ర తీరం మరియు గ్రీసు సముద్ర తీరప్రాంతం ప్రపంచంలోని పొడవైన సముద్ర తీరప్రాంతాలలో 11వ స్థానంలో ఉంది. ఇందులో పెద్ద సంఖ్యలో ద్వీపాలు ఉన్నాయి. వాటిలో 227 మానవ నివాసిత ప్రాంతాలుగా ఉన్నాయి. గ్రీస్‌లో 80% శాతం గ్రీస్ పర్వతము, మౌంట్ ఒలింపస్ 2,918 మీటర్లు (9,573 అడుగులు) ఎత్తైన శిఖరం ఉన్నాయి. దేశంలో తొమ్మిది భౌగోళిక ప్రాంతాలు ఉన్నాయి: మేసిడోనియా, సెంట్రల్ గ్రీస్, పెలోపొన్నీస్, తెస్సాలి, ఎపిరస్, ది ఏజియన్ దీవులు (డయోడన్నేస్, సైక్లడెస్తో సహా), థ్రేస్, క్రీట్, ఐయోనియన్ ద్వీపాలు.

## శాస్త్రీయ సంగీత విద్వాంసురాలు సునందా పట్నాయక్ మృతి

★ఒడిశాకు చెందిన ప్రముఖ శాస్త్రీయ సంగీత విద్వాంసురాలు సునందా పట్నాయక్ (85)జనవరి 19వ తేదీన కన్నుమూశారు.



★కవి బైకుంఠనాథ్ పట్నాయక్ కుమార్తె అయిన సునందా పట్నాయక్ పలు జాతీయ అవార్డులతోపాటు ఒడిశా సంగీత అకాడమీ నుంచి సత్కారాలు పొందారు.

★ఆమెపై నిర్మించిన లఘు చిత్రం 'నీల మాధవ్' 2010లో జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ లఘుచిత్రంగా అవార్డు సాధించింది.

## పురుషుల దళానికి మహిళా నాయకత్వం

★కెప్టెన్ తానియా షెర్గిల్,ఆర్మీ అధికారిగా ఈమె అరుదైన గౌరవం దక్కించుకున్నారు.



★న్యూఢిల్లీలో జనవరి 16వ తేదీన నిర్వహించిన ఆర్మీ డే పరేడ్‌లో పురుషుల దళానికి ఆమె నేతృత్వం వహించారు.

★ఆర్మీ డే పరేడ్‌లో ఈ ఘనత సాధించిన తొలి మహిళగా ఆమె రికార్డుకెక్కారు.

★ గత ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా కెప్టెన్ భావనా కస్తూరి అనే ఆర్మీ అధికారి, పురుషుల ఆర్మీ బృందానికి నేతృత్వం వహించారు.

## 'ది ఫార్ ఫీల్డ్' నవలకు క్రాస్‌వర్డ్ బుక్ అవార్డు

★యువ రచయిత్రి మాధురీవిజయ్ (32)ని ప్రతిష్ఠాత్మక 'క్రాస్‌వర్డ్ బుక్ అవార్డు (జ్యూరీ కేటగిరీ)' దక్కింది.

★కశ్మీర్ లోయలో పరిస్థితులను ఆవిష్కరించిన 'ది ఫార్ ఫీల్డ్' నవలకు గాను ఈ పురస్కారం లభించింది.




★బెంగళూరులో జన్మించిన మాధురి.. ప్రస్తుతం అమెరికాలో ఉంటున్నారు. 'ది ఫార్ ఫీల్డ్' ఆమె రచించిన తొలి నవల.

★ఆ నవలకు భారత్‌లో అత్యంత ఖరీదైన సాహిత్య బహుమతిగా పేరున్న జేసీబీ ప్రైజ్ (సాహిత్యం)తోపాటు టాటా లిటరేచర్ లైఫ్ ఫస్ట్ బుక్ అవార్డును ఇప్పటికే గెల్చుకున్నారు.

★సల్మాన్ రష్దీ, విక్రమ్ సేఠ్, కిరణ్ దేశాయ్ వంటి ప్రఖ్యాత భారతీయ రచయితలు గతంలో క్రాస్‌వర్డ్ బుక్ అవార్డును గెల్చుకున్నారు.

## సాల్వే మరో ఘనత

★భారత్‌కు చెందిన న్యాయ కోవిదుడు, మాజీ సొలిసిటర్ జనరల్ హరీష్ సాల్వే ఘనతను సాధించారు.

★ఇంగ్లాండ్, వేల్స్ కోర్టులకు సంబంధించి 'క్వీన్స్ కౌన్సిల్' సభ్యునిగా ఆయన నియమితులయ్యారు.



★బ్రిటన్ మహారాణి ఆస్థాన న్యాయవాది పదవిని సాల్వే మార్చి 16న చేపడతారు.

★ న్యాయశాస్త్రంలో అసామాన్య ప్రజ్ఞ కనబరిచిన వారికి మాత్రమే ఈ గౌరవం దక్కుతుంది.

★ఒక ప్రత్యేక రకమైన సిల్క్ వస్త్రాలను ధరించే క్వీన్స్ కౌన్సిల్ సభ్యులను "టాకింగ్ సిల్క్" అనటం సంప్రదాయం.

★నాగ్‌పూర్ యూనివర్సిటీ నుంచి న్యాయవాద పట్టా పొందిన

సాల్వే, 1992 నుంచి దిల్లీ హైకోర్టులో సీనియర్ న్యాయవాదిగా ఉన్నారు. 1992–2002 కాల వ్యవధిలో భారత సొలిసిటర్ జనరల్‌గా కూడా పనిచేశారు. సాల్వే ప్రస్తుతం బ్లాక్‌స్టోన్ ఛాంబర్స్ అనే న్యాయసంస్థలో న్యాయవాదిగా వ్యవహరిస్తున్నారు.

★సీనియర్ న్యాయవాది అయిన హరీష్ సాల్వే, ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ సమక్షంలో కుల్‌భూషణ్ యాదవ్ కేసును భారతదేశం తరపున వాదించారు.

★ఈ కేసులో పాక్‌కు వ్యతిరేకంగా వాదించి, గెలవటం ద్వారా ఆయన భారత్‌కు ఘనవిజయం సాధించిపెట్టారు.

★ ఈ కేసుకు ఫీజుగా ఆయన కేవలం రూ.1 మాత్రమే తీసుకున్నారు.

★ఎనిమిదవ హైదరాబాద్ నిజాం ఒక బ్రిటిష్ బ్యాంకులో 35 మిలియన్ పౌండ్లు (306 రూ. కోట్లు) డిపాజిట్ చేసిన కేసులో కూడా భారత్‌కు అనుకూలంగా తీర్పు రావటంలో హరీష్ సాల్వే ప్రముఖ పాత్ర పోషించారు. ఇది అంతర్జాతీయ స్థాయిలో సాల్వేకు రెండో అత్యున్నత విజయం.

## సీబీఐ నూతన జాయింట్ డైరెక్టర్

★సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(సీబీఐ) జాయింట్



డైరెక్టర్‌గా ఐపీఎస్ అధికారి మనోజ్ శశిధర్ నియమితులయ్యారు.

★1994 గుజరాత్ క్యాడర్ ఐపీఎస్ అధికారి మనోజ్ శశిధర్. ఆయన ఈ పదవిలో ఐదేళ్లపాటు కొనసాగనున్నారు.

## నూతన ఆర్మీ వైస్ చీఫ్ నియామకం

★ భారత సైన్యం వైస్ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ఎస్‌కె సైనీ నియమితులయ్యారు.



★వైస్ చీఫ్ పదవిలో ఉన్న లెఫ్టినెంట్ జనరల్ ఎంఎం నరవనే భారత సైన్యాధ్యక్షుడిగా నియమితులు కావడంతో ఆ పదవి ఖాళీ అయింది.

★దీనితో దక్షిణ కమాండ్ చీఫ్‌గా ఉన్న లెఫ్టినెంట్ జనరల్ ఎస్‌కె సైనీని ఆ పదవిలో నియమించారు. జనవరి 25వ తేదీన ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు.

## ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్ గా మైకెల్ పాత్ర

★భారతీయ రిజర్వు బ్యాంక్ డిప్యూటీ గవర్నర్‌గా మైకెల్ పాత్ర నియమితులయ్యారు. డిప్యూటీ గవర్నర్‌గా 3 ఏళ్లు



కొనసాగనున్నారు.

★ మైకెల్ పాత్రకు సంబంధించిన వివరాలు–––1. పాత్రా ప్రస్తుతం ఆర్‌బిఐ ద్రవ్య విధాన విభాగంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్నారు.

2. దేబబ్రత పాత్రకు రిజర్వుబ్యాంకులో పని చేసిన అనుభవం ఉంది. ఇదివరకు ఆయన రిజర్వుబ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేశారు.

3. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనమిక్ అండ్ పాలసీ రీసెర్చ్, స్టాటిస్టిక్స్, పాలసీ రీసెర్చ్, ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్, మానిటరీ పాలసీ డిపార్ట్‌మెంట్, న్యూ ఫ్రాంటియర్స్ యూనిట్.. వంటి కొన్ని కీలక విభాగాలకు ఆయన తన సేవలను అందించారు.




4. వస్తు, సేవల పన్ను చట్టానికి సంబంధించి డ్రాఫ్ట్ రూపకల్పనకు తన వంతు కృషి చేశారు.

5. ఆయన ద్రవ్య విధాన కమిటీ (ఎంపిసి)లో సభ్యుడుగా ఉన్నారు. 2019 జులై 23న విరాల్ ఆచార్య రాజీనామా చేసిన తర్వాత డిప్యూటీ గవర్నర్ పోస్టు ఖాళీగా ఉంది.

★మైకెల్ పాత్ర ఆర్‌బిఐ నాలుగో డిప్యూటీ గవర్నర్‌గా వ్యవహరించనున్నారు.

★ఈ ప్యానెల్‌లో బ్యాంకింగ్, ఆర్థిక కార్యదర్శి రాజీవ్ కుమార్ కూడా ఉన్నారు. ప్రధానమంత్రి కార్యాలయం పాత్రా ఎంపికకు తుది ఆమోదం తెలిపింది.

★భారతీయ రిజర్వ్ బ్యాంక్ భారతదేశపు కేంద్ర బ్యాంకు. ఈ బ్యాంకును 1935, ఏప్రిల్ 1 న భారతీయ రిజర్వ్ బ్యాంక్

చట్టం, 1934 ప్రకారము స్థాపించారు. స్థాపించబడినప్పటి నుంచి దీని ప్రధాన స్థావనం కోల్‌కతలో ఉండేది. తర్వాత ముంబాయి నగరంలో ఉంది. ప్రారంభంలో ఇది ప్రైవేటు అజమాయిషిలో ఉన్ననూ 1949లో జాతీయం చేయబడిన తర్వాత భారత ప్రభుత్వం అధీనంలో ఉంది.

## సీఆర్‌పీఎఫ్ డైరెక్టర్ జనరల్‌గా మహేశ్వరి

★'సెంట్రల్ రిజర్వు పోలీస్ ఫోర్స్'(సీఆర్‌పీఎఫ్) డైరెక్టర్ జనరల్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి ఎ.పి. మహేశ్వరి నియమితులయ్యారు.




★ యూపీ కేడర్‌కు చెందిన 1984 బ్యాచ్ అధికారి అయిన మహేశ్వరి ప్రస్తుతం కేంద్ర హోం మంత్రిత్వశాఖలో ప్రత్యేక కార్యదర్శి(అంతర్గత భద్రత)గా ఉన్నారు.

★డిసెంబరు 31న ఆర్‌ఆర్ భట్నాగర్ పదవీవిరమణ చేసిన నాటి నుంచి ఈ పదవి ఖాళీగా ఉంది.

## భారత రాయబారిగా వీడ్కోలు,విదేశాంగ కార్యదర్శిగా నియామకం

★ అమెరికాలో భారత రాయబారి హర్షవర్దన్ ష్రింగ్లాకు ఆ దేశంలో ఘన వీడ్కోలు లభించింది.



★ ఇరు దేశాల మధ్య సంబంధాల బలోపేతం వేగవంతం చేయడానికి హర్షవర్దన్ ష్రింగ్లా కృషి చేశారు.

★ అంతకుముందు భారత రాయబారికి అక్కడి విదేశాంగశాఖలోని దక్షిణ, మధ్య ఆసియా విభాగం అసిస్టెంట్ సెక్రటరీ అలైస్ జి వెల్స్ ప్రత్యేకంగా వీడ్కోలు పలికారు.

★ ప్రస్తుతం విదేశాంగశాఖ కార్యదర్శి ఉన్న విజయ్ గోఖలే పదవీకాలం జనవరి 28తో ముగిసింది.

★ ఈ నేపథ్యంలో ఆ స్థానంలో హర్షవర్థన్ ష్రింగ్లాను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం డిసెంబరు 23న ఉత్తర్వులు విడుదల చేసింది.

★ జనవరి నెల 29న ష్రింగ్లా బాధ్యతలు స్వీకరించారు.

★ 1984 బ్యాచ్‌కు చెందిన ఐఎఫ్‌ఎస్ అధికారి అయిన హర్షవర్దన్ ష్రింగ్లా అనేక కీలక బాధ్యతలు నిర్వహించారు. తన 35 ఏళ్ల దౌత్యపరమైన వృత్తిలో ఆయన బంగ్లాదేశ్, థాయిలాండ్‌లో భారత హైకమిషనర్‌గానూ సేవలందించారు.

★రంజిత్ సింగ్ సంధూ అమెరికాలో భారత రాయబారిగా హర్షవర్దన్ ష్రింగ్లా స్థానంలో నియమితులయ్యారు.

## ఒమన్ సుల్తాన్ ఖబూస్ బిన్ మృతి

★ఆధునిక అరబ్ ప్రపంచంలో సుదీర్ఘకాలం పాలించిన నేతగా పేరుగాంచిన ఒమన్ సుల్తాన్ ఖబూస్ బిన్ కన్నుమూశారు.

★ 1970తో తన తండ్రి నుంచి బాధ్యతలు స్వీకరించిన ఆయన ఇప్పటి వరకు సుల్తాన్‌గా కొనసాగారు.



★చురుకైన విదేశీ విధానంతో ఒమన్‌ని ఆధునికత వైపు నడిపించిన నేతగా ఆయనకు పేరుంది.

★ఆరు దేశాలతో ఇరాన్‌కు కుదిరిన అణు ఒప్పందంలో ఖబూస్ నేతృత్వంలోని ఒమన్.. ఉభయపక్షాల మధ్య మధ్యవర్తిగా కీలక పాత్ర పోషించింది. దీంతో గల్ఫ్ దేశాల్లో ఒమన్‌కి ప్రాధాన్యం పెరిగింది.

★ఒమన్ రాజ్యాంగం ప్రకారం సుల్తాన్ పదవి ఖాళీ అయిన మూడు రోజుల్లోగా కొత్తవారు సింహాసనాన్ని అధిష్ఠించాలి. ఖబూస్ బిన్ బ్రహ్మచారి.

★రాజకుటుంబం నుంచైనా లేదా వారు సూచించిన వారైనా సుల్తాన్‌గా బాధ్యతలు స్వీకరించాలి. లేనిపక్షంలో రాజకుటుంబాన్ని ఉద్దేశిస్తూ ఖబూస్ రాసిన లేఖలో పేర్కొన్న వ్యక్తిని సుల్తాన్‌గా నియమిస్తారు.

★. కాగా రాచ కుటుంబం ఈ బాధ్యతను తీసుకోనట్లయితే.. ఒమన్ నిబంధనల ప్రకారం... మిలిటరీ, భద్రతా అధికారులు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులు కలిసి పాలకుడిగా తమకు నచ్చిన వ్యక్తిని రహస్య పద్ధతిలో ఎంపిక చేస్తారు.

★ఒమనీ ముస్లిం తల్లిదండ్రులకు జన్మించి, రాజకుటుంబానికి చెంది, తగిన అర్హతలున్న వ్యక్తిని తదుపరి సుల్తాన్‌గా ఎన్నుకుంటారు. ఈ నిబంధనల ప్రకారం దాదాపు 80 మంది పోటీలో ఉన్నారు.

★65ఏళ్ల తారిఖ్ 2017లో ఉపప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు.ఈయన పేరు సుల్తాన్ పదవి చేపట్టే అవకాశం ఉంది.

## కన్నడ రచయిత చిదానంద మూర్తి మృతి

★సాహిత్య వర్గాలలో చిమూగా సుపరిచితులైన ప్రముఖ పండితుడు, పరిశోధకుడు మరియు రచయిత డాక్టర్ చిదానంద మూర్తి 11 జనవరి 2020 న బెంగళూరులో కన్నుమూశారు.



★చిదానంద మూర్తి నేపథ్యం ––వ్యతిరేకతతో సంబంధం లేకుండా సైద్ధాంతిక వైఖరికి పేరుగాంచిన ఎన్నో రచనలు చేశారు చిదానంద మూర్తి. కర్ణాటక కన్నడ భాష, సంస్కృతి, భూమి మరియు కర్ణాటక చరిత్రపై తన పరిశోధనలు చేసి చరిత్రకారుడుగా నిలిచారు.

★హంపి విజయనాగర సామ్రాజ్యం గురించి ఎన్నో పరిశోధనలు చేశారు చిదానంద మూర్తి. మే 10, 1931 న దావనగెరె జిల్లాలోని చన్నగిరి తాలూకాలో జన్మించిన చిమూ మైసూర్ విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడయ్యాడు.

★ మైసూరు విశ్వవిద్యాలయంలోని కువెంపు, పు టీ నా, టీ నామ్ శ్రీ మరియు చరిత్రకారుడు ఎస్ శ్రీకాంత శాస్త్రి వంటి సాహిత్య ప్రతిభావంతుల ప్రభావంతో, చి ము ప్రశంసలు అందుకున్నారు. రచయిత మరియు పరిశోధకుడిగా స్థిరపడ్డారు.

★కన్నడ శాసనాలపై ఆయన చేసిన డాక్టరల్ థీసిస్ కర్ణాటక చరిత్రలో ఒక ముఖ్యమైన రచనగా పరిగణించబడుతుంది.

★ప్రారంభంలో ప్రసిద్ధ యువరాజా కళాశాల మరియు మైసూర్ విశ్వవిద్యాలయం కన్నడ విభాగంలో కన్నడ ప్రొఫెసర్‌గా పనిచేసిన చిమూ తరువాత బెంగళూరు విశ్వవిద్యాలయంలో కన్నడ విభాగానికి అధిపతిగా మారారు.

★కన్నడకు శాస్త్రీయ భాషా హోదాను పొందడంలో చిమూ ముఖ్యమైన పాత్ర పోషించారు. హిందూ–రైట్ వింగ్ ఛాంపియన్‌గా కూడా ఆయన పేరు తెచ్చుకున్నారు.

★హంపి కళాఖండాలను కాపాడాలంటూ ఆయన చేపట్టిన ప్రచారం విస్తృత ప్రాచుర్యం పొందింది. మూర్తి డిమాండ్ మేరకే నిజాం హైదరాబాద్ కర్ణాటక పేరును కల్యాణ్ కర్ణాటకగా ముఖ్యమంత్రి బీఎస్.యడ్యూరప్ప ఇటీవల మార్చారు.

## లోక్‌పాల్ సభ్యుడి రాజీనామా

★జస్టిస్ దిలీప్ బి.బొసాలే లోక్‌పాల్ సభ్యత్వ పదవికి రాజీనామా చేశారు

★ వ్యక్తిగత కారణాల వల్ల తాను పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.



★ అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ దిలీప్ 2019 మార్చి 27న లోక్‌పాల్ జ్యుడీషియల్ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు.

★ స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబం నుంచి వచ్చిన ఆయన... 2015–16లో ఏపీ, తెలంగాణ ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా, అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు.

★ లోక్‌పాల్ ఛైర్మన్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ ఆయనతో ప్రమాణం చేయించారు. లోక్‌పాల్ సభ్యులుగా ఎంపికైన వారి పదవీకాలం ఐదేళ్ల పాటు లేదా 70 ఏళ్ల వయసు వరకు కొనసాగనుంది.

★లోక్‌పాల్ వ్యవస్థ–––

ప్రజా సేవకుల అవినీతి కేసులను విచారించేందుకు లోక్‌పాల్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. 2019, మార్చిలో లోక్‌పాల్ మొదటి ఛైర్మన్‌గా జస్టిస్ పినాకి చంద్రఘోష్ ప్రమాణం చేశారు. జస్టిస్ దిలీప్ బి.బొసాలేతో పాటు జస్టిస్ పీకే మహంతి, జస్టిస్ అభిలాష్ కుమారి, జస్టిస్ ఏకే త్రిపాఠి సభ్యులుగా నియమితులయ్యారు. తాజాగా జస్టిస్ దిలీప్ బాధ్యతల నుంచి తప్పుకున్నారు.

★లోక్‌పాల్ కమిటీలో ఛైర్‌పర్సన్‌తోపాటు గరిష్ఠంగా ఎనిమిది మంది సభ్యులు ఉండాలి.

## ప్రముఖ కళాకారుడు అక్బర్ పదమ్‌సీ మృతి

★దేశంలోని అత్యంత ప్రసిద్ధ కళాకారుల్లో ఒకరు, ప్రగతిశీల–ఆధునికతావాద ఉద్యమకారుడు అక్బర్ పదమ్‌సీ కన్నుమూశారు.

★91ఏళ్ల పదమ్‌సీ సోమవారం రాత్రి ఇక్కడ ఈషా యోగా కేంద్రంలో కాలం చేశారు.



★గత కొన్ని సంవత్సరాలుగా పదమ్‌సీ, అతని భార్య భాను ఈషా యోగా కేంద్రంలో నివసిస్తూ వచ్చారు. కొన్నిసార్లు ఈషా యోగా కేంద్రాన్ని సందర్శించిన ఆ దంపతులు తరువాత అక్కడే నివసించాలని నిర్ణయించుకున్నారు.

★ఈయన గతంలో పద్మభూషణ్ అవార్డు స్వీకరించారు.

## న్యూయార్క్ లో న్యాయమూర్తులుగా భారత సంతతి మహిళలు

★ఇద్దరు భారత సంతతి మహిళలు అమెరికాలో న్యూయార్క్ నగరంలోని క్రిమినల్ మరియు సివిల్ కోర్టులకు న్యాయమూర్తులుగా నియమితులయ్యారు.



★న్యూయార్క్‌లో క్రిమినల్ కోర్టు జడ్జిగా అర్చనా రావు, సివిల్ కోర్టు న్యాయమూర్తిగా దీపా అంబేకర్(43)లను నగర మేయర్ బిల్ డీ బ్లాసియో నియమించారు.

★అర్చనారావు న్యూయార్క్ కౌంటీ జిల్లా అటార్నీ కార్యాలయంలో 17 సంవత్సరాలు విధులు నిర్వహించారు.2019 జనవరిలో మొదట సివిల్ కోర్టుకు మధ్యంతర న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

★దీపా అంబేకర్ 2018 మే నెలలో సివిల్‌కోర్టు తాత్కాలిక న్యాయమూర్తిగా పనిచేశారు.దీనికి ముందు ఆమె న్యూయార్క్ నగర సీనియర్ లెజిస్లేటివ్ కౌన్సిల్ లో అటార్నీ గా ,ప్రజా భద్రతా విభాగం కమిటీలో సభ్యురాలిగా పనిచేశారు. క్రిమినల్ డిఫెన్స్ విభాగంలోనూ విధులు నిర్వహించారు.

★మేయర్ బ్లెస్స్ యూ మొత్తం 28 కోర్టులకు న్యాయమూర్తులను ప్రకటించగా ఇద్దరు భారత సంతతికి చెందిన వారు ఉన్నారు.

## మేఘదూత్ లో కీలక పాత్ర వహించిన ప్రేమనాథ్ హూన్ మృతి

★1984లో పాకిస్థాన్ పై జరిగిన యుద్ధంలో ముఖ్యపాత్ర పోషించిన వెస్ట్రన్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జన్ రల్ ప్రేమనాథ్ హూన్ జనవరి 6న 90 సంవత్సరాల వయస్సులో కన్నుమూశారు.



★1929 అక్టోబర్ 4న జన్మించిన ప్రేమనాథ్ భారత సైన్యంలో చేరారు.పలు సేవలు చేశారు.

★సియాచెన్ హిమానీనదం ప్రాంతాన్ని ఆక్రమించేందుకు 1984 ఏప్రిల్ 13 న భారత సైనిక దళాలు చేపట్టిన ఆపరేషన్‌ను ఆపరేషన్ మేఘదూత్ అంటారు. ఈ ఆపరేషన్ సియాచెన్ ఘర్షణల్లో భాగం.

★ ప్రపంచంలోకెల్లా ఎత్తైన యుద్ధరంగంలో ఈ ఆపరేషన్ జరిగింది. ఈ సైనిక చర్య ఫలితంగా భారత దళాలకు సియాచెన్ హిమానీనదం ప్రాంతం మొత్తంపై నియంత్రణ చేకూరింది.

★ప్రస్తుతం భారత సైన్యం మోహరించిన వాస్తవ క్షేత్రస్థితి రేఖ (AGPL) ను కూడా ఆపరేషన్ మేఘదూత్ అని తప్పుగా పేర్కొనడం కద్దు. ఇప్పటికీ 6,400 మీ పైచిలుకు ఎత్తులో ఉన్న సియాచెన్‌లో భారత పాకిస్తాన్‌లు చెరి 10 పదాతి దళ బెటాలియన్లను మోహరించి ఉన్నాయి.

★1949 నాటి కరాచీ ఒడంబడికలో సియాచెన్ హిమానీనదం ఎవరికి చెందుతుందో స్పష్టంగా పేర్కొనకపోవడంతో ఈ ప్రాంతం వివాదాస్పదంగా మారింది.

★సిమ్లా ఒడంబడిక ప్రకారం పాకిస్తానీ భూభాగం NJ9842 నుండి ఉత్తరానికి ఉందని భారత్ భావించగా అది ఈశాన్యంగా, కారకోరం కనుమ వైపు సాగిందని పాకిస్తాన్ భావించింది. దీంతో సియాచెన్ హిమానీనదం మాదంటే మాదేనని ఇరుపక్షాలూ భావించాయి.

## ఎన్‌సీఎల్‌టీ తాత్కాలిక అధ్యక్షుడిగా

★ఢిల్లీలోని జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) ప్రిన్సిపల్ బెంచ్ తాత్కాలిక అధ్యక్షుడిగా బీఎస్ వీ ప్రకాశ్ కుమార్ నియమితులయ్యారు.

★ప్రస్తుతం ఈయన ట్రిబ్యునల్‌లో సీనియర్ జుడిషియల్ సభ్యులుగా ఉన్నారు. ప్రకాశ్‌ను తాత్కాలిక ప్రెసిడెంట్‌గా నియమిస్తూ ఈ మేరకు కేంద్ర న్యాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.




★మూడు నెలలు లేదా పూర్తి స్థాయి అధ్యక్షుడిని నియమించేంత వరకు లేదా తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు ఈ పదవిలో కొనసాగుతారు.

★ ట్రిబ్యునల్ ప్రిన్సిపల్ బెంచ్ ప్రెసిడెంట్‌గా ఉన్న జస్టిస్ ఎంఎం కుమార్ ఇటీవల పదవీ విరమణ చేశారు.

★ ప్రకాశ్ కుమార్ ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన వారు.

## ఐఎస్ కొత్త చీఫ్‌గా అబు ఇబ్రహీం

★ఇస్లామిక్ స్టేట్(ఐఎస్) ఉగ్రవాద సంస్థ తమ కొత్త చీఫ్‌గా అబు ఇబ్రహీం అల్ హష్మి అల్ ఖురేషీ పేరును ప్రకటించింది.



★అబు ఇబ్రహీంను నూతన 'ఖలీఫా'గా ఇస్లామిక్ స్టేట్ పేర్కొంది.

★ఖురైష్ గిరిజన తెగకు చెందిన అబు ఇబ్రహీంను జిహాద్‌లో కీలక వ్యక్తిగా ఐఎస్ పేర్కొంది.

## నేషనల్ మెడికల్ కమిషన్ చీఫ్ నియామకం

★వైద్య విద్య నియంత్రణ సంస్థ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఎంసీఐ) స్థానంలో కేంద్రం తీసుకువచ్చిన నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ)కు తొలి చీఫ్‌ను కేంద్రం ఎంపిక చేసింది.


Prof Suresh Chandra Sharma
Chairman
National Medical Commission


Dr. R.K. VATS
Secretary
National Medical Commission

★ ఢిల్లీ ఎయిమ్స్(ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్)లో చెవి, ముక్కు, గొంతు(ఈఎన్‌టీ) విభాగంలో ప్రొఫెసర్‌గా ఉన్న డాక్టర్ సురేశ్ చంద్ర శర్మను ఎన్ఎంసీ చైర్మన్‌గా నియమించింది.

★నియామకాల కేబినెట్ కమిటీ శర్మ నియామకానికి ఆమోదం తెలపడంతో కేంద్ర సిబ్బంది శాఖ ఈ మేరకు ఉత్తర్వులను విడుదల చేసింది.

★ శర్మ మూడేళ్ల పాటు కానీ లేదా తనకు 70 ఏళ్ల వయసు వచ్చేవరకు కానీ ఆ పదవిలో ఉంటారు.

★అవినీతి ఆరోపణలు రావడంతో 2018లో ఎంసీఐని రద్దు చేశారు.

★సంబంధిత విధి నిర్వహణ కోసం ప్రత్యామ్నాయంగా బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌ను తాత్కాలిక ప్రాతిపదికన నియమించారు.

★ఎన్ఎంసీకి ఒక చైర్ పర్సన్, 10 మంది ఎక్స్ అఫిషియో సభ్యులు ఉంటారు.

## అంటార్కిటికా పర్వతాన్ని అధిరోహించిన పూర్ణ

★పర్వతారోహణలో తెలంగాణకు చెందిన మాలావత్ పూర్ణ మరో ఘనత సాధించింది. అంటార్కిటికా ఖండం లోని 'విన్సన్ మాసిఫ్' పర్వతాన్ని డిసెంబర్ 26,2019 న ఆమె అధిరోహించింది.




★ప్రపంచలోని ఎత్తయిన పర్వతాన్ని అధి రోహించి చరిత్ర సృష్టించింది. ధైర్య సహసాలను ప్రద ర్శిస్తూ ఆరేండ్లలో ఆరు ఖండ్లాలోని ఆరు ఎతైన పర్వాతా లను అతి సునయాసంగా అధిరోహించింది.

★ప్రపంచం లోని ఏడు ఖండాల్లో ఉన్న ఏడు ఎతైన పర్వతాలను అధిరోహించాలనే లక్ష్యంతోనే ఈ విజయాలు సాధిస్తూ వస్తోంది.

## ఖతార్ ప్రధానిగా షేక్ ఖాలీద్

★ ఖతార్ ప్రధానిగా షేక్ ఖాలీద్ బిన్ ఖలీఫా బిన్ అబ్దుల్ అజీజ్ నియమితులయ్యారు.

★ఈ మేరకు ఖతార్ ఎమిర్ షేక్ తమీమ్ బిన్ హమద్ ఆదేశాలు జారీ చేశారు.

★షేక్ అబ్దుల్లా రాజీనామా పత్రాన్ని అంగీకరించగా, ఆయన స్థానంలో షేక్ ఖాలీద్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు.

★ఖతార్ నూతన ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన షేక్ ఖాలీద్ గ్యాస్ ఇండస్ట్రీలో కీలక పదవి నిర్వర్తించారు.

★ఆయన విద్యాభ్యాసం అమెరికాలో కొనసాగింది.

★ఇది ఒక స్వార్వభౌమాధికారం కలిగిన దేశం. అరేబియన్ ద్వీపకల్పం ఈశాన్యభాగంలో కొంతభూభాగంలో విస్తరించి ఉన్న ద్వీపకల్పమే ఖతార్. దేశానికి దక్షిణ సరిహద్దులో సౌదీ అరేబియా ఉంది. మిగిలిన భూభాగానికి పర్షియన్ గల్ఫ్ (అరేబియన్ గల్ఫ్) ఉంది. ఖతార్ మరియు బహ్రయిన్ లను అరేబియన్ గల్ఫ్‌లో ఉన్న స్ట్రెయిట్ (జలసంధి) విడదీస్తూ ఉంది. ఖతార్ సముద్ర సరిహద్దులను యునైటెడ్ మరియు ఇరాన్ దేశాలతో పంచుకుంటూ ఉంది.



★1971 సెప్టెంబరున ఖతార్‌కు అధికారికంగా యునైటెడ్ కింగ్డం నుండి స్వతంత్రం లభించింది. తరువాత ఖతార్ సార్వభౌమాధికారం కలిగినదేశం అయింది. ప్రభుత్వం తరువాత ఆయుధాలను ఫ్రెంచ్ నుండి దిగుమతి చేసుకుంది.

## మరో భారతీయ సీఈవో

★అమెరికాకు చెందిన దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎమ్ సీఈవోగా అరవింద్ కృష్ణ ఎన్నికయ్యారు.

★ బోర్డ్ ఆఫ్ డైరక్టర్లు.. కృష్ణను సీఈవోగా ఎన్నుకున్నారు.

★ఈ ఏడాది ఏప్రిల్ 6వ తేదీ నుంచి ఆయన సీఈవో విధులు నిర్వర్తిస్తారు.



★అరవింద్ కృష్ణ నేపథ్యం--

★ప్రస్తుతం అరవింద్ కృష్ణ.. ఐబీఎంలో క్లౌడ్ అండ్ కాగ్నిటివ్ సాఫ్ట్‌వేర్‌కు సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. రెడ్ హాట్‌ను కొనుగోలు చేయడంలో ఆయనే కీలకంగా వ్యవహరించారు.

★ఐబీఎంకు సుమారు 40 ఏళ్లు సేవలందించిన సీఈవో రొమెట్టి స్థానంలో అరవింద్ కృష్ణ బాధ్యతలు స్వీకరించనున్నారు. 1990లో కృష్ణ ఐబీఎంలో చేరారు.

★కాన్పూర్ లోని ఐఐటీలో ఆయన చదివారు. ఇలియనాస్ వర్సిటీ నుంచి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో పీహెచ్‌డీ చేశారు.

## స్ట్రాత్ ఫీల్డ్ సిటిజన్ ఆఫ్ ది ఇయర్ 2020 అవార్డు

★ ఆస్ట్రేలియాలో ప్రతిష్ఠాత్మక స్ట్రాత్ ఫీల్డ్ సిటిజన్ ఆఫ్ ది ఇయర్2020 అవార్డుకు భారతసంతతికి చెందిన సంధ్యారెడ్డి ఎంపికయ్యారు.



★ఈమె హైదరాబాద్ నగరానికి చెందినవారు.

★ అవార్డు అందుకున్న తొలి భారతసంతతి మహిళగా సంధ్యారెడ్డి గుర్తింపు పొందారు.

★సమాజసేవతో పాటు పర్యావరణ పరిరక్షణకు కృషిచేసేవారిని స్ట్రాత్ ఫీల్డ్ సిటిజన్ అవార్డుకు ఎంపిక చేస్తారు.

★సంధ్యారెడ్డి చేసిన కృషి --

- దేశంలోకి వచ్చే కొత్తవారికి సాయం చేయడం,
- వారికి సలహాలు సూచనలు ఇవ్వడం,
- పాఠశాలల్లో చేరేలా ప్రోత్సహిస్తూ ప్రభుత్వ ప్రయోజనాలు పొందేలా చూడటం
- క్లీన్అప్ ఆస్ట్రేలియా డేలో పాలుపంచుకోవడం,
- స్వచ్ఛతపై ప్రచారం,
- రక్తదాన శిబిరాలు నిర్వహించడం,

స్థానిక పాఠశాలల్లో చదరంగం పోటీలు ఏర్పాటు చేయడం వంటి పనులు చేపట్టారు.

★స్ట్రాత్ ఫీల్డ్ ప్రాంతంలో అత్యవసర సేవలందించడంలో సంధ్యారెడ్డి ముందు ఉన్నారు.

## ఉత్తమ ఎలక్షన్ సిఇఓ

★సీనియర్ ఐఎఎస్ అధికారి గోపాలకృష్ణ ద్వివేదికి జాతీయస్థాయి పురస్కారం లభించింది.

★ఆంధ్రప్రదేశ్ గత ఏడాది జరిగిన ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించినందుకు గానూ ఉత్తమ ఎన్నికల నిర్వహణ కేటగిరిలో ఆయన ఈ పురస్కారంకు ఎంపికయ్యారు.



★జనవరి 25 జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేతుల మీదిగా ఉత్తమ ఎలక్షన్ సిఇఓ అవార్డును అందుకున్నారు.

★అవార్డుకు ఎంపిక అవ్వడానికి కారణాలు --

ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా.. స్వేచ్ఛాయుతంగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికల యంత్రాంగాన్ని నడిపించినందుకు

ప్రజాస్వామికంగా ఎన్నికల కమీషన్ నిబంధనలను పకడ్బందీగా అమలు చేయడం ద్వారా ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నందుకు.

★ప్రస్తుతం గోపాలకృష్ణ ద్వివేది రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేస్తున్నారు.

## అత్యధిక శౌర్య పతకాలను పొందిన జమ్మూకాశ్మీర్

★రిపబ్లిక్ డే సందర్భంగా పోలీసు సిబ్బందికి వెయ్యి పతకాలను ప్రకటించారు. శౌర్య పతకాల్లో 108 జమ్ముకశ్మీర్ పోలీసులకు దక్కాయి. 290 గ్యాలంట్రీ / శౌర్య అవార్డుల్లో 108 జమ్ముకశ్మీర్ జవాన్లకు దక్కాయి.

★సశస్త్ర సీమాబల్(ఎస్ ఎస్ బి)కు చెందిన నలుగురు రాష్ట్రపతి సేవా పతకాలకు ఎంపికయ్యారు.

★తీవ్రవాద, తిరుగుబాటు వ్యతిరేక ఆపరేషన్లలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన ఆరుగురు ఆర్మీ సిబ్బందికి శౌర్యచక్ర అవార్డు లభించింది. వారు –



★లెఫ్టినెంట్ కల్నల్ జ్యోతి లామా

★మేజర్ కె.బిజేంద్ర సింగ్

★నాయిబ్ సుబేదార్ నరేందర్ సింగ్

★నాయక్ నరేశ్ కుమార్

★గత ఫిబ్రవరిలో జమ్మూ కశ్మీరులో ఉగ్రవాదులతో ఎన్‌కౌంటర్‌లో మరణించిన నాయిబ్ సుబేదార్ సాంబిర్‌కు మరణానంతరం శౌర్యచక్ర ప్రకటించారు.ఎదురుకాల్పుల్లో విదేశీ, 'ఏ++' కేటగిరీ ఉగ్రవాదిని సాంబిర్ కాల్చిచంపారు.

★శౌర్య అవార్డులను కేంద్ర ప్రభుత్వం అత్యంత ధైర్య,సాహసాలు ప్రదర్శించిన ఆర్మీ అధికారులు, ఆర్మీ సిబ్బంది,ఇతర చట్టపరంగా నియమించబడిన దళాల వారికి అందిస్తుంది.

## పోలీసులకు సేవా పతకాలు

★గణతంత్ర దినోత్సవం సందర్భంగా పలువురి పోలీసు అధికారులకు రాష్ట్రపతి పతకాలు ప్రకటించారు.

విశిష్ట సేవా పతకాల విభాగంలో తెలంగాణ నుంచి అడిషనల్ డీజీపీ (పర్సనల్) బి.శివధర్‌రెడ్డికి రాష్ట్రపతి పోలీస్ మెడల్ లభించింది.




ఏపీ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ (డీజీ) కసిరెడ్డి వెంకట రాజేంద్రనాథ్‌రెడ్డి విజయవాడ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) కొట్ర సుధాకర్‌లకు రాష్ట్రపతి పతకం దక్కింది.

★విభాగాల్లో మెడల్స్ దక్కగా.. రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం, పోలీస్ శౌర్య పతకం విభాగాల్లో మెడల్స్ దక్కలేదు.

★తెలంగాణ నుంచి 12 మంది అధికారులకు ప్రతిభావంతమైన సేవా పతకాలు దక్కాయి.

అకున్ సబర్వాల్ (ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్),

టీఎస్ఎస్పీ రెండో బెటాలియన్ (ఐఆర్ యాప్లగూడ, ఆదిలాబాద్) కమాండెంట్

ఆర్.వేణుగోపాల్, హైదరా బాద్ స్పెషల్ బ్రాంచ్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్

ఇక్బాల్ సిద్దిఖీ, బీచుపల్లి పదో బెటాలియన్ అడిషనల్ కమాండెంట్

పి.సత్యనారాయణ, నిజామా బాద్ టాస్క్‌ఫోర్స్ ఏసీపీ

డి.ప్రతాప్, ఖమ్మం టౌన్ ఏసీపీ ఘంటా వెంకటరావు

నల్లగొండ డీఎస్పీ సామ జయరాం,

8వ బెటాలియన్ (కొండాపూర్) ఆర్ఐ రవీంద్రనాథ్

హన్మకొండ ఏఎస్సై సుధాకర్

హైదరాబాద్ పోలీస్ అకాడమీ ఏఎస్సై ఎం.నాగలక్ష్మి

గండిపేట్ ఏఎస్సై ఆర్.అంతిరెడ్డి

పుప్పాలగూడ పోస్ట్ సీనియర్ కమాండో డి.రమేశ్‌బాబులకు సేవ పతకాలు లభించాయి.

★ఎన్‌పీఏ నుంచి..: నేషనల్ పోలీస్ అకాడమీ హైదరాబాద్ ఎస్ఐ (బ్యాండ్) బి.గోపాల్‌కు విశిష్ట సేవా పతకాల విభాగంలో మెడల్ లభించింది

★ఎన్ఐఏ నుంచి: ప్రతిభావంతమైన సేవా పతకాల (పోలీస్ మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్) విభాగంలో హైదరాబాద్ ఎన్ఐఏ అసిస్టెంట్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి, హైదరాబాద్ ఎన్ఐఏలో డీఎస్పీగా పనిచేస్తున్న దొంపాక శ్రీనివాసరావుకు పతకం లభించింది.

★భారతీయ రైల్వే నుంచి: హైదరాబాద్‌లో రైల్వేలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న తూంకుంట చంద్రశేఖర్‌రెడ్డి, కర్నాటి చక్రవర్తి, సబ్‌ఇన్‌స్పెక్టర్ దోమాల బాలసుబ్రమణ్యానికి ప్రతిభావంతమైన సేవా పతకం లభించింది.

★ఫైర్ సర్వీస్ మెడల్స్ --దేశవ్యాప్తంగా 104 మంది అగ్నిమాపక సర్వీసు అధికారులకు పతకాలు ప్రకటించగా తెలంగాణ నుంచి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజ్ కుమార్ జనగామ, ఫైర్‌మన్ భాస్కర్‌రావు కమతాలకు ఫైర్ సర్వీస్ మెడల్స్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ పతకం లభించింది.

★విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 28 సీబీఐ అధికారులు రాష్ట్రపతి పోలీసు అవార్డులకు ఎంపికయ్యారు. ఐఎన్ఎక్స్ మీడియా కేసులో పి. చిదంబరాన్ని అరెస్టు చేసేందుకు పోలీసులు ఆయన నివాసం యొక్క ప్రధాన గేటు మూసి ఉండడం, సెక్యూరిటీ సిబ్బంది వారిని లోపలికి అనుమతించకపోవడంతో డిప్యూటీ ఎస్పీ రామస్వామి చిదంబరం నివాసం గోడ ఎక్కి ఇంట్లోకి ప్రవేశించడం జరిగింది. మాజీ ఆర్థిక మంత్రి పి. చిదంబరాన్ని,ఆయన కుమారుడు కీర్తిని కూడా డిప్యూటీ ఎస్పీ రామస్వామి అరెస్టు చేశారు.

## కిలిమంజారోను అధిరోహించిన తెలంగాణ విద్యార్థిని

★ఆఫ్రికా ఖండంలోని టాంజానియా దేశంలోని అత్యంత ఎత్తయిన కిలిమంజారో పర్వతాన్ని తెలంగాణ విద్యార్థిని అధిరోహించింది.



★ఈమె నారాయణపేట జిల్లా మద్దూరు మండలం చెన్వార్ గ్రామానికి చెందిన విద్యార్థిని.

★ఈమె పేరు మీదింటి లక్ష్మి

★ ఎప్పుడు?---2020, జనవరి 17న హైదరాబాద్ నుంచి బయలుదేరిన లక్ష్మి కిలిమంజారో పర్వతాన్ని జనవరి 23వ తేదీన అధిరోహించి ప్రతిభ కనబరిచింది.

★ఆమె మహబూబ్‌నగర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతోంది.

★కిలిమంజారో దాని యొక్క మూడు అగ్నిపర్వత సంబంధ శంకువులు కిబో, మావెంజి మరియు షిరా తో ఈశాన్య టాంజానియాలో ఉన్న ఒక అతి తక్కువ రేడియోధార్మికత కల బూడిద మరియు లావాల పొరలను కలిగిన అగ్నిపర్వతం. ఇది సముద్ర మట్టం నుండి 5,895 metres or 19,341 feet ఎత్తును కలిగి ఆఫ్రికాలో ఎత్తైన పర్వతంగా ఉంది. కిలిమంజారో పర్వతం ఎత్తైన నిటారుగా ఉన్న పర్వతం అలానే 5,882 metres or 19,298 feet పీఠభూమి నుండి పైకిలేచిన ప్రపంచంలోని అత్యంత ప్రాముఖ్యమైన నాల్గవ పర్వతంగా ఉంది.

## పద్మ పురస్కారాలు 2020

★2020 సంవత్సరానికి గానూ కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించింది. 71వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డులను ప్రకటించింది.



★పద్మ విభూషణ్-7, పద్మభూషణ్-16, పద్మ శ్రీ- 118 వివిధ రంగాలకు చెందిన మొత్తం.. 141 మందికి పద్మ పురస్కారాలు దక్కాయి.

**పద్మ విభూషణ్ అవార్డు గ్రహీతలు**

ఒలింపియన్ బాక్సర్ ఎంసి మేరీ కోమ్,

మాజీ మారిషస్ ప్రధాన మంత్రి అనెరూడ్ జుగ్నౌత్

హిందుస్తానీ శాస్త్రీయ గాయకుడు చన్నూలాల్ మిశ్రా

2.ప్రజా వ్యవహారాలకు సంబంధించిన రంగంలో మరణానంతరం పద్మ విభూషణ్ పురస్కారాలు ---

★బీజేపీ అగ్ర నేతలైన అరుణ్‌జైట్లీ

★సుష్మా స్వరాజ్

★మాజీ రక్షణ మంత్రి జార్జ్ ఫెర్నాండేజ్

★ఆధ్యాత్మికవేత్త విశ్వేశ్వర తీర్థ స్వామీజీలకు పద్మవిభూషణ్

★ఆధ్యాత్మికవేత్త విశ్వేశ్వర తీర్థ స్వామీజీలకు పద్మవిభూషణ్

3.పద్మభూషణ్-బ్యాడ్మింటన్ దిగ్గజం పీవీ సింధు

★మనోహర్ పారికర్‌కి సైతం మరణానంతరం పద్మభూషణ్ అవార్డు

**తెలుగువారికి పద్మ పురస్కారాలు**

1. పీవీ సింధు ( క్రీడలు ).పద్మభూషణ్
2. చింతల వెంకటరెడ్డి ( వ్యవసాయం )పద్మశ్రీ-తెలంగాణా
3. విజయసారధి శ్రీభాష్యం (సాహిత్యం, విద్య)పద్మశ్రీ-తెలంగాణా
4. ఎడ్ల గోపాల్‌రావు ( కళలు )పద్మ శ్రీ-ఆంధ్రప్రదేశ్
5. దలవాయి చలపతిరావు( కళలు )పద్మ శ్రీ -ఆంధ్రప్రదేశ్

**పద్మశ్రీ అవార్డు గ్రహీతలు --**

1. శషాధర్ ఆచార్య, ఆర్ట్, జార్ఖండ్
2. యోగి ఏరోన్, మెడిసిన్, ఉత్తరాఖండ్
3. జై ప్రకాష్ అగర్వాల్, ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ, ఢిల్లీ

4. శ్రీ జగదీష్ లాల్ అహుజా ,సోషల్ వర్క్ పంజాబ్
5. కాజీ మసుమ్ అక్తర్, సాహిత్యం మరియు విద్య, పశ్చిమ బెంగాల్
6. గ్లోరియా అరీరా, సాహిత్యం మరియు విద్య, బ్రెజిల్
7. ఖాన్ జహీర్‌ఖాన్ బక్తియార్ఖన్, క్రీడలు, మహారాష్ట్ర
8. పద్మావతి బందోపాధ్యాయ, మెడిసిన్, ఉత్తర ప్రదేశ్
9. సుశోవన్ బెనర్జీ, మెడిసిన్, పశ్చిమ బెంగాల్
10. దిగంబర్ బెహెరా, మెడిసిన్,
11. దమయంతి బెష్రా విద్య, ఒడిశా
12. పవార్ పోపాట్రావు భగుజీ, సోషల్ వర్క్, మహారాష్ట్ర
13. హిమ్మతా రామ్ భంభు, సోషల్ వర్క్, రాజస్థాన్
14. సంజీవ్ బిఖ్‌చందాని, వాణిజ్య మరియు పరిశ్రమ, ఉత్తర ప్రదేశ్
15. గఫూర్‌భాయ్ ఎం బిలాఖియా, వాణిజ్య మరియు పరిశ్రమ, గుజరాత్
16. బాబ్ బ్లాక్‌మన్, ప్రజా వ్యవహారాలు, యునైటెడ్ కింగ్‌డమ్
17. ఇందిరా పిపి బోరా, ఆర్ట్, అస్సాం
18. మదన్ సింగ్ చౌహాన్, ఆర్ట్, ఛత్తీస్‌గఢ్
19. ఉషా చౌమర్, సోషల్ వర్క్, రాజస్థాన్
20. శ్రీ లిల్ బహదూర్ చెత్రి సాహిత్యం మరియు విద్య అస్సాం
21. లలిత మరియు సరోజా చిదంబరం (ద్వయం), కళ, తమిళనాడు
22. డాక్టర్ వజీరా చిత్రసేన, కళ, శ్రీలంక
23. డాక్టర్ పురుషోత్తం దాధీచ్, కళ, మధ్యప్రదేశ్
24. ఉత్సవ్ చరణ్ దాస్, కళ, ఒడిశా
25. ప్రొఫెసర్ ఇంద్ర దస్నాయకే (మరణానంతరం), సాహిత్యం మరియు విద్య, శ్రీలంక
26. హెచ్‌ఎం దేశాయ్, సాహిత్యం మరియు విద్య, గుజరాత్
27. మనోహర్ దేవదాస్, కళ, తమిళనాడు
28. ఓనమ్ బెంబెం దేవి, క్రీడలు, మణిపూర్
29. లియా డిస్కిన్, సోషల్ వర్క్, బ్రెజిల్
30. ఎంపి గణేష్, స్పోర్ట్స్, కర్ణాటక
31. డాక్టర్ బెంగళూరు గంగాధర్, మెడిసిన్, కర్ణాటక
32. డాక్టర్ రామన్ గంగాఖేద్కర్, సైన్స్ అండ్ ఇంజనీరింగ్, మహారాష్ట్ర
33. బారీ గార్డినర్, పబ్లిక్ అఫైర్స్, యునైటెడ్ కింగ్‌డమ్
34. చేవాంగ్ మోటప్ గోబా ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ లడఖ్
35. భరత్ గోయెంకా, ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ, కర్ణాటక
36. యడ్ల గోపాలారావు, ఆర్ట్, ఆంధ్రప్రదేశ్
37. మిత్రాభాను గౌంటియా, ఆర్ట్, ఒడిశా
38. తులసి గౌడ, సోషల్ వర్క్, కర్ణాటక
39. సుజోయ్ కె గుహా, సైన్స్ అండ్ సైన్స్ ఇంజనీరింగ్, బీహార్
40. హరేకాల హజబ్బా, సోషల్ వర్క్, కర్ణాటక

## అమరావతి విశాఖ లకు అవార్డులు

★ విశాఖలో కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ సిటీల మూడో శిఖరాగ్ర సమావేశం నిర్వహించారు.



★ఈ సదస్సులో భాగంగా పలు అంశాల్లో ఆదర్శంగా నిలిచిన నగరాలకు అవార్డులు అందించారు.

★'ప్రజల కోసం నగరాల నిర్మాణం' అనే అంశంపై రెండు రోజుల పాటు సదస్సు జనవరి 24 ,25 తేదీల్లో జరిగింది.

★స్మార్ట్ సిటీ మిషన్‌లో ఆంధ్ర ప్రదేశ్ నుండి అమరావతి,విశాఖ నగరాలు అవార్డులు దక్కించుకున్నాయి.

1.అమరావతి ---స్మార్ట్ నగరాల అంశంలో రికగ్నేషన్ ఆఫ్ పెర్ఫార్మెన్స్ కేటగిరీలో అమరావతికి పురస్కారం లభించింది.

★స్మార్ట్ సిటీ మిషన్ లక్ష్యాలను చేరుకోవడంలో కనబర్చిన పురోగతి ఆధారంగా అమరావతిని ఈ అవార్డుకు ఎంపిక చేశారు.

ఈ సదస్సులో భాగంగా పలు అంశాల్లో ఆదర్శంగా నిలిచిన నగరాలకు అవార్డులు అందిస్తున్నారు.

2. విశాఖ--విశాఖకు వినూత్న ఆవిష్కరణల అంశంలో ఫ్లోటింగ్ సోలార్ వ్యవస్థ ఏర్పాటుపై అవార్డు అభించింది.

3.సూరత్ --అత్యుత్తమ ప్రదర్శనతో సూరత్ నగరం 'సిటీ' అవార్డును కైవసం చేసుకుంది.

## 49 మంది బాలబాలికలకు రాష్ట్రీయ బాలశక్తి పురస్కారాలు

★ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాలశక్తి పురస్కారాలు ఈసారి ముగ్గురు తెలుగు క్రీడాకారులకు లభించాయి.

★రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా షూటర్ ఇషా సింగ్ (14), రోలర్ స్కేటర్ ఆకుల సాయి సంహిత (14), పర్వతారోహకుడు పోతురాజు సమన్యు (9) పురస్కారాలను అందుకున్నారు.



★అవార్డు కింద నగదు --లక్ష రూపాయల నగదు, ప్రశంసాపత్రం, పతకం, జ్ఞాపికను రాష్ట్రపతి అందజేశారు.

★వీరితో పాటు మొత్తం 49 మంది బాలబాలికలకు ఈ అవార్డులను ప్రదానం చేశారు.

★ పురస్కారం విశిష్టత---సాహసం, సమాజ సేవ, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ కనబర్చిన వారికి కేంద్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఈ పురస్కారాన్ని అందిస్తారు.

★పురస్కార గ్రహీతల నేపథ్యం–

★హైదరాబాదీ షూటర్ ఇషాసింగ్ వరల్డ్‌కప్, ఆసియా షూటింగ్ చాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించింది.

★విశాఖపట్నానికి చెందిన సాయి సంహిత గతేడాది దక్షిణ కొరియాలో జరిగిన ఆసియా రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ కేడెట్ విభాగంలో బంగారు పతకం సాధించారు.

★తమ్మినేని భరత్ నేతృత్వంలో పోతురాజు సమన్యు ఏడేళ్ల వయస్సులో కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించి అత్యంత పిన్న వయస్సులో ఈ ఘనత సాధించిన పర్వతారోహకుడిగా చరిత్ర సృష్టించాడు.

## విశాఖ ఇండస్ట్రీస్ 'ఆటమ్'కు అరుదైన గుర్తింపు

★విశాక ఇండస్ట్రీస్ కు చెందిన సోలార్ రూఫ్ 'ఆటమ్'(ATUM)కు గ్లోబల్ సేఫ్టీ సైన్స్ కంపెనీ యూఎల్ నుంచి ధ్రువీకరణ లభించింది.

★ఇది కంపెనీ యొక్క వినూత్న ఉత్పత్తి.

★ తాజా అంతర్జాతీయ ఎలక్ట్రోటెక్నికల్ కమిషన్ (ఐఈసీ), యూఎల్ ప్రమాణాలకు అనుగుణంగా ఈ ధ్రువీకరణ లభించింది.సోలార్ ఫొటోవొల్టాయిక్(పీవీ) మాడ్యూల్ టెస్టుల తర్వాత ఈ సర్టిఫికేషన్ లభించింది.

★విశాకా ఇండస్ట్రీస్ ప్రొడక్ట్ ఆటమ్ ప్రపంచంలోనే మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ సోలార్ రూఫ్‌గా గుర్తింపు పొందింది.



★ విశిష్టత--ఇది ఐఈసీ సీబీ 2016, యూఎల్ 61730 ధ్రువీకరణ పొందిన మొదటి సోలార్ రూఫ్.

★ప్రయోజనం --

దీనివల్ల 50 దేశాలకు పైగా మార్కెట్లలో ఆటమ్ సోలార్ రూఫ్‌లను విక్రయించడానికి అవకాశం లభిస్తుంది.

యూరప్, లాటిన్ అమెరికా సహా 50 దేశాల్లో అడుగుపెట్టేందుకు తాజా సర్టిఫికేషన్ ఉపయోగపడనుంది.

★కంపెనీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ జీ. వంశీకృష్ణ

★నూతన ప్రమాణాలు --

సోలార్ ఇండస్ట్రీ అవసరాలు మారుతున్న నేపథ్యంలో ఐఈసీ స్టాండర్డ్సను 2016 లో మార్చారు.

క్రిస్టలిన్ సిలికాన్, ఇతర థిన్ ఫిల్మ్ టెక్నాలజీలతో తయారు చేసి సోలార్ మాడ్యూల్స్ భద్రత, సామర్థ్యాన్ని అంచనావేయడానికి వీటికి ఇతర పరీక్షల విధానాలు, సీక్వెన్స్, కాలపరిమితి వంటి ప్రమాణాలను మార్చారు.

కొత్త ప్రమాణాల ప్రకారం మాడ్యూల్స్ సైకిల్ టైమ్ 15 రోజుల నుంచి 120 రోజులకు పెంచాలి. పర్యావరణంలో యూవీ రేడియేషన్‌ను కంట్రోల్ చేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నారు.

ఐఈసీ స్టాండర్డ్స ప్రకారం.. వీటికి కొత్త పరీక్ష పద్ధతులు, అర్హతలు, కండీషన్లు, మినిమం డిజైన్లు అవసరం. ఎక్కువ వోల్టేజీతోనూ పనిచేయడానికే ఈ కొత్త స్టాండర్డ్సను అమలు చేస్తున్నారు. రూఫ్, సోలార్ ప్యానెళ్లతో తయారైన ఆటమ్‌ను స్మార్ట్‌ఫోన్ ద్వారా కంట్రోల్ చేయవచ్చు.

★ఈ రూఫ్ ప్రత్యేకతలు --

ఈ ఎలక్ట్రిక్ రూఫ్ దాదాపు 30 ఏళ్ల పాటు కరెంటును ఉత్పత్తి చేస్తుంది.

పాలీ క్రిస్టలిన్ పీవీ సెల్స్, సిమెంట్ ఫైబర్ బోర్డుతో దీనిని తయారు చేయడం వల్ల చాలా మన్నికగా ఉంటుంది.

పైకప్పుగానూ ఉపయోగించగలిగే ప్రపంచంలోని తొలి సోలార్ ప్యానెల్ ఇదే.
గంటకు 150 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచినా, అగ్నిప్రమాదం వచ్చినా ఇది తట్టుకుంటుంది.

## సాహసోపేతమైన బాలలకు పురస్కారాలు

★అత్యంత సాహసాన్ని ప్రదర్శించిన 12 రాష్ట్రాలకు చెందిన 10 మంది బాలికలు, 12 మంది బాలురకు జాతీయ సాహస బాలల పురస్కారాలు లభించాయి




★ వీరిలో జమ్మూకశ్మీర్ నుంచి ఇద్దరు యువకులు, కర్ణాటక నుంచి ఓ బాలుడున్నాడు. వీరిలో జమ్మూకశ్మీర్‌లోని కుప్వారా జిల్లాకు చెందిన సర్తాజ్ మొహిదిన్ ముగల్ (16)(ఇంటిపైకి శతఘ్ని గుండును ముష్కరులు ప్రయోగించినప్పుడు కుటుంబ సభ్యుల్ని రక్షించిన సర్తాజ్ మొహిదీన్ (జమ్మూ-కశ్మీర్)ఉండగా, ముదసిర్ అష్రఫ్ (19) కశ్మీర్‌లో దురాక్రమణ చర్యలను ఎంతో ధైర్యసాహసాలతో అడ్డుకున్నారు.
★ ఏప్రిల్‌లో కేరళలోని కోజికోడ్ జిల్లాకు చెందిన మహ్మద్ ముసీన్ (19) నీటిలో మునిగిపోతున్న తన ముగ్గురి స్నేహితులను కాపాడి..ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయాడు. మహ్మద్ ముసీన్‌ను మరణానంతరం ఇచ్చే అభిమన్యు అవార్డుకు ఎంపికచేశారు.
★కర్ణాటకకు చెందిన వెంకటేశ్ (11)అనే బాలుడు గతేడాది వరదల సమయంలో అంబులెన్స్‌లో ఓ మృతదేహాన్ని తీసుకెళ్తున్న కుటుంబసభ్యులను గైడ్ చేసి వారిని సురక్షితంగా కాపాడాడు.
★ నలభై మంది బస్సు ప్రయాణికుల్ని మంటల నుంచి కాపాడిన ఆదిత్య (కేరళ) కూడా ఈ పురస్కారాన్ని అందుకున్నారు.
★వెంకటేశ్ జాతీయ సాహస బాలల పురస్కారం అందుకున్నాడు.

★ అసమాన ధైర్యసాహసాలను ప్రదర్శించిన బాలబాలికలకు భారత ప్రభుత్వం సాహస బాలల పురస్కారాలు ప్రదానం చేస్తారు.
★వీరంతా గణతంత్ర దినోత్సవాల్లో ఈ పురస్కారాలను అందుకున్నారు.
★సాహస బాలల పురస్కారాలను ప్రతి సంవత్సరం 25 మంది బాలలకు అంటే 16 సంవత్సరాలలోపు వయసున్న అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించిన బాలలకు అందిస్తారు.
★ఈ పురస్కారాలను కేంద్ర మరియు ఇండియన్ కౌన్సిల్ ఫర్ చైల్డ్ వెల్ఫేర్ సంయుక్తంగా అందిస్తారు.
★1957 లో ఈ పురస్కారాలను ప్రారంభించారు.
★సాహస బాలల పురస్కారాలను ఐదు రకాలు ఉంటాయి, భారత్ అవార్డ్, గీత చోప్రా అవార్డ్, సంజయ్ చోప్రా అవార్డ్, బాపు గాంధియన్ అవార్డు,జనరల్ నేషనల్ బ్రేవరీ ఐ అవార్డు.

## సాయిబాబాకు ముకుందన్ సి. మీనన్ అవార్డు

★మానవ, పౌర హక్కుల పరిరక్షణ కోసం చేసిన సేవలకు గుర్తింపుగా ఏటా ఇచ్చే ముకుందన్ సి.మీనన్ అవార్డును 2019 సంవత్సరానికిగానూ దిల్లీ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ జి.సాయిబాబాకు నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ప్రకటించింది.




★ఈ సంస్థ జరిపిన ప్రకారం,90 శాతం అంగవైకల్యంతో బాధపడుతున్నాసాయిబాబా తాను ఎంచుకున్న మార్గం నుంచి పక్కకు తప్పుకోలేదు.
★ప్రస్తుతం ఆయన నాగ్‌పూర్ జైలులో ఉన్నారు.

## ప్రపంచ బాలమేధావి ఈశ్వర్ శర్మ

★ఆధ్యాత్మిక యోగాలో సాధించిన విజయాలకుగానూ పదేళ్ల స్కూల్ విద్యార్థి, బ్రిటిష్ ఇండియన్ ఈశ్వర్ శర్మను ప్రపంచ బాల మేధావి-2020 అవార్డుతో బ్రిటన్ సత్కరించింది.
★30 విభిన్న (బైకింగ్, కొరియోగ్రఫీ, ఫిట్‌నెస్, మార్షల్ ఆర్ట్స్ తదితర) రంగాల్లో సత్తాచాటిన ప్రపంచంలోని 45 దేశాలకు చెందిన బాల మేధావులను ఈ అవార్డులకు ఎంపిక చేశారు.

★ఇంగ్లండ్‌లోని కెంట్ కేంద్రంగా పనిచేస్తున్న ఈశ్వర్ శర్మ యోగాలో అసాధారణ ప్రతిభ కనబర్చినందుకు ఈ అవార్డును సొంతం చేసుకున్నాడు.



★'45 దేశాల నుంచి 15 వేల మంది దరఖాస్తుదారుల్లో ప్రపంచ బాల మేధావి అవార్డుకు ఈశ్వర్ శర్మ ఎంపికయ్యారు.

## 'చెక్‌బుక్'కు సరస్వతి సమ్మాన్ పురస్కారం

★సింధీ భాషా పుస్తకం "చెక్‌బుక్" 2019 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక సరస్వతీ సమ్మాన్ పురస్కారానికి ఎంపికైంది.




★ప్రముఖ రచయిత వాసుదేవ్ మోహి 2012లో ఈ చిరు కథల పుస్తకాన్ని(చెక్‌బుక్) రచించారు.

★సింధీభాషా సాహితీవేత్త అయిన వాసుదేవ్ మోహి పద్యాలు, కథలు, అనువాదాలు తదితరాలు కలిపి 25కు పైగా రచనలు చేశారు. సాహిత్య అకాడమీ అవార్డు సహా ఆయనకు ఇప్పటికే ఎన్నో పురస్కారాలు లభించాయి.

★సరస్వతి సమ్మాన్ పురస్కారం---సరస్వతి సమ్మాన్ భారత రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో ఉన్న 22 భారతీయ భాషలలో ఏదైనా ఒక భాషలో కవిత్వంలో ప్రతిభావంతులైన కవులకు అందజేసే వార్షిక పురస్కారం. ఈ పురస్కారానికి భారతీయుల విద్యనందించే దేవత సరస్వతి పేరును పెట్టారు.

★ఈ పురస్కారాన్ని 1991లో కె.కె.బిర్లా ఫౌండేషన్ ప్రారంభించింది. ఈ అవార్డు కింద పతకం, ప్రశంసాపత్రంతో పాటు రూ.15లక్షల నగదును అందజేస్తారు.

★ఈ పురస్కారాన్ని గత 10 సంవత్సరాలలో సాహితీ రంగంలో జరిగిన ప్రచురణల నుండి ఒకదానిని పండితులు, మాజీ అవార్డు గ్రహీతలతో కూడిన బృందం ఎంపిక చేస్తుంది.

2018 – కె.శివారెడ్డి– పక్కకి ఒత్తిగిలితే (కవిత్వం) – తెలుగు

## స్వచ్ఛ దర్పన్ అవార్డుల్లో మొదటి స్థానంలో పెద్దపల్లి

★తెలంగాణలోని పెద్దపల్లి జిల్లాకు మరో స్వచ్ఛత అవార్డు లభించింది.



★కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన స్వచ్ఛ దర్పన్ అవార్డు – 2020లో భాగంగా పెద్దపల్లికి తొలి స్థానం దక్కింది.

★ఈ అవార్డును తెలంగాణలో బెస్ట్ ఫర్మాఫెన్స్ చూపించిన పెద్దపల్లి జిల్లా తరపున కలెక్టర్ శ్రీదేవిసేన తీసుకున్నారు.

★అంతకు ముందు కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛత అంశంపై నిర్వహించిన వర్క్ షాప్‌లో, జిల్లాలో అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలపై కలెక్టర్ దేవసేన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో అన్నివిషయాలు వివరించారు.

★'సమగ్ర బహిరంగ మల విసర్జన నిర్మూలన–సమాచారం, విద్య, కమ్యూనికేషన్–సామాజిక మరుగుదొడ్లు'అనే అంశంపై దేవసేన ఈ కార్యక్రమంలో ప్రజెంటేషన్ ఇచ్చారు.

★దేశవ్యాప్తంగా పది జిల్లాలను కేంద్ర ఎంపిక చేయగా, తెలంగాణ నుంచి పెద్దపల్లి అగ్రస్థానంలో నిలిచింది.

## అమర్త్యసేన్ చేతులమీదుగా ఇన్ఫోసిస్ పురస్కారం

★హైదరాబాద్‌కు చెందిన మహిళా శాస్త్రవేత్తతోపాటు మరో ఐదుగురు ప్రొఫెసర్లు 2019 ఏడాదికిగానూ ప్రతిష్ఠాత్మక ఇన్ఫోసిస్ ప్రైజ్ అందుకున్నారు.



★శాస్త్ర, పరిశోధన రంగాల్లో విశేష కృషి చేసే వారికి ప్రతిఏటా ఇన్ఫోసిస్ ఈ అవార్డులు అందిస్తుంది.

★ఐఐటీ బాంబే నుంచి సునీత సరవాగి (ఇంజనీరింగ్ అండ్ కంప్యూటర్ సైన్స్), ఐఐటీ మండి అసిస్టెంట్ ప్రొఫెసర్ మను వి దేవదేవన్ (హ్యూమానిటీస్), హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) చీఫ్ సైంటిస్ట్ మంజులా రెడ్డి (లైఫ్ సైన్సెస్), స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్‌లో పనిచేస్తున్న ఈటీహెచ్ ప్రొఫెసర్ సిద్ధార్థ మిశ్రా (మాథమెటికల్ సైన్స్), ఐఐటీ బెంగళూరు ప్రొఫెసర్ ముగేశ్ (భౌతికశాస్త్రం), అమెరికాలోని జాన్స్ హాప్కిన్స్ వర్సిటీ

ప్రొఫెసర్ ఆనంద్ పాండియన్ (సోషల్ సైన్సెస్) ఈ అవార్డులు దక్కించుకున్నారు.

★బెంగళూరులో జనవరి 7వ తేదీన నిర్వహించిన కార్యక్రమంలో వారికి బంగారు పతకం, ప్రశంసాపత్రంతోపాటు రూ.71.86 లక్షల నగదు బహుమతిని నోబెల్ బహుమతి గ్రహీత ప్రొఫెసర్ అమర్త్యసేన్ చేతులమీదుగా అందజేశారు.

★ఈ పురస్కారాన్ని సంవత్సరానికి ఒకసారి అందిస్తారు.

★ 6 వివిధ రంగాల్లో కృషి చేసిన వారికి ఈ పురస్కారం అందిస్తారు.

★గత ఐదు నుండి పది సంవత్సరాలలో చేపట్టిన పరిశోధనలను గుర్తించి విశిష్టమైన వాటికి ఈ పురస్కారం అందిస్తారు.

## అంతర్ రాష్ట్రీయ యోగ దివాస్ మీడియా సమ్మాన్

★అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగాకు ప్రాచుర్యం కల్పించినందుకు కేంద్ర సమాచార, ప్రసార శాఖ 'అంతర్జాతీయ యోగా దివస్ మీడియా సమ్మాన్'పురస్కారాలను 30 మీడియా సంస్థలకు ప్రకటించింది.



★కేంద్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా అంతర్ రాష్ట్రీయ యోగా దివస్ మీడియా సమ్మాన్ పురస్కారాలను మీడియా సంస్థలకు ప్రకటించింది.

★2020 జనవరి 7వ తేదీన ఈ పురస్కారాలను అందజేశారు.

★ ఉద్దేశ్యం-- యోగా గురించి సరైన సమాచారాన్ని ప్రజలకు అందజేయడానికి మీడియా కృషి చేసేలా చేయడం మరియు ప్రపంచవ్యాప్తంగా యోగాకు ప్రాముఖ్యత కల్పించడం

★2019 జూన్ నెలలో ఈ పురస్కారాన్ని ప్రారంభించారు.

★రేడియో, టీవీ, ప్రింట్ మీడియా కేటగిరీల వారీగా మొత్తం 30 అవార్డులు అందజేశారు.

★రేడియో విభాగంలో ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రానికి ఈ అవార్డు దక్కింది.

★ఆకాశవాణి హైదరాబాద్ స్టేషన్ డైరెక్టర్ మల్లాది శైలజా సుమన్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

★ప్రింట్ మీడియా విభాగంలో విశాఖపట్నం కేంద్రంగా నడుస్తున్న 'సంచలన వార్త పత్రిక లీడర్'అనే తెలుగు వార్తా పత్రికకు ఈ అవార్డు లభించింది.

★ ఈ పత్రిక వ్యవస్థాపక సంపాదకుడు వి.వి.రమణమూర్తి.'యోగా దివస్'కు సంబంధించిన వార్తా కథనాలు 15 రోజులపాటు ప్రచురించడం వల్ల ఈ ఘనత దక్కింది.

★ వివిధ క్యాటగిరీలు –

the Best Media Coverage category of Yoga Day in Newspapers.

“Best Media Coverage of Yoga on Television.

“Best Media Coverage of Yoga in Radio.

ప్రపంచ అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21

## ఎర్త్‌షాట్ పురస్కారం

★ప్రపంచానికి పెను ముప్పుగా పరిణమిస్తున్న పర్యావరణ మార్పులకు అడ్డుకట్ట వేసేలా వినూత్న ఆవిష్కరణలు చేపట్టేవారికి 'ఎర్త్‌షాట్' పేరుతో పురస్కారాలు బ్రిటన్ రాకుమారుడు విలియమ్ అందజేయనున్నారు.




★ రానున్న దశాబ్ద కాలంపాటు ఏటా ఐదుగురికి ఈ బహుమతులను ప్రదానం చేస్తారు.

★ పర్యావరణానికి సంబంధించి మానవాళి చరిత్రలో అత్యంత ప్రతిష్ఠాత్మక పురస్కారాలుగా వాటిని పేర్కొంటున్నారు.

## గౌరీ లంకేష్ పురస్కారం పొందిన కాశ్మీరీ రిపోర్టర్

★గౌరీ లంకేష్ స్మారక పురస్కారం--

ఎవరికి లభించింది?--2017లో హత్యకు గురైన జర్నలిస్ట్ గౌరీ లంకేష్ స్మారక పురస్కారాన్ని ఈ ఏడాది కాశ్మీరీ రిపోర్టర్ యూసఫ్ జమీల్ అందుకున్నారు.

★అవార్డును అందించింది ?ఈ అవార్డును భారతీయ రచయితల కేంద్రం 'పెన్' అందించింది.

★ఈ అవార్డును స్థాపించినది --2018 సంవత్సరంలో

★ తొలిసారి ఈ అవార్డు పొందినది -- 2018లో తొలిసారిగా కార్టూనిస్ట్ పి మహ్మద్ ఈ అవార్డు పొందారు.



★యూసఫ్ జమీల్--

★1980 తొలినాళ్లలో శ్రీనగర్‌కు చెందిన ఉర్దూ దినపత్రిక అఫ్తాబ్‌లో జమీల్ తన కెరీర్‌ను ప్రారంభించారు. వృత్తిపరమైన సమగ్రతకు ఆదర్శప్రాయమైన నిబద్ధత, ప్రజాస్వామ్య ఆదర్శాలను కనబర్చినందుకు 2019-20కిగానూ జమీల్‌కు ఈ అవార్డు అందింది.

★టెలిగ్రాఫ్, బిబిసి, రాయిటర్స్, టైమ్, వాయిస్ ఆఫ్ అమెరికా, ద ఏషియన్ ఏజ్ వంటి పలు మీడియా సంస్థల్లో ఆయన విధులు నిర్వహించారు. కాశ్మీర్‌లో క్లిష్టమైన పరిస్థితుల్లో రిపోర్టుగా సేవలు అందించారు.

★నిర్భయమైన జర్నలిజానికి మార్గదర్శకులని ప్రశంసా పత్రంలో పేర్కొన్నారు.

★అవార్డ్ కింద నగదు – లక్ష రూపాయల నగదు బహుమతి అందజేస్తారు.

## బెస్ట్ స్పోకెన్ వర్డ్ ఆల్బమ్‌కు గ్రామీ అవార్డు

★అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా భార్య మిషెల్ ఒబామా.. ప్రతిష్ఠాత్మక గ్రామీ పురస్కారానికి ఎంపికయ్యారు.




★విభాగం --'బెస్ట్ స్పోకెన్ వర్డ్' / బెస్ట్ స్పోకెన్ వర్డ్ ఆల్బమ్

★ఏ సంవత్సరానికి -- 2020 సంవత్సరానికి గ్రామీ అవార్డు దక్కింది.

★పుస్తకం --దక్షిణ చికాగో నుంచి అధ్యక్షుడి స్థాయి వరకు ఒబామా ప్రస్థానాన్ని, అమెరికా ప్రథమ మహిళగా తన అనుభవాలను వివరిస్తూ మిషెల్ రూపొందించిన ఆడియో బుక్ 'బికమింగ్'కు గ్రామీ అవార్డు దక్కింది.

## సౌహార్ద్ర రాయబారికి 'టేలర్' పురస్కారం

★'టేలర్' పురస్కారం – ఎవరికి ?ప్రఖ్యాత భారత పర్యావరణ ఆర్థికవేత్త, ఐరాస పర్యావరణ కార్యక్రమం సౌహార్ద్రరాయబారి పవన్‌సుఖ్‌దేవ్(59)కు లభించింది.



★ఏ సంవత్సరానికి? 2020 సంవత్సరానికి పొందారు.

★ 'టేలర్' పురస్కారం విశిష్టత –పర్యావరణ రంగంలో ఈ పురస్కారాన్ని నోబెల్‌గా పరిగణిస్తారు.

★పవన్‌సుఖ్‌దేవ్ చేసిన కృషి– హరిత ఆర్థికవ్యవస్థ అభివృద్ధికి విశేష కృషి

★ఆయన ఈ పురస్కారాన్ని ప్రఖ్యాత బయాలజిస్టు గ్రెషెన్ డైలీతో కలిసి పంచుకుంటారు.

## రాణి రాంపాల్‌కు 'వరల్డ్ గేమ్స్ అథ్లెట్ ఆఫ్ ది ఇయర్'

★భారత మహిళల హాకీ జట్టు కెప్టెన్ రాణి రాంపాల్ కెరీర్‌లో మరో అరుదైన ఘనత చేరింది.

★రాణి రాంపాల్‌కు ప్రతిష్ఠాత్మక 'వరల్డ్ గేమ్స్ అథ్లెట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు 2019 దక్కింది.




★ తాజాగా కేంద్ర ప్రభుత్వ 'పద్మశ్రీ' అవార్డుకు ఎంపికైన రాణికి ఇప్పుడు క్రీడా రంగానికి సంబంధించి అంతర్జాతీయ స్థాయి పురస్కారం లభించింది.

★దీంతో ఈ అవార్డు కైవసం చేసుకున్న ప్రపంచంలోనే తొలి హాకీ ప్లేయర్‌గా రాణి చరిత్ర సృష్టించింది.

★20 రోజుల అభిమానుల ఓటింగ్ తర్వాత ఫలితాలను వరల్డ్ గేమ్స్ ప్రకటించింది.

★ఈ అవార్డు విజేత కోసం ప్రపంచవ్యాప్తంగా అభిమానులను భాగం చేస్తూ వరల్డ్ గేమ్స్ పోలింగ్ నిర్వహించారు.

★ ఇందులో రాణికి మొత్తం 1,99,477 ఓట్లు పోలయ్యాయి. దీంతో 2019కు గాను రాణి 'అథ్లెట్ ఆఫ్ ది ఇయర్' అవార్డుకు ఎంపికైనట్టు వరల్డ్ గేమ్స్ వెల్లడించింది.

★రెండో స్థానంలో నిలిచిన ఉక్రెయిన్ కరాటే క్రీడాకారిణి స్టానిస్లావ్‌కు 92 వేల ఓట్లు మాత్రమే లభించాయి.

★గత ఏడాది భారత హాకీ జట్టు ఎఫ్ఐహెచ్ సిరీస్ ఫైనల్స్ గెలవగా.. రాణి 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్'గా నిలిచింది.

★ఆమె నాయకత్వంలోనే భారత జట్టు టోక్యో ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. ఒలింపిక్స్‌కు అర్హత సాధించడంలో రాణి కీలకపాత్ర పోషించింది.

★25 రకాల క్రీడాంశాల నుంచి ఒక్కో క్రీడా సమాఖ్య ఒక్కో ప్లేయర్‌ను 'వరల్డ్ గేమ్స్ అథ్లెట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు కోసం నామినేట్ చేస్తుంది.

★2019లో ప్రదర్శనను పరిగణలోకి తీసుకొని అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్) ఈసారి రాణి పేరును ప్రతిపాదించింది.

## రక్షణ బలోపేతం

★దేశ రక్షణ విభాగంలో శక్తి సామర్థ్యాలను పెంపొందించేందుకు భారత నౌకాదళ విభాగం ప్రయత్నిస్తుంది.

★చేపట్టే చర్యలు –

రూ.50వేల కోట్లతో దేశీయంగా ఆరు జలాంతర్గాములను నిర్మించేందుకు భారత్‌కు చెందిన 2 నౌకా నిర్మాణ సంస్థలను, 5 విదేశీ ఆయుధ తయారీ దిగ్గజాలను ఎంపిక చేసింది.



పీ75ఐ అనే ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వ రంగంలోని మజ్గావ్ డాక్స్ లిమిటెడ్ (ఎండీఎల్), ఎల్ అండ్ టీ సంస్థలను రక్షణ శాఖ ఎంపిక చేసింది.

రూ.5,100 కోట్లతో దేశీయంగా సైనిక సామగ్రిని సమకూర్చుకోవడానికి ఆమోదం తెలిపింది.

స్వదేశీ పరిజ్ఞానంతో ఆధునికీకరించిన సారంగ్ శతఘ్నులను మార్చి 31 నాటికి సైన్యంలో ప్రవేశపెట్టనున్నారు.

## సుఖోయ్ యుద్ధవిమానాలకు బ్రహ్మోస్

★హిందూ మహా సముద్ర జలాలపై పట్టు సాధించేందుకు తంజావూరు బేస్ స్టేషన్‌గా భారత వాయు సేన (ఐఏఎఫ్) బ్రహ్మోస్ క్షిపణులను అమర్చిన సుఖోయ్ యుద్ధవిమానాలను ప్రారంభించింది.

★ ఐఏఎఫ్ ప్రకారం, టైగర్‌షార్క్ 222 స్క్వాడ్రన్‌కు చెందిన సుఖోయ్30 ఎంకేఐ యుద్ధ విమానాలు దక్షిణ భారత జలాలపై ఆధిపత్యం సాధిస్తాయి.

★ దక్షిణ భారత్‌లో తంజావూర్ వ్యూహాత్మక స్థావరంగా మారనుంది.

★చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ బిపిన్ రావత్ ––భారత్–రష్యాల సంయుక్త కృషితో తయారైన బ్రహ్మోస్ క్షిపణులకు సుఖోయ్‌లు తోడై అత్యంత శక్తిమంతంగా మారాయి.ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ 300 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఈ క్షిపణులు సులువుగా టార్గెట్ చేయగలవు.



★ఈ విమానాలు ఒక్కసారి ఇంధనం నింపుకుంటే 1500 కిలోమీటర్ల పరిధిలో నిరంతరాయంగా పనిచేసే సామర్థ్యం వీటి సొంతం.

## 2025 నాటికి భారత్ కు ఎస్–400

★ భారత గగనతలం శత్రు దుర్భేద్యంగా మారనుంది. భారత్ కోసం భూ ఉపరితలం నుంచి గగనతల లక్ష్యాలను ఛేదించే ఐదు ఎస్–400 ట్రయంఫ్ దీర్ఘ శ్రేణి క్షిపణుల వ్యవస్థల తయారీని రష్యా ప్రారంభించింది.



★భారత దేశానికి 2025 నాటికి ఎస్–400 క్షిపణులను సరఫరా రష్యా సరఫరా చేయనుంది.

★భారత్‌కు అందజేయనున్న ఎస్–400 మిస్సైల్స్ ఉత్పత్తి రష్యాలో ప్రారంభమయ్యింది.

★భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మార్చి22 నుంచి రెండు రోజులపాటు రష్యాలో పర్యటించనున్నారు. ★రష్యా–భారత్–చైనా త్రైపాక్షిక చర్చల్లో పాల్గొంటారు.

★ఎస్-400 మిస్సైల్స్ ఇప్పటి వరకూ రష్యా రక్షణ శాఖకు మాత్రమే అందు బాటులో ఉండేవి. తొలిసారిగా మన దేశ రక్షణకు అండగా నిలుస్తున్నాయి.

★అమెరికా హెచ్చరికలను పట్టించుకోకుండా రష్యా నుంచి గగనతల రక్షణ క్షిపణులను కొనుగోలు చేయడానికి 2018, అక్టోబరులో భారత్ 35 వేల కోట్ల రూపాయలతో ఒప్పందం కుదుర్చుకుంది.

★చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కెమోవ్ మిలిటరీ హెలికాప్టర్ల ఒప్పందంపై కూడా త్వరలోనే ఇరు దేశాలు సంతకం చేయనున్నాయి.

★హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌తో కలిసి రష్యాకు చెందిన రెండు సంస్థలు ఈ హెలికాప్టర్లను తయారు చేస్తాయి.

## 'సహోగ్-కూజిన్' యుద్ధవిన్యాసాలు

★భారత సముద్రతీర భద్రతాదళంతో కలిసి ఉమ్మడి యుద్ధవిన్యాసాలు నిర్వాహణకు జపాన్ నుంచి వచ్చిన 'ఎచిగో' యుద్ధనౌకకు కోస్ట్‌గార్డ్ ఉన్నతాధికారులు, విద్యార్థులు అపూర్వ స్వాగతం పలికారు.

★'సహోగ్-కూజిన్' పేరుతో ఈనెల 16న బంగాళాఖాతంలో ఉమ్మడి యుద్ధ విన్యాసాలు జరిగాయి.




★ ఈ నౌకతో పాటు భారత సముద్రతీర భద్రతాదళానికి చెందిన నాలుగు నౌకలు, విమానాలు, ఈ విన్యాసాల్లో పాల్గొన్నాయి.

★2006లో ఉమ్మడిగా యుద్ధ విన్యాసాలు నిర్వహించేందుకు అనువుగా రెండు దేశాలకు చెందిన సముద్రతీర భద్రతదళాల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఆ మేరకు 'సహోగ్-కూజిన్' పేరుతో ఈనెల 16న బంగాళాఖాతంలో ఉమ్మడి యుద్ధ విన్యాసాలు జరిగాయి.

★ఐదు రోజుల సద్భావనా పర్యటనలో భాగంగా వచ్చిన జపాన్ కోస్ట్‌గార్డ్ నౌక ఎచిగోతోపాటు భారత సముద్రతీర భద్రతాదళానికి చెందిన నాలుగు నౌకలు, విమానాలు, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ (ఎన్ఐఓటి) నుండి వచ్చిన మరో నౌక ఈ విన్యాసాలలో పాల్గొన్నాయి.

## వాయుసేన లోకి 200 జెట్ ఫైటర్లు

★భారత వైమానిక దళాన్ని బలోపేతం చేయడానికి కేంద్రం సుమారు 200 జెట్‌ఫైటర్లను కొనుగోలు చేయనుంది.

★రక్షణశాఖ కార్యదర్శి అజరు కుమార్



★ 83 ఎల్‌సీఏ తేజస్ మార్క్1 విమాన తయారీకి హెచ్ఏఎల్‌తో కుదుర్చుకున్న ఒప్పందం చివరిదశలో ఉంది.

★ఇవే కాకుండా మరో 110 జెట్‌ఫైటర్ల కోసం ప్రతిపాదనలు ఉన్నాయి.

★ప్రస్తుతం వాయుసేనలో సుఖోయ్-30 ఎంకెఐలు, మిరాజ్-2000 లు, మిగ్-29 లు, జాగ్వార్స్, మిగ్-21 బైసన్స్ పనిచేస్తున్నాయి.

★1999 కార్గిల్ యుద్ధంలో ముఖ్యమైన పాత్ర పోషించిన ఏడు స్వింగ్-వింగ్ మిగ్ -27 యుద్ధ విమానాలను గత నెలలో తొలగించారు.

## ఐఎన్ఎస్ విక్రమాదిత్యపై ల్యాండ్ అయిన లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్

★భారత నౌకాదళ చరిత్రలో ఇవాళ కొత్త అధ్యాయం మొదలైంది.

★యుద్ధ నౌక ఐఎన్ఎస్ విక్రమాదిత్యపై.. నావెల్ లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ తేజస్ ను విజయవంతంగా ల్యాండ్ చేశారు. ఎల్‌సీఏను డీఆర్‌డీవో తయారు చేసింది.

★స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన యుద్ధ విమానాన్ని.. విక్రమాదిత్యపై దించడం ఇదే తొలిసారి.



★ ఈ ఫైటర్ విమానాన్ని డెవలప్ చేసేందుకు ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ తీవ్రంగా కృషి చేస్తుంది.

★గోవాలోని షోర్ బేస్డ్ టెస్ట్ ఫెసిలిటీ సెంటర్‌లో ఈ పరీక్ష కొనసాగింది. విక్రమాదిత్యపై ల్యాండ్ అయ్యేందుకు పైలట్లు కొన్ని వంద గంటల పాటు ట్రైనింగ్ చేశారు.

★ లైట్ కంబాట్ విమానానికి కమాండర్ జైదీప్ మాలంకర్ పైలట్‌గా చేశారు.

## 'సీ గార్డియన్స్' ఈ నేపథ్యంలో అరేబియా సముద్రంలో ఐఎన్ఎస్ విక్రమాదిత్య

★భారత్‌కు చెందిన విమాన వాహన నౌక ఐఎన్ఎస్ విక్రమాదిత్యను అరేబియా సముద్రంలో మోహరించారు.

★'సీ గార్డియన్స్' పేరుతో చైనా-పాకిస్థాన్ తొమ్మిది రోజులపాటు సంయుక్తంగా జరిపే భారీ నౌకా విన్యాసాలు జనవరి 13న ప్రారంభం .



★ఈ నేపథ్యంలో ముందస్తు భద్రతలో భాగంగా భారత్ తన విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రమాదిత్యను తీరప్రాంతంలో మోహరించింది.

★మిగ్ 29కె యుద్ధవిమానంతో కూడిన ఐఎన్ఎస్ విక్రమాదిత్యను వ్యూహాత్మక మిషన్‌లో భాగంగా పంపడం జరిగింది.

★ఇరు దేశాలకు చెందిన డిస్ట్రాయర్స్, ఫ్రిగేట్స్‌తోపాటు సబ్‌మెరైన్స్ కూడా ఇందులో భాగం.

★ఇరు దేశాల మధ్య అంతర్ కార్యాచరణ, వ్యూహాత్మక సహకారం లక్ష్యంగా 'సీ గార్డియన్స్' పేరుతో చైనా – పాక్‌లు ఈ విన్యాసాలను నిర్వహిస్తారు.

★చైనా ఉత్తర అరేబియా సముద్రంలో పాక్‌కు చెందిన లోతైన నీటి గ్వాదార్ నౌకాశ్రయాన్ని అభివృద్ధి చేస్తోంది. ఈ గ్వాదార్ 60 బిలియన్ డాలర్లతో రూపొందుతున్న చైనాలోని జిన్జియాంగ్ ప్రాంతంలోని చైనా పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్ (సిపిఇసి)ని అనుసంధానిస్తోంది.

★INS విక్రమాదిత్య భారత్ రష్యా నుండి కొనుగోలు చేసిన విమాన వాహక నౌక. కీయెవ్ తరగతికి చెందిన అడ్మిరల్ గోర్ష్‌కోవ్ విమాన వాహక నౌకను విక్రమాదిత్యగా పునర్నిర్మించారు. ఇది 2013 లో భారతీయ నౌకాదళం లోకి ప్రవేశించింది.

## దేశంలో 5 ప్రయోగశాల ప్రారంభం

★దేశ భవిష్యత్ రక్షణ అవసరాలపై అధునాతన పరిశోధనలు చేయడానికి రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీవో) యువ శాస్త్రవేత్తలతో హైదరాబాద్‌లో కొత్తగా ఒక ప్రయోగశాలను ఏర్పాటు చేసింది.

★దేశంలోని ఐదు నగరాల్లో కూడా ఇలాంటి కొత్త ప్రయోగశాలలు ఏర్పాటయ్యాయి.




★హైదరాబాద్ నగర శివారు బాలాపూర్‌లోని రీసెర్చ్ సెంటర్ ఇమారత్(ఆర్‌సీఐ) మార్గంలో ఉన్న దేవతల గుట్టలో స్థాపించారు.

★డిఫెన్స్ మెటలర్జికల్ రీసెర్చ్ ల్యాబోరేటరీ(డీఎంఆర్ఎల్)కి చెందిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ) కూడా ఇక్కడే ఉండేది.

★అయితే, దీని స్థానంలో ప్రధాని మోడీ సర్కారు ప్రతిష్టాత్మక యువ శాస్త్రవేత్తల ప్రయోగశాలలను ఏర్పాటు చేశారు.

★హైదరాబాద్ తోపాటు బెంగళూరు, ముంబై, చెన్నై, కోల్‌కతాలలో ఈ నూతన ప్రయోగశాలలను ఏర్పాటు చేశారు.

★స్మార్ట్ మెటీరియల్స్ పై ఇక్కడ పరిశోధనలు చేయనున్నారు.

**YOUTH POWER**

| Location | Technology domain |
|---|---|
| DRDO Bengaluru | Artificial Intelligence (AI) |
| IIT-Mumbai | Quantum technology |
| IIT-Chennai | Cognitive technology |
| Jadavpur University, Kolkata | Asymmetric technologies |
| IIT-Hyderabad | Smart materials |

★ రక్షణ వ్యవస్థలో ఆధునాతన మెటీరియల్స్ కీలంగా ఉంటాయి.

తక్కువ వ్యయంలో రూపొందడంతోపాటు పనితీరు స్మార్ట్ గా, బహుముఖంగా ఉంటుంది.

★శత్రువుల రాడార్లు పసిగట్టడం లాంటి స్మార్ట్ మెటీరియల్స్ పై కూడా ఇక్కడ పరిశోధనలు జరుగుతాయి.

★హైదరాబాద్ తోపాటు కోల్‌కతాలోని యువ శాస్త్రవేత్తల ల్యాబ్ లకు డైరెక్టర్లుగా హైదరాబాద్ లోని డీఎంఆర్ఎల్ ఆర్సీఐ ప్రయోగశాల నుంచే ఇద్దరు శాస్త్రవేత్తలు ఎంపికయ్యారు.

★ఆర్సీఐకి చెందిన శాస్త్రవేత్త పర్వతనేని శివప్రసాద్.. కోల్‌కతాలో ఏర్పాటు చేసిన యువ శాస్త్రవేత్తల ప్రయోగశాలకు డైరెక్టర్ గా నియమితులయ్యారు.

★ఈయన ప్రస్తుతం ఆర్సీఐలో యాంటి ట్యాంక్ గైడెడ్ క్షిపణుల కోసం ఇమేజింగ్ ఇన్‌ఫ్రారెడ్ సీకర్స్ టెక్నాలజీ డిజైన్, అభివృద్ధిపై శోధనలు చేస్తున్నారు.

★డీఎంఆర్ఎల్ లో శాస్త్రవేత్తగా పనిచేస్తున్న మరో శాస్త్రవేత్త రామకృష్ణన్ రాఘవన్ హైదరాబాద్ ప్రయోగశాలకు డైరెక్టర్‌గా నియమితులయ్యారు.

★కొత్తగా ఏర్పాటు చేసిన ప్రయోగశాలలకు నియమించిన శాస్త్రవేత్తల వయస్సు 35ఏళ్లలోపు వారే.

★అత్యాధునిక సాంకేతిక పరిశోధనల కోసం డీఆర్డీవో నిర్మించిన యువ శాస్త్రవేత్తల ప్రయోగశాలను ప్రధాని నరేంద్ర మోడీ బెంగళూరులో డిసెంబర్ 2వ తేదీన ప్రారంభించి.. వాటిని జాతికి అంకితం చేశారు.

## గగనతల రక్షణ కమాండ్ ఏర్పాటుకు నిర్ణయం

★త్రిదళాధిపతి జనరల్ బిపిన్ రావత్ తన తొలి నిర్ణయాన్ని తీసుకున్నారు.



★నింగిలో భద్రతను బలోపేతం చేయడానికి గగనతల రక్షణ కమాండ్‌ను ఏర్పాటు చేయడానికి జూన్ 30లోగా మార్గసూచీని తయారుచేయాలని ఆదేశాలిచ్చారు.

★డిసెంబర్ 31 కల్లా పలు లక్ష్యాలకు సంబంధించి ప్రాధాన్యతలను నిర్దేశించారు.

★ సైన్యం, వాయుసేన, నౌకాదళ సిబ్బందితో కూడిన సమీకృత రక్షణ విభాగం (ఐడీఎస్)లోని వివిధ విభాగాల అధిపతులతో సమావేశం నిర్వహించారు.

## వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం

★ఢిల్లీ ఎన్నికల్లో వృద్ధుల కోసం ఈసీ ప్రత్యేక సౌకర్యం కల్పించింది.



★80 ఏళ్ల పైబడిన వృద్ధులతోపాటు దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నారు.

★ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలనుకుంటే నోటిఫికేషన్ జారీ అయిన ఐదు రోజుల్లో పేర్లను నమోదు చేసుకోవాలి.

★ ఈ విధానాన్ని జార్ఖండ్ ఎన్నికల్లో 7 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయగా, ఢిల్లీలో మొత్తం 70 నియోజకవర్గాల్లో అమలు చేస్తున్నారు.

## లేబర్ పార్టీ అధ్యక్షురాలిగా భారత సంతతి మహిళ

★లేబర్ పార్టీ నాయకత్వ రేసులో తాను దిగుతున్నట్లు భారత సంతతికి చెందిన బ్రిటన్ మహిళా ఎంపి ప్రకటించారు.

★ఇంగ్లండ్‌లోని విఆన్ స్థానం నుండి గెలుపొందిన 40 ఏళ్ల లీసా నంది అక్కడ లేబర్ పార్టీకున్న పట్టును మరోసారి రుజువు చేశారు.

★ప్రస్తుత పార్టీ నేత జెరిమీ కార్బిన్ త్వరలో పదవి నుండి వైదొలగనున్నట్లు ప్రకటించటంతో ఆయన స్థానాన్ని భర్తీ చేసేందుకు ఈమె ప్రయత్నిస్తుంది.

★ గత నెల ఎన్నికల్లో పార్టీ ఓటమి నేపథ్యంలో కార్బిన్ లేబర్‌పార్టీ నాయకత్వ బాధ్యతల నుండి తప్పుకుంటానని ప్రకటించారు.దీంతో ఈమె లేబర్ పార్టీ నాయకత్వానికి పోటీపడుతున్నారు.

★లేబర్ పార్టీ నాయకత్వ రేసులోకి దిగుతున్న ఎంపిలలో లీసా నంది నాల్గవ వారు.



★ప్రధాని బోరిస్ జాన్సన్ నేతృత్వంలోని కన్జర్వేటివ్ పార్టీని దీటుగా ఎదుర్కోవడంతో పాటు చేజారిన స్థానాలను దక్కించుకోవటానికి దీర్ఘకాలిక కసరత్తు అవసరం అని లీసా నంది పేర్కొన్నారు.

## భారత్ బ్రెజిల్ మధ్య కీలక ఒప్పందాలు

★భారత గణతంత్ర వేడుకల్లో బ్రెజిల్ అధ్యక్షుడు బొల్సోనారో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

★వ్యాపార, వాణిజ్య రంగాలు, పెట్టుబడులు, చమురు సహజవాయువు వంటి విభిన్న రంగాలకు సంబంధించి భారత్ బ్రెజిల్ మధ్య 15 ఒప్పందాలపై సంతకాలు జరిగాయి.



★ఏ ఏ రంగాల్లో? --- సైబర్ సెక్యూరిటీ, ఐటి రంగాలలో కూడా పరస్పర సహకార విస్తృతి,సామాజిక భద్రత, బయో ఎనర్జీ, సైబర్ సెక్యూరిటీ, ఆరోగ్యం, వైద్య రంగాల్లోఈ ఒప్పందాలు కుదిరాయి.

★నేపథ్యం-- బ్రెజిల్ అధ్యక్షులు జైర్ మెస్సియస్ బోల్సోనారో భారత్లో నాలుగు రోజుల పర్యటనలో భాగంగా

★భారత్ మరియు బ్రెజిల్ ఇరు దేశాలు దాదాపు $4.5 ట్రిలియన్ల GDP మరియు 1.5 బిలియన్ల జనాభా కలిగి ఉన్నాయి.

★భారత్ మరియు బ్రెజిల్ మధ్య 2018-19 సంవత్సరంలో $8.2 బిలియన్ల వాణిజ్యం జరగగా( $3.8 బిలియన్ల విలువల గల భారత ఎగుమతులు,$4.4 బిలియన్ల బ్రెజిల్ నుండి భారత్ కు ఎగుమతులు), 2022 నాటికి $15 బిలియన్లకు పెంచడానికి ఇరు దేశాల మధ్య ఒప్పందం జరిగింది.

★ఆయిల్ మరియు సహజ వాయువు,జీవ ఇంధనం అంశాల్లో ప్రత్యేకమైన ఒప్పందం కుదిరింది.

★ఇరు దేశాల ప్రధాన మంత్రులు ఇథనాల్ ఉత్పత్తిలో సహకారానికి ఒప్పందం కుదుర్చుకున్నారు.ఈ రంగంలో బ్రెజిల్ దేశం అపారమైన అనుభవం కలిగి ఉండడం వల్ల దానికి సంబంధించిన సాంకేతికతను భారతదేశానికి ఇవ్వనుంది.

★పశుసంవర్ధక రంగంలో సహకారానికి ఇరుదేశాల మధ్య ఒప్పందం కుదిరింది.ఇరు దేశాలు పశువుల అంశంలో జనరిక్ హెరిటేజ్ కలిగి ఉన్నాయి.పశువుల ప్రత్యుత్పత్తి పెంచే సాంకేతికత ఇరు దేశాలు పంచుకోవడం ద్వారా భారతదేశంలో డెయిరీ రంగం అభివృద్ధి చేయనున్నారు

★భారతదేశంలో బ్రెజిల్ సహకారంతో సెంటర్ ఫర్ ఎక్స లెన్స్ ఇన్ కాటిల్ జీనోమిక్స్ ఏర్పాటు చేయనున్నారు.

★2018లో బ్రెజిల్ లో భారత పెట్టుబడులు $6 మిలియన్లు కాగా భారతదేశంలో బ్రెజిలియన్ పెట్టుబడులు $1 బిలియన్ గా ఉన్నాయి.

## చక్కెర దిగుమతికి ముందుకు వస్తున్న మలేషియా

★మలేషియా నిర్ణయం -- భారత్ నుంచి చక్కెర కొనుగోళ్లను పెంచాలని నిర్ణయించుకుంది.

★ఎంఎస్ఎం మలేషియా హోల్డింగ్స్ బెర్హాడ్ ఈ ఏడాది తొలి త్రైమాసికంలో(జనవరి-మార్చి) భారత్ నుంచి 49.20 మిలియన్ డాలర్ల విలువైన 1,30,000 టన్నుల ముడి చక్కెర కొనుగోలు చేయనుంది.

★2019లో ఈ కంపెనీ భారత్ నుంచి 88,000 టన్నుల ముడి చక్కెరను కొనుగోలు చేసింది.

★ప్రపంచంలోనే అతిపెద్ద పామాయిల్ ఉత్పత్తి సంస్థ అయిన ఎఫ్‌జీవీ హోల్డింగ్స్‌కు చెందినదే ఎంఎస్ఎం చక్కెర శుద్ధి కర్మాగారం.

★ఇటీవల ఇండియా నుంచి 49.40 మిలియన్ డాలర్ల విలువైన 1,30,000టన్నుల ముడి చెక్కెరను దిగుమతి చేసుకుంది మలేషియా.

నేపథ్యం——



★కొన్నాళ్ల కిందట ఐరాస సర్వసభ్య సమావేశంలో మలేషియా ప్రధాని మహతీర్ మహ్మద్ జమ్ముకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు.ఆ తర్వాత పౌరసత్వ సవరణ చట్టంపై కూడా భారత్‌కు వ్యతిరేకంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

★పౌరసత్వ సవరణ చట్టం, కశ్మీర్ అంశంలో మలేషియా చేసిన తీవ్ర వ్యాఖ్యల నేపథ్యంలో ఆ దేశం నుంచి వచ్చే పామాయిల్ దిగుమతులపై భారత ప్రభుత్వం ఆంక్షలు విధించింది.

★మలేషియా నుంచి పామాయిల్ కొనుగోలు చేయరాదని దేశీయ వ్యాపారులను ఆదేశించింది.

★ భారత్‌కు అతిపెద్ద పామాయిల్ ఎగుమతిదారుగా ఉన్న ఆ దేశంపై తీవ్ర ప్రభావం చూపింది.

★పామాయిల్‌కు అత్యధికంగా ఎగుమతి చేస్తున్న దేశాలు మలేషియా, ఇండోనేషియా. ఇక మలేషియాకు అతిపెద్ద దిగుమతిదారు భారత్.

★గతేడాది ఈ దేశం నుంచి 4.4 మిలియన్ టన్నుల పామాయిల్‌ను భారత్ దిగుమతి చేసుకుంది.

★ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్‌కు మలేషియా ఎగుమతుల విలువ 10.8 బిలియన్ డాలర్ల వరకు ఉండవచ్చు.

★దిగుమతుల విలువ 6.4బిలియన్ డాలర్లుగా ఉండనుంది.

★ప్రపంచంలోనే అతిపెద్ద చక్కెర ఉత్పత్తిదారు అయిన భారత్ చక్కెర మిగులు విలువలను కలిగి ఉంది.

★చక్కెర ఎగుమతులకు ఈ సబ్సిడీ ప్రకటించింది.

## భారత్ నేపాల్ మధ్య రెండో చెక్ పోస్ట్

★భారత్, నేపాల్ సరిహద్దులో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్ట్‌ను నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలితో కలిసి వీడియో లింక్ ద్వారా జనవరి 21వ తేదీన ప్రారంభించారు.

★ ప్రాజెక్ట్ –జోగ్‌బని–బిరాట్‌నగర్ చెక్‌పోస్టు నిర్మాణం

★ప్రాజెక్టు వ్యయం –ఈ చెక్‌పోస్ట్ నిర్మాణం కోసం భారత్ రూ. 140 కోట్ల ఆర్థిక సాయాన్ని నేపాల్‌కు అందించింది.

★ఉద్దేశ్యం–



1.ఇరుగుపొరుగున గల అన్ని మిత్ర దేశాలతో వాణిజ్యాన్ని, సరుకు రవాణా వాహనాల రాకపోకలను సరళతరం చేయడానికి, సాఫీగా కొనసాగించడానికి, వ్యాపారం, సంస్కృతి, విద్య వంటి రంగాలలో తమ మధ్య సంబంధాలను మరింత మెరుగుపరచుకునేందుకు లక్ష్యంగా జోగ్‌బని–బిరాట్‌నగర్ చెక్‌పోస్టును భారత్ ఇచ్చిన రూ.140 కోట్ల ఆర్థిక సహకారంతో నిర్మించారు.

2.260 ఎకరాల్లో ఈ చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేశారు. ఈ చెక్‌పోస్ట్ రోజుకు 500 ట్రక్కులను తనిఖీ చేసి పంపించగలుగుతుంది.

3.భారత్–నేపాల్ మధ్య నిర్మించిన రెండో చెక్‌పోస్ట్ ఇది.

4.తొలి ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్ట్‌ను 2018లో రాక్సౌల్–బీర్‌గుంజ్‌లో నిర్మించారు.




5.భారత్, నేపాల్ రోడ్డు, రైలు, ట్రాన్స్‌మిషన్ లైన్లు వంటి అనేక సీమాంతర అనుసంధాన ప్రాజెక్టులపై కలిసి పనిచేస్తున్నాయి.

2015నాటి భూకంపంతో నష్టపోయిన నేపాల్ కు భారత్ సహాయం అందించింది.50 వేల ఇళ్ళ నిర్మాణాన్ని చేపట్టింది.45వేలు పూర్తికాగా, మిగతా వాటిని త్వరలోనే పూర్తి చేయనున్నారు.

★నేపాల్ ––హిమాలయాలలో ఉన్న నేపాల్ రాజ్యము, 2006 నేపాలు ప్రజాస్వామ్య ఉద్యమము|2006 నేపాలు ప్రజాస్వామ్య ఉద్యమానికి పూర్వం ప్రపంచంలోని ఏకైక హిందూ రాజ్యము. ఇది దక్షిణ ఆసియాలో చైనా, టిబెట్, భారతదేశాల సరిహద్దులతో ఉంది. ఇది ఒక భూపరివేష్టిత దేశం (లాండ్‌లాక్)

## శ్రీలంకకు 50 మిలియన్ డాలర్ల సహాయం

★ఉగ్రదాడులు, హెచ్చరికలతో సతమతమవుతోన్న శ్రీలంకకు భారత్ అండగా నిలిచింది.

★ సెక్యూరిటీని కట్టుదిట్టం చేసుకునేక్రమంలో ఆయుధాలు, ఇతరత్రా పరికరాల కొనుగోలు కోసం ఏకంగా 50 మిలియన్



డాలర్ల(సుమారు 400 కోట్ల) ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది.

★ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్ శ్రీలంకలో పర్యటించారు.

★శ్రీలంక అధ్యక్షుడు గోటబాయ రాజపక్సతో దోభాల్ సమావేశమయ్యారు.

★రక్షణ రంగంలో సహకారం, సముద్ర జలాల్లో భద్రత, ఇంటెలిజన్స్ షేరింగ్ సహా ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై చర్చించారు.

★శ్రీలంక ప్రెసిడెంట్ గా ఎన్నికైన తర్వాత గొటబాయ రాజపక్స తన మొదటి విదేశీ పర్యటనగా భారత్ కు రావడం, ప్రధాని మోదీతో చర్చలు జరపడం జరిగింది.




★శ్రీలంకను 1972కు పూర్వం సిలోను అనేవారు. భారతదేశ దక్షిణ తీరప్రాంతానికి 31 కి.మీ. దూరంలో ఉన్న ఈ దేశం దక్షిణ ఆసియాలో ఒక చిన్న ద్వీపం. హిందూ మహాసముద్రంలో ఆణిముత్యంగా ప్రసిద్ధి చెందింది. జనాభా సుమారుగా 2 కోట్లు. ఇది ఉన్న ప్రదేశం మూలంగా పశ్చిమ ఆసియాకు మరియు ఆగ్నేయ ఆసియాకు నౌకాయాన కేంద్రంగా నిలిచింది. ప్రాచీన కాలం నుంచి బౌద్ధ మతము నకు మరియు సంప్రదాయానికి కేంద్ర బిందువు. కానీ నేడు ఇతర మతాలైన హిందూ మతం, క్రైస్తవ మతం, ఇస్లాం మతం ప్రజలు మరియు ఇతర జాతుల వారు 25% శాతం వరకూ ఉన్నారు. జనాభాలో సింహళీయులే అధికంకాగా ఉత్తర మరియు తూర్పు ప్రాంతాల్లో కేంద్రీకృతమై ఉన్న తమిళులు మైనారిటీలో అధిక ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

## తైవాన్ అధ్యక్షురాలిగా తా యింగ్ వెన్

★తైవాన్ అధ్యక్షురాలిగా తా యింగ్ వెన్ (63) మళ్లీ ఎన్నికయ్యారు. వరుసగా రెండోసారి ఆమె అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు.



★ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించింది.

★ చైనాకు అనుకూల కొమింటాంగ్ పార్టీ నాయకుడు హన్ క్యో యూను ఆమె ఓడించారు.

★తైవాన్ తమ భూభాగమే అంటున్న చైనాకు ఆమె విజయం పెద్ద ఎదురుదెబ్బలాంటిది.

★తమ దేశ రాజకీయాల్లో చైనా ప్రమేయాన్ని నిరోధిస్తూ తైవాన్ చట్టసభ జనవరి 14 వ తేదీన ఓ చట్టాన్ని ఆమోదించింది.

★ తైవాన్‌లోని ప్రధాన ప్రతిపక్షమైన నేషనలిస్ట్ పార్టీ అభ్యర్థులకు చైనా బలంగా మద్దతివ్వడం, ప్రచారానికి నిధులు సమకూర్చడం, సామాజిక అనుసంధాన వేదికల్లో మద్దతు కూడగట్టడం వంటి ఆరోపణల నేపథ్యంలోనే 'చొరబాటు నిరోధక చట్టాన్ని' ఆమోదించింది.

★తైవాన్ ఐక్యరాజ్యసమితి గుర్తింపు పొందని, చైనాలోని అంతర్భాగముగా ప్రపంచముచే గుర్తించబడ్డున్నపసిఫిక్ మహాసముద్రములోని ఒక దీవి. తైవాన్ చైనా నుండి స్వాతంత్ర్యము ప్రకటించుకుంది. వాస్తవ నియంత్రణాధికారము దీనిపై చైనాకు లేదు. ప్రజల భాష చైనీసు (చీనీ).

## రష్యా ప్రధాని రాజీనామా

★రష్యా ప్రధాని దిమిత్రి మెద్వెదేవ్ తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు మెద్వెదేవ్ సమర్పించారు.

★మంత్రివర్గం, రాజ్యాంగంలో సంస్కరణలపై భేటీ తర్వాత మెద్వెదేవ్ ప్రధాని పదవికి రాజీనామా చేశారు.

★మెద్వెదేవ్‌తో పాటు తన మంత్రివర్గం రాజీనామా చేశారు.

★2012 నుంచి రష్యా ప్రధానిగా మెద్వెదేవ్ కొనసాగుతున్నారు. అంతకుముందు 2008 నుంచి 2012 వరకు రష్యా ప్రెసిడెంట్ గా దిమిత్రి సేవలందించారు.



★రష్యా నూతన ప్రధానిగా మైఖైల్ మిషుస్తిన్(53) పేరును ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రతిపాదించారు.

★మిషుస్తిన్ మాస్కోలో జన్మించారు. 1990లలో ఐటీ నిపుణుడిగా పని చేశారు.

★1998 నుంచి ట్యాక్స్ సర్వీస్ అధికారిగా సేవలందించారు. ఆ తర్వాత డిప్యూటీ ట్యాక్స్ మినిస్టర్ గా పని చేశారు. 2008లో రష్యా పెట్టుబడి సంస్థ అయిన యూ ఎఫ్ జీ కంపెనీలో పని చేశారు మిషుస్తిన్.

★2010 నుంచి రష్యా ఫెడరల్ ట్యాక్స్ సర్వీసెస్ అధినేతగా మిషుస్తిన్ కొనసాగుతున్నారు. రష్యా ఐస్ హాకీ ఫెడరేషన్ బోర్డులో మిషుస్తిన్ ఒక మెంబర్ గా కూడా ఉన్నారు.

## భారత్ బంగ్లాదేశ్ మధ్య ఆధునిక ఫెన్సింగ్

★భారత దేశంలోకి బంగ్లాదేశీయుల చొరబాట్లను నిరోధించేందుకు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

★కత్తిరించడానికి, తొలగించడానికి వీలులేని విధంగా అత్యాధునిక కంచెను నిర్మించాలని నిర్ణయించింది.



★ పాత కంచెను త్వరలో తొలగించి, ఈ అత్యాధునిక కంచెను నిర్మిస్తారు.

★ఈ కొత్త కంచెను కత్తిరించడం సాధ్యం కాదు.

★ప్రస్తుతం ప్రయోగాత్మకంగా ఇటువంటి కంచెను లాఠిటిలా సిల్చార్ సెక్టర్ వద్ద నిర్మిస్తున్నారు. 7.18 కిలోమీటర్ల పొడవున రూ.14.30 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు.

★ఇదేవిధంగా భారత దేశం-పాకిస్థాన్ సరిహద్దుల్లో కూడా కంచెను మార్చుతున్నారు.

★కశ్మీరు లోయలో ఉగ్రవాద కార్యకలాపాల కోసం సుమారు 300 మంది ఉగ్రవాదులను పాకిస్థాన్ సిద్ధంగా ఉంచింది.

★ఆఫ్ఘనిస్థాన్, తాలిబన్ ఉగ్రవాదులు కూడా వీరిలో ఉన్నట్లు సమాచారం

## ఇరాక్ లోని అమెరికా సైనిక స్థావరాలపై దాడి

★అగ్రశ్రేణి సైనిక జనరల్ ఖాసిం సులేమానీ హత్యకు ప్రతీకారంగా అమెరికాపై ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది.

★పక్కనే ఉన్న ఇరాక్‌లోని అమెరికా, దాని నాటో మిత్రదేశాల సైనిక స్థావరాలపై బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేసింది.




★బగ్దాద్‌కు పశ్చిమాన ఉన్న ఇర్బిల్, అల్ అసద్ స్థావరాల మీద 22 బాలిస్టిక్ క్షిపణులు వచ్చి పేలినట్లు, దాదాపు 80 మంది 'అమెరికా ఉగ్రవాదులు' మరణించినట్లు, మరో 200 మంది గాయపడ్డట్లు ఇరాన్ ప్రకటించింది.

★1979లో టెహరాన్‌లోని అమెరికా రాయబార కార్యాలయాన్ని స్వాధీనపరుచుకున్నాక అగ్రరాజ్యంపై ఇరాన్ చేసిన అతి పెద్ద దాడి ఇదే.

★ఇరాక్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ క్షిపణి దాడుల నేపథ్యంలో ఒక్క అమెరికన్‌కు కూడా హాని కలగలేదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు.

★ఇరాన్ కు అణ్వాయుధాలు లభించకుండా చర్యలు చేపడుతున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు.

## భారత మత్స్యకారులను విడుదల చేసిన పాకిస్తాన్

★సుమారు 14 నెలలపాటు పాకిస్థాన్ చెరలో చిక్కుకున్న ఉత్తరాంధ్రకు చెందిన 20 మంది మత్స్యకారులను అక్కడి అధికారులు భారత్‌కు అప్పగించారు.



★పాక్‌లోని లంధి జైలు నుంచి విడుదలైన మత్స్యకారులను వాఘా సరిహద్దు వద్దకు తీసుకొచ్చి భారత అధికారులకు అప్పగించారు.

★శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు చెందిన వేల మంది మత్స్యకారులు గుజరాత్‌లోని వీరావాల్‌లోని చేపల వ్యాపారుల వద్ద పనిచేస్తుంటారు.

★చేపల వేటలో భాగంగా వీరావల్ తీరం నుంచి సముద్రంలోకి వెళ్లిన వీరు పొరపాటున పాకిస్థాన్ సముద్ర జలాల్లోకి ప్రవేశించటంతో... ఆ దేశ భద్రత సిబ్బంది వీరిని 2018 నవంబరులో అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు.

★అప్పటి నుంచి వారంతా పాక్ జైళ్లలో ఉన్నారు. భారత విదేశాంగ శాఖ జోక్యంతో వీరు విడుదలయ్యారు.

## అణు ఒప్పందం నుండి ఇరాన్ బయటకు

★అమెరికాతో తీవ్ర విభేదాలు నెలకొన్న నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది.

★2015లో వివిధ దేశాల మధ్య కుదిరిన అణు ఒప్పందంలోని కీలక నిబంధన నుంచి విరమించుకుంటున్నట్లు ప్రకటించింది.



★ఈ ఒప్పందం నుంచి 2018లో అమెరికా బయటకు వచ్చింది.

★ దీంతో నాటి నుంచి ఇరాన్ సైతం ఒక్కో నిబంధనను అతిక్రమిస్తూ వస్తోంది.

★ఈ క్రమంలో యురేనియం నిల్వలు, వాటి శుద్ధి స్థాయిని ఇరాన్ పెంచుకుంటూ వస్తోంది. చివరగా యురేనియం శుద్ధిలో కీలక పాత్ర పోషించే సెంట్రిఫ్యూజ్‌ల సంఖ్యపై ఉన్న పరిమితిని సైతం ఇరాన్ పక్కన పెట్టింది.

★ తాజా నిర్ణయంతో అణు ఒప్పందం నుంచి ఇరాన్ పూర్తిగా బయటకు వచ్చినట్లైంది.

★ ఈ చర్య వల్ల యురేనియం శుద్ధి, శుద్ధి స్థాయి, ఎంత మొత్తంలో శుద్ధి చేయాలి, అణు పరిశోధన వంటి అంశాల్లో ఇరాన్‌పై ఇక ఎలాంటి పరిమితులు ఉండబోవు.

★అయితే ప్రస్తుతానికి విద్యుత్తు ఉత్పత్తి వంటి దేశ సాంకేతిక అవసరాల మేరకే తమ అణు కార్యక్రమం కొనసాగుతోంది.

★ అలాగే 'అంతర్జాతీయ అణుశక్తి సంఘం'(ఐఏఈఏ)తోనూ ఇరాన్ సహకారం కొనసాగుతోంది.

★ఇరాన్ నిర్ణయాన్ని ఒప్పందంలోని ఇతర భాగస్వామ్య దేశాలైన బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, చైనా సానుకూలంగా స్పందించలేదు.

★ అమెరికా–ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల తగ్గింపునకు ఈ దేశాలు ప్రయత్నించనున్నాయి.

★అణ్వస్త్ర పాటవాన్ని ఇరాన్ సముపార్జించకుండా నిలువరించే సంయుక్త సమగ్ర కార్యాచరణ ప్రణాళిక (జేసీపీవోఏ)ను ఐక్యరాజ్య సమితి భద్రతామండలి శాశ్వత సభ్య దేశాలు అయిదింటితో పాటు జర్మనీ, అంతర్జాతీయ అణు శక్తి సంస్థ ప్రతినిధులు, టెహ్రాన్ నేతలు కలిసికట్టుగా 2015లో రూపొందించారు.

★ఈ ఒప్పందం ప్రకారం అణు పదార్థ శుద్ధి, శుద్ధి స్థాయి తదితరల అంశాలపై పరిమితులు ఉంటాయి. కానీ, ఈ ఒడంబడిక ఇరాన్‌కు అనుకూలంగా.. అమెరికాకు ఇబ్బందికంగా ఉందని ఆరోపిస్తూ ట్రంప్ 2018లోనే దీన్నుంచి వైదొలిగారు.

★ఇరాన్‌పై కఠిన ఆర్థిక–వాణిజ్య ఆంక్షలు విధిస్తూ వస్తున్నారు.

★ఇక ఆధునిక చరిత్రలో తొలిసారిగా ఇరాన్‌లోని జంకారా మసీద్ డోమ్‌పై ఎర్ర జెండాను ఎగరేశారు. సాధారణంగా ఎర్ర జెండాను విప్లవానికి, చైతన్యానికి స్ఫూర్తిగా భావిస్తారు.

★షియా ముస్లింల ఆచారం ప్రకారం.. అన్యాయంగా రక్తం చిందిందనడానికి, ప్రతీకారం తీర్చుకోవాలనడానికి ఎర్ర జెండాలను సూచికలుగా భావిస్తారు. షియా సంప్రదాయం ప్రకారం పగ తీర్చుకున్నాకే ఆ జెండాను కిందకు దించుతారు. దీంతో ఇప్పటికీ ఆ జెండాను అవనతం చేయలేదు.

★మరోపక్క ఖాసిం సులేమానీ హత్యపై ఇరాక్ కూడా తీవ్ర స్థాయిలో స్పందిస్తోంది. అమెరికా బలగాలను దేశం నుంచి బహిష్కరించాలని నిర్ణయించింది. ఈ మేరకు తీర్మానాన్ని ఆమోదించింది.

## అమెరికా – ఇరాన్ సంక్షోభం

★అమెరికా–ఇరాన్ మధ్య నెలకొన్న తాజా ఉద్రిక్తతలు భారత్‌పై ప్రభావం చూపుతాయన్న ఆందోళన మొదలైంది. ఈ సంక్షోభం తో ప్రధానంగా ఇంధన ధరలు పెరిగే ప్రమాదం ఉంది.

★భారత్‌లో పెట్రో ఉత్పత్తుల ధరలు మూడు శాతానికిపైగా పెరిగాయి.

★ దేశ అవసరాల్లో 80 శాతం ఇంధనాన్ని గల్ఫ్ దేశాల నుంచి దిగుమతి అవుతున్నాయి. ఇప్పటికే దేశంలో ఆర్థిక మాంద్యం నెలకొంది.

★గల్ఫ్ ప్రాంతంలో సుమారు 80 లక్షల భారతీయులు నివసిస్తున్నారు. వారు అక్కడ సంపాదించిన దానిలో కొంత భారత్‌లోని తమ వారికి పంపిస్తుంటారు.దేశంలోకి వచ్చే 70 బిలియన్ డాలర్ల చెల్లింపుల్లో దాదాపు 40 బిలియన్ డాలర్లు గల్ఫ్ నుంచి వస్తుంటాయి.



★ఇది పరోక్షంగా విదేశీ మారక నిల్వలను పెంచుతున్నది. ఒకవేళ గల్ఫ్‌లో యుద్ధం తలెత్తితే భారతీయుల్లో చాలా మంది వెనక్కి రావొచ్చు.

★అమెరికాలోనూ సంక్షోభం తలెత్తితే అక్కడి ఎన్నారైలు భారత్‌కుతిరిగి వచ్చే అవకాశం ఉంది.ఫలితంగా దేశంలో నిరుద్యోగ శాతం మరింత పెరుగుతుంది. విదేశీ మారక నిల్వలు భారీగా తగ్గిపోతాయి.

★ఇరాక్‌లో అమెరికా చేపట్టిన డ్రోన్ దాడిలో ఇరాన్ జనరల్ ఖాసిం సులేమానీ చనిపోయారు. దీనికి తీవ్ర ప్రతీకారం తప్పదని ఇరాన్ హెచ్చరించింది.విదేశాల్లోని తమ సిబ్బందిని రక్షించడానికే ఈ చర్యను చేపట్టామని అమెరికా ప్రకటించింది.

★జనరల్ ఖాసీంను అమెరికా చంపేయడంతో ప్రతీకారేచ్ఛతో రగిలిపోతోంది ఇరాన్.

★1990-91 జరిగిన గల్ఫ్ వార్ వల్ల పది వేల మంది భారతీయులను కువైట్, ఇతర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారిని ఖాళీ చేశారు.

## కాలాపాని వివాదం

★నేపాల్‌తో సరిహద్దు వివాదం ఇంకా కొనసాగుతోంది.

★జమ్మూ కశ్మీర్‌ను కేంద్రపాలిత ప్రాంతాలుగా ప్రకటించిన తర్వాత కేంద్ర హోంశాఖ కొత్తగా తీసుకువచ్చిన మ్యాప్ పై నేపాల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.



★ భారత్ కొత్తగా డిజైన్ చేసిన మ్యాప్‌లో సరిహద్దులోని కాలాపాని ప్రాంతాన్ని భారత్‌లో కలిపేయడం సరికాదని నేపాల్ అభ్యంతరం తెలిపింది. కాలాపాని ప్రాంతం నేపాల్‌కు చెందుతుందని దీన్ని భారత్ సరిచేసుకోవాలని కోరింది.

★విదేశీ వ్యవహారాల కార్యదర్శి రవీష్ కుమార్ భారత్ వాదనను వినిపించారు. కొత్తగా రూపొందించిన మ్యాప్‌లో అన్నీసరిగ్గానే ఉన్నాయి.సరిహద్దు ప్రాంతాల పరిధిని కూడా దాటలేదు.

★అయితే సరిహద్దు రేఖలను డిజైన్ చేసే ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని స్పష్టం చేశారు.

★ భారత్ భూభాగం ఏమేరకు ఉందో మ్యాప్‌లో కూడా అంత వరకే ప్రస్తావించినట్టు రవీష్ కుమార్ తెలిపారు.




★అంతేకాదు పరిధి మించి మరో దేశ బౌండరీలను భారత్ మ్యాప్‌లో కలపలేదని వివరణ ఇచ్చారు.

★నేపాల్‌తో సరిహద్దుల విషయంలో ఎలాంటి పరిధులు

★ పాత మ్యాప్‌లో ఎలా అయితే ఉన్నిందో కొత్త మ్యాప్‌లో కూడా సరిహద్దులు అలానే ఉన్నాయని చెప్పారు.

★ఇదిలా ఉంటే 1816లో భారత్-నేపాల్ మధ్య జరిగిన సుగౌలి ఒప్పందం సందర్భంగా నాడు ఇరు దేశాలు మార్చుకున్న ఒరిజినల్ మ్యాప్‌ను 15 రోజుల్లోగా సబ్మిట్ చేయాలని నేపాల్ సుప్రీంకోర్టు ఆ దేశ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

★నేపాల్ భూభాగంను పరిరక్షించాలంటూ ఆ దేశ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలైన నేపథ్యంలో కేసును విచారణ చేసిన న్యాయస్థానం పై విధంగా ఆదేశాలు జారీ చేసింది.

## భారత్ పాక్ – 'అణుస్థావరాల సమాచార మార్పిడి'

★భారత్, పాకిస్థాన్ మధ్య 'అణుస్థావరాల సమాచార మార్పిడి' సంప్రదాయం ఈ ఏడాది కూడా కొనసాగింది. ★జనవరి 1న ఈ సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకుంటుండగా.. 2020,జనవరి 1వ తేదీన కూడా ఇరుదేశాలు సమాచారాన్ని పంచుకున్నాయి.

★సమాచార మార్పిడి ఒప్పందం 1991 జనవరి 27 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ ఒప్పందం పై 1988 లో సంతకం చేశారు.



★ఈ ఒప్పందం ప్రకారం ఇరు దేశాలు తమ తమ దేశాల్లో ఉన్నఅణు స్థావరాల జాబితాను పంచుకుంటాయి. ★1992 జనవరి 1న మొదటిసారి అణుస్థావరాల జాబితాను పరస్పరం ఇచ్చిపుచ్చుకోగా, ప్రస్తుతం 29వ సారి సమాచార మార్పిడి జరిగింది.

★ కశ్మీర్ విభజన అనంతరం దౌత్యసంబంధాల విషయంలో ఏర్పడిన ఉద్రిక్తతల మధ్య ఇరుదేశాలు అణుస్థావరాల సమాచారం మార్చుకోవడం కీలకంగా మారింది.

★మరోవైపు ఇరుదేశాల్లోని జైలుల్లో ఉన్న తమ దేశ పౌరుల జాబితాను కూడా భారత్–పాక్ ఇచ్చిపుచ్చుకున్నాయి.

★తమ జైళ్లల్లో పాకిస్థాన్‌కు చెందిన 267 మంది పౌరులు, 99 మంది మత్స్యకారులు భారత్ పేర్కొంది.

★ తమ జైళ్లల్లో 55 మంది భారత పౌరులు, 227 మంది మత్స్యకారులు ఉన్నారని పాక్ తెలిపింది.

## ఫిబ్రవరిలో ట్రంప్ భారత్ పర్యటన

★ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు భారత్‌లో పర్యటించనున్నారు.

★డొనాల్డ్ ట్రంప్ పర్యటన అంశాలు–––

ఈ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీతో ట్రంప్ అహ్మదాబాద్ వేదికగా ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం ఉంది.

ఈ పర్యటనలో ట్రంప్ రెండు దేశాల మధ్య పలు వాణిజ్య ఒప్పందాలతో పాటు ఇండో ఫసిఫిక్, అఫ్ఘనిస్తాన్, ఇరాన్ ప్రాంతాలలో పెరుగుతున్న ఉగ్రవాదంపై చర్చించనున్నారు.

చైనాతో తొలి దశ ఒప్పందంపై సంతకం చేసిన ట్రంప భారత్‌తోనూ ఆ తరహా విధానాన్ని అమలు చేసేందుకు చర్చ జరిపే అవకాశం ఉంది.



దీంతో పాటు యుఎస్ నుంచి 5.6 బిలియన్ డాలర్ల ఎగుమతులపై సున్నా సుంకాలను అనుమతించే జనరలైజ్డ్ సిస్టమ్ ఆఫ్ ప్రిఫరెన్స్ (జీఎస్పీ)పై చర్చ.

జీఎస్పీ ఉపసంహరణ తర్వాత భారతదేశం తన సుంకాలను వెనక్కి తీసుకునే అవకాశం ఉంది.

వాణిజ్య లోటును తగ్గించడానికి భారత్ 6 బిలియన్ డాలర్ల విలువైన వ్యవసాయ వస్తువులను కొనుగోలు చేయాలని అమెరికా కోరుతుంది.ఈ ఒప్పందాన్ని అధిగమించడానికి చమురు లేదా షేల్ గ్యాస్‌పై హామీలు పొందాలని భారత్ భావిస్తుంది.

## గ్రీన్‌పీస్ ఇండియా – కాలుష్యంపై నివేదిక

★గ్రీన్‌పీస్ ఇండియా అనే సంస్థ దేశంలోనే కాలుష్యంపై నివేదిక విడుదల చేసింది.

★నివేదికలోని అంశాలు –

వాయు కాలుష్యాన్ని తగ్గించడంలో ఢిల్లీ కాస్త విజయం సాధించింది.



జార్ఖండ్‌లోని ఝరియా భారత దేశంలో అత్యంత కలుషిత నగరంగా కొనసాగుతోంది.

దేశంలోని 287 నగరాల్లో సమాచారాన్ని అధ్యయనం చేసి, ఈ నివేదికను రూపొందించారు.

పర్టిక్యులేట్ మ్యాటర్ (పీఎం)10 డేటా ఆధారంగా విశ్లేషించి ఈ నివేదికను రూపొందించారు.

భారత దేశంలో అత్యంత కలుషిత నగరాల్లో 10వ స్థానంలో ఢిల్లీ ఉంది. ఇది ఓ ఏడాది క్రితం 8వ స్థానంలో ఉండేది.

కాలుష్య నగరాల జాబితాలో రెండో స్థానంలో జార్ఖండ్‌లోని ధన్‌బాద్ ఉంది. ధన్‌బాద్, ఝరియా నగరాలు బొగ్గు నిక్షేపాలు, పరిశ్రమలు అధికంగా ఉన్న ప్రాంతాలకు సమీపంలోనే ఉన్నాయి.

మిజోరాంలోని లుంగ్లీ కలుషిత నగరాల జాబితాలో చివరిలో ఉంది.

టాప్ టెన్ కలుషిత నగరాల్లో ఆరు నగరాలు ఉత్తర ప్రదేశ్‌లో ఉన్నాయి. నోయిడా, ఘజియాబాద్, బరేలీ, అలహాబాద్, మొరాదాబాద్, ఫిరోజాబాద్.

## కదంబ మొక్క కాన్సర్ మందు

★కేవలం క్యాన్సర్ బారిన పడిన కణాల మీద మాత్రమే ప్రభావం చూపే చికిత్సను ఐఐటీ హైదరాబాద్, ఐఐటీ బొంబాయి సంయుక్తంగా చేసిన పరిశోధనల్లో కనుగొన్నారు.

★ఎలుకల మీద చేసిన ప్రయోగాలు విజయవంతం కావడం వల్ల త్వరలో ఈ విధానం అందుబాటులోకి రానుంది.



★సరైన సమయంలో గుర్తించి చికిత్స అందించినా ఆ చికిత్స వల్ల వచ్చే సైడ్ ఎఫెక్ట్స్ కూడా రోగిపై తీవ్ర ప్రభావం చూపిస్తాయి. చికిత్స దుష్పరిణామాలను తట్టుకోలేక చనిపోయిన వారూ ఉన్నారు.

★ఈ సమస్యకు పరిష్కారాన్ని ఐఐటీ హైదరాబాద్, బొంబాయి పరిశోధకులు చూపించారు. భిన్న చికిత్సా విధానాలు ఉపయోగించి... ఆరోగ్యకరమైన కణాలపై ఎలాంటి ప్రభావం లేకుండా క్యాన్సర్ కణాలనే పూర్తిగా నాశనం చేయడంలో సఫలీకృతులయ్యారు. కదంబ మొక్క నుంచి సేకరించిన పదార్థం, ఐఆర్ 780డై వీరి పరిశోధనల్లో కీలక పాత్ర పోషించాయి.

★ఎలుకపై ప్రయోగం నియర్ ఇన్ ఫ్రారెడ్ కిరణాలు 'ఐఆర్ 780డై'పై పడినప్పుడు ఉష్ణం ఉత్పత్తి అవుతుంది. ఈ వేడికి క్యాన్సర్ కణాలు నాశనమైపోతాయి. కదంబం నుంచి సేకరించిన పదార్థం తిరిగి ఈ కణాలు పెరగకుండా నిరోధిస్తుంది. పరిశోధనల్లో భాగంగా రొమ్ము క్యాన్సర్ కణాలను ఎలుకల్లోకి పంపి పరిశీలించారు.

★వీరి పరిశోధన ఫలితాలు ప్రతిష్ఠాత్మక జర్నల్ నానో స్కేల్‌లో ఇటీవల ప్రచురితం అయ్యాయి.

## చైనాలో ప్రమాదకర వైరస్

★చైనాలో విశ్వవిద్యాలయాల నగరంగా పేరొందిన 'వూహాన్'ను ఓ సరికొత్త వైరస్ వణికిస్తోంది.

★దాదాపు 60 మంది చైనీయులు ఈ వైరస్ బారిన పడగా..



న్యూమోనియా తరహా లక్షణాలతో బాధపడుతూ వారిలో ఇద్దరు మరణించారు.

★ ఈ కొత్త వైరస్ కరోనా జాతికి చెందిందిగా చైనా శాస్త్రవేత్తలు గుర్తించారు.ఇది గతంలో గుర్తించిన కరోనా వైర్‌సలకు భిన్నంగా ఉంది. దీని గురించి తెలుసుకోవడానికి మరిన్ని పరిశోధనలు చేయాల్సి ఉంది.

★ఈ వైరస్ సోకినవారికి తీవ్రంగా జ్వరం,శ్వాస తీసుకోవడానికి చాలా ఇబ్బంది,ఊపిరితిత్తులు దెబ్బతినడం జరుగుతుంది.

★ఈ వైరస్ వ్యాపిస్తున్న వూహాన్ నగరంలో చాలా వైద్య విశ్వవిద్యాలయాలున్నాయి. 500 మందికి పైగా భారతీయ విద్యార్థులు ఆ వర్సిటీల్లో చదువుకుంటున్నారు. వైరస్ ముప్పు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని భారత ప్రభుత్వం వారికి సూచించింది. అలాగే.. చైనా నూతన సంవత్సర సెలవుల సందర్భంగా అక్కడి నుంచి, ముఖ్యంగా వూహాన్ నగరం నుంచి భారత్‌కు వస్తున్నవారికి హెచ్చరికలు జారీ చేసింది.

★'ఒక సరికొత్త కరోనావైరస్ కారణంగా చైనాలో ఇన్ఫెక్షన్లు వ్యాపిస్తున్నాయి. జనవరి 11 నాటికి 41 ధ్రువీకరించిన కేసులు నమోదయ్యాయి.

## ట్రూనాట్ టీబీ టెస్ట్ –డబ్ల్యుహెచ్ఓ

★వ్యాధిని నియంత్రించేందుకు భారత శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన సరికొత్త సాంకేతికతను ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) ధృవీకరించింది.

★ప్రధానంగా ట్యూబర్‌కులోసిస్ (టీబీ)ని ప్రాథమిక దశలోనే కనుగొనేందుకు, దాన్ని నివారించేందుకు బహుళ ఔషధ విధానంతో కూడిన నియంత్రణ చర్యలతో అత్యున్నత ప్రమాణాలతో కూడిన డయాగ్నోస్టిక్ విధానాన్నిశాస్త్రవేత్తలు అనుసరించారు.

★ప్రపంచ టీబీ నియంత్రణ కార్యక్రమం 'ట్రూనాట్ టీబీ టెస్ట్'లో ఈ సరికొత్త కణ పరీక్షా విధానాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ చేరుస్తుంది.



★దీనిద్వారా కేవలం 90 నిమిషాల్లో వ్యాధి నిర్ధారణ జరుగుతుంది. తద్వారా వెంటనే చికిత్సకు అవకాశం కలుగుతుంది.

★ఈ విషయాలను డబ్ల్యుహెచ్ఓ తన 'ల్యాబొరేటరీ మెడిసిన్ అండ్ పార్మకాలజీలో అనుసరించాల్సిన కణ పరీక్షలు, పరిశోధన' అనే సమాచార డాక్యుమెంట్‌లో పొందుపరచింది.

★భారత వైద్య పరిశోధనా మండలి (ఐసీఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ బలరాం భార్గవ అభిప్రాయం-- ఇలా భారత చికిత్సకు సంబంధించిన సాంకేతికతను డబ్ల్యుహెచ్ఓ ధృవీకరించడం వల్ల పేద, మధ్య స్థాయి ఆర్థిక స్థితికలిగిన దేశాలు సైతం 'ట్రూనాట్' విధానాన్ని టీబీ వంటి వ్యాధుల నియంత్రణకు వినియోగించేలా తయారు చేసుకునేందుకు అవకాశం ఏర్పడుతుంది.

★అభివృద్ధి చెందుతున్న దేశాల్లో టీబీని పారదోలేందుకు వీలు కలుగుతుంది.

★'ట్రూనాట్ అస్సే కిట్' వాస్తవానికి ఇతర విధానాలతో పోలిస్తే తక్కువ ఖర్చుతో కూడుకున్నది,పైగా దాన్ని సోలార్ పవర్ బ్యాటరీలతో కూడిన లైబ్రరీల్లో మాత్రమే (ఎయిర్ కండిషన్స్ లేకుండా) భద్రపరిచేందుకు వీలు కలుగుతుంది.

★ఈ కిట్ రెండు రకాలుగా పనిచేస్తుంది.తొలుత స్పుటమ్ (గళ్ల) నుంచి డీఎన్ఏను సేకరించడానికి, రెండో దశలో వ్యాధి తీవ్రతను గుర్తించి దానికి నివారణకు అనుసరించాల్సిన బహుళ ఔషధ చికిత్సా విధానాన్ని సూచిస్తుంది.

★కేంద్ర ఆరోగ్య పరిశోధన శాఖ (డీహెచ్ఆర్) నేతృత్వంలో ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రోత్సాహం మేరకు భారత శాస్త్రవేత్తలు, కంపెనీలు అనేక విధాలైన సాంకేతికతలను టీబీ నివారణ కోసం కనుగొనగా అందులో ఈ విశిష్ట కిట్‌లను నిపుణులు ఎంపికచేసి దేశంలోని నాలుగు రెఫరల్ ప్రయోగశాలలకు పంపడం జరిగింది.

★ చివరికి 'ట్రూనాట్ ఎంటీబీ అండ్ రిఫ్' అస్సేను అత్యున్నత ప్రమాణాలు కలిగిన విధానంగా ఎంపిక చేశారు.

★ఐసీఎంఆర్ సిఫారసుల మేరకు జాతీయ టీబీ నివారణ కార్యక్రమంలో దీన్ని చేర్చడం జరిగింది.

★ సమర్థత విషయంలో ఇది అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన 'జీన్ ఎక్స్‌పర్ట్' విధానానికి ఏ మాత్రం తీసిపోదు.

## పెరుగుతున్న సముద్ర మట్టాలు

★ ప్రపంచ మహా సముద్రాలు అసాధారణ రీతిలో వేడెక్కుతున్నాయని, ఈ తీవ్రత పెరుగుతోందని తాజా అధ్యయనం వెల్లడించింది.

★ గ్లోబల్ వార్మింగ్‌కు సంబంధించి మరిన్ని ఆధారాలను సమకూర్చడంలో భాగంగా జరిపిన అధ్యయనం మేరకు గత




10 సంవత్సరాలలో సముద్ర ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి.

★ అధ్యయనం లోని అంశాలు-- సముద్ర ఉష్ణోగ్రతలు పెరగడానికి మానవాళి చర్యలు కారణం. సముద్ర మట్టాల పెరుగుదల, సముద్ర ఆమ్లీకరణ కారణంగా మహా సముద్రాలు అధిక వేడిని గ్రహిస్తున్నందున వాతావరణ పరిస్థితులు మరింత దిగజారిపోతున్నాయి.




★ గ్లోబల్ వార్మింగ్ వేగవంతం కావడంతో సముద్ర మట్టాలు పెరుగుతున్నాయి.

★ 2004-2010 మధ్య కాలంలో మహా సముద్రాలు మొత్తం 15 మిల్లీమీటర్లు పెరిగాయి. 2010-2016 మధ్య కాలంలో ఇది రెట్టింపయ్యింది.

★ ప్రత్యేకించి పశ్చిమ పసిఫిక్‌లోని ఉష్ణ మండల ప్రాంతాలు ప్రభావితమైన కారణంగా శతాబ్దాంతానికి అనేక తీర ప్రాంతాలు, లోతట్టు ద్వీపాలు మునిగిపోయే ప్రమాదం ఉంది.

## పది రూపాయలకు కంప్లీట్ బ్లడ్ కౌంట్ పరీక్ష

★కంప్లీట్ బ్లడ్ కౌంట్ పరీక్షను కేవలం రూ.10లోనే, 95% కచ్చితత్వంతో చేయగలిగే కొత్త పరికరాన్ని ఐఐటీ-ఖరగ్‌పూర్‌కు చెందిన పరిశోధకులు అభివృద్ధి చేశారు.




★మోటార్ ద్వారా నడిచే డిస్క్ ఆధారిత పోర్టబుల్ పరికరాన్ని అభివృద్ధి చేశారు.

★ ఈ పరికరం బయో-డీగ్రేడబుల్ పరికరం మరియు కొన్ని పరీక్షల అనంతరం దీన్ని డిస్పోజ్ చేయవచ్చు.

★ ఈ ఆవిష్కరణ గ్రామీణ ప్రజలకు సేవలను అందించడంలో ఓ కొత్త మార్పు తీసుకు వస్తుంది.

★ఐఐటీ-ఖరగ్‌పూర్ డైరెక్టర్ వీకే తివారీ---ఐఐటీ-ఖరగ్‌పూర్‌కు చెందిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఇలాంటి మరెన్నో పరికరాలను వాడుతూ సమాజంలోని ప్రతీ ఒక్కరికి టెలీ మెడిసిన్, మొబైల్ హెల్త్‌కేర్ అందేలా దోహదపడుతుంది అని పేర్కొన్నారు.

## చరిత్రలో రెండవ వేడి సంవత్సరంగా

★చరిత్రలోనే అత్యంత ఉష్ణోగ్రతలు నమోదైన రెండో సంవత్సరంగా 2019 నిలిచింది.

★ఈ వివరాలను యూరోపియన్ యూనియన్ (ఈయూ) భూతాప పర్యవేక్షణ సంస్థ 'కోపర్నికస్ క్లైమెట్ చేంజ్ సర్వీస్ (సీ3ఎస్) జనవరి 8వ తేదీన వెల్లడించింది.




★ఇప్పటివరకూ ఉన్న చరిత్రలో అత్యంత వేడి సంవత్సరంగా 2016 రికార్డు సృష్టించింది.

★ఎల్‌నినో కారణంగా ఆ ఏడాది ఉష్ణోగ్రతలు ఏకంగా 0.12 డిగ్రీల సెల్సియస్ పెరిగాయి.

★2019లో దానికన్నా 0.04 డిగ్రీల సెల్సియస్ తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

★1981-2010 వ్యవధికి సంబంధించిన సగటుతో పోల్చుకుంటే ఇది 0.6 డిగ్రీల సెల్సియస్ అధికం.

★పారిశ్రామీకరణకు ముందున్న కాలంతో పోలిస్తే గత ఐదేండ్లలో ఉష్ణోగ్రతలు 1.1–1.2 డిగ్రీల సెల్సియస్ పెరిగాయి.

★ మరోవైపు, యూరప్‌లో గతేడాది అత్యంత వేడి సంవత్సరంగా నిలిచింది.

★వాతావరణంలోకి కర్బన ఉద్గారాల విడుదల పెరుగడం వల్లే 2019 మరో అసాధారణ వేడి సంవత్సరంగా నిలిచింది.

★2030 నాటికి ఉష్ణోగ్రతల పెరుగుదలను 1.5 సెల్సియస్ డిగ్రీలకు కట్టడి చేయాలంటే ప్రతియేటా కర్బన ఉద్గారాల విడుదలను 7.6 శాతం మేర ఐక్యరాజ్యసమితి నిర్ణయించింది.

★ఆస్ట్రేలియా అడవుల్లో కార్చిచ్చు, ఇండోనేషియాలో పదుల సంఖ్యలో ప్రజల మృతికి కారణమైన వరదల వంటి ప్రకృతి విపత్తులకు భూతాపమే కారణమని సీ3ఎస్ పేర్కొంది.

## ఏసీల కనిష్ట ఉష్ణోగ్రత 24 డిగ్రీలు

★ఏసీల ద్వారా విద్యుత్ వినియోగం ఎక్కువ అవుతుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

★ ఇకపై ఏసీని 24 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత కంటే ఎగువన నడిపించాల్సి ఉంటుందని ఆదేశాలు జారీ చేసింది.



★ ఈ నిబంధన ఒకటో తేదీ నుంచి అమలులోకి వచ్చింది.ఇందులో భాగంగా ఏసీలు తయారు చేసే కంపెనీలకు, ఎయిర్ కండిషనర్లలో డిఫాల్ట్ సెటింగ్ 24 డిగ్రీల దగ్గర ఉంచాలని ఆదేశాలు ఇవ్వనున్నారు.

★ఈ నిబంధన అన్ని స్టార్ గుర్తులకూ వర్తిస్తుంది.

★ ఏసీ డిఫాల్ట్ సెట్టింగ్ 24 డిగ్రీల సెల్సియస్ ఉంటే కరెంటు ఆదా అవుతుందని విద్యుత్ మంత్రిత్వశాఖ ఈ నిర్ణయం తీసుకుంది.

★ఈ నిర్ణయం వలన ఏడాదికి 20 బిలియన్ యూనిట్లు ఆదా చేయవచ్చు.

★ ఏసీలో ఒక డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రత పెంచడం వల్ల 6 శాతం ఎనర్జీ ఆదా అవుతుంది.

★కనిష్ట ఉష్ణోగ్రతను 18 డిగ్రీలకి బదులు 24 డిగ్రీలకు సెట్ చేయడం వలన ఎనర్జీ ఆదా అవుతుంది.

★గదిలో ఉష్ణోగ్రత తగ్గించి ఉంచడానికి కంప్రెసర్ ఎక్కువ సేపు శ్రమించాల్సి ఉంటుంది.

★ కంపెనీలు, నివాసాల్లో ఉష్ణోగ్రత 28 డిగ్రీల సెల్సియస్ దగ్గర ఉంచేలా జపాన్ ప్రభుత్వం 2005లోనే అక్కడి ప్రజలను ప్రోత్సహించింది.

## అత్యంత ఉష్ణోగ్రత గల దశాబ్దం

★భారత్‌లో హాటెస్ట్ డికేడ్‌గా గడిచిన (2010–2019)దశాబ్ది నిలిచింది.

★1901లో అధికారిక లెక్కలు ప్రారంభమైన నాటినుంచి ఇప్పటి వరకు గత దశాబ్దం అత్యంత హాటెస్ట్‌గా నిలిచింది.

★1.3 బిలియన్ జనాభా కలిగిన భారత్ వరదలు, కరువులు, తీరప్రాంత ఉష్ణోగ్రతల పెరుగుదలతో ఇబ్బందులు ఎదుర్కొంటుంది.




★ ఎంత మంది మరణించారు --- గతేడాది విపరీత వాతావరణ పరిస్థితుల వల్ల 1500 పైగా మంది మృత్యువాతపడ్డారు. భారీ వర్షాలకు 850 మంది, వేసవికాల తీవ్ర ఉష్ణోగ్రతలకు మరో 350 మంది, ఉరుములు, మెరుపులు, పిడుగుల వల్ల 380 మంది చనిపోయారు.

★ఉష్ణోగ్రత ఎంత పెరిగింది-- 2010–2019 మధ్య కాలంలో ఉష్ణోగ్రతలు 0.36 డిగ్రీల సెల్సియస్ పెరిగింది.

★ అన్ని సీజన్లలో గతేడాది విపరీత వాతావరణ పరిస్థితులను నమోదు అయ్యాయి.

## కాలుష్యం వల్ల ఎముకల వ్యాధి

★హైదరాబాద్, దాని శివారుల్లో నివసించే ప్రజలు బోలు ఎముకల(ఆస్టియోపోరోసిస్) వ్యాధి బారినపడటానికి వాయు కాలుష్యమూ కారణమని స్పెయిన్‌కు చెందిన బార్సిలోనా ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్ శాస్త్రవేత్త ఒటావియో రంజానీ పరిశోధనలలో తేలింది.

★యన నేతృత్వంలోని శాస్త్రవేత్తల బృందం అధ్యయనంలో భాగంగా హైదరాబాద్ శివార్లలోని 28 గ్రామాలకు చెందిన 3,700 మంది ఎముకల సాంద్రతను తెలుసుకునే ప్రయత్నం

చేసింది. ఇందుకోసం వారికి 'డ్యూయల్ ఎనర్జీ ఎక్స్‌రే అబ్జార్ప్షమెట్రీ' అనే రేడియోగ్రఫీ పరీక్ష నిర్వహించారు.

★అంతేకాదు వారు ఇళ్లలో వంటలు వండటానికి జీవ ఇంధనాలు, శిలాజ ఇంధనాల్లో(కట్టెల పొయ్యి, బొగ్గుల పొయ్యి) వేటిని వాడుతున్నారనే వివరాలను కూడా ఓ ప్రశ్నావళి ద్వారా సేకరించారు.



★ ఈ ప్రాంతాల్లోని గాలిలో క్యూబిక్ మీటరుకు 32.8 మైక్రోగ్రాముల పర్టిక్యులేట్ మేటర్-2.5 ఉన్నట్లు గుర్తించారు.

★ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) ప్రమాణాల ప్రకారం.. గాలిలో క్యూబిక్ మీటరుకు గరిష్ఠంగా 10 మైక్రోగ్రాముల పర్టిక్యులేట్ మేటర్-2.5 ఉండటాన్ని ప్రమాదకర స్థితిగా పరిగణించాల్సి ఉంటుంది.

★భారీ మోతాదులోని కాలుష్య కారకాలు శ్వాసక్రియ ద్వారా శరీరంలోకి ప్రవేశించి ఫ్రీ రాడికల్స్, యాంటీ ఆక్సిడెంట్ల సమతుల్యతను దెబ్బతీస్తున్నాయి.

★దీంతో జీవక్రియలు ప్రతికూలంగా ప్రభావితమై, దీర్ఘకాలంలో ఎముకలు గుల్లబారి ప్రజలు ఆస్టియోపోరోసిస్ వస్తుంది.

★ ఈ అధ్యయన నివేదిక 'జామా నెట్‌వర్క్ ఓపెన్' జర్నల్‌లో ప్రచురితమైంది.

## నర్సుల సంవత్సరంగా 2020

ఆరోగ్య సేవలను అందజేయడంలో నర్సులు, మిడ్‌వైవ్స్ పాత్ర చాలా ముఖ్యమైనదని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది.

★ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా అదనంగా 9 కోట్ల మంది నర్సుల సేవలు అవసరం.

2020
INTERNATIONAL YEAR
OF THE NURSE AND
THE MIDWIFE

★2020వ సంవత్సరాన్ని అంతర్జాతీయ నర్సులు, మిడ్‌వైవ్స్ సంవత్సరంగా ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ ప్రకటించింది.

★ప్రపంచ ఆరోగ్య సంస్థ, దాని భాగస్వామ్య సంస్థలైన ఇంటర్నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ మిడ్‌వైవ్స్, ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ నర్సెస్, నర్సింగ్ నౌ, యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్ ఏడాదిపాటు నర్సులు, మిడ్‌వైవ్స్ సేవలను ప్రశంసిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తాయి.

★ వీరు తరచూ ఎదుర్కొనే సవాళ్లను ఈ కార్యక్రమాల్లో తెలియజేస్తాయి.

## చెత్త నుండి నాలుగు కోట్ల ఆదాయం

★దేశంలోనే అత్యంత శుభ్రమైన నగరంగా వరుసగా మూడుసార్లు టాప్‌లో నిలిచిన మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ కార్పొరేషన్ మరో ఘనత సాధించింది.

★ సేకరిస్తున్న చెత్త నుంచి ఏటా రూ.4 కోట్ల మేర ఆదాయం సంపాదించింది.



★వ్యర్థాలను వేరు చేయడంలో కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), రోబోటిక్ సాంకేతికతను వినియోగిస్తున్నది.

★సుమారు 35 లక్షల జనాభా ఉన్న ఇండోర్‌లో ప్రతి రోజు 1200 టన్నుల వ్యర్థాలను సేకరిస్తారు. ఇందులో 550 టన్నులు తడి చెత్త కాగా, 650 టన్నులు పొడి చెత్త.

★ ఈ చెత్త నుంచి ఆదాయం సమకూర్చుకోవాలన్న ఉద్దేశంతో పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం కింద రూ.30 కోట్ల వ్యయంతో నాలుగు ఎకరాల్లో ఓ కంపెనీ ఏర్పాటైంది.

★కృత్రిమ మేధతోపాటు రోబోటిక్ సాంకేతికతతో ప్రతి రోజు 300 టన్నుల పొడి చెత్త నుంచి ప్లాస్టిక్, గాజు, ఇనుము వంటి లోహాలను వేరు చేస్తారు.

★వాటిని రీసైకిల్ పరిశ్రమలకు తరలిస్తారు. ఒప్పందం మేరకు ఇలా లభించిన లాభం నుంచి ప్రతి ఏటా రూ.1.51 కోట్లను మున్సిపల్ కార్పొరేషన్‌కు ఆ సంస్థ చెల్లిస్తోంది.

★అలాగే తడి చెత్త నుంచి కంపోస్టు ఎరువు, బయో-సీఎన్‌జీ గ్యాస్ ఉత్పత్తి, నిర్మాణ వ్యర్థాలను ఇటుకలు, టైల్స్ వంటి తయారీకి వినియోగించడం వంటి చర్యల ద్వారా ఏటా రూ.2.5 కోట్ల ఆదాయం లభిస్తుంది.

★ఈ విధులను సమర్ధవంతంగా నిర్వహించేందుకు చెత్త సేకరించే పనిని మూడు స్వచ్ఛంధ సంస్థలకు అప్పగించారు.

★తొలి దశలో భాగంగా ఈ సంస్థలు కేజీకి రూ.2.5 చొప్పున చెల్లించి సుమారు 22 వేల ఇండ్ల నుంచి పొడి చెత్తను సేకరిస్తున్నాయి. రోబో టెక్నాలజీతో చెత్తను వేర్వేరుగా విభజిస్తారు.

★ వ్యర్థాలను ప్లాంట్‌కు తరలించి వాటి నుంచి ప్లాస్టిక్, గాజు, లోహాలు వంటివి వేరు చేసి ఆదాయం గడిస్తూ వచ్చిన లాభాన్ని కార్పొరేషన్‌తో పంచుకుంటున్నాయి.

★ఇలా చెత్తను ఆదాయ వనరుగా వినియోగించుకుంటున్న ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్, ఇటీవల నిర్వహించిన 2020 క్లీన్ సిటీ సర్వేలోనూ ముందంజలో ఉన్నది..

★స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం 'క్లీన్లీనెస్ సర్వే 2019' పేరిట డిసెంబర్ 31 వ తేదీన జాబితాను విడుదల చేసింది.

★ఇండోర్ 'స్వచ్ఛ నగరం'గా తొలి స్థానంలో నిలిచింది. మొదటి త్రైమాసికంలో స్వచ్ఛ నగరం జాబితాలో మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ ద్వితీయ స్థానం దక్కించుకోగా, తృతీయ స్థానాన్ని గుజరాత్‌లోని సూరత్ పట్టణం కైవసం చేసుకున్నది.

★రెండో త్రైమాసికంలో గుజరాత్‌లోని రాజ్‌కోట్ పట్టణం స్వచ్ఛత ర్యాంకుల్లో ద్వితీయ స్థానంలో నిలవగా, మూడో స్థానంలో నవీ ముంబై ఉన్నది. 10 లక్షల కంటే ఎక్కువ జనాభా కలిగిన నగరాల్లో ఇవి ఉన్నాయి.

★మరోవైపు, 10 లక్షల కంటే తక్కువ జనాభా కలిగిన పట్టణాల జాబితాలో జార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్, గ్రామీణ స్వచ్ఛత విభాగంలో పంజాబ్‌లోని మోగా పట్టణం తొలి స్థానాల్లో నిలిచాయి.

## ఢిల్లీలో తొలి స్మాగ్ టవర్

★దక్షిణ ఢిల్లీలో అత్యంత రద్దీగా ఉండే ప్రఖ్యాత లజ్‌పత్ నగర్ సెంట్రల్ మార్కెట్‌లో స్మాగ్ టవర్ (గాలి శుద్ధీకరణ టవర్)ను నిర్మించారు.

★ ఈ మార్కెట్‌లో రోజూ 15 వేల మందికి పైగా ప్రజలు కొనుగోళ్లు జరుపుతారు.

★దీంతో అక్కడి ఇరుకు ప్రాంతంలో కాలుష్యం స్థాయిలు క్రమంగా పెరుగుతున్నాయి.

★ఈ నేపథ్యంలో తూర్పు ఢిల్లీ ఎంపీ, బీజేపీ నేత, మాజీ క్రికెటర్ గౌతం గంభీర్ సహకారంతో స్థానిక ట్రేడర్స్ అసోసియేషన్ లజ్‌పత్ నగర్ (టీఏఎల్ఎన్) ప్రతినిధులు ఈ మార్కెట్‌లో స్మాగ్ టవర్ నిర్మాణాన్ని చేపట్టారు.





★ఢిల్లీలో నిర్మించిన తొలి స్మాగ్ టవర్ ఇదే.

1.ఎత్తు––ఈ టవర్ ఎత్తు 20 అడుగులు. ఈ టవర్‌ను నాలుగు అడుగుల వేదిక మీద నిర్మించారు.

★దీంతో రోడ్డు ఉపరితలం నుంచి చూస్తే టవర్ ఎత్తు 24 అడుగులుగా ఉంటుంది.

★ గత ఏడాది చైనా 328 అడుగుల ఎత్తున్న అతిపెద్ద స్మాగ్ టవర్‌ను షాంఘైలో నిర్మించింది.

2.వ్యయం––టవర్ నిర్మాణానికి రూ. ఏడు లక్షలు ఖర్చయింది. గౌతమ్ గంభీర్ ఫౌండేషన్ ఈ వ్యయాన్ని భరించగా.. నిర్వహణకు అయ్యే రూ.30 వేల వ్యయాన్ని లజ్‌పత్ నగర్ ట్రేడర్స్ అసోసియేషన్ ఖర్చు చేయనున్నది.

3.రూపకల్పన––– సిలిండర్ ఆకృతిలో ఈ టవర్ నిర్మాణం ఉంటుంది. స్తంభంపై ఓ పెద్ద ఇన్‌లెట్(కలుషిత గాలి పీల్చుకునే ఏర్పాటు)తో పాటు మరో నాలుగు అవుట్‌లెట్(శుద్ధమైన గాలిని బయటకు పంపించడానికి) యూనిట్లు ఉన్నాయి.

★ఇన్‌లెట్ యూనిట్‌లో ఉన్న ఫ్యాన్లు కలుషిత గాలిని లోపలికి తీసుకుంటాయి. విద్యుత్‌తో ఈ టవర్ పని చేస్తుంది.

4.పరిధి : టవర్ నిర్మించిన స్థానం నుంచి చుట్టుపక్కల 500 మీటర్ల నుంచి 750 మీటర్ల పరిధి మేర ఉన్న గాలిని ఈ స్మాగ్ టవర్ శుద్ధి చేస్తుంది.

★రోజుకు 2,50,000 నుంచి 6,00,000 క్యూబిక్ మీటర్ల గాలిని శుద్ధి చేసి స్వచ్ఛమైన గాలిని విడుదల చేస్తుంది.

★గాలిలోని పీఎం(పార్టిక్యులేట్ మ్యాటర్) 2.5 నుంచి పీఎం 10 స్థాయి వరకున్న కాలుష్య కారకాల్ని దాదాపు 80 శాతం శుద్ధి చేసేలా టవర్ లోపల ఓ మెషిన్‌ను ఏర్పాటు చేశారు.

★నాలుగు అవుట్‌లెట్ యూనిట్ల నుంచి స్వచ్ఛమైన గాలిని ఈ టవర్ విడుదల చేస్తుంది.

## వ్యక్తిగత కార్ల నిషేధం

★ డీజిల్, పెట్రోల్‌తో సంబంధం లేకుండా ప్రపంచంలో ప్రైవేటు కార్లను పూర్తిగా నిషేధిస్తున్న తొలి నగరం బ్రిటన్‌లోని యార్క్ సిటీ.



★పబ్లిక్ రణా దివ్యాంగులను వాహనాలు మిగతా ప్రయాణికులను తీసుకెళ్లే ప్రైవేటు వాహనాలన్నింటిని నిషేధించాలని నగర మున్సిపల్ కార్పొరేషన్ నిర్ణయించింది.

★ఈ నిషేధం సిటీవాల్స్ వరకు, నగరం చుట్టూ నిర్మించిన గోడల పరిధి వరకు ఉంటుంది.

★ నగరం చుట్టూ రోమన్ కాలంలో నిర్మించిన గోడలు ఇప్పటికీ అక్కడ బలంగానే ఉన్నాయి.

## మతిమరుపు వ్యాధికి మందు

★తీవ్ర మతిమరుపు వ్యాధి అయిన అల్జీమర్స్‌ను నయం చేసేందుకు చైనాలో కొత్త మందు మార్కెట్లోకి వచ్చింది. ★దీంతో ఈ వ్యాధితో బాధపడుతున్న కొన్ని లక్షల మందికి ఎంతో ఊరట చేకూరనుంది.




★ బ్రౌన్ ఆల్గే (శైవలం) నుంచి సంగ్రహించిన ఈ మందు అల్జీమర్స్ వ్యాధికి ప్రపంచంలోనే కనుగొన్న మొట్ట మొదటిది. ★జీవీ-971గా పిలుస్తున్న ఈ మందుకు నవంబర్ 2న అధికారికంగా చైనా ప్రభుత్వం అనుమతులిచ్చింది.

★ఏడాది పాటు వాడాలంటే ఒక రోగికి దాదాపు రూ.4 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు. ★ఈ మందును చైనాలో మెడికల్ ఇన్సూరెన్స్ జాబితాలో చేర్చే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో రీయింబర్స్‌మెంట్ చేసుకునే వీలు కలుగుతుంది.

★ ఆల్జీమర్స్ వల్ల మతిమరపు ముదిరి మనిషి గతాన్ని పూర్తిగా మరిచిపోతాడు. ప్రవర్తనలో కూడా చాలా మార్పు వస్తుంది. ఈ సమస్య మొదలైతే.. పెరగడమే కానీ, తగ్గడం ఉండదు.

★ ప్రపంచవ్యాప్తంగా సుమారు 4.6 కోట్ల మంది ఈ వ్యాధితో బాధడుతున్నట్లు గణంకాలు తెలుతున్నాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం.. మారుతున్న జీవనశైలి, నిద్రలేమి, ఒత్తిడి తదితర కారణాల వల్ల ఆల్జిమర్స్ బారిన పడుతున్నారని తెలిసింది.

★షాంఘై గ్రీన్‌వ్యాలీ ఫార్మాస్యూటికల్స్ – ప్రపంచవ్యాప్తంగా 200 కేంద్రాల్లో 2,000 మందికిపైగా అల్జీమర్స్ రోగులపై ఔషధ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు,ఇందుకోసం రూ.21 వేల కోట్లు (3బిలియన్ డాలర్లు) ఖర్చు చేయనున్నట్లు పేర్కొంది.

★మెదడులో ఉండే నాడీ కణాల మధ్య 'బీటా అమైలాయిడ్' అనే విషతుల్య ప్రోటీన్లు పేరుకుపోతుండటం వల్ల ఆల్జిమర్స్ ఏర్పడతాయని వైద్య నిపుణులు తెలుపుతున్నారు.

★నాడీ కణాల మధ్య సమాచార ప్రసారాన్ని ఈ ప్రోటీన్లు అడ్డుకోవడం వల్ల బాధితులకు గతంలో జరిగిన విషయాలను, పదాలను, వ్యక్తులను మరిచిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. బీటా అమైలాయిడ్ ప్రోటీన్ల సంఖ్య పెరిగితే కొద్ది వ్యక్తిలో నిద్రలేమి సమస్య కూడా ఏర్పడుతుంది.

★సాధారణంగా ఈ వ్యాధి 60 ఏళ్లు దాటినవారికి వచ్చేది. కానీ, ఆధునిక కాలంలో ఇది 40 ఏళ్లు దాటినవారిని కూడా ఆవహిస్తోంది. మొదట్లో చిన్న చిన్న విషయాలను మరిచిపోవడంతో ఈ వ్యాధి మొదలవుతుంది. అయితే, ఇది సాధారణమే కదా అని చాలామంది సీరియస్‌గా తీసుకోరు. ఆ తర్వాత వ్యక్తుల పేర్లను మరిచిపోవడం, పదాలు తడబటం మొదలవుతుంది.

## కేరళ లో మొదటి కరోనా కేసు

★కేరళకు చెందిన ఓ విద్యార్థికి కరోనా వైరస్ సోకినట్టుగా వైద్యులు గుర్తించారు.

★ఈ విషయాన్ని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కూడా ధ్రువీకరించింది.

★ఆ విద్యార్థి చైనాలోని వుహాన్ యూనివర్సిటీలో మెడిసిన్ చదువుతున్నారు.

★చైనాలో చదువుకుంటున్న 23వేలకు పైగా భారతీయులను స్వదేశానికి తీసుకురావడానికి విదేశాంగ శాఖ ప్రయత్నాలు చేస్తోంది.



★ అలాగే చైనా నుంచి వచ్చే ప్రయాణికులను పరీక్షించటానికి ఎయిర్‌పోర్ట్‌లలో ప్రత్యేకంగా థర్మల్ స్కానింగ్ సెంటర్లను ఏర్పాటు చేశారు.

★చైనాలోని ఊహన్ నగరంలో మొదట కరుణ వైరస్ గుర్తించగా ప్రస్తుతం చైనా దేశవ్యాప్తంగా ఈ వైరస్ వ్యాప్తి చెందింది.

## గర్భస్రావం గడువు పెంచిన కేంద్రం

★మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ(ఎంటీపీ)గా పరిగణించే గర్భస్రావాన్ని 1971 జూన్‌లో చట్టబద్ధం చేశారు.

★ ఈ చట్టం ప్రకారం ఐదు నెలలలోపు గర్భం వరకే ఇది పరిమితం. ఐదు నెలల తర్వాత గర్భస్రావ ప్రయత్నం ప్రమాదకరం చట్ట వ్యతిరేక చర్య కిందకి వస్తోంది.



★కొన్ని ప్రత్యేకమైన పరిస్థితుల్లో గర్భం వల్ల తల్లి ప్రాణానికి ప్రమాదమయితే లేదా బిడ్డ సరిగ్గా రూపొందకపోతేనే గర్భస్రావం చేయాలి.

★గర్భిణులు అబార్షన్లు చేయించుకునే కాల పరిమితి విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

★కేంద్ర క్యాబినెట్ నిర్ణయానికి ముందు పరిస్థితి -- 20 వారాల వరకు గర్భం ఉన్నవారికి మాత్రమే అబార్షన్లు చేయించుకునే వెసులుబాటు ఉంది.

★కేంద్ర క్యాబినెట్ నూతన నిర్ణయం -- 20 వారాల వరకు గర్భం ఉన్నవారికి మాత్రమే అబార్షన్లు చేయించుకునే వెసులుబాటు పరిస్థితిని 24 వారాలకు పెంచారు.కేంద్ర మంత్రి ప్రకాశ్ జవదేకర్ పేర్కొన్న ప్రకారం,మహిళలు గర్భాన్ని తొలగించుకునే పరిమితిని 24 వారాలకు పెంచడం ద్వారా వారి పునరుత్పత్తి హక్కులను కాపాడటం కిందకి వస్తుంది.

★మొదటి ఐదు నెలల (20 వారాలు) తర్వాత శారీరక ఇబ్బందులు ఎదుర్కొనే గర్భిణులు ఆ తర్వాత అబార్షన్ చేయించుకోవాలంటే కోర్టులకు వెళ్లాల్సి వచ్చేది.

★మైనర్లు,అత్యాచార బాధితులు,కొన్ని విపత్కర పరిస్థితుల్లో గర్భం దాల్చినవాళ్లు మొదటి ఐదు నెలల్లో తాము గర్భం దాల్చామని తెలుసోలేక ఆ తర్వాత అబార్షన్ కోసం కోర్టులకు వెళ్లాల్సి వచ్చేది.

★గతేడాది సెప్టెంబర్ లో...అబార్షన్ కు 20వారాల గడువు ఫిక్స్ చేసిన మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్-1971 సెక్షన్ 3(2) రాజ్యాంగ ప్రామాణికతను సవాల్ చేస్తూ,లిమిట్ ను 26వారాలకు పొడించాలని కోరుతూ దాఖలైన పిటిషన్ పై కేంద్రం స్పందిస్తూ...రాష్ట్రం పౌరుల సంరక్షకుడిగా,గర్భంలో ఉన్న పిండం సాధ్యమయ్యే దశకు చేరుకున్న తర్వాత ఆ ప్రాణాన్ని కాపాడటానికి నైతికంగా మరియు విధి కలిగి ఉందని తెలిపింది.

★పుట్టని శిశువు తన తండ్రి,లేదా తల్లి తలపెట్టే హానినుంచి తనను తాను కాపాడుకోలేదని తెలిపింది. చాలా కేసుల్లో పదే పదే... ప్రెగ్నెన్సీని తొలిగించుకోవాలనుకున్న మహిళల కన్నా...మానసిక వేదన,గాయాలతో గర్భం దాల్చాలనుకున్న మహిళల్లో 20వ వారం తర్వాత తీవ్రమైన అసాధారణతలు గుర్తించారు.

★ఈ అంశంపై అధ్యయనం చేయడానికి కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధ్యక్షతన ఓ మంత్రివర్గ ఉపసంఘాన్ని కూడా ఏర్పాటు చేశారు.

## కరోనాపై గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ

★చైనాతో పాటు అంతర్జాతీయంగా తీవ్ర కలవరపాటుకు గురిచేస్తున్న కరోనా వైరస్ వ్యాప్తిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO)హెచ్చరిక జారీ చేసింది.

★మరణాలు సంఖ్య పెరగుతుండటంతో గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ (అంతర్జాతీయ ఆరోగ్య అత్యయిక స్థితి) ప్రకటించింది.

★చైనాతో పాటు ఇతర దేశాలు సైతం అప్రమత్తంగా ఉండాలని WHO హెచ్చరించింది.

★జనవరి 31వ తేదీ నాటికి ప్రపంచ వ్యాప్తంగా 9816 మందికి కరోనా వైరస్ వైరస్ వ్యాప్తి చెందగా..చైనాలోనే రికార్డు

స్థాయిలో 9,692 కేసులు పాజిటీవ్‌గా నిర్ధారించబడ్డాయి. హుబీ ప్రావిన్స్‌లో 5,806 కేసులు నమోదు కాగా, ఇందులో 204 మంది చనిపోయారు.

★భారత్‌లో జనవరి 30వ తేదీన తొలి కరోనా పాజిటివ్ కేసు గుర్తించారు.




★గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీని ఎప్పుడు ప్రకటిస్తారు?––వైరస్ వల్ల ఇతర దేశాలకు ముప్పు ఉందని గమనించిన నేపథ్యంలో డబ్ల్యూహెచ్‌వో గ్లోబల్ ఎమర్జెన్సీ ప్రకటిస్తుంది.

★ఇప్పటివరకు ఎన్ని సార్లు ప్రకటించారు?––ప్రజా ఆరోగ్యం విషయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ గతంలో అయిదుసార్లు గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించింది.

2009లో స్వైన్ ఫ్లూ వ్యాపించినప్పుడు గ్లోబల్ ఎమర్జెన్సీ ప్రకటించారు. హెచ్1ఎన్2 వైరస్ వల్ల సుమారు రెండు లక్షల మంది మరణించారు. అప్పట్లో స్వైన్ ఫ్లూ వ్యాప్తిని అరికట్టేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎమర్జెన్సీ ప్రకటించింది. పోలియో కేసులు ఎక్కువైనప్పుడు 2014లోడబ్ల్యూహెచ్‌వో ఎమర్జెన్సీ ప్రకటించింది.

2016లో జికా వైరస్ బీభత్సం సృష్టించింది. బ్రెజిల్‌లో పుట్టిన ఆ వైరస్ అమెరికా దేశాలను వణికించింది. దీంతో జికా వ్యాధి పట్ల కూడా ఎమర్జెన్సీ ప్రకటించారు.

2014, 2019 సంవత్సరాల్లో.. వెస్ట్ ఆఫ్రికాలో ఎబోలా వ్యాపించింది. పశ్చిమ ఆఫ్రికాలో ఆ వైరస్ వల్ల సుమారు 11వేల మంది మరణించారు.

ఇటీవల కాంగోలో ఎబోలా వ్యాపించడంతో ఎమర్జెన్సీ ప్రకటించారు.

★WHO డైరెక్టర్ జనరల్ –– టెడ్రోస్ అధానమ్

## బీఎస్–6 ప్రమాణాలతో పెరగనున్న ఇంధన ధరలు

★బీఎస్–6 ఉద్గార–అల్ట్రా క్లీన్–వాహన ఇంధనాలకు భారత్ ఏప్రిల్ నెల ఒకటో తేదీ నుంచి మారుతూ ఉండడం వల్ల పెట్రోల్, డీజిల్ ధరలు రూ.0.50 నుంచి రూ.1 మేర పెరిగే అవకాశముంది.

★ప్రస్తుతం దేశంలో బీఎస్–4 ప్రమాణాల ఇంధనం ఉపయోగిస్తున్నారు.

★ ఇది యూరో–4 ప్రమాణాలకు సరిసమానం.



★కాలుష్యానికి అడ్డుకట్ట వేసే చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఏప్రిల్–2020 నుంచి నేరుగా (బీఎస్–5ను తప్పించేసి) కొత్త ప్రమాణాలను అమలు చేయాలని నిర్ణయించింది.

★ బీఎస్–6 ప్రమాణాలతో ఇంధనాన్ని ఉత్పత్తి చేసేలా రిఫైనరీలను మార్చేందుకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ రూ.17,000 కోట్ల పెట్టుబడి పెట్టగా, మొత్తం పరిశ్రమ రూ.30,000 కోట్లు వెచ్చించింది.

★ బీఎస్–4 ప్రమాణాల ఇంధనంతో పోల్చితే బీఎస్–6 ప్రమాణాల ఇంధనం ధరలు అధికంగా ఉంటాయి.

## ఎన్‌సీఎల్‌ఏటీ తీర్పు నిలిపివేసిన సుప్రీం కోర్టు

★సుప్రీంకోర్టు తీర్పు– టాటా గ్రూప్ – సైరస్ మిస్త్రీ వ్యవహారంలో భారత అత్యున్నత న్యాయస్థానం NCLAT ఆదేశాలపై స్టే ఇచ్చింది. రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీ (ROC) దాఖలు చేసిన పిటిషన్‌ను నేషనల్ కంపెనీస్ లా అప్పీలేట్ ట్రైబ్యునల్ (NCLAT) తిరస్కరిస్తూ తీర్పు ఇచ్చింది. దీనిని తాజాగా సుప్రీం కోర్టు నిలుపుదల చేసింది.




★కేసు నేపథ్యం––టాటా సన్స్ ఛైర్మన్‌గా సైరస్ మిస్త్రీని తిరిగి నియమించాలంటూ ఇచ్చిన తీర్పులో కొన్ని సవరణలు చేయాలని ఎన్‌సీఎల్‌ఏటీని ఆర్‌ఓసీ(Registrar of Companies) కోరింది.

★దీనికి ఎన్‌సీఎల్‌ఏటీ నిరాకరించడంతో ఆర్‌ఓసీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

★ టాటా గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా సైరస్ మిస్త్రీ పునర్నియామకాన్ని నిలుపుదల చేస్తూ సుప్రీంకోర్టు జనవరి 10న ఉత్తర్వులు జారీ చేసింది

★దీనిపై మిస్త్రీకి న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది.

★ సైరస్ మిస్త్రీని తిరిగి టాటా సన్స్ ఛైర్మన్‌గానియమించాలంటూ జాతీయ కంపెనీ లా అప్పిలేట్ ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌ఏటీ) డిసెంబరు 18న తీర్పు ఇచ్చింది.

★ విచారణ మరియు తీర్పు–– ప్రధాన న్యాయమూర్తి ఎస్ఏ.బోబ్డే నేతృత్వంలోని ధర్మాసనం ఆర్‌ఓసీ విజ్ఞప్తిని ఎన్‌సీఎల్‌ఏటీ తిరస్కరిస్తూ ఇచ్చిన తీర్పును నిలుపుదల చేసింది.మిస్త్రీ పునర్నియామకాన్ని సవాల్ చేస్తూ టాటా సన్స్ వేసిన పిటిషన్‌తో పాటు విచారించనుంది.

★కేసు నేపథ్యం –

★నేషనల్ కంపెనీ లా అపిలేట్ ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌ఏటీ) 2019,డిసెంబర్ 18వ తేదీన తీర్పునిచ్చింది. టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా సైరస్ మిస్త్రీని తిరిగి నియమించింది.

★ఈ కంపెనీ అధిపతిగా ఎన్ చంద్రశేఖరన్ నియామకం చట్ట విరుద్ధమని ట్రైబ్యునల్ తీర్పు ఇచ్చింది.

★సైరస్ మిస్త్రీని టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా పునరుద్ధరిస్తూ ఇచ్చిన ఆదేశాల అమలును నాలుగు వారాల పాటు నిలిపేసింది. ఈ గడువులోగా అపీలు చేసుకునేందుకు టాటా కంపెనీకి అవకాశం ఇచ్చింది.

★ఆయన టాటా సన్స్‌కు 6వ ఛైర్మన్.మిస్త్రీ కుటుంబానికి టాటా సన్స్‌లో 18.4 శాతం వాటాలు ఉన్నాయి. తనను పదవి నుంచి తొలగించడాన్ని ఆయన నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్‌లో సవాలు చేశారు.

★మైనార్టీ షేర్ హోల్డర్స్ గా మిస్రీ కుటుంబానికి చెందిన సంస్థలు టాటా సన్స్,రతన్ టాటా,మరికొందరు బోర్డు సభ్యులకు వ్యతిరేకంగా NCLATని ఆశ్రయించాయి. తన తొలగింపు కంపెనీ చట్టంకి లోబడి జరుగలేదని మిస్రీ తన పిటిషన్ లో పేర్కొన్నాడు.

★ దీనిపై విచారించిన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్(NCLT)టాటా గ్రూప్ ఛైర్మన్ గా సైరన్ మిస్రీని తిరిగి కొనసాగించాలని ఆదేశించింది.

★★టాటా గ్రూప్ ఛైర్మన్ పదవి నుంచి నాటకీయ ఫక్కీలో ఉద్వాసనకు గురైన సైరస్ మిస్త్రీకి ఎట్టకేలకు ఊరట లభించింది. మళ్లీ ఆయన్ను ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా నియమించాలని, గ్రూప్ సంస్థల బోర్డుల్లో డైరెక్టరుగా

కొనసాగించాలని నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్ఏటీ) ఆదేశించింది.

★టాటా సన్స్ చైర్మన్‌గా ఎన్.చంద్రశేఖరన్ నియామకం చట్టవిరుద్ధమని స్పష్టం చేసింది. అలాగే, టాటా సన్స్ స్వరూపాన్ని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ నుంచి ప్రైవేట్ కంపెనీగా మార్చడం కూడా చెల్లదని ఎన్‌సీఎల్ఏటీ స్పష్టం చేసింది.

★ వీటికి సంబంధించి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) ఇచ్చిన ఆదేశాలను పక్కన పెట్టింది. ఈ ఆదేశాలు నాలుగు వారాల్లో అమల్లోకి వస్తాయి. ఈ లోగా దీనిపై టాటా గ్రూప్ అప్పీలు చేసుకోవచ్చని ఎన్ఎస్ఎల్ఏటీ తెలిపింది.

## దిశ అమలుకు ప్రతి జిల్లాకు ప్రత్యేక న్యాయస్థానాలు

★ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దిశ కేసుల సత్వర పరిష్కారమే ధ్యేయంగా ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున ప్రత్యేక న్యాయ స్థానాలను ఏర్పాటు చేస్తూ న్యాయ శాఖ ఉత్తర్వులు జారి చేసింది.



★ న్యాయశాఖ జివో ఎంఎస్ నెంబర్ 17ను విడుదల చేసింది.

★ జివో ప్రకారం,ప్రతి జిల్లాలో ఏర్పాటయ్యే ఈ కోర్టులలో 21 మంది సిబ్బంది నియామకం అవుతారు.

★కోర్టుల నిర్వహణ కోసం ఏడాదికి 1.93 కోట్లు ఖర్చు అవుతాయి. ఖర్చు మొత్తానికి కూడా జీవో అనుమతించింది.

★ఈ కోర్సులను పర్యవేక్షించే అధికారం ఎవరికి ఉంటుంది?★ఈ వ్యవహారాలను రాష్ట్ర అత్యున్నత న్యాయ స్థానం పర్యవేక్షిస్తుంది.

★కోర్టు లోని సిబ్బంది--జిల్లా జడ్డి ఒకరు, సూపరింటెంట్ లు ఇద్దరు, సీనియర్ అసిస్టెంట్ ఒకరు, స్టేనో గ్రాఫర్ ముగ్గురు, జూనియర్ అసిస్టెంట్ ముగ్గురు, టైపిస్టులు ఇద్దరు, ఎగ్జామినర్ ఒకరు, కాపియిస్ట్ ఒకరు, రికార్డు అసిస్టెంట్ ఒకరు, అటెండెర్లు ఐదుగురు ప్రతి కోర్టులోనూ పనిచేయనున్నారు.

★దిశ చట్టం అమలుకు సంబంధించి మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సంచాలకులుగా బాధ్యతలలో ఉన్న ఐఎఎస్ అధికారి కృతికా శుక్లాను దిశ ప్రత్యేక అధికారిగా నియమించారు.

★ ప్రత్యేక అధికారి యొక్క విధులు--

మహిళలు, పిల్లలపై జరుగుతున్న లైంగిక నేరాలపై విచారణ కోసం ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున 13 ప్రత్యేక ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేసే ప్రక్రియలో ఈ వ్యవహారాలను సమన్వయం చేసే బాధ్యత ప్రత్యేక అధికారిపై ఉంది.

లైంగిక వేధింపులకు గురైన వారి ఆరోగ్యం, వారికి అందుతున్న వైద్య సేవలు పర్యవేక్షణ బాధ్యత ప్రత్యేక అధికారిపై ఉంటుంది.

మహిళలు, పిల్లలపై లైంగిక నేరాల కేసులలో సంక్షేమం, ఉపశమనం, పునరావాసం, పోలీసులతో సహకారం వంటి మొత్తం బాధ్యతలను దిశ ప్రత్యేక అధికారి చూసుకుంటారు.

చట్టం అమలులో భాగంగా బాధితులకు వేగవంతమైన వైద్య సేవలు అందనుండగా, ప్రతి బోధన, జిల్లా ఆసుపత్రిలో దిశా చట్టం కోసం పత్యేక వైద్య కేంద్రం ప్రారంభిస్తారు.

★ప్రత్యేక కేంద్రం విధులు--

1.సున్నా ఎఫ్ఐఆర్ నమోదుతో సహా బాధితులకు అన్ని రకాల సామాజిక, చట్టపరమైన సహాయం అందించటం

2.వారిలో మానసిక స్థైర్యాన్ని నింపడం.

3. ఈ కేంద్రాలలో ఒక ఎస్ఐ స్థాయి అధికారి, గైనకాలజిస్టులు అందుబాటులో ఉంటారు.

4. కేంద్రాల సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇస్తారు.

## సీఏఏ పై స్టే కు సుప్రీం నిరాకరణ

★అంశం---పౌరసత్వ సవరణ చట్టాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో మొత్తం 143 పిటిషన్లు దాఖలయ్యాయి. పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) రాజ్యాంగ బద్ధతపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు జనవరి 22,2020 వ తేదీన విచారణ చేపట్టింది.



నేపథ్యం --కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టంపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. సీఏఏ రాజ్యాంగ విరుద్ధమని, పౌరుల హక్కులను కాలరాస్తుందని పలు పార్టీలు సుప్రీం కోర్టుకు

వెళ్ళాయి.దేశాన్ని మత ప్రాతిపదికన విభజిస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఈ చట్టాన్ని తీసుకొచ్చారని వివిధ సంస్థలు, సంఘాలు, రాజకీయ పార్టీలు, నాయకులు సుప్రీం కోర్టులో దాదాపు 143 పిటిషన్లు దాఖలు చేశాయి.

★సీఏఏకు వ్యతిరేకంగా తీర్మానం చేసిన కేరళ ప్రభుత్వం కూడా సుప్రీంలో పిటిషన్ వేసింది. ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్‌తో పాటు కాంగ్రెస్ సీనియర్ నేత జయరామ్ రమేష్ కూడా సుప్రీంను ఆశ్రయించారు.

★సీఏఏ అమలు --జనవరి 10 నుంచి సీఏఏని అమల్లోకి వచ్చింది.

పిటిషనర్ల డిమాండ్ -- చట్టం రాజ్యాంగ చెల్లుబాటుతో పాటు సీఏఏ అమలుపై స్టే విధించాలని కోరుతూ పిటిషనర్లు డిమాండ్ చేశారు. చట్టానికి అనుకూలంగా కూడా కొన్ని పిటిషన్లు దాఖలయ్యాయి.

★సుప్రీంకోర్టు తీర్పు లోని అంశాలు --

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్ఏ బోబ్డే నేతృత్వంలోని ధర్మాసనం ఈ చట్టంపై ఎలాంటి స్టే ఇవ్వడం లేదని ప్రకటించింది.

సీఏఏకు వ్యతిరేకంగా దాఖలైన కొత్త పిటిషన్లపై స్పందన తెలియజేసేందుకు కేంద్రానికి నాలుగు వారాల గడువు ఇచ్చింది.

సీఏఏపై హైకోర్టులు ఎలాంటి విచారణలు చేపట్టొద్దని, ఉత్తర్వులు ఇవ్వొద్దని ఆదేశించింది.

సీఏఏను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపేందుకు రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు.

## సత్వర న్యాయంలో 6వస్థానంలో కర్ణాటక

★ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2019 -- సత్వర న్యాయం అందించడంలో కర్ణాటక రాష్ట్రం దేశంలోనే 6వస్థానంలో ఉంది.



★ఈ నివేదిక ప్ర కారం సామాన్యులకు సత్వరం న్యాయం అందించే విషయంలో మహారాష్ట్ర టాప్‌లో ఉం ది. కేరళ, తమిళనాడు, పంజాబ్, హరియాణ తదుపరి స్థానాల్లో ఉన్నాయి.

★ టాటా ట్రస్టు నిర్వహణలో ప్రతి ఏటా ఇండియా జస్టిస్ రిపోర్టును సిద్ధం చేస్తున్నారు.




★ హైకోర్టు, జిల్లా కోర్టులతోపాటు తాలూకా కోర్టులు, ఫాస్ట్‌ట్రాక్ కోర్సులలో పెండింగ్‌లో ఉన్న కేసుల ఆధారంగా ఈ నివేదికను రూపొందిస్తున్నారు.

★ లైంగిక వేధింపులు, హత్యాకేసుల విచారణను మరింత త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని నివేదిక పేర్కొంది.

## సామాజిక మాధ్యమాల్లో పోస్టింగులు ప్రాథమిక హక్కు

★సోషల్ మీడియా వినియోగానికి సంబంధించి త్రిపుర హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.

★ సామాజిక మాధ్యమాల్లో పోస్టింగ్‌లు చేయడం పౌరుల ప్రాథమిక హక్కు అని జస్టిస్ అఖిల్ ఖురేషీ స్పష్టం చేశారు.




★కేసు నేపథ్యం-- సోషల్ మీడియాలో పోస్టులు చేశారన్న కారణంగా ఒక వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై విచారణ సందర్భంగా కోర్టు పైవిధంగా వ్యాఖ్యలు చేసింది. సిఎఎకు మద్దతుగా బిజెపి ఇటీవల చేపట్టిన సోషల్ మీడియా ప్రచారానికి వ్యతిరేకంగా యూత్ కాంగ్రెస్ నేత ఆరిందం భట్టాచార్జి తన సోషల్ మీడియా ఫ్లాట్‌ఫాంలో పోస్టులు చేశారు. బిజెపి చెప్పిన విధంగా ఒక నెంబర్ కు ఫోన్ చేస్తే మీకు సంబంధించిన సమాచారం అంతా హ్యాకర్ల వద్దకు వెళ్తుందని ఆ పోస్టులో పేర్కొన్నారు.దీనిపై వచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఆయన్ను అరెస్టు చేశారు.

★త్రిపుర హైకోర్టు తీర్పు--1.ఇప్పటికే అరెస్టయిన ఆ వ్యక్తిపై తదుపరి విచారణ చేపట్టవద్దని న్యాయమూర్తి పోలీసులను ఆదేశించారు.

2.సోషల్ మీడియా పోస్టులు చేయడం అనేది ప్రాథమిక హక్కుల కిందకు వస్తుంది.ఇది ప్రభుత్వ ఉద్యోగులతోపాటు పౌరులందరికీ వర్తిస్తుంది.

## మతపరమైన అంశాలపై సుప్రీం జోక్యం చేసుకోవచ్చా ?

★ శబరిమల ఆలయంలోకి అన్ని వయస్సుల మహిళలను అనుమతించాలని ఆదేశిస్తూ 2018లో ఇచ్చిన తీర్పును సమీక్షించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరుపడం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.



★ మతపరమైన ఆచారవ్యవహారాలలో కోర్టులు ఏ మేరకు జోక్యం చేసుకోవచ్చు.. వంటి అంశాలపై మాత్రమే విచారణ జరుగుతోంది.

★శబరిమల కేసు విచారణలో ఐదుగురు సభ్యుల ధర్మాసనం గత నవంబర్ 14న తమకు నివేదించిన అంశాలకు మాత్రమే చీఫ్ జస్టిస్ (సీజేఐ) ఎస్ఏ బోబ్డే నేతృత్వంలోని తొమ్మిదిమంది సభ్యుల ధర్మాసనం పరిమితమవుతోంది.




★శబరిమల అంశంపై 2019లో సుప్రీంకోర్టు తీర్పు–––గత ఏడాది నవంబర్ 14న అప్పటి చీఫ్ జస్టిస్ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ధర్మాసనం 3:2 మెజారిటీతో కొన్ని అంశాలను విచారణ నిమిత్తం విస్తృత ధర్మాసనానికి నివేదించింది. అవి.. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 25, 26లో మతస్వేచ్ఛ కింద భిన్న ప్రభావం, 'రాజ్యాంగ నైతికత'అనే వ్యక్తీకరణను వివరించాల్సిన అవసరం, మతపరమైన ఆచార వ్యవహారాలలో కోర్టులు ఏ మేరకు జోక్యం చేసుకోవచ్చు, ఆర్టికల్ 25 కింద హిందువులలోని వివిధ వర్గాలకు అర్థం, మతంలోని ఒక వర్గం లేదా తెగలో 'తప్పనిసరిగా పాటించాల్సిన ఆచారాల'కు ఆర్టికల్ 26 కింద ఉన్న సంరక్షణ.ఈ అంశాలపై ఒక నిర్ణయానికి వచ్చేంత వరకు శబరిమల కేసులో రివ్యూ పిటిషన్లపై విచారణ పెండింగ్‌లో ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

★ప్రార్థన స్థలాలలోనికి మహిళలు, బాలికల ప్రవేశంపై నిషేధం విధించడం రాజ్యాంగపరంగా చెల్లుబాటవుతుందా అన్నది కేవలం శబరిమలకు మాత్రమే పరిమితం కాలేదని జస్టిస్ గొగోయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఇచ్చిన తీర్పులో వ్యాఖ్యానించింది.మసీదులు, దర్గాలలోనికి ముస్లిం మహిళల ప్రవేశంపై ఆంక్షలున్నాయి, పార్శీయేతర పురుషుడిని పెండ్లి చేసుకున్న పార్శీ మహిళను అగ్యారీ పవిత్ర అగ్ని వద్దకు రాకుండా నిషేధం విధించారు.

★మసీదుల్లోకి ముస్లిం మహిళల ప్రవేశం, దావూదీ బోహ్రా ముస్లింలలో మహిళల జననాంగ విచ్ఛిత్తి, పార్శీయేతర పురుషుడిని పెండ్లి చేసుకున్న పార్శీ మహిళకు అగ్యారీలోని పవిత్ర అగ్ని వద్దకు రాకుండా నిషేధం వంటి అంశాలకు సంబంధించిన పిటిషన్లను లిస్టింగ్‌లో ఉంచాలని కోరుతామని, అయితే వాటిపై ఇప్పుడే ఎటువంటి నిర్ణయం తీసుకోబోమని ధర్మాసనం పేర్కొంది.

★ఈ విస్తృత ధర్మాసనంలో సీజేఐతోపాటు జస్టిస్‌లు ఆర్ భానుమతి, అశోక్ భూషణ్, ఎల్ నాగేశ్వరరావు, ఎం ఎం శంతనగౌడర్, ఎస్ అబ్దుల్ నజీర్, ఆర్ సుభాష్‌రెడ్డి, బీఆర్ గవాయ్, సూర్యకాంత్ ఉన్నారు.

★విచారణ జరుపాల్సిన అంశాలను సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ఏఎం సింఘ్వీతో సహా నలుగురు సీనియర్ న్యాయవాదులు నిర్ణయిస్తారు.

## ఇంటర్నెట్ సదుపాయం ప్రాథమిక హక్కు – సుప్రీం కోర్ట్

★ఇంటర్నెట్ సదుపాయంపై సుప్రీంకోర్టు అత్యంత కీలకమైన తీర్పు వెలువరించింది.

★రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం ఇంటర్నెట్ ప్రజల ప్రాథమిక హక్కు అని తెలిపింది.

★వాక్ స్వాతంత్ర్యం, భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, ఈ–బిజినెస్ నిర్వహించడం ఇటీవల కాలంలో ఇంటర్నెట్ ద్వారా ఎక్కువగా జరుగుతుంది.ఆ సేవల్ని నిరవధికంగా నిలిపివేయకూడదని సుప్రీంకోర్టు పేర్కొంది.

★జమ్మూకశ్మీర్‌లో ఇంటర్నెట్‌పై విధించిన ఆంక్షల్నిసమీక్షించాలని కశ్మీర్ పాలనా యంత్రాంగాన్ని ఆదేశించింది. కశ్మీర్ స్వయంప్రతిపత్తిని రద్దు చేసిన తర్వాత ఇంటర్నెట్ తదితరాలపై విధించిన ఆంక్షలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన జస్టిస్ ఎన్.వి.రమణ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం తీర్పు వెలువరించింది.



★''అది ఒక వైభవోజ్వల మహాయుగం, వల్లకాటి అధ్వాన శకం, వెల్లివిరిసిన విజ్ఞానం, బ్రహ్మజెముడులా అజ్ఞానం, స్వర్గానికి రాచబాట పుచ్చుకున్న జనం నడుస్తున్నారు నరకానికి''అంటూ చార్లెస్ డికెన్స్ రాసిన రెండు మహానగరాలు(ఏ టెల్ ఆఫ్ టూ సిటీస్) నవలలోని వాక్యాలను జస్టిస్ ఎన్వీ రమణ తన తీర్పులో ఉటంకించారు.

★'భావప్రకటనా స్వేచ్ఛ, ఏదైనా వృత్తిని చేపట్టే స్వేచ్ఛ, ఇంటర్నెట్ ఆధారంగా జరిగే వ్యాపార లావాదేవీలన్నింటికీ రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1), ఆర్టికల్ 19(1)(జీ) రక్షణ కల్పిస్తోందని జస్టిస్ ఎన్వీ రమణ తన 130 పేజీల తీర్పులో పేర్కొన్నారు.

2.సుప్రీం కోర్ట్ పేర్కొన్న అంశాలు –

A.ఇంటర్నెట్ వినియోగం అనేది ఒక ప్రాథమిక హక్కు

B. ఆర్టికల్ 19కి తూట్లు పొడుస్తారా అంటూ కేంద్రాన్ని ప్రశ్నించింది. వెంటనే జమ్మూకశ్మీర్‌లో ఇంటర్నెట్ సేవలను పునరుద్ధరించాలి.

C. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లేలా అధికారం చలాయించరాదు.పరిమితి దాటి ఆంక్షలు విధించడం ఆమోదయోగ్యం కాదు. ఎలాంటి ఆప్షన్ లేనప్పుడు మాత్రమే ఆంక్షలు విధింపుపై ఆలోచన చేయాలి.ఇంటర్నెట్ సేవలు నిలిపివేయడం టెలికాం నిబంధనలకు విరుద్ధం.ఒక గడువు వరకు సరైన కారణాలతో ఇంటర్నెట్ సేవలు నిలిపి వేయవచ్చు కానీ ఎలాంటి గడువు లేకుండా నిరవధికంగా సేవలను ఎలా నిలిపి వేస్తారని సుప్రీం కోర్టు ప్రశ్నించింది

★పిటిషన్‌ను విచారణ చేసిన జస్టిస్ ఎన్వీ రమణ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం పైవిధంగా ఆదేశాలు జారీ చేసింది.

★ ఇంటర్నెట్ అనే కాదు.. జమ్మూ కశ్మీర్‌లో ఉన్న అన్ని ఆంక్షలపై ఒకసారి పునఃసమీక్షించాలని .. ఎలాంటి ఆంక్షలు విధించారో అది పబ్లిక్ డొమెయిన్‌లో ఉంచాలని సుప్రీంకోర్టు ఆదేశాల్లో పేర్కొంది.

★అభిప్రాయ బేధాలను అణగదొక్కేందుకు సెక్షన్ 144 ఉపయోగించకుండా సెక్షన్ 144ను అమలు చేసేందుకు దారితీసిన పరిణామాలను కోర్టుకు సమర్పించాలని సూచించింది.

★జమ్మూ కశ్మీర్‌లో ఇంటర్నెట్ సేవలు నిలిపివేయడంపై పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఇందులో కాంగ్రెస్ ఎంపీ గులాంనబీ ఆజాద్ దాఖలు చేసిన పిటిషన్ కూడా విచారణకు వచ్చింది. కశ్మీర్ టైమ్స్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ అనురాధా భాసిన్ కూడా పిటిషన్ దాఖలు చేశారు. అన్ని పిటిషన్లను ఒకేసారి విచారణ చేసింది అత్యున్నత న్యాయస్థానం .

## భారత్ కు ఆఫ్రికా చిరుతలు

★ఆఫ్రికాకు చెందిన చిరుతలను భారత దేశంలోని అడవుల్లో ప్రవేశపెట్టేందుకు సుప్రీం కోర్టు అనుమతినిచ్చింది.

★మధ్యప్రదేశ్ లోని నౌరదేహీ అభయారణ్యంలోకి చిరుతలను ప్రవేశపెట్టబోతున్నారు.



★విదేశీ జంతువును మన అడవుల్లో ప్రవేశపెడితే ఎలాంటి పరిణామాలుంటాయో అన్న సందేహంలో 2013 లో సుప్రీం కోర్టు అనుమతిని నిరాకరించింది.

★ దాదాపు ఏడేళ్ల వేడుకోళ్ల తరువాత సుప్రీం కోర్టు షరతులతో కూడిన అనుమతిని ఇచ్చింది. ప్రయోగాత్మకంగా కునో పాల్పుర్ అభయారణ్యంలోకి ప్రవేశపెట్టాల్సింది గా సుప్రీం కోర్టు ఆదేశాలిచ్చింది.

★అధికారిక లెక్కల ప్రకారం,చివరిసారిగా భారత జాతి చిరుతపులి చివరిసారిగా 1947లో కనిపించింది.

★ చిట్ట చివరి చిరుతను 1947 లో వేటగాళ్లు హతమార్చారు.1952 నుంచి ఈ జాతి చిరుత పులులను అంతరించిపోతున్న జంతువుల జాబితాలో చేర్చడం జరిగింది.

★కేసు నేపథ్యం––భారతదేశంలో చిరుత పులులు అంతరించిపోతున్న నేపథ్యంలో జాతీయ పులుల సంరక్షణా సంస్థ (NTCA) ఆందోళన వ్యక్తం చేసింది.

★ నమీబియా నుంచి ఆఫ్రికన్ చిరుత పులులను భారత్‌కు తీసుకొచ్చేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ కేంద్రప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలంటూ సర్వోన్నత న్యాయస్థానంను ఆశ్రయించింది. NTCA పిటిషన్ మేరకు సుప్రీం కోర్టు ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని వేసింది.

★ఇందులో వైల్డ్ లైఫ్ ఆఫ్ ఇండియా మాజీ డైరెక్టర్ రంజిత్ సింగ్, వైల్డ్ లైఫ్ ఆఫ్ ఇండియా డీజీ ధనంజయ్ మోహన్, కేంద్రపర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖలో డీఐజీని సభ్యులుగా నియమించింది. NTCAకు సూచనలు ఇవ్వాల్సిందిగా సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది.

★కేసును విచారణ చేసిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎస్ఏ బాబ్డే, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్‌లు ఈ ప్రాజెక్టును స్వయంగా పర్యవేక్షించారు.

★ఆఫ్రికన్ జాతి చిరుతపులులు ఉండేందుకు ఏ అటవీ ప్రాంతం అయితే అనుకూలిస్తుందో దానిపై పూర్తిగా సర్వే చేయాల్సిన బాధ్యతను త్రిసభ్య కమిటీకి సుప్రీంకోర్టు అప్పగించింది.

★మధ్యప్రదేశ్‌లోని నౌరదేహి వన్యప్రాణుల సంరక్షణా కేంద్రంలో ఆఫ్రికన్ జాతి చిరుత పులులను ఉంచేలా ఆదేశాలు ఇవ్వాలని త్రిసభ్య కమిటీ నివేదికలో పొందుపర్చింది.

## ముందస్తు బెయిలు పై సుప్రీం కోర్ట్

★సుప్రీం కోర్టు అరెస్టు ముప్పు పొంచి ఉందని భావిస్తున్న వ్యక్తులకు ముందస్తు బెయిలు మంజూరుకు కొన్ని మార్గదర్శకాలను జారీ చేసింది.

★ధర్మాసనం ––ముందస్తు బెయిలుపై జస్టిస్ అరుణ్ మిశ్ర నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు వెలువరించింది.

★తీర్పు లోని అంశాలు ––

హక్కులు ప్రాథమిక మైనవి, ఆంక్షలు వాటంతటి ప్రధానమైనవి కావు.




ముందస్తు బెయిలు కోసం ఒక వ్యక్తికి నేర శిక్షా స్మృతిలోని 438 సెక్షన్ కింద కల్పిస్తున్న ఉపశమనానికి నిర్దిష్ట కాలావధి లేదు.

విచారణ ముగిసే వరకూ బెయిలు వర్తిస్తుంది.

పౌరుల హక్కులు ప్రాథమికమైనవి. ఇతర ఆంక్షల కన్నా అవి సర్వోత్కృష్టమైనవి.


**CITIZENS' RIGHTS ARE FUNDAMENTAL, NOT RESTRICTIONS, SAYS TOP COURT**

"The spectre of **arbitrary and heavy-handed arrests, too often to harass and humiliate citizens**, and often times at the interest of powerful individuals (and not to further any meaningful investigation into offences) led to the enactment of Section 438 (anticipatory bail)

As denial of bail amounts to deprivation of personal liberty, the **court should lean against the imposition of unnecessary restrictions** on the scope of Section 438, especially when not imposed by the legislature

It would be useful to remind oneself that the rights which the citizens cherish deeply, are fundamental, it is not the restrictions that are fundamental – SUPREME COURT

అర్థవంతమైన దర్యాప్తు కోసం కాకుండా శక్తిమంతమైన వ్యక్తుల ప్రయోజనాల కోసం పౌరులపై వివాదాస్పద, దురుసు అరెస్టులకు దిగుతున్న నేపథ్యంలో 438 సెక్షన్‌ను తీసుకువచ్చారు.

★ ధర్మాసనంలోని జస్టిస్ ఎస్.రవీంద్ర భట్.. మిగతా న్యాయమూర్తుల వాదనతో ఏకీభవిస్తూనే విడిగా 73 పేజీల తీర్పును వెలువరించారు.

## మసీదులో ప్రార్థనలకు మహిళలకు అవకాశం

★సుప్రీంకోర్టులో అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డ్(ఏఐఎంపీఎల్‌బీ) అఫిడవిట్ ––

1.మసీదుల్లోకి వచ్చి ముస్లిం మహిళలు ప్రార్థనలు చేయడం ఇస్లాంలో ఆమోదనీయమే అని ప్రకటించింది.

2.ముస్లిం పురుషుల మాదిరిగానే ముస్లిం మహిళలు కూడా నమాజ్ చేసేందుకు మసీదుకు రావొచ్చు తెలిపింది.

3.మత గ్రంథాలు, సిద్ధాంతాలు, ఇస్లాంను అనుసరిస్తున్న వారి మత విశ్వాసాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత.. మసీదు లోపల నమాజ్ చేసుకునేందుకు ముస్లిం మహిళలకు ప్రవేశం ఉంది అని తెలిపింది.

4.ముస్లిం మహిళ మసీదులోకి వెళ్లి ప్రార్థనలు చేసుకోవచ్చు. ఈ హక్కును వినియోగించుకోవడం ఆమె ఇష్టంపైనే ఆధారపడి ఉంటుంది అని తెలిపింది.

5.సామూహిక ప్రార్థనలు లేదా శుక్రవారం నమాజ్‌లో పురుషుల మాదిరిగా మహిళలు విధిగా పాల్గొనాలని ఇస్లాంలో నిబంధన లేదు.



6.ఇస్లాంలో మహిళకు ప్రత్యేక స్థానం కల్పించారని, ఆమె తన అభీష్టంమేరకు మసీదులో ప్రార్థనలు చేసినా లేదా ఇంటిలో ప్రార్థనలు చేసినా ఒకేవిధమైన ప్రతిఫలం దక్కుతుందని ఏఐఎంపీఎల్‌బీ తెలిపింది.

7.మతపరమైన ఆచారాల్లో న్యాయస్థానం జోక్యం చేసుకోవడం సరైనది కాదని కూడా ఈ బోర్డు తెలిపింది.

8.మత ఆచారాలపై నిర్ణయాధికారం మతసంస్థలకు మాత్రమే ఉండదా? దీనిపై కోర్టులు జోక్యం చేసుకోవచ్చా? అనేది పరిశీలించాలని కోరింది.

★నేపథ్యం --మసీదుల్లోకి ముస్లిం మహిళలను అనుమతించేందుకు న్యాయస్థానం జోక్యం చేసుకోవాలని కోరుతూ యాస్మిన్ జుబెర్ అహ్మద్ పీర్జాదే అనే వ్యక్తి ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు.ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు మసీదుల్లోకి వచ్చి ముస్లిం మహిళలు ప్రార్థనలు చేయవచ్చని అఫిడవిట్ దాఖలుచేసింది.

★ ధర్మాసనం -- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్ఏ బోబ్డే నేతృత్వంలోని తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం దీన్ని పరిశీలించనుంది.

★కేరళలోని శబరిమల ఆలయంతోపాటు వివిధ మతాలు, మతపరమైన ప్రదేశాల్లో మహిళలపై వివక్షకు సంబంధించి న్యాయ, రాజ్యాంగపరమైన అంశాలపై ఈ ధర్మాసనం విచారణ చేపడుతున్నది.

## ట్రాన్స్ జెండర్ చట్టానికి వ్యతిరేకంగా పిటిషన్

★ కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు

★ ట్రాన్స్‌జెండర్-2019 చట్టం రాజ్యాంగ ప్రామాణికతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సమాధానం చెప్పాలని సుప్రీంకోర్టు జనవరి 27వ తేదీన కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

★పిటిషన్‌దారు వాదనలు -

1. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ చట్టం రాజ్యాంగ కల్పించిన జీవించే, స్వేచ్ఛా, సమానత్వపు హక్కులకు విరుద్ధంగా ఉంది.



2.లింగ గుర్తింపుపై స్వీయ ప్రకటన అనేది ఆర్టికల్ 21 ప్రకారం ఒక ప్రాథమిక హక్కు

3.ఒక ట్రాన్స్‌జెండర్ గుర్తింపునకు సంబంధించి కేంద్రం చట్టంలో కొత్త నిబంధనలు తీసుకువచ్చింది. పరీక్షల అనంతరం జిల్లా మెజిస్ట్రేట్ జారీ చేసే ధ్రువపత్రం ద్వారానే వారి గుర్తింపు స్థితి ఉంటుంది.

4.ఈ నిబంధనలు గోప్యత హక్కును ఉల్లంఘించేవి, ఏకపక్షంగా ఉన్నాయి.

★దీనిపై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి ఎస్‌కె బాబ్డే నేతృత్వంలోని ధర్మాసనం కేంద్రానికి నోటీసులు ఇచ్చింది.

## గగన్‌యాన్ –ఫ్రాన్స్ సహాయం; 'వ్యోమమిత్ర'

★భారత్ తొలిసారిగా చేపట్టబోయే మానవ సహిత అంతరిక్ష యాత్ర 'గగన్‌యాన్' కోసం ఫ్రాన్స్ సహాయం అందించనుంది.2022 సంవత్సరంలో భారత్ గగన్‌యాన్ పేరిట అంతరిక్ష పరిశోధన చేపట్టనున్నది.

★ఫ్రెంచ్ అంతరిక్ష సంస్థ సీఎన్ఇఎస్ అధ్యక్షుడు జీన్–వైవిస్ లె గాల్




★ఫ్రాన్స్ అందించే సమాచారం –– భారత వైమానిక దళంలోని ఏవియేషన్ మెడిసిన్ విభాగం నుంచి నిపుణులను ఎంపిక చేయడం

గగన్‌యాన్ లో పాల్గొనే వ్యోమగాముల ఆరోగ్యాన్ని పరిరక్షించడంపై మన దేశానికి చెందిన ఈ నిపుణులకు శస్త్రచికిత్స నిపుణులకు శిక్షణ అందించడం

అయితే అక్కడి వాతావరణ పరిస్థితులను తట్టుకోవడానికి, ఏ సమయంలో ఎటువంటి మందులు (ఔషధాలు) తీసుకోవాలి, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఎలాంటి చర్యలు చేపట్టాలన్న అంశాలపై వ్యోమగాములకు ఫ్రాన్స్‌కు చెందిన నిపుణులు శిక్షణ ఇస్తారు.

2022లో చేపట్టే గగన్‌యాన్ కింద ముగ్గురిని అంతరిక్షంలోకి భారత్ పంపనుంది. వీరు ప్రస్తుతం రష్యాలో శిక్షణ పొందుతున్నారు. తర్వాత ఫ్రాన్స్ పంపే అవకాశం కూడా ఉంది.

రోదసీ ఔషధ రంగంలో ఫ్రాన్స్‌కు అత్యాధునిక యంత్రాంగం ఉంది. ఇక్కడ ఎంఈడీఈఎస్ స్పేస్ క్లినిక్ ఉంది. స్పేస్ సర్జన్లు ఇక్కడే శిక్షణ పొందుతారు.

★గగన్ యాన్ లో రోబో–––

★గగన్ యాన్ కు ఎంపికైన ముగ్గురు వ్యోమగాములు పురుషులే కాగా వీరి ముగ్గురి కంటే ఓ ముందుగా ఓ మహిళా రోబో ఇస్రో అంతరిక్షంలోకి పంపనుంది.

★ఆమె పేరు 'వ్యోమమిత్ర'. వ్యోమగాములను అంతరిక్షంలోని పంపడం కంటే ముందే. ఈ వ్యోమమిత్రను నింగిలోకి పంపనుంది.

★ 'వ్యోమమిత్ర' –––ఇస్రో శాస్త్రవేత్తల ప్రకారం వ్యోమ్ మిత్ర అనే ఈ రోబో సగం మనిషి. దీనికి కాళ్లు లేవు. ఇది కేవలం పక్కకు లేదా ముందుకు వంగగలదు. కొన్ని ప్రయోగాలను చేస్తూనే ఇస్రో కమాండ్ సెంటర్‌తో టచ్‌లో ఉంటుంది.

## నావిక్‌కు అమెరికా సంస్థ సహాయం

★సహాయం అందిస్తున్న సంస్థ–––భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) రూపొందించనున్న శాటిలైట్ నావిగేషన్ సిస్టమ్–నావిక్‌కు అనువైన చిప్‌సెట్‌ల తయారీని అమెరికాకు చెందిన సెమికండక్టర్, టెలీకమ్యూనికేషన్ సంస్థ(క్వాల్‌కమ్)చేపట్టనుంది.




★తయారు చేసే పరికరాలు–––స్వదేశీ పరిజ్ఞానంతో ఇస్రో తలపెట్టిన నావిక్ జీపీఎస్ ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్లకు తగిన చిప్‌సెట్‌లను ఈ సంస్థ తయారుచేయనుంది.

★భారత్‌తో పాటు సరిహద్దుల నుంచి 1,500 కిలోమీటర్ల పరిధిలోని దేశాలకు ఈ ఫోన్ల ద్వారా సమాచార వ్యవస్థ(నావిగేషన్ సిస్టమ్)ను కొనసాగించే వీలుంది.

★నావిక్––

భారత సొంత ఉపగ్రహాధారిత నావిగేషన్ వ్యవస్థ పేరు నావిక్. ఇది భారత క్షేత్రీయ దిక్సూచి ఉపగ్రహ వ్యవస్థ (ఇండియన్ రీజనల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్–ఐఆర్ఎన్ఎస్ఎస్) దీని ద్వారా ప్రపంచంలో సొంత మార్గదర్శక వ్యవస్థలు గల ఐదు శక్తుల సరసన భారత నిలిచింది.




నావిక్ ద్వారా ప్రజలకు అందించే సేవల్లో 20 మీటర్లకు అటూఇటుగా కచ్చితత్వం ఉంటే.. నియంత్రిత సేవల పేరిట సైనికులకు కేవలం 10 మీటర్ల కచ్చితత్వంతో సేవలు అందించేలా ఇస్రో శాస్త్రవేత్తలు కృషి చేసారు .

## అరిహంత్ నుండి కే–4 క్షిపణి ప్రయోగం

★3500 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను చేధించగల అణు క్షిపణిని డిఫెన్స్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ) విజయవంతంగా ప్రయోగించింది.

★ఆంధ్రప్రదేశ్ తీరంలో ఈ కే–4 బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించింది డీఆర్‌డీఓ. నేవీకి సేవలందిస్తున్న అణుజలాంతర్గామి ఐఎన్ఎస్ అరిహంత్‌లో ఈ అణుక్షిపణిని ఉంచుతారు.



★ఈ అణుక్షిపణి పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించారు.

★జనవరి 19వ తేదీన సముద్ర గర్భం నుంచి 1500 కిలోమీటర్ల దూరంలో ఉండే లక్ష్యాలను చేధించేలా క్షిపణి ప్రయోగం జరిగింది.

★ఈ క్షిపణి అణ్వాయుధాలను కూడా మోసుకెళ్లగలిగే సామర్థ్యం ఉంది.

★భారత్ తయారు చేస్తున్న అరిహంత్ అణు జలాంతర్గాములకు సపోర్ట్ చేసేలా ఈ క్షిపణిని రూపొందించారు.

★అణుజలాంతర్గాముల్లో మోహరించి ఉండేలా ఈ క్షిపణులు రూపొందిస్తున్నారు.

★ప్రస్తుతం ఒకే ఒక అణు జలాంతర్గామి భారత నేవీకి సేవలందిస్తోంది.




★డీఆర్‌డీఓ రూపొందిస్తున్న సముద్ర గర్భ క్షిపణుల్లో కే–4 ఒకటిగా ఉంది. మరొకటి 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను చేధించగల BO–5 క్షిపణి.

★క్షిపణ ప్రయోగ సమయంలో వాయుసేనకు, మెరైన్ విభాగాలకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వడం జరిగింది.

★2017 డిసెంబర్‌లో ఏకే–4 ఎస్ఎల్‌బీఎం ప్రయోగం విఫలమైంది. బ్యాటరీలో సాంకేతిక లోపం తలెత్తడంతో ఈ ప్రయోగం నాడు విఫలమైంది. కే–4 శ్రేణికి చెందిన క్షిపణిని చివరిసారిగా ఐఎన్ఎస్ అరిహంత్ జలాంతర్గామి నుంచి ఏప్రిల్ 2016లో ప్రయోగించారు.

★ తాజా ప్రయోగంతో ఆకాశం, నేల, నీరు.. నుంచి అణ్వాస్త్రాలను ప్రయోగించే సామర్థ్యం గల ఆరో దేశంగా భారత్ నిలిచింది.

★భారత్ తన జలాంతర్గాముల శ్రేణుల కోసం అభివృద్ధి చేస్తున్న రెండు అండర్‌వాటర్ క్షిపణుల్లో కే 4 క్షిపణి ఒకటి.

## జీశాట్–30 విజయవంతం

★సమాచార రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చే అత్యాధునిక వ్యవస్థ కలిగిన 'జీశాట్–30' ఉపగ్రహాన్ని భారత అంతరిక్ష ప్రయోగ సంస్థ (ఇస్రో) విజయవంతంగా ప్రయోగించింది.



★ఫ్రెంచ్ గయానాలోని యూరోపియన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి ఏరియన్ –5 రాకెట్ ద్వారా నిర్ధిష్ట కక్ష్యలో ప్రవేశపెట్టింది.

★జనవరి 18వ తేదీన స్పేస్ పోర్టులోని 3వ ఏరియన్ లాంచ్ కాంప్లెక్స్ నుంచి ఈ ప్రయోగం జరిగింది.

★ఉపయోగాలు ––

1.జీశాట్–30 ఉపగ్రహం బరువు 3,357 కిలోలు. ఇది కమ్యూనికేషన్ ఉపగ్రహం.

2.దీనిద్వారా టెలివిజన్, టెలీకమ్యూనికేషన్ బ్రాడ్‌కాస్టింగ్‌కు సంబంధించిన సేవలు మరింత బలోపేతం కానున్నాయి.

3.ఇది జియో స్టేషనరీ ఆర్బిట్ నుంచి సీ, కేయూ బ్యాండ్లలో సమాచార సేవల్ని అందిస్తుంది. ఇన్‌శాట్-4ఏకు ప్రత్యామ్నాయంగా జీశాట్-30 ఉపగ్రహం పనిచేయనుంది.

4.జీశాట్-30తో నింగిలోకి దూసుకెళ్లిన ఎరియన్-5 రాకెట్ భూమికి 3,545 కిలోమీటర్ల ఎత్తులో భూమధ్యరేఖకు 13617 కి.మీ. దూరంగా దీర్ఘ వృత్తాకారపు జీయోసింక్రనైజ్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ (జీటీవో)లోకి చేరవేసింది.




★ ఇస్రో 2005లో ప్రయోగించిన ఇన్‌శాట్-4ఏ కాలపరిమితి గతేడాది అక్టోబరులో ముగిసింది.

★ 15 సంవత్సరాలపాటు పనిచేసేలా దీన్ని రూపొందించారు. కాగా.. ఎరియన్-5 రాకెట్ జీశాట్-30తోపాటు ఐరోపాకు చెందిన యుటిల్‌శాట్ ఉపగ్రహాన్ని కూడా విజయవంతంగా కక్ష్యలోకి చేరవేసింది.

★1981లో యాపిల్ ఉపగ్రహాన్ని ప్రయోగించిన ఎరియన్ స్పేస్.. ఇప్పటి వరకూ జీశాట్-30తో సహా భారత్‌కు చెందిన 24 ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టింది.

★జీశాట్-30 కక్ష్యలోకి చేరిన వెంటనే కర్ణాటక హసన్‌లోని మాస్టర్ కంట్రోల్ ఫెసిలిటీ (ఎంసీఎఫ్) దాన్ని ఇస్రో ఆధీనంలోకి తీసుకుంది.

★ఆన్‌బోర్డ్ ప్రొపల్షన్ సిస్టమ్‌ను ఉపయోగించి ఈ ఉపగ్రహాన్ని కొద్ది రోజుల్లోనే వృత్తాకారపు జియోస్టేషనరీ కక్ష్యలోకి చేరవేస్తారు.

★ ఈ కక్ష్యలోకి చేరిన తర్వాత ఇది పనిచేయడం ప్రారంభిస్తుంది. డీటీహెచ్ టెలివిజన్ సర్వీసెస్, సెల్యూలర్ బ్యాక్‌హోల్ కనెక్టివిటీ, టెలివిజన్ అప్‌లింక్, టెలిపోర్టు సెర్వీసెస్, డిజిటల్ శాటిలైట్ న్యూస్ గ్యాదరింగ్ వంటి సేవలు అందించనుంది.

★రోదసిలో ఇస్రో ప్రవేశపెట్టిన 18 కమ్యూనికేషన్ ఉపగ్రహాలతో కలిపి జీశాట్-30 పనిచేస్తుంది.

## ఇస్రో – నాసా సూర్యుడిపై ప్రయోగం

★సూర్యుడిపై పరిశోధనలు చేసేందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సిద్ధమైంది. ఇందుకోసం అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ (నాసా)తో కలిసి పని చేస్తోంది.

★ఈ ఏడాది ద్వితీయార్థంలో ఆదిత్య ఎల్-1 ఉపగ్రహాన్ని సూర్యుడి చెంతకు పంపించేందుకు సన్నాహాలు సాగుతున్నాయి.




★ ఇందుకు సంబంధించి భారత, అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థలు చర్చలు జరిపాయి.

★ సూర్యుడిపై పరిశోధనల నిమిత్తం ఇటీవలే అమెరికా 'సోలార్ ప్రోబ్' ప్రయోగాన్ని చేపట్టింది.

★ఈ నేపథ్యంలోనే సూర్యుడిపై మరిన్ని పరిశోధనలు జరిపేందుకు శ్రీహరికోట రాకెట్ కేంద్రం నుంచి పీఎస్ఎల్వీ-ఎక్సెల్ రాకెట్ ద్వారా ఆదిత్య ఎల్-1 ఉపగ్రహాన్ని ప్రయోగించేందుకు ఇస్రో సిద్ధమైంది.

★భారత ప్రభుత్వం నుంచి అనుమతి రావడంతో ఈ ఏడాది జూన్ లేదా జూలై నెలల్లో ప్రయోగం చేపట్టేందుకు ఇస్రో సిద్ధమవుతోంది.




★బెంగళూరులోని ఉపగ్రహాల తయారీ కేంద్రంలో దీనిని తయారు చేస్తున్నారు.

★సూర్యుడి వెలుపలి వలయాన్ని కరోనా అంటారు. సూర్యగోళానికి వేల కిలోమీటర్లు దూరం వరకు ఇది విస్తరించి ఉంటుంది.

★సూర్యుడి అంతర్భాగ ఉష్ణోగ్రత 5 వేల కెల్విన్ డిగ్రీల వరకు ఉంటుంది. అయితే, కరోనా ప్రాంతంలో ఉష్ణోగ్రత మాత్రం దాదాపు 10 లక్షల కెల్విన్ డిగ్రీల వరకు ఉంటోంది.

★కరోనాలో వేడి పెరిగిపోతుండడానికి గల కారణం ఏమిటనేది ప్రశ్నగా మిగిలింది.

★ప్రధానంగా ఈ అంశంపైనే ఆదిత్య ఎల్-1 ఉపగ్రహం దృష్టి సారిస్తుంది.

★సౌర గోళంలో సౌర గాలులు, జ్వాలలు, రేణువుల తీరు తెన్నులపై పరిశో«ధనలు జరిపేందుకు ఇస్రో–నాసా శాస్త్రవేత్తలు సంయుక్త ప్రణాళికలు సిద్ధం చేశారు.

★సౌర తుపాను సమయంలో వెలువడే రేణువుల వల్ల భూమిపై సమాచార వ్యవస్థకు అవరోధాలు ఏర్పడుతున్నాయని అంచనా వేశారు. దీంతో పాటు కాంతి మండలం (ఫొటోస్పియర్), వర్ణ మండలాలను (క్రోమోస్పియర్)లపై అధ్యయనం చేసి సమాచారాన్ని సేకరిస్తారు.

★ఆదిత్య ఎల్–1 ప్రత్యేకతలు ---

1.ఆదిత్య ఎల్–1 ఉపగ్రహంలో ఆరు పేలోడ్స్‌ను అమర్చి సూర్యుడి చెంతకు పంపిస్తారు.

2. సూర్యుని వలయంలో ఉన్న పరిస్థితులను అధ్యయనం చేసేందుకు యాస్‌పెక్స్, సూట్, వెల్సి, హెలియోస్, పాపా, సోలెక్స్ అనే ఆరు ఉపకరణాలు ఇందులో ఉంటాయి.

3. ఈ ఉపగ్రహాన్ని భూమికి 15 లక్షల కిలోమీటర్ల దూరంలో భూమి, సూర్యుడి అభికేంద్ర బలాలు సమానమయ్యే చోట (లాగ్రేంజియన్ బిందువు–1 (ఎల్–1)లోకి చేరవేస్తారు.

4.అక్కడి నుంచి ఎలాంటి అవరోధాలు, అడ్డంకులు లేకుండా సూర్యుడిని నిరంతరం పరిశీలించేందుకు వీలవుతుందని అంచనా వేస్తున్నారు.

## చిన్న ఉపగ్రహాల కొరకు ఎస్ఎస్ఎల్‌వీ

★వాణిజ్య పరంగా ఎంతో ఉపయుక్తంగా ఉండే చిన్న చిన్న ఉపగ్రహాలను తక్కువ ఖర్చుతో నింగిలోకి పంపేందుకు భారత




అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సిద్ధమవుతోంది.

★ఇందుకు సంబంధించి స్మాల్ శాటిలైట్ లాంచింగ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్‌వీ)కు రూపకల్పన చేస్తోంది.

★ ఈ ఏడాది ప్రథమార్థంలోనే దీన్ని ప్రయోగించనుంది.

★ఇందుకోసం తమిళనాడు రాష్ట్రం తూత్తుకుడి సమీపంలోని కులశేఖరపట్నంలో ప్రయోగ వేదికను నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోంది.

★ఇప్పటి వరకూ ఎస్ఎల్‌వీ, ఏఎస్ఎల్‌వీ, పీఎస్ఎల్‌వీ, జీఎస్ఎల్‌వీ, జీఎస్ఎల్‌వీ మార్క్–3 వంటి ఐదు రకాల రాకెట్‌లను రూపొందించిన ఇస్రో ఆరో రకం రాకెట్‌గా ఎస్ఎస్ఎల్‌వీని తయారుచేస్తోంది.




★చిన్న తరహా ఉపగ్రహాల ప్రయోగానికి వివిధ దేశాల నుంచి డిమాండ్ అధికంగా ఉండటంతో ఇస్రో దీనికోసమే ప్రత్యేకంగా ఎస్ఎస్ఎల్‌వీ రాకెట్‌ను రూపొందిస్తోంది.

★ అంతేకాకుండా దేశీయంగా పలు విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులు ప్రయోగాత్మకంగా చిన్న చిన్న ఉపగ్రహాలను తయారు చేస్తున్నారు.

★విద్యార్థులను ప్రోత్సహించేందుకు వారు తయారు చేస్తున్న బుల్లి ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపేందుకు కూడా ఇది ఎంతగానో దోహదపడుతుంది.

★ఈ ఏడాది మార్చి లేదా ఏప్రిల్ నెలలో ఈ ప్రయోగాన్ని చేపట్టేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు.

★ఎస్ఎస్ఎల్‌వీ రాకెట్ 300 కిలోల నుంచి 500 కిలోల బరువు కలిగిన చిన్నతరహా ఉపగ్రహాలను ఎన్నింటినైనా సునాయాసంగా తీసుకెళుతుంది.

★34 మీటర్ల పొడవు, 2.1 మీటర్ల వ్యాసార్థం కలిగిన ఈ రాకెట్ ప్రయోగ సమయంలో 120 టన్నుల బరువు వుంటుంది.

★ఈ రాకెట్‌ను కూడా నాలుగు దశల్లోనే ప్రయోగించనున్నారు.

★ఇందులో మొదటి, రెండు, మూడు దశలు ఘన ఇంధనంతో, నాలుగో దశ మాత్రమే ద్రవ ఇంధనం సాయంతో ప్రయోగించేలా డిజైన్ చేశారు.

★300 కేజీల నుంచి 500 కేజీల బరువు కలిగి బహుళ ఉపగ్రహాలను భూమికి 500 కిలోమీటర్ల ఎత్తులోని లోయర్ ఎర్త్ ఆర్బిట్ (లియో)లోకి ప్రవేశపెట్టేలా దీన్ని రూపొందించారు.

## 'వూల్ఫ్ మూన్ ఎక్లిప్స్'

★ఈ కొత్త దశాబ్దం లోనే మొదటగా దర్శనం ఇచ్చే చంద్ర గ్రహణం గురించి నాసా శాస్త్రవేత్తలు సమాచారం విడుదల చేశారు.




★2020 మొదటి చంద్ర గ్రహణం జనవరి 10న ఏర్పడనుంది. ఈ ఖగోళ సంఘటన ను అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా 'వూల్ఫ్ మూన్ ఎక్లిప్స్' అని పేరు పెట్టింది.

★ఇది ఈసారి భారతదేశంలో కనిపిస్తుంది. ఆసియా, ఆఫ్రికా, యూరప్‌లోని దేశాలు కూడా చంద్ర గ్రహణాన్ని చూడగలుగుతాయి.

★మొత్తం గ్రహణం వ్యవధి 4 గంటల 5 నిమిషాలు




★ ఈ సంవత్సరం సంభవించబోయే నాలుగు చంద్ర గ్రహణాలలో ఇది మొదటిది.

★ఈ చంద్ర గ్రహణం అమెరికాలో కనిపించదు. భూమి మీద ఈ ప్రాంతంలో ఆ సమయం పగలుగా ఉంటుంది.

★ఈ యేడాది జూన్ 5, జూలై 5, నవంబర్ 30 తేదీలలో మిగిలిన మూడు చంద్ర గ్రహణాలు ఏర్పడతాయి.

## గగన్ యాన్ వ్యోమగాములకు ఆహారం

★భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ.. నలుగురు వ్యోమగాములను నింగిలోకి పంపేందుకు సిద్ధమవుతోంది.

★ మిషన్ గగన్‌యాన్‌లో ఉండే ఆ వ్యోమగాముల కోసం ఆహారపదార్థాలు సిద్ధం అయ్యాయి.



★మైసూరులోని డీఆర్‌డీవో సంస్థ ఆ ఫుడ్ ఐటమ్‌లను తయారు చేసింది.

★ ఫుడ్ హీటర్లను కూడా వ్యోమగాములకు అందుబాటులో ఉంచనున్నారు. అంతరిక్షంలో తేలియాడే వ్యోమగాముల కోసం తాగేందుకు ప్రత్యేకంగా కంటేయినర్లు తయారు చేశారు.

★వాటర్, జ్యూస్‌లను తీసుకువెళ్లేందుకు స్పెషల్ ప్యాకెట్లను తయారు చేశారు.

★2022లో మిషన్ గగన్‌యాన్ ప్రాజెక్టు ఉంటుంది.

★ఇప్పటికే గగన్‌యాన్ కోసం 4 వ్యోమగాములు ఎంపికయ్యారు. ఆ నలుగురూ రష్యాలో శిక్షణ పొందుతున్నారు.వీరంతా భారత వాయుసేనకు చెందిన పైలట్లే.

★ఇస్రో 'గగన్‌యాన్' కోసం కర్ణాటకలోని చిత్రదుర్గ జిల్లా చెళ్లకెరెలో అదనపు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటుచేయనుంది.

★'హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ సెంటర్'గా కూడా పిలిచే ఈ కేంద్రం నుంచి గగన్‌యాన్‌కు సంబంధించిన కార్యక్రమాలతోపాటు వ్యోమగాములకు శిక్షణ ఇస్తుంది.

★2018 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ తొలిసారిగా ఈ గగన్‌యాన్ ప్రాజెక్ట్ గురించి ప్రకటించారు. దాదాపు రూ.10వేల కోట్లతో ఇస్రో ఈ రోదసీ యాత్ర చేపట్టనుంది.

## అంతరిక్షంలోని వ్యోమగామికి టెలీ మెడిసిన్ చికిత్స

★ ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా అంతరిక్షంలోని వ్యోమగామికి భూమి మీదనున్న వైద్యుడు చికిత్స అందించారు.

★ఐఎస్ఎస్‌లోని ఈ వ్యోమగాములకు వారి శరీరంలో తల వెనుకభాగం నుండి గుండెకు రక్తాన్ని సరఫరా చేసే జుగులర్ రక్తనాళాలలలో టిష్యూ, ఇతర ద్రవపదార్థాల అవశేషాలు కన్పించటంతో వారి రక్తసరఫరాలో అంతరాయం కలిగి రక్తం కట్టింది.

★ ఈ అవశేషాలను తొలగించి రక్తసరఫరాను



పునరుద్ధరించేందుకు అవసరమైన సర్క్యులేటరీ ఫిజియాలజీతో కేవలం భూమిపై రోగులకు మాత్రమే కాక, వ్యోమగాముల ఆరోగ్యానికి కూడా ప్రయోజనకరంగా వుంటుందని, ముఖ్యంగా చంద్ర, అరుణగ్రహ యాత్రల్లో పాల్గొనేవారికి ఈ

పరిజ్ఞానం ఉపయోగపడుతుందని ఎల్‌ఎస్‌యు శాస్త్రవేత్తలు తమ అధ్యయనంలో వెల్లడించారు.

★గురుత్వాకర్షణ శూన్యమైన అంతరిక్షంలో ఈ విధమైన సమస్య తలెత్తటం ఇదే మొదటి సారి.

★ప్రొఫెసర్ స్టీఫెన్ మోల్ భూమిపై నుండి చికిత్స ప్రారంభించారు.

★ ఈ చికిత్స 90 రోజుల పాటు సాగింది. దీనిలో భాగంగా అ వ్యోమగామి తనకు తానే అల్ట్రాసౌండ్ పరీక్షలను చేసుకున్నాడు.

★భూమినుంచి మోల్ ఆ వ్యోమగామికి ఇ–మెయిల్, ఫోన్ కాల్స్ ద్వారా సలహాలు, సూచనలు అందించారు.

## సైన్స్ కాంగ్రెస్ లో ప్రధాని

ప్రసంగంలోని అంశాలు ––

1.దేశంలోని యువశాస్త్రవేత్తలంతా 'ఇన్నోవేట్ (ఆవిష్కరణ), పేటెంట్ (మేధో హక్కులు), ప్రొడ్యూస్ (ఉత్పత్తి), ప్రాస్పర్ (వర్ధిల్లు)' నినాదాన్ని పాటించాలని ప్రధాని నరేంద్రమోదీ పిలుపునిచ్చారు.

2.దేశం వేగంగా అభివృద్ధి చెందడంలో ఈ నాలుగు మెట్లు ఉపయోగపడతాయి.




3.దేశంలోని శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు రావాల్సిన అవసరం ఉంది అని పేర్కొన్నారు.

4.కర్ణాటకలోని బెంగళూరులో 107వ భారత సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను ప్రధాని మోదీ ప్రారంభించారు.

5.ఇన్నోవేట్, పేటెంట్, ప్రొడ్యూస్, ప్రాస్పర్ (ఐపీ3) అనే నినాదాన్ని ఇచ్చారు.

6.ప్రపంచ ఆవిష్కరణల సూచీలో భారత్ 52వ ర్యాంకులో ఉంది.

7.యువశాస్త్రవేత్తలు ప్లాస్టిక్‌కు సమర్థవంతమైన, చవకైన ప్రత్యామ్నాయం కనుగొనాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

8.2022నాటికి శిలాజ ఇంధనాల దిగుమతులను పది శాతం మేర తగ్గించుకోవాలని కేంద్రం ప్రయత్నిస్తుంది.

## సైన్స్ కాంగ్రెస్ ను ప్రారంభించిన ప్రధాని

★బెంగళూరులో 107వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సదస్సును ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు.

★భారత సైన్స్ కాంగ్రెస్ చరిత్రలో తొలిసారిగా రైతు సైన్స్ కాంగ్రెస్ జరుగుతుంది.




★ దేశం నలుమూలల నుంచి శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యావేత్తలతో వివిధ దేశాలకు చెందిన సైన్స్ ప్రముఖులతో ఏటా నిర్వహించే 'భారత సైన్స్ కాంగ్రెస్' బెంగళూరులో ప్రారంభమైంది.

★ బెంగళూరులోని వ్యవసాయ శాస్త్రాల విశ్వవిద్యాలయం(యూఏఎస్‌బీ) వేదికగా ఈ నెల ఏడో తేదీ వరకు ఐదు రోజులపాటు సాగే ఈ 107వ సైన్స్ కాంగ్రెస్ జరుగుతుంది.

★రసాయనశాస్త్రంలో ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం పొందిన జర్మనీ శాస్త్రవేత్త ప్రొఫెసర్ స్టెఫాన్ హెల్(2014), ఇజ్రాయెల్ శాస్త్రవేత్త అడా ఇ.యోనథ్ (2009) సదస్సులో పాల్గొంటున్నారు.

★ఆహార భద్రతకు పర్యావరణ అనుకూల వ్యవసాయం, ఆహార, పోషక భద్రత కోసం పంటలను మెరుగుపరచడం, క్యాన్సర్ ఔషధ ఆవిష్కరణల్లో సవాళ్లు, అవకాశాలు, కృత్రిమ మేధ(ఏఐ), గ్రామీణ జనాభాలో వ్యాధుల వ్యాప్తి, శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామీణాభివృద్ధి, ఇతర అంశాలపై ఈ వైజ్ఞానిక సదస్సులో చర్చలు ఉంటాయి.

★రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం కోసం సమీకృత వ్యవసాయం, వ్యవస్థాపకత(ఎంట్రిప్రెన్యూయర్‌షిప్)లో రైతుల వినూత్న విధానాలు, వాతావరణ మార్పులు, జీవవైవిధ్యం, ప్రకృతి పరిరక్షణ, రైతు సాధికారత, వ్యవసాయ రంగ సమస్యలు, విధానపరమైన అంశాలు సహా అనేక విషయాలపై ఈ నెల 6న జరిగే రైతు సైన్స్ కాంగ్రెస్ చర్చించనుంది.

★ఇక్రిశాట్‌లలో ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ కె.పూర్ణచంద్రరావు –

1.రైతుల ఆదాయాన్ని రెండింతలు చేస్తామని చాన్నాళ్లుగా చెబుతున్నారు. అది సాకారమయ్యే పరిస్థితులు కనిపించడం లేదని, ఈ దిశగా చర్యలే లేవు.

2.రైతుల ఆదాయంలో వార్షిక పెరుగుదల రెండు శాతం కూడా లేదని, ఈ నామమాత్రపు పెరుగుదలతో రైతు ఆదాయం రెండింతలు కావాలంటే 35 ఏళ్లు పడుతుందని ఆయన తెలిపారు.

3.రైతుల ఆదాయం గణనీయంగా పెరగాలంటే వ్యవసాయ ఖర్చులు తగ్గాలని, ఉత్పాదకత పెరగాలని, గిట్టుబాటు ధరలు ఉండాలని, ఇందుకు ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలి.

4.కనీస మద్దతుధరలను పేరుకు ప్రకటిస్తున్నా పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని, ఫలితంగా పప్పు ధాన్యాలు లాంటి పంటలు పండించే రైతులకు ప్రయోజనం దక్కడం లేదు.

5.ప్రభుత్వ విధానాల్లో వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వడం లేదు, వ్యవసాయమంటే చిన్నచూపు ఉంది.దేశంలో ఆహార ధాన్యాల కొరత లేనంత కాలం వ్యవసాయ సంక్షోభం గురించి పాలకులు పట్టించుకోవడం లేదు.

6.వ్యవసాయ స్థూల దేశీయోత్పత్తి(వ్యవసాయ జీడీపీ)లో కనీసం రెండు శాతం ఈ రంగంలో పరిశోధనల కోసం వెచ్చించాలి.

7.ఆచరణకు వచ్చేసరికి కేటాయింపులు 0.6 శాతం దాటడం లేదు.

8.దేశ జీడీపీలో కనీసం రెండు శాతం నిధులను అన్ని రంగాల్లో పరిశోధనలు-అభివృద్ధి(ఆర్ అండ్ డీ)కి కేటాయించాలని ప్రభుత్వం చెబుతున్న, కానీ కేటాయింపులు ఒక్క శాతంలోపే ఉన్నాయి.

ఐరోపాలోని అభివృద్ధి చెందిన దేశాల్లో పరిశోధనలకు జీడీపీలో రెండు నుంచి ఐదు శాతం వరకు నిధులను కేటాయిస్తున్నారు.

సైన్స్ కాంగ్రెస్‌లో భాగంగా మహిళా సైన్స్ కాంగ్రెస్, బాలల సైన్స్ కాంగ్రెస్ కూడా జరుగనున్నాయి.

★శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞాన రంగంలో వేర్వేరు విభాగాల్లో పనిచేస్తున్న మహిళలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి, వారి విజయాలను, అనుభవాలను పంచుకొనేందుకు అవకాశం కల్పించడం మహిళా సైన్స్ కాంగ్రెస్ ఉద్దేశం.

★ఈ రంగంలో మహిళల పాత్రను పెంచడానికి, వారి ప్రతిభాసామర్థ్యాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవడానికి చేపట్టాల్సిన చర్యలను, విధానాలను సిఫార్సు చేస్తూ ఈ సదస్సు ఒక దార్శనిక పత్రాన్ని రూపొందించనుంది. ఈ నెల 5, 6 తేదీల్లో ఈ సదస్సు జరుగనుంది.

★పిల్లల సైన్స్ కాంగ్రెస్ ఈ నెల 4, 5, 6 తేదీల్లో జరుగనుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రముఖ శాస్త్రవేత్తలు, నోబెల్ పురస్కార గ్రహీతలతో మాట్లాడే అవకాశం లభించనుంది.

## చంద్రయాన్-3,గగన్ యాన్

1.చంద్రయాన్ 3-చంద్ర మిషన్ చంద్రయాన్-2 తర్వాత, కొన్ని నెలల వ్యవధిలోనే చంద్రయాన్-3 ప్రాజెక్టును ప్రారంభించడానికి ఇస్రో ప్రయత్నాలు మొదలు పెట్టింది.

★ ఇస్రో చీఫ్ కె. శివన్




★చంద్రయాన్-3 ప్రాజెక్టు అయితే అనుకున్న సమయానికి కాకుండా 14-16 నెలలు ఆలస్యంగా 2021 నాటికి పూర్తి అయ్యే అవకాశం ఉంది.

★ చంద్రయాన్ -3కి ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

★ 2020లో చంద్రయాన్-3ని ప్రయోగం జరుగుతుందని గతంలో ఇస్రో ప్రకటించింది.

★ ఇందులో ల్యాండర్, రోవర్, ప్రొపల్షన్ మాడ్యూల్ ఉంటాయి. ఇందులో పరికరాలకు రూ.250 కోట్లు కాగా, ప్రయోగానికి మరో రూ.365 కోట్లు.

★చంద్రయాన్-2 ఆర్బిటార్ చాలాబాగా పని చేయడం వల్ల, చంద్రయాన్-3కి కూడా వినియోగించుకోనున్నారు.

★ చంద్రయాన్-2లో భాగంగా చంద్రుడిపై సున్నితంగా దిగడంలో విఫలం చెందిన నేపథ్యంలో మరోసారి చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండర్‌ను దింపాలని ఇస్రో లక్ష్యంగా పెట్టుకున్నది.

★చంద్రయాన్-3కి సంబంధించి రెండో స్పేస్‌పోర్ట్‌కు అవసరమైన భూమిని సేకరిస్తున్నారు, ఇది తమిళనాడులోని తూతుకుడి వద్ద ఏర్పాటు కానుంది.ఈ స్పేస్ పోర్ట్ నిర్మాణ

వ్యయం రూ.250 కోట్లు.దక్షిణ భారతదేశంలోని భౌగోళిక అనుకూలతల నుంచి ప్రయోజనం పొందేందుకే అక్కడ లాంచ్‌ప్యాడ్‌ను ఏర్పాటు చేస్తున్నారు.అక్కడినుంచి మొదట ఎస్ఎస్ఎల్వీ (స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికిల్) రాకెట్లను, భవిష్యత్తులో భారీ రాకెట్లను ఉపయోగిస్తారు.మరోవైపు 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.14వేల కోట్లు కేటాయించాలని కేంద్రానికి ఇస్రో ప్రతిపాదించనున్నది.



On **flight** path

ISRO has planned 25 missions for the year 2020. Ground work for Gaganyaan and Chandrayaan-3 progressed smoothly in 2019. A status check:

1 **Gaganyaan**, the country's maiden manned space mission, is progressing well. Four Indian Air Force personnel have been identified for the mission and their astronaut training will start from the third week of this month in Russia

2 **Chandrayaan-3**, the country's third lunar mission, has been approved. The mission, which will cost around ₹600 crore, will also try to land in the lunar south pole like Chandrayaan-2. The take-off may get postponed to next year

3 Communication satellite GSAT-30 is 2020's first scheduled launch

4 In the first half of 2020, SSLV or small satellite launcher will make its debut

ISRO has sought ₹14,000 crore as budget for 2020-21

★ఇస్రో అభివృద్ధి చేసిన స్వదేశీ జీపీఎస్ 'నావిక్'కు సంబంధించిన చిప్‌లను ఫోన్‌లలో అమర్చేందుకు ఇస్రో, చైనాకు చెందిన ఫోన్ల కంపెనీ షియోమి మధ్య జరుగుతున్న చర్చలు తుది దశకు చేరుకున్నాయి. ఈ చిప్‌లను క్వాల్‌కమ్ సంస్థ తయారుచేస్తుంది.

★చంద్రయాన్ 3ప్రాజెక్ట్ వ్యయం- రూ.615 కోట్లు .

2.గగన్‌యాన్---

★మానవసహిత అంతరిక్ష యాత్ర 'గగన్‌యాన్' కోసం భారత వైమానిక దళానికి (ఐఏఎఫ్) చెందిన నలుగురిని ఇస్రో ఎంపిక చేసింది. వారంతా పురుషులే.

★వారిని శిక్షణ కోసం రష్యాకు పంపనున్నారు.

★ప్రధానంగా మానవ రహిత వ్యోమనౌకను ఈ ఏడాదిలోనే అంతరిక్షంలోకి ప్రయోగాత్మకంగా పంపనున్నారు.

★ గగన్‌యాన్ ప్రాజెక్టును ప్రధాని మోదీ 2018 ఆగస్టు 15 ప్రసంగంలో ప్రకటించారు.

★ 2022 నాటికి పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో అంతరిక్షంలోకి తొలి భారతీయుడిని పంపనున్నారు.

★ ఈ ప్రాజెక్టుకు సహకారం అందించేలా భారత్, రష్యా, ఫ్రాన్స్ మధ్య గతంలో ఒప్పందం కుదిరింది.

★ పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో దీనిని చేపట్టనున్నారు.

## పాత ఉపగ్రహాల స్థానంలో కొత్తగా ప్రవేశపెట్టనున్నఇస్రో

★ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ప్రకటన-

★ భూస్థిర కక్ష్యలో దశాబ్దాలుగా తిరుగుతూ సమాచారాన్ని అందించే పాతకాలం ఉపగ్రహాలను త్వరలో ప్రక్షాళన చేయనున్నారు.

★ గత 15 ఏళ్లలో వేగంగా అభివృద్ధి చెందిన సాంకేతికతకు అనుగుణంగా పాత ఉపగ్రహాల స్థానంలో కొత్త వాటిని ఉపయోగించనున్నారు.



★ కనీసం 12 నుంచి 15 ఏళ్ల కాలపరిమితి ఉన్న ఉపగ్రహాలను మార్చనున్నారు.

★ఇందులో భాగంగానే ఇన్‌శాట్ 4-ఏ స్థానంలో జీశాట్-30ని ప్రయోగించారు.

★ కొత్త సమాచార ఉపగ్రహాలు సెకనుకు 300 గిగాబైట్స్ సామర్థ్యం ఉన్న హైస్పీడ్ ఇంటర్నెట్ వ్యవస్థలతో తయారుకానున్నాయి.

★కొత్త రకం సమాచార సేవలకు అనువుగా లేని ఉపగ్రహాల సేవలను సమీక్షిస్తున్న ఇస్రో వాటి స్థానంలో భూ సమీక్షలు, నావిగేషన్, సుదూర ప్రాంతాల నుంచి సిగ్నల్స్ అందుకునే తరహా ఉపగ్రహాలను పంపనుంది.

★. భూమికి 36వేల కిలోమీటర్లలోని భూస్థిర కక్ష్యలో ఉన్న ఇస్రో సమాచార ఉపగ్రహాలన్నీ 12 నుంచి 15 ఏళ్ల కాల పరిమితి కలిగి ఉన్నాయి.

★ వాటి సమర్థత బట్టి ఉపగ్రహాల మార్పిడి ప్రక్రియ చేపట్టనున్నారు.

## 'సోలార్ ఆర్బిటర్'-సూర్యుడి ధ్రువాలపై పరిశోధనలు

★నూతన పరిశోధన అంశం --సూర్యుడి ఉత్తర, దక్షిణ ధ్రువాలను తొలిసారిగా చిత్రీకరణ

★ పరిశోధన నిర్వహించేవారు- అమెరికా, ఐరోపా అంతరిక్ష సంస్థలు సంయుక్తంగా

★వ్యోమనౌక -- 'సోలార్ ఆర్బిటర్' అనే వ్యోమనౌకను ప్రయోగించనున్నారు.లాక్‌హీడ్, బోయింగ్ కంపెనీల సంయుక్త భాగస్వామ్యంలోని యునైటెడ్ లాంచ్ అలయన్స్‌కు చెందిన 'అట్లాస్-5' రాకెట్ ద్వారా వ్యోమనౌకను కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు.

★ఎప్పుడు --ఫిబ్రవరి నెల ఏడవ తేదీన

★పరిశోధన సంబంధించి ముఖ్యమైన అంశాలు --

సూర్యుడి మధ్యరేఖా ప్రాంతానికి సమాంతరంగా విస్తరించి ఉన్న ప్రదేశాన్ని 'ఎక్లిప్టిక్ ప్లేన్'గా పేర్కొంటారు.

గ్రహాలన్నీ ఇందులోనే పరిభ్రమిస్తుంటాయి. సూర్యుడి వద్దకు ఇప్పటివరకూ ప్రయోగించిన వ్యోమనౌకలన్నీ ఈ ఎక్లిప్టిక్ ప్లేన్‌లోనో దానికి దగ్గర్లోనో ఉన్నాయి.



సోలార్ ఆర్బిటర్ మాత్రం దాన్ని దాటి వెళుతుంది. ఇందుకోసం శుక్రుడు, భూమి గురుత్వాకర్షణ శక్తిని ఉపయోగించుకుంటుంది.

ఫలితంగా ఎగువ నుంచి సూర్యుడిని పరిశీలించవచ్చు.

సౌర గోళం నుంచి ఆవేశిత రేణువులు వస్తూ ఉంటాయి. వీటిని సౌర గాలి అంటారు.

ఒక్కోసారి విస్ఫోటంలా వచ్చే సౌర గాలులు భూమి ఎగువ వాతావరణ పొరలను తాకినప్పుడు అక్కడ సౌర తుపాన్లు చెలరేగుతుంటాయి. ఫలితంగా జీపీఎస్, కమ్యూనికేషన్ ఉపగ్రహాల పనితీరుపై ప్రభావం పడుతుంది.

వ్యోమగాములకూ హాని కలగొచ్చు. అందువల్ల ఈ సౌర తుపాన్లకు సన్నద్ధమయ్యేందుకు శాస్త్రవేత్తలు సూర్యుడి అయస్కాంత క్షేత్రాన్ని పర్యవేక్షిస్తుంటారు.

ఎక్లిప్టిక్ ప్లేన్‌లో ఉంటూ ప్రస్తుత ఉపగ్రహాలు సాగిస్తున్న పరిశీలనల్లో కొన్ని లోపాలు ఉంటున్నాయి.

అత్యంత కచ్చితత్వంతో అంచనాలు వేయాలంటే సూర్యుడి ధ్రువ ప్రాంతాలపై పరిశీలనలు చేపట్టాలి.

సోలార్ ఆర్బిటర్ ద్వారా అది సాధ్యమవుతుంది.బుధ గ్రహాన్ని దాటి వెళ్లి సూర్యుడిని పరిశీలిస్తుంది.



## ఐదు లక్షల పరుగులతో మొదటి స్థానంలో ఇంగ్లాండ్

★టెస్ట్ క్రికెట్ లో అత్యధిక పరుగులు చేసిన దేశంగా ఇంగ్లండ్ అరుదైన రికార్డు సొంతం చేసుకుంది.




★క్రీడకు మాతృకగా ఇంగ్లాండ్ ను భావిస్తారు.

★ఒకప్పటి తన జాతీయ క్రీడ క్రికెట్ టెస్ట్ మ్యాచ్ లో ఆ జట్టు ఆటగాళ్లు ఇప్పటి వరకు 5 లక్షల పరుగులు చేసి ప్రత్యేక రికార్డు నెలకొల్పారు. క్రికెట్ లో అత్యధిక టెస్టులు ఆడిన జట్టుగా గుర్తింపు పొందిన ఇంగ్లండ్ తాజాగా ఐదు లక్షల పరుగుల మైలురాయి దాటి మరో రికార్డు నెలకొల్పింది.

★ప్రస్తుతం దక్షిణాఫ్రికాతో జరుగుతున్న సిరీస్ నాల్గో టెస్ట్ లో ఇంగ్లండ్ ఆటగాడు, జట్టు కెప్టెన్ జోరూట్ సింగిల్ తీయడం ద్వారా ఐదు లక్షల మైలురాయిని అధిగమించాడు. టెస్ట్ క్రికెట్ ప్రారంభమయ్యాక ఆదేశానికి ఇది 1,022వ టెస్ట్.

★క్రికెట్ చరిత్ర --పదహారవ శతాబ్దంలో ఇంగ్లండ్ లో క్రికెట్ క్రీడ మొదలయ్యింది.ఆగ్నేయ ఇంగ్లండ్ (సౌత్ ఈస్ట్) లో ప్రారంభమైన క్రీడ కొన్నాళ్లకు దేశమంతా విస్తరించింది. 18వ శతాబ్దంలో ఆ దేశ జాతీయ క్రీడగా రాణించింది. 1739లో ఇంగ్లండ్ క్రికెట్ జట్టు ఏర్పడింది. 19వ శతాబ్దంలో బ్రిటీష్ సామ్రాజ్యవాదులతోపాటే క్రికెట్ కూడా ఇతర దేశాలకు విస్తరించడం ప్రారంభించింది.

★20వ శతాబ్దం వచ్చేసరికి చాలాదేశాల్లో ప్రముఖ క్రీడగా గుర్తింపు సాధించింది.

★ప్రపంచ క్రికెట్ లో ఇంగ్లండ్ తర్వాత అత్యధిక రన్స్ చేసిన దేశాల జాబితాలో ఆస్ట్రేలియా రెండో స్థానంలో ఉంది. ఇప్పటి వరకు 830 టెస్టు ఆడిన ఆ దేశ ఆటగాళ్లు 4,32, 706 పరుగులు చేశారు.

★భారత్ జట్టు 540 టెస్టుల్లో 2,73,518 పరుగులు చేసి మూడో స్థానంలో కొనసాగుతోంది. వెస్టిండీస్ 545 టెస్టులతో 2,70,441 పరుగులతో నాల్గో స్థానంలో ఉంది.

## ఏఏఐ పై నిషేధం ఎత్తివేత

★ వరల్డ్ ఆర్చరీ (డబ్ల్యూఏ) భారత ఆర్చరీ సంఘం (ఏఏఐ)పై విధించిన నిషేధాన్నికొన్ని షరతులతో ఉపసంహరించింది.

★నిషేధాన్నిఎత్తివేయడానికి కారణం –ఏఏఐ ఎన్నికలు వరల్డ్ ఆర్చరీ నిర్దేశించిన విధం గా నిర్వహించడంతో నిషేధాన్ని ఎత్తి వేశారు.ఎగ్జిక్యూటివ్ బోర్డు పోస్టల్ ఓటుతో ఇండియాపై సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని నిర్ణయించారు.



★ ఎన్నికలు జరిగిన వారంలోపే ఈ నిర్ణయం అమలులోకి వచ్చింది.

★ వరల్డ్ ఆర్చరీ విధించిన షరతులు --

అథ్లెట్ మెంబర్‌షిప్‌కు సంబంధించి రాజ్యాంగ సవరణ చేసుకోవాలి

పాలనాపరమైన సమస్యలను పరిష్కరించుకోవాలి.

క్రీడాభివృద్ధికి వ్యూహాత్మక ప్రణాళికను అభివృద్ధి చేసుకోవాలి.

పై అంశాలపై క్వార్టర్లీ ప్రోగ్రెస్ రిపోర్ట్ (త్రైమాసిక పురోగతి) ఇవ్వాలి.

★నిషేధం ఎత్తివేత వల్ల ప్రయోజనం– ఏఏఐపై నిషేధం తొలగిపోవడంతో భారత ఆర్చర్లు ఇకపై టోక్యో ఒలింపిక్స్‌లో ఇండియా జెండా కింద బరిలోకి దిగనున్నారు.

భారత ఆర్చరీ సంఘం ఎన్నికలు --భారత ఆర్చరీ సంఘం (ఏఏఐ) అధ్యక్షుడిగా కేంద్ర మాజీ మంత్రి అర్జున్ ముండా ఎన్నికయ్యారు.

ఎన్నికల్లో అర్జున్ 34-18తో తెలంగాణకు చెందిన బీవీ పాపారావును ఓడించారు.

## ఖేలో ఇండియా 2020 క్రీడలు

★ఖేలో ఇండియా 2020 క్రీడల్లో మహారాష్ట్ర మొదటి స్థానంలో నిలిచింది.

★ అసోంలోని గౌహతీ వేదికగా 13 రోజులపాటు ఈ క్రీడలు జరిగాయి.

★మహారాష్ట్ర యువక్రీడాకారులు 78 స్వర్ణాలతో సహా మొత్తం 256 పతకాలతో మొదటి స్థానంలో నిలిచారు.మహారాష్ట్ర




మొత్తం 78 స్వర్ణ, 77 రజత, 101 కాంస్యపతకాలు సాధించింది.

★హర్యానా మొత్తం 200 పతకాలతో రెండోస్థానం లో నిలిచింది.

★అండర్ -17 బాలికల ఈతలో మహారాష్ట్ర స్విమ్మర్ కరీనా షంక్తా రెండో స్వర్ణం సాధించింది.మహారాష్ట్ర ఖేలో ఇండియా ఓవరాల్ విజేతగా నిలవడం వరుసగా ఇది రెండోసారి.

★ఢిల్లీ మూడు, కర్నాటక నాలుగు, ఉత్తరప్రదేశ్ ఐదుస్థానాలలో నిలిచాయి. ఆతిథ్య అసోం ఏడోస్థానం దక్కించుకొంది.

★మొత్తం 28 రాష్ట్రాలు పతకాల పట్టికలో చోటు సంపాదించగా. తెలంగాణా 7 స్వర్ణాలతో సహా 21 పతకాలతో 15వ స్థానంలో నిలిచింది.

★ఆంధ్రప్రదేశ్ మూడు స్వర్ణాలతో సహా మొత్తం 17 పతకాలతో 22వ స్థానంలో నిలిచింది.

## ఖేలో ఇండియా గేమ్స్‌లో ధనావత్ గణేష్

★ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో తెలంగాణకు మరో మూడు పతకాలు లభించాయి.

★బాలుర అండర్-17 వెయిట్ లిఫ్టింగ్ 73 కిలోల పోటీల్లో ధనావత్ గణేష్ రజతం కైవసం చేసుకున్నాడు.

★స్నాచ్‌లో 107 కిలోలు, క్లీన్ అండ్ జర్క్‌లో 138 కిలోలు, మొత్తంగా 245 కిలోల బరువు ఎత్తి రెండో స్థానంలో నిలిచాడు.

★బాలికల అండర్-21 బాక్సింగ్ 75 కిలోల కేటగిరిలో నిహారిక సెమీస్‌లో సనమాచ చాను (మణిపూర్) చేతిలో ఓడి కాంస్యం గెలిచింది.




★బాలుర అండర్-17 ఖో-ఖోలో తెలంగాణ జట్టుకు కాంస్య పతకం లభించింది.

★సెమీస్‌లో తెలంగాణ 6-9తో మహారాష్ట్ర చేతిలో ఓడింది. బాలికల అండర్-21 టెన్నిస్ సింగిల్స్‌లో సామ సాత్విక ఫైనల్ చేరింది.

★బాలికల అండర్-17 సింగిల్స్‌లో సంజనా సిరిమల్ల సెమీస్‌కు చేరింది.

## 'ఖతర్ ఓపెన్ విజేత రోహన్ బోపన్న

★భారత టెన్నిస్ డబుల్స్ స్టార్ రోహన్ బోపన్న ఈ సీజన్‌లో తొలి టైటిల్‌ను సాధించాడు.

★నెదర్లాండ్ ఆటగాడు వెస్లీ కూలాఫ్‌తో కలిసి బోపన్న 'ఖతర్ ఓపెన్ ఏటీపీ 250' టోర్నీలో విజేతగా నిలిచాడు.

★ఫైనల్లో బాంబ్రిడ్జ్ (ఇంగ్లాండ్)-శాంటియాగో (మెక్సికో)



జంటని బోపన్న జోడీ 3-6, 6-2, 10-6 తేడాతో ఓడించింది. దీంతో బోపన్న జోడీ 76,870 డాలర్ల ప్రైజ్‌మనీతో పాటు 250 ఏటీపీ ర్యాంకింగ్ పాయింట్లు గెలుచుకుంది.

★బోపన్న ఖాతాలో 19వ డబుల్స్ టైటిల్ ఇది. సెమీఫైనల్లో బోపన్న-కూలాఫ్ జంట 7-5, 6-2 తేడాతో హెన్రీ కొంటినెన్ (ఫిన్‌లాండ్)- స్కుగోర్ (క్రొయేషియా) జోడీపై విజయం సాధించింది.

## మాలేసియా మాస్టర్స్‌లో పీవీ సింధు ఓటమి

★ కౌలాలంపూర్ వేదికగా జరుగుతున్న మాలేసియా మాస్టర్స్‌లో భారత స్టార్ షట్లర్ పీవీ సింధు పోరాటం ముగిసింది.

★ టోర్నీలో భాగంగా శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్‌లో ఆరో సీడ్ పీవీ సింధు 16–21, 17–21తేడాతో వరల్డ్ నెంబర్ వన్ తై జు యింగ్(చైనీస్ తైపీ) చేతిలో ఓడిపోయింది.



★ వరల్డ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ గెలిచిన తర్వాత క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్న పీవీ సింధు మరోసారి ఓడిపోయింది.

★ తొలి గేమ్‌ను 16–21తో సింధు కోల్పోయింది.

★ప్రారంభం నుండి చివరి వరకు తై జు యింగ్ పూర్తిగా ఆధిపత్యం చెలాయించడంతో సింధు 11–20 పాయింట్ల వెనుకబడింది.

★చివర్లో మ్యాచ్ విజయానికి కావాల్సిన ఆరు పాయింట్లను గెలుచుకోవడంతో 21–16తో గేమ్‌ను గెలుచుకుంది. దీంతో సింధుపై తన రికార్డుని తై జు యింగ్ మరింతగా పెంచుకుంది.

★ వీరిద్దరూ ఇప్పటివరకు 17 సార్లు తలపడగా సింధు 12 సార్లు ఓడిపోయింది. అయితే, సింధుపై తై జు యింగ్‌కు ఇది వరుసగా రెండో విజయం.

★ఇదే టోర్నీలో మహిళల ప్రిక్వార్టర్స్ పోరులో పీవీ సింధు 21–10, 21–15తో అయా ఒహోరి (జపాన్)పై గెలుపొందింది.

## సిఏఏ పై ఈయు పునరాలోచన తీర్మానం

★యూరోపియన్ యూనియన్ పార్లమెంట్ సిఏఏకు వ్యతిరేకంగా తీర్మానం ప్రవేశ పెట్టింది.

★యూరోపియన్ యూనియన్‌లోని 24 దేశాలకు చెందిన 154 మంది సభ్యులు ఈ తీర్మానాన్ని ఆమోదించారు.



★దీనిపై జనవరి నెల 30న ఓటింగ్ నిర్వహించాల్సి ఉండింది.కానీ ఓటింగ్ మార్చి వరకు వాయిదా పడింది.ఈ తీర్మానాలపై చర్చ మాత్రం యథాతథంగా కొనసాగింది.

★ యూరోపియన్ యూనియన్ పేర్కొన్న అంశాలు --

భారత్ అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తుంది.

సిఏఏ, ఎన్ఆర్సి చట్టాల వల్ల ముస్లింలకు అన్యాయం జరుగుతుంది.

ఈ చట్టం కారణంగా ముస్లింలు పౌరసత్వం కోల్పోయే ప్రమాదం ఉంది.

అంతర్జాతీయ సిద్ధాంతాలను, ఒప్పందాలను భారతదేశం ఉల్లఘించి జాతి, మతం, రంగు ఆధారంగా పౌరసత్వం ఇవ్వకూడదు.

శాంతియుతంగా సిఏఏను వ్యతిరేకిస్తూ నిరసనలు చేస్తున్న వారిపై ప్రభుత్వం క్రిమినల్ కేసులు పెట్టడం సరి అయినది కాదు.

★ఎంఈఎఫ్‌కు చెందిన 66 మంది సభ్యులు మాత్రం సీఏఏకు అనుకూలంగా మరో తీర్మానం చేసే అవకాశం ఉంది.

★భారతి స్పందన --1.యూరొపియన్ పార్లమెంట్‌లో సీఏఏపై తీర్మానం ప్రవేశపెట్టడంపై భారతదేశం,తమ అంతర్గత అంశంగా పేర్కొంది.

2.ఒక ప్రజాస్వామ్య దేశం చేసిన చట్టాలపై మరో దేశం తీర్మానం చేయడం సరికాదు.

3.తీర్మానాలు ప్రవేశ పెట్టిన సభ్యులు ముందు భారత్ తో సంప్రదింపులు జరపాలి.

4.ఏ వర్గం పైనా వివక్ష చూపదని, సీఏఏ చట్టం వల్ల ఏ ఒక్కరి పౌరసత్వం రద్దు కాదు.

5.చట్టంపై పూర్తి అవకగాహన ఏర్పరచుకోవాలి.

★మార్చి 13వ తేదీన ఇండియా-ఈయూ సమ్మిట్ జరగనుంది. అందులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొననున్నారు.యూరోపియన్ యూనియన్ తీర్మానం ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

## కేంద్రం,ఎన్‌డీఎఫ్‌బీ మధ్య ఒప్పందం

★ కేంద్ర ప్రభుత్వం, అస్సాంలోని నిషిద్ధ తీవ్రవాద సంస్థ నేషనల్ డెమొక్రటిక్ ఫ్రంట్ ఆఫ్ బోడోల్యాండ్ మధ్య ఒప్పందం కుదిరింది.



★ఎన్‌డీఎఫ్‌బీ డిమాండ్ -- ప్రత్యేక బోడోల్యాండ్ రాష్ట్రం లేదా కేంద్ర పాలిత ప్రాంతాన్ని ఏర్పాటు చేయాలి.

★ఒప్పందంలో ఈ కీలకమైన డిమాండ్ ను పొందుపరచలేదు.

★ఒప్పందం వల్ల ప్రయోజనం--

1.ఈ ఒప్పందం వల్ల బోడోల్యాండ్ ప్రాంతానికి రాజకీయంగా, ఆర్థికంగా ఆకస్మిక ప్రయోజనం చేకూరుతుంది.

2.ఈ ఒప్పందం అస్సాంలో జీవిస్తున్న బోడో గిరిజనులకు కొన్ని రాజకీయ హక్కులను, ఆర్థిక ప్యాకేజీ అందిస్తారు.

3.అస్సాం ప్రాదేశిక సమగ్రత కొనసాగింపు.

4.రాష్ట్రాన్ని విభజించకుండా రాజ్యాంగం పరిధిలో ఈ ఒప్పందం ఉంది.

5.అస్సాంలో బోడోల తిరుగుబాటుకు ముగింపు పలికే అవకాశం.

6.1500కోట్ల రూపాయల ఫైనాన్షియల్ ప్యాకేజీతో బోడో ప్రజల అభివృద్ధికి అన్నివిధాలుగా చర్యలు




7.అసోంలోని కొండ జిల్లాల్లో నివసిస్తున్న బోడో ప్రజలకు కేంద్రం 'హిల్స్ ట్రైబ్' హోదాను తొందరగా ఇస్తుంది.

8.మొత్తం అసోంలో బోడో బాష(దేవనగరి లిపి) అసోసియేట్ అధికారిక భాష అవుతుంది.

9.బోడో ప్రాంతం అభివృద్ధి కోసం మూడేళ్లపాటు ఏటా అసోం ప్రభుత్వం 250కోట్లు ఇస్తుంది. కేంద్రం కూడా అంతే మొత్తం మూడేళ్లపాటు ఇవ్వనుంది. అంటే మొత్తంగా 1500కోట్లు ఆ ప్రాంత అభివృద్ధి కోసం ఖర్చుచేయనున్నారు.

10.పరిశ్రమలు మరియు ఉపాధి ప్యాకేజీలను ఏర్పాటు చేయడానికి మరియు ఎకో టూరిజం(పర్యావరణ పర్యాటకం) ప్రోత్సహించడానికి ఈ నిధులు ఉపయోగించబడతాయి.

11.సామాజిక-సాంస్కృతిక ప్యాకేజీ కింద ప్రభుత్వం ఉపేంద్రనాథ్ పేరిట కేంద్ర విశ్వవిద్యాలయాన్ని, జాతీయ క్రీడా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తుంది.

12.ప్రాంతీయ వైద్య సంస్థ, హోటల్ మేనేజ్‌మెంట్ క్యాంపస్, మదర్ డెయిరీ ప్లాంట్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మరిన్ని నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేస్తున్నారు.

★ ఒప్పందంపై సంతకాలు --కేంద్ర హోంమంత్రి అమిత్ షా, అస్సాం ముఖ్యమంత్రి శర్బానంద సోనోవాల్ సమక్షంలో ఈ త్రైపాక్షిక ఒప్పందంపై ఎన్‌డీఎఫ్‌బీలోని నాలుగు వర్గాల ఉన్నత స్థాయి నాయకులు, హోంమంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరి సత్యేంద్ర గార్గ్, అస్సాం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కుమార్ సంజయ్ కృష్ణ సంతకం చేశారు.

★ ప్రత్యేక బోడోలాండ్ కోసం కొన్నేళ్లుగా ఆల్ బోడో స్టూడెంట్స్ యూనియన్ నేతృత్వంలో ఉద్యమం జరుగుతూ వస్తోంది.

★ ఈనెల 30న 1,550 మందికి పైగా బోడో క్యాడర్ ప్రభుత్వం ముందు లొంగిపోనున్నారు.

★బోడో ఉద్యమంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.5లక్షల పరిహారం ఇవ్వనున్నారు.

★కోక్రజా, చిరాంగ్, బక్సా, ఉదల్‌గిరి జిల్లాలు బోడో ప్రాంతంలో ఉన్నాయి. ఒప్పందం ప్రకారం...బోడోలాండ్ టెరిటోరియల్ ఏరియా డిస్ట్రిక్ట్స్(BATD)పిలవబడుతున్నప్రాంతం ఇకపై బోడోలాండ్ టెరిటోరియల్ రీజియన్(BTR)గా మార్చబడనుంది.

★బోడోలతో శాంతి ఒప్పందంపై సంతకాలను వ్యతిరేకిస్తూ నాన్ బోడో సంస్థలు 12 గంటల పాటు అస్సాం బంద్‌కు పిలుపునిచ్చాయి.

## విశ్వవిద్యాలయాల్లో మహిళా 'విద్యాపీఠాలు'

మహిళా 'విద్యాపీఠాలు'

★కేంద్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ ప్రకటన -- పదిమంది ప్రముఖ మహిళల పేరిట వివిధ విశ్వవిద్యాలయాల్లో విద్యాపీఠాలను ఏర్పాటు



★ఏ రంగంలో కృషి చేసిన వారి పేరు మీద?పరిపాలనదక్షులు, కళాకారులు, శాస్త్రవేత్తలు, సంఘసంస్కర్తలుగా తమదైన ముద్రవేసిన ప్రముఖ మహిళల పేరిట ఈ పీఠాలు ఏర్పాటవుతాయి.

★ఉద్దేశ్యం--ఆయా రంగాల్లో పరిశోధనలను చేపట్టడమే ఈ విద్యాపీఠాల లక్ష్యంగా ఉంటుంది.

★ఎవరి సహాయంతో? విశ్వవిద్యాలయాల నిధుల సంఘం(యూజీసీ) సాయంతో వీటిని నెలకొల్పుతారు.

★కాల వ్యవధి- ముందుగా ఐదేళ్ల కాలవ్యవధికి మాత్రమే వీటిని నెలకొల్పుతారు.

★ఎవరి పేరు మీద ?ఎం.ఎస్. సుబ్బులక్ష్మి, సాహితీ స్రష్ట మహాదేవి వర్మ,ఈశాన్య ప్రాంతానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధురాలు రాణి గైదిన్‌లియు మొదలైన వారి పేరుమీద విద్యాపీఠాలు ఏర్పాటవుతాయి.

## జాతీయ ఎన్నికల దినోత్సవం

★భారతదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదిన జాతీయ ఓటర్ల దినోత్సవంను జరుపుకుంటారు.

★ప్రతి సంవత్సరం ఈ రోజున ఓటు హక్కుపైనా, ప్రజా స్వామ్య వ్యవస్థపైనా ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కలిగించే విధంగా ఎన్నికల కమిషన్ కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుంది.




★ఇది జనవరి 25, 2011 నుండి కమిషన్ ఫౌండేషన్ రోజును గుర్తించడానికి ప్రారంభమైంది.

★18 సంవత్సరాల వయసున్న కొత్త ఓటర్లు, ఎన్నికల రికార్డుల్లో పాల్గొనడానికి తక్కువ ఆసక్తిని చూపిస్తున్నారని, వారి నమోదు స్థాయి కొన్ని సందర్భాల్లో 20 నుంచి 25 శాతానికి తగ్గిపోవడంతో సమస్యను సమర్ధవంతంగా పరిష్కరించేందుకు, దేశవ్యాప్తంగా 8.5 లక్షల పోలింగ్ స్టేషన్లలో ప్రతి సంవత్సరం జనవరి 1 నాటికి 18 ఏళ్ల వయస్సు వచ్చే అర్హతగల అన్ని ఓటర్లు గుర్తించడానికి తీవ్ర ప్రయత్నాలు చేపట్టాలని భారత ఎన్నికల కమిషను నిర్ణయించింది.

★ జనవరి 25వ తేదీన 10 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యూఢిల్లీలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పాల్గొన్నారు.

★ఎన్నికల సంఘాన్ని జనవరి 25,1950లో ఏర్పాటు చేశారు.

★జాతీయ ఎన్నికల దినోత్సవాన్ని 2011 జనవరి 25 నుండి జరుపుకుంటున్నారు.2011 సంవత్సరంలో ఎన్నికల సంఘం స్థాపించి 61 సంవత్సరాలు పురస్కరించుకొని ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

## రెండవ అతిపెద్ద మొబైల్ మార్కెట్ గా భారత్

★ ప్రపంచవ్యాప్తంగా చైనా తర్వాత రెండవ అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌గా భారతదేశం అవతరించింది.



★ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ వార్షిక స్థాయిలో తొలిసారిగా అమెరికాను భారత్ అధిగమించింది.

★కౌంటర్ పాయింట్ రీసెర్చ్ 'మార్కెట్ మానిటర్' నివేదికలోని అంశాలు ---

2019లో ఏడు శాతం వృద్ధితో 158 మిలియన్ ఎగుమతులకు చేరుకుంది.2018తో పోల్చితే ఇది 7 శాతం అధికం.

చైనా బ్రాండ్ల వాటా 2019 సంవత్సరానికి 72 శాతానికి చేరుకుంది, ఇది గత ఏడాది 60 శాతం ఉంది.

స్మార్ట్‌ఫోన్ మార్కెట్ గత ఏడాదితో పోలిస్తే వృద్ధిని నమోదు చేసింది. ఫీచర్ ఫోన్ మార్కెట్ 2019లో దాదాపు 42 శాతం తగ్గింది.

బ్రాండ్ల పరంగా చూస్తే షియోమీ ఫోన్లదే అగ్రస్థానం.

## ఓటుకు ఆధార్

★పాన్‌కార్డ్, బ్యాంకు ఖాతాలకు ఆధార్‌కార్డుతో అనుసంధానం చేయడానికి ఆదేశించిన ప్రభుత్వం ప్రస్తుతం ఎన్నికల గుర్తుంపు కార్డుకు కూడా ఆధార్ లింక్ చేయడానికి కేంద్ర ఎన్నికల సంఘం యొక్క విజ్ఞప్తిని అంగీకరించింది.

★దీనికి సంబంధించిన అనుమతులను కేంద్రం అంగీకరించింది.




★ఈ ప్రతిపాదనను ఎన్నికల సంఘం ప్రతిపాదించగా కేంద్రం అంగీకరించింది.

★కొత్త చట్టానికి వీలుగా అన్ని అంశాలను చేర్చుతున్నారు.

★దీనికి సంబంధించిన బిల్లును బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

★ ముఖ్యమైన అంశాలు --

ఓటర్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తి తన ఆధార్ నంబరును సమర్పించాల్సి ఉంటుంది.

కొత్తగా నమోదు చేసుకునే వారు ఆధార్ ఇచ్చి దరఖాస్తు చేసుకోవాలి.

ఫేక్ ఐడీ కార్డులను గుర్తించడం, దొంగ ఓటర్లకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

ఈ చర్యల వల్ల బోగస్ కార్డులను సులువుగా ఏరి వేయవచ్చు.

ఓటరు జాబితాల్లో ఒకే పేరు అనేకమార్లు ఉండకుండా చూసేందుకు అవకాశం ఉంటుంది.

ఆధార్ వివరాలను సేకరించేలా ఎన్నికల సంఘానికి అధికారం కల్పిస్తూ, బడ్జెట్ సందర్భంగా ప్రభుత్వం ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టే వీలుంది.

ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని సవరిస్తూ ప్రభుత్వం బిల్లును ప్రవేశ పెట్టనున్నారు.

## బ్రెగ్జిట్ బిల్లుకు పార్లమెంటు ఆమోదం

★యూరోపియన్ యూనియన్ (ఈయూ) నుంచి బ్రిటన్ వేరుపడేందుకు ఉద్దేశించిన బ్రెగ్జిట్ బిల్లుకు పార్లమెంటు ఆమోదం తెలిపింది. దీనిపై రాణి ఎలిజబెత్-2 సంతకం చేశారు.



★ ఈయూ అంగీకారం కూడా లభిస్తే ముందుగా నిర్ణయించినట్టు ఈ నెల 31న బ్రెగ్జిట్ ప్రక్రియ పూర్తి అవుతుంది.

★తొలుత దిగువ సభ హౌస్ఆఫ్ కామన్స్ ఆమోదముద్ర పొందిన ఈ బిల్లుకు ఎగువ సభ హౌస్ఆఫ్ లార్డ్స్ కొన్ని సవరణలు ప్రతిపాదిస్తూ వెనక్కి పంపింది.

★ఈ సవరణలను దిగువ సభ భారీ మెజార్టీతో తిరస్కరించటంతో, స్వల్ప వ్యవధి చర్చ అనంతరం ఎగువ సభ కూడా తమ ఆమోదముద్ర వేసింది.

★దీనితో బ్రెగ్జిట్ బిల్లుకు పార్లమెంట్ ఉభయసభల ఆమోదం లభించింది.

★ఎగువసభలో ఈ బిల్లుకు ఎటువంటి వ్యతిరేకత వ్యక్తం కాకపోవటంతో ఓటింగ్ అవసరం రాలేదు.

★ 2016 జూన్‌లో జరిగిన రిఫరెండంలో బ్రిటన్ ప్రజలు బ్రెగ్జిట్‌కు ఓటు వేసిన మూడున్నరేళ్లకు ఇప్పుడు ఆమోదం లభించింది.

★బ్రెగ్జిట్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం లభించటంతో ఈ నెల 31వ తేదీన బ్రిటన్ ఐరోపా కూటమి నుండి నిష్క్రమించనుంది.

★2021 జనవరి 1 నాటికి కూటమితో శాశ్వత సంబంధాలు నెలకొల్పుకునేందుకు బ్రిటన్ ఆసక్తి చూపుతుంది కాబట్టి ఈ ఏడాది మొత్తం యూరోపియన్ యూనియన్, బ్రిటన్ అధికారులు కూటమి నిబంధనలు అనుసరిస్తారు.

## బర్త్ టూరిజంపై ఆంక్షలు

★అమెరికా తమ దేశానికి వచ్చే విదేశీ గర్భిణులపై ఆంక్షలు విధించింది.

★ప్రస్తుత పరిస్థితి---అమెరికా రాజ్యాంగం ప్రకారం.. ఆ దేశంలో పుట్టే ప్రతి ఒక్కరినీ అమెరికా పౌరులుగానే పరిగణిస్తారు. పాస్‌పోర్టు మంజూరు చేస్తారు.

సమస్యలు——



1.దీంతో తమ పిల్లలకు అమెరికా పౌరసత్వం దక్కాలన్న ఉద్దేశంతో పలు దేశాలకు చెందిన గర్భిణులు ఆ దేశానికి వెళ్లి పిల్లలకు జన్మనిస్తున్నారు.

2. అత్యంత ఆదరణ, విలువ ఉన్న అమెరికా పాస్‌పోర్టు తమ పిల్లలకు దక్కుతుందనే ఆలోచనతో ఈ విధంగా చేస్తున్నారు.

3 .అమెరికాకు చెందిన కొన్ని సంస్థలు దీన్ని వ్యాపార అవకాశంగా మలుచుకుంటున్నాయి.

4.బర్త్ టూరిజం ఏజెన్సీల వీసా మోసాలు, పన్ను ఎగవేత కేసులు ఎక్కువగా నమోదయ్యాయి.

★నూతన నిబంధనలు --

వీసా దరఖాస్తుదారులెవరైనా కాన్పు కోసమే అమెరికాకు రావాలనుకుంటున్నట్లు కాన్సులర్ అధికారులు గుర్తిస్తే, వారికి పర్యాటక వీసాను నిరాకరిస్తారు.

నిజంగా వైద్య సేవల కోసమే గర్భిణులు రావాలనుకుంటే.. చికిత్స కోసం వచ్చే ఇతర సాధారణ విదేశీయుల తరహాలోనే వారిని పరిగణిస్తారు.

చికిత్స, రవాణా, జీవన ఖర్చులకు అవసరమైన డబ్బు తమ వద్ద ఉందని వారు నిరూపించుకోవాల్సి ఉంటుంది.

దేశంలో బర్త్ టూరిజం అదుపులో పెట్టాలని ట్రంప్ నిర్ణయించారు.

★ఎప్పటి నుండి అమలు --జనవరి 24,2020 నుండి కొత్త నిబంధనలు అమలు లోకి వచ్చాయి.

★ఇతర అంశాలు --ఓ నివేదిక ప్రకారం,2012లో 36వేల విదేశీ మహిళలు అమెరికాలో పిల్లలకు జన్మనిచ్చి తిరిగి స్వదేశాలకు వెళ్లిపోయారు.

★అమెరికాకు వెళ్లడం, అక్కడ డెలివరీ చేయించుకుని, బర్త్ సర్టిఫికేట్ తీసుకునేందుకు దాదాపు 80 వేల డాలర్ల వరకూ ఈ సంస్థలు వసూలు చేస్తాయి. ఇందుకోసం అమెరికాకు చైనా, రష్యాల నుంచి ఎక్కువగా వస్తుంటారు.

## అవినీతి సూచీలో భారత్ స్థానం

★కరప్షన్ పెర్‌సెప్షన్ ఇండెక్స్--

★సూచి రూపొందించినది--ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ సంస్థ

★భారత్ స్థానం--

1. అవినీతి సూచీలో 180 దేశాల్లో భారత్ 80వ స్థానంలో నిలిచింది.

2. అంతకుముందు ఏడాది 78వ స్థానంలో నిలవగా 2019లో రెండు స్థానాలు కోల్పోయింది.

3. మొత్తం 100కు గానూ భారత్ 41 పాయింట్లు స్కోర్ సాధించింది.

★సర్వే నిర్వహించిన ప్రాంతాలు--. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి గురించి వ్యాపార వర్గాలు, నిపుణుల నుంచి వివరాలు సేకరించి దీనిని రూపొందించింది.

★మొదటి పది స్థానాల్లో ఉన్న దేశాలు–డెన్మార్క్, న్యూజిలాండ్ తొలి స్థానంలో... ఫిన్లాండ్, సింగపూర్, స్వీడన్, స్విట్లర్లాండ్ వంటివి మొదటి 10 స్థానాల్లో ఉన్నాయి.

★80వ స్థానం--భారత్‌తో పాటు చైనా, బెనిన్, ఘనా, మొరాకోలు 80వ స్థానంలో ఉన్నాయి.

★పాకిస్థాన్ (120), బంగ్లాదేశ్ (146), చిట్టచివరన సోమాలియా (180) నిలిచాయి.

## హైదరాబాదులో ఎస్&పీ నూతన కార్యాలయం

★ స్టాక్‌మార్కెట్, కమాడిటీ మార్కెట్లకు రేటింగ్, బెంచ్‌మార్క్, అనలిటిక్స్ సేవలు అందించే సంస్థ అయిన సౌండ్ అండ్ పూర్(ఎస్&పీ) గ్లోబల్ హైదరాబాద్‌లో తన కొత్త కార్యాలయాన్ని ప్రారంభించింది.




★యూఎస్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ గోల్డ్ రేటెడ్ లీడ్ సర్టిఫికేషన్ కల భవనమైన స్కై వ్యూ బిల్డింగ్‌లో 2.41 లక్షల చదరపు అడుగుల నిర్మాణ సంస్థలో కొత్త కార్యాలయాన్ని ప్రారంభించారు.

★ఈ కార్యాలయంలో 3,500 మంది ఉద్యోగులు కూర్చుని పని చేయొచ్చు.

★ఎస్&పీ గ్లోబల్ ఇండియా కార్యకలాపాల విభాగం ఎండీ అభిషేక్ తోమర్

★భారత్‌లో హైదరాబాద్ అతిపెద్ద టెక్నాలజీ కేంద్రాల్లో ఒకటిగా ఉండటం వల్ల, కొత్త కార్యాలయాన్నిహైదరాబాద్ లో ప్రారంభించారు.

## అమెరికా ఇమ్మిగ్రేషన్ నివేదిక

★ ది యునైటెడ్ స్టేట్స్ సిటిజన్ షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ నివేదిక 2019 --అంశాలు

అమెరికాలో ఇతరదేశాలతో పోల్చుకుంటే 2018 లో అమెరికా సరిహద్దు ప్రాంతమైన మెక్సికో కంటే కూడా భారతీయులే అత్యధికంగా ఉన్నారు.



2017 తో పోల్చితే ఈ సంఖ్య సుమారు 2.7 శాతం పెరిగింది.ఆ ఏడాది 50,802 మంది పౌరసత్వం తీసుకున్నారు.

2019తో పోల్చితే మొత్తం అమెరికా ఇప్పటి వరకూ దాదాపు 8.34 లక్షల మందికి పౌరసత్వం ఇచ్చింది.

2018లో 7,61,901 మందికి (17.3 శాతం) యూఎస్ పౌరసత్వం అందించింది.

గత 11 సంవత్సరాలలో ఇది పెరిగి, 2018 లో 9.5 శాతం ఎక్కువగా నమోదయింది.




2018 లో అమెరికా దాదాపు 7,61,901 మందికి పౌరసత్వం ఇవ్వగా అందులో మెక్సికో నుంచీ దాదాపు 1,31 వేలమంది ఉన్నారు.

ఆ తరువాత రెండో స్థానంలో భారత్,మూడవ స్థానంలో చైనా ఉన్నాయి.

గ్రీన్ కార్డ్ పొందే వారిలో పోల్చితే భారత్ 4వ స్థానంలో నిలిచింది.మెక్సికో, క్యూబా, చైనా తర్వాత 59,281 మంది (మొత్తంగా 5.45 శాతం) భారతీయులు గ్రీన్‌కార్డు పొందారు.

## ప్రపంచ ప్రతిభా పోటీతత్వ సూచీ

★ప్రపంచ ప్రతిభా పోటీతత్వ సూచీలో భారత్ 72వ స్థానంలో నిలిచింది.

★ గత సంవత్సరం కంటే 8 స్థానాలు మెరుగుపడి భారత్ 72వ స్థానంలో నిలిచింది.




★సూచీ రూపకల్పనలో పరిగణలోకి తీసుకొనే అంశాలు --ప్రతిభను పెంచడం, ఆకర్షించడం, కాపాడుకోవడంలో ఆయా దేశాల సామర్థ్యాలు

★మొత్తం 132 దేశాలతో ఈ సూచి ని రూపొందించారు. ఈ సూచీలో స్విట్జర్లాండ్ మొదటి స్థానంలో నిలిచింది. అమెరికా, సింగపూర్‌లు 2, 3 స్థానాలు దక్కించుకున్నాయి.

## ప్రజాస్వామ్య సూచీలో దిగజారిన భారత ర్యాంక్

★ప్రపంచ ప్రజాస్వామ్య సూచీ--

★ది ఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్(ఈఐయూ) ప్రపంచ ప్రజాస్వామ్య సూచీ విడుదల చేసింది.

★ప్రపంచంలోని 165 స్వతంత్ర దేశాలు, 2 స్వతంత్ర ప్రాంతాల్లో ప్రజాస్వామ్య వ్యవస్థ అమలు తీరుపై ఈఐయూ ఈ అంచనాలను రూపొందించింది.

★2006లో మొట్టమొదటిసారిగా డెమొక్రసీ ఇండెక్స్‌ను విడుదల చేశారు. ప్రతి సంవత్సరం ఈ సూచిని విడుదల చేస్తారు.



★సూచీ రూపకల్పనలో పరిగణలోకి తీసుకున్న అంశాలు --ఎన్నికల ప్రక్రియ, బహుళత్వం, ప్రభుత్వం పనిచేసే విధానం, రాజకీయ భాగస్వామ్యం, రాజకీయ సంస్కృతి, పౌర హక్కులు.

★సూచి లోని అంశాలు --

ప్రపంచ ప్రజాస్వామ్య సూచీలో భారత్ 51వ స్థానంలో నిలిచింది.2018తో పోలిస్తే 2019లో భారత్ పది స్థానాలు దిగజారింది.

2018లో ప్రజాస్వామ్య సూచీలో ఈఐయూ భారత్‌కు 7.23 పాయింట్లు ఇవ్వగా 2019కు వచ్చేసరికి 6.90 పాయింట్లు కేటాయించింది.మొత్తం 10 పాయింట్లకుగాను భారత్ 2017, 2018 సంవత్సరాల్లో 7.23, 2016లో 7.81 చొప్పున పాయింట్లను సంపాదించింది. 2014లో అత్యధికంగా 7.91 పాయింట్లు లభించాయి.

టాప్ 10లో న్యూజిలాండ్ నాల్గో ర్యాంకులో నిలవగా, ఫిన్ లాండ్ (5వ ర్యాంకు), ఐర్లాండ్ (6వ ర్యాంకు), డెన్మార్క్ (7వ ర్యాంకు), కెనడా (8వ ర్యాంకు) ఆస్ట్రేలియా (9వ ర్యాంకు), స్విట్జర్లాండ్ (10వ ర్యాంకు)లో ఉన్నాయి.

ఆసియా, ఆస్ట్రేలియా రీజియన్‌లో భారత దేశానికి 8వ ర్యాంకు దక్కింది.

ఈ సూచీలో చైనా 2.26 పాయింట్లతో 153వ ర్యాంకులో ఉంది.

బ్రెజిల్ 52(6.86 పాయింట్లు), రష్యా 134(3.11), పొరుగుదేశాలైన పాక్ 108(4.25), శ్రీలంక 69 (6.27), బంగ్లాదేశ్ 80(5.88)వ ర్యాంకుల్లో ఉన్నాయి.

★భారత్ 51 వ స్థానంలో ఉండడానికి కారణాలు--దేశంలో పౌరహక్కులు హరించుకుపోతుండటం, ప్రజాస్వామ్యం తిరోగమనంలో ఉండడం, 370 అధికరణ రద్దు తర్వాత జమ్మూకాశ్మీర్‌లో నెలకొన్న పరిస్థితులు,సీఏఏ, ఎన్‌పీఆర్, ఎన్ఆర్‌సీలపై దేశవ్యాప్తంగా నిరసనలు, జమ్మూకాశ్మీర్‌లో

మొబైల్ నెట్‌వర్క్ సేవల నిలిపివేత,నెలల తరబడి కర్ఫ్యూ, 144 సెక్షన్ అమలు కారణాలుగా ఈఐయూ పేర్కొంది.

★చైనా 153వ ర్యాంకులో మెకానిక్ కి కారణాలు––వ్యక్తిగత స్వేచ్ఛకు ప్రతిబంధకాలు, పౌరులపై పెరిగిన నిఘాతోపాటు జిన్‌జియాంగ్ ప్రావిన్సులో మైనారిటీలపై తీవ్ర వివక్ష.

★ దేశాల వర్గీకరణ––

సంపూర్ణ ప్రజాస్వామ్యం (8 కంటే ఎక్కువ పాయింట్లు)

బలహీన ప్రజాస్వామ్యం(6 పాయింట్ల కంటే ఎక్కువ,8 లేదా అంతకంటే తక్కువ)

మిశ్రమ పాలన (4 కంటే ఎక్కువ, 6 కంటే తక్కువ)

నియంతృత్వం (4 లేదా అంతకంటే తక్కువ పాయింట్లు).

## నకిలీ ఓటర్లను గుర్తించే మొబైల్ యాప్

★ఎలెక్షన్ కమీషన్ దేశంలోనే తొలిసారిగా దొంగ ఓట్లకు చెక్ పెట్టటానికి తెలంగాణా మున్సిపల్ ఎన్నికల్లో కొత్త ప్రయోగం చేసింది.



★తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో తొలిసారిగా.. 'ఫేస్ రికగ్నిషన్ యాప్'ని ప్రవేశ పెట్టింది.

★మున్సిపల్ ఎన్నికలలో కొన్ని పోలింగ్ స్టేషన్లలో పైలట్ ప్రాతిపదికన ఫేస్ రికగ్నిషన్ యాప్ ఉపయోగించింది.

★ ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీని చేర్చడం పోలింగ్ సమయంలో దొంగ ఓట్లతో మోసం చేసేవారిని పట్టుకోటానికి ఎన్నికల నిర్వహణ సంస్థకు సహాయపడుతుంది.




★ తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు జరిగే 10 ఎంపిక చేసిన పోలింగ్ కేంద్రాల్లో పైలెట్ ప్రాజెక్టుగా వినియోగిస్తున్నారు.

★ఈ యాప్‌ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కొంపల్లి మున్సిపలిటీలో పైలెట్ ప్రాజెక్టుగా ఉపయోగిస్తున్నారు.

★కృతిమ మేథస్సు , మెషీన్ లెర్నింగ్, బిగ్ డేటాల కలయిక వల్ల ఫేస్ రికగ్నిషన్ యాప్ సాంకేతికత పనిచేస్తుంది.

★ఈ యాప్ లో ఓటు వేసే వ్యక్తి పోలింగ్ బూత్‌లోకి వచ్చిన తర్వాత మొబైల్ ఫోన్‌తో ఫొటో తీస్తారు. ఈ యాప్ లో అప్పటికే మొబైల్ ఫోన్‌కి లింక్ ఉన్న ఎలక్షన్ కమిషన్ డేటాలో ఓటర్ మొఖాన్ని చెక్ చేస్తారు. ఆ రెండు ముఖాలు సేమ్ అయితేనే ఓటు వేయడానికి అర్హులవుతారు.లేదంటే వారు ఫేక్ ఓటర్లని ఫేస్ రికగ్నిషన్ యాప్ గుర్తిస్తుంది.

## ప్రపంచంలో నిరుద్యోగ సమస్యలు

★ గత దశాబ్దంతో పోలిస్తే ప్రపంచ నిరుద్యోగ రేటు నిలకడగానే సాగుతోందని ఐక్యరాజ్యసమితికి చెందిన అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) నివేదిక పేర్కొంది.

★నివేదికలోని అంశాలు –



ప్రపంచవ్యాప్తంగా 47 కోట్ల మంది నిరుద్యోగులు, చిరుద్యోగులున్నారని, అర్హులకు సరైన ఉద్యోగం కల్పించకపోతే అది సామాజిక అశాంతికి దారి తీస్తుంది.

నిరుద్యోగరేటు 5.4 శాతం కొనసాగుతున్నా ఆర్థిక మందగమంతో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అందుబాటులోకి వచ్చే ఉద్యోగాల సంఖ్య మాత్రం తగ్గిపోతుంది.

2019లో 18.8 కోట్ల మంది నిరుద్యోగులుగా నమోదు చేయించుకోగా, ఈ ఏడాది వారి సంఖ్య 19.5 కోట్లకు పెరిగే అవకాశం ఉంది.

ప్రపంచవ్యాప్తంగా 28.5 కోట్ల మందికి అన్ని అర్హతలున్నా అరకొర వేతనాలతో చిరుద్యోగులగానే బ్రతుకుతున్నారు.

ప్రపంచ కార్మిక శక్తిలో దాదాపు 50 కోట్ల మందికి సరైన వేతనాలు అందడం లేదు.

2009 నుంచి 2019 మధ్య అంతర్జాతీయ స్థాయిలో సమ్మెలు, ప్రదర్శనలు పెరిగాయి.

ప్రపంచంలో 60 శాతం మంది కార్మికులు అసంఘటిత రంగంలో పని చేస్తున్నారు. వీరంతా చాలీచాలని జీతాలతో కనీస సాంఘిక రక్షణలు లేకుండా పనిలో పాల్గొంటున్నారు.

## మహిళలపై నేరాలు –జాతీయ మహిళా కమిషన్ నివేదిక

★ జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) తాజా నివేదిక ప్రకారం,మహిళలు వేధింపులకు గురవుతున్న రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్ నుంచే ఎక్కువ కేసులు నమోదవుతున్నాయి.

★ఈ మేరకు 2018–19కు సంబంధించిన వార్షిక నివేదికను ఎన్‌సీడబ్ల్యూ విడుదల చేసింది.

★ నివేదికలోని అంశాలు–– దీని ప్రకారం మహిళలు ఎదుర్కొంటున్న వివక్ష, వేధింపులపై దేశవ్యాప్తంగా 19,279 ఫిర్యాదులు నమోదయ్యాయి. ఇందులో 11,287 కేసులు (60 శాతం) యుపి నుంచే ఉన్నాయి. అంతకుముందు ఏడాది సైతం యుపినే మొదటిస్థానం (8,454 కేసులు.. 55 శాతం)లో ఉంది.

ఈ నివేదికలో ఢిల్లీ (1,733 కేసులు), హర్యానా (1,181), రాజస్థాన్ (733), మహారాష్ట్ర (591), మధ్యప్రదేశ్ (533), బీహార్ (754), బెంగాల్ (323)లు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.




మహిళలు ఎక్కువగా తాము గౌరవంగా జీవించే హక్కును కోల్పోతున్నామని 6,792 ఫిర్యాదులు చేయగా.. వరకట్న వేధింపు కేసులు 2,584, పోలీసుల ఉదాసీనత కేసులు 2,734, మహిళలపై హింసకు సంబంధించి 1,636 కేసులు నమోదయ్యాయి.

కొంతకాలంగా పనిప్రదేశాల్లో మహిళలపై వేధింపులు పెరుగుతున్నాయనే ఫిర్యాదులూ ఎక్కువవుతున్నాయి.

★ఎన్‌సీడబ్ల్యూ చైర్‌పర్సన్ రేఖాశర్మ

## ప్రపంచ సంపద సూచికలో భారత్ స్థానం

★ప్రముఖ రేటింగ్ సంస్థ 'క్రెడిట్ సూస్సే' రూపొందించిన 2019–ప్రపంచ సంపద సూచికలో భారత్ 7వస్థానంలో నిలబడింది.

★భారత్‌లో సుమారుగా రూ.895లక్షల కోట్ల సంపద ఉంది.

★గ్లోబల్ వెల్త్ రిపోర్ట్–2019'లో అమెరికా, చైనా, జపాన్ మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి.



★ఈ నివేదిక ప్రకారం ప్రపంచంలో మొత్తం సంపద సుమారుగా రూ.25560 లక్షల కోట్లు(360 ట్రిలియన్ డాలర్లు). ఈ సంపదలో అధికభాగం అమెరికాలో ఉంది.

★అయితే అమెరికా(30శాతం) పోగేసిన సంపద విలువ గణించగా... రూ.7526లక్షల కోట్లుగా ఉంది.రూ.4531లక్షల కోట్ల సంపదతో చైనా రెండో స్థానంలో (17.7శాతం) నిలబడింది.

★స్థిరచరాస్థులు, బ్యాంకులో నగదు, స్టాక్‌మార్కెట్లో షేర్లు...దగ్గర్నుంచీ ఇంట్లో ఉండే పాత ఫర్నిచర్, పాత సామానూ, గోడకు వేలాడదీసిన పేయింటింగ్స్ వరకూ అన్నింటినీ 'సంపద గణన'లో పరిగణలోకి తీసుకుంటారు.

★ఈలెక్కన...ప్రపంచంలో ఎంత సంపద ఉంది? అనేదానిపై అధ్యయనం చేసిన 'క్రెడిట్ సూస్సే' తాజాగా 'గ్లోబల్ వెల్త్ రిపోర్ట్–2019'ను విడుదలచేసింది.

★. ఈ నివేదిక ప్రకారం, ప్రపంచ సంపదలో భారత్ 3.5శాతం వాటా కలిగివుంది. ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీ, జపాన్, చైనాలు భారత్‌కన్నా ముందున్నాయి.

★మొత్తం సంపదలో మొదటి 15దేశాలు 84.3శాతం వాటాను కలిగివున్నాయి.

★సంపదను పెంచుకోవటంలో చైనా ముందు స్థానంలో ఉంది.ముఖ్యంగా అక్కడి మధ్యతరగతి ఆ దేశ సంపదను పెంచటంలో కీలకపాత్ర పోషిస్తున్నారు.

★ ఈ నివేదిక ప్రకారం, మరో పదేండ్లలో చైనాలో ప్రయివేటు సంపద 120 శాతం పెరగవచ్చు.

★ప్రపంచ సంపదలో అమెరికా, చైనా మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయి. ఆ తర్వాత స్థానాల్లో ఉన్న మిగిలిన 13దేశాల సంపదకన్నా అమెరికా, చైనాల సంపద ఎక్కువగా ఉంది.

★మొత్తం సంపదలో దాదాపు సగం (సుమారుగా 48శాతం) వాటాఈ రెండు దేశాలు కలిగివున్నాయి.

## 40 % దేశాల్లో అలజడి

★'వెరిక్స్ మ్యాపిల్‌క్రాఫ్ట్' అనే సామాజిక, ఆర్థిక, రాజకీయ డేటా విశ్లేషణ సంస్థ పంచాంగం ప్రకారం,2020 సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి గుర్తించిన ప్రపంచంలోని 195 దేశాల్లో 40 శాతం దేశాల్లో, అంటే 75 దేశాల్లో అలజడి, అశాంతి పరిస్థితులు నెలకొంటాయి.అందులో భారత దేశం కూడా ఉంది.



★2019లో హాంగ్ కాంగ్, చిలీ, నైజీరియా, సుడాన్, హైతీ, లెబనాన్ తదితర 47 దేశాల్లో అలజడి, అశాంతి పరిస్థితులు నెలకొనగా 2020 సంవత్సరానికి ఆ పరిస్థితులు 75 దేశాలకు విస్తరిస్తాయని అంచనా వేసింది.

★ఈ నివేదిక ప్రకారం,గతేడాది ఎక్కువ అశాంతి పరిస్థితులు నెలకొన్న హాంగ్ కాంగ్, చిలీ దేశాల్లో ఈ ఏడాది కూడా అశాంతి పరిస్థితులు కొనసాగే అవకాశం ఉంది.మరో రెండేళ్ల వరకు ఆ దేశాల్లో పరిస్థితి మెరుగు పడే అవకాశం లేదు.

## దేశ బడ్జెట్ ను మించిన బిలియనీర్ల సంపద

★భారత్‌లోని 63 మంది బిలియనీర్ల సంపద మొత్తం కలిపితే దేశ వార్షిక బడ్జెట్ కంటే ఎక్కువే ఉంటుందని అంతర్జాతీయ హక్కుల సంస్థ 'ఆక్స్‌ఫామ్' నివేదిక పేర్కొంది.

★ఈ నివేదిక ప్రకారం,ఆర్థికంగా దిగువన ఉన్న 95.3 కోట్ల మంది ప్రజల సంపద కంటే కేవలం ఒక శాతం ధనవంతుల వద్ద ఉన్న సంపదే ఎక్కువ.



★నివేదికలోని ముఖ్యమైన అంశాలు --

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అసమానతలు విస్తరిస్తున్నాయి.

గత దశాబ్దకాలంలో బిలియనీర్ల సంఖ్య రెట్టింపు అయింది.గత ఏడాది కాలంగా వారి మొత్తం సంపదలో తగ్గుదల కనిపించింది.

ఆర్థిక అసమానతలు రూపుమాపే దిశగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాల్సి ఉంది.

లింగ భేదాల వల్ల ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి.

ఒక టెక్ కంపెనీ సీఈవో సంవత్సరంలో ఆర్జించే మొత్తాన్ని సంపాదించడానికి ఒక సాధారణ గృహిణికి 22,277 సంవత్సరాలు పడుతుంది. సెకనుకు సగటున రూ.106 చొప్పున 10 నిమిషాల్లో ఓ సీఈవో సంపాదించే మొత్తాన్ని ఆర్జించడానికి మహిళకు ఒక ఏడాది సమయం పడుతుంది.




దేశవ్యాప్తంగా మహిళలు, బాలికలు రోజుకు 3.26 బిలియన్ల గంటలు ఎలాంటి భత్యం లేకుండా పని చేస్తున్నారు. ఈ లెక్కన వారంతా కలిసి ఏడాదికి సంపాదించగలిగే రూ.19 లక్షల కోట్ల మొత్తం భారత విద్యాశాఖ బడ్జెట్ కంటే 20 రెట్లు ఎక్కువ.

జీడీపీలో రెండు శాతంగా ఉన్న సంక్షేమ రంగంలో ప్రభుత్వ పెట్టుబడుల్ని నేరుగా అనుమతించడం వల్ల 2018లో కోల్పోయిన 11 మిలియన్ల ఉద్యోగాల్ని తిరిగి సృష్టించవచ్చు.

ప్రపంచంలోని తొలి 22 మంది ధనవంతుల సంపద.. ఆఫ్రికాలో ఉన్న మొత్తం మహిళల సంపద కంటే ఎక్కువ.

ప్రపంచ అత్యంత ధనవంతుల్లో 1శాతం మంది పదేళ్లపాటు తమ సంపదపై 0.5శాతం అధిక పన్ను చెల్లిస్తే వృద్ధులు, బాలల సంక్షేమం, విద్య, వైద్య తదితర రంగాల్లో 117 మిలియన్ల ఉద్యోగాలు సృష్టించొచ్చు.

## మోస్ట్ డైనమిక్ సిటీగా హైదరాబాద్

★జేఎల్ఎల్ సిటీ మొమెంటమ్ ఇండెక్స్ (సీఎంఐ) ప్రకారం,వరల్డ్ మోస్ట్ డైనమిక్ సిటీగా హైదరాబాద్ నిలిచింది.

★ ప్రపంచ వ్యాప్తంగా 130 నగరాల్లో టాప్ ప్లేస్ దక్కించుకుంది.బెంగళూరు రెండు, చెన్నై ఐదు, ఢిల్లీ ఆరో ప్లేస్‌లో నిలిచాయి. పుణే, కోల్‌కతా, ముంబై నగరాలు వరుసగా 12, 16, 20 స్థానాల్లో నిలిచాయి.

★ జేఎల్ఎల్ సిటీ మూమెంటమ్ ఇండెక్స్ (సీఎంఐ) ఏడో ఎడిషన్‌లో టాప్ –20 లిస్టులో రెండొంతులు ఆసియా పసిఫిక్ నగరాలే ఉన్నాయి.




★2014లో హైదరాబాద్ ఈ జాబితాలోనే లేదు. 2015లో 30, 2016లో ఐదో స్థానంలో నిలిచింది. 2018లో టాప్ ప్లేస్‌కు వచ్చింది. 2019లో బెంగళూరు ఫస్ట్ ప్లేస్‌కు రాగా ఇప్పుడు మళ్లీ సిటీ ఫస్ట్ ప్లేస్‌కు వచ్చింది.

★నగరంలోని 40 శాతం జనాభా 20 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు వాళ్లే ఉన్నారు.

## చైనాలో కనిష్ఠ స్థానానికి జననాల రేటు

★చైనాలో గత ఏడాది జననాల రేటు అత్యంత తక్కువ స్థాయికి పతనమైంది.



★1949లో కమ్యూనిస్ట్ చైనా ఆవిర్భావం తర్వాత జననాలు ఇంతగా పడిపోవడం ఇదే మొదటిసారి.

★ దేశంలో వృద్ధుల పెరుగుదల, శ్రామికశక్తి కుంచించుకుపోవడం ఆర్థిక మాంద్యానికి దారి తీసే అవకాశం ఉంది.

★ జనాభా తగ్గుదల సంక్షోభాన్ని నివారించేందుకు 2016లో చైనా ప్రభుత్వం ఒకకే బిడ్డగ నిబంధనను సడలించి, ఇద్దరు పిల్లల్ని కలిగి ఉండేందుకు అనుమతిచ్చింది.




★ నిబంధన సడలించినా గర్భధారణలు పెరగడానికి అది దోహదం చేయలేదు. 2019లో వెయ్యి మందికి 10.48 జననాలుండేవి.

★జాతీయ గణాంకాల సంస్థ (నేషనల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ ఎన్‌బిఎస్) విడుదల చేసిన ప్రకటన ప్రకారం,అంతకు ముందు ఏడాదికన్నా కొంచెం తగ్గుదల కనిపించింది.

★వరసగా మూడేళ్లుగా జననాల రేటు పతనమవుతోంది. 2019లో 14.65 మిలియన్ బిడ్డలు పుట్టారు.

## నివసించేందుకు అనువైన దేశాల్లో 25 స్థానంలో భారత్

★ప్రపంచంలో నివసించేందుకు 2020లో అత్యంత అనువైన దేశాల్లో భారత్ టాప్ 25లో స్థానం దక్కించుకుంది.



★తేడాది కంటే రెండుస్థానాలను భారత్ ఎగబాకింది. 2019లో భారత్ ఈ జాబితాలో 27వ ర్యాంక్ ను దక్కించుకుంది.

★వార్టన్ స్కూల్ ఆఫ్ ది యూఎస్ సహకారంతో యూఎస్ న్యూస్ అండ్ ది వరల్డ్ రిపోర్ట్ నిర్వహించిన సర్వేలో జీవించడానికి ఉత్తమ దేశాల్లో భారత్ కంటే చైనా, సింగపూర్, దక్షిణ కొరియా, యూఏఈ వంటి నాలుగు ఆసియా దేశాలే ముందున్నాయి.

★జీవించేందుకు అనువైన దేశాల్లో భారత్ స్థానం మెరుగుపడినా దేశంలో పిల్లల ఎదుగుదల లేదా మహిళల స్థితిగతుల విషయంలో భారతదేశం గురించి ప్రజలకు మంచి అవగాహన లేదని సర్వేలో తేలింది.

★ ఈ విభాగంలో సింగపూర్ 22వ స్థానంలో ఉండగా అంతర్గత సమస్యలు ఎదుర్కొనే కెన్యా, ఈజిప్ట్ వంటి దేశాలు సైతం భారత్ కంటే మెరుగైన ర్యాంకులు సాధించాయి.

★చిన్నారుల ఎదుగుదలకు అనువైన దేశాల్లో భారత్ 59వ స్థానంలో ఉంది.

★ 2019తో పోలిస్తే ఈ విభాగంలో ఆరు ర్యాంకులు మెరుగు పడింది.

★ గతేడాది ఈ విభాగంలో భారత్ కు 65వ స్థానంలో నిలిచింది.

★మరోవైపు 2020లో మహిళల జీవనానికి అనువైన దేశాల జాబితాలో భారత్ 58వ ర్యాంక్‌లో ఉంది.2019తో పోలిస్తే ఈ విభాగంలో భారత్ ఒక స్థానం దిగజారింది.

★ పశ్చిమాసియా దేశాలు, యూఏఈ, ఖతార్, సౌదీ అరేబియాలు భారత్ కంటే ఎగువ ర్యాంకులు సాధించాయి.

★ఈ సర్వేలో మన పొరుగు దేశాలు చైనా, శ్రీలంకలు సైతం మహిళలకు అనువైన జీవనం కల్పించడంలో భారత్ కంటే ముందున్నాయి.

★1 లక్ష జనాభాకు 36.4 హత్యల రేటుతో దక్షిణాఫ్రికా భారతదేశపు 2.2 కన్నా చాలా ఎక్కువగా ఉంది.

★మొత్తం మీద అత్యాచారాల నేరాల రేటు 72.1 వద్ద ఉంది భారతదేశం యొక్కఅత్యాచారాల నేరాల రేటు 5.2 గా మాత్రమే ఉంది. అయితే దక్షిణాఫ్రికా మత్రం మహిళలకు ఉత్తమమైన దేశాల్లో భారత్ కన్నా 15 ర్యాంకుల ముందు ఉంది.

## అమెరికాలో ప్రత్యేక గుర్తింపు పొందిన సిక్కు మతస్తులు

★అమెరికాలో నివసిస్తున్న సిక్కు మతస్తులకు అరుదైన గుర్తింపు లభించింది.

★ 2020 యూఎస్ (సెన్సస్) జనాభా లెక్కల ప్రకారం వారిని ప్రత్యేకమైన జాతిగా గుర్తించనున్నట్లు మైనారిటీ వర్గానికి చెందిన సంస్థ వెల్లడించింది.



★అమెరికాలోని సిక్కు మతస్తులకు మాత్రమే కాకుండా ఇతర మైనారిటీ వర్గాలకు సైతం భవిష్యత్తులో ఇలాంటి ఒక ప్రత్యేకమైన గుర్తింపు లభించేందుకు ఇది ప్రారంభం అని చెప్పవచ్చు.

★యునైటెడ్ సిక్కులకు చెందిన ఒక బృందం యూఎస్ జననగణన అధికారులతో పలుమార్లు సమావేశమయ్యారు. చివరిసారిగా శాన్‌డిగో నగరంలో ఈ ఏడాది జనవరి 6న సమావేశం నిర్వహించారు.

★ 'అమెరికాలో నివసిస్తున్నటువంటి సిక్కు మతస్తుల కచ్చితమైన జనాభా లెక్క ఉండాలంటే వారికి ఒక ప్రత్యేకమైన కోడ్ అవసరం.

★అందుకే వారికి ఈ గుర్తింపు లభించనుంది.

★ప్రస్తుత అధికారిక లెక్కల ప్రకారం అమెరికాలో 10 లక్షల మంది సిక్కు జనాభా ఉంది. అమెరికాలోని సిక్కులను ఒక ప్రత్యేక జాతిగా గుర్తించాలని.. వారి జనాభాను నిర్ధరించేందుకు ప్రత్యేక కోడ్ ఏర్పాటు చేయాలని గత రెండు దశాబ్దాలుగా సిక్కు మతస్తులు కోరుతున్నారు.

## ఇంకా అందరికీ అందని వైద్యం

★2017-18 సంవత్సరానికి సంబంధించి చేసిన ఆల్ ఇండియా సర్వే ఆధారంగా జాతీయ గణాంక సంస్థ(ఎన్ఎస్ఒ) ఇటీవల ఒక నివేదిక విడుదల చేసింది.

★నివేదికలోని అంశాలు--భారత్‌లో 15 ఏళ్లు పైబడి ఉన్నవారిలో 10.6 శాతం మందే గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.



★ఇది గ్రామాల్లో 5.7 శాతం ఉండగా, మహిళల్లో 8.3 శాతానికి పరిమితమైంది. 2011 సెన్సెస్ ప్రకారం ఇదే వయసు పైబడి ఉన్నవారిలో గ్రాడ్యుయేట్ల శాతం 8.2 శాతంగా ఉంది.

★అప్పటి నుంచి దాదాపు దశాబ్దం గడిచినా గ్రాడ్యుయేట్ల సంఖ్య పెద్దగా పెరగ లేదు. 2017-18 సర్వేలో విద్యకు సంబంధించి పూర్తి సమాచారం లేనందున, గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారి సామాజిక, ఆర్థిక పరిస్థితు ల్లోకి వెళ్లే అవకాశం లేదు.

★ఎన్ఎస్ఒ రిపోర్టు ప్రకారం.. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారిలో సామాజికంగా వెనుకబడిన వర్గాల వారి సంఖ్య అత్యల్పంగా ఉంది.




★దళిత హిందువుల కంటే ముస్లిముల పరిస్థితి ఇంకా దారుణంగా ఉంది. భారత్‌లో సామాజిక, ఆర్థిక అసమా నతలు, లింగవివక్ష శతాబ్దాలుగా కొన సాగుతూనే ఉన్నాయి. ఈ కారణాలతో ఉన్నత విద్యను అందుకుంటున్న వారి శాతం తక్కువగా ఉంది.

★విద్యకు అయ్యే ఖర్చు ---

ఒక ప్రభుత్వ విద్యాసంస్థలో గ్రాడ్యుయేషన్ చదవా లంటే ఒక విద్యార్థికి సగటున రూ.10,501 ఖర్చు అవుతుంది. అదే

అన్ఎయిడెడ్ ప్రయి వేటు సంస్థలో దీనికి రెట్టింపు (రూ.19,972) అవుతుంది.




ప్రభుత్వ కళాశాలలో టెక్నికల్ కోర్సులో గ్రాడ్యుయేషన్ చేసేందుకు ఏడాదికి రూ.36,180 అవుతుండగా, అదే ప్రయివేటు సంస్థలో ఈ ఖర్చు రూ.72,712 ఉంది. 2017-18 పిఎల్ఎఫ్ఎస్ సర్వే ప్రకారం 45 శాతం శాశ్వత ఉద్యోగులు, 60 శాతం స్వయం ఉపాధి గల వారి నెలవారీ ఆదాయం రూ.10 వేల కంటే తక్కువగా ఉంది.

భారత్‌లోని కార్మిక జనాభాలో 67 శాతం మంది ఏడాదికి రూ.లక్ష 20 వేలు మాత్రమే సంపాదించగలుగు తున్నారు.

నివేదికలోని ఇతర అంశాలు --

3 నుంచి 35 సంవత్సరాల వయసు మధ్య గలవారిలో 15 శాతం పురుషులు, 14 శాతం మహిళల పేర్లు ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా విద్యాసంస్థల్లోనే నమోదు కాలేదు.

మత, కులపరంగా ఉన్న కొన్ని కట్టుబాట్ల కారణంగా 5 శాతం మంది మహిళలు పాఠశాల వైపునకే చూడలేదు.

ఆర్థిక సమస్యల కారణంగా 24 శాతం మంది పురుషులు, 18 శాతం మంది మహిళలు విద్య నుంచి మధ్యలోనే డ్రాపౌట్ అయ్యారు.

వివాహాల కారణంగా 13 శాతం మంది మహిళలు విద్య నుంచి పక్కకు తప్పుకున్నారు.

కార్మికశక్తిలో గ్రాడ్యుయేట్ల శాతాన్ని పరిశీలిస్తే.. 2017-18 సంవత్స రానికి సంబంధించి ఉన్న శాశ్వత ఉద్యోగుల్లో 62 శాతం మంది గ్రాడ్యుయేట్లే ఉన్నారు.

ఇతరులకు ఇచ్చే వేతనం కంటే గ్రాడ్యుయేట్లకు ఇచ్చే వేతనం కొంత అధికంగా ఉంటుంది. డిగ్రీ పూర్తి చేసిన వారిలోనూ నిరుద్యోగం అధికంగానే ఉంది.

## ఎన్ఎస్‌జీ వీఐపీ భద్రత విధుల తొలగింపు

★జాతీయ భద్రతా దళం(ఎన్ఎస్‌జీ) కమాండోలకు వీఐపీల భద్రతా విధుల నుంచి పూర్తిగా విముక్తి కలిగించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.



★1984లో ఏర్పాటైన ఎన్ఎస్‌జీ గత రెండు దశాబ్దాలుగా మాత్రమే వీఐపీల భద్రతా విధులు నిర్వర్తిస్తోంది. ప్రారంభంలో ఆ విధులు దాని పరిధిలో లేవు.

★ ప్రస్తుతం జడ్‌ప్లస్ కేటగిరిలోని 13 మంది హై రిస్క్ వీఐపీలకు ఎన్ఎస్‌జీ భద్రత కల్పిస్తోంది.

★ఒక్కొక్కరికి రెండు డజన్ల మంది బ్లాక్ క్యాట్ కమాండోలు చొప్పున అత్యాధునిక ఆయుధాలతో భద్రత కల్పిస్తున్నారు.ఇకపై వీరి భద్రత బాధ్యతను సీఆర్‌పీఎఫ్, సీఐఎస్ఎఫ్ తదితర పారామిలటరీ దళాలకు అప్పగించనున్నారు.

★రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, మాజీ ముఖ్యమంత్రులు నారా చంద్రబాబునాయుడు, మాయావతి, ములాయంసింగ్ యాదవ్, ప్రకాశ్ సింగ్ బాదల్, ఫరూక్ అబ్దుల్లా, ముఖ్యమంత్రులు యోగి(యూపీ), శర్బానంద సోనేవాల్(అసోం), మాజీ ఉప ప్రధాని ఎల్‌కే అడ్వాణీ తదితరులకు ఎన్ఎస్‌జీ భద్రత ఉంది.

★ దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉగ్రవాద దాడులు జరుగుతున్న దృష్ట్యా వాటిని అరికట్టే చర్యల్లో భాగంగా ఎన్ఎస్‌జీకి వీఐపీల భద్రతా విధులు తొలగించాలని 2012 నుంచే చర్చ జరుగుతోంది.

★ఉగ్రవాద నిర్మూలన, హైజాక్ వ్యతిరేక కార్యకలాపాల కోసం ఏర్పాటు చేసిన ఎన్ఎస్‌జీని కేవలం ఆ విధులకే పరిమితం చేయాలని కేంద్ర హోంశాఖ భావిస్తోంది.

★పరిమితంగానూ, ప్రత్యేక సామర్థ్యాలతోనూ ఉన్న ఎన్ఎస్‌జీకి హై రిస్క్ వీఐపీల భద్రత భారంగా మారింది.

★తాజా నిర్ణయంతో సుమారు 450 మంది కమాండోలకు ఆ విధుల నుంచి ఉపసంహరించి,వారందరినీ ఇకపై ఉగ్రవాద, హైజాక్ వ్యతిరేక ఆపరేషన్లకు పరిమితం చేయనున్నారు.

## మహిళలపై నేరాల్లో ఉత్తరప్రదేశ్ మొదటి స్థానం

★జాతీయ నేర గణాంకాల సంస్థ(ఎన్సీఆర్బీ) ఇటీవల విడుదల చేసిన వార్షిక నివేదిక ప్రకారం, ఉత్తరప్రదేశ్‌లో ప్రతి 90 నిమిషాలకు ఒక చిన్నారిపై నేరం, ప్రతి రెండు గంటలకు ఒక లైంగిక దాడి జరుగుతున్నాయి.



★యూపీలో రోజూ 12 లైంగిక దాడి కేసులు నమోదవుతుండగా, 2018లో ఈ తరహా కేసులు ఏకంగా 4,322 నమోదయ్యాయి.

★రాష్ట్రవ్యాప్తంగా రోజూ మహిళలపై 162 నేరాలు జరుగుతుండగా, 2018లో అతివలపై 59,445 నేరాలు జరిగినట్టు కేసులు నమోదయ్యాయి.

★2017తో పోలిస్తే ఇది 7 శాతం ఎక్కువ. 2017లో రాష్ట్రంలో మహిళలపై 56,011 నేరాలు జరిగాయి.

★018లో 144 మంది బాలికలపై లైంగిక దాడులు జరిగాయి. 2017లో ఈ సంఖ్య 139గా నమోదైంది. 2018లో 2,444 మంది మహిళలు వరకట్న వేధింపులకు గురి అయ్యి మరణించారు.

★యూపీలోవృద్ధుల పై జరుగుతున్న దాడులు కూడా క్రమంగా పెరుగుతున్నాయి.

★2018లో ఈ తరహా కేసులు 454 నమోదయ్యాయి. ఆ ఏడాది దాదాపు 131 మంది వృద్ధులు హత్యకు గురయ్యారు.

★మహిళలపై జరుగుతున్న నేరాల్లో టాప్ 19 నగరాల్లో లక్నో (2,736 కేసులు) తొలి స్థానంలో నిలిచింది.

## 2018లో రైతుల కంటే ఎక్కువగా నిరుద్యోగ ఆత్మహత్యలు

★ హోంమంత్రిత్వ శాఖ పరిధిలోని ఎన్ఆర్సీబీ నివేదిక ప్రకారం 2018లో 12,936 మందికి పైగా నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారు.

★ ఈ సంఖ్య అదే ఏడాది రైతుల ఆత్మహత్యల కంటే అధికం.

★ ఇక 2017లోనూ అదే ఏడాది రైతుల ఆత్మహత్యలతో పోలిస్తే నిరుద్యోగుల ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయి.

★ ఎన్ఆర్సీబీ గణాంకాల ప్రకారం,2018లో ప్రతి గంటకూ ఒక నిరుద్యోగి బలవన్మరణానికి పాల్పడుతున్నారు.



★ ఆ ఏడాది జరిగిన 1,34,516 ఆత్మహత్యల్లో 9.6 శాతం నిరుద్యోగులవే.

★ అదే ఏడాది మొత్తం బలవన్మరణాల్లో 10,349 మంది రైతు ఆత్మహత్యలు కాగా ఇవి మొత్తం మరణాల్లో 7.7 శాతంగా నమోదయ్యాయి.

★ ఆత్మహత్యకు పాల్పడిన నిరుద్యోగుల్లో 10,687 మంది పురుషులు కాగా, 2249 మంది స్త్రీలుగా గుర్తించారు.

★ నిరుద్యోగుల ఆత్మహత్యల్లో కేరళ మొదటి స్థానంలో ఉన్నది.




★ ఆ రాష్ట్రంలో 1,585(12.3 శాతం) మంది నిరుద్యోగులు బలవన్మరణానికి పాల్పడ్డారు.

★ ఆ తర్వాతి స్థానాల్లో తమిళనాడు(1,579–12.2 శాతం), మహారాష్ట్ర(1,260–9.7 శాతం), కర్ణాటక(1,094–8.5 శాతం), ఉత్తరప్రదేశ్(902–7శాతం) ఉన్నాయి –2017లో 12,241 మంది నిరుద్యోగులు(9.4 శాతం), 10,655 మంది రైతులు(8.2శాతం) ఆత్మహత్యకు పాల్పడగా, 2016లో 11,173 మంది నిరుద్యోగులు, 11,379 మంది రైతులు బలవన్మరణం బాటపట్టారు.

## శ్యాం ప్రసాద్ ముఖర్జీ పోర్ట్ ట్రస్ట్

★జనవరి 12వ తేదీన జరిగిన కోల్‌కతా పోర్ట్ ట్రస్ట్ 150వ వార్షికోత్సవంలో ప్రధానమంత్రి మోడీ పాల్గొన్నారు.

★ఈ సందర్భంగా కోల్‌కతా పోర్ట్ ట్రస్ట్‌కు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ పేరు మారుస్తూ ప్రకటన చేశారు.

★నేతాజీ ఇండోర్ స్టేడియంలో ఈ కార్యక్రమం జరిగింది.

★కలకత్తా పోర్టును బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ కాలంలో 1870లో నిర్మించారు.

★ప్రధాని ప్రసంగంలోని ముఖ్యాంశాలు ---

1. 'ఒక దేశం, ఒక రాజ్యాంగం' ఆలోచనతో పాటు, దానిని కార్యరూపంలో తీసుకువచ్చేందుకు పాటుపడిన లెజండరీ నాయకుడు ముఖర్జీ



2.'పారిశ్రామిక, ఆధ్యాత్మిక, స్వయం సమృద్ధికి కోల్‌కతా పోర్ట్ ట్రస్ట్ ప్రతీక.

3.న్యూ ఇండియా శక్తిని చాటిచెప్పే సింబల్‌గా పోర్ట్ ట్రస్ట్‌ను తీర్దిదిద్దాలిన బాధ్యత మనపై ఉంది.

4.ఛటర్జీ లోకోమోటివ్ ఫ్యాక్టరీ, హిందుస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫ్యాక్టరీ, దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ వంటి దిగ్గజ సంస్థల ఏర్పాటులో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చురుకైన పాత్ర పోషించారు.

5.ఈ కార్యక్రమంలో భాగంగా కోల్‌కతా పోర్ట్ ట్రస్టులో పనిచేసి రిటైరైన నగీనా భగట్, నరేష్ చంద్ర చక్రవర్తి అనే వయో వృద్ధ పెన్షనర్లను ప్రధాని సన్మానించారు.

6.సత్యాగ్రహం నుంచి స్వచ్ఛాగ్రహం (స్వచ్ఛ భారత్) వరకు ఎన్నో అనుభూతులకు కోల్‌కత పోర్టు వేదిక అయింది.

★కేంద్ర షిప్పింగ్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడుస్తోన్న కోల్‌కతా పోర్ట్ ట్రస్ట్(కేవోపీటీ) 150వ వార్షికోత్సవాల్లో భాగంగా రిటైర్డ్ ఉద్యోగులకు ఫైనల్ సెటిల్మెంట్ గా రూ.501 కోట్ల రూపాయల చెక్కును అందజేశారు.

## రాయ్ పూర్ లో స్వామి వివేకానంద స్మారక నిర్మాణం

★ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో స్వామి వివేకానంద నడయాడిన నేలకు గుర్తుగా జాతీయ స్మారకాన్ని నిర్మించనున్నారు.



★ఈ విషయం 30 ఏళ్ల క్రితమే చర్చల్లోకి వచ్చినా ఇప్పటివరకూ కార్యరూపం దాల్చలేదు. అయితే ఇప్పుడు ప్రభుత్వం వివేకానంద జాతీయ స్మారక నిర్మాణంపై దృష్టి సారించింది.

★రాయపూర్‌లో ఒకప్పుడు స్వామి వివేకానంద నివసించారు. ఇప్పుడు ఆ ప్రాంతం రాయబహద్దూర్ భూతనాథ్ దే చారిటబుల్ ట్రస్ట్ ఆధీనంలో ఉంది.

★ఇటీవల ఢిల్లీలో జరిగిన క్యాబినెట్ మీటింగ్‌లో వివేకానంద జాతీయ స్మారక నిర్మాణ అంశం ప్రస్తావనకు వచ్చింది.

★చారిటబుల్ ట్రస్ట్ కూడా ఇక్కడ స్మారక నిర్మాణం ఏర్పాటుకు సమ్మతి తెలిపింది.

★రాయపూర్‌లో స్వామి వివేకానంద 1877 నుంచి 1879 వరకూ ఉన్నారు.

★ ఇక్కడి మెట్రో పాలిటన్ విద్యాలయలో చదువుకున్నారు. వివేకానందుని తండ్రి విశ్వనాథ దత్త తన పనుల కారణంగా రాయపూర్‌లో ఉన్నారు.

★ఈ సమయంలో వివేకానందుడు, అతని సోదరుడు మహేంద్ర, సోదరి జోగేంద్రబాలా, తల్లి భువనేశ్వరి కలకత్తా నుంచి రాయపూర్ వచ్చారు.

★అప్పట్లో రాయపూర్ వరకూ రైలు సౌకర్యం లేకపోవడంతో జబల్ పూర్ వరకూ రైలులో వచ్చి అక్కడి నుంచి ఎడ్లబండిలో రాయపూర్ చేరుకున్నారు.

## విద్యుత్తు పంపిణీ, నిర్వహణ సూచీ

★దేశంలో విద్యుత్తు పంపిణీ, నిర్వహణలో రాష్ట్రాల సమర్థతపై కేంద్ర ప్రభుత్వం ర్యాంకులు ప్రకటించింది. కేంద్ర విద్యుత్తు శాఖ మంత్రి ఆర్కే సింగ్ జనవరి 10వ తేదీన ఢిల్లీలో ఈ సూచీని విడుదల చేశారు.



★ఇందులో తెలంగాణకు 4వ స్థానం దక్కింది.

★ భవనాలు, పరిశ్రమలు, మునిసిపాలిటీలు, రవాణా, వ్యవసాయం-డిస్కమ్‌లు, క్రాస్‌సెక్టార్ రంగాలు ప్రామాణికంగా.. సరఫరా నిర్వహణలో రాష్ట్రాల పనితీరుపై వివరాలు సేకరించిన కేంద్రం.. ఈ సూచీని రూపొందించింది.

★టోటల్ ప్రైమరీ ఎనర్జీ సప్లై(టీపీఈఎస్) ఆధారంగా రాష్ట్రాలను 4 కేటగిరీలుగా విభజించారు.

★ రెండో కేటగిరీలో తెలంగాణ, ఏపీ, హరియాణా, కేరళ, పంజాబ్, ఢిల్లీ, చత్తీస్గఢ్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ ఉన్నాయి.

★ఈ కేటగిరీలో తెలంగాణ మూడో స్థానంలో నిలిచింది. హరియాణా, కేరళ, కర్ణాటక తొలి మూడు స్థానాలను దక్కించుకోగా, ఆంధ్రప్రదేశ్ ఆరో స్థానంలో నిలిచింది.

★రెండో గ్రూపులో తెలంగాణకు డొమెస్టిక్ సరఫరాలో మూడో స్థానం.. పరిశ్రమల విభాగంలో నాలుగో స్థానం

★మునిసిపాలిటీల్లో విద్యుత్తు సరఫరాలో తెలంగాణ టాప్.. రవాణా రంగంలో మూడో స్థానం, క్రాస్ సెక్టార్‌లో రెండో స్థానంలో, వ్యవసాయ – డిస్కమ్ రంగంలో ఏడో స్థానం

## ప్రవాస భారతీయ దివస్

★ప్రవాస భారతీయ దివస్ సందర్భంగా జనవరి 9 వ తేదీన ఎనిమిది దేశాల రాయబార కార్యాలయాలలో సమావేశమైన ప్రవాస భారతీయులు, అధికారులతో ఢిల్లీ నుంచి భారత విదేశాంగ మంత్రి ఎస్.జయశంకర్ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.




★16 వ ప్రవాస భారతీయ దివస్ ప్రారంభమైంది.

★1915 నుండి ప్రవాస భారతీయ దివాస్ నిర్వహిస్తున్నారు.

★ప్రవాస భారతీయుల దినోత్సవం భారతదేశ అభివృద్ధికి విదేశీ భారతీయ వర్గాల సహకారాన్ని గుర్తించడానికి భారతదేశపు రిపబ్లిక్ ద్వారా జనవరి 9 న ఏటా జరిగే వేడుక రోజు. జనవరి 9, 1915 న దక్షిణాఫ్రికా నుంచి మహాత్మా గాంధీ తిరిగి ముంబై కి తిరిగి వచ్చిన సందర్భంగా ప్రవాస భారతీయుల దినోత్సవము జరుపుకొనబడుతున్నది.

★2003 లో స్థాపించబడి, ఇది భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ మరియు ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సమాఖ్య (FICCI), భారత పరిశ్రమల సమాఖ్య మరియు నార్త్ ఈస్టర్న్ రీజియన్ యొక్క అభివృద్ధి మంత్రిత్వ శాఖ చేత స్పాన్సర్ చేయబడింది. ఒక వేడుక కార్యక్రమం ఒక భారతీయ నగరంలో ప్రతి సంవత్సరం 7–9 జనవరి న జరుగుతుంది.

★ఇండియన్ ప్రవాసల సంబంధించిన సమస్యల నివరణ మరియు ప్రవాసీ భారతీయ సన్మాన పురస్కారలు అందించును

## జనాభా లెక్కలలో 31 ప్రశ్నలు

★జనగణన సమయంలో కుటుంబ పెద్ద మొబైల్ నెంబర్ వివరాలను కూడా సమాచారం కోసం వచ్చిన ఉద్యోగులకు(ఎన్యూమరేటర్లు) ఇవ్వాల్సి ఉంటుంది.

★మొత్తం 31 ప్రశ్నలకు సంబంధించి సమాచారాన్ని సేకరించాల్సిందిగా జనగణన అధికారులను రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ ఆదేశించారు.

★ మొబైల్ నెంబర్‌ను జనగణనకు సంబంధించిన సమాచారం ఇవ్వడానికి మాత్రమే వినియోగించనున్నారు. మరే ఇతర అవసరాలకు వినియోగించరు.




★ ఇతర ప్రశ్నలతో పాటు కుటుంబపెద్ద ఫోన్ నెంబర్, ఇంట్లో ఉన్న టాయిలెట్లు, టీవీ, ఇంటర్నెట్, స్మార్ట్ ఫోన్స్, సొంత వాహనాలు, కంప్యూటర్, ల్యాప్‌టాప్, తాగు నీటి వసతి.. తదితర సమాచారాన్ని ఎన్యూమరేటర్లు సేకరిస్తారు.

★ఏప్రిల్ 1–సెప్టెంబర్ 30 మధ్యలో కుటుంబ సమాచార సేకరణ ప్రక్రియ కొనసాగుతుంది.

★కుటుంబ పెద్ద ఎస్సీ లేదా ఎస్టీ లేదా ఇతర ఏ సామాజిక వర్గానికి చెందుతారనే వివరాలూ సేకరిస్తారు. ఇల్లు సొంతమా?, ఇంట్లోని గదులెన్ని?

ముఖ్యమైన ఆహారం ఏమిటి?, వంటకు వాడే ఇంధనం ఏమిటి? తదితర ప్రశ్నలు కూడా ఉంటాయి.

★ఈ సారి పేపర్‌పై కాకుండా ఈ వివరాలన్నింటినీ మొబైల్ యాప్‌లో నిక్షిప్తం చేస్తారు. జనగణనతో పాటు జాతీయ జనాభా పట్టిక(ఎన్పీఆర్)ను కూడా రూపొందించాలని కేంద్రం నిర్ణయించింది.

## జపాన్ పాస్‌పోర్టుతో 191 దేశాలు చుట్టి వచ్చే అవకాశం

★ జపాన్ పాస్‌పోర్టుకు డిమాండ్ ఉన్నదని హెన్లీ పాస్‌పోర్టు ఇండెక్స్ (హెచ్‌పీఐ) జనవరి 9వ తేదీన వెల్లడించింది.

★ జపాన్ పాస్‌పోర్టు కల్గివున్న పౌరులు వీసాలు లేకుండా 191 దేశాలు చుట్టి వచ్చే అవకాశం ఉంటుంది.

★ హెచ్‌పీఐ తాజాగా విడుదల చేసిన నివేదికలోని వివరాల ప్రకారం...పాస్‌పోర్టులకు డిమాండ్ ఉన్న దేశాల జాబితాలో జపాన్ అగ్రస్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో సింగపూర్, తృతీయ స్థానంలో జర్మనీ, దక్షిణ కొరియా దేశాల పాస్‌పోర్టులు ఉన్నాయి.




★ గత మూడేండ్ల నుంచి జపాన్ తొలిస్థానంలోనే కొనసాగుతూ వస్తుంది.

★ అమెరికా, బ్రిటన్, నార్వే, గ్రీస్, బెల్జియం దేశాల పాస్‌పోర్టులు 8వ స్థానంలో ఉన్నాయి. 10ఏండ్ల కిందట బ్రిటన్ తొలిస్థానంలో నిలిచింది. క్రమక్రమంగా దీని స్థానం 8కు పడిపోయింది.

★అప్పట్లో బ్రిటన్ పాస్‌పోర్టు ఉన్నవారు 166 దేశాలు సందర్శించే అవకాశం ఉండేది. భారతీయ పాస్‌పోర్టు ఉన్నవారు 58 దేశాలకు వెళ్లేందుకు మాత్రమే అవకాశం ఉంటుంది.

★ ఈ ర్యాంకింగ్‌లో భారత్ 84వ స్థానంలో నిలిచింది.

★గతంలో 82వ స్థానంలో ఉన్న భారత్ రెండు స్థానాలకు దిగజారింది.

★ మౌరిటేనియా, తజికిస్తాన్ దేశాలు కూడా 84వ స్థానాల్లో ఉన్నాయి.

★ పాకిస్తాన్ పాస్‌పోర్టు కల్గివున్నవారు 32 దేశాలకు వెళ్లే అవకాశం ఉంటుంది.

★కాగా, పాస్‌పోర్టు ఆధారంగా పౌరులు సందర్శించగల దేశాల సంఖ్యను ప్రామాణికంగా తీసుకొని ర్యాంకింగ్ ఇస్తారు.

## 2017 నుండి 2018 కి 1.3% పెరిగిన నేరాలు

★2018 సంవత్సరంలో దేశవ్యాప్తంగా చోటుచేసుకున్న పలు రకాల నేరాలపై జాతీయ నేర గణాంకాల సంస్థ(ఎన్‌సిఆర్‌బి) తన నివేదికను విడుదల చేసింది.

★నివేదికలోని అంశాలు–

★2018 ఏడాదిలో రోజుకు సగటున 80 హత్యలు, 289 కిడ్నాప్‌లు, 91 అత్యాచారాలు జరిగాయి.

★2018లో మొత్తం 50,74,634 గుర్తింపదగిన(కాగ్నిజబుల్) నేరాలు జరగగా, అందులో 31,32,954 నేరాలు భారతీయ శిక్షాస్మృతి నియమావళి (ఐపిసి)లోని పలు సెక్షన్ల కింద నమోదు అయ్యాయి.

★ 19,41,680కేసులు ప్రత్యేక, స్థానిక చట్టాల కింద నమోదు అయ్యాయి.

★ ఇవి 2017తో(50,07,044) పోల్చుకుంటే అధికంగా ఉన్నాయి.

★ ఇక్కడ 'కాగ్నిజబుల్' క్రైమ్స్ అంటే ఒక పోలీసుస్టేషన్‌కు చెందిన అధికారి మెజిస్ట్రేట్ అనుమతి లేకుండానే విచారణ చేయగల లేదా ఎటువంటి వారెంట్ లేకుండానే అరెస్టులు చేసే అవకాశం ఉన్న కేసులు అని అర్థం.




★2018లో మొత్తం దేశవ్యాప్తంగా 29,017 హత్యలు జరిగాయి. ఇది 2017 సంవత్సరం(28,653)తో పోల్చుకుంటే 1.3 శాతం ఎక్కువ.

★అదేవిధంగా 3,875 కేసుల్లో వ్యక్తిగత కక్షలు వలన హత్యలు జరిగాయి. కిడ్నాప్, అపహరణ కేసు నమోదులో 2017తో పోల్చుకుంటే 10.3 శాతం పెరుగుదల కనిపించింది.

★ 2018లో మొత్తం 1,05,734 ఈ విధమైన ఎఫ్ఐఆర్‌లో నమోదు కాగా, 2017లో ఆ సంఖ్య 95,893గా ఉంది. కాగా, ఇది 2016లో అయితే 88,008 ఉంది.



WOMEN & CHILDREN: MORE VULNERABLE THAN BEFORE

OVERALL TRENDS

| | 2017 | 2018 |
|---|---|---|
| Crime against women | 3,59,849 | 3,78,277 |
| Crime rate against women | 57.9 | 58.8 |
| Crime against children | 1,29,032 | 1,41,764 |
| Crime rate against children | 28.9 | 31.8 |
| Crime rate (all offences) | 388.6 | 383.5 |

RAPE WITH MURDER

| | 2017 | 2018 |
|---|---|---|
| All India | 223 | 291 |
| 1 | 64 (UP) | 66 (Assam) |
| 2 | 27 (Assam) | 46 (MP) |
| 3 | 26 (M'rashtra) | 41 (UP) |

★ కిడ్నాప్ అయిన వారిలో 80,871 మంది మహిళలు ఉన్నారు, మొత్తంలో 63,356 మంది చిన్నారులు ఉన్నారు.

★ ఇక 2018లో మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి 3,78,277 కేసులు నమోదయ్యాయి. ఇది 2017లో 3,59,849, 2016లో 3,38,954గా ఉంది.

★వీటిల్లో ఐపిసి సెక్షన్ 376 ప్రకారం నమోదైన అత్యాచార కేసులు 33,356 ఉన్నాయి.

★మొత్తంగా చూసుకుంటే 2017తో పోల్చుకుంటే 2018లో నేరాల సంఖ్య 1.3 శాతం పెరిగాయి.

**అభివృద్ధి చెందుతున్న పట్టణాల జాబితా –ఈఐయూ**

★ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణ ప్రాంతాలకు సంబంధించి ఎకనామిస్టు ఇంటెలిజెన్స్ యూనిట్ (ఈఐయూ) ఒక జాబితా విడుదల చేసింది.




★ఆ జాబితాలో టాప్ 10లో భారత్‌కు చెందిన మూడు ప్రాంతాలు ఉన్నాయి.

★ఆ మూడు కూడా కేరళకు చెందిన మలప్పురం, కోజికోడ్, కొల్లాం పట్టణాలు ఉన్నాయి.

★ అభివృద్ధి చెందుతున్న పట్టణాల జాబితాలో మలప్పురం అగ్రస్థానంలో ఉంది.

★ఈ జాబితా ప్రకారం,2015 సంవత్సరంతో పోల్చుకుంటే ఈ ఏడాది నాటికి మలప్పురంలో 44.1 శాతం మేర అభివృద్ధిలో పురోగతి ఉంది.

★34.5 శాతం మేర అభివృద్ధితో కోజికోడ్ నాలుగో స్థానంలో




నిలవగా, 31.1 శాతంతో కొల్లాం 10వ స్థానంలో ఉంది.

★కేరళలోని మరో పట్టణం త్రిస్సూర్ 13వ స్థానంలో ఉండగా, గుజరాత్‌కు చెందిన సూరత్ 26వ స్థానంలో, తమిళనాడులోని తిరుప్పూర్ 30వ స్థానంలో నిలిచాయి.

★టాప్ 10 జాబితాలో చైనాకు చెందిన మూడు పట్టణాలు, నైజీరియా, ఒమన్, యుఎఇ, వియత్నాంలకు చెందిన ఒక్కో పట్టణం చొప్పున ఉంది.

★మరో కేరళ నగరం త్రిస్సూర్ 13వ ర్యాంకు సాధించింది.

**జమ్మూ–కశ్మీర్‌లో అమెరికా బృందం**

★అధికరణం 370 రద్దు తర్వాత జమ్మూ–కశ్మీర్‌లో స్థితిగతులను, భద్రతా పరమైన అంశాలను పరిశీలించేందుకు అమెరికా రాయబారి కెన్నెత్ జస్టర్ సహా 16 మంది విదేశీ రాయబారుల బృందం జనవరి 9వ తేదీన జమ్మూ–కశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలో పర్యటించారు.

★పర్యటనలో భాగంగా రాయబారులు కశ్మీర్ లోయలో పౌర సమాజం ప్రతినిధులతో మాట్లాడారు .



★శాంతిభద్రతల పరిస్థితికి సంబంధించి వివిధ సంస్థల నుంచి వివరాలు తెలుసుకున్నారు.

★ ఐరోపా సమాఖ్యలోని సభ్య దేశాలు కూడా జమ్మూ–కశ్మీర్‌లో పర్యటించనున్నాయి.

★వారిని కశ్మీర్ లోయకు తీసుకెళ్లి, ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ ఎలా ప్రేరేపిస్తుంది అనే అంశాన్ని ఆ బృందానికి తెలియజేశారు.

★జమ్మూకశ్మీర్ కు చెందిన రాజకీయ నాయకులు గులాం హసన్ మీర్, అల్తాఫ్ బుఖారీ, షోయబ్ ఇక్బాల్ లోన్, హిలాల్ అహ్మద్ షా, నూర్ మొహద్ షేక్, అబ్దుల్ మజీద్ పాడర్, అబ్దుల్ రహీమ్ రాథర్ మరియు రఫీ అహ్మద్ మీర్ వంటి వాళ్లను 15 మంది విదేశీ ప్రతినిధులు కలిశారు.

★ గత ఏడాది కశ్మీర్‌లో ఆర్టికల్ 370ని ఎత్తివేసిన తర్వాత కొంత ఉద్రిక్తత నెలకొన్నది. అయితే ప్రస్తుతం అక్కడ ప్రశాంత వాతావరణం నెలకొన్నదని ప్రభుత్వం తెలిపింది.

**మోదీ జీవితం గురించి 'కర్మయోధ గ్రంథ్'**

★ ప్రధాని నరేంద్ర మోదీ వ్యక్తిగత, రాజకీయ జీవిత సమాహారంగా రూపొందిన 'కర్మయోధ గ్రంథ్'ను జనవరి 7వ తేదీన అమిత్ షా ఆవిష్కరించారు.



★అమిత్ షా పేర్కొన్న అంశాలు ––ఆదర్శనీయ జీవనంతోపాటు ప్రజల కోసం పరితపిస్తూ రాజనీతిజ్ఞుడిగా, వ్యవహార దక్షుడిగా నిలబడే వ్యక్తే కర్మయోధుడు

★ ఓ సిద్ధాంతానికి తన జీవితాన్ని అంకితం చేయడంతోపాటు ఆదర్శాల కోసం రాజకీయాల్లోకి ప్రవేశించడం, అంతిమంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను పరిరక్షించడానికి మోదీ అంకితమయ్యారు.

★ నిస్వార్థంగా ఏళ్లతరబడి అవిశ్రాంతంగా దక్షత, సమర్థతతో చేసిన కృషి ఫలితంగానే నరేంద్ర మోదీ ఇపుడు అంతర్జాతీయ నాయకుడు అయ్యాడు.

★ ఓ జాతికి నిస్వార్థంగా సేవ చేయడమంటే ఏమిటో మోదీ జీవితాన్ని లోతుగా పరిశీలిస్తే అర్థం అవుతోంది.

★తీవ్ర పేదరికం, సామాజిక నిర్లక్ష్యం మధ్య బాల్యాన్ని గడిపిన మోదీ తన సొంత కృషి, పట్టుదలతో ప్రజల సంక్షేమానికి జీవితాన్ని అంకితం చేసే మహా నాయకుడు.

★ 2014లో కేంద్రంలో మోదీ అధికారంలో చేపట్టే సమయానికి 12 లక్షల కోట్ల రూపాయలు అప్పులే ఉన్నాయి. అలాంటి స్థితిలో పాలనా పగ్గాలు చేపట్టి, అవినీతిరహితమైన రీతిలో ప్రభుత్వాన్ని ఆదర్శనీయంగా నడుపుతూ వచ్చారు.

★ ప్రధాని నరేంద్ర మోదీ వ్యక్తిగత, రాజకీయ జీవితాలను సమగ్ర దృష్టిలో పరిశీలించి రాసిన 'కర్మయోధ గ్రంథ్'ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాశారు.

### అస్సాం రెన్యూవల్ ప్రాజెక్టును పూర్తి చేసిన ఎంఇఐఎల్

★ఎంఇఐఎల్ మరో కీలక ప్రాజెక్ట్‌ను సకాలంలో పూర్తి చేసింది. చమురు రంగంలో వచ్చే మూడు దశాబ్దాల కాలానికి తగిన సామర్థ్యంతో కూడిన నిర్వహణ వ్యవస్థను రూపొందించేందుకు ఉద్దేశించిన కార్యక్రమం అసోం రెన్యూవల్ ప్రాజెక్టు.



★ఈ ప్రాజెక్టు ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్‌కు అత్యంత ప్రతిష్టాత్మకమైనది.

★ఈపీసీ విధానంలో ప్రాజెక్టు కాంట్రాక్టు దక్కించుకున్న మేఘా ఇంజినీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి అధునాతన పద్ధతిలో ఈ ప్రాజెక్టును పునర్ నిర్మించింది. ★భారత్‌లో ముడి చమురు, ఉత్పత్తి రవాణా వ్యవస్థల్లో ఓఎన్‌జీసీకి ఈ చెందిన ఆన్‌షోర్ వ్యవస్థ అతి భారీది.

★మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన వ్యవస్థ ప్రస్తుత అవసరాలకు సరిపోకపోవడం, మరో వైపు వచ్చే 30 ఏళ్ల అవసరాలు దృష్టిలో పెట్టుకొని అసోం ప్రాజెక్టు పునర్ నిర్మాణాన్ని ఓఎన్‌జీసీ చేపట్టింది.

★రూ.2400 కోట్ల అంచనా వ్యయంతో కూడిన ఈ ప్రతిష్టాత్మకమైన కాంట్రాక్టును ఈపీసీ పద్ధతిలో ఎంఇఐఎల్ దక్కించుకుంది.

★ప్రాజెక్టులో భాగంగా అసోంలోని నిర్మించిన లఖ్వా గ్రూప్ గ్యాదరింగ్ స్టేషన్ (జీజీఎస్) ఇప్పటికే జాతికి అంకితమివ్వడం జరిగింది.

★ తాజాగా ప్రాజెక్టు పనులన్నీ పూర్తికావడంతో డిసెంబర్ 26, 2019న ప్రయోగాత్మక పరిశీలన నిర్వహించడం ద్వారా దీన్ని వాణిజ్యపరంగా వినియోగంలోకి తీసుకువచ్చారు.

★అసోం రెన్యూవల్ ప్రాజెక్టు ఆధునీకరణ ద్వారా ఓఎన్‌జీసీ ముడి చమురు, ఇంధన ప్రాసెసింగ్ సామర్థ్యం భారీగా పెరుగుతుంది.

★రెన్యూవల్‌కు ముందు ఈ ప్రాజెక్టు ఉత్పత్తి సామర్థ్యం ఏటా 1.4 ఎంటీపీఏ (మిలియన్ టన్స్ ఫర్ ఇయర్) అంటే 1.03 కోట్ల బ్యారెల్స్ (ఒక బ్యారెల్ అంటే ఇంచుమించు 159 లీటర్లు).

★పునర్‌నిర్మాణం తర్వాత ఈ సామర్థ్యం 1.83 కోట్ల బ్యారెల్స్‌కు పెరుగుతుంది. అంటే దాదాపు రెట్టింపు. ఆధునీకరణలో భాగంగా అత్యంత నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా గతంలో ఉన్న 800 కిలోమీటర్ల పైప్‌లైన్‌ను 560 కిలోమీటర్లకు ఎంఇఐఎల్ తగ్గించింది.

★గతంలోని విధానంలో 21 నిర్మాణాలు ఉండగా ప్రస్తుతం అవి 9కి తగ్గాయి. వాటిని కూడా ఆధునిక ఇంటిగ్రేటెడ్ కేంద్రాలుగా మార్చి వ్యవస్థలోని సంక్లిష్టతలను తగ్గించి సరళతరం చేసింది ఎంఇఐఎల్.

★ఒప్పందంలో భాగంగా రెన్యూవల్ ప్రాజెక్టులో కీలకమైన 5 గ్యాస్ సేకరణ కేంద్రాలను ఎంఇఐఎల్ నిర్మించింది. ★ఈ ఆధునిక వ్యవస్థ నిర్వహణకు తగినట్టుగా 2 నీటి శుద్ధికేంద్రాలు, 2 వాటర్ ఇంజెక్షన్ ప్లాంట్లు నిర్మించింది. సేకరించిన గ్యాసును కంప్రెస్ చేసే నిల్వ చేసేందుకు రెండు ప్లాంట్లు కూడా ఇందులో ఉన్నాయి.

★ఈ నవీకరణ ప్రాజెక్టులో భాగంగా ముడి చమురు నుంచి ఉత్పత్తయ్యే అన్నింటిని నిల్వ చేయడం, ప్రాసెస్ చేయడం, రవాణా వ్యవస్థ ఇప్పుడు అందుబాటులోకి వచ్చింది.

★ఈ వ్యవస్థలో అత్యంత కీలకమైన గ్యాస్ కండిషనింగ్ కోసం గ్యాస్ డీహైడ్రేషన్ యూనిట్ నిర్మాణం కూడా జరిగింది.

★ఎకో ఫ్రెండ్లీగా వ్యవస్థను తీర్చిదిద్దేందుకు ఇక్కడ ఉత్పత్తయ్యే వ్యర్థాలన్నింటినీ నిర్మూలించేందుకు ప్రత్యేక వ్యవస్థ కూడా అందుబాటులో ఉంది.

## దేశ నిరుద్యోగత 7.7%

★భారత్‌లో నిరుద్యోగత రేట్ దారుణంగా పడిపోయింది.

★గత నెల డిసెంబర్‌కు ఇది 7.7 శాతానికి పడిపోయింది. అదే నవంబర్ నెలకు నిరుద్యోగత రేటు 7.48శాతంగా ఉంది.

★ఈ విషయాన్ని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ వెల్లడించింది.




★గత మూడేళ్లతో పోలిస్తే నవంబర్ నెలలో నిరుద్యోగత రేటు 1శాతం పడిపోయి 7.48 శాతంకు చేరింది.

★నిరుద్యోగ రేటు పడిపోవడానికి ప్రధాన కారణం ఆటో ఇండస్ట్రీ.

★ప్రస్తుత పరిస్థితులు ఇలానే కొనసాగితే రానున్ననాలుగేళ్లలో వేల సంఖ్యలో ఉద్యోగస్తులను తొలగించాల్సి ఉంటుందని ప్రపంచపు అతిపెద్ద ఆటో పార్ట్స్ సప్లయర్ బోష్ లిమిటెడ్ ప్రకటించింది.




★ బోష్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సౌమిత్ర భట్టాచార్య ప్రకారం– 3,700 మంది ఉద్యోగస్తులను తొలగించాల్సి ఉంటుంది.

★మరోవైపు పట్టణప్రాంతాల్లో నిరుద్యోగ రేటు కూడా దారుణంగా పడిపోయింది.

★ గతేడాది జనవరి నుంచి మార్చి వరకు పరిశీలిస్తే దేశంలో నిరుద్యోగత రేటు 9.3శాతానికి పడిపోయింది.

★నాలుగు త్రైమాసికాలకు గాను ఇంత దారుణంగా పడిపోవడం అదే తొలిసారి.

★కేంద్రంలోని గణాంకాల శాఖ వద్ద నమోదైన సంఖ్య వేరుగా ఉంది. 15 ఏళ్ల నుంచి 29 ఏళ్ల వయసున్న నిరుద్యోగులు మూడింట ఒకవంతు ఉన్నట్లు నివేదిక వెల్లడించింది.

★ఫిబ్రవరిలో విడుదలైన అనధికారిక గణాంకాల ప్రకారం జూలై 2017 నుంచి జూన్ 2018 వరకు దేశంలో గత 45 ఏళ్లలో ఎప్పుడూ లేనంత నిరుద్యోగత ప్రస్తుతం నెలకొని ఉంది.

## ఆంధ్రప్రదేశ్ రాజధాని పై బోస్టన్ కమిటీ నివేదిక

★రాజధాని నిర్మాణం కోసం వనరులు మౌలిక వసతుల పై అధ్యయనం చేయడం కోసం జిఎన్ రావు కమిటీని గతంలో నియమించారు.



★జిఎన్ రావు కమిటీ ఇచ్చిన నివేదిక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన 3 రాజధానిల ప్రకటనను సమర్థిస్తూ ఉంది.

★ రాష్ట్రంలో రాజధాని ఎక్కడ ఏర్పాటు చేయాలనే దానిపై సాంకేతికంగా విశ్లేషణ చేసేందుకు బోస్టన్ కన్సల్టెన్సీ గ్రూప్ ను ప్రభుత్వం నియమించింది.

★రాజధానిలోని అన్ని జిల్లాలలో అధ్యయనం చేసిన బోస్టన్ కన్సల్టెన్సీ గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందించింది.

★బోస్టన్ కమిటీ నివేదికలోని అంశాలు––

1.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను బట్టి అమరావతి అభివృద్ధి సంక్లిష్టమైనది బోస్టన్ కమిటీ వెల్లడించింది. అమరావతిలో కొత్తగా టేక్ అప్ చేసి సిటీలకు నాలుగు నుంచి 4.5 బిలియన్ డాలర్లు ఖర్చవుతుందని ఈ నివేదికలో తెలిపింది.

2.32 గ్రీన్ఫీల్డ్ సిటీ లను పరిగణనలోకి తీసుకొని అధ్యయనం చేసినట్టు బోస్టన్ కమిటీ నివేదికలో వెల్లడించింది.

3.అమరావతి భూముల అమ్మకం ద్వారా వచ్చే నిధులు సరిపోవు,అమరావతి నిర్మాణానికి రుణం తెస్తే ప్రతి సంవత్సరం 10వేల కోట్ల రూపాయల వడ్డీ కట్టాలి.

4. అమరావతికి గతంలో వరదలు వచ్చిన నేపథ్యంలో అక్కడ నిర్మాణాలు ప్రమాదకరం.

5.విశాఖలో మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉన్నాయి.15 లక్షల మంది జనాభా అక్కడ ఉన్నారు.విజయవాడలాంటి చోట్ల మౌలిక సదుపాయాలు తక్కువగా ఉన్నాయి.బీసీజీ విశాఖ, విజయవాడ, కర్నూలును ప్రధానంగా భావించి దృష్టి సారించాలి. విశాఖలో సీఎం క్యాంప్ ఆఫీస్ సహా ఏడు కీలక విభాగాలు ఉండవచ్చు.

6.అత్యవసర సమావేశాల కోసం అసెంబ్లీ, హైకోర్టు బెంచ్ విశాఖలో ఉండవచ్చు. అప్పిలేట్ అథారిటీలు, హైకోర్టు కర్నూలులో ఉండాలి.

7.ఎడ్యుకేషన్ విషయంలో విజయవాడకు, టూరిజం విషయంలో విశాఖకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. 40 సంవత్సరాలలో ఒక నగరంపై లక్ష కోట్ల రూపాయలు పెడితే అభివృద్ధి చెందే అవకాశం ఉందని కానీ ప్రస్తుతం లక్ష కోట్ల రూపాయలు పెట్టే పరిస్థితిలో ఏపీ లేదు.

8.13 జిల్లాలను ఆరు ప్రాంతాలుగా విభజించి ఆరు ప్రాంతాలలో వనరులను, అభివృద్ధికి ఆటంకాలను, సమస్యలకు పరిష్కారాలను కమిటీ పరిశీలించింది.

9.వాటర్ గ్రిడ్, రోడ్ గ్రిడ్, బ్యాక్ వాటర్ టూరిజంతో పాటు పోలవరం, ప్లాస్టిక్ మరియు గ్యాస్ రంగాల్లో పరిశ్రమలు గోదావరి డెల్టాలో అభివృద్ధి చేయవచ్చు. మైపాడు, మచిలీపట్నం బీచ్ లను అభివృద్ధి చేయాలి.

10. టమాటా పంటకు కోల్డ్ స్టోరేజీలు చిత్తూరు జిల్లాలో ఏర్పాటు చేయాలని ఎలక్ట్రానిక్ పరిశ్రమలు తిరుపతిలో ప్రోత్సహించాలి.

11.ఆటోమొబైల్ లాజిస్టిక్ హబ్ కు కర్నూలు – అనంతపురం ప్రాంతంలో ఉండవచ్చు. రాష్ట్రానికి ప్రకృతి సంపద ఉన్నప్పటికీ సరిగా వినియోగించుకోవటం లేదు. 8 జిల్లాల్లో పారిశ్రామిక వృద్ధి చాలా తక్కువగా ఉంది.

## రష్యాలో తేలియాడే అను విద్యుత్ కేంద్రం

★రష్యా ఓ సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టింది. అకడెమిక్ లోమోనోసవ్ అణువిద్యుత్ కేంద్రంను ప్రారంభించింది.

★ఈ అణువిద్యుత్ కేంద్రంను ఆర్కిటిక్ మహాసముద్రంపై నిర్మించింది. అంటే ఇది నీటిపై తేలియాడే అణువిద్యుత్ కేంద్రం.



★2019 డిసెంబర్ ఆఖరు వారంలో అణువిద్యుత్ కేంద్రం నుంచి ఉత్పత్తి అయిన విద్యుత్ ద్వారా క్రిస్మస్ చెట్టును ముందుగా వెలిగించడం జరిగింది.

★తేలియాడే ఈ అణువిద్యుత్ కేంద్రం నుంచి ఆర్కిటిక్ సిటీ అయిన పెవెక్‌కు విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుంది.

★పెవెక్ నగరంలో జనాభా 5వేల మంది.

★పెవెక్ నగరంలో ఉష్ణోగ్రతలు మైనస్ 11 ఫారెన్‌హీట్‌తో ఉంటాయి.

★ బొగ్గు ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌కు చెక్ పెట్టాలన్న ఆలోచనతోనే అకడెమిక్ లోమోనోసవ్ విద్యుత్ కేంద్రం ప్రారంభించడం జరిగింది. బొగ్గుతో అయితే కాలుష్యం కూడా పెరుగుతుందని రష్యా ప్రభుత్వం భావించి ఈ న్యూక్లియర్ ప్లాంట్‌ను తీసుకొచ్చింది.

★ కొన్నేళ్ల కిందట ఏర్పాటైన బిలిబినో అణువిద్యుత్ కేంద్రంకు కొత్తగా వచ్చిన అకడెమిక్ లోమోనోసవ్ విద్యుత్ కేంద్రం రీప్లేస్ చేయనుంది.

★బిలిబినో ప్లాంట్ లైసెన్స్‌ను మరో ఐదేళ్ల పాటు పొడిగించడం జరిగింది.

★బిలిబినో అణువిద్యుత్ కేంద్రాన్ని 1974లో నిర్మించడం జరిగింది. దీని సామర్థ్యం 48 మెగావాట్లు.

★ఇక కొత్త అణువిద్యుత్ కేంద్రం రావడంతో బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రంతో పాటు బిలిబినో అణువిద్యుత్ కేంద్రంను కూడా మూసివేయాలని రష్యా ప్రభుత్వం భావిస్తోంది.

## అయోధ్య తీర్పు పై ప్రత్యేక విభాగం

★అయోధ్య భూవివాదం, దానిపై సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు సంబంధిత అంశాలన్నింటినీ చూడడానికి అదనపు కార్యదర్శి జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలో ముగ్గురితో ఒక ప్రత్యేక విభాగాన్ని కేంద్ర హోంశాఖ ఏర్పాటు చేసింది.

★వివాదాస్పద భూమి రాముడికే చెందుతుందని, అయోధ్యలోనే ఐదెకరాల స్థలాన్ని మసీదు కోసం యూపీ సున్నీ వక్ఫ్‌బోర్డుకు కేటాయించాలని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు ఇచ్చింది.




★ అయోధ్యపై సుప్రీంకోర్టు తీర్పులు, ఇతర విషయాలను ఈ విభాగం పరిశీలిస్తుంది. ★ఈ విభాగాధిపతి జ్ఞానేశ్‌కుమార్ ప్రస్తుతం కేంద్రం హోంశాఖ తరపున జమ్మూకశ్మీర్, లద్దాఖ్ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నారు.

## ఐఆర్పీఎఫ్ఎస్ గా ఆర్పీఎఫ్

★రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్) పేరు ఇండియన్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సర్వీస్ (ఐఆర్పీఎఫ్ఎస్)గా మారింది. ★ఆర్పీఎఫ్‌కు రైల్వేశాఖ గ్రూప్ 'ఏ' హోదా కల్పించడంతోపాటు



పేరు మారుస్తూ ఉత్తర్వులిచ్చింది. ★న్యాయస్థానాల ఆదేశాల మేరకు మంత్రివర్గ నిర్ణయంతో ఆర్పీఎఫ్‌కు ఆర్గనైజ్డ్ గ్రూప్ ఏ స్టేటస్ (ఓజీఏఎస్) కల్పించారు.

★ ఇకపై ఆర్పీఎఫ్.. ఇండియన్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సర్వీస్‌గా మారనుంది.

★ ఆర్పీఎఫ్‌కు ఓజీఏఎస్ హోదా కల్పించేందుకు గత ఏడాది జూలైలోనే కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ★ప్రభుత్వ అధికారులు అనుభవిస్తున్న ప్రయోజనాలను ఆర్పీఎఫ్ సిబ్బందికి సైతం కల్పించింది.

★నాన్ ఫంక్షనల్ అప్‌గ్రేడేషన్ (ఎన్ఎఫ్‌యూ) మంజూరులోనూ ఐఆర్పీఎఫ్ఎస్ సిబ్బందికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నది.

★ 2008 నుంచి అమలవుతున్న ఎన్ఎఫ్‌యూ పథకం ప్రకారం.. ఐఏఎస్, ఓజీఏఎస్ అధికారులు పదోన్నతులు పొందకపోయినా వారి బ్యాచ్‌వారితో సమానంగా పేస్కేల్ ప్రయోజనాలు కలుగుతాయి.

## చైనా జనాభా దాటనున్న భారత్

★2020 జనవరి 1 న భారతదేశంలో మొత్తం 67,385 పిల్లలు జన్మించగా, ప్రపంచవ్యాప్తంగా 3,92,078 పిల్లలు పుట్టినట్లు యూనిసెఫ్ ఓ నివేదికలో వెల్లడించింది.




★ఈ నివేదికను పరిశీలిస్తే త్వరలోనే భారత్‌దేశ జనాభా చైనాను దాటుతుందని యూనిసెఫ్ అంచనా వేసింది. ★భారత్‌తో పాటు మరో ఏడు దేశాల్లో జన్మించిన శిశువులు.. ప్రపంచవ్యాప్తంగా పుట్టిన పిల్లల సంఖ్యకు సగంగా నమోదు అయింది.

★చైనా(46,299), నైజీరియా(26,039), పాకిస్తాన్(6,787), ఇండోనేషియా(13,020), అమెరికా(10,452), రిపబ్లిక్ ఆఫ్ కాంగో (10, 247), ఇథియోపియా(8, 493) దేశాల్లో పిల్లలు జన్మించారు.

★అయితే ఈ ఏడాది మొదటి రోజు జన్మించిన పిల్లల సంఖ్యను గమనిస్తే చైనా కన్నా భారత్‌లోనే ఎక్కుగా నమోదైంది.

★2019 జూన్‌లో ఐక్యరాజ్యసమితి ప్రపంచ జనాభా నివేదికను వెల్లడించిన సందర్భంలో ఇండియా జనాభా వచ్చే దశాబ్దకాలంలో చైనాను అధిగమిస్తుందని చెప్పింది.

★ఏటా జనవరి 1న జన్మించిన శిశువుల గణనను యూనిసెఫ్ నిర్వహిస్తుంది.

★2018లో 2.5 మిలియన్ శిశువులు జన్మించి మొదటి మాసంలోనే మరణించారని ఆ సంస్థ తెలిపింది. ★అయితే ఈ పిల్లలంతా ప్రసవ సమయంలో వచ్చే సమస్యలు, అంటు వ్యాధులతో మృతి చెందారని వెల్లడించింది.

★యూనిసెఫ్ ప్రకారం,గత మూడు దశాబ్దాలగా ప్రపంచవ్యాప్తంగా ఐదు సంవత్సరాలలోపు మృతిచెందిన పిల్లల సంఖ్య సగానికి తగ్గింది.

★ ప్రతి జనవరిలో యూనిసెఫ్ న్యూ ఇయర్ రోజున పుట్టిన శిశువులను లెక్కిస్తుంది. ఇది అరుదైన సంధర్భం కాబట్టి వారిని లెక్కిస్తుంది. వారి ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షిస్తుంది.

## అంధుల కొరకు మొబైల్ యాప్

★రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా–RBI అంధుల కోసం ప్రత్యేకంగా ఓ యాప్ రిలీజ్ చేసింది. ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఈ యాప్‌ను అధికారికంగా రిలీజ్ చేశారు.

★కరెన్సీ నోట్లను గుర్తించడంలో అంధులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారంగా 'MANI' పేరుతో ఈ యాప్‌ను తయారు చేసింది ఆర్‌బీఐ.




★'MANI' అంటే 'మొబైల్ ఎయిడెడ్ నోట్ ఐడెంటిఫయర్'. అంటే. మొబైల్ సాయంతో నోట్లను గుర్తించే యాప్ అని అర్థం.

★ఈ యాప్‌ను ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేస్తే చాలు.ఇంటర్నెట్ లేకపోయినా పనిచేస్తుంది.

★అంధులు నోట్ల విలువను అంటే అది ఎన్ని రూపాయల నోట్ అన్న విషయం గుర్తించడానికి ఉపయోగపడుతుంది.

★కరెన్సీ నోట్‌ను మొబైల్‌లోని కెమెరా సాయంతో స్కాన్ చేస్తే చాలు. ఎన్ని రూపాయల నోట్ అన్న విషయం తెలుస్తుంది. హిందీ, ఇంగ్లీష్‌లో ఆడియో ఔట్‌పుట్ ఉంటుంది.

★2016 నవంబర్‌లో నోట్ల రద్దు తర్వాత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 'మహాత్మా గాంధీ సిరీస్'లో రూ.10, రూ.20, రూ.50, రూ.100, రూ.200, రూ.500, రూ.2,000 విలువైన నోట్లను రిలీజ్ చేసింది.

★ ఈ కొత్త నోట్లను గుర్తించడంలో అంధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

★వారి ఇబ్బందుల్ని దృష్టిలో పెట్టుకొని ఈ యాప్ తయారు చేసింది ఆర్‌బీఐ. అయితే ఈ యాప్ ద్వారా ఆ నోటు ఒరిజినలో, డూప్లికేటో గుర్తించడం సాధ్యం కాదని ఆర్‌బీఐ తెలిపింది.

## నెల్లూరులో గ్రీన్‌ల్యామ్ ఇండస్ట్రీస్ కంపెనీ

★ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు సమీపంలో ఉన్న నాయుడుపేటలో గ్రీన్‌ల్యామ్ ఇండస్ట్రీస్ అనుబంధ కంపెనీ గ్రీన్‌ల్యామ్ సౌత్ (జిఎస్ఎల్) ల్యామినేట్ షీట్లు, అనుబంధ ఉత్పత్తుల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది.

★యూనిట్ వ్యయం –– రూ.175 కోట్లతో యూనిట్ ను ఏర్పాటు చేయనున్నారు.



★ఎన్నిఎకరాలలో ––ఈ యూనిట్‌కు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కార్పొరేషన్ (ఏపీఐఐసీ) దాదాపు 65 ఎకరాల స్థలాన్ని కేటాయించింది.

★యూనిట్ సామర్థ్యం ––ఏడాదికి 15 లక్షల ల్యామినేట్ షీట్లు/బోర్డుల తయారీ సామర్థ్యంతో ఈ యూనిట్‌ను ఏర్పాటు చేస్తారు.

★దాదాపు రెండేళ్లలో పూర్తి సామర్థ్యంతో యూనిట్ పని చేస్తుంది.

★దేశ, విదేశీ మార్కెట్లలో పెరుగుతున్న గిరాకీకి అనుగుణంగా ఉత్పత్తిని పెంచే ఉద్దేశంతో కొత్త యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నారు. కొత్త యూనిట్ ఏర్పాటుకు అవసరమైన నిధులను రుణం, మాతృ సంస్థ ద్వారా సమకూర్చుకుంటుంది.

★ప్రస్తుతం గ్రీన్‌ల్యామ్‌కు ఏడాదికి 1.56 కోట్ల ల్యామినేట్ షీట్లు/బోర్డులను తయారు చేసే సామర్థ్యం ఉంది.

★ 2019, డిసెంబరుతో ముగిసిన తొమ్మిది నెలల్లో 96 శాతం ఉత్పత్తి సామర్థ్యాన్ని వినియోగించుకుంది.

## ప్రపంచంలో అత్యంత రద్దీ నగరం –బెంగళూరు

★ప్రపంచంలో ఎక్కువ ఏ నగరంలో రద్దీ ఉందనే అంశంపై 'టామ్ టామ్' అనే వాహనాల నావిగేషన్ సంస్థ సర్వే చేసి,వార్షిక రద్దీ సూచికను విడుదల చేసింది.

| RANK | CITY | COUNTRY | CONGESTION LEVEL |
|---|---|---|---|
| 1 | Bengaluru | India | 71% |
| 2 | Manila | Philippines | 71% |
| 3 | Bogota | Colombia | 68% |
| 4 | Mumbai | India | 65% |
| 5 | Pune | India | 59% |
| 6 | Moscow | Russia | 59% |
| 7 | Lima | Peru | 57% |
| 8 | New Delhi | India | 56% |
| 9 | Istanbul | Turkey | 55% |
| 10 | Jakarta | Indonesia | 53% |

★ప్రపంచంలోనే అత్యంత ట్రాఫిక్ కలిగిన నగరంగా బెంగళూరు నిలిచింది.

★ఆరు ఖండాలు, 57 దేశాల్లోని 416 నగరాల్లో 'టామ్ టామ్' వివరాలు సేకరించింది.

★ఆన్యువల్ ట్రాఫిక్ ఇండెక్స్‌ను కంపెనీ ప్రకటించడం ఇది తొమ్మిదోసారి.

★నివేదికలోని అంశాలు ---

1.రియల్ టైమ్, హిస్టరికల్ డేటా ఆధారంగా పట్టణ ప్రాంతాలకు ర్యాంకులు కేటాయించింది.

2.బెంగళూరు –బెంగళూరుకు 'టామ్ టామ్' 71 శాతం రద్దీ ఉందని రిపోర్ట్ చేసింది.

3.బెంగళూరు తర్వాత ఫిలిప్పీన్స్‌కు చెందిన మనీలాలో కూడా 71 శాతం, కొలంబియాకు చెందిన బొగొటాలో 68 శాతంతో రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి.

4.భారతదేశానికి చెందిన ముంబై, పుణే.. నాలుగు, ఐదో స్థానాల్లో 65, 59 స్థానాలతో ఉన్నాయి.

5.రష్యాలోని మాస్కో 59 శాతంతో ఆరో స్థానంలో, పెరూలోని లిమా 57 శాతంతో ఏడో స్థానంలో, 56 శాతంతో ట్రాఫిక్ రద్దీతో ఢిల్లీ 8వ స్థానంలో ఉంది.

6.టర్కీకి చెందిన ఇస్తాంబుల్ 55 శాతం, ఇండినేషియాకు చెందిన జకార్తా 10వ స్థానంలో నిలిచాయి.

7. ఈ రిపోర్ట్ ప్రకారం చాలా వరకు ప్రజలు ట్రాఫిక్‌లోనే ఎక్కువ సమయం ఖర్చు చేశారు.

## ఆరెస్సెస్ తొలి సైనిక్ స్కూల్

★దేశంలోనే తొలి సైనిక్ స్కూల్ ను రాష్ట్రీయ స్వయం సేవక్ స సంఘ్ (ఆరెస్సెస్ ) ఏర్పాటు చేయనుంది.

★ఎక్కడ ?ఉత్తరప్రదేశ్‌లోని బులంద్ షహర్‌లో



★రజ్జు భయ్యా సైనిక్ విద్యా మందిర్ పేరుతో తొలిసారి సైనిక్ స్కూళ్లు ఏర్పాటు చేయనున్నారు.

★ఫిబ్రవరి 23వ తేదీ వరకు ఈ స్కూలులో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకునే వీలు కల్పించారు.

★మార్చి 1న రాత పరీక్ష, తర్వాత ఇంటర్వ్యూ, ఆరోగ్య పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేయనున్నారు. మొదటి బ్యాచ్‌లో 160 మంది ఎంపిక చేసి, 6వ తరగతిలో ప్రవేశం కల్పించనున్నారు. యుద్ధంలో మరణించిన ఆర్మీ కుటుంబాలకు చెందిన విద్యార్థుల కోసం 8 సీట్లను కేటాయించారు.

★ఈ స్కూల్‌లో టీచర్లు, విద్యార్థులు అంతా విధిగా యూనిఫాం ధరించి ఉంటారు. ఉపాధ్యాయులు తెలుపు చొక్కా, బూడిద రంగు ప్యాంటు, విద్యార్థులు ముదురు నీలం రంగు ప్యాంటు, లేత నీలం రంగు చొక్కా ధరించి ఉంటారు.

★ఈ పాఠశాలల్లో విద్యతో పాటు నైతిక ఆధ్యాత్మిక అంశాలపై మార్గదర్శనం చేయనున్నారు.

★ఎన్డీఏ, నేవల్ అకాడమీ, ఇండియన్ ఆర్మీ,టెన్ ప్లస్ టూ టెక్నికల్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేస్తారు.

## అమెరికా గ్రీన్‌కార్డ్ నిబంధన

★అమెరికా గ్రీన్‌కార్డ్ నిబంధన

★అమెరికా ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన ఒక గ్రీన్‌కార్డ్




నిబంధనకు అమెరికా సుప్రీంకోర్టు ఆమోదం తెలిపింది.

★నిబంధన – మెడిక్ ఎయిడ్, ఫుడ్ స్టాంప్స్, హౌసింగ్ వోచర్స్ తదితర ప్రయోజనాలు పొందిన వారికి అమెరికాలో శాశ్వత నివాస సౌకర్యాన్ని కల్పించే గ్రీన్‌కార్డ్‌ను నిరాకరించాలని ప్రతిపాదిస్తూ ఆ నిబంధనను రూపొందించారు.. గ్రీన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకునే వలసదారులు తాము ప్రభుత్వ ప్రయోజనాలు పొందలేదని, భవిష్యత్తులోనూ వాటిని ఆశించబోమని, ఈ దేశానికి తాము భారం కాబోమని ధ్రువీకరించాల్సి ఉంటుంది.

★ ధర్మాసనంలోని న్యాయమూర్తుల్లో ఐదుగురు ఈ పాలసీకి మద్దతివ్వగా, నలుగురు వ్యతిరేకించారు. ఈ కొత్త నిబంధన అమలుపై స్టే విధిస్తూ న్యూయార్క్‌లోని రెండో సర్క్యూట్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు కొట్టేసింది.

★దరఖాస్తుదారులు భవిష్యత్తులోనైనా ఆ ప్రయోజనాలు పొందే అవకాశముందని అధికారులు భావిస్తే.. వారికి గ్రీన్ కార్డ్‌ను నిరాకరించే అవకాశం కూడా ఉంది.

★ఏటా దాదాపు 5.4 లక్షల మంది గ్రీన్‌కార్డ్‌కు అప్లై చేసుకుంటారు.

★ వలసదారుల్లో కొందరికి మాత్రమే.. వారి ఇమిగ్రేషన్ స్టేటస్‌ను బట్టి మెడిక్ ఎయిడ్, ఫుడ్ స్టాంప్స్, హౌసింగ్ వోచర్స్.. తదితర ప్రభుత్వ ప్రయోజనాలు పొందే అర్హత ఉంటుంది.

## సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ ఇండియా ఇండెక్స్

★నీతిఆయోగ్ విడుదల చేసిన సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ (ఎస్‌డీజీ) ఇండియా ఇండెక్స్ 2019లో రెండు కేటగిరీల్లో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది.

★అసమానత్వం తొలగించడం, వృద్ధి నమోదు చేయడం వంటి కేటగిరీల్లో తెలంగాణ తొలిర్యాంకును సాధించింది.

★మొత్తంగా ఆర్థికవృద్ధి కేటగిరీలో తెలంగాణకు 82 పాయింట్లురాగా సమానత్వం కేటగిరీలో 94 పాయింట్లు సంపాదించింది.

★మొత్తం 28 రాష్ట్రాలకు నీతి ఆయోగ్ ర్యాంకింగ్ ఇచ్చింది.

★పరిగణలోకి తీసుకున్న అంశాలు / పారామీటర్స్ -- పేదరిక నిర్మూలన, ఆకలి సమస్యలు, ఆరోగ్యం, నాణ్యతతో కూడిన విద్య, లింగ సమానత్వం, తాగునీరు మరియు పరిశుభ్రత, డీసెంట్ వర్క్ మరియు ఆర్థిక వృద్ధి, పరిశ్రమలు, ఇన్నోవేషన్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అసమానత్వం, స్థిరమైన నగరాలు మరియు వర్గాలు, స్థిరమైన వినియోగం మరియు ఉత్పత్తి, వాతావరణం, శాంతి.

★ఈ మొత్తం కేటగిరీల్లోని రెండు కేటగిరీల్లో ఆంధ్రప్రదేశ్, కర్నాటకల కంటే ఎక్కువ పాయింట్లు సాధించింది తెలంగాణ. ఆర్థిక వృద్ధిలో ఆంధ్రప్రదేశ్‌కు 78 పాయింట్లు రాగా తెలంగాణకు 82 పాయింట్లు వచ్చాయి.

★ఇక అసమానత్వం తొలగింపులో మణిపూర్(81), హిమాచల్ ప్రదేశ్ (78)లను దాటి తెలంగాణ 94 పాయింట్లు సాధించింది.

★ తొలి స్థానంలో కేరళ నిలవగా రెండో స్థానంలో హిమాచల్ ప్రదేశ్ నిలిచింది. అయితే ఓవరాల్‌గా ఆంధ్రప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాలతో మూడో స్థానం పంచుకుంది.

## బ్రెగ్జిట్ కు పార్లమెంట్ ఆమోదం

★జనవరి నెల 31న యూరోపియన్ యూనియన్ (ఇయూ) నుంచి బ్రిటన్ వైదొలిగే బ్రెగ్జిట్ ఒప్పందానికి ఐరోపా పార్లమెంట్ ఆమోదం తెలిపింది.

★ దాదాపు 50 సంవత్సరాల పాటు ఇయూలో సభ్యదేశంగా కొనసాగిన బ్రిటన్ ఇక నుంచి స్వతంత్ర రాజ్యంగా ఏర్పడనుంది.



★ ఇయూ పార్లమెంట్‌లో 62149 ఓట్ల తేడాతో చట్టసభసభ్యులు బ్రెగ్జిట్‌కు అంగీకారం తెలిపారు.

★జనవరి 31వ తేదీన ఇయూ నుంచి బ్రిటన్ వైదొలగనున్న నేపథ్యంలో బ్రెగ్జిట్ ఒప్పందానికి తాజాగా ఐరోపా పార్లమెంట్ ఆమోదముద్ర వేసింది.

★ బ్రెగ్జిట్ ఒప్పందానికి క్వీన్ ఎలిజబెత్2 గతంలోనే అధికారిక ముద్ర వేయగా ప్రధాని బోరిస్ జాన్సన్ కూడా సంతకం చేశారు.

**కరెంట్ అఫైర్స్ (ఫిబ్రవరి 28 - మార్చి 5, 2020)**

# అంతర్జాతీయం

## హజ్ యాత్రపై కోవిడ్ వైరస్ ప్రభావం

ప్రపంచాన్ని వణికిస్తోన్న కోవిడ్ 19 వైరస్ ప్రభావం హజ్ యాత్రపై పడింది. కోవిడ్ వైరస్ ప్రభావిత దేశాల నుంచి వచ్చే వారిని 2020 ఏడాది జరగబోయే హజ్ యాత్రకు అనుమతించబోమని సౌదీ అరేబియా ప్రకటించింది. ఈ దేశాల నుంచి మక్కాకు వచ్చే యాత్రికులకు వీసాల జారీని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సౌదీ విదేశీ వ్యవహారాల శాఖ ఫిబ్రవరి 27న తెలిపింది. వారిని మక్కాలోకి అనుమతించబోమని పేర్కొంది. కేవలం ఉమ్రా యాత్రికులనే కాకుండా మదీనాను సందర్శించే వారిని సైతం అనుమతించబోమని వివరించింది. అయితే ఈ ఆంక్షలు ఎప్పటివరకు కొనసాగుతాయనే దానిపై మాత్రం సౌదీ ప్రభుత్వ స్పష్టత ఇవ్వలేదు.

## అమెరికా- తాలిబన్ మధ్య శాంతి ఒప్పందం

అంతర్యుద్ధంతో అతలాకుతలమవుతున్న అఫ్గానిస్తాన్‌లో శాంతిస్థాపనకు దారులు తెరుచుకున్నాయి. అగ్రరాజ్య అమెరికా, ఉగ్రసంస్థ తాలిబన్‌తో చారిత్రక ఒప్పందం కుదుర్చుకుంది. అమెరికా విదేశాంగ మంత్రి మైక్ పాంపియో సమక్షంలో ఫిబ్రవరి 29న ఖతార్ రాజధాని దోహాలోని ఓ హోటల్‌లో ఈ ఒప్పందం కుదిరింది. అమెరికా ప్రతినిధి జల్మే ఖలీల్‌జాద్, తాలిబన్ నేత ముల్లా బరాదర్ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పంద కార్యక్రమానికి భారత్, పాక్ సహా పలు దేశాల ప్రతినిధులు హాజరయ్యారు.

**భారత్ నంచి కుమరన్...**

అఫ్గాన్ అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్న భారత్, మొదటిసారిగా దోహా చర్చలకు తన రాయబారి పి.కుమరన్‌ను పంపింది. శాంతి ఒప్పందం నేపథ్యంలో భారత విదేశాంగ కార్యదర్శి హర్షవర్ధన్ శ్రింగ్లా కూడా అఫ్గాన్‌లో రెండు రోజులు(ఫిబ్రవరి 28,29) పర్యటించారు.

**శాంతి ఒప్పందం ప్రకారం..**

- ప్రస్తుతం అఫ్గానిస్తాన్‌లో ఉన్న 13 వేల మంది తమ సైనికులను వచ్చే 3-4 నెలల్లో 8,600కు అమెరికా తగ్గించుకోనుంది. మిగతా బలగాలను కూడా 14 నెలల్లో దఫాలుగా ఉపసంహరించు కుంటుంది. అయితే, ఒప్పందంలో అంగీకరించిన షరతులను తాలిబన్లు అమలు చేసే తీరును బట్టి మాత్రమే ఈ ఉపసంహరణ ప్రక్రియ కొనసాగుతుంది.
- తాలిబన్లు అమెరికాతోపాటు దాని మిత్ర దేశాలపై అఫ్గాన్ కేంద్రంగా చేసుకుని ఎలాంటి దాడులకు ప్రయత్నించరాదు.

- అఫ్గాన్ ప్రభుత్వ జైళ్లలో ఉన్న సుమారు 5 వేల మంది తాలిబన్లను విడుదల చేయాలి.
- తాలిబన్, అఫ్గాన్ ప్రభుతం్వ మధ్య మధ్యవర్తితం్వ నెరిపేందుకు అమెరికా ప్రభుతం్వ ప్రత్యేకంగా దోహాలో ఒక విభాగాన్ని ఏర్పాటు చేయనుంది. ఒపం్పదంలోని అంశాల అమలుకు ఈ విభాగమే జవాబుదారీగా ఉంటుంది.

**మార్చి 10న ఓస్లో చర్చలు..**

2020, మార్చి 10వ తేదీ నుంచి నార్వే రాజధాని ఓస్లోలో జరిగే చర్చల్లో అఫ్గాన్ ప్రభుతం్వ, తాలిబన్, ఇతర గ్రూపులు, మహిళా ప్రతినిధులు ముఖాముఖి పాల్గొననున్నారు. 2001 తర్వాత తాలిబన్లతో అఫ్గాన్‌లోని ఎన్నికైన ప్రభుతం్వ చర్చలు జరపడం ఇదే ప్రథమం కానుంది. చర్చల్లో అమెరికా ప్రతినిధులు ఉన్నప్పటికీ అఫ్గాన్ పక్షాల మధ్య చర్చలు సాగేందుకు సాయపడటమే వారి లక్ష్యంగా ఉండనుంది.

**తాలిబన్లను విడుదల చేయం: ఘనీ**

అమెరికా-తాలిబన్ల శాంతి ఒపం్పదంపై మార్చి 1న అఫ్గానిస్తాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ సం్పదించారు. జైళ్లలో ఉన్న తాలిబన్లను తక్షణమే విడుదల చేయడం కుదిరే పని కాదని తేల్చి చెప్పారు. ఓస్లో చర్చల నేపథ్యంలో ఇప్పటికిప్పుడు తాలిబన్లను విడుదల చేయలేమని స్పష్టం చేశారు. అఫ్గాన్ అధికార యంత్రాంగంతో చర్చలు జరగకుండా తాము తాలిబన్లను జైళ్ల నుంచి ఎందుకు విడుదల చేయాలని ప్రశ్నించారు.

## శ్రీలంక పార్లమెంటు రద్దు

శ్రీలంక అధ్యక్షుడు గొతబయ రాజపక్స ఆ దేశ పార్లమెంటును రద్దు చేస్తున్నట్లు మార్చి 2న ప్రకటించారు. పార్లమెంట్‌కు 2020, ఏప్రిల్ 25న ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 2020, మే 14వ తేదీన కొత్త పార్లమెంటు సమావేశమవుతుందని పేర్కొన్నారు. పార్లమెంట్‌కు ఇంకా ఆరు నెలల గడువు ఉండగానే గొతబయ ఈ నిర్ణయం తీసుకున్నారు. శ్రీలంక పార్లమెంటును రద్దు చేయడానికి కనీసం నాలుగున్నరేళ్ల పాలన సాగాల్సి ఉంటుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : శ్రీలంక పార్లమెంటు రద్దు

**ఎప్పుడు** : మార్చి 2

**ఎవరు** : శ్రీలంక అధ్యక్షుడు గొతబయ రాజపక్స

## లక్సంబర్గ్‌లో ఉచిత రవాణా విధానం

ఐరోపా దేశమైన లక్సంబర్గ్‌లో ఉచిత రవాణా విధానంను ప్రవేశపెట్టారు. 2020, ఫిబ్రవరి 29 నుంచి లక్సంబర్గ్‌లో ఉచిత ప్రజా

రవాణా అమల్లోకి వచ్చింది. దీంతో ప్రపంచంలో ఉచిత ప్రజా రవాణాను అమల్లోకి తెచ్చిన తొలి దేశంగా లక్సెంబర్గ్ నిలిచింది. వాయు కాలుష్యం, ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు 2018, డిసెంబర్ 6న లక్సెంబర్గ్ ప్రభుత్వం ఉచిత రవాణా నిర్ణయం తీసుకుంది. అయితే ఈ నిర్ణయం తాజాగా అమల్లోకి వచ్చింది. 2013లో తలిన్, ఎస్తోనియా దేశాలు రాజధాని నగరాల్లో ఉచిత రవాణా విధానాన్ని ప్రవేశపెట్టాయి. ప్రజా రవాణా ఉచితం చేయడం వల్ల ప్రభుత్వం నడిపే రైళ్లు, ట్రామ్‌లు, బస్సుల్లో టికెట్ కొనాల్సిన పని ఉండదు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : అమల్లోకి ఉచిత ప్రజా రవాణా విధానం

**ఎప్పుడు** : ఫిబ్రవరి 29

**ఎవరు** : లక్సెంబర్గ్ ప్రభుత్వం

**ఎక్కడ** : లక్సెంబర్గ్

**ఎందుకు** : వాయు కాలుష్యం, ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు

## తాలిబన్ అగ్రనేత బరాదర్‌తో ట్రంప్ చర్చలు

తాలిబన్ల అగ్రనేత, తాలిబన్ సహవ్యవస్థాపకుడు ముల్లా అబ్దుల్ ఘనీ బరాదర్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మార్చి 4న ఫోన్ చేసి మాట్లాడారు. అఫ్గాన్‌లో శాంతి నెలకొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అరగంట పాటు సంభాషణ నడిచిందని తాలిబన్ తెలిపింది. అమెరికా, తాలిబన్ల మధ్య ఒప్పందం కుదిరేందుకు అఫ్గానిస్తాన్‌లో హింసాత్మక ఘటనలు తగ్గడమే కారణమని, ఇదే పరిస్థితి కొనసాగాలని ట్రంప్ స్పష్టం చేసినట్లు వైట్‌హౌస్ ప్రకటించింది.

**చర్చలపై నీలినీడలు:** అఫ్గానిస్తాన్ బలగాలను రక్షించే ఉద్దేశంతో అమెరికా మార్చి 4న తాలిబన్‌పై వైమానిక దాడులకు దిగడంతో 2020, మార్చి 10వ తేదీన ఓస్లోలో ప్రభుత్వానికి, ఇతరులకు మధ్య చర్చలు జరిగే అంశం డోలాయమానంలో పడింది. బరాదర్‌తో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడిన కొన్ని గంటల్లోనే హెల్మాండ్‌లో వైమానిక దాడులు జరిగాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : తాలిబన్ల అగ్రనేత, తాలిబన్ సహవ్యవస్థాపకుడు ముల్లా అబ్దుల్ ఘనీ బరాదర్‌తో ఫోన్‌లో చర్చలు

**ఎప్పుడు** : మార్చి 4

**ఎవరు** : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

**ఎందుకు** : అఫ్గాన్‌లో శాంతి నెలకొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు

# జాతీయం

## ఎయిర్ పవర్ సదస్సులో ఐఏఎఫ్ చీఫ్ బదౌరియా

సెంటర్ ఫర్ ఎయిర్ పవర్ స్టడీస్ దేశ రాజధాని న్యూఢిల్లీలో ఫిబ్రవరి 28న నిర్వహించిన 'ఎయిర్ పవర్ ఇన్ నో వార్ నో పీస్ సినారియో' సదస్సులో ఐఏఎఫ్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఆర్‌కేఎస్ బదౌరియా ప్రసంగించారు. '36 రఫేల్ యుద్ధ విమానాలు మన అవసరాలకు సరిపోవు. మనం దేశీయంగా తయారు చేసిన అస్త్ర క్షిపణిని ఎస్‌యూ 30, మిగ్ 29 వంటి ఇతర ఫైటర్ జెట్‌పై ఉపయోగించగలగాలి. అప్పుడే మన వైమానిక శక్తి మరింత పెరుగుతుంది' అని ఆయన అన్నారు. అయితే, ఇతర క్షిపణులను ప్రయోగించగల యుద్ధ విమానాలను దేశీయంగా ఉత్పత్తి చేసుకోవాల్సి ఉందన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఎయిర్ పవర్ ఇన్ నో వార్ నో పీస్ సినారియో సదస్సు

**ఎప్పుడు** : ఫిబ్రవరి 28

**ఎవరు** : ఐఏఎఫ్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఆర్‌కేఎస్ బదౌరియా

**ఎక్కడ** : న్యూఢిల్లీ

## సామాజిక న్యాయ శిబిరంలో ప్రధాని మోదీ

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్(అలహాబాద్)లో సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులకు సహాయపడే ఉపకరణాల పంపిణీ కార్యక్రమం సామాజిక న్యాయ శిబిరంలో ఫిబ్రవరి 29న ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. సుగమ్య భారత్ తఅభియాన్ పథకంలో భాగంగా విమానాశ్రయాల్లో, 700కి పైగా రైల్వే స్టేషన్లలో దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఈ సందర్భంగా మోదీ అన్నారు. ప్రస్తుతం దేశంలో 2.50 కోట్ల మందికి పైగా దివ్యాంగులుంటే, 10 కోట్ల మందికి పైగా సీనియర్ సిటిజన్లు ఉన్నారు.

**బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్‌వేకి శంకుస్థాపన**

ఉత్తరప్రదేశ్‌లో 296కి.మీ.ల బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ వేకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. చిత్రకూట్, బాందా, హమీర్‌పూర్, జలాన్ జిల్లాల మీదుగా మధ్యప్రదేశ్‌లోని బుందేల్‌ఖండ్‌ని కలుపుతూ ఈ ఎక్స్‌ప్రెస్‌వే సాగుతుంది.

**గిన్నిస్ రికార్డుల్లోకి...**

అలహాబాద్‌లో త్రివేణి సంగమం వద్ద పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సామాజిక న్యాయ కార్యక్రమం గిన్నిస్ బుక్ రికార్డులకెక్కింది. ఈ మెగా క్యాంప్‌లో 56 వేలకు పైగా వివిధ రకాల ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు. 26 వేల మంది లబ్ధిదారులు వాటిని అందుకున్నారు. హియరింగ్ ఎయిడ్‌లు, కృత్రిమ పాదాలు, బ్యాటరీతో నడిచే త్రిచక్ర వాహనాలు ఉన్నాయి. ఈ పరికరాలకే రూ.19 కోట్లకు పైగా ఖర్చు అయింది. మొత్తం మూడు రికార్డులను సొంతం చేసుకుంది. ఫిబ్రవరి 28న 1.8 కి.మీ. పొడవునా 300 మంది దివ్యాంగులు కూర్చున్న త్రిచక్ర వాహనాల పెరేడ్ గిన్నిస్ రికార్డుని సొంతం చేసుకుంది. ఒకే వేదికపై నుంచి భారీ

స్థాయిలో పరికరాల పంపిణీ, ఆ తర్వాత వీల్ చైర్ల పెరేడ్ కూడా గిన్నిస్ రికార్డులకెక్కింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : సామాజిక న్యాయ శిబిరం

**ఎప్పుడు** : ఫిబ్రవరి 29

**ఎవరు** : ప్రధాని నరేంద్ర మోదీ

**ఎక్కడ** : ప్రయాగ్‌రాజ్, ఉత్తరప్రదేశ్

**ఎందుకు** : సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులకు సహాయపడే ఉపకరణాల పంపిణీ కోసం

## రాజర్‌హాట్‌లో ఎన్ఎస్‌జీ కాంప్లెక్స్ ప్రారంభం

కోల్‌కతా సమీపంలోని రాజర్‌హాట్‌లో జాతీయ భద్రతా దళం (ఎన్ఎస్‌జీ) 29వ స్పెషల్ కంపోసిట్ గ్రూప్ (ఎస్‌సీజీ) కాంప్లెక్స్‌ను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మార్చి 1న ప్రారంభించారు. అలాగే మానేసర్, హైదరాబాద్, చెన్నై, ముంబైలోని ఎన్ఎస్‌జీ భవనాల్ని కూడా కోల్‌కతా నుంచే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎన్ఎస్‌జీ అంటే ఉగ్ర వ్యతిరేక దళంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని అన్నారు. 10 వేల ఏళ్ల చరిత్రలో భారత్ ఎలాంటి దాడులూ జరపలేదని.. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయన్నారు. ఎవరైనా తమ భూభాగంలోకి అక్రమంగా ప్రవేశించినా.. జవాన్లు, ప్రజల మీద దాడులకు యత్నించినా.. భారత్ గట్టిగా బదులిస్తుందని పేర్కొన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఎన్ఎస్‌జీ 29వ ఎస్‌సీజీ కాంప్లెక్స్ ప్రారంభం

**ఎప్పుడు** : మార్చి 1

**ఎవరు** : కేంద్ర హోం మంత్రి అమిత్‌షా

**ఎక్కడ** : రాజర్‌హాట్, కోల్‌కతా సమీపం, పశ్చిమ బెంగాల్

## ఐడియాస్ ఫర్ ఇండియా కాంక్లేవ్ ప్రారంభం

ప్రపంచ దేశాలన్నీ ప్రస్తుతం భారతదేశం వైపు చూస్తున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)లో 'ఐడియాస్ ఫర్ ఇండియా-2020'పాలసీ కాంక్లేవ్ కార్యక్రమాన్ని ఆయన మార్చి 1న ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్ దూసుకుపోతోందన్నారు.

**శ్రీసిటీ సీఎఫ్ఓ నాగరాజన్‌కు అవార్డు**

రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో జరిగిన వార్షిక సీఎఫ్ఓ లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో శ్రీసిటీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్ఓ) ఆర్.నాగరాజన్ ప్రతిష్ఠాత్మకమైన అవార్డును అందుకున్నారు. 'టాప్ 100 సీనియర్ ఫైనాన్స్ ప్రొఫెషనల్స్ ఇన్ ఇండియా' అవార్డును రాజస్థాన్ ముఖ్యమంత్రి ఆర్థిక సలహాదారు అరవింద్ మాయారామ్ చేతుల మీదుగా ఆయన స్వీకరించారు. దేశంలో అత్యంత ప్రభావశీల కంపెనీలలో సీనియర్ ఫైనాన్స్ లీడర్లను గుర్తిస్తూ ప్రతి సంవత్సరం సీఎఫ్ఓ ఇండియా కాంక్లేవ్ నిర్వహిస్తోంది. ప్రస్తుతం ఇది 10వ కాంక్లేవ్.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఐడియాస్ ఫర్ ఇండియా-2020 పాలసీ కాంక్లేవ్ ప్రారంభం

**ఎప్పుడు** : మార్చి 1

**ఎవరు** : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి జి.కిషన్‌రెడ్డి

**ఎక్కడ** : ఐఎస్‌బీ, హైదరాబాద్

## మిలాన్ -2020 విన్యాసాలు వాయిదా

ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) తర్వాత నౌకాదళ విన్యాసాల్లో కీలకమైన మిలాన్ -2020ని వాయిదా వేస్తున్నట్లు భారత నౌకాదళం మార్చి 3న ప్రకటించింది. మిలాన్ -2020లో భాగంగా వివిధ దేశాల సైనిక బృందాలు రాకపోకలు సాగించనున్న కారణంగా కోవిడ్ 19 వ్యాప్తి చెందే ప్రమాదం ఉనందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. తిరిగి ఎప్పుడు నిర్వహిస్తామనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేసింది.

మిలాన్-2020 విన్యాసాల్ని విశాఖపట్నంలో 2020, మార్చి 18 నుంచి 28 వరకు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ విన్యాసాల్లో పాల్గొనేందుకు ఇప్పటికే భారత నౌకాదళం దక్షిణాసియా, ఆగ్నేయాసియా, ఆఫ్రికా, యూరప్ దేశాలకు ఆహ్వానాలు పంపించింది. ఇందులో ఇప్పటికే 30 దేశాలు తాము పాల్గొంటున్నట్లు అంగీకారం తెలిపాయి. మిగిలిన దేశాలూ వచ్చే అవకాశముంది. అయితే కోవిడ్ వ్యాప్తి నేపథ్యంలో మిలాన్‌ని వాయిదా వేస్తే మంచిదని రక్షణ శాఖ నిర్ణయించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : మిలాన్ -2020 విన్యాసాలు వాయిదా

**ఎప్పుడు** : మార్చి 3

**ఎవరు** : భారత నౌకాదళం

**ఎందుకు** : కోవిడ్19 వ్యాప్తి నేపథ్యంలో

## పౌరసత్వ సవరణ చట్టంపై సుప్రీంకోర్టుకు ఐరాస

పౌరసత్వ సవరణ చట్టం 2019 (సీఏఏ) రాజ్యాంగబద్ధతపై జరుపుతున్న విచారణలో అమికస్ క్యూరీగా తాము చేరతామని భారత సుప్రీంకోర్టును ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల విభాగం సంప్రదించింది. సీఏఏపై విచారణలో అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాలు, నియమాలు, ప్రమాణాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరముందని ఐక్యరాజ్య సమతి మానవ హక్కుల హై కమిషనర్ మైకేల్ బాచెలెట్ జెరియా తన పిటిషన్‌లో పేర్కొన్నారు. సీఏఏపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తున్నట్లు జెరియా మార్చి 2న జెనీవాలోని భారత దౌత్యకార్యాలయానికి సమాచారం అందించారని, భారత విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రవీశ్‌కుమార్ మార్చి 3న తెలిపారు.

ఐరాస మానవ హక్కుల విభాగం నిర్ణయంపై స్పందించిన భారత్.. ఆ చట్టం తమ అంతర్గత వ్యవహారమని స్పష్టం చేసింది. ఈ విషయంలో విదేశీ సంస్థల జోక్యానికి తావులేదని తెలిపింది.

## కోపరేటివ్ బ్యాంకుల పటిష్టతకు బిల్లు

డిపాజిటర్ల ప్రయోజనాల పరిరక్షణకు వీలుగా కోపరేటివ్ బ్యాంకులను ఆర్‌బీఐ నియంత్రణల పరిధిలోకి తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో మార్చి 3న 'బ్యాంకింగ్ రెగ్యులేషన్ (సవరణ) బిల్లును ప్రవేశపెట్టింది. ఉభయసభల ఆమోదం అనంతరం ఇది చట్టంగా అమల్లోకి రానుంది. పంజాబ్ అండ్ మహారాష్ట్ర కోపరేటివ్ బ్యాంకు (పీఎంసీ బ్యాంకు) తరహా సంక్షోభాలు భవిష్యత్తులో జరగకుండా చూసేందుకు ఈ బిల్లు తక్షణావసరమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సభకు తెలిపారు.

ఈ బిల్లుతో కోపరేటివ్ బ్యాంకులు ఆర్‌బీఐ నియంత్రణ పరిధిలోకి వచ్చినప్పటికీ.. పాలనాపరమైన అంశాల పర్యవేక్షణ రిజిస్ట్రార్ ఆఫ్ కోపరేటివ్స పరిధిలోనే ఉండనుంది. సరైన నియంత్రణ, మెరుగైన నిర్వహణ ద్వారా కోపరేటివ్ బ్యాంకులను వాణిజ్య బ్యాంకుల మాదిరిగా పటిష్టం చేయడం బిల్లు లక్ష్యం.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : లోక్‌సభలో బ్యాంకింగ్ రెగ్యులేషన్ (సవరణ) బిల్లు

**ఎప్పుడు** : మార్చి 3

**ఎవరు** : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**ఎందుకు** : కోపరేటివ్ బ్యాంకులను ఆర్‌బీఐ నియంత్రణల పరిధిలోకి తీసుకొచ్చేందుకు

## ఔషధాల ఎగుమతులపై ఆంక్షలు

చైనాలో కోవిడ్ 19 (కరోనా వైరస్) ప్రబలిన నేపథ్యంలో దేశీయంగా ఔషధాల లభ్యతకు సమస్యలు లేకుండా చూడటంపై కేంద్రం దృష్టి సారించింది. ఇందులో భాగంగా 26 యాక్టివ్ ఫార్మా ఇంగ్రీడియంట్స్ (ఏపీఐ), ఔషధాల ఎగుమతులపై మార్చి 3న ఆంక్షలు విధించింది. పారాసెటమల్, విటమిన్ బీ1, బీ12 మొదలైనవి ఈ జాబితాలో ఉన్నాయి. తాజా ఆంక్షలతో ఇకపై వీటి ఎగుమతుల

కోసం డెరైక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. తదుపరి ఆదేశాలిచ్చే వరకూ ఆంక్షలు కొనసాగుతాయని డీజీఎఫ్‌టీ వెల్లడించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఔషధాల ఎగుమతులపై ఆంక్షలు

**ఎప్పుడు** : మార్చి 3

**ఎవరు** : భారత ప్రభుతంవ్

**ఎందుకు** : కోవిడ్19 వ్యాప్తి నేపథ్యంలో

## పూసా కృషి విజ్ఞాన్ మేళా 2020 ముగింపు

దేశ రాజధాని నగరం న్యూఢిల్లీలో మార్చి 1న మొదలైన 'పూసా కృషి విజ్ఞాన్ మేళా 2020' మార్చి 3న ముగిసింది. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర వ్యవసాయశాఖ సహాయ మంత్రి కైలాష్‌చౌదరి వ్యవసాయ రంగంలో విశేష కృషి చేసిన వారికి అవార్డులను ప్రదానం చేశారు. వైఎస్సార్ జిల్లా రాజంపేట మండలం హస్తవరానికి చెందిన ఆదర్శరైతు ఆకేపాటి వరప్రసాద్‌రెడ్డి ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఏఆర్ఐ) 'సృజనాత్మక రైతు' అవార్డును మంత్రి చేతుల మీదుగా అందుకున్నారు. వినూత్న పద్ధతుల్లో ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగుచేసి అధిక దిగుబడులు సాధిస్తున్నందుకు గాను ఆయనకు ఈ అవార్డు దక్కింది. ఆకేపాటికి ఈ జాతీయ పురస్కారం లభించడం ఇది రెండవసారి. దేశవ్యాప్తంగా మొత్తం 47 మంది రైతులు ఐఏఆర్ఐ జాతీయస్థాయి అవార్డులకు ఎంపికయ్యారు.

## రెండో దశ స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభం

రెండో దశ స్వచ్ఛ భారత్ మిషన్**(**గ్రామీణం) ప్రారంభమైంది. న్యూఢిల్లీలో మార్చి 4న జరిగిన కార్యక్రమంలో కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఈ మిషన్‌ను ప్రారంభించారు. రూ.1,40,881 కోట్లతో చేపట్టిన రెండో దశ మిషన్‌ను 2020-21 నుంచి 2024-25 మధ్య అమలు చేస్తారు. రెండో దశ మిషన్ ద్వారా దేశంలోని ప్రతి గ్రామ పంచాయతీలో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణను చేపడతారు. 'గత ఐదేళ్లలో మొదటి దశ స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా టాయిలెట్ల నిర్వహణ, వాడకంలో సాధించిన లక్ష్యాలపై రెండో దశ స్వచ్ఛ భారత్ మిషన్ దృష్టి సారిస్తుంది'అని మంత్రి షెకావత్ తెలిపారు.

## ప్రధాని విదేశీ పర్యటనల ఖర్చు రూ. 446 కోట్లు

గత ఐదేళ్ల కాలంలో ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలకు రూ. 446.52 కోట్లు ఖర్చు చేసినట్లు విదేశాంగ శాఖ మార్చి 4న తెలిపింది. ప్రధాని మోదీ విదేశీ పర్యటనలకు 2015-16లో రూ. 121.85 కోట్లు, 2016-17లో రూ. 78.52 కోట్లు, 2017-18లో రూ. 99.90 కోట్లు ఖర్చయింది. అలాగే 2018-19లో 100.02 కోట్లు, 2019-20లో 46.23 కోట్లు ఖర్చు చేశారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : రెండో దశ స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభం

**ఎప్పుడు** : మార్చి 4

**ఎవరు** : కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్

**ఎక్కడ** : న్యూఢిల్లీ

**ఎందుకు** : దేశంలోని ప్రతి గ్రామ పంచాయతీలో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణను చేపట్టేందుకు

## కంపెనీల చట్టం సవరణకు కేబినెట్ ఆమోదం

దేశీ కంపెనీలు విదేశీ ఎక్స్ఛేంజీల్లో నేరుగా లిస్టయ్యే ప్రతిపాదనకు కేంద్రప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. ఇందుకు అనుగుణంగా కంపెనీల చట్టం, 2013కి సవరణలు చేయనుంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన మార్చి 4న జరిగిన సమావేశంలో కేంద్ర కేబినెట్ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. మొత్తంగా కంపెనీల చట్టంలో 72 సవరణలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం కొన్ని భారతీయ సంస్థల షేర్లు విదేశీ ఎక్స్ఛేంజీల్లో ట్రేడవుతున్నప్పటికీ.. అమెరికన్ డిపాజిటరీ రిసీట్స్ (ఏడీఆర్), గ్లోబల్ డిపాజిటరీ రిసీట్స్ (జీడీఆర్) రూపంలో లిస్టయి ఉంటున్నాయి.

**పెట్టుబడులకు ఆస్కారం...**

నేరుగా విదేశాల్లో లిస్టింగ్ అవకాశం లభించిన పక్షంలో ఆయా సంస్థలు విస్తృతత స్థాయిలో నిధులు సమీకరించుకునేందుకు మరిన్ని మార్గాలు లభించడంతో పాటు.. దేశంలోకి మరింతగా పెట్టుబడులు రావడానికి ఆస్కారం ఉండగలదని కేంద్ర మంత్రి ప్రకాష్ జవదేకర్ తెలిపారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : కంపెనీల చట్టం, 2013కి సవరణలు

**ఎప్పుడు** : మార్చి 4

**ఎవరు** : కేంద్ర కేబినెట్

**ఎందుకు** : దేశీ కంపెనీలు విదేశీ ఎక్స్ఛేంజీల్లో నేరుగా లిస్టయ్యేందుకు వీలు కల్పించేందుకు

## వివాద్ సే విశ్వాస్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

ప్రత్యక్ష పన్ను వివాదాల పరిష్కారానికి ఉద్దేశించిన 'వివాద్ సే విశ్వాస్ బిల్లు 2020'కు మార్చి 4న లోక్‌సభ ఆమోదముద్ర వేసింది. ఈ బిల్లు ప్రకారం... 2020 జనవరి 31 నాటికి పలు అప్పిలేట్ ఫోరమ్‌ల వద్ద నమోదై, అపరిష్కృతంగా ఉన్న కేసులు, రుణ రికవరీ ట్రిబ్యునల్స్‌లో (డీఆర్‌టీ) ఉన్న పెండింగ్ కేసులు వివాద్ సే విశ్వాస్ పథకం పథకం పరిధిలోకి వస్తాయి. పన్ను

చెల్లింపులు రూ.5 కోట్లలోపు ఉన్న సోదా కేసులకే ఇది వర్తిస్తుంది.

పథకాన్ని ఎంచుకున్న వారు.. 2020, మార్చి 31లోగా వివాదాస్పద పన్ను మొత్తం కడితే వడ్డీ నుంచి పూర్తి మినహాయింపు లభిస్తుంది. గడువు నాటికి చెల్లించలేకపోతే, మార్చి తర్వాత జూన్ 30 వరకు మరో విడత గడువు లభిస్తుంది. కానీ, మార్చి 31లోపు చెల్లించాల్సిన దానితో పోలిస్తే ఆ తర్వాత 10 శాతం అదనంగా చెల్లించాలి. 2019 నవంబర్ దాకా గణాంకాల ప్రకారం.. వివాదాల్లో చిక్కుబడిన ప్రత్యక్ష పన్ను బకాయిలు సుమారు రూ. 9.32 లక్షల కోట్లుగా ఉన్నాయి. 2020-21 బడ్జెట్‌లో వివాద్ సే విశ్వాస్ పథకాన్ని ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : వివాద్ సే విశ్వాస్ బిల్లు 2020కు ఆమోదం

**ఎప్పుడు** : మార్చి 4

**ఎవరు** : లోక్‌సభ

**ఎందుకు** : ప్రత్యక్ష పన్ను వివాదాల పరిష్కారానికి

## ఉత్తరాఖండ్ వేసవి రాజధానిగా గైర్సాయిన్

ఉత్తరాఖండ్ వేసవి రాజధానిగా చమోలీ జిల్లాలోని గైర్సాయిన్ ప్రాంతాన్ని ఎంపిక చేశారు. ఈ విషయాన్ని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి త్రివేంద్రసింగ్ రావత్ మార్చి 4న రాష్ట్ర శాసనసభలో ప్రకటించారు. చమోలి జిల్లాను వేసవి రాజధానిగా ప్రకటించాలని స్థానికులు దీర్ఘకాలంగా డిమాండ్ చేస్తున్నారు. అలాగే గైర్సాయిన్ (భరాదిసైన్)ను వేసవి రాజధానిగా ప్రకటించాలంటూ బీజేపీ ఎన్నికల తీర్మానం కూడా చేసింది. మరోవైపు గైర్సాయిన్‌ను రాష్ట్ర వేసవి రాజధానిగా ప్రకటించాలని కర్ణప్రయాగ ఎమ్మెల్యే సురేంద్రసింగ్ నేగి ఇటీవల ముఖ్యమంత్రితో సమావేశం సందర్భంగా డిమాండ్ చేసినట్లు మీడియా కథనాలు వెల్లడించాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఉత్తరాఖండ్ వేసవి రాజధానిగా గైర్సాయిన్

**ఎప్పుడు** : మార్చి 4

**ఎవరు** : ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి త్రివేంద్రసింగ్ రావత్

## క్రిప్టోకరెన్సీపై ఆర్‌బీఐ నిషేధం సరికాదు: సుప్రీం

వివాదాస్పద క్రిప్టోకరెన్సీ అంశంపై భారత సుప్రీంకోర్టు మార్చి 4న కీలక తీర్పునిచ్చింది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు.. ఈ కరెన్సీలకు సంబంధించిన సేవలను అందించవచ్చని పేర్కొంది. ఈ విషయంలో రిజర్వ్ బ్యాంక్ 2018లో జారీ చేసిన

సర్క్యులర్‌ను కోర్టు కొట్టివేసింది. క్రిప్టోకరెన్సీలపై ఆర్‌బీఐ 'నిషేధా'న్ని సవాల్ చేస్తూ.. ఇంటర్నెట్ అండ్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఐఎంఏఐ) దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది.

క్రిప్టోకరెన్సీపై కేంద్ర ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని.. ఈ నేపథ్యంలో క్రిప్టోకరెన్సీలపై రిజర్వ్ బ్యాంక్ సర్క్యులర్ సరికాదని జస్టిస్ ఆర్‌ఎఫ్ నారిమన్ సారథ్యంలోని త్రిసభ్య బెంచ్ ఉత్తర్వులిచ్చింది.

## ప్రాంతీయం

### జూలై 8న వైఎస్సార్ చిరునవ్వు ప్రారంభం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1వ తరగతి నుంచి 6వ తరగతి వరకు చదివే విద్యార్థులందరికీ ఉచితంగా దంత వైద్యం అందించేందుకు ఉద్దేశించిన 'డాక్టర్ వైఎస్సార్ చిరునవ్వు' కార్యక్రమాన్ని 2020, జూలై 8న ప్రారంభం కానుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఫిబ్రవరి 27న అధికారులను ఆదేశించారు. వైఎస్సార్ చిరునవ్వు ద్వారా ప్రతి విద్యార్థికి టూత్‌పేస్ట్, బ్రష్‌ను ఉచితంగా ఇవ్వాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో దంత వైద్య పరీక్షలు జరగాలని, 60 లక్షల మంది చిన్నారులను స్క్రీనింగ్ చేయడమే లక్ష్యంగా ముందుకెళ్లాలని చెప్పారు.

### సచివాలయాల్లో విలేజ్ క్లినిక్‌లు

రాష్ట్రంలో ప్రతి రెండు వేల జనాభాను ఒక యూనిట్‌గా తీసుకుని అక్కడి పరిస్థితులకు అనుగుణంగా విలేజ్ క్లినిక్‌ను అందుబాటులో ఉంచాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయంలో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ అందుబాటులో ఉండాలన్నారు. విలేజ్ క్లినిక్ అనేది రెఫరల్ పాయింట్‌లా ఉండాలని, ప్రతి రోగికి ప్రాథమిక వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికొక బోధనాసుపత్రి ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 2020, జూలై 8న వైఎస్సార్ చిరునవ్వు ప్రారంభం

**ఎప్పుడు** : ఫిబ్రవరి 27

**ఎవరు** : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**ఎక్కడ** : రాష్ట్ర వ్యాప్తంగా

**ఎందుకు** : రాష్ట్రంలో 1వ తరగతి నుంచి 6వ తరగతి వరకు చదివే విద్యార్థులందరికీ ఉచితంగా దంత వైద్యం అందించేందుకు

### జైలులో స్కిల్ డెవలప్‌మెంట్ యూనిట్ ఏర్పాటు

దేశంలోనే తొలిసారిగా కడప కేంద్ర కారాగారంలో రూ.4.70 కోట్ల వ్యయంతో స్కిల్ డెవలప్‌మెంట్ మాడ్యులర్ ఫర్నిచర్ యూనిట్

నెలకొల్పుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత తెలిపారు. కడప కేంద్ర కారాగారంలో ఫిబ్రవరి 28న ఆమె ఈ యూనిట్‌కు శంకుస్థాపన చేశారు. స్విట్జర్లాండ్‌లో తప్ప మరెక్కడాలేని మాడ్యులర్ ఫర్నిచర్ యూనిట్‌ను కడప కేంద్ర కారాగారంలో ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. ఖైదీలలో పరివర్తన కోసం చేపట్టిన సంస్కరణల్లో భాగంగా ఈ యూనిట్ నెలకొల్పుతున్నామన్నారు. రాబోయే నాలుగు నెలల్లో ఈ యూనిట్ పూర్తవుతుందన్నారు. ఖైదీల్లో వృత్తి నైపుణ్యం పెంపొందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : స్కిల్ డెవలప్‌మెంట్ మాడ్యులర్ ఫర్నిచర్ యూనిట్ ఏర్పాటు

**ఎప్పుడు** : ఫిబ్రవరి 28

**ఎవరు** : ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత

**ఎక్కడ** : కడప కేంద్ర కారాగారం, కడప, ఆంధ్రప్రదేశ్

**ఎందుకు** : ఖైదీల్లో వృత్తి నైపుణ్యం పెంపొందించేందుకు

## తెలంగాణలో తొలి కోవిడ్ 19 కేసు నమోదు

ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న కోవిడ్ మహమ్మారి తెలంగాణ రాష్ట్రంలోనూ ప్రవేశించింది. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో తొలి కోవిడ్ 19 కేసు నమోదైంది. దుబాయ్ నుంచి బెంగళూరు ద్వారా నగరానికి వచ్చిన 24 ఏళ్ల ఓ సాఫ్ట్ వేర్ ఇంజనీర్‌కు ఈ వైరస్ సోకినట్టు నిర్ధారణ అయింది. అయితే ప్రజలు ఎటువంటి భయాందోళనలు చెందొద్దని, ప్రభుత్వం అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుందని, వైద్య ఆరోగ్యశాఖ ఇచ్చే సూచనలు, సలహాలను పాటించాలని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేశారు. దేశంలో ఢిల్లీ, హైదరాబాద్‌లలో ఒక్కో కోవిడ్ పాజిటివ్ కేసు నమోదైందని మార్చి 2న కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : తొలి కోవిడ్ 19 కేసు నమోదు

**ఎప్పుడు** : మార్చి 2

**ఎక్కడ** : తెలంగాణ

## స్థానిక సంస్థల రిజర్వేషన్లపై హైకోర్టు కీలక తీర్పు

స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టంలోని పలు సెక్షన్లను చట్ట విరుద్ధంగా ప్రకటించింది. రిజర్వేషన్లు 50 శాతం

దాటడానికి వీల్లేదని, అలా జరగడం సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధమని స్పష్టం చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీలకు 19.08 శాతం, ఎస్టీలకు 6.77 శాతం, బీసీలకు 34 శాతం.. మొత్తం 59.85 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 2019 డిసెంబర్ 28న ప్రభుత్వం జారీ చేసిన జీవో 176ను రద్దు చేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ జితేంద్ర కుమార్ మహేశ్వరి, న్యాయమూర్తి జస్టిస్ నైనాల జయసూర్యలతో కూడిన ధర్మాసనం మార్చి 2న తీర్పు వెలువరించింది.

### కోవిడ్ 19 కట్టడికి 100 కోట్లు కేటాయింపు

తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశించిన కోవిడ్19 మహమ్మారి మరింత విస్తరించకుండా ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. వైరస్ వ్యాప్తిని నివారించేందుకు రూ.100 కోట్లు కేటాయించినట్లు తెలంగాణ వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ మార్చి 3న వెల్లడించారు. హైదరాబాద్‌లోని గాంధీ, ఫీవర్, చెస్ట్ ఆస్పత్రులు, కంటోన్మెంట్‌లోని మిలిటరీ ఆస్పత్రితోపాటు వికారాబాద్‌లోని టీబీ ఆస్పత్రిలోనూ ప్రత్యేక వార్డులను సిద్ధం చేసినట్లు చెప్పారు. అలాగే హైదరాబాద్ చుట్టు పక్కల ఉన్న ప్రైవేటు మెడికల్ అనుబంధ ఆసుపత్రుల్లో 3 వేల పడకలను అందుబాటులో ఉంచాలని యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేశామన్నారు. వాటిలో కొన్నింటిని సాధారణ ఐసొలేషన్ కోసం, కొన్నింటిని ప్రత్యేక చికిత్స కోసం ముందు జాగ్రత్తగా తీసుకున్నట్లు వివరించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : కోవిడ్ 19 కట్టడికి 100 కోట్లు కేటాయింపు

**ఎప్పుడు** : మార్చి 3

**ఎవరు** : తెలంగాణ ప్రభుత్వం

**ఎందుకు** : కోవిడ్ 19 మరింత విస్తరించకుండా చర్యలు చేపట్టేందుకు

### 26 లక్షల ఇళ్ల స్థలాల పంపిణీకి ఏపీ కేబినెట్ ఆమోదం

ఆంధ్రప్రదేశ్‌లో 2020 ఏడాది ఉగాది రోజున సుమారు 26 లక్షల మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పంపిణీకి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఎన్‌పీఆర్‌లోని కొన్ని అంశాల్లో మార్పులు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించింది. వెలగపూడిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధ్యక్షతన మార్చి 4న సమావేశమైన ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

**మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలు**

- ఏటా 6 లక్షలకుపైగా ఇళ్ల చొప్పున వచ్చే నాలుగేళ్లలో 26 లక్షల ఇళ్లు నిర్మించాలని.. వీటికి వైఎస్సార్ జగనన్న కాలనీలుగా పేరు పెట్టాలని నిర్ణయం.

- నేషనల్ పాపులేషన్ రిజిస్టర్ (ఎన్‌పీఆర్)పై మైనార్టీ వర్గాల ప్రజల్లో అభద్రతాభావం తొలగించాలంటే 2010 నాటి జనాభా గణన ప్రశ్నావళికే పరిమితం కావాలని.. ఆ మేరకు ప్రస్తుతం ఉన్న ఎన్‌పీఆర్ ప్రశ్నల నమూనాలో మార్పు చేయాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానం. అలా మార్పు చేసే వరకు ఎన్‌పీఆర్ ప్రక్రియను అభయన్స్ లో ఉంచాలని నిర్ణయం.
- పీపీపీ విధానంలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అభివృది పనులను జీఎమ్మార్ ఎయిర్‌పోర్ట్స్ లిమిటెడ్ సంస్థకు అప్పగించేందుకు ఆమోదం.
- తూర్పుగోదావరి జిల్లా కాకినాడ సమీపంలో తొండంగి మండలం కోన గ్రామం వద్ద పోర్టు నిర్మాణం కోసం 9 నెలల కాల వ్యవధిని పొడిగింపు. ఆ మేరకు కాకినాడ గేట్‌వే పోర్టు లిమిటెడ్‌కు అనుమతికి నిర్ణయం.
- కాకినాడ ఎస్ఈజెడ్ లిమిటెడ్‌లో 49 శాతం ఈక్విటీని అదానీ పోర్టు అండ్ స్పెషల్ ఎకనమిక్ జోన్ లిమిటెడ్‌కు బదిలీ చేస్తూ చేసుకున్న ఒప్పందానికి ఆమోదం.
- రామాయపట్నం, భావనపాడు, మచిలీపట్నంలలో పోర్టులను రాష్ట్ర ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.
- ఏపీ జెన్‌కో, ఏపీపీడీసీఎల్ చెరో రూ.1,000 కోట్లు చొప్పున, మొత్తంగా రూ.2 వేల కోట్ల రుణం తీసుకోవడానికి ప్రభుత్వం నుంచి బ్యాంకు గ్యారంటీ ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదించింది.

## ద్వైపాక్షికం

### భారత్‌లో యూఎస్ఐడీఎఫ్‌సీ కార్యాలయం

భారత్‌తో వాణిజ్య సంబంధాల బలోపేతానికి యునైటెడ్ స్టేట్స్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (యూఎస్ఐడీఎఫ్‌సీ) కార్యాలయాన్ని భారత్‌లో ఏర్పాటు చేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయించారు. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడి సీనియర్ సలహాదారు ఇవాంకా ట్రంప్ వెల్లడించారు. ఆర్థికపరమైన సంబంధాలను బలోపేతం చేయడమే కాకుండా మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ఈ కార్యాలయం పనిచేస్తుందన్నారు.

**భారత్‌తో బలపడిన బంధం**

భారత్ వంటి అద్భుతమైన దేశంలో తన పర్యటనతో ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతమయ్యాయని ట్రంప్ వ్యాఖ్యానించారు. ద్వైపాక్షిక సంబంధాల్లో అనూహ్యమైన పురోగతిని సాధించామని చెప్పారు. భారత్‌తో ఎన్నో వాణిజ్య కార్యకలాపాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. భారత్ పర్యటన ముగించుకొని అమెరికా చేరుకున్న ట్రంప్ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : భారత్‌లో యూఎస్ఐడీఎఫ్‌సీ కార్యాలయం ఏర్పాటు

**ఎప్పుడు** : ఫిబ్రవరి 27

**ఎవరు** : అమెరికా ప్రభుత్వం

**ఎక్కడ** : భారత్

**ఎందుకు** : భారత్‌తో వాణిజ్య సంబంధాల బలోపేతానికి

## నమస్తే ట్రంప్ టీవీ వీక్షకులు 4.60 కోట్లు

భారత ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పాల్గొన్న 'నమస్తే ట్రంప్' కార్యక్రమాన్ని 4.60 కోట్ల మంది టీవీల ద్వారా తిలకించారు. ఫిబ్రవరి 24వ తేదీన అహ్మదాబాద్‌లోని ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం మొతెరాలో జరిగిన ఈ కార్యక్రమాన్ని 180 టీవీ చానెళ్లు ప్రసారం చేశాయని బ్రాడ్‌కాస్ట్ ఆడియెన్స్ రీసెర్చ్ కౌన్సిల్(బీఏఆర్‌సీ) తెలిపింది. దేశవ్యాప్తంగా 4.60 కోట్ల మంది ఈ కార్యక్రమాన్ని తిలకించారని, 1,169 కోట్ల వ్యూయింగ్ మినిట్స్ నమోదైనట్లు పేర్కొంది. నమస్తే ట్రంప్ కార్యక్రమంలో భాగంగా 1.25 లక్షల మంది హాజరైన జన సందోహాన్ని ఉద్దేశించి ట్రంప్, మోదీ ప్రసంగించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : నమస్తే ట్రంప్ కార్యక్రమం టీవీ వీక్షకులు 4.60 కోట్లు

**ఎప్పుడు** : ఫిబ్రవరి 24

**ఎవరు** : బ్రాడ్‌కాస్ట్ ఆడియెన్స్ రీసెర్చ్ కౌన్సిల్(బీఏఆర్‌సీ)

**ఎక్కడ** : మొతెరా క్రికెట్ స్టేడియం, అహ్మదాబాద్, గుజరాత్

## యూకే విద్యార్థి వీసాల్లో భారత్‌కు తొలిస్థానం

బ్రిటన్ విద్యార్థి వీసా పొందిన విదేశీయుల్లో భారతీయులు తొలిస్థానంలో నిలిచారు. ఆఫీస్ ఫర్ నేషనల్ స్టాటిస్టిక్స్(ఒఎన్‌ఎస్) ఈ విషయాన్ని వెల్లడించింది. ఓఎన్ఎస్ తాజాగా వెలువరించిన గణాంకాల ప్రకారం 2019లో 37,500 మంది భారతీయ విద్యార్థులకు టయర్-4(విద్యార్థి) వీసాలు దక్కాయి. 8 ఏళ్లతో పోలిస్తే ఇదే అత్యధికం. వృత్తి నిపుణులకిచ్చే టయర్-2 వీసాల్లో సగం భారతీయులకే దక్కాయి. ఈ విభాగంలో భారతీయులు 57వేల వీసాలతో టాప్‌లో నిలిచారు. 2019 ఏడాది ఏడాది 5.15 లక్షల మంది భారతీయులకు పర్యాటక వీసా ఇచ్చినట్లు తెలిపింది. అంతకు ముందుతో పోలిస్తే ఇది 8 శాతం ఎక్కువని వివరించింది. మొత్తమ్మీద భారతీయుల వీసా దరఖాస్తులను 95 శాతం వరకు ఆమోదించినట్లు తెలిపింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : యూకే విద్యార్థి వీసాల్లో భారత్‌కు తొలిస్థానం

**ఎప్పుడు** : ఫిబ్రవరి 27

**ఎవరు** : ఆఫీస్ ఫర్ నేషనల్ స్టాటిస్టిక్స్(ఓఎన్ఎస్)

## 6 అపాచీ, 24 రోమియో హెలికాప్టర్ల కొనుగోలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత పర్యటన సందర్భంగా ఫిబ్రవరి 25న ఢిల్లీలోని హైదరాబాద్ హౌజ్‌లో కీలక ద్వైపాక్షిక అంశాలపై సమగ్రంగా ప్రతినిధుల స్థాయి చర్చలు జరిగాయి. చర్చల్లో ప్రధాని మోదీ, ట్రంప్ కూడా పాల్గొన్నారు. ఇరు దేశాల మధ్య 'అంతర్గత భద్రత, రక్షణ, ఇంధనం, సాంకేతికత, ప్రజల మధ్య సంబంధాలు' అనే ఐదు ప్రధాన రంగాల్లో సహకారానికి సంబంధించి చర్చలు జరిగాయి. చర్చల అనంతరం, ఇరు దేశాల మధ్య ముఖ్యమైన రక్షణ ఒపప్పందంతో పాటు ఇంధన, ఆరోగ్య రంగాల్లో మూడు ఒపప్పదాలు కుదిరాయి.

**ఒపప్పదం: 1**

మానసిక ఆరోగ్యానికి సంబంధించి ఇరు దేశాల ఆరోగ్య శాఖల మధ్య ఒక ఎంఓయూ కుదిరింది. భారత్‌కు చెందిన సెంట్రల్ డ్రగ్స స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్, అమెరికాకు చెందిన ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ మధ్య వైద్య ఉత్పత్తుల రక్షణకి సంబంధించి ఎంఓయూపై సంతకాలు జరిగాయి.

**ఒపప్పదం: 2**

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, ఎగ్జాన్ మొబిల్ ఇండియా ఎల్ఎన్‌జీ లిమిటెడ్, చార్ట్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్‌ల మధ్య సహకారానికి సంబంధించి ఒక లెటర్ ఆఫ్ కోఆపరేషన్‌పై సంతకాలు జరిగాయి.

**ఒపప్పదం: 3**

మోదీతో చర్చల అనంతరం ట్రంప్ మాట్లాడుతూ.. 300 కోట్ల డాలర్లకు పైగా విలువైన అత్యాధునిక రక్షణ ఉత్పత్తుల కొనుగోలుకు సంబంధించి ఒపప్పదాలు కుదిరాయన్నారు. ఈ ఒపప్పదంలో భాగంగా, 260 కోట్ల డాలర్ల విలువైన 24 ఎంహెచ్ -60 రోమియో హెలికాప్టర్లను భారతీయ నౌకాదళం కోసం లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ నుంచి భారత్ కొనుగోలు చేయనుంది. అలాగే, 80 కోట్ల డాలర్ల విలువైన ఆరు ఏహెచ్-64ఈ అపాచీ హెలికాప్టర్లను ఆర్మీ అవసరాల కోసం ప్రఖ్యాత బోయింగ్ సంస్థ నుంచి కొనుగోలు చేస్తుంది. సముద్రం అడుగున దాగున్న జలాంతర్గాములను సైతం గుర్తించి దాడి చేయగలగడం రోమియో సత్తా కాగా.. లేజర్ల పర్యవేక్షణలో గుళ్ల వర్షం కురిపించగలగడం అపాచీ ప్రత్యేకత.

**అపాచీ ఏహెచ్-64ఈ విశేషాలు**

- తయారీ సంస్థ: బోయింగ్ సంస్థ
- ప్రయాణించగలిగే సిబ్బంది సంఖ్య: 2
- పొడవు: 17.7 మీటర్లు; ఎత్తు: 5 మీటర్లు; రోటర్ వ్యాసం: 14.6

- ఒట్టి హెలికాప్టర్ బరువు: 5170 కిలోలు
- ఆయుధాలన్నీ ఎక్కించిన తరువాత బరువు: 10,439 కిలోలు
- నిలువుగా పైకి ఎగబాకే వేగం నిమిషానికి: 2,000 అడుగులు
- ఇంజిన్ల సంఖ్య: 2 (జనరల్ ఎలక్ట్రిక్ టీ-700 టర్బోషాఫ్ట్)
- గరిష్ట వేగం: 284 కి.మీ
- ఆయుధ సంపత్తి: 30 మిల్లీమీటర్ల ఫిరంగి గుళ్లు (1200 రౌండ్లు)
- క్షిపణుల్లో రకాలు : 16 ట్యాంకు విధ్వంసక క్షిపణులు
- ఏఐఎం 92 స్టింగర్ మిస్త్రాల్, క్షిపణులు నాలుగు చొప్పున బిగించుకోవచ్చు. లేదంటే రెండు ఏఐఎం-9 సైడ్ విండర్ క్షిపణులు ఉపయోగించుకోవచ్చు.
- ఏజీఎం-122 సైడ్ ఆర్మ్ యాంటీ రేడియేషన్ క్షిపణులు రెండు చొప్పున ఏర్పాటు చేసుకోవచ్చు. లేజర్లు, పరారుణ కాంతుల సాయంతో లక్ష్యాలను గుర్తించవచ్చు. ఏ లక్ష్యాలపై గురిపెట్టాలో కూడా నిర్ణయించవచ్చు.

**ఎంహెచ్60 రోమియో విశేషాలు**

- తయారీ సంస్థ: లాక్‌హీడ్ మార్టిన్
- పరిధి: 834 కి.మీ
- ఎత్తు: 5.1 మీటర్లు; పొడవు: 19.76 మీటర్లు; వెడల్పు: 16.35 మీటర్లు
- పైకి ఎగబాక గలిగే వేగం సెకనుకు: 8.38 మీటర్లు
- బరువు దాదాపుగా: 10,350 కిలోలు
- జలాంతర్గాములను గుర్తించగలదు వెతుకులాట, రక్షణ వంటి కార్యకలాపాలకూ వాడుకోవచ్చు.
- అత్యాధునిక యుద్ధ వ్యవస్థలన్నీ దీని సొంతం. ఒక్కసారి నింగికి ఎగిరితే 3.30 గంటల సమయం యుద్ధంలో పాల్గొనగలదు.
- ఎంహెచ్-60 రోమియో హెలికాప్టర్లు అందుబాటులోకి వస్తే...భారత నావికాదళంలోని వెస్ట్‌ల్యాండ్ సీకింగ్ హెలికాప్టర్లు (బ్రిటన్ తయారీ)ల వాడకం ఆగిపోతుంది. దశాబ్దాలుగా సేవలందిస్తున్న సీ కింగ్ నిర్వహణ వ్యయం తడిసి మోపెడు అవుతూండటం దీనికి ఒక కారణం.

**ద. కొరియా, జపాన్ వీసా నిలిపివేత: భారత్**

కోవిడ్ 19(కరోనా వైరస్) బారిన పడిన దేశాల సంఖ్య పెరిగిపోతూ ఉండడంతో భారత్ అప్రమత్తమైంది. దక్షిణ కొరియా, జపాన్ దేశాల నుంచి వచ్చే వారి వీసాలను ఫిబ్రవరి 28 నుంచి తాత్కాలికంగా నిలిపివేసింది. దక్షిణ కొరియాలో ఇప్పటివరకు 13 మంది

ఈ వ్యాధితో మరణిస్తే, కేసులు 2 వేలు దాటిపోయాయి. జపాన్ షిప్‌లో ఉన్న ప్రయాణికుల్లో కూడా చాలా మందికి కరోనా వైరస్ సోకింది. ఇప్పటివరకు 57 దేశాలకు ఈ వ్యాధి వ్యాపించింది. ఇటలీ, ఇరాన్‌లో కూడా కేసులు భారీగా పెరిగాయి.

**జెనీవా ఆటో షో రద్దు**

కోవిడ్-19 వైరస్(కరోనా) నేపథ్యంలో ఎగ్జిబిషన్ల వంటి కార్యక్రమాలను నిషేధించినట్లు స్విస్ ప్రభుత్వ ఫిబ్రవరి 28న నిషేధాన్ని ప్రకటించింది. ఈ వ్యాధి సోకకుండా ఉండేందుకు 1,000 మందికి మించిన జనసమూహాలు ఉండ కూడదని వెల్లడించింది. దీంతో 2020, మార్చి 5 నుంచి 15 వరకు జరగాల్సిన జెనీవా ఆటో షో రద్దు అయ్యింది. ఇప్పటికే 15 కేసులను స్విస్ ప్రభుత్వ గుర్తించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : దక్షిణ కొరియా, జపాన్ దేశీయుల వీసా నిలిపివేత

**ఎప్పుడు** : ఫిబ్రవరి 28

**ఎవరు** : భారత్

**ఎందుకు** : కోవిడ్-19 విజృంభణ నేపథ్యంలో

## ఆర్థికం

### భారత జీడీపీ వృద్ధి రేటు 4.9 శాతమే: ఫిచ్

భారత జీడీపీ వృద్ధి రేటు 2019-20 ఆర్థిక సంవత్సరానికి 5.1 శాతంగా ఉండొచ్చన్న గత అంచనాను 4.9 శాతానికి తగ్గిస్తున్నట్టు ఫిచ్ సొల్యూషన్స్ మార్చి 2న ప్రకటించింది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ వృద్ధి అంచనాలను కూడా గతంలో వేసిన 5.9 శాతం నుంచి 5.4 శాతానికి తగ్గిస్తున్నట్లు తెలిపింది. దేశీయంగా డిమాండ్ బలహీనంగా ఉండడం, కరోనా వైరస్ కారణంగా సరఫరా పరంగా అడ్డంకులతో తయారీ రంగం ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నట్టు ఫిచ్ పేర్కొంది.

**5.1 శాతానికి కుదింపు: ఓఈసీడీ**

కోవిడ్ 19(కరోనా వైరస్) రిస్క్ కారణంగా 2020-21 ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి అంచనాలను 5.1 శాతానికి కుదించినట్లు ఆర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఓఈసీడీ) తెలిపింది. గతంలో ఇది 6.2 శాతంగా ఉంటుందని అంచనా వేసింది. ఆర్థిక మార్కెట్లు, పర్యాటక రంగం, సరఫరా వ్యవస్థల్లో సమస్యలు మొదలైన అంశాల వల్ల జీ20 దేశాల వృద్ధి రేటు మందగించవచ్చని తెలిపింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 2019-20లో భారత జీడీపీ వృద్ధి రేటు 4.9 శాతమే

**ఎప్పుడు** : మార్చి 2

**ఎవరు** : ఫిచ్ సొల్యూషన్స్

**ఎందుకు** : తయారీ రంగం ఒత్తిళ్లను ఎదుర్కొంటునప్నదున

## మహిళలకు రూ. 17వేల కోట్ల రుణాలు

స్టాండప్ ఇండియా పథకం కింద రుణాలు పొందిన వారిలో దాదాపు 81 శాతం మంది మహిళలు ఉన్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించింది. నాలుగేళ్ల వ్యవధిలో వారు రూ. 16,712 కోట్ల రుణాలు పొందినట్లు వివరించింది. '2020 ఫిబ్రవరి 17 నాటికి స్టాండప్ ఇండియా స్కీమ్ కింద ఖాతాదారుల్లో 81 శాతం మంది మహిళలు ఉన్నారు. 73,155 ఖాతాలు మహిళల పేరిట ఉన్నాయి. మహిళలు సాధికారతతో మరింత మెరుగైన జీవితాన్ని సాగించేందుకు, వ్యాపారవేత్తలుగా తమ ఆకాంక్షలను సాకారం చేసుకునేందుకు ఈ పథకం తోడ్పడింది' అని ఒక ప్రకటనలో పేర్కొంది.

**2016 ఏప్రిల్ 5న ప్రారంభం..**

ప్రతి బ్యాంకు శాఖ పరిధిలో మహిళలు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారు కొత్తగా సంస్థను ప్రారంభించేందుకు.. కనీసం ఒక్కరికైనా రూ. 10 లక్షల నుంచి రూ. 1 కోటి దాకా రుణాలిచ్చే ఉద్దేశంతో 2016 ఏప్రిల్ 5న స్టాండప్ ఇండియా స్కీమ్‌ను కేంద్రప్రభుత్వ ప్రారంభించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : మహిళలకు రూ. 16,712 కోట్ల రుణాలు

**ఎప్పుడు** : మార్చి 3

**ఎవరు** : కేంద్ర ఆర్థిక శాఖ

**ఎక్కడ** : స్టాండప్ ఇండియా పథకం కింద

## బ్యాంకుల విలీన ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం

ప్రభుత్వ రంగంలోని 10 బ్యాంకులను నాలుగు కింద విలీనం చేసే ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ మార్చి 4న ఆమోదముద్ర వేసింది. బ్యాంకుల విలీన నిర్ణయం 2020, ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. భారీ స్థాయికి చేరడం ద్వారా మెగా బ్యాంకులు.. ఇటు దేశీయంగాను, అటు అంతర్జాతీయంగాను మరింతగా పోటీపడగలవని, వ్యయాలు తగ్గించుకోగలవని ఆమె పేర్కొన్నారు. తాజా విలీనంతో ప్రభుత్వ రంగంలో ఏడు భారీ బ్యాంకులు, అయిదు చిన్న స్థాయి బ్యాంకులు మిగలనున్నాయి. మరోవైపు, ప్రభుత్వ రంగ విమానయాన సంస్థ ఎయిరిండియాలో ప్రవాస భారతీయులు (ఎన్నారై) 100 శాతం వాటాలు కొనుగోలు చేసేందుకు అనుమతులివ్వాలని కేబినెట్ నిర్ణయించింది.

కన్సాలిడేషన్ ప్రణాళిక ప్రకారం ఆంధ్రా బ్యాంకు.. కార్పొరేషన్ బ్యాంకును యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనం

చేయనున్నారు. అలాగే ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్.. యునైటెడ్ బ్యాంక్‌ను పంజాబ్ నేషనల్ బ్యాంకులో, సిండికేట్ బ్యాంకును కెనరా బ్యాంకులో, అలహాబాద్ బ్యాంకును ఇండియన్ బ్యాంకులో కలపనున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : బ్యాంకుల విలీన ప్రతిపాదనకు ఆమోదం

**ఎప్పుడు** : మార్చి 4

**ఎవరు** : కేంద్ర కేబినెట్

**ఎందుకు** : ప్రభుత్వ రంగంలోని 10 బ్యాంకులను నాలుగు కింద విలీనం చేసేందుకు

## సైన్స్ అండ్ టెక్నాలజీ

### హెచ్ఏఎల్‌లో అపాచీ తరహా హెలికాప్టర్ల తయారీ

అమెరికా విమాన తయారీ సంస్థ బోయింగ్‌కు చెందిన అపాచీ హెలికాప్టర్లకు దీటుగా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో మధ్య తరహా మిలటరీ హెలికాప్టర్లను తయారు చేయడానికి హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్) సన్నాహాలు చేస్తోంది. 2027 కల్లా ఈ సైనిక హెలికాప్టర్లను తయారు చేసి భారత అమ్ముల పొదిలో చేర్చడానికి క్షేత్రస్థాయిలో పని ప్రారంభించినట్లు హాల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మాధవన్ మార్చి 1న వెల్లడించారు. రానున్న సంవత్సరాల్లో భారత్‌లోని త్రివిధ బలగాలకు అవసరమైన హెలికాప్టర్లను తామే రూపొందించడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.

**2023 నాటికి..**

ప్రభుతంవ్ర అనుమతినిస్తే 500 యూనిట్లలో హెలికాప్టర్‌కు సంబంధించిన తొలి నమూనా పని 2023 నాటికి పూర్తయ్యేలా హాల్ లక్ష్యంగా నిర్ణయించింది. మి-17 స్థానంలో 10-12 టన్నుల కేటగిరీలో హెలికాప్టర్ల తయారీపై హాల్ దృష్టి పెట్టింది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో 500 హెలికాప్టర్ల తయారు చేయగలిగితే విదేశాల నుంచి రూ. 4 లక్షల కోట్లకు పైగా విలువైన దిగుమతుల్ని నిరోధించవచ్చునని మాధవన్ వెల్లడించారు. తేజస్ యుద్ధ విమానాల తయారీ తర్వాత హాల్ చేపట్టిన అతి పెద్ద ప్రాజెక్టు ఇదే.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : హెచ్ఏఎల్‌లో అపాచీ తరహా హెలికాప్టర్ల తయారీ

**ఎప్పుడు** : మార్చి 1

**ఎవరు** : హాల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మాధవన్

**ఎందుకు** : భారత్‌లోని త్రివిధ బలగాలకు అవసరమైన హెలికాప్టర్లను అందించేందుకు

### ఐ-టీఐసీ ఫౌండేషన్‌తో ఎన్ఎండీసీ ఎంఓయూ

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, స్టార్టప్స్‌ను ప్రోత్సహించేందుకు నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండీసీ) ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెంటర్ (ఎన్ఐసీఈ)ను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన ఐ-టీఐసీ ఫౌండేషన్‌తో ఎంవోయూ కుదుర్చుకుంది. ఐదేళ్ల ఇంక్యుబేషన్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఎన్ఎండీసీ ఐఐటీ-హైదరాబాద్ ప్రాంగణంలో స్టార్టప్ ఎకో సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తుందని ఎన్ఎండీసీ సీఎండీ ఎన్ బైజేంద్ర కుమార్ మార్చి 2న తెలిపారు. ఇంజనీరింగ్, టెక్నాలజీ, సర్వీసెస్ రంగాల్లో వినూత్న, సరికొత్త సాంకేతికత స్టార్టప్స్‌ను ప్రోత్సహిస్తుందని.. ఐదేళ్ల ఇంక్యుబేషన్ ప్రోగ్రామ్‌కు ఎన్ఎండీసీ రూ.10 కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు. తొలి దశలో 15 స్టార్టప్స్‌లకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించామన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఐ-టీఐసీ ఫౌండేషన్‌తో ఎంవోయూ

**ఎప్పుడు** : మార్చి 2

**ఎవరు** : నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండీసీ)

**ఎందుకు** : ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెంటర్ (ఎన్ఐసీఈ) ఏర్పాటుకు

### 300 కోట్ల ఏళ్లకు పూర్వం భూమి జలమయం

దాదాపు 300 కోట్ల సంవత్సరాల కింద భూమి పూర్తిగా నీటితో కప్పి ఉండేదని ఓ తాజా అధ్యయనంలో తేలింది. ఈ అధ్యయనం ద్వారా భూమిపై ఏక కణజీవులు ఎక్కడ, ఎలా పరిణామం చెందాయో పరిశోధకులు తెలుసుకునే వీలుంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. 'నేచర్ జియోసైన్స్ జర్నల్'లో ఈ అధ్యయన వివరాలు ప్రచురితమయ్యాయి. పురాతన భూగోళం ఎలా ఉండేదన్న చర్చలకు ఈ అధ్యయనం ద్వారా సమాధానం దొరికినట్లయిందని అమెరికాలోని కొలరాడో వర్సిటీకి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ బోస్‌వెల్ వివరించారు. ఆస్ట్రేలియాలోని పనోరమా జిల్లాలో ఉన్న కొండలు, పర్వతాలు ఒకప్పుడు నదీ ప్రవాహాల కారణంగా ఏర్పడి ఉంటాయని అయోవా స్టేట్ వర్సిటీకి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ జాన్సన్ తెలిపారు.

## అవార్డులు

### ఏపీఎస్ఆర్టీసీకి స్మార్ట్ మొబిలిటీ ప్రాజెక్టు అవార్డు

స్మార్ట్ సిటీ ఎంపవరింగ్ ఇండియా అవార్డులు-2019లో భాగంగా స్మార్ట్ మొబిలిటీ ప్రాజెక్టు విభాగంలో ఏపీఎస్ఆర్టీసీ అవార్డు గెలుచుకుంది. ఏపీఎస్ఆర్టీసీలో వెహికల్ ట్రాకింగ్ అండ్ ప్యాసింజర్ ఇన్ఫర్మేషన్ సిస్టంను ప్రవేశపెట్టి సమర్థంగా అమలు పరిచినందుకుగాను ఈ అవార్డు లభించింది. ఈ పోటీల్లో మొత్తం దేశంలోని పది ఆర్టీసీలు పాల్గొన్నాయి. ప్రథమ స్థానంలో ఏపీఎస్ఆర్టీసీ నిలవగా, ద్వితీయ స్థానంలో కేఎస్ఆర్టీసీ నిలిచింది. ఢిల్లీలో ఫిబ్రవరి 28న జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో

కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పురి చేతుల మీదుగా అధికారులు సుధాకర్, శ్రీనివాసరావులు ఈ అవార్డును అందుకున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఏపీఎస్ఆర్టీసీకి స్మార్ట్ మొబిలిటీ ప్రాజెక్టు అవార్డు

**ఎప్పుడు** : ఫిబ్రవరి 28

**ఎవరు** : స్మార్ట్ సిటీ ఎంపవరింగ్ ఇండియా

**ఎక్కడ** : న్యూఢిల్లీ

**ఎందుకు** : వెహికల్ ట్రాకింగ్ అండ్ ప్యాసింజర్ ఇన్ఫర్మేషన్ సిస్టంను సమర్థంగా అమలు పరిచినందుకుగాను

## జాతీయ సైన్స్ దినోత్సవ అవార్డుల ప్రదానం

జాతీయ సైన్స్ దినోత్సవం(ఫిబ్రవరి 28) సందర్భంగా భారతీయ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పరిశోధనలు, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా పరిశోధన పత్రాలను ప్రచురించిన పలువురికి అవార్డులు అందజేశారు. దేశ రాజధాని నగరం ఢిల్లీలో ఫిబ్రవరి 28న జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను అందజేశారు. పోస్ట్ డాక్టర్ ఫెలో (పీడీఎఫ్) విభాగంలో తిరుపతి ఐఐఎస్ఈఆర్‌కి చెందిన డాక్టర్ హర్షిణి చక్రవర్తి, మద్రాస్ ఐఐటీకి చెందిన డాక్టర్ శిరీష బొడ్డపాటి అవ్సార్ (అగుమెటింగ్ రైటింగ్ స్కిల్స్ ఫర్ అర్టిక్యులేటింగ్ రీసెర్చ్) అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు.

**పరిశోధనల్లో మహిళలు 15 శాతమే**

సైన్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్రపతి కోవింద్ మాట్లాడుతూ... శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మహిళలు తక్కువ సంఖ్యలో ఉన్నారని వ్యాఖ్యానించారు. పరిశోధన, అభివృద్ధి రంగాల్లో మహిళలు 15 శాతానికే పరిమితం అయ్యారని పేర్కొన్నారు. దేశంలోని పరిశోధన, అభివృద్ధి సంస్థల్లో లింగ సమానత్వం, అభివృద్ధికి సంబంధించి మూడు కార్యక్రమాలను కోవింద్ ప్రారంభించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : జాతీయ సైన్స్ దినోత్సవ అవార్డుల ప్రదానం

**ఎప్పుడు** : ఫిబ్రవరి 28

**ఎవరు** : రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

**ఎక్కడ** : న్యూఢిల్లీ

# క్రీడలు

## దుబాయ్ వేదికగా ఆసియా కప్: బీసీసీఐ

2020, సెప్టెంబరులో జరగాల్సిన ఆసియా కప్ వేదిక మారింది. ఈ టోర్నీ పాకిస్తాన్‌లో జరగాల్సి ఉండగా.. పాక్‌లో ఆడలేమంటూ బీసీసీఐ అభ్యంతరం వ్యక్తం చేసిన నేపథ్యంలో మార్పు అనివార్యమైంది. ఈ టోర్నీ యూఏఈలోని దుబాయ్‌లో జరుగుతుందని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ ఫిబ్రవరి 28న వెల్లడించాడు. భారత్, పాక్‌ల మధ్య సంబంధాలు దెబ్బతినడంతో ఇరు జట్ల మధ్య 2012-13 నుంచి ద్వైపాక్షిక సిరీస్‌లు జరగడం లేదు. కేవలం ఐసీసీ టోర్నీల్లో మాత్రం తలపడుతున్నాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఆసియా కప్ 2020

**ఎప్పుడు** : ఫిబ్రవరి 28

**ఎవరు** : బీసీసీఐ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ

**ఎక్కడ** : దుబాయ్, యూఏఈ

## షూటింగ్ ప్రపంచ కప్ నుంచి వైదొలిగిన భారత్

సైప్రస్ వేదికగా 2020, మార్చి 4 నుంచి 13 వరకు జరిగే షూటింగ్ ప్రపంచ కప్ నుంచి భారత్ వైదొలిగింది. కోవిడ్-19 విజృంభిస్తున్న నేపథ్యంలో భారత షూటర్ల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు భారత జాతీయ రైఫిల్ సంఘం ఫిబ్రవరి 28న తెలిపింది. కోవిడ్-19 రోజు రోజుకు విస్తరిస్తున్న తరుణంలో భారత ఆరోగ్య మంత్రిత్వ శాఖ కొన్ని దేశాలకు భారతీయులు ప్రయాణం చేయకుండా ఉంటేనే మంచిదంటూ ఫిబ్రవరి 26న తెలిపింది. ఆ దేశాల జాబితాలో సైప్రస్ ఉండటంతో భారత షూటర్లు షూటింగ్ ప్రపంచ కప్ ఈవెంట్‌కు దూరమయ్యారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : షూటింగ్ ప్రపంచ కప్ నుంచి వైదొలిగిన భారత్

**ఎప్పుడు** : ఫిబ్రవరి 28

**ఎక్కడ** : సైప్రస్

**ఎందుకు** : కోవిడ్-19 విజృంభణ నేపథ్యంలో

## ఒలింపిక్ చాంపియన్ సున్ యాంగ్‌పై నిషేధం

మూడు సార్లు ఒలింపిక్ స్వర్ణ పతక విజేత, చైనా ఫ్రీ స్టయిల్ స్విమ్మర్ సున్ యాంగ్‌పై కోర్ట్ ఆఫ్ ఆర్బిటరేషన్ ఫర్ స్పోర్ట్ (సీఏఎస్) ఫిబ్రవరి 28న ఎనిమిదేళ్ల నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. 2018 సెప్టెంబర్‌లో అతడి నుంచి శాంపిల్స్‌ను సేకరించడానికి

వెళ్లిన ప్రపంచ డోపింగ్ నిరోధక సంస్థ (వాడా) ప్రతినిధులకు సహకరించకుండా... వారు సేకరించిన శాంపిల్స్‌ను నాశనం చేశాడనే అభియోగంతో సీఏఎస్ అతడిపై విచారణ చేపట్టింది. తాజాగా ఆ ఘటనలో సున్ యాంగ్‌ను దోషిగా తేలుస్తూ... అతడిపై ఎనిమిదేళ్ల నిషేధం విధించింది. 2014లో కూడా సున్ డోపింగ్‌లో పట్టుబడి నిషేధాన్ని ఎదుర్కొన్నాడు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఒలింపిక్ చాంపియన్ సున్ యాంగ్‌పై ఎనిమిదేళ్ల నిషేధం

**ఎప్పుడు** : ఫిబ్రవరి 28

**ఎవరు** : కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్ (సీఏఎస్)

## బ్యాడ్మింటన్ సింగిల్స్ కోచ్‌గా సాంటోసో

భారత బ్యాడ్మింటన్ సింగిల్స్ కోచ్‌గా ఇండోనేసియాకు చెందిన అగుస్ డ్వి సాంటోసోను ఎంపిక చేస్తూ కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ఫిబ్రవరి 28న నిర్ణయం తీసుకుంది. సాంటోసో టోక్యో ఒలింపిక్స్ ముగిసే వరకు కోచ్‌గా సేవలు అందించనున్నాడు. అతడి పర్యవేక్షణలో ప్రపంచ చాంపియన్ పీవీ సింధుతో పాటు ఇతర సింగిల్స్ షట్లర్లు కూడా టోక్యో కోసం సిద్ధమవుతారు.ఒలింపిక్స్ వరకు సాంటోసోకు నెలకు 8 వేల డాలర్లు (సుమారు రూ.5.8 లక్షలు ) చెల్లించనున్నారు. భారత బ్యాడ్మింటన్ సింగిల్స్ కోచ్‌గా ఉన్న కిమ్ జి హ్యూన్(దక్షిణ కొరియా) 2019, సెప్టెంబర్ 24న తన పదవికి రాజీనామా చేశారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : భారత బ్యాడ్మింటన్ సింగిల్స్ కోచ్‌గా ఎంపిక

**ఎప్పుడు** : ఫిబ్రవరి 28

**ఎవరు** : అగుస్ డ్వి సాంటోసో

## ఖేలో ఇండియా చాంపియన్‌గా పంజాబ్ వర్సిటీ

తొలిసారి నిర్వహించిన ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్‌లో పంజాబ్ యూనివర్సిటీ జట్టు ఓవరాల్ చాంపియన్‌గా నిలిచింది. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో మార్చి 1న ముగిసిన ఈ క్రీడల్లో పంజాబ్ వర్సిటీ మొత్తం 46 పతకాలు సాధించింది. ఇందులో 17 స్వర్ణాలు, 19 రజతాలు, 10 కాంస్యాలు ఉన్నాయి. ముగింపు ఉత్సవానికి ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, కేంద్ర క్రీడల మంత్రి కిరణ్ రిజిజు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు ట్రోఫీలు అందజేశారు. మొత్తం పది రోజులపాటు జరిగిన ఈ క్రీడల్లో 64 యూనివర్సిటీలు కనీసం ఒక స్వర్ణమైనా సాధించాయి. 113 యూనివర్సిటీలు కనీసం ఒక కాంస్యమైనా గెలిచాయి.

ఈ క్రీడల్లో ఏపీకి చెందిన నాగార్జున వర్సిటీ నాలుగు పతకాలతో (స్వర్ణం, రజతం, రెండు కాంస్యాలు) 38వ ర్యాంక్‌లో... ఆంధ్ర వర్సిటీ రెండు పతకాలతో (స్వర్ణం, కాంస్యం) 50వ ర్యాంక్‌లో... కృష్ణా వర్సిటీ రెండు రజతాలతో 72వ ర్యాంక్‌లో... డాక్టర్ బీఆర్

అంబేడ్కర్ వర్సిటీ ఒక కాంస్యంతో 97వ ర్యాంక్‌లో నిలిచాయి. తెలంగాణకు చెందిన ఉస్మానియా వర్సిటీ రెండు పతకాలతో (స్వర్ణం, రజతం) 45వ ర్యాంక్‌లో... పాలమూరు వర్సిటీ ఒక రజతంతో 81వ ర్యాంక్‌లో నిలిచాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ చాంపియన్

**ఎప్పుడు** : మార్చి 1

**ఎవరు** : పంజాబ్ యూనివర్సిటీ జట్టు

**ఎక్కడ** : భువనేశ్వర్, ఒడిశా

## జకోవిచ్‌కు దుబాయ్ ఓపెన్ చాంపియన్‌షిప్

ప్రపంచ నెం.1, సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్ కెరీర్‌లో 79వ టైటిల్ సాధించాడు. భారత కాలమానం ప్రకారం ఫిబ్రవరి 29న ముగిసిన దుబాయ్ ఓపెన్ చాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ తుదిపోరులో జకోవిచ్ 6-3, 6-4తో స్టెఫానో సిట్సిపాస్(గ్రీస్)పై గెలుపొందాడు. సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో విజేతగా నిలిచి.. నాదల్ నుంచి తిరిగి నెం.1 ర్యాంకును సొంతం చేసుకున్న జకోవిచ్ తాజా టైటిల్ ద్వారా తన అగ్రస్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకున్నాడు. ఈ సీజన్‌లో జకోవిచ్‌కు ఇది వరుసగా 18వ విజయం.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : దుబాయ్ ఓపెన్ చాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ విజేత

**ఎప్పుడు** : ఫిబ్రవరి 29

**ఎవరు** : నొవాక్ జకోవిచ్

**ఎక్కడ** : దుబాయ్, యూఏఈ

## రాఫెల్ నాదల్‌కు మెక్సికో ఓపెన్ టైటిల్

ప్రపంచ రెండో ర్యాంకర్, స్పెయిన్ టెన్నిస్ స్టార్ రాఫెల్ నాదల్ 2020 ఏడాది తన ఖాతాలో తొలి టైటిల్‌ను జమ చేసుకున్నాడు. మెక్సికోలోని అకాపుల్కోలో మార్చి 1న ముగిసిన మెక్సికో ఓపెన్ ఏటీపీ-500 టోర్నీలో 33 ఏళ్ల నాదల్ చాంపియన్‌గా నిలిచాడు. ఏకపక్షంగా జరిగిన ఫైనల్లో నాదల్ 6-3, 6-2తో టేలర్ ఫ్రిట్జ్ (అమెరికా)పై గెలిచాడు. మెక్సికో ఓపెన్‌ను నాదల్ నెగ్గడం ఇది మూడోసారి. గతంలో నాదల్ 2013, 2015లలో విజేతగా నిలిచాడు. ఓవరాల్‌గా నాదల్ కెరీర్‌లో ఇది 85వ సింగిల్స్ టైటిల్. విజేతగా నిలిచిన నాదల్‌కు 3,72,785 డాలర్ల ప్రైజ్‌మనీ (రూ. 2 కోట్ల 69 లక్షలు)తోపాటు 500 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : మెక్సికో ఓపెన్ ఏటీపీ-500 టోర్నీ టైటిల్ విజేత

**ఎప్పుడు** : మార్చి 1

**ఎవరు** : రాఫెల్ నాదల్

**ఎక్కడ** : అకాపుల్కో, మెక్సికో

## ప్రపంచకప్ ఆర్చరీ టోర్నీకి జ్యోతి సురేఖ

ఆంధ్రప్రదేశ్ ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ జాతీయ సెలెక్షన్ ట్రయల్స్‌లో సరికొత్త రికార్డు నమోదు చేసి ఆర్చరీ ప్రపంచకప్‌కు ఎంపికైంది. 2020, మే 11 నుంచి 17 వరకు టర్కీలోని అంటాల్యాలో జరిగే రెండో ప్రపంచకప్‌లో జ్యోతి సురేఖ కాంపౌండ్ విభాగంలో భారత్ తరఫున బరిలోకి దిగనుంది. ప్రపంచకప్‌లలో పాల్గొనే భారత జట్ల ఎంపిక కోసం హరియాణాలో మార్చి 2న ముగిసిన సెలక్షన్ ట్రయల్స్‌లో సురేఖ రెండు కొత్త జాతీయ రికార్డులు నమోదు చేయడంతోపాటు టాప్ ర్యాంక్‌లో నిలిచింది.

సెలెక్షన్ ట్రయల్స్‌లో 12/12 పాయింట్లతో సురేఖ నంబర్‌వనగా నిలిచింది. అనంతరం 709/720 స్కోరుతో తన పేరిట ఉన్న రికార్డును (707/720)ను తిరగరాసింది. డబుల్ ఫిఫ్టీ రౌండ్‌లో 1411/1440 స్కోరుతో తన రికార్డు (1405/1440)ను తానే బద్ధలు కొట్టింది. ప్రపంచ రికార్డు (1412)కు చేరువగా వచ్చింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : అంటాల్యా ఆర్చరీ ప్రపంచకప్‌కు ఎంపిక

**ఎప్పుడు** : మార్చి 2

**ఎవరు** : వెన్నం జ్యోతి సురేఖ

**ఎక్కడ** : అంటాల్యా, టర్కీ

## క్రికెట్ జట్టు సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా సునీల్

టీమిండియా క్రికెట్ జట్టు జాతీయ సెలెక్షన్ కమిటీ చైర్మన్‌గా భారత మాజీ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ సునీల్ జోషి ఎంపికయ్యాడు. సునీల్‌తోపాటు టీమిండియా మాజీ బౌలర్ హర్విందర్ సింగ్ ఐదుగురు సభ్యుల సెలెక్షన్ ప్యానెల్‌లో చోటు దక్కించుకున్నాడు. మదన్‌లాల్, ఆర్‌పీ సింగ్, సులక్షణ నాయక్‌తో కూడిన బీసీసీఐ క్రికెట్ అడ్వైజరీ కమిటీ(సీఏసీ) వీరిని ఎంపిక చేయగా... ఈ ఎంపికకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) మార్చి 4న ఆమోదముద్ర వేసింది.

ప్రస్తుత సెలెక్షన్ కమిటీ చైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్(సౌత్ జోన్), ప్యానెల్ సెలెక్టర్ గగన్ ఖోడా(సెంట్రల్ జోన్) పదవీకాలం ముగిసిన నేపథ్యంలో జోన్ల ప్రాతిపదికన కొత్త సెలెక్టర్ల ఎంపిక జరిగింది. ప్రసాద్ స్థానాన్ని సునీల్, ఖోడా స్థానాన్ని హర్విందర్ భర్తీ చేశారు.

వీరిద్దరూ ప్రస్తుతం కొనసాగుతున్న ప్యానెల్ సభ్యులు జతిన్ పరంజపే (వెస్ట్ జోన్), దేవాంగ్ గాంధీ (ఈస్ట్ జోన్), శరణ్‌దీప్ సింగ్ (నార్త్ జోన్)తో కలసి పని చేస్తారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : టీమిండియా క్రికెట్ జట్టు జాతీయ సెలెక్షన్ కమిటీ ఛైర్మన్‌గా ఎంపిక

**ఎప్పుడు** : మార్చి 4

**ఎవరు** : భారత మాజీ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ సునీల్ జోషి

### ఐపీఎల్ ప్రైజ్‌మనీలో తగ్గింపు: బీసీసీఐ

ఖర్చులు తగ్గించే పనిలో భాగంగా భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రైజ్‌మనీ నిధిని సగానికి సగం తగ్గించేసింది. ప్రైజ్‌మనీ తగ్గింపు నిర్ణయాన్ని ఫ్రాంచైజీ యాజమాన్యాలకు బీసీసీఐ తెలియజేసింది. గతంలో ప్రైజ్‌మనీ మొత్తం రూ. 50 కోట్లు కాగా... ఇప్పుడు రూ. 25 కోట్లకు తగ్గింది. దీంతో 2020 ఐపీఎల్ విజేతకు రూ. 20 కోట్లకు బదులుగా రూ. 10 కోట్లు మాత్రమే అందిస్తారు. అలాగే రన్నరప్ జట్టుకు రూ.12 కోట్ల 50 లక్షలకు బదులుగా రూ. 6 కోట్ల 25 లక్షలు దక్కుతుంది. ప్లే-ఆఫ్స్‌కు చేరిన మరో రెండు జట్లకు రూ. 4 కోట్ల 30 లక్షలు (గతంలో రూ.6 కోట్ల 25 లక్షల చొప్పున) అందజేస్తారు. అయితే ఐపీఎల్ మ్యాచ్‌లకు ఆతిథ్యమిచ్చే ఆయా రాష్ట్ర సంఘాలకు నిర్వహణ వ్యయాన్ని పెంచింది. ఒక్కో మ్యాచ్ నిర్వహణకు రూ. 30 లక్షలు చెల్లించే బోర్డు... ఇకపై రూ.50 లక్షలు చెల్లించనుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఐపీఎల్ ప్రైజ్‌మనీలో తగ్గింపు

**ఎప్పుడు** : మార్చి 4

**ఎవరు** : భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)

**ఎందుకు** : ఖర్చులు తగ్గించే పనిలో భాగంగా

## వార్తల్లో వ్యక్తులు

### ఫ్రాన్స్ లో భారత రాయబారిగా జావెద్ అష్రాఫ్

ఫ్రాన్స్ లో భారత రాయబారిగా దౌత్యవేత్త జావెద్ అష్రాఫ్ నియమితులయ్యారు. 1991 బ్యాచ్ ఇండియన్ ఫారిన్ సర్వీసు అధికారి అయిన జావెద్ ఇంతవరకు సింగపూర్‌లో భారత హైకమిషనర్‌గా పనిచేశారు. ఫ్రాన్స్ లో భారత రాయబారిగా ఉన్న వినయ్ మోహన్ క్వాత్రా నేపాల్ రాయబారిగా నియమితులయ్యారు.

**ఢిల్లీలో హింస ఆందోళనకరం**

ఢిల్లీలో చెలరేగిన హింసపై అమెరికాకు చెందిన కమిషన్ ఆన్ ఇంటర్నేషనల్ రిలీజియస్ ఫ్రీడం(యూఎస్‌సీఐఆర్‌ఎఫ్) సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. బాధ్యతాయుతమైన ప్రభుత్వాల ప్రధాన బాధ్యత విశ్వాసాలతో సంబంధం లేకుండా ప్రజలకు భద్రత కల్పించడం, పూర్తి రక్షణ కల్పించడమేనని పేర్కొంది. ఈ వ్యాఖ్యలు సరికావని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రవీష్ కుమార్ పేర్కొన్నారు.

**సీఏఏపై బ్రిటన్ పార్లమెంట్‌లో చర్చ**

భారత పౌరసత్వ సవరణ చట్టం 2019 ప్రభావంపై బ్రిటన్ పార్లమెంట్‌లోని ఎగువ సభ(హౌస్ ఆఫ్ లార్డ్స్)లో చర్చ జరిగింది. ఈ చట్టం అమలు, మైనారిటీల హక్కులపై ఆందోళనను వివరించేందుకు భారత్‌కు ప్రతినిధి వర్గాన్ని పంపాలని కోరింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : భారత రాయబారిగా నియామకం

**ఎప్పుడు** : ఫిబ్రవరి 26

**ఎవరు** : జావెద్ అష్రాఫ్

**ఎక్కడ** : ఫ్రాన్స్

**ప్రముఖ చరిత్రకారుడు డాక్టర్ శెట్టర్ కన్నుమూత**

ప్రముఖ చరిత్రకారుడు, పరిశోధకుడు డాక్టర్ ఎస్.శెట్టర్ (85) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఫిబ్రవరి 28న బెంగళూరులో తుదిశ్వాస విడిచారు. కర్ణాటకలోని బళ్లారి జిల్లా హంస సాగరలో జన్మించిన షడక్షరీ శెట్టర్ మైసూరు, ధార్వాడ్, కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయాల్లో విద్యాభ్యాసాన్ని పూర్తి చేశారు. చరిత్ర, కళలు, పురావస్తు తవ్వకాలు, పర్యాటకం, గ్రాంథిక భాషాంశాలపై 27కు పైగా పరిశోధన గ్రంథాలను రాశారు. వివిధ వర్సిటీల్లో ఆచార్యులుగా సేవలందిస్తూనే 1978-1995 మధ్య కాలంలో భారతీయ కళా చరిత్ర సంస్థకు సంచాలకులుగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు.

శెట్టర్ ఢిల్లీలోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసర్చ్ అధ్యక్షునిగా, బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌లో ఆచార్యులుగా సేవలందించారు. భారతీయ, కర్ణాటక చరిత్ర అనుసంధాన పరిషత్‌లకు అధ్యక్షులుగా వ్యవహరించారు. మెల్‌బోర్న్ (ఆస్ట్రేలియా)లో విశ్వ సంస్కృత సమ్మేళనం విభాగానికి, బళ్లారి జిల్లా సాహిత్య సమ్మేళనాలకు, అఖిల భారత పురాతన కన్నడ (హళేగన్నడ) సాహిత్య సమ్మేళనాలకు అధ్యక్షులుగా వ్యవహరించారు. కర్ణాటక రాజ్యోత్సవ, కుంద, కేంద్ర సాహిత్య అకాడమి, భాషా సమ్మాన్, మాస్తి, రన్న, 2016 ప్రాచీక కన్నడ వాఙ్మయ పురస్కారాలను ఆయన అందుకున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ప్రముఖ చరిత్రకారుడు, పరిశోధకుడు కన్నుమూత

**ఎప్పుడు** : ఫిబ్రవరి 28

**ఎవరు** : డాక్టర్ షడక్షరీ శెట్టర్ (85)

**ఎక్కడ** : బెంగళూరు, కర్ణాటక

**ఎందుకు** : అనారోగ్యం కారణంగా

## మలేసియా ప్రధానిగా మొహియుద్దీన్ ప్రమాణం

మలేసియా నూతన ప్రధానమంత్రిగా మొహియుద్దీన్ యాసిన్ మార్చి 1న ప్రమాణం చేశారు. మలేసియా రాజు సుల్తాన్ అబ్దుల్లా సుల్తాన్ అహ్మద్ షా సమక్షంలో ఆయన పదవి బాధ్యతలు చేపట్టారు. పార్టీ ప్రిబూమి బెర్సాతు మలేసియా (పీపీబీఎం) వ్యవస్థాపకుడైన మొహియుద్దీన్‌కు యునైటెడ్ మలయ్స్ నేషనల్ ఆర్గనైజేషన్ (యూఎంఎన్ఓ), ఇతర పార్టీలు మద్దతు ఇస్తున్నాయి. మొహియుద్దీన్ గతంలో మలేసియా విదేశీ వ్యవహారాల శాఖ మంత్రిగా విధులు నిర్వర్తించారు. ఇప్పటివరకు మలేసియా ప్రధానమంత్రిగా పనిచేసిన మహతీర్ మొహమాద్ 2020, ఫిబ్రవరి 24న తన పదవికి రాజీనామా చేశారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : మలేసియా నూతన ప్రధానమంత్రిగా ప్రమాణం

**ఎప్పుడు** : మార్చి 1

**ఎవరు** : మొహియుద్దీన్ యాసిన్

## ఏపీ సీఎం సలహాదారుగా సుభాష్‌చంద్ర గార్గ్

కేంద్ర ఆర్థిక శాఖలో కార్యదర్శిగా పనిచేసి పదవీ విరమణ చేసిన సుభాష్ చంద్ర గార్గ్.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అదనపు నిధులు సమీకరించే విషయంలో ముఖ్యమంత్రి సలహాదారునిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ సాధారణ పరిపాలన విభాగం (పొలిటికల్) ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ మార్చి 1న ఉత్తర్వులు జారీచేశారు. కేబినెట్ మంత్రి హోదాలో ఆయన రెండేళ్ల పాటు ఈ బాధ్యతల్లో కొనసాగుతారు. నెలలో కనీసం 15 రోజులు పాటైనా ఆయన ఈ బాధ్యతల్లో పనిచేయాలని.. అలాగే, 7-10 రోజుల పాటు ఆయన రాష్ట్ర రాజధానిలోనే ఉండి పనిచేయాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఏపీ సీఎం సలహాదారుగా నియామకం

**ఎప్పుడు** : మార్చి 1

**ఎవరు** : సుభాష్ చంద్ర గార్గ్

**ఎందుకు** : అదనపు నిధులు సమీకరించే విషయంలో

## నోకియా సీఈఓగా రాజీవ్ సూరి రాజీనామా

ఫిన్లాండ్‌కి చెందిన దిగ్గజ కంపెనీ నోకియా అధ్యక్షుడు, సీఈఓ రాజీవ్ సూరి తన పదవికి రాజీనామా చేశారు. రాజీవ్ సూరి వ్యక్తిగత కారణాల వల్లే తన పదవికి రాజీనామా చేసినట్లు మార్చి 2న కంపెనీ తెలిపింది. కంపెనీ నూతన అధ్యక్షుడు, సీఈవోగా పెక్కా లుండ్‌మార్క్‌ను నోకియా డైరెక్టర్ల బోర్డు నియమించింది. 2020, సెప్టెంబర్ నుంచి పెక్కా బాధ్యతలు చేపట్టనున్నారు. భారత సంతతికి చెందిన రాజీవ్ సూరి గత 25 ఏళ్లుగా నోకియాలో పనిచేశారు. నోకియా అధ్యక్షుడు, సీఈఓగా 2020, ఆగస్టు 31 వరకు సూరి కొనసాగుతారు. ఇక 2021 జనవరి 1 వరకు నోకియా బోర్డులో సలహాదారుగా వ్యవహరిస్తారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : నోకియా అధ్యక్షుడు, సీఈఓ రాజీనామా

**ఎప్పుడు** : మార్చి 2

**ఎవరు** : రాజీవ్ సూరి

## టర్కీలో భారత రాయబారిగా సంజయ్

టర్కీలో భారత రాయబారిగా సీనియర్ దౌత్యాధికారి సంజయ్ కుమార్ పాండా నియమితులయ్యారు. ఈ విషయాన్ని భారత విదేశీ వ్యవహారాల శాఖ మార్చి 3న వెల్లడించింది. 1991 ఐఎఫ్ఎస్ బ్యాచ్‌కి చెందిన సంజయ్ ప్రస్తుతం శాన్‌ఫ్రాన్సిస్కో(అమెరికా)లో భారత కాన్సులేట్ జనరల్‌గా పనిచేస్తున్నారు.

## పెట్రోలియం శాఖ కార్యదర్శిగా బీఎన్‌రెడ్డి

కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ సంయుక్త కార్యదర్శిగా 1993 బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారి బీఎన్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర సిబ్బంది వ్యవహారాలశాఖ ఉత్తర్వులు జారీచేసింది. దీంతో ఆయన మూడేళ్లపాటు పెట్రోలియం శాఖ కొనసాగనున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : టర్కీలో భారత రాయబారిగా నియామకం

**ఎప్పుడు** : మార్చి 3

**ఎవరు** : సంజయ్ కుమార్ పాండా

**కరెంట్ అఫైర్స్ (మార్చి 13 - 19, 2020)**

## అంతర్జాతీయం

### కోవిడ్ ప్రపంచవ్యాప్త మహమ్మారి: డబ్ల్యూహెచ్ఓ

దాదాపు 125 దేశాల్లో వేగంగా విస్తరించిన కరోనా వైరస్ (కోవిడ్-19)ను ప్రపంచవ్యాప్త మహమ్మారిగా ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) మార్చి 11న ప్రకటించింది. పలు దేశాలు ఈ వ్యాధి నియంత్రణకు సరైన చర్యలు తీసుకోవడం లేదని డబ్ల్యూహెచ్ఓ చీఫ్ టెడ్రోస్ అధానొమ్ గెబ్రియేసుస్ ఆవేదన వ్యక్తం చేశారు. చైనా వెలుపల కరోనా కేసులు 13 రెట్లు పెరిగాయన్నారు. సత్వర చర్యలు తీసుకోవాలని ప్రపంచ దేశాలకు ఆయన సూచించారు.

### భారత ప్రధానికి బ్రిటన్ పీఎం ఫోన్‌కాల్

బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ మార్చి 12న భారత ప్రధాని మోదీకి ఫోన్ చేశారు. కరోనా వైరస్ విస్తృతతిని అడ్డుకునేందుకు ప్రపంచదేశాలు కలసికట్టుగా తీసుకోవాల్సిన చర్యలను చర్చించారు.

### యూరప్ దేశాలపై అమెరికా ట్రావెల్ బ్యాన్

కరోనా కల్లోలం నేపథ్యంలో యూకే మినహా ఇతర యూరప్ దేశాల నుంచి అమెరికాలోకి ఎవరూ అడుగుపెట్టవద్దని మార్చి 12న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అసాధారణ ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 13 నుంచి 30 రోజుల పాటు యూకేయేతర యూరప్ దేశాల వారిపై ఈ నిషేధం ఉంటుందన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : కోవిడ్-19 ప్రపంచవ్యాప్త మహమ్మారి

**ఎప్పుడు** : మార్చి 11

**ఎవరు** : ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ)

**ఎందుకు** : దాదాపు 125 దేశాల్లో వేగంగా విస్తరించినందున

### కోవిడ్‌పై ఉమ్మడిగా పోరాడదాం: భారత ప్రధాని

కోవిడ్-19 కట్టడికి కలసికట్టుగా పోరాటం చేద్దామని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సార్క్ దేశాలకు పిలుపునిచ్చారు. ఇందుకోసం సభ్య దేశాలు ఉమ్మడిగా బలమైన వ్యూహాన్ని రచించాలని మార్చి 13న ట్వీట్ చేశారు. ఆ ప్రణాళిక ప్రపంచ దేశాలకే మార్గదర్శకంగా ఉండాలని అన్నారు. ఈ ప్రతిపాదనలను శ్రీలంక అధ్యక్షుడు గోటబాయ రాజపక్స, మాల్దీవుల అధ్యక్షుడు ఇబ్రహీం మహమ్మద్ సోలిహ్, నేపాల్ ప్రధానమంత్రి కె.పి. శర్మ ఓలి, భూటాన్ ప్రధాని లోటే షెరింగ్ స్వాగతించారు.

## దక్షిణాసియా దేశాల ప్రాంతీయ సహకార మండలి(SAARC)

బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు జియాహుర్ రెహ్మాన్ సార్కను మొదట ప్రతిపాదించారు. ఆర్థికంగా సాంఘికంగా, సాంస్కృతిక రంగాల్లో కలిసి కట్టుగా అభివృద్ధి సాధించడానికి దక్షిణాసియాలో ఒక స్వతంత్ర సంస్థ ఉండాలని సూచిచారు. వ్యవసాయం, ఎనర్జీ, పర్యావరణం, ఆర్థికంగా, పేదరిక నిర్మూలన, ప్రజల మధ్య సత్సంబంధాలు, పర్యాటక రంగాలు, టెక్నాలజీ, కమ్యూనికేషన్ వంటి దాదాపు 16 విభాగాల్లో పరస్పర సహకారం అందించుకోవడానికి భారత్, శ్రీలంక, నేపాల్, భూటాన్, మాల్దీవులు, పాకిస్థాన్, బంగ్లాదేశ్లు 1985 డిసెంబర్ 8న సార్కను ఏర్పరుచుకొన్నాయి. 2005లో అఫ్గనిస్తాన్ సభ్యత్వం తీసుకోడంతో సార్క్ సభ్యదేశాల సంఖ్య 8కి చేరింది. దీని ప్రధాన కార్యాలయం నేపాల్ రాజధాని ఖాట్మాండులో ఉంది.

దక్షిణాసియ దేశాల ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపరచడం, ఆర్థిక, సాంఘిక పరిస్థితుల్లో అభివృద్ధి సాధించడ ద్వారా ప్రజలు పూర్తిస్థాయిలో జీవన ప్రమాణం కలిగి ఉండటం కోసం సార్క కృషి చేస్తుంది.

## కోవిడ్పై పోరుకు సార్క్ అత్యవసర నిధి ఏర్పాటు

ప్రపంచాన్ని వణికిస్తున్న కోవిడ్ 19(కరోనా వైరస్)పై యుద్ధానికి సార్క్ దేశాలు నడుం బిగించాయి. కరోనాను కట్టడి చేసే దిశగా చర్యలు చేపట్టేందుకు సార్క్ దేశాల నేతలు మార్చి 15న వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. కరోనాపై పోరుకు 'కోవిడ్-19 ఎమర్జెన్సీ ఫండ్'ను ఏర్పాటు చేయాలన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపాదనకు సభ్య దేశాల నేతలు ఏకీభావం తెలిపారు. భారత్ తరఫున ఈ ఫండ్ కోసం కోటి డాలర్లను(రూ.73.95 కోట్లు) మోదీ విరాళంగా ప్రకటించారు. 'మన దేశాల్లో మొత్తంగా 150 కన్నా తక్కువ కేసులే నమోదయ్యాయి. అయినా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది' అని హెచ్చరించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో శ్రీలంక అధ్యక్షుడు రాజపక్స, నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలి, భూటాన్ ప్రధాని షెరింగ్, బంగ్లాదేశ్ పీఎం షేక్ హసీనా, అఫ్గానిస్తాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ, మాల్దీవుల అధ్యక్షుడు ఇబ్రహీం మొహమ్మద్ సోలిహ్, పాకిస్తాన్ ప్రధానికి ఆరోగ్య రంగంలో ప్రత్యేక సలహాదారు జాఫర్ మీర్జా పాల్గొన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : కోవిడ్పై పోరుకు సార్క్ అత్యవసర నిధి ఏర్పాటు

**ఎప్పుడు** : మార్చి 15

**ఎవరు** : భారత ప్రధాని నరేంద్ర మోదీ

**ఎందుకు** : కోవిడ్ 19 విజృంభణ కారణంగా

## 85 కోట్ల మంది విద్యాలయాలకు దూరం: యునెస్కో

కోవిడ్-19 ప్రభావంతో ప్రపంచంలోని విద్యార్థి జనాభాలో దాదాపు 85 కోట్ల మంది విద్యాలయాలకు దూరమయినట్లు యునైటెడ్

నేషన్స్ ఎడ్యుకేషనల్, సైంటిఫిక్ అండ్ కల్చరల్ ఆర్గనైజషన్ (యునెస్కో) మార్చి 18న వెల్లడించింది. కరోనా వైరస్ కనీవినీ ఎరుగని పెను సవాలు అంటూ పేర్కొంది. మరోవైపు బడుల మూసివేత నేపథ్యంలో విద్యార్థులకు 'స్వయంప్రభ డీటీహెచ్' ఛానళ్ల ద్వారా ఈ-తరగతులను ప్రారంభిస్తామని భారత ప్రభుత్వం తెలిపింది.

**భారత సైన్యంలో తొలి కేసు నమోదు**

భారత్‌లో కరోనా వైరస్ సోకిన వారి సంఖ్య మార్చి 18 నాటికి 158కి చేరింది. మార్చి 17 నుంచి కొత్తగా 14 మంది ఈ వైరస్ బారిన పడ్డారు. వారిలో ఒక సైనికుడు కూడా ఉన్నారు. లద్దాఖ్ స్కౌట్ రెజిమెంట్‌కు చెందిన 34 ఏళ్ల సైనికుడికి కోవిడ్-19 పాజిటివ్‌గా నిర్ధారణ అయిందని భారత సైన్యం ప్రకటించింది.

**ఎనిమిది వేల మరణాలు**

ప్రపంచవ్యాప్తంగా కరోనా బాధితుల సంఖ్య 2 లక్షలు దాటింది. మార్చి 18 ఉదయానికి దాదాపు 2,00,680 మంది ఈ ప్రాణాంతక వైరస్ బారిన పడ్డారు. 8,092 వేల మంది మరణించారు. మరణాల సంఖ్యలో ఆసియాను యూరోప్ దాటింది. కోవిడ్‌తో ఇప్పటివరకు ఆసియాలో 3,384 మంది చనిపోగా, యూరప్‌లో 3,422 మంది మరణించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 85 కోట్ల మంది విద్యాలయాలకు దూరం

**ఎప్పుడు** : మార్చి 18

**ఎవరు** : యునైటెడ్ నేషన్స్ ఎడ్యుకేషనల్, సైంటిఫిక్ అండ్ కల్చరల్ ఆర్గనైజషన్ (యునెస్కో)

**ఎక్కడ** : ప్రపంచ వ్యాప్తంగా

**ఎందుకు** : కోవిడ్-19 ప్రభావంతో

## జాతీయం

### భారత్‌లో తొలి కోవిడ్ 19 మరణం

ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా వైరస్(కోవిడ్-19) భారత్‌లో తొలి మరణాన్ని తన ఖాతాలో వేసుకుంది. కర్నాటకలోని కలబుర్గికి చెందిన మహ్మద్ హుస్సేన్ సిద్ధఖీ(76) కోవిడ్ లక్షణాలతో బాధ పడుతూ మార్చి 11న మరణించారు. ఈ విషయాన్ని కర్నాటక ఆరోగ్యశాఖ మంత్రి బీ శ్రీరాములు మార్చి 12న వెల్లడించారు. 2020, జనవరి చివరి వారంలో సౌదీ అరేబియాకు వెళ్లిన సిద్ధఖీ ఫిబ్రవరి 29న తిరిగి వచ్చారు.

**కేసుల సంఖ్య 74**

కొత్తగా ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో కోవిడ్ పాజిటివ్ కేసు నమోదైంది. మరో 13 తాజా కేసులు వెలుగులోకి రావడంతో భారత్‌లో మొత్తం కేసుల సంఖ్య 74కి చేరుకుంది. ఈ పరిణామాలతో భారత్ తనంతట తానుగా నిర్బంధంలోకి వెళ్లిపోయే దిశగా

అడుగులు వేస్తోంది. సరిహద్దులన్నీ మూసి వేసి రాకపోకలపై నిషేధం విధించింది.

**టీకా కనుగొనేందుకు రెండేళ్లు**

కోవిడ్‌కి టీకా కనుగొనేందుకు భారత్‌కు కనీసం రెండు సంవత్సరాలు పడుతుందని కేంద్ర ఆరోగ్య శాఖ అధికారులు పేర్కొన్నారు. ఎంత యుద్ధ ప్రాతిపదికన కృషి చేసినా.. 18 నెలల్లోపు వ్యాక్సిన్‌ను కనుగొనడం అసాధ్యమన్నారు.

## కోల్‌కతాలో ఫ్రీ డిజిటల్ లాకర్ సేవలు

భారతీయ తపాలా శాఖ దేశంలోనే తొలిసారిగా కోల్‌కతాలో ఫ్రీ డిజిటల్ పార్శిల్ లాకర్ సేవలను ప్రారంభించింది. దీంతో వినియోగదారులు కొన్ని ప్రత్యేక పోస్టాఫీసుల నుంచి తనకు వీలున్న సమయంలో వచ్చి పార్శిల్‌ను పొందే వెసులుబాటు ఉంటుంది. కోల్‌కతా నగరంలోని నబడిగంట ఐటీ పోస్టాఫీసు, న్యూటౌన్ పోస్టాఫీసుల్లో ప్రస్తుతానికి ఈ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది.

**ఎన్నార్సీకు వ్యతిరేకంగా ఢిల్లీ అసెంబ్లీ తీర్మానం**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ జనాభా పట్టిక (ఎన్పీఆర్), జాతీయ పౌరపట్టిక (ఎన్నార్సీ)లను వ్యతిరేకిస్తూ ఢిల్లీ అసెంబ్లీ మార్చి 13న తీర్మానం చేసింది. దేశ ప్రయోజనం దృష్ట్యా, ప్రత్యేకించి దేశంలో ఆర్థిక మందగమనం, నిరుద్యోగం పెరిగిపోతున్న వేళ వీటిని వెనక్కు తీసుకోవాలని కోరుతూ తీర్మానం చేసింది. ఒక వేళ ముందుకు వెళ్లాలనుకుంటే 2010లో పాటించిన పద్ధతులతోనే ఎన్పీఆర్‌ను ముందుకు తీసుకెళ్లాలంటూ స్పష్టం చేసింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఫ్రీ డిజిటల్ లాకర్ సేవలు

**ఎప్పుడు** : మార్చి 13

**ఎవరు** : భారతీయ తపాలా శాఖ

**ఎక్కడ** : కోల్‌కతా

## యస్ బ్యాంక్ పునరుద్ధరణకు కేబినెట్ ఆమోదం

సంక్షోభంలో చిక్కుకున్న ప్రైవేట్ రంగ యస్ బ్యాంక్‌ను గట్టెక్కించేందుకు ఆర్‌బీఐ ప్రతిపాదించిన 'పునరుద్ధరణ ప్రణాళిక'కు కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ప్రణాళికను నోటిఫై చేసిన 3 రోజుల్లోగా బ్యాంకుపై మారటోరియంపరమైన ఆంక్షలను ఎత్తివేయనున్నట్లు, 7 రోజుల్లోగా కొత్త బోర్డును ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మార్చి 13న తెలిపారు. ప్రభుత్వ రంగ దిగ్గజం ఎస్‌బీఐ.. 49 శాతం వాటాలు కొనుగోలు చేస్తోందని, యస్ బ్యాంకు కొత్త బోర్డులో ఎస్‌బీఐ డైరెక్టర్లు ఇద్దరు ఉంటారని చెప్పారు. ఇక పెరుగుతున్న మూలధన అవసరాలకు అనుగుణంగా యస్ బ్యాంక్ అధీకృత

మూలధనాన్ని రూ. 6,200 కోట్లకు పెంచినట్లు పేర్కొన్నారు. ఆర్‌బీఐ ముసాయిదా పునరుద్ధరణ ప్రణాళిక ప్రకారం.. అధీకృత మూలధనం రూ. 5,000 కోట్లు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : యస్ బ్యాంక్ పునరుద్ధరణ ప్రణాళికకు ఆమోదం

**ఎప్పుడు** : మార్చి 13

**ఎవరు** : కేంద్ర కేబినెట్

**ఎందుకు** : సంక్షోభంలో చిక్కుకున్న ప్రైవేట్ రంగ యస్ బ్యాంక్‌ను గట్టెక్కించేందుకు

## వివాద్ సే విశ్వాస్ బిల్లుకు పార్లమెంటు ఆమోదం

పన్ను చెల్లింపుదారులు తమ వివాదాలను సరళతరమైన రీతిలో పరిష్కరించుకోడానికి వీలుకల్పిస్తున్న 'వివాద్ సే విశ్వాస్ బిల్లు'కు రాజ్యసభ మూజువాణీ ఓటుతో ఆమోదముద్ర వేసింది. మార్చి 4వ తేదీనే బిల్లుకు లోక్‌సభ ఆమోదముద్ర వేసింది. మార్చి 13న రాజ్యసభ కూడా దీనికి ఆమోద ముద్ర వేయడంతో బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందింది. 2020, జూన్ 30వ తేదీలోపు వడ్డీ, జరిమానాలు లేకుండా కేవలం పన్ను చెల్లింపుల ద్వారా సంబంధిత వివాదాల పరిష్కారానికి ఈ బిల్లు వీలుకల్పిస్తోంది.

**కరువు భత్యం 4 శాతం పెంపు**

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం (డీఏ)ను 4శాతం పెంచే నిర్ణయానికి ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన మార్చి 13న జరిగిన కేబినెట్ భేటీలో ఆమోదం లభించింది. దీనివల్ల 1.13 కోట్ల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్‌దార్లకు లబ్ధి చేకూరనుంది. పెరిగిన డీఏ 2020 జనవరి 1 నుంచే అమల్లోకి వస్తుందని తెలిపింది. దీంతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే డీఏ 17 నుంచి 21శాతానికి చేరుకుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : వివాద్ సే విశ్వాస్ బిల్లుకు ఆమోదం

**ఎప్పుడు** : మార్చి 13

**ఎవరు** : పార్లమెంటు

**ఎందుకు** : 2020, జూన్ 30వ తేదీలోపు వడ్డీ, జరిమానాలు లేకుండా కేవలం పన్ను చెల్లింపుల ద్వారా సంబంధిత వివాదాల పరిష్కారానికి

## జాతీయ రహదారుల నవీకరణకు కేబినెట్ ఆమోదం

ఆంధ్రప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, రాజస్తాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో మొత్తం 780 కిలోమీటర్ల పొడవైన హరిత జాతీయ రహదారుల నవీకరణకు ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ(సీసీఈఏ) మార్చి 13న ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా రహదారుల విస్తరణ, నవీకరణ, తదితర పనుల కోసం కేంద్రం రూ.7,662.7 కోట్లు ఖర్చు చేయనుంది. ఈ నిధుల్లో రూ.3,500 కోట్ల మేర ప్రపంచ బ్యాంకు రుణంగా అందజేస్తుంది.

**కొబ్బరికి మద్దతు ధర పెంపు**

2020 సీజన్‌కు గాను కొబ్బరికి మద్దతు ధర పెంపు ప్రతిపాదనను సీసీఈఏ ఆమోదం తెలిపింది. 2020 సీజన్‌కు గాను ఫెయిర్ యావరేజ్ క్వాలిటీ కలిగిన మిల్లింగ్ కొబ్బరికి క్వింటాలుకు రూ.9,521 నుంచి రూ.9,960కి, అదేవిధంగా బాల్ కొబ్బరికి రూ.9,920 నుంచి రూ.10,300కు పెంచుతూ సీసీఈఏ నిర్ణయం తీసుకుంది. మిల్లింగ్ కొప్రాలో క్వింటాల్‌కు రూ. 439, బాల్ కోప్రాలో రూ.380 పెరిగింది. అఖిల భారత సగటు ఉత్పత్తి వ్యయం కంటే మిల్లింగ్ కొబ్బరికి 50 శాతం, బాల్ కొబ్బరికి 55 శాతం రాబడి వచ్చేలా ఈ మద్దతు ధర నిర్ణయించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : హరిత జాతీయ రహదారుల నవీకరణకు ఆమోదం

**ఎప్పుడు** : మార్చి 13

**ఎవరు** : ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ(సీసీఈఏ)

**ఎక్కడ** : ఆంధ్రప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, రాజస్తాన్, ఉత్తరప్రదేశ్

## కోవిడ్ 19 జాతీయ విపత్తు: కేంద్ర ప్రభుత్వం

కోవిడ్ 19(కరోనా వైరస్)ను జాతీయ విపత్తుగా భారత ప్రభుత్వం ప్రకటించింది. కోవిడ్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) ప్రపంచ వ్యాప్త మహమ్మారిగా ప్రకటించిన నేపథ్యంలో కేంద్రప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కరోనా కారణంగా మరణించిన వారి కుటుంబాలకు రూ.4లక్షల చొప్పున పరిహారం అందించనున్నట్లు కేంద్ర హోంశాఖ మార్చి 13న తెలిపింది. కోవిడ్ చికిత్సకు ఆసుపత్రుల్లో చేరేవారి కోసం స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ కింద రాష్ట్రాలకు సాయం అందించనున్నట్లు పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వాలు కోవిడ్ బాధితులకు తాత్కాలిక వసతి ఇచ్చేందుకు, ఆహారం, వైద్యం వంటి సౌకర్యాలు కల్పించేందుకు ఈ నిధులను వాడుకోవచ్చు.

**పద్మ ప్రదానోత్సవాలు వాయిదా**

2020, మార్చి 26, ఏప్రిల్ 3వ తేదీల్లో ఢిల్లీలోని రాష్ట్రపతిభవన్‌లో జరగాల్సిన పద్మ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాలను కోవిడ్ వ్యాప్తి నేపథ్యంలో కేంద్రప్రభుత్వం వాయిదావేసింది. వేర్వేరు రంగాల్లో విశేష కృషిచేసిన 141 మందికి కేంద్రప్రభుత్వం పద్మ అవార్డులు ప్రకటించడం తెల్సిందే. ఏడుగురికి పద్మ విభూషణ్, 16 మందికి పద్మభూషణ్, 118 మందికి పద్మశ్రీ

అవార్డులను జనవరి 25న ప్రకటించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : కోవిడ్ 19 జాతీయ విపత్తు

**ఎప్పుడు** : మార్చి 13

**ఎవరు** : కేంద్ర ప్రభుత్వం

**ఎందుకు** : కోవిడ్‌ను ప్రపంచబ్యాంకు మహమ్మారిగా ప్రకటించిన నేపథ్యంలో

## చెన్నైలో లా అప్పిలేట్ ట్రిబ్యునల్ ఏర్పాటు

తమిళనాడు రాజధాని చెన్నైలో నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ బెంచ్ (ఎన్‌సీఎల్‌ఏటీ) ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు 2020, మార్చి 18 నుంచి అమల్లోకి రానున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, లక్షద్వీప్, పుదుచ్చేరి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ ) బెంచ్‌ల ఉత్తర్వులను సవాలు చేస్తూ ఇక్కడ అప్పీలు చేసుకోవచ్చు. ఢిల్లీలోని ప్రిన్సిపల్ బెంచ్ మిగిలిన రాష్ట్రాలకు సంబంధించిన అప్పీళ్లు విచారిస్తుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ బెంచ్ (ఎన్‌సీఎల్‌ఏటీ) ఏర్పాటు

**ఎప్పుడు** : మార్చి 15

**ఎవరు** : కేంద్ర ప్రభుత్వం

**ఎక్కడ** : చెన్నై, తమిళనాడు

**ఎందుకు** : దక్షిణాది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించి ఎన్‌సీఎల్‌టీ బెంచ్‌ల ఉత్తర్వులను సవాలు చేసేందుకు

## సంస్కృత వర్సిటీల బిల్లుకు రాజ్యసభ ఆమోదం

కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయాల బిల్లు(సెంట్రల్ సాంస్క్రిట్ యూనివర్సిటీస్ బిల్-2019)కు మార్చి 16న రాజ్యసభ పలు సవరణలతో ఆమోదం తెలిపింది. డీమ్డ్ యూనివర్సిటీలైన రాష్ట్రీయ సంస్కృత సంస్థాన్(న్యూఢిల్లీ), శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠ్(న్యూఢిల్లీ), రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠ్ (తిరుపతి)లను సెంట్రల్ వర్సిటీలుగా మార్చేందుకు ఈ బిల్లును రూపొందించారు. తాజా బిల్లు ప్రకారం తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం.. జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయంగా మారనుంది.

**చారిత్రక కట్టడాల్లో చోరీలు**

ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా శ్రీ ఆనందవల్లి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని పరశురామేశ్వర స్వామి ఆలయంలో ఉన్న నంది విగ్రహం, కర్ణాటకలోని సదాశివస్వామి గుడిలో రాగి కలశం చోరీకి గురయ్యాయని సాంస్కృతిక శాఖ మంత్రి ప్రహ్లాద్ లోక్‌సభకు తెలిపారు. రక్షిత చారిత్రక కట్టడాల వద్ద 280 మౌలిక సౌకర్యాల కల్పన ప్రాజెక్టులకు అనుమతులిచ్చినట్లు చెప్పారు.

**2 వేల నోట్ల ముద్రణ ఆగలేదు: కేంద్ర ప్రభుత్వం**

రూ.2 వేల నోట్ల ముద్రణ నిలిపివేతపై ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ మార్చి 16న లోక్‌సభకు తెలిపారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయాల బిల్లు-2019కు ఆమోదం

**ఎప్పుడు** : మార్చి 16

**ఎవరు** : రాజ్యసభ

**ఎందుకు** : పలు డీమ్డ్ యూనివర్సిటీలను సెంట్రల్ వర్సిటీలుగా మార్చేందుకు

**నేవీలో మహిళలకు శాశ్వత కమిషన్ ఏర్పాటు**

భారత నావికా దళంలోని మహిళా ఉద్యోగుల కోసం శాశ్వత కమిషన్ ఏర్పాటు చేయాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించిన విధివిధానాలను మూడు నెలల్లోగా పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. నేవీలో మహిళా అధికారులకు శాశ్వత కమిషన్ ఏర్పాటు కోరుతూ దాఖలైన పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం మార్చి 17న ఈ మేరకు తీర్పు వెలువరించింది. 'పురుషులతో సమానంగా మహిళలకు అవకాశాలు కల్పించాలి. వివక్షను అధిగమించేందుకు మహిళలకు అవకాశం కల్పించిన సందర్భాలు చరిత్రలో అనేకం ఉన్నాయి'అని జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ అజయ్ రస్తోగిలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. షార్ట్ సర్వీస్ కమిషన్(ఎస్ఎస్‌సీ)లోని విద్య, న్యాయం, రవాణా విభాగాల్లో ప్రస్తుతం విధులు నిర్వర్తించే వారందరికీ శాశ్వత కమిషన్ వర్తిస్తుందని పేర్కొంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : మహిళా ఉద్యోగుల కోసం శాశ్వత కమిషన్ ఏర్పాటు

**ఎప్పుడు** : మార్చి 17

**ఎవరు** : సుప్రీంకోర్టు

**ఎక్కడ** : భారత నావికా దళం

**ఎందుకు** : పురుషులతో సమానంగా మహిళలకు అవకాశాలు కల్పించాలని

## ఎయిర్‌క్రాఫ్ట్ సవరణ బిల్లుకి పార్లమెంటు ఆమోదం

పౌర విమానయాన రంగ నియంత్రణ సంస్థలైన డీజీసీఏ, బీసీఏఎస్, ఏఏఐబీ మొదలైన వాటికి మరిన్ని అధికారాలు, చట్టబద్ధత కల్పించేందుకు ఉద్దేశించిన ఎయిర్‌క్రాఫ్ట్ (సవరణ) బిల్లు 2020ని మార్చి 17న పార్లమెంటు ఆమోదించింది. విమానయాన రంగ సంస్థలు .. నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో విధించే జరిమానాను రూ. 10 లక్షల నుంచి రూ. 1 కోటికి పెంచడం తదితర ప్రతిపాదనలు ఇందులో ఉన్నాయి. కరోనా వైరస్ పరమైన సవాళ్ల నుంచి విమానయాన రంగం సత్వరం బైటికి రాగలదని పౌర విమానయాన శాఖ మంత్రి హర్‌దీప్ పురి ధీమా వ్యక్తం చేశారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఎయిర్‌క్రాఫ్ట్ (సవరణ) బిల్లు 2020కి ఆమోదం

**ఎప్పుడు** : మార్చి 17

**ఎవరు** : పార్లమెంటు

**ఎందుకు** : డీజీసీఏ, బీసీఏఎస్, ఏఏఐబీ వంటి పౌర విమానయాన రంగ నియంత్రణ సంస్థలకు మరిన్ని అధికారాలు కల్పించేందుకు

## గర్భవిచ్ఛిత్తి సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

గర్భవిచ్ఛిత్తి సవరణ బిల్లు-2020కు లోక్‌సభ మార్చి 17న ఆమోదం తెలిపింది. అత్యాచార బాధితులు, మైనర్లు, దివ్యాంగుల వంటి ప్రత్యేక కేటగిరీలోకి వచ్చే మహిళలు ఇకపై 24 వారాల గర్భంతో ఉన్నప్పుడు కూడా గర్భస్రావం చేయించుకునేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది.

**భారత్‌లో మూడో మరణం**

భారత్‌లో మార్చి 17న మూడో కరోనా మరణం నమోదైంది. ముంబైలో 63 ఏళ్ల వ్యక్తి ఈ వైరస్ బారిన పడి మరణించారు. ఇటీవల దుబాయ్ వెళ్లి వచ్చిన ఆ వ్యక్తికి వైరస్ సోకినట్లు నిర్ధారణ అయింది. దేశంలోనే అత్యధికంగా మహారాష్ట్రలో 39 కరోనా నిర్ధారిత కేసులు నమోదయ్యాయి. తర్వాతి స్థానంలో కేరళ(26 కేసులు) ఉంది. హరియాణా, యూపీలో చెరో 15, ఢిల్లీలో 8, లద్దాఖ్‌లో 6, కశ్మీర్‌లో 3 కేసులు కరోనా పాజిటివ్‌గా తేలాయి. దేశవ్యాప్తంగా మార్చి 17 నాటికి కోవిడ్ బాధితుల సంఖ్య 137కి పెరిగింది.

**ఎవరూ రాకూడదు...**

అఫ్గానిస్తాన్, ఫిలిప్పైన్స్, మలేసియాల నుంచి మార్చి 31 వరకు భారత్‌కు ఎవరూ రాకూడదని ప్రభుత్వ నిషేధం విధించింది. యూరోపియన్ యూనియన్ దేశాలు, టర్కీ, బ్రిటన్‌ల నుంచి ప్రయాణికులను భారత్ ఇప్పటికే నిషేధించిన విషయం తెలిసిందే. మరోవైపు కరోనా కట్టడికి రూ. 200 కోట్లతో ఒక అత్యవసర నిధిని ఏర్పాటు చేస్తున్నట్లు పశ్చిమబెంగాల్ సీఎం మమత ప్రకటించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : గర్భవిచ్ఛిత్తి సవరణ బిల్లు-2020కు ఆమోదం

**ఎప్పుడు** : మార్చి 17

**ఎవరు** : లోక్‌సభ

**ఎందుకు** : ప్రత్యేక కేటగిరీలోకి వచ్చే మహిళలు ఇకపై 24 వారాల గరంృతో ఉన్నప్పుడు కూడా గర్భస్రావం చేయించుకునేందుకు వీలుగా

## ప్రాంతీయం

### వింగ్స్ ఇండియా సదస్సు ప్రారంభం

హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్ట్ వేదికగా మార్చి 12న 'వింగ్స్ ఇండియా 2020'సదస్సు ప్రారంభమైంది. మార్చి 15 వరకు నాలుగు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో విమానాల తయారీ, యంత్ర పరికరాలు, విమానయాన రంగంలో సేవలందించే కంపెనీలు తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తాయి. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఎఫ్ఐసీసీఐ), మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఏవియేషన్, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ఈ సదస్సు జరుగుతోంది. ఈ సదస్సుకు కరోనా వైరస్ భయంతో బిజినెస్ విజిటర్ల రాక తగ్గింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : వింగ్స్ ఇండియా 2020 సదస్సు ప్రారంభం

**ఎప్పుడు** : మార్చి 12

**ఎక్కడ** : బేగంపేట ఎయిర్‌పోర్ట్, హైదరాబాద్

**ఎందుకు** : విమానయాన రంగంలో సేవలందించే కంపెనీలు తమ ఉత్పత్తులను ప్రదర్శించేందుకు

### మల్కాపూర్‌లో ఐఓసీ డీఈఎఫ్ టెర్మినల్‌ను ఏర్పాటు

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీఎల్) రూ.3,800 కోట్ల పెట్టుబడులతో చేపడుతున్న పారదీప్ - హైదరాబాద్ డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్ (డీఈఎఫ్) పైప్‌లైన్ ప్రాజెక్ట్ తుది దశకు చేరుకుంది. ఈ పైప్‌లైన్‌కు అనుసంధానిస్తూ కొత్తగా యాదాద్రి భువనగిరి జిల్లా మల్కాపూర్‌లో భారీ డీఈఎఫ్ టెర్మినల్‌ను ఏర్పాటు చేస్తోంది. రూ.611 కోట్ల పెట్టుబడులతో సుమారు 70 ఎకరాల్లో దీని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఏడాదిన్నరలో అందుబాటులోకి వస్తుందని ఐఓసీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ), ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హెడ్ శ్రవణ్ ఎస్ రావు మార్చి 11న తెలిపారు. ఎల్‌పీజీ, పెట్రోల్, డీజిల్ మార్కెట్లో 39 శాతం మార్కెట్ వాటాతో ఐఓసీఎల్ మార్కెట్ లీడర్‌గా ఉంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్ (డీఈఎఫ్) టెర్మినల్ ఏర్పాటు

**ఎప్పుడు** : మార్చి 11

**ఎవరు** : ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీఎల్)

**ఎక్కడ** : మల్కాపూర్, యాదాద్రి భువనగిరి, తెలంగాణ

## ఏపీలో కొత్తగా వైఎస్సార్ కాపరి బంధు పథకం

రాష్ట్రంలోని గొర్రెల కాపరులకు ఆర్థిక సాయం అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతన పథకాన్ని ప్రవేశపెట్టనుంది. ఎన్‌సీడీసీ (నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ఆర్థిక సాయంతో 'వైఎస్సార్ కాపరి బంధు' పేరుతో కొత్త పథకాన్ని అమలు చేయనుంది. ఈ పథకం ద్వారా ఒక్కో లబ్ధిదారునికి 20 గొర్రెలు, ఒక పొట్టేలు కొనుగోలు చేసేందుకు ఆర్థిక సాయం చేయనున్నారు. సంవత్సరానికి 12,500 మంది చొప్పున నాలుగు సంవత్సరాలకు 50 వేల మంది లబ్ధిదారులకు ప్రయోజనం కలిగించే విధంగా ఈ పథకాన్ని రూపొందించారు. ఎన్‌సీడీసీ ఈ పథకానికి తొలుత రూ.200 కోట్లు కేటాయించేందుకు అంగీకరించిందని అధికారులు తెలిపారు.

మరోవైపు యూనిట్ల కొనుగోలుకు ఎన్‌సీడీసీ మంజూరు చేసే రుణంలో 30 శాతం(ప్రస్తుతం 20 శాతం) సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించారు. ఒక యూనిట్ (20 గొర్రెలు, ఒక పొట్టేలు) కొనుగోలుకు రూ.1.50 లక్షలు మంజూరు చేయనున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : వైఎస్సార్ కాపరి బంధు పేరుతో కొత్త పథకం

**ఎప్పుడు** : మార్చి 13

**ఎవరు** : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**ఎక్కడ** : ఆంధ్రప్రదేశ్

**ఎందుకు** : రాష్ట్రంలోని గొర్రెల కాపరులకు ఆర్థిక సాయం అందించేందుకు

## సీఏఏకు వ్యతిరేకంగా తెలంగాణ అసెంబ్లీ తీర్మానం

భారత పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ), జాతీయ పౌర పట్టిక (ఎన్ఆర్సీ), జాతీయ జనాభా పట్టిక (ఎన్‌పీఆర్)లను వ్యతిరేకిస్తూ తెలంగాణ శాసనసభ మార్చి 16న తీర్మానం చేసింది. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి ఎంఐఎం, టీఆర్ఎస్, కాంగ్రెస్ మద్దతు తెలపగా, బీజేపీ మాత్రం వ్యతిరేకించింది. తీర్మానంపై సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. సీఏఏ కేవలం హిందూ, ముస్లింల సమస్య కాదని.. యావత్ దేశ సమస్య అని, నిమ్న వర్గాలు, సంచార జాతులు, మహిళలు, పేదలు,

వలసదారులు ఈ చట్టంతో భయాందోళనలకు గురవుతున్నారని పేర్కొన్నారు.

**ద్రవ్య బిల్లుకు ఆమోదం..**

రాష్ట్ర ద్రవ్య వినిమయ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. 2020-21 ఆర్థిక సంవత్సరానికి రూ. 1,82,914 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టగా చర్చ అనంతరం ఉభయ సభలు ఆమోద ముద్రవేశాయి.

**ఐదు బిల్లులకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం**

తెలంగాణ శాసనసభ మార్చి 15న నాలుగు బిల్లులకు ఆమోదం తెలిపింది. ఈ ఐదు బిల్లులలో తెలంగాణ లోకాయుక్త-2020 సవరణ బిల్లు, లాభదాయక పదవుల జాబితా నుంచి 29 ఛైర్మన్ పదవులను మినహాయించే సవరణ బిల్లు, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల పొడిగింపు బిల్లు ఉన్నాయి. అలాగే వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) సవరణ బిల్లు, అభయహస్తం పథకం-మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) కో కాంట్రిబ్యూటరీ పింఛను చట్టం రద్దు బిల్లులు కూడా ఉన్నాయి.

**ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల పొడిగింపు**

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను మరో పదేళ్లు పొడిగిస్తూ పార్లమెంట్ ఆమోదించిన 2019 రాజ్యాంగ (126 సవరణ) బిల్లును తెలంగాణలో అమలు చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని ర్యాటిఫై (క్రమబద్ధీకరిస్తూ) చేస్తూ రాష్ట్ర శాసనసభ మార్చి 15న తీర్మానించింది. లోక్‌సభ, అసెంబ్లీల్లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను మరో పదేళ్లపాటు (2030, అక్టోబర్ 25 వరకు )పొడిగిస్తూ 2019, డిసెంబర్‌లో పార్లమెంట్ చట్ట సవరణ చేసిన విషయం తెలిసిందే.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : లోకాయుక్త-2020 సవరణ బిల్లుతో పాటు మరో ఐదు బిల్లులకు ఆమోదం

**ఎప్పుడు** : మార్చి 15

**ఎవరు** : తెలంగాణ శాసనసభ

**తెలంగాణలో 4 విడతల్లో రుణమాఫీ**

వడ్డీతో సహా రూ.లక్ష వరకు ఉన్న వ్యవసాయ పంటల రుణాలను తెలంగాణ ప్రభుత్వ మాఫీ చేయనుంది. గతంలోలాగే ఈసారి కూడా నాలుగు విడతల్లో రుణమాఫీ అమలు చేయనుంది. వ్యవసాయ రుణమాఫీ పథకం-2018 అమలుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రకటిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి జనార్దన్‌రెడ్డి మార్చి 17న ఉత్తర్వులు జారీ చేశారు.

**కుటుంబం యూనిట్‌గా...**

స్వల్పకాలిక పంట రుణాలు, బంగారం తాకట్టుపై గ్రామీణ ప్రాంతాల్లో తీసుకున్న పంట రుణాలకు ప్రభుత్వ రుణమాఫీని వర్తింపజేసింది. కుటుంబం యూనిట్‌గా రుణమాఫీ చేయనున్నారు. దీని ప్రకారం 2014 ఏప్రిల్ 1 నుంచి 2018 డిసెంబర్ 11 వరకు రైతులు తీసుకున్న, రెన్యువల్ చేసుకున్న పంట రుణాలు, వడ్డీలు కలుపుకొని రూ.లక్ష మించకుండా అర్హులైన

వారందరికీ రుణమాఫీ వర్తింపజేయనున్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర తీసుకున్న వారికి ఇది వర్తించదు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : వ్యవసాయ పంటల రుణాలు నాలుగు విడతల్లో మాఫీ

**ఎప్పుడు** : మార్చి 17

**ఎవరు** : తెలంగాణ ప్రభుత్వం

**ఎక్కడ** : తెలంగాణ

**ఎందుకు** : రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు

## ద్వైపాక్షికం

### మ్యూజియంగా అంబేడ్కర్ నివాసం

భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీ.ఆర్ అంబేడ్కర్ బ్రిటన్ ఉత్తర లండన్‌లో నివసించిన ఇంటిని మ్యూజియంగా కొనసాగించడానికి బ్రిటన్ ప్రభుత్వం అంగీకరించింది. నివాస ప్రాంతానికి సంబంధించిన ప్లానింగ్ నిబంధనల ఉల్లంఘన జరిగిందన్న ఆరోపణతో ఆ ఇంటిని మూసివేయాలని తొలుత బ్రిటన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే దీన్ని వ్యతిరేకిస్తూ భారత్ చేసిన అప్పీలును తాజాగా ఆమోదించింది. అంబేడ్కర్ నివాసాన్ని సందర్శకుల కోసం తెరిచి ఉంచాలని నిర్ణయించింది. 1921-22లో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో విద్యను అభ్యసించిన సమయంలో అంబేడ్కర్ ఇక్కడ నివాసం ఉన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : మ్యూజియంగా లండన్‌లోని అంబేడ్కర్ నివాసం

**ఎప్పుడు** : మార్చి 13

**ఎవరు** : బ్రిటన్ ప్రభుత్వం

### యూకే, ఈయూ, టర్కీ ప్రయాణికులపై నిషేధం

యూరోపియన్ యూనియన్, బ్రిటన్, టర్కీ నుంచి వచ్చే ప్రయాణికులు భారత్‌లో ప్రవేశించడంపై 2020, మార్చి 31 వరకూ నిషేధం విధిస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మార్చి 18 నుంచి ఈ నిషేధం అమల్లోకి రానుంది. కోవిడ్-19 (కరోనా వైరస్) విజృంభిస్తున్న నేపథ్యంలో మార్చి 16న ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకుంది. మరోవైపు మార్చి 16 నుంచి దేశ అంతర్జాతీయ సరిహద్దుల ద్వారా అన్ని రకాల ప్రయాణికుల రాకపోకలను నిషేధించారు.

**కొత్త టోల్‌ఫ్రీ నంబర్**

కోవిడ్‌కు సంబంధించిన సందేహాల నివృత్తి కోసం కేంద్రప్రభుత్వం మార్చి 16 నుంచి కొత్త టోల్‌ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి

తెచ్చింది. ఇప్పటివరకూ ఉన్న 011- 23978046తోపాటు 1075 నంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా కోవిడ్‌కు సంబంధించిన వివరాలు తెలుసుకోవచ్చు. ncov2019 @gmail. comకు ఈ మెయిల్ చేయడం ద్వారా సమాచారం తెలుసుకోవచ్చు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : యూకే, ఈయూ, టర్కీ ప్రయాణికులపై నిషేధం

**ఎప్పుడు** : మార్చి 16

**ఎవరు** : భారత్

**ఎందుకు** : కోవిడ్-19 (కరోనా వైరస్**)** విజృంభిస్తున్న నేపథ్యంలో

## ఆర్థికం

### యస్ బ్యాంకు షేర్ల కొనుగోలుకు ఎస్‌బీఐ ఆమోదం

సంక్షోభంలో చిక్కుకున్న ప్రైవేట్ రంగ యస్ బ్యాంకులో ఇన్వెస్ట్ చేసేందుకు తమ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆఫ్ సెంట్రల్ బోర్డు (ఈసీసీబీ) నుంచి అనుమతి వచ్చినట్లు ప్రభుత్వ రంగ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) మార్చి 12న వెల్లడించింది. ఈ ప్రణాళిక ప్రకారం యస్ బ్యాంక్‌లో ఎస్‌బీఐ 725 కోట్ల షేర్లను కొనుగోలు చేయనుంది. షేరు ఒక్కింటికి రూ. 10 చొప్పున మొత్తం రూ. 7,250 కోట్లు చెల్లించనుంది. యస్ బ్యాంక్ పెయిడప్ క్యాపిటల్‌లో 49 శాతం లోపే ఎస్‌బీఐ వాటా ఉండనుంది.

మొండిబాకీలు, గవర్నెన్స్ లోపాలు, నిధుల కొరతతో సతమతమవుతున్న యస్ బ్యాంకుపై 2020, ఏప్రిల్ 3 దాకా ఆర్‌బీఐ మారటోరియం విధించిన సంగతి తెలిసిందే.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : యస్ బ్యాంకులో 725 కోట్ల షేర్లను కొనుగోలుకు ఆమోదం

**ఎప్పుడు** : మార్చి 12

**ఎవరు** : ఎస్‌బీఐ ఈసీసీబీ

### మొబైల్ ఫోన్లపై జీఎస్టీ 18 శాతానికి పెంపు

మొబైల్ ఫోన్లపై జీఎస్టీని 18 శాతానికి పెంచాలని జీఎస్టీ కౌన్సిల్ సమావేశం నిర్ణయించింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృతంలో న్యూఢిల్లీలో మార్చి 14న జరిగిన 39వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం ఈ మేరకు అంగీకరించింది. వినియోగదారుల సమస్యలను అధిగమించేలా జీఎస్టీ నెట్‌వర్క్ డిజైన్ మెరుగుపరిచే బాధ్యతను ఇన్ఫోసిస్‌కు అప్పగించాలని

నిర్ణయించింది.

**కౌన్సిల్ సమావేశం-ముఖ్యాంశాలు**

- మొబైల్ ఫోన్లు, కొన్ని కీలక విడిభాగాలపై 12 శాతంగా ఉన్న జీఎస్టీని 18 శాతానికి పెంచింది. ఇది 2020, ఏప్రిల్ 1నుంచి అమలవనుంది.
- విమానాల మెయింటెనెన్స్ అండ్ రిపైర్, ఓవర్‌హౌల్(ఎంఆర్‌వో)సేవలపై జీఎస్టీ రేటును 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించింది.
- 2018-19 సంవత్సరంలో రూ.5 కోట్ల లోపు టర్నోవర్ ఉన్న సూక్ష్మ, చిన్న, మధ్యశ్రేణి వ్యాపార సంస్థలకు జీఎస్‌టీఆర్-9సీ దాఖలు చేయనవసరం లేకుండా మినహాయింపు నిచ్చింది.
- జీఎస్టీ కింద రిజిస్టరయిన ప్రతి వ్యక్తి తన వ్యాపారానికి అనుగుణంగా సరఫరాదారుల ప్రాథమిక సమాచారం తెలుసునేందుకు వీలుగా త్వరలో 'నో యువర్ సప్లయర్' పేరుతో కొత్త సౌకర్యం.
- జీఎస్టీ నెట్‌వర్క్ కొత్త వ్యవస్థ 2021 జనవరి నుంచి అమల్లోకి వస్తుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : మొబైల్ ఫోన్లపై జీఎస్టీ 18 శాతానికి పెంపు

**ఎప్పుడు** : మార్చి 14

**ఎవరు** : 39వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం

## 2020లో భారత్ వృద్ధి 5.3 శాతమే: మూడీస్

భారత్ స్థూల దేశీయోత్పత్తి(జీడీపీ) వృద్ధి రేటు 2020లో 5.3 శాతమే నమోదవుతుందని అంతర్జాతీయ రేటింగ్ దిగ్గజ సంస్థ.. మూడీస్ అంచనావేసింది. ఈ మేరకు 2020, ఫిబ్రవరిలో వేసిన 5.4 శాతం అంచనాలను 10 బేసిస్ పాయింట్ల (100 బేసిస్ పాయింట్లు ఒక శాతం) మేర కుదించింది. అంచనాల కుదింపునకు కోవిడ్-19(కరోనా వైరస్) ప్రభావమే కారణమని మార్చి 17న వెల్లడించింది. 2021లో భారత వృద్ధి రేటు కాస్త పుంజుకుని 5.8 శాతంగా నమోదు కావచ్చని పేర్కొంది.

2020 భారత్ వృద్ధి అంచనాలను మూడీస్ తగ్గించడం ఇది వరుసగా రెండవసారి. తొలుత 6.6 శాతం అంచనాలను ఫిబ్రవరిలో 5.4 శాతానికి కుదించడం జరిగింది. తాజాగా దీనిని 5.3 శాతానికి తగ్గించింది. 2018లో భారత జీడీపీ రేటు 7.4 శాతంగా ఉంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 2020లో భారత్ వృద్ధి 5.3 శాతమే

**ఎప్పుడు** : మార్చి 17

**ఎవరు** : అంతర్జాతీయ రేటింగ్ దిగ్గజ సంస్థ.. మూడీస్

**ఎందుకు** : కోవిడ్-19(కరోనా వైరస్) కారణంగా

## భారత్ వృద్ధి రేటు 5.2 శాతామే: ఎస్ అండ్ పీ

భారత్ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 2020 వృద్ధి అంచనాలకు రేటింగ్ దిగ్గజ సంస్థ ఎస్ అండ్ పీ కోత పెట్టింది. క్యాలెండర్ ఇయర్‌లో ఇంతక్రితం అంచనా 5.7 శాతంకాగా, తాజాగా దీనిని 5.2 శాతానికి తగ్గిస్తున్నట్లు తెలిపింది. కోవిడ్-19 కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి ప్రవేశించే అవకాశాలు కనిపిస్తుండడం తమ తాజా అంచనాలకు కారణంగా పేర్కొంది.

**చైనా వృద్ధి రేటు 2.9 శాతం**

2020లో చైనా వృద్ధి రేటును 4.8 శాతం నుంచి 2.9 శాతానికి కుదిస్తున్నట్లు ఎస్ అండ్ పీ తెలిపింది. వృద్ధి అనేది కరోనా అదుపుపైనే ఆధారపడి ఉందని అభిప్రాయపడింది. మరోవైపు ఆసియా-పసిఫిక్ ఆర్థిక వృద్ధి రేటు సగానికన్నా ఎక్కువగా పతనమై, 3 శాతంకన్నా దిగువనకు పడిపోయే అవకాశాలు ఉన్నాయని తెలిపింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 2020లో భారత్ వృద్ధి రేటు 5.2 శాతామే

**ఎప్పుడు** : మార్చి 18

**ఎవరు** : రేటింగ్ దిగ్గజ సంస్థ ఎస్ అండ్ పీ

**ఎందుకు** : కోవిడ్-19 కారణంగా

## 2020లో ప్రపంచ వృద్ధి 1 శాతమే: ఈఐయూ

కరోనా వైరస్ మహమ్మారి ప్రతికూల ప్రభావంతో 2020లో ప్రపంచ వృద్ధి 1 శాతానికి పడిపోనున్నట్లు ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఈఐయూ) తెలిపింది. ఈ మేరకు మార్చి 18న ఒక నివేదికను విడుదల చేసింది. కోవిడ్-19 వ్యాప్తికి ముందు ప్రపంచ వృద్ధి 2.3 శాతంగా ఉంటుందని అంచనా వేసిన విషయం తెలిసిందే. పెద్ద ఆర్థిక వ్యవస్థలైన జపాన్, ఇటలీ, జర్మనీ, ఫ్రాన్స్ పూర్తి ఏడాది మాంద్యంలోకి జారిపోవచ్చని ఈఐయూ పేర్కొంది. ప్రపంచ జనాభాలో 50 శాతం మంది ప్రజలకు వైరస్ సోకవచ్చని.. 20 శాతం కేసులు తీవ్రంగా ఉంటాయని, 1-3 శాతం మరణాలు సంభవించవచ్చని వివరించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 2020లో ప్రపంచ వృద్ధి 1 శాతమే

**ఎప్పుడు** : మార్చి 18

**ఎవరు** : ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఈఐయూ)

**ఎందుకు** : కరోనా వైరస్ ప్రభావంతో

### కరోనాపై పోరుకు 650 కోట్ల డాలర్లు: ఏడీబీ

కోవిడ్-19(కరోనా వైరస్)పై పోరుకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్(ఏడీబీ) 650 కోట్ల డాలర్ల (రూ.48,100 కోట్లు)ప్యాకేజీని ప్రకటించింది. కోవిడ్-19 వైరస్ అతి పెద్ద ప్రపంచ ఉపద్రవంగా మారిపోయిందని ఏడీబీ ప్రెసిడెంట్ మస్సాత్సు అసకవ వ్యాఖ్యానించారు. దీన్ని ఎదుర్కొనడానికి జాతీయ, ప్రాంతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో తీవ్రమైన చర్యలు తీసుకోవలసి ఉందని వివరించారు. తమ సభ్య దేశాల తక్షణ అవసరాల నిమిత్తం 650 కోట్ల డాలర్ల ప్యాకేజీని అందిస్తున్నామని మార్చి 18న తెలిపారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 650 కోట్ల డాలర్ల ప్యాకేజీ ప్రకటన

**ఎప్పుడు** : మార్చి 18

**ఎవరు** : ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్(ఏడీబీ)

**ఎందుకు** : కోవిడ్-19పై పోరుకు

## సైన్స్ అండ్ టెక్నాలజీ

### భారత్‌లో తొలి ఎలక్ట్రిక్ ట్రాక్టర్ రూపకల్పన

దేశంలో తొలి ఎలక్ట్రిక్ ట్రాక్టర్‌ను హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్ సెలెస్ట్రియల్ ఈ-మొబిలిటీ రూపొందించింది. వినియోగానికి వీలున్న నమూనాను మార్చి 11న హైదరాబాద్‌లో ఆవిష్కరించింది. ఉద్యానవనాలు, విమానాశ్రయాలు, ఫ్యాక్టరీలు, గిడ్డంగుల్లో సరుకు రవాణాకు వీలుగా 6 హెచ్‌పీ సామర్థ్యంతో ఈ ట్రాక్టర్‌ను తయారు చేశారు. 21 హెచ్‌పీ డీజిల్ ట్రాక్టరుకు సమానంగా ఇది పనిచేస్తుందని కంపెనీ సహ వ్యవస్థాపకుడు సిద్ధార్థ దురైరాజన్ తెలిపారు.

### నోవా ఇంటిగ్రేటెడ్ సిస్టమ్స్ లిమిటెడ్‌కు శంకుస్థాపన

టాటా అడ్వాన్స్ డ్ సిస్టమ్స్ అనుబంధ వైమానిక, రక్షణ సంస్థ నోవా ఇంటిగ్రేటెడ్ సిస్టమ్స్ లిమిటెడ్(ఎన్ఐఎస్ఎల్)కు తెలంగాణ పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి కె. తారక రామారావు మార్చి 13న హైదరాబాద్‌లో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఎన్ఐఎస్ఎల్ భారతీయ సైన్యం కోసం మొబైల్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్స్, మొబైల్ వీశాట్ కమ్యూనికేషన్ షెల్టర్లు, రాడార్ మైక్రోవేవ్ కాంపోనెంట్ తయారీ, ఎలక్ట్రో ఆప్టిక్స్, ఎలక్ట్రానిక్స్ తయారీ, అభివృద్ధి, పరిశోధన, ప్రోటోటైపింగ్ ప్రాజెక్టులను చేపట్టడం అభినందనీయమన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : భారత్‌లో తొలి ఎలక్ట్రిక్ ట్రాక్టర్ రూపకల్పన

**ఎప్పుడు** : మార్చి 11

**ఎవరు** : సెలెస్ట్రియల్ ఈ-మొబిలిటీ

**ఎక్కడ** : హైదరాబాద్

## హెచ్ఏఎల్‌తో సీఎస్ఐఆర్-ఎన్ఏఎల్ ఒప్పందం

సరస్ ఎంకే2 విమానాల రూపకల్పన, అభివృద్ధి, నిర్వహణకు సంబంధించి ప్రభుత్వ రంగ హెచ్ఏఎల్, సీఎస్ఐఆర్-ఎన్ఏఎల్ (నేషనల్ ఏరోస్పేస్ ల్యాబ్స్) అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్ట్‌లో జరుగుతున్న వింగ్స ఇండియా-2020 సదస్సు సందర్భంగా ఇరు సంస్థలు ఈ ఒప్పందం చేసుకున్నాయి. దేశీయంగా 19 సీట్ల సరస్‌ను అభివృద్ధి చేసేందుకు ఈ ఒప్పందం ఉపయోగపడనుంది. భారత రక్షణ రంగంలోనూ, పౌర విమానయాన రంగంలోనూ దీన్ని వినియోగించే అవకాశం ఉంది. ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల మధ్య ప్రయాణానికి ఇది ఎంతో దోహదం చేస్తుందని హెచ్ఏఎల్ సీఎండీ ఆర్. మాధవన్ తెలిపారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : హెచ్ఏఎల్ అవగాహన ఒప్పందం

**ఎప్పుడు** : మార్చి 13

**ఎవరు** : సీఎస్ఐఆర్-ఎన్ఏఎల్ (నేషనల్ ఏరోస్పేస్ ల్యాబ్స్)

**ఎందుకు** : సరస్ ఎంకే2 విమానాల రూపకల్పన, అభివృద్ధి, నిర్వహణకు

## కోవిడ్ వ్యాక్సిన్ పరీక్షలు ప్రారంభం

ప్రాణాంతక కోవిడ్ 19కు విరుగుడుగా అభివృద్ధి చేసిన ఓ టీకాను అమెరికా పరీక్షిస్తోంది. అమెరికాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ ఆర్థిక సాయంతో ఒక మహిళా వాలంటీర్‌కు మార్చి 16న ప్రయోగాత్మక టీకా వేశారు. సియాటెల్‌లోని కైసర్ పెర్మనెంటే వాషింగ్టన్ హెల్త్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఆరోగ్యంగా ఉన్న 45 మంది స్వచ్ఛంద కార్యకర్తలకు ఎన్ఐహెచ్, మోడెర్నా అనే కంపెనీలు సంయుక్తంగా అభివృద్ధి చేసిన టీకాలు ఇస్తాయి. అన్నీ సవ్యంగా సాగి ఈ పరీక్షలు విజయవంతమైతే అందరికీ అందుబాటులోకి వచ్చేందుకు మరో ఏడాదిన్నర సమయం పట్టే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు.

**జాతీయ అత్యవసర పరిస్థితి విధింపు**

కోవిడ్ 19(కరోనా వైరస్) విస్తృతి నేపథ్యంలో అమెరికాలో జాతీయ అత్యవసర పరిస్థితిని విధించారు. ఈ మేరకు అమెరికా అధ్యక్షుడు మార్చి 14న ప్రకటించారు. అత్యవసర పరిస్థితి ప్రకటించిన నేపథ్యంలో వ్యాధి నియంత్రణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ నిధులు సుమారు 3.6 లక్షల కోట్ల రూపాయలు అందుబాటులోకి రానున్నాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : కోవిడ్ 19 వ్యాక్సిన్ పరీక్షలు ప్రారంభం

**ఎప్పుడు** : మార్చి 16

**ఎవరు** : అమెరికా

## తేజస్ యుద్ధ విమానం పరీక్షలు విజయవంతం

హిందూస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) రూపొందించిన తొలి తేలికపాటి యుద్ధ విమానం-తేజస్ (లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్) తుది పరీక్షలను (ఫైనల్ ఆపరేషనల్ క్లియరెన్స్ స్టాండర్డ్-ఎస్‌పీ-21) విజయవంతంగా పూర్తిచేసినట్లు హెచ్ఏఎల్ వెల్లడించింది. హెచ్ఏఎల్ పీఎస్‌యూ కార్యాలయంలో మార్చి 17న జరిగిన కార్యక్రమంలో చీఫ్ టెస్ట్ ఫ్లైయింగ్ ఎయిర్ కమాండర్ కె.ఎ.ముథన తేజస్‌ను హెచ్ఏఎల్ అధికారుల నుంచి స్వీకరించారు. యుద్ధ విమానాల మధ్య ఇంధన వినిమయం, సంక్లిష్ట వాతావరణ పరిస్థితుల్లోనూ ఆధునిక మిసైల్ వ్యవస్థలను ఎల్‌సీఏ తేజస్ సొంతం చేసుకున్నట్లు హెచ్ఏఎల్ ప్రకటించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : తేజస్ యుద్ధ విమానం పరీక్షలు విజయవంతం

**ఎప్పుడు** : మార్చి 17

**ఎవరు** : హిందూస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)

## కోవిడ్ కృత్రిమంగా తయారు చేసింది కాదు

ప్రపంచాన్ని వణికిస్తున్న కోవిడ్-19(కరోనా వైరస్) పరిశోధనశాలలో కృత్రిమంగా తయారైంది కాదని అమెరికాలోని స్క్రిప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ పరిశోధకుల బృందం వెల్లడించింది. ఈ వైరస్ ప్రకృతిలో సహజసిద్ధంగా పరిణమించిన సూక్ష్మజీవేనని పేర్కొంది. గబ్బిలాల్లో ఉండిపోయి.. ఒకానొక సందర్భంలో మనుషులకు చేరిందని... తద్వారా లక్షల మందికి విస్తరించిందని తెలిపింది. కరోనా వైరస్‌తోపాటు సార్స్ తదితర వైరస్‌ల జన్యుక్రమాలను విశ్లేషించడం ద్వారా ఈ విషయం వెల్లడైందని వివరించింది. ఈ పరిశోధన వివరాలు నేచర్ మెడిసిన్ తాజా సంచికలో ప్రచురితమయ్యాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : కోవిడ్ కృత్రిమంగా తయారు చేసింది కాదు

**ఎప్పుడు** : మార్చి 18

**ఎవరు** : స్క్రిప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ పరిశోధకుల బృందం

### రసాయనాల రహిత శానిటైజర్ రూపకల్పన

రసాయనాలు లేని నూతన శానిటైజర్‌ను సీఎస్ఐఆర్-ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ బయోరిసోర్స్ టెక్నాలజీ (ఐహెచ్‌బీటీ) సంస్థలు సంయుక్తంగా రూపొందించాయి. ఈ విషయాన్ని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మార్చి 18న వెల్లడించింది. ఈ శానిటైజర్‌లో సహజసిద్ధ రంగులు, టీలోని క్రియాశీలక ధాతువులు, ఆల్కాహాల్ మిశ్రమాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం ఉపయోగించినట్లు ఐహెచ్‌బీటీ డైరెక్టర్ సంజయ్ కుమార్ వివరించారు.

**నిత్యావసరాలుగా మాస్క్‌లు, శానిటైజర్లు**

కోవిడ్-19 వ్యాప్తి నేపథ్యంలో రోజురోజుకూ డిమాండ్ పెరుగుతున్న నిత్యావసరాలైన సబ్బులు, నేలలు తుడిచే క్లీనర్లు, థర్మల్ స్కానర్ల ధరలను కేంద్రం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి రాంవిలాస్ పాశ్వాన్ తెలిపారు. సాధారణంగా ఈ శాఖ దేశవ్యాప్తంగా 22 నిత్యావసరాల ధరలను పర్యవేక్షిస్తుంటుంది. తాజాగా ఫేస్ మాస్క్‌లు, చేతి శానిటైజర్లను ఆ జాబితాలో చేర్చింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : రసాయనాల రహిత శానిటైజర్ రూపకల్పన

**ఎప్పుడు** : మార్చి 18

**ఎవరు** : సీఎస్ఐఆర్-ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ బయోరిసోర్స్ టెక్నాలజీ (ఐహెచ్‌బీటీ) సంస్థలు

## అవార్డులు

### బెస్ట్ ఎయిర్‌పోర్ట్‌గా బెంగళూరు ఎయిర్‌పోర్టు

హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్ట్ వేదికగా మార్చి 12న ప్రారంభమైన 'వింగ్స్ ఇండియా 2020' సదస్సుకు తెలంగాణ పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి కె. తారక రామారావు మార్చి 13న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పౌరవిమానయాన రంగంలో చేసిన సేవలకుగాను వివిధ సంస్థలు, వ్యక్తులకు ఆయన అవార్డులను ప్రదానం చేశారు.

**అవార్డుల వివరాలు**

- మోస్ట్ డెడికేటెడ్ ఔట్‌లుక్ ఫర్ ఏరోస్పేస్ ఇండస్ట్రీ అవార్డును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందుకుంది.
- టర్బో మేఘా ఎయిర్‌వేస్ (ట్రూజెట్) బెస్ట్ ఉడాన్ ఎయిర్‌లైన్ అవార్డు దక్కించుకుంది.
- 2.5 కోట్లకుపైగా ప్రయాణికుల విభాగంలో బెస్ట్ ఎయిర్‌పోర్ట్ అవార్డును బెంగళూరు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు అందుకుంది.
- బెస్ట్ డొమెస్టిక్ ఎయిర్‌లైన్ అవార్డును (షెడ్యూల్డ్) విస్తారా స్వీకరించింది.

- ఏవియేషన్ సస్టేనబిలిటీ అండ్ ఎన్విరాన్‌మెంటల్ అవార్డును స్పైస్‌జెట్, జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ స్వీకరించాయి.

## క్రీడలు

### రంజీ ట్రోఫీ చాంపియన్‌గా సౌరాష్ట్ర జట్టు

భారత దేశవాళీ క్రికెట్ ప్రధాన టోర్నీ రంజీ ట్రోఫీలో కొత్త చాంపియన్ అవతరించింది. జైదేవ్ ఉనాద్కట్ నేతృత్వంలోని సౌరాష్ట్ర జట్టు మొదటిసారి విజేతగా నిలిచింది. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో మార్చి 13న సౌరాష్ట్ర, బెంగాల్ జట్ల మధ్య జరిగిన రంజీ ట్రోఫీ 2019-20 ఫైనల్ మ్యాచ్ 'డ్రా'గా ముగిసింది. అయితే తొలి ఇన్నింగ్స ఆధిక్యం కారణంగా సౌరాష్ట్రకు ట్రోఫీ ఖరారైంది. బెంగాల్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 381 పరుగులకు ఆలౌటైంది. మొదటి ఇన్నింగ్స్‌లో 425 పరుగులు చేసిన సౌరాష్ట్రకు 44 పరుగుల ఆధిక్యం దక్కింది. అనంతరం నామమాత్రంగా సాగిన రెండో ఇన్నింగ్స్‌లో సౌరాష్ట్ర 4 వికెట్ల నష్టానికి 105 పరుగుల వద్ద ఉండగా... ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో ఇరు జట్ల కెప్టెన్లు డ్రాకు అంగీకరించారు. విజేత సౌరాష్ట్రకు రూ. 2 కోట్లు ప్రైజ్‌మనీ లభించింది. ఈ టోర్నీలో బెంగాల్ జట్టుకు అభిమన్యు ఈశ్వరన్ సారథ్యం వహించాడు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : రంజీ ట్రోఫీ విజేత 2019-20

**ఎప్పుడు** : మార్చి 13

**ఎవరు** : సౌరాష్ట్ర జట్టు

**ఎక్కడ** : రాజ్‌కోట్, గుజరాత్

### ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతలు తై జు, విక్టర్

ప్రతిష్టాత్మక ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో పురుషుల సింగిల్స్‌లో ప్రపంచ మాజీ నంబర్‌వన్ విక్టర్ అక్సెల్‌సన్ (డెన్మార్క్)... మహిళల సింగిల్స్‌లో ప్రపంచ రెండో ర్యాంకర్ తై జు యింగ్ (చైనీస్ తైపీ) చాంపియన్స్ గా నిలిచారు. 120 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ టోర్నిలో భాగంగా బర్మింగ్‌హామ్ మార్చి 15న జరిగిన ఫైనల్స్‌లో అక్సెల్‌సన్ 21-13, 21-14తో ప్రపంచ రెండో ర్యాంకర్, టాప్ సీడ్ చౌ తియెన్ చెన్ (చైనీస్ తైపీ)పై నెగ్గాడు. అలాగే తై జు యింగ్ 21-19, 21-15తో టాప్ సీడ్, ప్రపంచ నంబర్‌వన్ చెన్ యుఫె (చైనా)పై విజయం సాధించింది.

**1999 తర్వాత...**

1999లో పీటర్ గేడ్ తర్వాత ఆల్ ఇంగ్లండ్ ఓపెన్ టైటిల్‌ను గెలిచిన తొలి డెన్మార్క్ ప్లేయర్‌గా అక్సెల్‌సన్ గుర్తింపు పొందాడు. సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన అక్సెల్‌సన్, తై జు యింగ్‌లకు 77 వేల డాలర్ల చొప్పున (రూ. 57 లక్షలు) ప్రైజ్‌మనీ లభించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ విజేతలు

**ఎప్పుడు** : మార్చి 15

**ఎవరు** : విక్టర్ అక్సెల్‌సన్ (డెన్మార్క్), తై జు యింగ్ (చైనీస్ తైపీ)

**ఎక్కడ** : బర్మింగ్‌హామ్, ఇంగ్లండ్

## ఒమన్ ఓపెన్ టీటీ టోర్నీ విజేతగా శరత్ కమల్

అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ సమాఖ్య (ఐటీటీఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన ఒమన్ ఓపెన్ చాలెంజర్ ప్లస్ టోర్నమెంట్‌లో భారత అగ్రశ్రేణి టేబుల్ టెన్నిస్ (టీటీ) క్రీడాకారుడు ఆచంట శరత్ కమల్ విజేతగా నిలిచాడు. ఒమన్ రాజధాని మస్కట్‌లో మార్చి 15న ముగిసిన ఈ టోర్నీలో పురుషుల సింగిల్స్ విభాగంలో శరత్ కమల్ చాంపియన్ అయ్యాడు. హోరాహోరీగా సాగిన ఫైనల్లో 37 ఏళ్ల కమల్ 6-11, 11-8, 12-10, 11-9, 3-11, 17-15తో టాప్ సీడ్ ఫ్రెటాస్ మార్కోస్ (పోర్చుగల్)ను బోల్తా కొట్టించాడు. ఏథెన్స్, బీజింగ్, రియో ఒలింపిక్స్ క్రీడల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన కమల్ చివరిసారి అంతర్జాతీయస్థాయిలో 2010లో ఈజిప్ట్ ఓపెన్ టైటిల్ సాధించాడు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఐటీటీఎఫ్ ఒమన్ ఓపెన్ చాలెంజర్ ప్లస్ టోర్నమెంట్ విజేత

**ఎప్పుడు** : మార్చి 15

**ఎవరు** : శరత్ కమల్

**ఎక్కడ** : మస్కట్, ఒమన్

## ఐఎస్ఎల్ ఆరో సీజన్ విజేతగా ఏటీకే కోల్‌కతా

ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్) ఆరో సీజన్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో అట్లెటికో డి కోల్‌కతా జట్టు విజేతగా అవతరించింది. గోవాలోని మార్గవో నగరంలో ఉన్న ఫటోర్డా స్టేడియంలో మార్చి 14న జరిగిన ఫైనల్లో కోల్‌కతా 3-1 గోల్స్ తేడాతో చెన్నైయిన్ ఎఫ్‌సీపై విజయం సాధించింది. దాంతో ఐఎస్ఎల్ టైటిల్‌ను అత్యధికంగా మూడుసార్లు గెలిచిన తొలి జట్టుగా డి కోల్‌కతా గుర్తింపు పొందింది. ఇప్పటివరకు ఆరు సీజన్‌లు జరగ్గా... అందులో కోల్‌కతా (2014, 2016, 2019-20), చెన్నైయిన్ రెండు సార్లు (2015, 2017-18), బెంగళూరు ఒకసారి (2018-19) విజేతలుగా నిలిచాయి.

**వాల్‌స్కీస్‌కు గోల్డెన్ బూట్..**

ఆరో సీజన్ చాంపియన్ కోల్‌కతాకు రూ. 8 కోట్లు... రన్నరప్ చెన్నైయిన్ రూ. 4 కోట్లు ప్రైజ్‌మనీగా లభించాయి. 15 గోల్స్ సాధించిన చెన్నైయిన్ ఆటగాడు వాల్‌స్కీస్‌కు 'గోల్డెన్ బూట్' అవార్డు దక్కింది. గోల్డెన్ గ్లవ్ అవార్డును బెంగళూరు ఎఫ్‌సీ గోల్‌కీపర్ గుర్‌ప్రీత్ సింగ్ సంధు గెల్చుకున్నాడు. ఎమర్జింగ్ ప్లేయర్ సుమీత్ (కోల్‌కతా)... 'హీరో ఆఫ్ ద లీగ్'గా హ్యూగో బౌమౌస్ (గోవా ఎఫ్‌సీ) నిలిచారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఐఎస్‌ఎల్ ఆరో సీజన్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ విజేత

**ఎప్పుడు** : మార్చి 14

**ఎవరు** : అట్లెటికో డి కోల్‌కతా జట్టు

**ఎక్కడ** : ఫటోర్డా స్టేడియం, మార్గవో, గోవా

## 2020 ఒలింపిక్స్ నిర్వహణపై ఐఓసీ సమావేశం

కొవిడ్-19 విలయతాండవం చేస్తున్నప్పటికీ ప్రతిష్ఠాత్మక ఒలింపిక్స్‌ను నిర్వహించడమే లక్ష్యంగా అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) మార్చి 17న టోక్యోలో ప్రత్యేక సమావేశం నిర్వహించింది. 2020 టోక్యో ఒలింపిక్స్‌కు ఈవెంట్‌కు ఇంకా నాలుగు నెలలు సమయం ఉండటంతో ఇప్పటికిప్పుడు ఎలాంటి అనుచిత, అసాధారణ నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం లేదని ఐఓసీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ అభిప్రాయపడింది. అందరి సంరక్షణకే తమ తొలి ప్రాధాన్యమని, ఆరోగ్యకరమైన వాతావరణంలోనే ఆటలు సాగుతాయని ఐఓసీ అధ్యక్షుడు థామస్ బాచ్ తెలిపారు. 2020, జూలై నుంచి ఆగస్టు 29 వరకు 2020 సమ్మర్ ఒలింపిక్స్ జరగనున్నాయి.

**అన్ని శిబిరాలు వాయిదా: రిజిజు**

భారత్‌లోనూ కరోనా వైరస్ చాపకింద నీరులా విజృంభిస్తుండటంతో దేశంలో అన్ని రకాల శిక్షణ శిబిరాలను వాయిదా వేస్తున్నట్లు కేంద్ర క్రీడల మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. ఒలింపిక్స్ సన్నాహక శిబిరాలు మాత్రమే యథాతథంగా కొనసాగుతాయని ఆయన చెప్పారు.

**పాకిస్తాన్ సూపర్ లీగ్ రద్దు**

కరోనా వైరస్ కారణంగా పాకిస్తాన్ సూపర్ లీగ్ (పీఎస్‌ఎల్)ను వాయిదా వేస్తున్నట్లు మార్చి 17న పాకిస్తాన్ క్రికెట్ బోర్డ్(పీసీబి) ప్రకటించింది. ఇప్పటికే నాకౌట్ దశకు చేరిన ఈ లీగ్‌లో లాహోర్ వేదికగా జరగాల్సిన రెండు సెమీస్ మ్యాచ్‌లతోపాటు ఫైనల్‌నూ వాయిదా వేస్తున్నట్లు పేర్కొంది. తిరిగి ఎప్పుడు నిర్వహించేది మాత్రం వెల్లడించలేదు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 2020 ఒలింపిక్స్ నిర్వహణపై సమావేశం

**ఎప్పుడు** : మార్చి 17

**ఎవరు** : అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ)

**ఎక్కడ** : టోక్యో, జపాన్

**ఎందుకు** : కొవిడ్-19 కారణంగా

## ఐసీసీ అంపైర్స్ ప్యానెల్‌కు జనని, వృందా

అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) డెవలప్‌మెంట్ అంపైర్స్ అంతర్జాతీయ ప్యానెల్‌లో భారత మహిళా అంపైర్లు జననీ నారాయణ్, వృందా రాఠి చోటు దక్కించుకున్నారు. దీంతో ఈ ప్యానల్‌లో భారత మహిళా అధికారుల సంఖ్య మూడుకు చేరింది. ఇప్పటికే తెలుగు మహిళ జీఎస్ లక్ష్మి మ్యాచ్ ఐసీసీ రిఫరీస్ ప్యానల్‌లో చోటు దక్కించుకున్న విషయం తెలిసిందే. ఐసీసీ అంపైర్స్ ప్యానల్ అనేది పలు రీజియన్లకు చెందిన అత్యుత్తమ అంపైర్లు, రిఫరీలను ఎంపిక చేసి అంతర్జాతీయ మ్యాచ్‌ల నిర్వహణకు ఉపయోగపడుతుంది.

**జననీ నారాయణ్:** చెన్నైకి చెందిన 34 ఏళ్ల జనని 2015లో తమిళనాడు క్రికెట్ సంఘం (టీఎన్‌సీఏ) నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణత సాధించి లోకల్ డివిజన్ మ్యాచ్‌లకు అధికారిగా వ్యవహరించింది. 2018 నుంచి దేశవాళీ టోర్నీలకు అంపైర్‌గా వ్యవహరిస్తోంది. బీసీసీఐ లెవల్-1, లెవల్-2 పరీక్షల్లోనూ మెరుగ్గా రాణించి.. జాతీయ, అంతర్జాతీయ మ్యాచ్‌లకు అంపైర్‌గా వ్యవహరించింది.

**వృందా రాఠీ:** మాజీ క్రికెటర్, స్కోరర్ అయిన వృందాకు క్రికెట్‌తో మంచి అనుబంధముంది. నవీ ముంబైకి చెందిన ఆమె కాలేజీ స్థాయిలో 2007 నుంచి వరుసగా నాలుగేళ్ల పాటు ముంబై యూనివర్సిటీకి ప్రాతినిధ్యం వహించింది. 2008-09 ఆలిండియా చాంపియన్‌గా నిలిచిన ముంబై యూనివర్సిటీ జట్టులో సభ్యురాలుగా ఉంది. బీసీసీఐ స్కోరర్‌గా కెరీర్ ప్రారంభించిన వృందా... 2013 మహిళల ప్రపంచ కప్‌లోనూ స్కోరర్‌గా పనిచేసింది. బీసీసీఐ లెవల్-1, లెవల్-2 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి 'బీసీసీఐ దేశవాళీ అంపైర్ల ప్యానల్'లో చోటు దక్కించుకుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఐసీసీ డెవలప్‌మెంట్ అంపైర్స్ అంతర్జాతీయ ప్యానెల్‌కు ఎంపిక

**ఎప్పుడు** : మార్చి 18

**ఎవరు** : జననీ నారాయణ్, వృందా రాఠి

# వార్తల్లో వ్యక్తులు

## 2036 వరకు రష్యా అధ్యక్షుడిగా పుతిన్

రష్యా అధ్యక్షుడిగా మరింత కాలం కొనసాగేందుకు వ్లాదిమిర్ పుతిన్ మార్గాన్ని సుగమం చేసుకున్నారు. పుతిన్ ప్రస్తుత అధ్యక్ష పదవీ కాలం 2024లో ముగియనుంది. ఆ తర్వాతా మరో 12ఏళ్లు తనే అధ్యక్షుడిగా కొనసాగించేందుకు వీలుగా చేసిన రాజ్యాంగ సవరణలను రష్యా పార్లమెంట్ మార్చి 12న ఆమోదించింది. 2020, ఏప్రిల్ 22న దేశవ్యాప్తంగా ఈ సవరణలపై ఓటింగ్ జరగనుంది. అంతకంటే ముందు రష్యా రాజ్యాంగ న్యాయస్థానం ఈ సవరణలను సమీక్షించనుంది. మాజీ కేజీబీ అధికారి అయిన వ్లాదిమిర్ పుతిన్ 20 ఏళ్లుగా రష్యా రాజకీయాల్లో ఆధిపత్యం కొనసాగిస్తుండటం తెలిసిందే.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : రష్యా అధ్యక్షుడిగా వ్లాదిమిర్ పుతిన్ 2036 వరకు కొనసాగేందుకు ఆమోదం

**ఎప్పుడు** : మార్చి 12

**ఎవరు** : రష్యా పార్లమెంట్

## తెలంగాణ సీఈవోగా శశాంక్ బాధ్యతల స్వీకరణ

తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో)గా శశాంక్ గోయల్ మార్చి 12న బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, కర్మాగారాల శాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేస్తున్న శశాంక్ సీఈవోగా ఎంపికైన విషయం తెలిసిందే. గతంలో రాష్ట్ర సీఈవోగా పనిచేసిన రజత్‌కుమార్‌ను ప్రభుత్వం నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శిగా బదిలీ చేయడంతో ఆ స్థానం ఖాళీ అయింది. తాజాగా రజత్ స్థానంలో శశాంక్ బాధ్యతలు చేపట్టారు.

1990 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన శశాంక్ గతంలో సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శిగా, ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా, పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శిగా, ఢిల్లీలోని ఏపీ రెసిడెంట్ కమిషనర్‌గా పనిచేశారు. అంతకుముందు కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సంయుక్త కార్యదర్శిగా డిప్యూటేషన్‌పై పనిచేశారు. విద్యా శాఖ డైరెక్టర్‌గా, నిజామాబాద్, గుంటూరు జిల్లాల కలెక్టర్‌గా కూడా వ్యవహరించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో)గా బాధ్యతల స్వీకరణ

**ఎప్పుడు** : మార్చి 12

**ఎవరు** : శశాంక్ గోయల్

## ఏపీ జెన్‌కో ఛైర్మన్‌గా సాయిప్రసాద్ నియామకం

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పాదక సంస్థ(ఏపీజెన్‌కో) బోర్డు చైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి జి. సాయిప్రసాద్‌ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు మార్చి 11న ఇంధన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సాయిప్రసాద్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పొరేషన్ సీఎండీగా ఉన్నారు. జెన్‌కో బోర్డు చైర్మన్‌గా ఇప్పటి వరకూ ట్రాన్స్‌కో ఎండీ శ్రీకాంత్ ఉన్నారు.

**సీఎం వైఎస్ జగన్‌తో కెనడా కాన్సుల్ జనరల్ భేటీ**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో కెనడా కాన్సుల్ జనరల్ నికోల్ గిరార్డ్, కాన్సుల్ సీనియర్ ట్రేడ్ కమిషనర్ మార్క్ ష్రోటర్, ట్రేడ్ కమిషనర్ విక్రం జైన్ సమావేశమయ్యారు. తాడేపల్లిలోని సీఎం నివాసంలో మార్చి 11న జరిగిన ఈ భేటీలో.. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, పథకాల గురించి సీఎం వారికి వివరించారు. వివిధ రంగాల్లో అవకాశాలను గుర్తించి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధంగా ఉన్నామని గిరార్డ్ తెలిపారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పాదక సంస్థ(ఏపీజెన్‌కో) బోర్డు చైర్మన్‌గా నియామకం

**ఎప్పుడు** : మార్చి 11

**ఎవరు** : జి. సాయిప్రసాద్

## గ్రీస్ తొలి మహిళా అధ్యక్షురాలిగా కెటరీనా

గ్రీస్ తొలి మహిళా అధ్యక్షురాలిగా హైకోర్టు మాజీ న్యాయమూర్తి కెటరీనా సకెల్లార్‌పొలూ మార్చి 13న ప్రమాణ స్వీకారం చేశారు. కోవిడ్ 19(కరోనా వైరస్) విజృంభణ కారణంగా అతికొద్ది మంది ఎంపీల సమక్షంలో ఆమె పదవీ బాధ్యతలు చేపట్టారు. 2020, జనవరిలో జరిగిన ఎన్నికల్లో 63 ఏళ్ల ఘన విజయం సాధించారు. కేటరీనా ఐదేళ్ల పాటు దేశాధ్యక్షురాలిగా కొనసాగనున్నారు. ఆర్థిక సంక్షోభ పరిష్కారం, వాతావరణ మార్పులు, సామూహిక వలసల నిరోధంపై కృషి చేయాలని ఆమె లక్ష్యంగా పెట్టుకున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : గ్రీస్ తొలి మహిళా అధ్యక్షురాలిగా ప్రమాణం

**ఎప్పుడు** : మార్చి 13

**ఎవరు** : కెటరీనా సకెల్లార్‌పొలూ

## యస్ బ్యాంక్ సీఈవో, ఎండీగా ప్రశాంత్ కుమార్

2020, మార్చి 13 నుంచి 'యస్ బ్యాంక్ పునరుద్ధరణ స్కీమ్ 2020'ని అమల్లోకి తెస్తూ కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నోటిఫికేషన్ ప్రకారం... సంక్షోభంలో చిక్కుకున్న ప్రైవేట్ రంగ యస్ బ్యాంక్‌పై మార్చి 18న మారటోరియం తొలగిపోనుంది. ప్రస్తుతం ఆర్‌బీఐ నియమిత అడ్మినిస్ట్రేటరుగా ఉన్న ప్రశాంత్ కుమార్ ఆ తర్వాత బ్యాంక్ సీఈవో, ఎండీగా

బాధ్యతలు చేపట్టనున్నారు. మారటోరియం తొలగిన 7 రోజుల తర్వాత ప్రశాంత్ సారథ్యంలో కొత్త బోర్డు ఏర్పాటుకానుంది.

**నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా సునీల్..**

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం... యస్ బ్యాంక్ కొత్త బోర్డులో సునీల్ మెహతా (పంజాబ్ నేషనల్ బ్యాంక్ మాజీ నాన్-ఎగ్జిక్యూటివ్ చైర్మన్).. నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గాను, మహేష్ కృష్ణమూర్తి, అతుల్ ఖేడా నాన్ ఎగ్జిక్యూటివ్ డెరైక్టర్లుగా ఉండనున్నారు.

2020, ఏప్రిల్ 3 దాకా విత్‌డ్రాయల్స్‌ను రూ. 50,000కు పరిమితం చేస్తూ మార్చి 5న యస్ బ్యాంకుపై ఆర్‌బీఐ మారటోరియం విధించిన సంగతి తెలిసిందే.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : యస్ బ్యాంక్ సీఈవో, ఎండీగా నియామకం

**ఎప్పుడు** : మార్చి 14

**ఎవరు** : ప్రశాంత్ కుమార్

**సారస్వత సౌరభం గ్రంథావిష్కరణ**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం చైర్మన్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ రచించిన 'సారస్వత సౌరభం' గ్రంథాన్ని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ ఆవిష్కరించారు. లోక్‌నాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని ఏయూ హిందీ విభాగంలో మార్చి 14న ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జస్టిస్ చలమేశ్వర్ మాట్లాడుతూ... దేశంలో అన్ని భాషలకు సమ ప్రాధాన్య అవసరమని అన్నారు. మనమంతా ఒకటేననే భావన కలిగించడానికి భాష ఉపయుక్తంగా నిలుస్తోందన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : సారస్వత సౌరభం గ్రంథావిష్కరణ

**ఎప్పుడు** : మార్చి 14

**ఎవరు** : సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్

**ఎక్కడ** : ఏయూ హిందీ విభాగం, విశాఖపట్నం

**రాజ్యసభ సభ్యుడిగా మాజీ సీజేఐ జస్టిస్ గొగోయ్**

సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్ రాజ్యసభ సభ్యుడిగా నియమితులయ్యారు. నామినేటెడ్ సభ్యుల కోటాలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనను నియమించారు. ఈ మేరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మార్చి 16న ఉత్తర్వులు జారీ చేసింది. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది కేటీఎస్ తులసి రిటైర్మెంట్‌తో ఖాళీ అయిన స్థానంలో జస్టిస్ గొగోయ్

నామినేట్ అయ్యారు.

**తొలి సీజేఐ...**

రాజ్యసభకు నామినేట్ అయిన తొలి సుప్రీంకోర్టు మాజీ సీజేఐగా జస్టిస్ గొగోయ్ నిలిచారు. మాజీ సీజేఐ రంగనాథ్ మిశ్రా కూడా రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు కానీ, ఆయన నామినేటెడ్ సభ్యుడు కాదు. కాంగ్రెస్ తరఫున ఎగువ సభకు ఎన్నికయ్యారు.

**జస్టిస్ గొగోయ్...**

అసోం రాష్ట్రానికి చెందిన జస్టిస్ గొగోయ్ 2001లో గువాహటి హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆ తర్వాత పంజాబ్-హరియాణా హైకోర్టు జడ్జిగా, ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించారు. 2012, ఏప్రిల్ 23న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. సుప్రీంకోర్టు 46వ సీజేఐగా 2018, అక్టోబర్ 3న ప్రమాణం చేశారు. 2019, నవంబర్ 17న పదవీ విరమణ చేశారు. 2019, నవంబర్ 9న సున్నితమైన అయోధ్య కేసులో తీర్పు ప్రకటించిన ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి జస్టిస్ గొగోయ్ నేతృత్వం వహించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : రాజ్యసభకు సుప్రీంకోర్టు మాజీ సీజేఐ జస్టిస్ రంజన్ గొగోయ్

**ఎప్పుడు** : మార్చి 16

**ఎవరు** : రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

## అంతర్జాతీయ కోర్టుకు నిర్భయ దోషులు

నిర్భయ కేసు మరో మలుపు తిరిగింది. ఉరిశిక్ష అమలుపై స్టే ఇవ్వాలంటూ నలుగురు దోషుల్లో ముగ్గురు ది హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం(ఐసీజే) తలుపు తట్టారు. తమకు ఉరిశిక్ష విధింపు చట్టవిరుద్ధమని, నిలిపివేయాలని ఐసీజేను కోరారు. దోషుల తరఫు లాయర్ ఏపీసింగ్ ఈ మేరకు ఒక పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు న్యాయపరమైన తన హక్కులను తిరిగి పునరుద్ధరించాలంటూ దోషి ముకేశ్ సింగ్ పెట్టుకున్న పిటిషన్ సమర్థనీయం కాదంటూ సుప్రీంకోర్టు తిరస్కరించింది. 2020, మార్చి 20వ తేదీన దోషులు ముకేశ్ సింగ్(32), అక్షయ్ సింగ్(31), పవన్‌గుప్తా(25), వినయ్ శర్మ(26)కు ఉరిశిక్ష అమలు చేయాలంటూ మార్చి 5వ తేదీన తాజాగా న్యాయస్థానం వారెంట్లు జారీ చేసిన విషయం తెలిసిందే.

## జార్ఖండ్ నూతన డీజీపీగా విష్ణువర్ధనరావు

జార్ఖండ్ రాష్ట్ర నూతన డీజీపీగా ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లాకు చెందిన ఐపీఎస్ అధికారి మండవ విష్ణువర్ధనరావు మార్చి 17న బాధ్యతలు స్వీకరించారు. 18 నెలల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. 1987 బ్యాచ్ జార్ఖండ్ కేడర్‌కు చెందిన ఆయన.. గతంలో జార్ఖండ్‌తో పాటు వివిధ రాష్ట్రాల్లో పలు హోదాల్లో సేవలందించారు. కృష్ణాజిల్లా చల్లపల్లి మండలం ఆముదాలలంకకు

చెందిన విష్ణువర్ధనరావు వరంగల్ ఆర్ఈసీలో మెకానికల్ ఇంజినీరింగ్ చదువుకున్నారు. ఆయన కుమార్తె దీపిక.. ఆంధ్రప్రదేశ్ దిశ చట్టం అమలు ప్రత్యేక అధికారిగా వ్యవహరిస్తున్నారు. అల్లుడు విక్రాంత్ పాటిల్ విజయవాడ డీసీపీగాను, కుమారుడు హర్షవర్ధన్ అరుణాచల్‌ప్రదేశ్ రాజధాని ఈటానగర్‌లో ఏసీబీ ఎస్పీగాను పనిచేస్తున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : జార్ఖండ్ నూతన డీజీపీగా బాధ్యతల స్వీకరణ

**ఎప్పుడు** : మార్చి 17

**ఎవరు** : మండవ విష్ణువర్ధనరావు

## ఏపీ సైన్స్ సిటీ సీఈవోగా జయరామిరెడ్డి

ఆంధ్రప్రదేశ్ సైన్స్ సిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా డాక్టర్ జయరామిరెడ్డి కొండాను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 18న ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన రెండేళ్లపాటు ఈ పదవిలో కొనసాగుతారని పెట్టుబడులు, మౌలిక వసతుల కల్పన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.కరికాల వలవన్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఏపీ సైన్స్ సిటీ వైస్ చైర్మన్, సీఈవోగా ఉన్న డాక్టర్ అప్పసాని కృష్ణారావును బాధ్యతల నుంచి తప్పిస్తున్నట్లు తెలిపారు. జయరామిరెడ్డి ప్రస్తుతం కేఎల్ యూనివర్సిటీలో మ్యాథమెటిక్స్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఆంధ్రప్రదేశ్ సైన్స్ సిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా నియామకం

**ఎప్పుడు** : మార్చి 18

**ఎవరు** : డాక్టర్ జయరామిరెడ్డి కొండా

## రాజ్యసభ సభ్యుడిగా జస్టిస్ గొగోయ్ ప్రమాణం

భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) రంజన్ గొగోయ్ మార్చి 19న రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. జస్టిస్ గొగోయ్‌ను రాజ్యసభ సభ్యుడిగా నామినేట్ చేస్తూ మార్చి 16న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అసోం రాష్ట్రానికి చెందిన జస్టిస్ గొగోయ్ 2018, అక్టోబర్ 3 నుంచి 2019, నవంబర్ 17 వరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించారు. 2019, నవంబర్ 9న సున్నితమైన అయోధ్య కేసులో తీర్పు ప్రకటించిన ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి ఆయన నేతృత్వం వహించారు.

**తొలి సీజేఐ...**

రాజ్యసభకు నామినేట్ అయిన తొలి సుప్రీంకోర్టు మాజీ సీజేఐగా జస్టిస్ గొగోయ్ నిలిచారు. మాజీ సీజేఐ రంగనాథ్ మిశ్రా కూడా

రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు కానీ, ఆయన నామినేటెడ్ సభ్యుడు కాదు. కాంగ్రెస్ తరఫున ఎగువ సభకు ఎన్నికయ్యారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణం స్వీకారం

**ఎప్పుడు** : మార్చి 18

**ఎవరు** : భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) రంజన్ గొగోయ్

## కరెంట్ అఫైర్స్ (మార్చి 20 - 26, 2020)

# అంతర్జాతీయం

### కోవిడ్ కట్టడికి స్వచ్ఛంద యుద్ధం: యూనిసెఫ్

కోవిడ్-19 నుంచి ఈ ప్రపంచాన్ని కాపాడేందుకు విద్యార్థులు స్వచ్ఛంద యుద్ధ వీరులు కావాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ, యునిసెఫ్, రెడ్‌క్రాస్ సొసైటీలు పిలుపునిచ్చాయి. ప్రాథమికోన్నత పాఠశాలలు, ఆ తర్వాతి స్థాయిల్లో చదువుకుంటున్న విద్యార్థులు తమను తాము పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇతరులకు దీనిపై అవగాహన కల్పించాలని కోరాయి. ఈ మేరకు మార్చి 19న 13 పేజీల బులెటిన్‌ను విడుదల చేశాయి. శుభ్రత, అవగాహన, విసృతత ప్రచారం, స్వచ్ఛంద సేవ ద్వారా ప్రపంచాన్ని కరోనా గండం నుంచి బయటపడేసే బాధ్యత విద్యార్థులు తీసుకోవాలని పేర్కొన్నాయి.

**క్విక్ రివ్యూ:**

ఏమిటి : కోవిడ్ కట్టడికి విద్యార్థులు స్వచ్ఛంద యుద్ధం

ఎప్పుడు : మార్చి 19

ఎవరు : ప్రపంచ ఆరోగ్య సంస్థ, యునిసెఫ్, రెడ్‌క్రాస్ సొసైటీ

ఎక్కడ : ప్రపంచ వ్యాప్తంగా

### కోవిడ్-19 ఫండ్‌కు నేపాల్ 10 లక్షల డాలర్లు విరాళం

సార్క్ కోవిడ్-19 ఎమర్జెన్సీ ఫండ్‌కు నేపాల్ ప్రభుత్వం సుమారు 10 లక్షల డాలర్ల(10 కోట్ల నేపాలీ రూపాయలు) విరాళం ప్రకటించింది. కరోనాపై పోరుకు సార్క్ దేశాలు 'కోవిడ్-19 ఎమర్జెన్సీ ఫండ్'ను ఏర్పాటు చేయాలని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపాదించిన విషయం తెలిసిందే. భారత్ తరఫున ఈ ఫండ్ కోసం కోటి డాలర్లను(రూ.73.95 కోట్లు) మోదీ విరాళంగా ప్రకటించారు.

### రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ చర్చలు

కోవిడ్-19(కరోనా వైరస్) వ్యాప్తి నిరోధానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రధాని మోదీ పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో చర్చలు జరిపారు. మార్చి 20న వీడియో లింక్ ద్వారా జరిపిన ఈ చర్చలు సందర్భంగా మోదీ మాట్లాడుతూ... కరోనా కట్టడికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కలసికట్టుగా పనిచేయాల్సి ఉందని స్పష్టం చేశారు. మార్కెట్‌లో నిత్యావసరాల ధరలు పెరగకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా ముఖ్యమంత్రులకు సూచించారు. చర్చల్లో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి హర్షవర్ధన్ కూడా పాల్గొన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : సార్క్ కోవిడ్-19 ఎమర్జెన్సీ ఫండ్‌కు 10 లక్షల డాలర్ల విరాళం

**ఎప్పుడు** : మార్చి 20

**ఎవరు** : నేపాల్ ప్రభుత్వం

**ఎందుకు** : కోవిడ్‌పై పోరుకు

## క్రొయేసియాలో భారీ భూకంపం

క్రొయేసియాను భారీ భూకంపం కుదిపేసింది. దేశ రాజధాని జగ్రెబ్‌లో మార్చి 22న సంభవించిన ఈ భూకంపంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. అలాగే భారీగా ఆస్తి నష్టం సంభవించింది. 'రిక్టరు స్కేలుపై 5.3 తీవ్రతతో జగ్రెబ్‌లో మార్చి 22న ఉదయం 6.23 గంటలకు భూకంపం సంభవించింది. 140 ఏళ్లలో ఇదే అతిపెద్ద భూకంపం' అని ఆ దేశ ప్రధాని అండ్రేజ్ ప్లెన్‌కోవిక్ తెలిపారు. కరోనా కారణంగా జగ్రెబ్‌లో ఇప్పటికే లాక్‌డౌన్ ప్రకటించారు.

**కోవిడ్ మరణాలు 13 వేలు**

ప్రపంచవ్యాప్తంగా ఇప్పటి వరకు 3,08,130 మందికి వ్యాధి సోకగా మార్చి 22న ఒక్కరోజే 1,702 మృతి చెందడంతో మొత్తం మరణాలు 13,444కు చేరుకున్నాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : క్రొయేసియాలో భారీ భూకంపం

**ఎప్పుడు** : మార్చి 2

**ఎక్కడ** : జగ్రెబ్, క్రొయేసియా

## కరోనా ఫండ్‌కు అఫ్గాన్ మిలియన్ డాలర్ల విరాళం

సార్క్ కోవిడ్-19 ఎమర్జెన్సీ ఫండ్‌కు అఫ్గాన్ ప్రభుత్వం ఒక మిలియన్ డాలర్ల విరాళం ప్రకటించింది. అలాగే మాల్దీవుల ప్రభుత్వం రెండు లక్షల డాలర్ల నిధులు విరాళంగా ప్రకటించింది. కరోనాపై పోరుకు సార్క్ దేశాలు 'కోవిడ్-19 ఎమర్జెన్సీ ఫండ్'ను ఏర్పాటు చేయాలని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపాదించిన విషయం తెలిసిందే.

**క్వారంటైన్లుగా సాయ్ సెంటర్లు: కేంద్ర క్రీడా శాఖ**

కోవిడ్-19 ప్రభావంతో ఖాళీ అయిన భారత స్పోర్ట్స్ అథారిటీ (సాయ్) కేంద్రాలను కరోనా అనుమానిత, బాధిత కేసులకు క్వారంటైన్లుగా (నిర్బంధ వసతులు) వినియోగించుకోవాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో 'సాయ్' రీజినల్ సెంటర్లు, స్టేడియాలు, హాస్టళ్లను క్వారంటైన్లుగా మార్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని కేంద్ర క్రీడా శాఖ తెలిపింది.

## క్విక్ రివ్యూ:

**ఏమిటి** : సార్క్ కోవిడ్-19 ఎమర్జెన్సీ ఫండ్‌కు ఒక మిలియన్ డాలర్ల విరాళం

**ఎప్పుడు** : మార్చి 21

**ఎవరు** : అఫ్గాన్ ప్రభుత్వం

**ఎందుకు** : కోవిడ్-19పై పోరుకు

## అఫ్గానిస్తాన్‌లో గురుద్వారాపై దాడి

అఫ్గానిస్తాన్ రాజధాని కాబూల్‌లో ఉన్న ఓ గురుద్వారాపై ఐసిస్ ఉగ్రవాదులు దాడి చేశారు. మార్చి 25న జరిగిన ఈ ఘటనలో 25 మంది మరణించగా, 8 మంది గాయపడ్డారు. విషయం తెలుసుకున్న అఫ్గాన్ బలగాలు గురుద్వారా వద్దకు వచ్చి దాదాపు 80 మంది మహిళలు, పిల్లలను కాపాడారు. ఉగ్రవాదులు చేసిన ఈ దుశ్చర్యను అఫ్గాన్ దేశాధినేతలతో పాటు భారత ప్రధాని మోదీ కూడా ఖండించారు.

## కరోనా కోసం 2 బిలియన్ డాలర్ల నిధి : ఐక్యరాజ్య సమితి

ఐక్యరాజ్యసమితి: ప్రపంచవ్యాప్తంగా కరోనాను ఎదుర్కొనేందుకు ఐక్యరాజ్యసమితి 2 బిలియన్ డాలర్ల అత్యవసర నిధిని ప్రకటించింది. 'ఊహించని ముప్పును ప్రపంచం ఎదుర్కొంటోంది. కోట్లాది ప్రజల జీవితాలను ఛిద్రం చేస్తూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుప్పకూలుస్తోంది. ఇది ప్రపంచ మానవాళి అంతటికీ ఎదురైన సమస్య. కాబట్టి మానవాళి అంతా కలసి దీంతో పోరాడాలి. దీని కోసం మేము రెండు బిలియన్ డాలర్ల ప్రపంచ మానవత్వ నిధిని ఏర్పాటు చేస్తున్నాం. ప్రపంచంలోని పేద దేశాలకు ఇది ఉపయోగపడుతుంది. దీన్ని సరిగ్గా వినియోగించుకుంటే, ఎంతోమంది ప్రజల ప్రాణాలను కాపాడవచ్చు. ఇప్పుడు సరైన చర్యలు తీసుకోకపోతే పెనుముప్పుగా మారుతుంది. అన్ని దేశాలకు మేము చెప్పేది ఒక్కటే. ఈ హెచ్చరికను ఆలకించండి' యూఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ వ్యాఖ్యానించారు.

## కోవిడ్-19పై పోరుకు 5 ట్రిలియన్ డాలర్లు సాయం

కోవిడ్-19పై ప్రపంచదేశాలు చేస్తున్న పోరాటానికి మద్దతుగా జీ-20 దేశాలు 5 ట్రిలియన్ డాలర్ల సాయాన్ని ప్రకటించాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోకి ఈ నిధులను విడుదల చేస్తామని పేర్కొన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా కోవిడ్-19 విజృంభిస్తున్న నేపథ్యంలో సౌదీ అరేబియా రాజు సల్మాన్ అధ్యక్షతన మార్చి 26న జీ-20 దేశాల అత్యవసర వీడియోకాన్ఫరెన్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశం సందర్భంగా జీ-20 దేశాలు ఉమ్మడి ప్రకటన విడుదల చేశాయి. ఈ ఉమ్మడి సంక్షోభంపై ఐక్యంగా పోరాడతామని పేర్కొన్నాయి.

**సరైన విధానం రూపొందించాలి: మోదీ**

జీ-20 దేశాల సమావేశంలో పాల్గొన్న ప్రధాని మోదీ ప్రసంగిస్తూ... కోవిడ్ తరహా ఆరోగ్య అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు తగిన నియమావళి, విధానాల రూపకల్పనపై దృష్టి సారించాలని జీ-20 దేశాలను కోరారు. సమయంలో ఆర్థిక లక్ష్యాలు కాకుండా మానవతా దృక్పథంతో అంతర్జాతీయ సమన్వయం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) వంటి సంస్థల సామర్థ్యాన్ని కూడా పెంచేందుకు కృషి చేయాలన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 5 ట్రిలియన్ డాలర్ల సాయం

**ఎప్పుడు** : మార్చి 26

**ఎవరు** : జీ-20 దేశాలు

**ఎందుకు** : కోవిడ్-19పై పోరుకు

## జాతీయం

### మార్చి 22న జనతా కర్ఫ్యూ: ప్రధాని మోదీ

కరోనా వైరస్ ముప్పు దేశంలో విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ మార్చి 19న దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కరోనాపై పోరులో భాగంగా.. మార్చి 22న(ఆదివారం) ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు దేశ ప్రజలంతా 'జనతా కర్ఫ్యూ' పాటించాలని ప్రధాని పిలుపునిచ్చారు. ప్రజల కోసం, ప్రజలే స్వచ్ఛందంగా విధించుకునే ఈ జనతా కర్ఫ్యూ సందర్భంగా.. ఆ రోజు ప్రజలు పూర్తి సమయం తమ ఇంట్లోనే ఉండాలని, ఇంట్లో నుంచి అడుగు కూడా బయటపెట్టకూడదని సూచించారు. ఈ జనతా కర్ఫ్యూ కరోనాపై పోరులో దేశ ప్రజల నిబద్ధతకు తార్కాణంగా నిలుస్తుందన్నారు.

**కనీవినీ ఎరుగని ఉత్పాతం**

"ఇది మామూలు ఉత్పాతం కాదు. మొదటి, రెండో ప్రపంచ యుద్ధాలు కూడా ఈ స్థాయిలో ప్రపంచ దేశాలపై ప్రభావం చూపలేదు. ప్రపంచం ఇప్పుడు కనీవినీ ఎరుగని సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. కోవిడ్-19కి కచ్చితమైన చికిత్స కానీ టీకా కానీ లేదు. ఈ ముప్పును ఎదుర్కొనేందుకు దేశ ప్రజలంతా వ్యక్తిగత పరిశుభ్రత, సామాజిక దూరం పాటించాలి" అని మోదీ పేర్కొన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 2020, మార్చి 22న జనతా కర్ఫ్యూ

**ఎప్పుడు** : మార్చి 19

**ఎవరు** : ప్రధాని నరేంద్ర మోదీ

**ఎక్కడ** : దేశవ్యాప్తంగా

**ఎందుకు** : కరోనాపై పోరులో భాగంగా

## కోవిడ్-19 ఎకనమిక్ రెస్పాన్స్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు

కోవిడ్-19 ఆర్థికంగా దేశదేశాలను దెబ్బతీస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. భారత్‌లో ఈ వైరస్ వల్ల దెబ్బతిన్న వివిధ రంగాలకు ఉపశమనం కల్పించే చర్యలను చేపట్టేందుకు 'కోవిడ్-19 ఎకనమిక్ రెస్పాన్స్ టాస్క్‌ఫోర్స్'ను ఏర్పాటు చేస్తున్నట్లు మార్చి 19న ప్రకటించారు. ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ నేతృత్వంలో ఈ టాస్క్‌ఫోర్స్ పనిచేస్తుందని, వివిధ రంగాలకు ప్రకటించే రిలీఫ్ ప్యాకేజ్‌లను ఇది నిర్ణయిస్తుందని వెల్లడించారు. ఆర్థిక రంగ పునరుత్తేజానికి తీసుకోవాల్సిన చర్యలను కూడా ఈ టాస్క్‌ఫోర్స్ నిర్ణయిస్తుందన్నారు.

**భారత్‌లో నాలుగో మరణం**

భారత్‌లో కరోనా మృతుల సంఖ్య నాలుగుకి చేరింది. పంజాబ్‌కు చెందిన ఒక వ్యక్తి మార్చి 19న కోవిడ్‌తో మృతి చెందాడు. ఆ వ్యక్తి వృద్ధుడని, అతడికి ఇతర ఆరోగ్య సమస్యలు కూడా ఉన్నాయని కేంద్ర ఆరోగ్య శాఖ ప్రకటించింది. కరోనా వైరస్ సోకినవారి సంఖ్య భారత్‌లో గురువారానికి 173కి చేరింది. మార్చి 22 నుంచి వారం రోజుల పాటు అన్ని అంతర్జాతీయ విమానాలు భారత్‌లో దిగవద్దని కేంద్రప్రభుత్వం నిషేధం విధించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : కోవిడ్-19 ఎకనమిక్ రెస్పాన్స్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు

**ఎప్పుడు** : మార్చి 19

**ఎవరు** : ప్రధాని నరేంద్ర మోదీ

**ఎందుకు** : కోవిడ్-19 వల్ల దెబ్బతిన్న వివిధ రంగాలకు ఉపశమనం కల్పించే చర్యలను చేపట్టేందుకు

## నమస్తే ట్రంప్‌ను ప్రభుత్వం నిర్వహించలేదు

గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లోని ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం మొతెరాలో 2020, ఫిబ్రవరి 24న నిర్వహించిన 'నమస్తే ట్రంప్' కార్యక్రమం ప్రభుత్వం నిర్వహించలేదని కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ సహాయమంత్రి వి.మురళీధరన్ మార్చి 19న రాజ్యసభకు తెలిపారు. ఆ కార్యక్రమాన్ని 'డొనాల్డ్ ట్రంప్ నాగరిక్ అభివందన్ సమితి' నిర్వహించినట్లు వెల్లడించారు. అహ్మదాబాద్ నగర మేయర్ బిజల్‌బెన్ పటేల్ అధ్యక్షతన ఈ సమితి ఏర్పాటైందన్నారు. ఈ కార్యక్రమంపై కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక బాధ్యత లేదని, ఈ కార్యక్రమంతో నేరుగా సంబంధం ఉన్న అంశాలపై ఎలాంటి ఖర్చు చేయలేదని మంత్రి పేర్కొన్నారు.

## ఐఐఐటీ చట్టం సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

మరో ఐదు ఐఐఐటీలను పీపీపీ (పబ్లిక్ ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్) చట్టం-2017 కిందకు తీసుకొచ్చేందుకు ఉద్దేశించిన 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ) చట్టం (సవరణ) బిల్లు-2020'కు మార్చి 20న లోక్‌సభ ఆమోదం తెలిపింది. సూరత్, భోపాల్, భాగల్‌పూర్, అగర్తలా, రాయ్‌చూర్‌లతో ఉన్న ఐఐఐటీలకు జాతీయ ప్రాధాన్య సంస్థ (ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ నేషనల్ ఇంపార్టెన్స్) హోదాను కల్పించేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. ఐఐఐటీ చట్టం జాబితాలో ఇప్పటికే 15 ఐఐఐటీలు ఉన్నాయి.

**ప్రాధాన్య హోదా...**

జాతీయ ప్రాధాన్య హోదా పొందిన ఐఐఐటీల్లో బీటెక్, ఎంటెక్, పీహెచ్‌డీ డిగ్రీలను అందించే వెసులుబాటు కలుగుతుంది. ఐటీ రంగంలో నూతన పరిశోధనలు చేసేందుకు అవసరమైన విద్యార్థులు చేరే అవకాశం ఉంటుంది. ఇలాంటి విద్యాసంస్థల్లో 100 శాతం ప్లేస్‌మెంట్లు కల్పించిన రికార్డు ఉందని కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రి రమేశ్ పోఖ్రియాల్ లోక్‌సభలో పేర్కొన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఐఐఐటీ చట్టం (సవరణ) బిల్లు-2020కు ఆమోదం

**ఎప్పుడు** : మార్చి 20

**ఎవరు** : లోక్‌సభ

**ఎందుకు** : సూరత్, భోపాల్, భాగల్‌పూర్, అగర్తలా, రాయ్‌చూర్‌లతో ఉన్న ఐఐఐటీలకు జాతీయ హోదా కల్పించేందుకు

## పీఎల్ఐ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం

దేశీయంగా వైద్య పరికరాల తయారీని ప్రోత్సహించడానికి రూ.3,420 కోట్ల రూపాయలతో ప్రొడక్షన్ లింక్‌డ్ ఇన్‌సెంటివ్ (పీఎల్ఐ) పథకానికి కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో మార్చి 21న జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. పీఐఎల్ పథకం ద్వారా వచ్చే అయిదేళ్లలో రూ.68,437 కోట్ల రూపాయల విలువైన వైద్య పరికరాలను ఉత్పత్తి చేయవచ్చునని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

**ఎలక్ట్రానిక్ కంపెనీలకు 41వేల కోట్లు**

ఎలక్ట్రానిక్ పరికరాల తయారీ కంపెనీలకు రూ.40,995 కోట్ల ప్రొడక్షన్ లింక్‌డ్ ఇన్‌సెంటివ్‌సను ఇవ్వడానికి కేంద్రం ఆమోదం తెలిపింది. మేకిన్ ఇండియా హబ్‌ను రూపుదిద్దడం కోసం ఎలక్ట్రానిక్, మెడికల్ ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీకి వచ్చే అయిదేళ్లలో రూ.41వేల కోట్లు కేటాయించనున్నారు. దీంతో ఆయా రంగాలకు ఆర్థికంగా ఊతం వచ్చి 2025 నాటికి రూ.10 లక్షల

కోట్లు ఆదాయం వస్తుందని కేంద్రం భావిస్తోంది.

**కేబినెట్ మరికొన్ని నిర్ణయాలు**

- రూ.400 కోట్లతో మెడికల్ డివైజ్ పార్క్స్ స్కీమ్‌కు ఆమోదం.
- జాతీయ ఆరోగ్య మిషన్ ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా ఆయుష్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటుకు ఆమోదం. వీటి ఏర్పాటుకు రూ.3,399.35 కోట్లు అవుతాయని అంచనా.
- పత్తి రైతులకు జరిగిన నష్టాన్ని పూరించడానికి రూ. 1,061 కోట్లు కేటాయింపు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : పీఎల్ఐ పథకానికి ఆమోదం

**ఎప్పుడు** : మార్చి 21

**ఎవరు** : కేంద్ర కేబినెట్

**ఎందుకు** : దేశీయంగా వైద్య పరికరాల తయారీని ప్రోత్సహించడానికి

## దేశవ్యాప్తంగా 80 జిల్లాల్లో లాక్‌డౌన్‌కు ఆదేశాలు

దేశవ్యాప్తంగా కరోనా వైరస్ ప్రభావం ఉన్నట్లు గుర్తించిన 17 రాష్ట్రాల్లోని 80 జిల్లాలు, నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాల్లో మార్చి 31న వరకు లాక్‌డౌన్‌ను విధిస్తూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసింది. ఈ సమయంలో నిత్యావసరాలు, అత్యవసర సేవల కోసం మాత్రమే బయటకు అనుమతిస్తారని కేంద్ర హోంశాఖ మార్చి 22న తెలిపింది. దేశ రాజధాని ఢిల్లీ మార్చి 31 వరకు లాక్‌డౌన్‌లోకి వెళ్లిపోయింది.

**రైళ్లు, అంతర్రాష్ట్ర బస్సులు బంద్**

కరోనా మహమ్మారి విస్తరించకుండా మార్చి 31 వరకు అన్ని రైళ్లు, మెట్రో రైళ్లు, సబర్బన్ రైళ్లు, అంతర్రాష్ట్ర బస్సు సర్వీసులను రద్దు చేయాలని కేంద్రం నిర్ణయించింది. మార్చి 22వ తేదీ అర్ధరాత్రి నుంచే ప్రయాణికుల రైళ్లన్నీ రద్దు చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. కేవలం సరుకు రవాణా చేసే గూడ్స రైళ్లను మాత్రమే అనుమతిస్తారు.

**జనతా కర్ఫ్యూ విజయవంతం**

ప్రమాదకర కోవిడ్‌ను కట్టడి చేసేందుకు ప్రధాని మోదీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా స్వచ్ఛందంగా 'జనతా కర్ఫ్యూ' పాటించిన ప్రజలు రోజంతా ఇళ్లకే పరిమితమయ్యారు. ప్రజలంతా మార్చి 22న ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఇళ్లకే పరిమితమై కర్ఫ్యూను విజయవంతం చేశారు.

**ఉపాధి కూలీల వేతనం పెంపు**

ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు ఇచ్చే రోజు వారీ వేతనాన్ని ప్రభుత్వం పెంచింది. ప్రస్తుతం రూ.211గా ఉన్న గరిష్ఠ వేతనం ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి రూ. 237కు పెరగనుంది. ప్రతి ఆర్థిక సంవత్సరం ఆరంభంలో ఆ ఏడాది వివిధ రాష్ట్రాల్లో ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు చెల్లించే వేతన రేట్లకు సంబంధించి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఒక నోటిఫికేషన్ జారీ చేస్తోంది. 2020-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కొత్త కూలీ రేట్లతో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ జాయింట్ సెక్రటరీ రోహిత్‌కుమార్ మార్చి 24న నోటిఫికేషన్ జారీ చేశారు. తాజా నోటిఫికేషన్ వివరాలు మార్చి 25న రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖకు చేరాయి. దీని ప్రకారం ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణలో పనిచేసే కూలీలకు ఏప్రిల్ ఒకటో తేదీ తరువాత నుంచి రోజుకు రూ.237 చొప్పున వేతనం చెల్లిస్తారు. కాగా, ఉపాధి హామీ పథకం అమలుకయ్యే ఖర్చును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 90:10 నిష్పత్తిలో భరిస్తాయన్న విషయం తెలిసిందే.

**గత నాలుగేళ్లగా రాష్ట్రంలో ఉపాధి కూలీలకు చెల్లిస్తున్న రోజు వారీ వేతన రేట్లు:**

| ఏడాది | రోజు వారీ వేతనం రూ.లలో |
|---|---|
| 2017-18 | 197 |
| 2018-19 | 205 |
| 2019-20 | 211 |
| 2020-21 | 237 |

# ప్రాంతీయం

## ఏపీలో మూడు వైద్య కళాశాలలకు అనుమతి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న 7 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో మూడు కాలేజీలకు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అనుమతి ఇచ్చింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి అమిత్ బిశ్వాస్ మార్చి 20న రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ పంపించారు. పాడేరు, గురజాల, మచిలీపట్నం వైద్య కళాశాలలకు అనుమతించారు. ఒక్కో కళాశాలకు రూ. 325 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేయగా ఇందులో 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్రం భరిస్తుంది. ఈ లెక్కన ఒక్కో కళాశాలకు కేంద్రం నుంచి రూ. 195 కోట్ల నిధులు వస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం రూ. 130 కోట్లు వ్యయం చేస్తుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఏపీలో మూడు వైద్య కళాశాలలకు అనుమతి

**ఎప్పుడు** : మార్చి 20

**ఎవరు** : కేంద్ర ప్రభుత్వం

**ఎక్కడ** : పాడేరు, గురజాల, మచిలీపట్నం

## ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ జగనన్న కాలనీలు

పేదలకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని 2020, ఏప్రిల్ 14వ తేదీ అంబేడ్కర్ జయంతి రోజుకు వాయిదా వేసినట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మార్చి 20న తెలిపారు. కోవిడ్-19 (కరోనా వైరస్) వ్యాప్తి నివారణ చర్యలు చేపడుతున్నందున ఉగాది(2020, మార్చి 25) రోజున ఈ కార్యక్రమాన్ని చేపట్టడం లేదని పేర్కొన్నారు.

**వైఎస్సార్ జగనన్న కాలనీలు..**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి.. ఇళ్లు కట్టించే కాలనీలకు వైఎస్సార్ జగనన్న కాలనీలు అని పేరు ఖరారు చేసింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి వి.ఉషారాణి మార్చి 20న జీవో జారీ చేశారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : వైఎస్సార్ జగనన్న కాలనీలు

**ఎప్పుడు** : మార్చి 20

**ఎవరు** : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**ఎక్కడ** : ఆంధ్రప్రదేశ్

## ఏపీ గ్రామాలకు 14వ ఆర్థిక సంఘం నిధులు

పంచాయతీ ఎన్నికలు నిర్వహించని కారణంగా గత రెండేళ్లుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిలిపి వేసిన 14వ ఆర్థిక సంఘం నిధుల్లో కొంత మొత్తాన్ని కేంద్రప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు 2018-19, 2019-20 ఆర్థిక సంవత్సరాలకు కలిపి దాదాపు రూ. 3,710 కోట్లు విడుదల కావాల్సి ఉండగా, అందులో 2018-19 ఏడాదికి సంబంధించి బేసిక్ గ్రాంట్ రూపంలో రూ. 870.23 కోట్లను విడుదల చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ డైరెక్టరు బి.కుమార్ సింగ్ మార్చి 20న ఉత్తర్వులు జారీ చేశారు.

## తెలుగు రాష్ట్రాల్లో మార్చి 31 వరకు లాక్‌డౌన్

దేశాన్ని భయపెడుతున్న కరోనా వైరస్ కట్టడికి మార్చి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా లాక్‌డౌన్‌ను విధిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మార్చి 22న ప్రకటించారు. అత్యవసర, నిత్యావసర వస్తువులు, సేవలు మాత్రం యథావిధిగా ప్రజలకు అందుబాటులో ఉంటాయని చెప్పారు. అంతర్రాష్ట్ర సరిహద్దులను మూసివేయడంతోపాటు రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు ప్రజా రవాణా వ్యవస్థను నిలిపివేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అదే సమయంలో పేదలకు ఇబ్బంది కలగకుండా ఆదుకునేందుకు ప్రతి ఇంటికి రూ.వెయ్యితోపాటు ఉచితంగా రేషన్, కిలో పప్పు సరఫరా చేస్తామని తెలిపారు.

**తెలంగాణలో...**

అత్యవసర పరిస్థితుల్లో విశేష అధికారాల కోసం అమలు చేసే అంటురోగాల నియంత్రణ చట్టం-1897ను రాష్ట్రంలో ప్రయోగించామని తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు మార్చి 22న ప్రకటించారు. ఈ చట్టంతో మార్చి 31 వరకు తెలంగాణ రాష్ట్రం లాక్‌డౌన్‌లో ఉంటుందన్నారు. నిత్యావసర, అత్యవసర వస్తువుల సేకరణ కోసం కుటుంబానికి ఒక వ్యక్తిని మాత్రమే బయటకు అనుమతిస్తారని పేర్కొన్నారు. లాక్‌డౌన్ సమయంలో తెల్ల రేషన్‌కార్డుగల కుటుంబానికి రూ. 1,500 ఇస్తున్నామని తెలిపారు. అలాగే కార్డులోని ప్రతి వ్యక్తికి ఉచితంగా 12 కేజీల చొప్పున బియ్యం అందజేస్తామన్నారు.

### సీఎం సహాయనిధికి రూ.500 కోట్లు విరాళాలు

కరోనా మహమ్మారిని ఎదుర్కోవడానికి తెలంగాణ సీఎం కేసీఆర్ నాయకత్వంలో సర్కారు చేస్తున్న యుద్ధానికి టీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు సంపూర్ణ సహాయ సహకారాలు అందించడానికి ముందుకొచ్చారు. తమ వంతుగా సీఎం సహాయనిధికి దాదాపు రూ.500 కోట్ల విరాళం ఇవ్వాలని నిర్ణయించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఒక్కో ఎంపీకి ఏడాదికి రూ.5కోట్ల చొప్పున మంజూరవుతాయి. ఈ ఏడాది తమకు మంజూరయ్యే రూ.80 కోట్ల నిధులను టీఆర్ఎస్ ఎంపీలు 16 మంది (9 మంది లోక్‌సభ, ఏడుగురు రాజ్యసభ సభ్యులు) సీఎం సహాయనిధికి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. దీనికి సంబంధించిన అంగీకార పత్రాన్ని టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు డాక్టర్ కె.కేశవరావు, ఉప నాయకుడు బండ ప్రకాశ్, లోక్‌సభలో పార్టీ నాయకుడు నామా నాగేశ్వరరావు, ఉప నాయకుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి బుధవారం ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌కు అందజేశారు. ఇక సీఎంతోపాటు మంత్రులు, టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా ఒక నెల వేతనాన్ని సీఎం సహాయనిధికి ఇవ్వాలని నిర్ణయించారు. ఒక్కో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి ఏడాదికి రూ.3 కోట్ల చొప్పున నియోజకవర్గ అభివద్ధి నిధులు మంజూరయ్యాయి. ఆ నిధులను ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళంగా ఇవ్వనున్నట్టు టీఆర్ఎస్ శాసనసభాపక్షం ప్రకటించింది. అలాగే టీఆర్ఎస్ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు తమ ఒక నెల వేతనాన్ని సీఎం సహాయనిధికి, మరో నెల వేతనాన్ని ప్రధానమంత్రి సహాయనిధికి అందజేస్తారని టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కె.కేశవరావు తెలిపారు.

# ఆర్థికం

## ఆర్‌బీఐ వ్యాపార విపత్తు ప్రణాళిక అమలు

కోవిడ్-19 (కరోనా వైరస్) మహమ్మారి కారణంగా ఆర్థిక వ్యవస్థ దెబ్బతినకుండా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) మార్చి 19 నుంచి వ్యాపార విపత్తు ప్రణాళిక (బీసీపీ)ని అమల్లోకి తెచ్చింది. ఇందులో భాగంగా ముంబైలోని ఒక రహస్య ప్రదేశంలో ప్రత్యేకంగా వార్ రూమ్ ఏర్పాటు చేసింది. కేవలం 24 గంటల వ్యవధిలో వార్ రూమ్ అందుబాటులోకి తెచ్చినట్లు ఆర్‌బీఐ వెల్లడించింది. ఆర్‌బీఐకు చెందిన 90 మంది కీలక సిబ్బందితో పాటు ఇతరత్రా విభాగాలకు చెందిన 60 మంది ముఖ్యమైన ఉద్యోగులు, ఫెసిలిటీ స్టాఫ్ 70 మంది ఇందులో విధులు నిర్వర్తిస్తుంటారు. ఈ వార్ రూమ్ .. ప్రత్యేకంగా డెట్ నిర్వహణ, రిజర్వుల నిర్వహణ, ద్రవ్యపరమైన కార్యకలా పాలు పర్యవేక్షిస్తుంది.

**విపత్తు ప్రణాళిక...**

బీసీపీ కింద నగదు బదిలీ లావాదేవీ సేవలైన రియల్ టైమ్ గ్రాస్ సెటిల్మెంట్ (ఆర్‌టీజీఎస్), నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్‌స ట్రాన్స్‌ఫర్ (నెఫ్ట్), స్ట్రక్చర్డ్ ఫైనాన్షియల్ మెసేజింగ్ సిస్టమ్ (ఎస్ఎఫ్ఎంఎస్) మొదలైనవి పర్యవేక్షిస్తారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సేవలకు సంబంధించిన ఈ-కుబేర్, ఇంటర్‌బ్యాంక్ లావాదేవీల్లాంటివి కూడా వీటిలో ఉంటాయి.

**ప్రపంచంలోనే తొలిసారి..**

'ఒక కేంద్రీయ బ్యాంకు ఇలాంటి బీసీపీని అమలు చేయడం ప్రపంచంలో ఇదే మొదటిసారి. చరిత్రలో కూడా ఇదే తొలిసారి. ఎందుకంటే రెండో ప్రపంచ యుద్ధ సమయంలో కూడా ఇలాంటివి ఏర్పాటు కాలేదు' అని ఆర్‌బీఐ అధికారులు తెలిపారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : వ్యాపార విపత్తు ప్రణాళిక (బీసీపీ) అమలు

**ఎప్పుడు** : మార్చి 19

**ఎవరు** : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ)

**ఎందుకు** : కోవిడ్-19 కారణంగా

## రూ.1.7 లక్షల కోట్ల భారీ ప్యాకేజీ ప్రకటన

కోవిడ్-19(కరోనా వైరస్) మహమ్మారి వ్యాప్తికి అడ్డుకట్టవేసేందుకు అమలు చేస్తున్న దేశవ్యాప్త లాక్‌డౌన్‌తో పేదలు ఇబ్బంది పడకుండా 'ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన' పేరుతో రూ.1.7 లక్షల కోట్ల భారీ ప్యాకేజీని కేంద్ర ప్రభుతం్వ ప్రకటించింది. వచ్చే మూడు నెలలపాటు ఈ ప్యాకేజీని అమలు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మార్చి 26న వెల్లడించారు.

**ఆర్థిక మంత్రి ప్రకటించిన సహాయ చర్యలు...**

- దేశవ్యాప్తంగా ఉన్న 80 కోట్ల నిరుపేద రేషన్ కార్డు దారులకు 5 కిలోల చొప్పున మూడు నెలల పాటు ఉచితంగా గోధుమలు లేదా బియ్యం, ఒక కిలో పప్పుధాన్యాలు అందజేత. వీటిని లబ్ధిదారులు రెండు విడతల్లో తీసుకోవచ్చు.
- దేశవ్యాప్తంగా నిరుపేద మహిళల 20.4 కోట్ల జన్‌ధన్ బ్యాంకు ఖాతాల్లో నెలకు రూ.500 చొప్పున మూడు నెలలపాటు అందుతాయి.
- నిరుపేద మహిళల కోసం 2016 నుంచి అమలు చేస్తున్న ఉచిత వంటగ్యాస్ పథకంలో భాగంగా వచ్చే మూడు నెలలపాటు ఉచితంగా ఎల్పీజీ. అదేవిధంగా, పేద సీనియర్ సిటిజన్లు, వితంతువులు, దివ్యాంగులకు రూ.1,000 పంపిణీ.
- పీఎం కిసాన్ యోజన ద్వారా రైతులకు ఏడాదికిచ్చే రూ.6 వేలను విడతలు వారీగా ముందుగానే అందజేత. ఇందులో భాగంగా మొదటి విడతగా రూ.2 వేలను ఏప్రిల్ మొదటి వారంలో అందజేస్తారు.
- నెలకు రూ.15 వేల కంటే తక్కువ వేతనం పొందే ఉద్యోగులు 90 శాతం (100 మంది లోపు) ఉండే చిన్న సంస్థలకు వచ్చే మూడు నెలలపాటు వారి పీఎఫ్ మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించనుంది. దీనివల్ల 4.8 కోట్ల పీఎఫ్ అకౌంట్లు నిరాటంకంగా కొనసాగుతాయి.
- దేశవ్యాప్తంగా ఉన్న 5 కోట్ల మంది ఉపాధి హామీ సిబ్బంది రోజువారీ కూలీ రూ.182 నుంచి రూ.202కు పెంపు
- దేశవ్యాప్తంగా ఉన్న స్వయం సహాయ సంఘాల్లోని 63 లక్షల మంది మహిళల రుణ పరిమితిని ప్రస్తుతం ఉన్న రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంపు. దీనివల్ల 7 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది.
- చిన్న సంస్థల ఉద్యోగులు తమ ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ లేదా మూడు నెలల వేతనం (ఏది తక్కువుంటే అది)లో 75 శాతం మొత్తాన్ని ఉపసంహరించుకునే వీలు కల్పించింది.
- ప్రాణాలకు తెగించి కరోనాపై పోరాటంలో ముందుండే వైద్యులు, నర్సులు, ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, పారిశుధ్య, పారామెడికల్ సిబ్బందికి ప్రభుత్వ రూ.50 లక్షల ఆరోగ్య బీమా. మార్చి 25వ తేదీ నుంచి మూడు నెలలపాటు ఇది అమల్లో ఉండనుంది.

**ప్రభుత్వంపై పడే భారం:**

ప్రధాన్‌మంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద 8.7 కోట్ల మంది రైతులకు రూ.2 వేల చొప్పున అందజేయడానికి ప్రభుత్వ రూ.16వేల కోట్లు.. ఉచితంగా ఆహారధాన్యాల పంపిణీకి రూ.45 వేల కోట్లు.. జన్‌ధన్ అకౌంట్లలో డబ్బు జమ చేయడానికి రూ.31 వేల కోట్లు. ఉచిత వంటగ్యాస్ కోసం మరో రూ.13 వేల కోట్లు వెచ్చించనుంది.

## సైన్స్ అండ్ టెక్నాలజీ

### కర్ణాటకలో మంకీ ఫీవర్ విజృంభణ

కర్ణాటక రాష్ట్రంలో కరోనా వైరస్, బర్డ్ ఫ్లూ కేసులు బయటపడగా తాజాగా మంకీ ఫీవర్ (కోతి జ్వరం) కోరలు చాస్తోంది. శివమొగ్గ జిల్లాలోని తీర్థహళ్లి తాలూకా తణికల్‌లో ముగ్గురికి మంకీ ఫీవర్ సోకింది. మరో చిన్నారి కూడా చికిత్స పొందుతున్నట్లు వైద్యులు తెలిపారు. ఆరళాపుర గ్రామ పంచాయతీ పరిధిలో 15 రోజుల్లో 9 కోతులు ఈ జబ్బుతో చనిపోయాయిప. 2020, ఏడాది ఆరంభం నుంచి పదుల సంఖ్యలో కేసులు బయటపడ్డాయి.

**మంకీ ఫీవర్ లక్షణాలు**

ఇది కోతుల నుంచి మనుషులకు వ్యాపించే వైరస్ కారక జ్వరం. తీవ్రమైన జ్వరం, తలనొప్పి, ముక్కు, గొంతు, నోటి చిగుళ్ల నుంచి రక్తస్రావం దీని లక్షణాలు.

**చైనాను మించిన ఇటలీ**

కరోనా వైరస్ మరణాల్లో ఇటలీ చైనాను మించిపోయింది. ఇటలీలో తాజాగా మరో 427 మంది చనిపోవడంతో ఫిబ్రవరి నుంచి ఈ వ్యాధితో చనిపోయిన వారి సంఖ్య 3,405 కు చేరుకుంది. చైనాలో మార్చి 19 నాటికి మరణాల సంఖ్య 3,245కు చేరుకుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : **మంకీ ఫీవర్ విజృంభణ**

**ఎప్పుడు** : మార్చి 19

**ఎందుకు** : శివమొగ్గ జిల్లా, కర్ణాటక

**ఉత్తర కొరియా బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం**

ఉత్తర కొరియా ప్రభుత్వం మార్చి 20న రెండు స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణులను సముద్రంపైకి ప్రయోగించింది. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జొన్ ఉంగ్ సోంచన్ కౌంటీలోని ఓ ప్రాంతంలో క్షిపణి ప్రయోగాలను పర్యవేక్షిస్తున్నట్లుగా ఉన్న ఫొటోలను అధికార మీడియా విడుదల చేసింది. ఉ.కొరియా క్షిపణులను ప్రయోగించినట్లు సమీప పొరుగు దేశాలు దక్షిణ కొరియా, జపాన్ కూడా ధ్రువీకరించాయి. ఇవి 410 కిలోమీటర్ల మేర ప్రయాణించి సముద్రంలో పడిపోయాయని ద.కొరియా సైన్యం తెలిపింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : రెండు స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణుల ప్రయోగం

**ఎప్పుడు** : మార్చి 20

**ఎవరు** : ఉత్తర కొరియా

**ఎక్కడ** : సోంచన్ కౌంటీ, ఉత్తర కొరియా

**కరోనా వ్యాప్తిపై ఎమ్ఐటీ శాస్త్రవేత్తల అధ్యయనం**

ప్రాణాంతక కరోనా వైరస్ విస్తరించిన తీరుపై బోస్టన్‌లోని మసాచూసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ శాస్త్రవేత్తలు అధ్యయనం నిర్వహించారు. 'ఎస్ఎస్ఆర్ఎన్ రిపాసిటరీ'జర్నల్‌లో ఈ అధ్యయనం వివరాలు ప్రచురితమయ్యాయి. వెచ్చటి వాతావరణం... గాలిలో తేమశాతం అధికంగా ఉండటం కరోనా వైరస్‌ను అడ్డుకునే ఆయుధాలని ఈ అధ్యయనం తేల్చింది.

వైరస్‌ను గుర్తించినప్పటి నుంచి మార్చి 22వ తేదీ వరకూ ఉన్న కరోనా కేసులన్నింటిలో 90 శాతం కేసులు ఉష్ణోగ్రతలు మూడు నుంచి 17 డిగ్రీ సెల్సియస్‌లు ఉన్న ప్రాంతాల్లోనే సంభవించాయని ఈ అధ్యయనం చెబుతోంది. ఈ ప్రాంతాల్లో గాల్లో తేమశాతం ప్రతి ఘనపు మీటర్ గాలిలో నాలుగు నుంచి తొమ్మిది గ్రాముల వరకూ ఉందని పేర్కొంది. సగటు ఉష్ణోగ్రతలు 18 డిగ్రీ సెల్సియస్, గాల్లో తేమశాతం ఘనపు మీటర్‌కు తొమ్మిది గ్రాములు ఉన్న ప్రాంతాల్లో కేవలం ఆరు శాతం కేసులే ఉన్నట్లు తెలిపింది. ఈ లెక్క ప్రకారం ఆసియా దేశాల్లో రుతుపవనాల్లాంటి వాతావరణం ఏర్పడితే వైరస్ వ్యాప్తి తగ్గే అవకాశముంది.

## కరోనా నిర్ధారణకు నూతన పరికరం అభివృద్ధి

కోవిడ్-19(కరోనా వైరస్) వ్యాధిని కేవలం యాభై నిమిషాల్లో నిర్ధారించేందుకు యునైటెడ్ కింగ్‌డమ్‌లోని శాస్త్రవేత్తలు ఓ వినూత్న పరికరాన్ని అభివృద్ధి చేశారు. గొంతు నుంచి సేకరించే నమూనాల సాయంతో ఈ చిన్న పరికరం వ్యాధిని నిర్ధారిస్తుంది. ఈ యంత్రం సాయంతో ఏకకాలంలో 16 నమూనాలను పరీక్షించవచ్చు. ప్రస్తుతం ఈ వ్యాధిని నిర్ధారించేందుకు 24 నుంచి 48 గంటల సమయం పడుతుంది. ఈ సమస్యను అధిగమించేందుకు ఈస్ట్ ఆంగ్లియా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు చిన్న సైజులో ఉండే.. అటూ ఇటూ సులువుగా మోసుకెళ్లగలిగే యంత్రాన్ని తయారు చేశారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : కరోనా నిర్ధారణకు నూతన పరికరం అభివృద్ధి

**ఎప్పుడు** : మార్చి 26

**ఎవరు** : ఈస్ట్ ఆంగ్లియా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు

**ఎక్కడ** : యునైటెడ్ కింగ్‌డమ్

## కోవిడ్‌కు మందుగా హైడ్రాక్సీ క్లోరోక్విన్

కోవిడ్-19 బారిన పడే అవకాశముందనుకున్న వారికి అత్యవసర పరిస్థితుల్లో హైడ్రాక్సీ క్లోరోక్విన్ మందు ఇవ్వవచ్చునని భారతీయ వైద్య పరిశోధన సమాఖ్య (ఐసీఎంఆర్) మార్చి 23న ప్రకటించింది. లక్షణాలు కనిపించని వారికి, కోవిడ్ బాధితులకు, అనుమానితులకు చికిత్స అందిస్తున్న, పర్యవేక్షిస్తున్న వైద్య సిబ్బందికి ఈ మందు ఇవ్వవచ్చునని తెలిపింది. కోవిడ్ బారిన పడ్డ వారి కుటుంబ సభ్యులకు, సన్నిహితంగా మెలిగిన వారికీ ఈ మందు ఇవ్వవచ్చునని ఐసీఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ బలరామ్ భార్గవ తెలిపారు. ఈ మందును 15 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న వారికి ఇవ్వకూడదు. వైద్యుల ప్రిస్కిప్షన్ మేరకే

వాడాలి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : కోవిడ్‌కు మందుగా హైడ్రాక్సీ క్లోరోక్విన్ ఇవ్వొచ్చు

**ఎప్పుడు** : మార్చి 23

**ఎవరు** : భారతీయ వైద్య పరిశోధన సమాఖ్య (ఐసీఎంఆర్)

## క్రీడలు

### మొనాకో గ్రాండ్‌ప్రి రద్దు

ఫార్ములావన్ (ఎఫ్1) క్యాలెండర్‌లో 65 ఏళ్లుగా నిర్విరామంగా జరుగుతోన్న విఖ్యాత వీధి రేసు మొనాకో గ్రాండ్‌ప్రి రద్దయింది. ప్రస్తుతం కోవిడ్-19 యూరప్‌లో విలయతాండవం చేస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు మార్చి 20న నిర్వాహకులు ప్రకటించారు. 2020, మే 24న ఈ రేసు జరగాల్సి ఉంది. దాంతో ఈ ఏడాది ఎఫ్1 సీజన్‌లో రద్దయిన రెండో రేసుగా మొనాకో నిలిచింది. 1929లో ఎఫ్1 క్యాలెండర్‌లో అరంగేట్రం చేసిన ఈ రేసు చివరిసారిగా 1954లో జరగలేదు. ఇప్పటికే తొలి రేసు ఆస్ట్రేలియా గ్రాండ్‌ప్రి (జీపి)ని నిలివేసిన విషయం తెలిసిందే.

మరోవైపు మార్చి 22న జరగాల్సిన బహ్రెయిన్ గ్రాండ్‌ప్రి, ఏప్రిల్‌లో జరగాల్సిన వియత్నాం, చైనీస్ రేసులను కూడా వాయిదా వేస్తూ అంతర్జాతీయ ఆటోమొబైల్ సమాఖ్య (ఎఫ్ఐఏ) నిర్ణయం తీసుకుంది.

### బరోడా క్రికెట్ జట్టు కోచ్ అతుల్ సస్పెండ్

భారత మాజీ క్రికెటర్, ప్రస్తుతం బరోడా మహిళల జట్టుకు హెడ్ కోచ్‌గా ఉన్న అతుల్ బెదాడే సస్పెండ్ అయ్యారు. తాను కోచ్‌గా వ్యవహరిస్తున్న టీమ్ క్రికెటర్లతో అతుల్ అసభ్యకరంగా ప్రవర్తించినందునే సస్పెండ్ నిర్ణయం తీసుకున్నట్లు బరోడా క్రికెట్ సంఘం (బీసీఏ) మార్చి 21న తెలిపింది. ప్రస్తుతానికి అతుల్‌ను సస్పెండ్ చేసినా... ఈ అంశంపై ఇక ముందు పూర్తి స్థాయి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని కూడా బీసీఏ ప్రకటించింది. 53 ఏళ్ల అతుల్ బెదాడే 1994లో భారత్ తరఫున 13 వన్డేలు ఆడి 22.57 సగటుతో 158 పరుగులు చేశాడు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : బరోడా మహిళల జట్టుకు హెడ్ కోచ్ సస్పెండ్

**ఎప్పుడు** : మార్చి 21

**ఎవరు** : అతుల్ బెదాడే

**ఎందుకు** : టీమ్ క్రికెటర్లతో అసభ్యకరంగా ప్రవర్తించినందుకు

## థామస్-ఉబెర్ కప్ టోర్నీ వాయిదా

ప్రతిష్ఠాత్మక థామస్ కప్, ఉబెర్ కప్ ప్రపంచ పురుషుల, మహిళల వరల్డ్ టీమ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ టోర్నమెంట్ వాయిదా పడింది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం 2020, మే 16 నుంచి 24 వరకు డెన్మార్క్ వేదికగా ఈ ఈవెంట్ జరగాల్సింది. అయితే ప్రపంచ వ్యాప్తంగా కోవిడ్-19 విజృంభిస్తుండటంతో ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) థామస్ కప్, ఉబెర్ కప్‌ను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. అలాగే తాజా షెడ్యూల్‌ను విడుదల చేసింది.

తాజా షెడ్యూల్ ప్రకారం డెన్మార్క్ వేదికగానే ఈ టోర్నమెంట్ 2020, ఆగస్టు 15 నుంచి 23 వరకు జరుగుతుంది. తొమ్మిది రోజులపాటు జరిగే ఈ టోర్నీలో పురుషుల విభాగంలో 16 జట్లు... మహిళల విభాగంలో 16 జట్లు టైటిల్ కోసం తలపడనున్నాయి. ఈ టోర్నీలో రెండు విభాగాల్లోనూ భారత జట్లు అర్హత పొందాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : థామస్-ఉబెర్ కప్ టోర్నీ వాయిదా

**ఎప్పుడు** : మార్చి 21

**ఎవరు** : ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్)

**ఎక్కడ** : డెన్మార్క్

**ఎందుకు** : కోవిడ్-19 కారణంగా

## జాతీయ చాంపియన్‌షిప్ వాయిదా

కరోనా నేపథ్యంలో దేశం మొత్తం లాక్‌డౌన్ స్థితిలోకి వెళ్లిన నేపథ్యంలో భారత బ్యాడ్మింటన్ సంఘం (బాయ్) కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. ప్రతిష్ఠాత్మక జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌ను వాయిదా వేస్తున్నట్లు స్పష్టం చేసింది. షెడ్యూల్ ప్రకారం లక్నో వేదికగా ఏప్రిల్ 27 నుంచి మే 3 వరకు ఈ టోర్నీ జరగాల్సి ఉండగా, ప్రస్తుత పరిస్థితుల్లో దురదృష్టవశాత్తు టోర్నీని వాయిదా వేస్తున్నట్లు 'బాయ్' కార్యదర్శి అజయ్ సింఘానియా వెల్లడించారు. 'ప్రస్తుతం ప్రభుత్వం లాక్‌డౌన్‌ను మరింత కాలం పొడిగించింది. ఈ నేపథ్యంలో జాతీయ సీనియర్స్ టోర్నీతో పాటు ఇంటర్ జోనల్ చాంపియన్‌షిప్‌నూ వాయిదా వేయాలని నిర్ణయించాం. ఈ కఠిన పరిస్థితుల్లో కరోనాను సమర్థంగా నియంత్రించడమే అన్నింటికన్నా ప్రధానమైన అంశం. పరిస్థితులు అదుపులోకి వచ్చాక టోర్నీ ఎప్పుడు నిర్వహించాలనేదానిపై చర్చిస్తాం' అని ఆయన వివరించారు. లక్నో ఏర్పాట్లను విరమించుకోవాలని ఇప్పటికే అన్ని రాష్ట్రాల క్రీడా సంఘాల కార్యదర్శులకు సూచించామన్నారు.

## సంవత్సరం పాటు 'ఒలింపిక్స్ క్రీడలు 'వాయిదా . 2021లో... టోక్యో 2020

టోక్యో: ప్రపంచవ్యాప్తంగా క్రీడాలోకం ఆసక్తిగా ఎదురు చూసిన ప్రకటన వచ్చేసింది. **2020** ఏడాది జపాన్ రాజధాని టోక్యోలో జరగాల్సిన 32వ ఒలింపిక్స్ క్రీడలు సంవత్సరం పాటు వాయిదా పడ్డాయి. కరోనా వైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో జూలైలోగా పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకునే అవకాశం ఏ మాత్రం లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనికి సంబంధించి అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ), జపాన్ ప్రభుత్వం సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. 'ఒలింపిక్స్‌ను కనీసం ఏడాది పాటు వాయిదా వేయాలని నేను ప్రతిపాదించాను. ఐఓసీ అధ్యక్షుడు దానికి వంద శాతం అంగీకరిస్తున్నట్లు సమాధానమిచ్చారు' అని జపాన్ ప్రధాని షింజో అబె ప్రకటించారు. తుది నిర్ణయం తీసుకునేందుకు మరో నాలుగు వారాలు కావాలని ఇప్పటి వరకు చెబుతూ వచ్చిన ఐఓసీ కూడా చివరకు సభ్య దేశాల ఒత్తిడితో తలొగ్గక తప్పలేదు. ఇప్పుడున్న షెడ్యూల్ ప్రకారం జరిగితే తాము కూడా పాల్గొనలేమంటూ ఒక్కో సభ్య దేశం ప్రకటిస్తుండటంతో ఐఓసీకి వాయిదా తప్ప మరో ప్రత్యామ్నాయం లేకుండా పోయింది. 2021లో కచ్చితమైన తేదీలు ప్రకటించకపోయినా... 2020 ఒలింపిక్స్ కోసం అనుకున్న తేదీల్లోపే (జులై 24 నుంచి ఆగస్టు 9 వరకు) మెగా ఈవెంట్‌ను నిర్వహించే అవకాశం ఉంది.

**ఇదే తొలిసారి !**

1896లో తొలిసారి ఒలింపిక్స్ జరిగాయి. అప్పటి నుంచి నిర్ణీత షెడ్యూల్ ప్రకారం నిర్వహించకుండా వాయిదా వేయడం ఇదే తొలిసారి. గతంలో 3 సార్లు ప్రపంచ యుద్ధాల సమయంలో అసలు ఒలింపిక్స్ జరగనే లేదు. మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా 1916లో, రెండో ప్రపంచ యుద్ధం కారణంగా 1940, 1944లో జరగాల్సిన ఒలింపిక్స్‌ను రద్దు చేశారు.

**ఐఓసీ, జపాన్ ఒలింపిక్ నిర్వహణ కమిటీ సంయుక్త ప్రకటన :**

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కోవిడ్-19 కారణంగా నెలకొని ఉన్న పరిస్థితిపై జపాన్ ప్రధాని షింజో అబె, ఐఓసీ అధ్యక్షుడు థామస్ బాచ్ ఆందోళన వ్యక్తం చేశారు. క్రీడాకారులు, వారి సన్నాహాలపై దీని కారణంగా పడుతున్న ప్రభావంపై కూడా వారు చర్చించారు. 'ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) సూచనలు పరిగణనలోకి తీసుకున్నాం. అథ్లెట్ల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని 32వ ఒలింపిక్ క్రీడలను వాయిదా వేయాలని నిర్ణయించాం. 2020 ముగిసిన తర్వాత 2021 వేసవిలోగా వీటిని నిర్వహిస్తాం' అని ఉమ్మడి ప్రకటనలో వెల్లడించారు.

**జ్యోతి కూడా జపాన్‌లోనే...**

ఒలింపిక్స్ వాయిదా పడినా జ్యోతి మాత్రం ఏడాది పాటు జపాన్‌లోనే ఉంటుంది. 'ప్రపంచం మొత్తం తీవ్ర విషాదంలో ఉన్న ఇలాంటి సమయంలో టోక్యో నగరం భవిష్యత్తు ఆశలకు సంకేతంలా ఉండాలని మేం భావిస్తున్నాం. కష్టకాలంలో ఒలింపిక్ జ్యోతి కూడా చీకటిలో చిరుదివ్వెలాంటిది. అందుకే ఒలింపిక్ జ్యోతిని టోక్యోలోనే ఉంచాలని నిర్ణయించాం' అని కమిటీ ప్రకటించింది. అయితే రేపటి నుంచి ప్రారంభం కావాల్సిన టార్చ్ రిలేను మాత్రం నిలిపివేశారు.

**నష్టం ఎంత వరకు?**

కరోనా కారణంగా ఆర్థికపరంగా ఇప్పటికే తీవ్రంగా దెబ్బ తిన్న జపాన్‌పై ఒలింపిక్ క్రీడల వాయిదా వల్ల మరింత భారం పడనుంది. ఈ గేమ్స్ నిర్వహణ ద్వారా వచ్చే ఆదాయం, విదేశీ పర్యాటకులు తదితర అంశాలపై వెంటనే దెబ్బ పడే అవకాశం ఉంది. ఒలింపిక్ నిర్వహణ ఖర్చు గురించి 2019 చివరి నాటికి నిర్వాహకులు అంచనా వేసిన వ్యయం 12.6 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 96 వేల కోట్లు). గేమ్స్‌ను చూసేందుకు వచ్చే విదేశీ అభిమానుల ద్వారా సుమారు 2.28 బిలియన్ డాలర్లు (రూ. 17 వేల కోట్లు) ఆదాయాన్ని జపాన్ ఆశించింది. జపాన్ కంపెనీలే 3.3 బిలియన్ డాలర్లు (రూ. 25 వేల కోట్లు) స్పాన్సర్‌షిప్ ఇస్తున్నాయి. ఇతర అంతర్జాతీయ కంపెనీలతో భారీ మొత్తాలకు ఒప్పందాలు జరిగాయి. మొత్తంగా మరో 6 బిలియన్ డాలర్ల (రూ. 46 వేల కోట్లు) వరకు జపాన్‌కు నష్టం జరగవచ్చని ఒక అంచనా.

### క్యాండిడేట్స్ చెస్ టోర్నీ నిలిపివేత

రష్యాలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక క్రీడా ఈవెంట్ 'క్యాండిడేట్స్ చెస్ టోర్నీ'ని నిలిపివేస్తున్నట్లు అంతర్జాతీయ చెస్ సమాఖ్య (ఫిడే) అధ్యక్షుడు అర్కడి వొర్కవిచ్ మార్చి 26న ప్రకటించారు. కరోనా విజృంభణ కారణంగా రష్యాలో అంతర్జాతీయ విమాన సర్వీసుల్ని రద్దు చేయడంతో టోర్నీని నిలిపివేయక తప్పలేదని తెలిపారు. ఈ టోర్నీలో విజేతగా నిలిచిన ఆటగాడు ప్రపంచ చెస్ టోర్నమెంట్‌లో నార్వే సూపర్ గ్రాండ్‌మాస్టర్, ప్రపంచ చాంపియన్ మాగ్నస్ కార్ల్‌సన్‌తో తలపడతాడు.

ఈ టోర్నిలో భాగంగా ఇప్పటివరకు 7 రౌండ్లు జరిగాయి. మాక్సిమ్ వాచియెల్ (ఫ్రాన్స్), ఇయాన్ నెపొమ్‌నియాచి (రష్యా) 4.5 పాయింట్లతో సంయుక్తంగా ఆధిక్యంలో ఉన్నారు. తిరిగి మొదలైతే 8వ రౌండ్ నుంచి కొనసాగిస్తారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : క్యాండిడేట్స్ చెస్ టోర్నీ నిలిపివేత

**ఎప్పుడు** : మార్చి 26

**ఎవరు** : అంతర్జాతీయ చెస్ సమాఖ్య (ఫిడే)

**ఎక్కడ** : రష్యా

**ఎందుకు** : కరోనా విజృంభణ కారణంగా రష్యాలో అంతర్జాతీయ విమాన సర్వీసుల్ని రద్దు చేయడంతో

## వార్తల్లో వ్యక్తులు

### మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి కమల్‌నాథ్ రాజీనామా

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి కమల్‌నాథ్ మార్చి 20న తన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్ర గవర్నర్ లాల్జీ టాండన్‌ను కలిసి తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు. మార్చి 20న అసెంబ్లీలో బలపరీక్ష నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో కమల్‌నాథ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్‌కు చెందిన 22 మంది ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి..

రాజీనామాలు చేయడంతో కమల్‌నాథ్ సర్కార్ మైనార్టీలో పడిపోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో సరిపడ బలం లేకపోవడంతో ముఖ్యమంత్రి తన పదవికి రాజీనామా చేశారు. మధ్యప్రదేశ్ 18వ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత కమల్‌నాథ్ 2018, డిసెంబర్ 17న ప్రమాణ స్వీకారం చేశారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి రాజీనామా

**ఎప్పుడు** : మార్చి 20

**ఎవరు** : కమల్‌నాథ్

**ఎందుకు** : అసెంబ్లీలో సరిపడ బలం లేకపోవడంతో

## నిర్భయ దోషులకు ఉరిశిక్ష అమలు

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నిర్భయ కేసులో దోషులకు మరణదండన అమలు చేశారు. దోషులుగా తేలిన ముఖేష్ సింగ్ (32), పవన్ గుప్తా (25), వినయ్ శర్మ (26), అక్షయ్ కుమార్ సింగ్(31)లను తీహార్ జైలులో మార్చి 20న తెల్లవారుజామున 5:30 గంటలకు ఉరి తీశారు. జైలు అధికారుల సమక్షంలో మీరట్ నుంచి వచ్చిన తలారి పవన్.. మనీలా తాళ్లతో ఉరి తీశారు. దక్షిణాసియాలోనే అతి పెద్దదైన తీహార్ కేంద్ర కారాగారంలో ఒకే నేరానికి సంబంధించి నలుగురిని ఉరి తీయడం ఇదే మొదటిసారి. ఉరిశిక్షను తప్పించుకునేందుకు చివరి వరకు దోషులు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. నిర్భయ దోషులకు ఇక ఎటువంటి చట్టపరమైన అవకాశాలు మిగిలిలేవని ఢిల్లీ కోర్టు మార్చి 19న స్పష్టం చేయడంతో ఎట్టకేలకు ఉరిశిక్ష అమలు చేశారు.

## భారత ఫుట్‌బాల్ దిగ్గజం పీకే బెనర్జీ అస్తమయం

భారత ఫుట్‌బాల్ దిగ్గజం ప్రదీప్ కుమార్ (పీకే) బెనర్జీ కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న 83 ఏళ్ల బెనర్జీ మార్చి 20న కోల్‌కతాలో తుదిశ్వాస విడిచారు. తన కెరీర్‌లో భారత్ తరఫున ఫ్రెండ్లీ తదితర మ్యాచ్‌లు కలుపుకొని ఓవరాల్‌గా 84 మ్యాచ్‌లాడిన బెనర్జీ 65 గోల్స్ చేశారు. 36 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 19 గోల్స్ సాధించాడు. స్ట్రయికర్‌గా... సారథిగా... కోచ్‌గా... ఐదు దశాబ్దాలు ఫుట్‌బాల్ కోసమే పరితపించారు.

**క్రీడాకారుడిగా...**

పశ్చిమ బెంగాల్‌లోని మొయినగురిలో 1936, జూన్ 23న జన్మించిన బెనర్జీ 1951లో తొలిసారి సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ ఆడారు. తదనంతర కాలంలో భారత ఫుట్‌బాల్ జట్టుకు ఎంపికై కీలక ఆటగాడిగా ఎదిగారు. 1956 మెల్‌బోర్న్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత జట్టులో సభ్యుడిగా ఉన్నారు. 1960 రోమ్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత జట్టుకు నాయకత్వం వహించారు. అలాగే వరుసగా

మూడు ఆసియా క్రీడల్లో (1958-టోక్యో, 1962-జకార్తా, 1966-బ్యాంకాక్) ప్రస్థయికర్‌గా రాణించారు. 1962 ఆసియా క్రీడల్లో భారత్ స్వర్ణం గెలవడంలో కీలకపాత్ర పోషించారు. ఆసియా క్రీడల్లో భారత్ స్వర్ణం నెగ్గడం అదే చివరిసారి.

**కోచ్‌గా...**

క్రీడాకారుడిగా రిటైరైన బెనర్జీ 1970 నుంచి 1985 వరకు భారత జట్టుకు కోచ్‌గా సేవలందించారు. ఆయన భారత్ 1970 ఆసియా క్రీడల్లో కాంస్య పతకం నెగ్గింది. ఆసియా క్రీడల్లో భారత ఫుట్‌బాల్ జట్టు పతకం సాధించడం అదే చివరిసారి. భారత జట్టు కోచ్ పదవి నుంచి తప్పుకున్నాక ఆయన 2003 వరకు మోహన్ బగాన్, ఈస్ట్ బెంగాల్, మొహమ్మడన్ స్పోర్టింగ్ క్లబ్ జట్లకు కోచ్‌గా ఉన్నారు.

**తొలి అర్జున అవార్డు...**

జాతికి కీర్తిప్రతిష్ఠలు తెచ్చిన క్రీడాకారుల్ని అవార్డులతో గుర్తించాలని అప్పటి భారత ప్రభుత్వ నిర్ణయించింది. దీంతో 1961లో 'అర్జున' అవార్డులు ఇవ్వడం మొదలైంది. ఫుట్‌బాల్ క్రీడాంశంలో తొలి అర్జున పొందింది బెనర్జీనే. 1990లో 'పద్మశ్రీ' పురస్కారంతో ఆయనను ప్రభుత్వ గౌరవించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి :** భారత ఫుట్‌బాల్ దిగ్గజం అస్తమయం

**ఎప్పుడు :** మార్చి 20

**ఎవరు :** ప్రదీప్ కుమార్ (పీకే) బెనర్జీ(83)

**ఎక్కడ :** కోల్‌కతా, పశ్చిమబెంగాల్

**ఎందుకు :** అనారోగ్య కారణంగా

## మాడ్రిడ్ క్లబ్ మాజీ అధ్యక్షుడు లొరెంజో మృతి

ప్రపంచ ఫుట్‌బాల్‌లో విఖ్యాత క్లబ్‌గా పేరొందిన రియల్ మాడ్రిడ్ క్లబ్ మాజీ అధ్యక్షుడు లొరెంజో సాంజ్ మృతి చెందారు. కొన్నిరోజుల క్రితం కరోనా వైరస్ బారిన పడిన ఆయన ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటూ మార్చి 22న కన్నుమూశారు. 76 ఏళ్ల లొరెంజో 1995 నుంచి 2000 వరకు రియల్ మాడ్రిడ్ క్లబ్‌కు అధ్యక్షుడిగా వ్యవహరించారు. ఆయన హయాంలో రియల్ మాడ్రిడ్ జట్టు 1998, 2000లో ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ లీగ్ టైటిల్‌ను సొంతం చేసుకుంది.

118 ఏళ్ల చరిత్ర ఉన్న రియల్ మాడ్రిడ్ క్లబ్ స్పెయిన్ దేశవాళీ ఫుట్‌బాల్ టోర్నీ లా లీగాలో 33 సార్లు... యూరోప్ దేశాల్లోని క్లబ్ జట్ల మధ్య జరిగే చాంపియన్స్ లీగ్ టోర్నీలో 13 సార్లు విజేతగా నిలిచింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : రియల్ మాడ్రిడ్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కన్నుమూత

**ఎప్పుడు** : మార్చి 22

**ఎవరు** : లొరెంజో సాంజ్

**ఎందుకు** : కోవిడ్-19 కారణంగా

## ముఖ్యమంత్రి సలహాదారుగా ఆర్.ధనుంజయరెడ్డి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సలహాదారుగా ఆర్.ధనుంజయరెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామ, వార్డు సచివాలయాలు, సంప్రదన కార్యక్రమాల విషయంలో ఆయన సలహాదారుగా వ్యవహరించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సాక్షిలో ఆయన వివిధ హోదాల్లో పనిచేశారు.

## పీఆర్ మాజీ డెరైక్టర్ నర్సింహారెడ్డి కన్నుమూత

సమాచార, పౌర సంబంధాల శాఖ మాజీ డెరైక్టర్ డా. పీవీ నర్సింహారెడ్డి (87) మార్చి 25న కన్నుమూశారు. కొంత కాలంగా కేన్సర్‌తో బాధపడుతున్న ఆయన రాత్రి 8.45 గంటల సమయంలో స్వగృహంలో మృతి చెందారు. యూజీసీ పబ్లిక్ రిలేషన్స్ జాతీయ ప్రొఫెసర్‌గా, పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియాకి జాతీయ అధ్యక్షునిగా, సమాచార, పౌర సంబంధాలకు సంబంధించిన ఏకైక భారతీయ జర్నల్ ఎడిటర్‌గా ఆయన సేవలు అందించారు.

## బ్రిటన్ యువరాజు చార్లెస్‌కూ కరోనా

బ్రిటన్ రాజకుమారుడు చార్లెస్‌కూ కరోనా వైరస్ సోకింది. ఛార్లెస్‌లో వ్యాధి లక్షణాలు పెద్దగా లేవని, స్వీయ నిరంభ్రధం పాటిస్తున్నట్లు ఆయన కార్యాలయ అధికారులు మార్చి 25న తెలిపారు.

**బ్రిటన్ రాజకుటుంబానికి పరీక్షలు:**

బ్రిటన్ రాజ కుటుంబానికి మార్చి 23న కోవిడ్ పరీక్షలు నిర్వహించగా చార్లెస్‌కు వ్యాధి సోకినట్లు నిర్ధారణ అయింది. దీంతో ఆయన భార్య కెమిల్లాతో కలిసి స్కాట్లాండ్‌లో స్వీయ నిరంభ్రధం పాటిస్తున్నారు. కెమిల్లాకు వ్యాధి లేనట్లు తేలింది.

## భారత మాజీ ఫుట్‌బాలర్ అబ్దుల్ లతీఫ్ కన్నుమూత

గువాహటి: భారత దిగ్గజ మాజీ ఫుట్‌బాల్ క్రీడాకారుడు అబ్దుల్ లతీఫ్ కన్నుమూశారు. ఆయనకు 73 ఏళ్లు. దిగ్గజ ఆటగాడి మృతి పట్ల అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) సంతాపం తెలిపింది. 'అబ్దుల్ లతీఫ్ ఇక లేరు అనేది చాలా విచారకరం. భారత ఫుట్‌బాల్‌కు ఆయన చేసిన సేవలు మరువలేనివి' అని ఏఐఎఫ్ఎఫ్ అధ్యక్షులు ప్రఫుల్ పటేల్ పేర్కొన్నారు. 1968లో బర్మాపై అంతర్జాతీయ అరంగేట్రం చేసిన లతీఫ్... 1970 ఆసియా క్రీడల్లో కాంస్యం గెలిచిన భారత జట్టులో సభ్యుడు.

కర్ణాటకలోని మైసూర్‌లో జన్మించిన ఆయన జాతీయ స్థాయి టోర్నీ సంతోష్ ట్రోఫీ (1966, 1968, 1970)లో బెంగాల్‌కు ప్రాతినిధ్యం వహించారు. వీటితో పాటు కోల్‌కతా విఖ్యాత క్లబ్‌లు మోహన్ బగాన్, మొహమ్మదాన్ స్పోర్టింగ్ జట్లకూ తన సేవలు అందించారు. ఆటకు రిటైర్మెంట్ ప్రకటించాక మొహమ్మదాన్, అస్సాం జట్లకు కోచ్‌గానూ వ్యవహరించారు. ఆయన శిక్షణలో అస్సాం జట్టు ఆటలో ఎంతో పురోగతి సాధించింది.

## మధ్యప్రదేశ్ సీఎంగా శివరాజ్ సింగ్ చౌహాన్

మధ్యప్రదేశ్‌లో బీజేపీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైంది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా శివరాజ్ సింగ్ చౌహాన్ మార్చి 23న ప్రమాణ స్వీకారం చేశారు. ఆ రాష్ట్ర గవర్నర్ లాల్జీ టాండన్ ఆయనతో రాజ్ భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయించారు. దీంతో మధ్యప్రదేశ్‌లో నాలుగో సారి సీఎం పదవి స్వీకరించిన వ్యక్తిగా చౌహాన్ రికార్డు సృష్టించారు.

### ఎన్‌పీఆర్, జనగణన వాయిదా

దేశమంతా విధించిన 21 రోజుల లాక్‌డౌన్ కారణంగా ఏప్రిల్ 1 నుంచి నిర్వహించాల్సిన జాతీయ పౌరపట్టిక (ఎన్పీఆర్), మొదటి దశ జనగణనలు ఆగిపోయాయి. ఈ కార్యక్రమాలు మొదటి దశ ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు కొనసాగాల్సి ఉంది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఈ రెండు కార్యక్రమాలు నిలిచిపోతాయని కేంద్ర హోంశాఖ వెల్లడించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం

**ఎప్పుడు** : మార్చి 23

**ఎవరు** : శివరాజ్ సింగ్ చౌహాన్

## కరెంట్ అఫైర్స్ (మార్చి 27 - ఏప్రిల్ 2, 2020)

# అంతర్జాతీయం

### భయంకర వ్యాధుల జాబితాలో కరోనా

కరోనా.. ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న భయంకరమైన వైరస్.. దీని దెబ్బకు ప్రపంచమే చిగురుటాకులా వణుకుతోంది. రోజుకు 459 మంది ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. రెండు నెలల్లోనే ప్రపంచంలోని టాప్ 10 భయంకర వ్యాధుల జాబితాలో కరోనా వైరస్ చేరిందంటే దీని ప్రతాపం ఏంటో అర్థం చేసుకోవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) గణాంకాల ప్రకారం ఇప్పటివరకు క్షయ (టీబీ) అత్యంత ప్రమాదకరమైన వ్యాధి. దీని దెబ్బకు రోజు భూమిపై 3014 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఆ తర్వాతి స్థానాల్లో హెపటైటిస్ (2430 మంది), న్యుమోనియా (2215 మంది), హెచ్ఐవీ (2110 మంది), మలేరియా (2002 మంది) నిలిచాయి. ఇందులో టీబీ, హెపటైటిస్, న్యుమోనియా లాంటి చాలా వ్యాధులు క్రీస్తు పూర్వం నుంచి ఉన్నాయి.

**పలు వ్యాధుల వల్ల ప్రపంచవ్యాప్తంగా రోజువారీ మరణాలు..**

### కరోనాపై పోరుకు భారత్‌కు అమెరికా సాయం

కోవిడ్-19(కరోనా వైరస్)ను ఎదుర్కొనేందుకు 'కోవిడ్-19 యాక్షన్ ప్లాన్' కింద 64 దేశాలకు అమెరికా మొత్తం 174 మిలియన్ డాలర్ల ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. ఇందులో భారత్‌కు 2.9 మిలియన్ డాలర్ల సహాయం అందనుంది. ప్రస్తుతం 64 దేశాలు కరోనా సమస్యతో తీవ్రంగా సతమతమవుతున్నాయని, ఈ దేశాల్లో తగినన్ని వైద్య సాధనాలు గానీ నిపుణులు గానీ లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని అమెరికా విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. లేబొరేటరీ వ్యవస్థలను సమకూర్చుకునేందుకు, ఇతర అవసరాలకు భారత్‌తోపాటు ఈ దేశాలు ఆర్థిక సహాయాన్ని వినియోగించుకోవాలని ఈ శాఖ కోరింది.

అమెరికా గ్లోబల్ ప్యాకేజీ కింద భారత్‌తో పాటు సార్క్ దేశాలైన నేపాల్, అఫ్ఘానిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ లకుకూడా ఆర్థిక సాయం అందనుంది. శ్రీలంకకు 10.3 లక్షల డాలర్లు, నేపాల్‌కు 10.8 లక్షలు, బంగ్లాదేశ్‌కు 30.4 లక్షలు, అఫ్ఘానిస్థాన్‌కు 50 లక్షల డాలర్లు గ్లోబల్ ప్యాకేజీ ద్వారా అందుతాయని యూఎస్ తెలిపింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** 64 దేశాలకు 174 మిలియన్ డాలర్ల ఆర్థిక సాయం

**ఎప్పుడు:** మార్చి 28

**ఎవరు:** అమెరికా

**ఎక్కడ:** ప్రపంచ వ్యాప్తంగా

**ఎందుకు:** కరోనాపై పోరుకు

### కోవిడ్-19తో ప్రపంచ వ్యాప్తంగా ఆహార సంక్షోభం

కోవిడ్-19 సంక్షోభాన్ని సమర్థంగా ఎదుర్కోకపోతే ప్రపంచవ్యాప్తంగా ఆహార సంక్షోభం నెలకొనే అవకాశముందని మూడు అంతర్జాతీయ సంస్థల అధిపతులు హెచ్చరించారు. ఈ మేరకు ఏప్రిల్ 1న ఐక్యరాజ్యసమితి ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏవో) అధిపతి క్యూ డోంగ్యూ, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) అధ్యక్షుడు టెడ్రోస్ అధనోమ్, ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) డైరెక్టర్ రాబెర్టో అజెవెడోలు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆహార లభ్యతపై ఏర్పడుతోన్న సందిగ్ధత అంతర్జాతీయ ఎగుమతులపై ఆంక్షలకు కారణమౌతోంది, ఇది ప్రపంచ మార్కెట్‌లో ఆహార కొరతకు దారితీస్తోందని పేర్కొన్నారు.

## జాతీయం

### కరోనాపై పోరుకు ఆపరేషన్ నమస్తే కార్యక్రమం

కరోనా వైరస్ వ్యాప్తిని అడ్డుకోనేందుకు ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ నరవాణే 'ఆపరేషన్ నమస్తే' పేరుతో ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించారు. సైన్యం చేపట్టే ఈ కార్యక్రమం ద్వారా కరోనాపై పోరులో ప్రభుత్వానికి సాయం అందించడంతోపాటు పాక్, చైనా సరిహద్దుల్లోని 13 లక్షల మంది సైనికులు, వారి కుటుంబాలు వైరస్ బారిన పడకుండా చర్యలు తీసుకోనున్నారు. 'మీ కుటుంబాల సంక్షేమం గురించి మేం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని సరిహద్దులోని జవాన్లకు హామీ ఇస్తున్నాను. ఈ కార్యక్రమంలో మేం విజయం సాధిస్తాం' అని నరవాణే మార్చి 27న తెలిపారు.

### మరోసారి రామాయణ్ ధారావాహిక ప్రసారం

హిందువుల ఆరాధ్య దైవం శ్రీరాముని జీవితగాథ ఆధారంగా తీసిన రామాయణ్ ధారావాహిక మరోసారి ప్రసారం కానుంది. ఈ సీరియల్‌ను 2020, మార్చి 28వ తేదీ నుంచి దూరదర్శన్ డీడీ నేషనల్ చానెల్‌లో ప్రసారం చేయనున్నట్లు కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్ మార్చి 27న వెల్లడించారు. దేశమంతా కరోనా లాక్‌డౌన్‌లో ఉన్న నేపథ్యంలో ప్రజల కోరిక మేరకు ఈ ఆధ్యాత్మిక సీరియల్‌ను మరోసారి ప్రసారం చేయాలని నిర్ణయించామన్నారు. అలాగే మహాభారత్ ధారావాహికను కూడా ప్రసారం చేయనున్నట్లు పేర్కొన్నారు. 1987లో మొదటిసారిగా దూరదర్శన్‌లో రామాయణ్ ప్రసారమైంది.

### కరోనాపై పోరుకు పీఎం కేర్స్ ఫండ్ ఏర్పాటు

కరోనా మహమ్మారిని ఎదుర్కోవడంలో భాగంగా ఏదైనా అత్యవసర పరిస్థితులకు అనుగుణంగా చర్యలు చేపట్టడం, బాధితులకు ఉపశమనం అందించడం లాంటి ప్రాథమిక లక్ష్యంతో కూడిన జాతీయ నిధిని ఉండాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రధాన

మంత్రి పౌర సహాయ, అత్యవసర పరిస్థితుల ఉపశమన నిధి (పీఎం కేర్స్)ని ఏర్పాటు చేశారు. ప్రధానమంత్రి ఛైర్మన్‌గా ఉండే ఈ ట్రస్ట్ లో రక్షణ, హోం, ఆర్థిక శాఖల మంత్రులు సభ్యులుగా ఉంటారని మార్చి 28న కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ ఫండ్ చిన్న చిన్న విరాళాలను కూడా అనుమతిస్తుంది. పౌరులు లేదా సంస్థలు పీఎం ఇండియా డాట్ జీఓవీ డాట్ ఇన్ వెబ్‌సైట్ ద్వారా పై వివరాలను ఉపయోగించి పి.ఎం. కేర్స్ ఫండ్‌కు విరాళాలు అందించవచ్చు.

**టాటా గ్రూప్ విరాళం రూ. 1,500కోట్లు..**

కరోనాపై యుద్ధానికి టాటా గ్రూప్ మార్చి 28న భారీ విరాళం ప్రకటించింది. రూ.500 కోట్లు ఇవ్వనున్నట్లు తొలుత టాటా ట్రస్టు వెల్లడించింది.అనంతరం రూ.1,000 కోట్ల విరాళాన్ని 'టాటా సన్స్' ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ ప్రకటించారు. దీంతో టాటా గ్రూప్ మొత్తం రూ.1,500 కోట్ల విరాళం ప్రకటించనట్లయింది.

## 90 నగరాల్లో వాయు కాలుష్యం తగ్గుదల: ఎస్ఏఎఫ్ఏఆర్

దేశవ్యాప్తంగా 90 నగరాల్లో వాయు కాలుష్యం చాలా తగ్గిందని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రీసెర్చ్ (ఎస్ఏఎఫ్ఏఆర్) సంస్థ వెల్లడించింది. సూక్ష్మ ధూళి కణాలు, నైట్రోజన్ ఆక్సైడ్ భారీగా తగ్గినట్టుగా ఎస్ఏఎఫ్ఏఆర్ సైంటిస్టు గుఫ్రాన్ బీగ్ మార్చి 29న తెలిపారు. ఎస్ఏఎఫ్ఏఆర్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఢిల్లీలో పీఎం 2.5 (గాలిలో సూక్ష్మాతి సూక్ష్మ ధూళి కణాలు) 30 శాతం వరకు తగ్గితే, అహ్మదాబాద్ పుణేలలో 15 శాతం వరకు తగ్గాయి. కోవిడ్-19 కారణంగా దేశం లాక్ డౌన్ లోకి వెళ్లడంతో వాహనాల రణగొణధ్వనులు లేవు పరిశ్రమలు తాత్కాలికంగా మూతబడ్డాయి. దీంతో వాయి కాలుష్యం తగ్గింది.

## కరోనా సమాచారం కోసం ప్రత్యేక వెబ్‌సైట్ రూపకల్పన

భారత్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా ఏ ప్రాంతంలో ఎన్ని కోవిడ్-19 (కరోనా వైరస్) పాజిటివ్ కేసులు నమోదయ్యాయో తెలుసుకునేందుకు గోవాకు చెందిన విద్యార్థులు కరోనా ట్రాకర్ వెబ్‌సైట్‌ను రూపొందించారు. గోవాకు చెందిన 19 ఏళ్ల ఇంజనీరింగ్ విద్యార్థి శ్రీ కెనీ, అతని స్నేహితులు సలీల్ నాయక్, నికేత్ కామత్, రిషికేశ్ భండారీ, సాకేత్ మరాఠేతో కలసి కరోనా ట్రాకర్‌ను డిజైన్ చేశాడు. ఇది యాప్ రూపంలోనూ లభిస్తుంది. హప్‌కిన్స్ యూనివర్సిటీ మరికొన్ని నమ్మకమైన ఎన్జీవోలు ఇచ్చిన సమాచారం ఆధారంగా ఈ యాప్‌లో సమాచారాన్ని పొందుపరుస్తున్నారు. మన దేశంతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఏ ప్రాంతంలో కరోనా పాజిటివ్ కేసులు నమోదైన.. ఆ ప్రాంతాలను మార్క్ చేసి చూపిస్తుంది.

**లాక్‌డౌన్ పొడిగింపు లేదు: కేంద్ర ప్రభుత్వం**

కోవిడ్-19 కారణంగా దేశంలో ఏప్రిల్ 14వ తేదీ వరకూ విధించిన లాక్‌డౌన్‌ను పొడిగించే ఆలోచన లేదని కేంద్ర ప్రభుత్వం మార్చి 30న తెలిపింది. లాక్‌డౌన్ మరింత కాలం కొనసాగితే ఆర్థికంగా, సామాజికంగా అనేక విపరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్న

అంచనాలు బలపడుతున్న సమయంలో ప్రభుత్వం నుంచి ఈ స్పష్టీకరణ వచ్చింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** కరోనా ట్రాకర్ వెబ్‌సైట్ రూపకల్పన

**ఎప్పుడు:** మార్చి 30

**ఎవరు:** గోవాకు చెందిన విద్యార్థులు

**ఎందుకు:** కరోనా వైరస్ సమాచారం అందుబాటులోకి తెచ్చేందుకు

## గ్రామీణ ఉపాధి హామీ పథకం వేతనాల పెంపు

ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజనలో భాగంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ప్రకటించిన మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం వేతనాల పెంపు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చింది. ప్రస్తుతం ఉన్న రూ.182 వేతనం రూ.202కి పెరిగింది. కోవిడ్-19(కరోనా వైరస్) మహమ్మారి వ్యాప్తికి అడ్డుకట్టవేసేందుకు అమలు చేస్తున్న దేశవ్యాప్త లాక్‌డౌన్‌తో పేదలు ఇబ్బంది పడకుండా 'ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన' పేరుతో రూ.1.7 లక్షల కోట్ల భారీ ప్యాకేజీని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. వచ్చే మూడు నెలలపాటు ఈ ప్యాకేజీని అమలు చేయనున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్ మార్చి 26న వెల్లడించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** గ్రామీణ ఉపాధి హామీ పథకం వేతనాల పెంపు

**ఎప్పుడు:** ఏప్రిల్ 1

**ఎవరు:** కేంద్ర ప్రభుత్వం

**ఎక్కడ:** దేశ వ్యాప్తంగా

**ఎందుకు:** ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజనలో భాగంగా

## కరోనాపై 24 గంటల్లోగా వెబ్‌సైట్ ఏర్పాటు

కరోనా వ్యాప్తిపై ఫేక్ న్యూస్‌తో ప్రజలు భయాందోళనలకు గురికాకుండా నివారించాలని, కచ్చితమైన సమాచారంతో కూడిన వెబ్‌సైట్‌ను 24 గంటల్లోగా ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. లాక్‌డౌన్ అనంతరం వలస కార్మికులు పెద్ద సంఖ్యలో నగరాల నుంచి ఇళ్లకు మరలడంపై దాఖలైన రెండు పిల్‌లను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బాబ్డే, జస్టిస్ నాగేశ్వరరావుల బెంచ్ మార్చి 31న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం..'శిక్షణపొందిన కౌన్సెలర్లను రప్పించి షెల్టర్ హోమ్‌లలో ఉన్న వలస కార్మికుల్లో ఆందోళనను పోగొట్టాలి. పోలీసులకు బదులుగా వలంటీర్లకే

షెల్టర్ల నిర్వహణ బాధ్యతలు చూడాలి. కార్మికులకు పరీక్షలు చేపట్టి, అవసరమైతే క్వారంటైన్‌లో ఉంచాలి' అని ఉత్తర్వులు జారీ చేసింది. విచారణను ఏప్రిల్ 7వ తేదీకి వాయిదా వేసింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** కరోనాపై 24 గంటల్లోగా వెబ్‌సైట్ ఏర్పాటు చేయాలి

**ఎప్పుడు:** మార్చి 31

**ఎవరు:** సుప్రీంకోర్టు

**ఎందుకు:** కరోనా వ్యాప్తిపై ఫేక్ న్యూస్‌తో ప్రజలు భయాందోళనలకు గురికాకుండా

## దేశవ్యాప్తంగా బీఎస్-6 ఇంధన విక్రయాలు

వాహన కాలుష్యాన్ని మరింత తగ్గించే బీఎస్-6 ప్రమాణాల పెట్రోల్, డీజిల్ విక్రయాలు దేశవ్యాప్తంగా ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యాయి. దీంతో శుద్ధమైన ఇంధనాన్ని వినియోగిస్తున్న అతి తక్కువ దేశాల సరసన భారత్ కూడా చేరింది. 2010లో యూరో3కి సరిసమానమైన బీఎస్-3 ఇంధనాలు అందుబాటులోకి వచ్చాయి. అటుపైన బీఎస్-4కి మళ్లడానికి ఏడేళ్లు పట్టింది. ఆ తర్వాత బీఎస్-5 జోలికి వెళ్లకుండా దానికన్నా మెరుగైన బీఎస్-6 ఇంధనాలు వచ్చాయి. పాత ఇంధనాలతో పోలిస్తే బీఎస్-6లో కాలుష్యకారక సల్ఫర్ పరిమాణం అత్యంత తక్కువగా 10 పీపీఎం (పార్ట్స్ పర్ మిలియన్) ఉంటుంది. బీఎస్-3లో 350 కాగా.. బీఎస్-4లో 50 పీపీఎం.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** బీఎస్-6 ఇంధన విక్రయాలు

**ఎప్పుడు:** ఏప్రిల్ 1

**ఎక్కడ:** దేశవ్యాప్తంగా

**ఎందుకు:** వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు

## దేశవ్యాప్తంగా పది కరోనా వైరస్ హాట్‌స్పాట్స్

దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాల్లో పది కరోనా వైరస్ హాట్‌స్పాట్స్ ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1న ప్రకటించించింది. కరోనా వ్యాప్తికి కేంద్ర స్థానాలుగా ఇవి ఉన్నాయని తెలిపింది.

**కరోనా హాట్‌స్పాట్స్**

| సంఖ్య | ప్రాంతం | రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతం |
|---|---|---|

| | | |
|---|---|---|
| 1 | నిజాముద్దీన్ | ఢిల్లీ |
| 2 | దిల్షాద్ గార్డెన్ | ఢిల్లీ |
| 3 | భిల్వారా | రాజస్థాన్ |
| 4 | నోయిడా | ఉత్తర్‌ప్రదేశ్ |
| 5 | మీరట్ | ఉత్తర్‌ప్రదేశ్ |
| 6 | అహ్మదాబాద్ | గుజరాత్ |
| 7 | ముంబై | మహారాష్ట్ర |
| 8 | పూణె | మహారాష్ట్ర |
| 9 | కాసర్‌గఢ్ | కేరళ |
| 10 | పతనంతిట్ట | కేరళ |

**సింగరేణి భూగర్భ గనులు మూసివేత**

కోవిడ్-19 విజంభిస్తున్న నేపథ్యంలో భూగర్భ గనులకు లే ఆఫ్ ప్రకటిస్తూ సింగరేణి యాజమాన్య నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు భూగర్భ గనులను మూసేయాలని ఏప్రిల్ 1న ఉత్తర్వులు జారీ చేసింది. సింగరేణిలో 27 భూగర్భ గనులు, 18 ఓసీపీలు కొనసాగుతున్నాయి. ఇందులో పూర్తిస్థాయి యాంత్రీకరణతో సాగుతున్న ఐదు భూగర్భ గనులు, 18 ఓసీపీల్లో యథావిధిగా ఉత్పత్తి చేయనున్నారు.

**విప్రో, ప్రేమ్‌జీ ఫౌండేషన్ 1,125 కోట్లు**

కరోనా కారణంగా ఏర్పడిన ముప్పును అధిగమించేందుకు విప్రో కంపెనీ, విప్రో ఎంటర్‌ప్రైజెస్, ఆ సంస్థల ప్రమోటర్‌కు చెందిన అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ సంయుక్తంగా రూ.1,125 కోట్లను ఖర్చు చేసేందుకు సంసిద్ధత ప్రకటించాయి. ఇందులో విప్రో కంపెనీ రూ.100 కోట్లు, విప్రో ఎంటర్‌ప్రైజెస్ రూ.25 కోట్లు, అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ రూ.1,000 కోట్లను ఖర్చు పెట్టనున్నాయి. విప్రో వార్షికంగా కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద చేసే ఖర్చుకు అదనంగా ఈ మొత్తాన్ని వెచ్చించనుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** పది కరోనా వైరస్ హాట్‌స్పాట్స్ గుర్తింపు

**ఎప్పుడు:** ఏప్రిల్ 1

**ఎవరు:** కేంద్ర ప్రభుత్వం

**ఎక్కడ:** ఢిల్లీ, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, కేరళ

**ఎందుకు:** కరోనా వ్యాప్తిని అరికట్టేందుకు

## ప్రాంతీయం

### ఓటాన్ అకౌంట్ ఆర్డినెన్స్ కు ఏపీ కేబినెట్ ఆమోదం

వచ్చే ఆర్థిక సంవత్సరం 2020-21కు సంబంధించి తొలి త్రైమాసికంలో అన్ని రంగాలకు అవసరమైన రూ.70994,98,38,000 (రూ.70,994.98 కోట్లు) వ్యయానికి వీలు కల్పించే 'ద్రవ్య వినిమయ-ఓటాన్ అకౌంట్ ఆర్డినెన్స్-2020'కు మార్చి 27న ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కరోనా వైరస్ విస్తరించకుండా లాక్‌డౌన్ విధించి, వైద్య సహాయక చర్యలను ముమ్మరం చేస్తున్న నేపథ్యంలో శాసనసభ సమావేశాలను నిర్వహించలేని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో రాజ్యాంగంలో 213 అధికరణంలో క్లాజ్-1 ప్రకారం రాబోయే మూడు నెలల్లో రూ.70,994.98 కోట్ల వ్యయానికి సంబంధించిన ఆర్డినెన్స్ కు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది.

- రెవెన్యూ వ్యయం రూ.52,521.43 కోట్లు
- కేపిటల్ వ్యయం రూ.14,725.90 కోట్లు
- రుణాలు చెల్లించడానికి రూ.263.86 కోట్లు
- రుణంతో సమకూర్చుకునే మొత్తం రూ.3,483.77 కోట్లు

తాజా సమావేశంలో బడ్జెట్ ఆర్డినెన్స్ తో పాటు కరోనా వ్యాప్తి నిరోధానికి ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు, ఇకపై తీసుకోవాల్సిన చర్యలపై కూడా మంత్రివర్గం చర్చించింది. కరోనా కట్టడికి రాష్ట్ర స్థాయిలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసింది.

### ఏపీలో ప్రైవేట్ ఆస్పత్రులూ ప్రభుత్వ పరిధిలోకి

రాష్ట్రంలో ప్రై వేట్ ఆస్పత్రులు సైతం కరోనా వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు సిద్ధంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశించింది. ప్రైవేట్ పరిధిలోని వైద్య కళాశాలలు, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు, నర్సింగ్ హోంలను కూడా ప్రభుత్వ

పరిధిలోకి తెస్తూ మార్చి 30న ఆదేశాలు జారీ చేసింది. జాతీయ విపత్తుల నివారణ చట్టం 2005 (సెక్షన్ 10(2)1తో పాటు అంటువ్యాధుల నివారణ చట్టం 1897 ప్రకారం అన్ని ప్రైవేట్ ఆస్పత్రులు, ప్రభుత్వేతర ఆస్పత్రులు, ట్రస్ట్‌ల పేరుతో నిర్వహిస్తున్న ఆస్పత్రులు ఇకపై సర్కారు పరిధిలో పనిచేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తొలిదశలో 450 ఆస్పత్రులను ప్రభుత్వ పరిధిలోకి తేవాలని నిర్ణయించారు. పరిస్థితులను బట్టి ఈ సంఖ్య పెంచుతారు.

దేశవ్యాప్తంగా పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ విధించిన నేపథ్యంలో ఎపిడెమిక్ డిసీజ్ (కోవిడ్) రెగ్యులేషన్ 2020 ప్రకారం చర్యలు తీసుకున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డా.కె.ఎస్.జవహర్‌రెడ్డి పేర్కొన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ప్రైవేట్ ఆస్పత్రులూ ప్రభుత్వ పరిధిలోకి

**ఎప్పుడు:** మార్చి 30

**ఎవరు:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**ఎక్కడ:** ఆంధ్రప్రదేశ్

**ఎందుకు:** కరోనా వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు

## జీఎంఆర్‌కు భోగాపురం విమానాశ్రయ నిర్మాణ పనులు

విజయనగరం జిల్లాలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులను జీఎంఆర్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ సంస్థకు అప్పగిస్తూ మార్చి 30న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీఎంఆర్ సంస్థకు లెటర్ ఆఫ్ అవార్డు(ఎల్‌వోఏ) జారీ చేయాలని రాష్ట్ర విమానాశ్రయ అభివృద్ధి సంస్థ(ఏపీఏడీసీఎల్)ను ఆదేశించింది.

## జూన్ 30 వరకు టోర్నీలు రద్దు: ఐటీటీఎఫ్

కరోనా కల్లోలానికి వాయిదా లేదా రద్దవుతోన్న క్రీడల జాబితాలో తాజాగా టేబుల్ టెన్నిస్ (టీటీ) కూడా చేరింది. కరోనా ప్రభావంతో జూన్ 30 వరకు జరగాల్సిన అన్ని అంతర్జాతీయ ఈవెంట్‌లను రద్దు చేస్తున్నట్లు అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ సమాఖ్య (ఐటీటీఎఫ్) మార్చి 30న ప్రకటించింది. అంతేకాకుండా ఆటగాళ్ల ర్యాంకింగ్‌సలో జూన్ 30 వరకు ఎలాంటి మార్పులు చేయరాదని, మార్చి నెలలో ఉన్న ర్యాంక్‌లనే కొనసాగించాలని నిర్ణయించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** జీఎంఆర్‌కు భోగాపురం విమానాశ్రయ నిర్మాణ పనులు

**ఎప్పుడు:** మార్చి 30

**ఎవరు:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**ఎక్కడ:** విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్

### ఏపీలో డిజిటల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటు

ఆంధ్రప్రదేశ్ డిజిటల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీడీసీ) సంస్థను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 31న ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు ఉన్న రాష్ట్ర కంటెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ పునర్నిర్మాణంలో భాగంగా పేరు మార్పు చేసింది. రాష్ట్రంలో డిజిటల్ కార్యకలాపాల పర్యవేక్షణ కోసం ఏపీడీసీని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది.

### ప్రభుత్వ సలహాదారుగా డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి..

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రజారోగ్యం)గా ఢిల్లీలోని ఎయిమ్స్‌లో కార్డియాలజీ విభాగాధిపతిగా పనిచేసిన డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి నియమిస్తూ మార్చి 31న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన నియామకాన్ని గౌరవ నియామకంగా పరిగణించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

### వైద్యారోగ్య శాఖ కమిషనర్‌గా భాస్కర్..

ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌గా 2004 బ్యాచ్ ఐఏఎస్ అధికారి కాటంనేని భాస్కర్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. దీంతోపాటు జాతీయ ఆరోగ్య మిషన్ డైరెక్టర్‌గా, గోదావరి, కృష్ణా కాలువల ప్రక్షాళన కార్యక్రమం డైరెక్టర్‌గానూ ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** డిజిటల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీడీసీ) సంస్థ ఏర్పాటు

**ఎప్పుడు:** మార్చి 31

**ఎవరు:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**ఎందుకు:** రాష్ట్రంలో డిజిటల్ కార్యకలాపాల పర్యవేక్షణ కోసం

## ఆర్థికం

### మాంద్యం వచ్చేసింది: ఐఎంఎఫ్ చీఫ్ క్రిస్టలీనా

కరోనా వైరస్ కారణంగా ప్రపంచం మాంద్యంలోకి జారిపోయిందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) చీఫ్ క్రిస్టలీనా మార్చి 27న వెల్లడించారు. 2009 నాటి అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభంతో పోలిస్తే పరిస్థితులు మరింత దారుణంగా ఉండబోతున్నాయని వ్యాఖ్యానించారు. 'ప్రపంచ దేశాలు మాంద్యంలోకి జారుకున్నాయన్నది సుస్పష్టం. ఆర్థిక కార్యకలాపాలు ఒక్కసారిగా

నిల్చిపోవడంతో వర్ధమాన మార్కెట్ల ఆర్థిక అవసరాలకు 2.5 లక్షల కోట్ల డాలర్లు అవసరమవుతాయని ఐఎంఎఫ్ అంచనా. ఇది కనీస స్థాయి మాత్రమే. ఇంతకు మించే అవసరం ఉండవచ్చు' అని ఆమె తెలిపారు.

## ఆర్‌బీఐ కీలక ద్రవ్య పరపతి విధాన నిర్ణయాలు

ఆర్థిక మందగమనంతో అతలాకుతలం అయిన భారత్ ఆర్థిక వ్యవస్థ తాజాగా కరోనా కాటుకు గురవుతున్న నేపథ్యంలో... పరిస్థితిని చక్కదిద్దడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రంగంలోకి దిగింది. ఏప్రిల్ 1 నుంచి 3వ తేదీ మధ్య జరగాల్సిన 2020-21 మొదటి ద్రవ్య పరపతి విధాన సమీక్షను అర్ధంతరంగా మార్చి 27కు మార్చింది. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే దిశలో కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల ద్రవ్య పరపతి విధాన కమిటీ తీసుకున్న నిర్ణయాల్లో ముఖ్యమైనవి పరిశీలిస్తే...

**రెపో, రివర్స్ రెపో రేటు తగ్గింపు**

బ్యాంకులకు తానిచ్చే రుణాలపై వసూలు చేసే వడ్డీరేటు రెపో రేటును ఆర్‌బీఐ 75 బేసిస్ పాయింట్లు (100 బేసిస్ పాయింట్లు ఒక శాతం) తగ్గించింది. దీనితో ఈ రేటు 5.15 శాతం నుంచి 4.4 శాతానికి దిగివచ్చింది. 2019 ఫిబ్రవరి నుంచి (చివరిసారి రెండు సార్లు మినహా) వరుసగా ఐదుసార్లు రెపో రేటును 135 బేసిస్ పాయింట్లమేర ఆర్‌బీఐ తగ్గించింది.

ఇక బ్యాంకులు తమ వద్ద ఉన్న మిగులు నిధులను ఆర్‌బీఐ వద్ద ఉంచి పొందే వడ్డీరేటు రివర్స్ రెపోను ఏకంగా 90 బేసిస్ పాయింట్లు ఆర్‌బీఐ తగ్గించింది. దీనితో ఈ రేటు 4.90 శాతం నుంచి 4 శాతానికి దిగివచ్చింది.

**సీఆర్ఆర్ ఒకశాతం శాతం**

నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్ఆర్)ని ఆర్‌బీఐ ఏకంగా ఒకశాతం తగ్గించింది. దీనితో ఈ రేటు 4 శాతం నుంచి 3 శాతానికి దిగివచ్చింది. బ్యాంకులు తమ డిపాజిట్లలో కొత్త మొత్తాన్ని తప్పనిసరిగా నగదు రూపంలో ఆర్‌బీఐ వద్ద ఉంచాలి. దీనిపై ఆర్‌బీఐ ఎటువంటి వడ్డీ ఇవ్వదు. ఈ రేటు తగ్గింపు వల్ల బ్యాంకుల వద్ద అదనపు నిధుల లభ్యత ఉంటుంది. ఆర్‌బీఐ సీఆర్ఆర్‌ను తగ్గించడం ఏడు సంవత్సరాల తర్వాత ఇదే తొలిసారి.

**వ్యవస్థలోకి నిధులు ఎలా..**

ఆర్‌బీఐ తీసుకున్న పలు నిర్ణయాల వల్ల బ్యాంకింగ్ వ్యవస్థకు రూ.3.74 లక్షల కోట్ల ద్రవ్య లభ్యత- లిక్విడిటీ (2019-20 జీడీపీ అంచనాల్లో దాదాపు 2 శాతం) అందుబాటులోకి రానుంది. ఇందులో రెపో ఆపరేషన్ వల్ల రూ. లక్ష కోట్లు వ్యవస్థలోకి వస్తాయి. సీఆర్ఆర్ ద్వారా ఫైనాన్షియల్ సిస్టమ్‌లోకి వచ్చే మొత్తం రూ.1.37 లక్షల కోట్లు.

**వృద్ధి రేటు 5 శాతం**

2019-20 ఆర్థిక సంవత్సరంలో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటు 5 శాతంగా ఉంటుందని ఆర్‌బీఐ అంచనా వేసింది. జనవరి-మార్చి త్రైమాసికంలో ఈ రేటు 4.7 శాతంగా నమోదవుతుందని పేర్కొంది.

**రుణ చెల్లింపులపై మారటోరియం**

క్రెడిట్ కార్డ్ చెల్లింపులు సహా టర్మ్ లోన్లపై (వ్యవసాయ, గృహ, విద్య, వ్యక్తిగత, వాహన) నెలవారీ చెల్లింపు(ఈఎంఐ)లకు సంబంధించి కష్టమర్లకు పెద్ద వెసులుబాటును ఆర్‌బీఐ కల్పించింది. ఈ రుణ చెల్లింపులపై మూడు నెలల మారటోరియం నిర్ణయం తీసుకోడానికి ఆర్థిక సంస్థలకు వెసులుబాటు ఇచ్చింది. మారటోరియం సమయాన్ని డిఫాల్ట్‌గా, మొండిబకాయిగా పరిగణించడానికి వీలు పడదు. మార్చి నుంచి మే మధ్య అన్ని రుణ చెల్లింపులపై మారటోరియం అమల్లో ఉంటుందని ఆర్‌బీఐ ప్రకటించింది. మారటోరియం తర్వాత టర్మ్ లోన్లకు సంబంధించి రుణ చెల్లింపుల షెడ్యూల్ మూడు నెలలు పెరుగుతుంది.

**అమల్లోకి పీఎస్‌యూ బ్యాంకుల విలీనం**

ప్రభుత్వ రంగంలోని పది బ్యాంకుల భారీ విలీనం ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుంది. దీంతో ఆంధ్రా బ్యాంకు సహా ఆరు బ్యాంకులు కనుమరుగు కానున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో పోటీపడగలిగే భారీ బ్యాంకులను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో కేంద్రం.. ప్రభుత్వ రంగంలో బ్యాంకుల విలీనానికి తెరతీసిన సంగతి తెలిసిందే. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ)లో ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్, యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విలీనమవుతాయి. అలాగే కెనరా బ్యాంకులో సిండికేట్ బ్యాంకు .. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఆంధ్రా బ్యాంకు, కార్పొరేషన్ బ్యాంకు .. ఇండియన్ బ్యాంకులో అలహాబాద్ బ్యాంకు విలీనమవుతాయి. పీఎన్‌బీ, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంకు, ఇండియన్ బ్యాంకు .. యాంకర్ బ్యాంకులుగా ఉంటాయి.

**రెండో అతి పెద్ద బ్యాంకుగా పీఎన్‌బీ...**

తాజా విలీనంతో ప్రభుత్వ రంగంలో 7 భారీ బ్యాంకులు, 5 చిన్న బ్యాంకులు ఉంటాయి. ఒక్కో భారీ బ్యాంకు పరిమాణం రూ. 8 లక్షల కోట్ల పైగా ఉండనుంది. ప్రభుత్వ రంగంలో ఎస్‌బీఐ తర్వాత రెండో అతి పెద్ద బ్యాంకుగా పీఎన్‌బీ ఆవిర్భవిస్తుంది. కెనరా బ్యాంక్ నాలుగో స్థానంలో, యూనియన్ బ్యాంక్ (5), ఇండియన్ బ్యాంక్ ఏడో అతి పెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకుగా ఉంటాయి. 2017లో 27 ప్రభుత్వ రంగ బ్యాంకులు (పీఎస్‌బీ) ఉండగా ఎస్‌బీఐలో అనుబంధ బ్యాంకులను, బ్యాంక్ ఆఫ్ బరోడాలో మరికొన్ని బ్యాంకులను విలీనం చేయగా 18కి తగ్గాయి. ఇకపై 12 మాత్రమే ఉండనున్నాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** అమల్లోకి పీఎస్‌యూ బ్యాంకుల విలీనం

**ఎప్పుడు:** ఏప్రిల్ 1

**ఎవరు:** కేంద్ర ప్రభుతం్వ

**ఎందుకు:** అంతర్జాతీయ స్థాయిలో పోటీపడగలిగే భారీ బ్యాంకులను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో

## ఆర్థిక మాంద్యంలోకి ప్రపంచం: ఐక్యరాజ్యసమితి

కోవిడ్-19 (కరోనా వైరస్) మహమ్మారి కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ట్రిలియన్ డాలర్ల నష్టాన్ని అంచనా వేస్తుండటంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 2020 ఏడాది మాంద్యంలోకి జారుకోనుందని ఐక్యరాజ్యసమితి తెలిపింది. కోవిడ్-19 సృష్టించిన విలయానికి ప్రపంచ జనాభాలో మూడింట రెండొంతుల మంది అభివృద్ధి చెందుతున్న దేశాలలో అపూర్వమైన ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటునన్నదున ఈ ముప్పు ఏర్పడనుందని తెలిపింది. ఈ సంక్షోభం నుంచి అభివృద్ధి చెందుతున్న దేశాలను ఆదుకోవాలంటే 2.5 ట్రిలియన్ డాలర్ల సహాయ ప్యాకేజీ అవసరమని ఐక్యరాజ్యసమితి వాణిజ్య అభివద్ధి (యుఎన్‌సీటీఏడీ) కాన్ఫరెన్స్ అంచనావేసింది.

**భారత్, చైనా మినహా..**

2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభంతో పోల్చితే, మహమ్మారి కరోనా ఆర్థిక షాక్ అభివద్ధి చెందుతున్న దేశాలను భారీగా తాకనుందని యుఎన్‌సీటీఏడీ తెలిపింది. ప్రపంచ ఆర్థికవ్యవస్థ ఈ ఏడాది ట్రిలియన్ డాలర్లలో ప్రపంచ ఆదాయాన్ని కోల్పోతుందని వివరించింది. చైనా, భారత్ మినహా అభివృద్ధి చెందుతున్న దేశాలకు తీవ్రమైన ఇబ్బందిని కలిగిస్తుందని పేర్కొంది. ప్రస్తుతం యుఎన్‌సీటీఏడీ సెక్రటరీ జనరల్ గా ముఖిసా కిటుయ్ ఉన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** 2020 ఏడాదిలో ఆర్థిక మాంద్యంలోకి ప్రపంచం

**ఎప్పుడు:** మార్చి 31

**ఎవరు:** ఐక్యరాజ్యసమితి వాణిజ్య అభివృద్ధి (యుఎన్‌సీటీఏడీ) కాన్ఫరెన్స్

**ఎందుకు:** కరోనా వైరస్ ప్రభావంతో

## డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్య సాధనలో కేంద్రం విఫలం

కేంద్ర ప్రభుతంవ్ గత ఆర్థిక సంవత్సరం (2019-20)డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. 2019-20 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ సంస్థల వాటాల విక్రయం ద్వారా రూ.1.05 లక్షల కోట్లు సమీకరించాలని కేంద్ర ప్రభుతంవ్ లక్ష్యంగా పెట్టుకుంది. ఆ తర్వాత ఈ లక్ష్యాన్ని రూ.65,000 కోట్లకు తగ్గించుకుంది. కానీ ఈ సవరించిన లక్ష్యాన్ని కూడా అందుకోలేకపోయింది. మొత్తం మీద 2019-20 ఆర్థిక సంవత్సరంలో రూ.50,299 కోట్లు మాత్రమే సమీకరించగలిగింది. లక్ష్య సాధనకు రూ.14,700 కోట్ల మేర గండి పడింది.

**2020-21 ఏడాది లక్ష్యం రూ.2.10 లక్షల కోట్లు..**

2020-21 ఆర్థిక సంవత్సరానికి గాను డిజిన్వెస్ట్‌మెంట్ ద్వారా రూ.2.10 లక్షల కోట్లు సమీకరించాలని ప్రభుతంవ్ లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటా విక్రయం ద్వారా రూ.1.20 లక్షల కోట్లు, ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు, ఆర్థిక

సంస్థల్లో వాటా విక్రయం, ఎల్ఐసీ ఐపీఓ(ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్)తో సహా రూ.90,000 కోట్లు సమీకరించాలనేది ప్రభుత్వ లక్ష్యం.

**కేంద్రం డిజిన్వెస్ట్‌మెంట్ సమీకరణ (రూ. కోట్లలో)**

| ఆర్థిక సంవత్సరం | లక్ష్యం | సమీకరించింది |
|---|---|---|
| 2015-16 | 69,500 | 23,997 |
| 2016-17 | 56,500 | 46,247 |
| 2017-18 | 1,00,000 | 1,05,000 |
| 2018-19 | 80,000 | 84,972 |
| 2019-20 | 1,05,000 | 50,299 |

## సైన్స్ అండ్ టెక్నాలజీ

### ఇన్ఫెక్షన్ రానివ్వని వస్త్రం అభివృద్ధి

ఆస్పత్రుల్లో అంటువ్యాధులు (ఇన్ఫెక్షన్లు) సోకకుండా రక్షణ కల్పించే వస్త్రాన్ని ఐఐటీ ఢిల్లీలో ఏర్పాటైన అంకుర సంస్థ 'ఫాబియోసిస్ ఇన్నోవేషన్స్'అభివృద్ధి చేసింది. 'కాటన్ రోల్స్ తీసుకుని సొంతంగా అభివృద్ధి చేసిన రసాయనాలతో శుద్ధి చేసి, ప్రస్తుత టెక్స్‌టైల్ మెషిన్లతోనే వస్త్రాన్ని రూపొందించాము. దీంతో ఇది సూక్ష్మ క్రిములను ఎదుర్కొనే విధంగా తయారైంది' అని మార్చి 27న సంస్థ వెల్లడించింది.

### గవర్నర్లతో రాష్ట్రపతి వీడియో కాన్ఫరెన్స్

కరోనా వ్యాధి విస్తరిస్తున్న నేపథ్యంలో గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లతో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మార్చి 27న సంయుక్తంగా వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. కరోనా మహమ్మారిపై కేంద్ర, రాష్ట్ర

ప్రభుత్వాలు చేస్తున్న పోరాటంలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజలను చైతన్య పరిచే విషయాల్లో చొరవతీసుకోవాలని వారికి సూచించారు.

## ఐదు నిమిషాల్లోనే కరోనా నిర్ధారణ పరీక్ష

కేవలం 5 నిమిషాల వ్యవధిలోనే కరోనా వైరస్ వ్యాధిని నిర్ధారించే "రోగ నిర్ధారణ పరీక్ష కిట్"ను ఆవిష్కరించినట్లు అబాట్ ల్యాబొరేటరీస్ మార్చి 27న ప్రకటించింది. ID NOW COVID-19 అని పిలిచే ఈ పరీక్షతో అనుమానిత వ్యక్తులకు వ్యాధి సోకిందా లేదా అనే విషయాన్ని ఐదు నిమిషాల్లో తెలుసుకోవచ్చు. తాజాగా అమెరికా ఫెడరల్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) దీనికి అనుమతులిచ్చినట్లు సంస్థ తెలిపింది. ఈ పరీక్షలను అన్ని ఫిజీషియన్స్ ఆఫీసులు, అత్యవసర సంరక్షణ క్లినిక్‌లు, హాస్పిటల్‌లో సులభంగా జరపవచ్చని పేర్కొంది.

## కోవిడ్ చికిత్సకు నూతన పరికరం ఆవిష్కరణ

ప్రాణాంతక కోవిడ్-19(కరోనా వైరస్) బారిన పడిన వారిని ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చేర్చకుండా వారి ఊపిరితిత్తులకు అవసరమైన ఆక్సిజన్‌ను అందించేందుకు యూనివర్సిటీ కాలేజీ లండన్‌కు చెందిన పరిశోధకులు ఓ కొత్త పరికరాన్ని రూపొందించారు. 'కంటిన్యుయస్ పాసిటీవ్ ఏర్‌వే ప్రెషర్ (సీపీఏపీ)' గా నామకరణం చేసిన ఈ పరికరం పని విధానాన్ని ప్రస్తుతం లండన్ ఉత్తరాది ఆస్పత్రుల్లో పరీక్షించి చూస్తున్నారు. కరోనా బాధితుల ఊపిరితిత్తులను ప్రభావితం చేయడం కోసం పేషంట్ ధరించిన మాస్క్‌లోకి ఈ పరికరం ఆక్సిజన్‌ను గాలిని పంపిస్తుందని వర్సిటీ పరిశోధకులు తెలిపారు. మెర్సిడెస్ ఫార్ములా వన్ ఇంజనీర్ల సహకారంతో సీసీఏపీని ఆవిష్కరించినట్లు పేర్కొన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** కంటిన్యుయస్ పాసిటీవ్ ఏర్‌వే ప్రెషర్ (సీపీఏపీ) పేరుతో నూతన పరికరం ఆవిష్కరణ

**ఎప్పుడు:** మార్చి 29

**ఎవరు:** యూనివర్సిటీ కాలేజీ లండన్‌కు చెందిన పరిశోధకులు

**ఎందుకు:** కోవిడ్-19 బారిన పడిన వారిని ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చేర్చకుండా వారి ఊపిరితిత్తులకు అవసరమైన ఆక్సిజన్‌ను అందించేందుకు

## ఐఎస్ఎస్‌కి కరోనా సోకదు: నాసా

ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న కోవిడ్-19(కరోనా వైరస్).. రోదసిలోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాని (ఐఎస్ఎస్)కి పాకే అవకాశం లేదని అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా) తెలిపింది. అంతరిక్షంలోకి పంపడానికి కొద్దిరోజుల ముందు వ్యోమగాములను

క్వారంటైన్‌లో ఉంచుతామని వెల్లడించింది. కడికి పంపే వస్తువులనూ క్రిమిరహితం చేస్తామని పేర్కొంది.

### ప్రయోగాత్మక టీకా అభివృద్ధి

కరోనా వైరస్‌కు ప్రయోగాత్మకంగా ఒక టీకాను అభివృద్ధి చేసినట్లు ఔషధ తయారీ సంస్థ 'జాన్సన్ అండ్ జాన్సన్' ప్రకటించింది. 'ఏడీ26 సార్స్-కోవ్-2' అని పేరు పెట్టిన ఈ టీకాను 2020, సెప్టెంబర్ నాటికి మానవులపై ప్రయోగించనున్నట్లు తెలిపింది. 2021 ఏడాది ప్రారంభానికల్లా దీన్ని అత్యవసర వినియోగం కోసం సిద్ధం చేస్తామని పేర్కొంది.

### ఎంఐటీ కొత్త ఔషధం అభివృద్ధి

మానవ కణాల్లోకి కరోనా వైరస్ ప్రవేశించకుండా అడ్డుకునే ఒక కొత్త ఔషధాన్ని అమెరికాలోని మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటీ) శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఈ టీకా ద్వారా కోవిడ్-19 ఇన్‌ఫెక్షన్‌ను త్వరగా నయం చేయవచ్చని ఎంఐటీ తెలిపింది.

### ఐఐటీల్లో కరోనా నిరోధక పరికరాల తయారీ

కరోనా మహమ్మారిని తరిమికొట్టేందుకు దేశంలోని అత్యున్నత జాతీయ విద్యాసంస్థలు తమ వంతు పాత్ర పోషిస్తున్నాయి. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) సంస్థలు కరోనా వైరస్‌ను నిరోధించే పరికరాలను తయారు చేస్తూ అతి తక్కువ ఖర్చుతో ప్రజలకు అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాయి.

**ఇన్ఫెక్షన్ ప్రూఫ్ ఫ్యాబ్రిక్స్**

- ఆస్పత్రుల్లోని సిబ్బంది, రోగులకు ఇన్ఫెక్షన్ రాకుండా నిరోధించడానికి 'ఇన్ఫెక్షన్ ప్రూఫ్ ఫ్యాబ్రిక్స్'ను కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహకారంతో ఢిల్లీ ఐఐటీ అభివృద్ధి చేసింది.
- అధునాతన టెక్స్‌టైల్ టెక్నాలజీ ద్వారా సాధారణ కాటన్‌ను ఇన్ఫెక్షన్ ప్రూఫ్‌గా మార్పు చేశారు. ఇది శక్తివంతమైన యాంటీ మైక్రోబయాల్‌గా మారి ఇన్ఫెక్షన్లను నిరోధిస్తుంది.

**ఆటోమేటెడ్ స్ప్రేయర్ డ్రోన్**

- రోడ్లు, పార్కులు, మైదానాలు, ఇతర ప్రాంతాల్లో మానవ రహితంగా శానిటైజర్‌ను స్ప్రే చేసేందుకు గౌహతిలోని ఐఐటీ విద్యార్థులు ఆటోమేటెడ్ స్ప్రేయర్ డ్రోన్‌ను అభివృద్ధి చేశారు.
- మొబైల్ ఫోన్‌తో నియంత్రించే డ్రోన్ .. 3 కిలోమీటర్ల పరిధిలో సిగ్నలింగ్ వ్యవస్థ ద్వారా ఇది పని చేస్తుంది.

**రియల్ టైమ్ పీసీఆర్**

- కరోనా వైరస్‌ను గుర్తించేందుకు రియల్ టైమ్ పాలిమరైజ్ చైన్ రియాక్షన్ (పీసీఆర్) యంత్రాలను ఐఐటీ గౌహతి రూపొందించింది.
- రోబో ఆధారిత స్క్రీనింగ్ యూనిట్లు, హైకెపాసిటీ ఆటోక్లేవ్ మెషిన్లు, టెంపరేచర్ మెజరింగ్ యూనిట్లు తయారు చేసింది.
- ఈశాన్య రాష్ట్రాల్లో కోవిడ్-19 నివారణకు ఐఐటీ గౌహతిలో పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు

**తక్కువ ఖర్చుతో వెంటిలేటర్**

- ఐఐటీ కాన్పూర్ తక్కువ ఖర్చుతో.. నాణ్యమైన వెంటిలేటర్‌ను అభివృద్ధి చేసింది. మార్కెట్లో రూ.4 లక్షలకు పైగా ఉండే వెంటిలేటర్‌ను దేశీయంగా లభించే పరికరాలు వినియోగించి రూ.70 వేలతోనే దీనిని రూపొందించింది.
- అవసరమైనప్పుడు ఆక్సిజన్ సిలిండర్‌ను అమర్చుకునే వీలు కూడా ఉన్న ఈ పరికరాన్ని మొబైల్‌కు అనుసంధానించి సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు.

**బ్యాగ్ వాల్వ్ మాస్క్ వెంటిలేటర్**

- ఎక్కడికైనా తీసుకువెళ్లేందుకు వీలుగా 'అంబు బ్యాగ్' పేరుతో బ్యాగ్ వాల్వ్ మాస్క్ వెంటిలేటర్‌ను హైదరాబాద్ ఐఐటీ సిద్ధం చేసింది.
- అత్యవసర పరిస్థితుల్లో శ్వాసక్రియను కొనసాగింప చేయడానికి ఇది ఉపయోగపడుతుంది.

## విశాఖ నావల్ డాక్‌యార్డ్‌లో ఎంవోఎం ఆవిష్కరణ

కోవిడ్-19 (కరోనా వైరస్) విజృంభిస్తున్న నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో ఒకే ఆక్సిజన్ సిలిండర్ నుంచి ఆరుగురికి ఆక్సిజన్ అందించే వినూత్నమైన పరికరాన్ని విశాఖ నావల్ డాక్‌యార్డ్ అభివృద్ధి చేసింది. మల్టీఫీడ్ ఆక్సిజన్ మెనిఫోల్డ్ (ఎంవోఎం) పేరిట ఈ పరికరాన్ని ఆవిష్కరించింది. సాధారణంగా ఆస్పత్రుల్లో ప్రతీ బెడ్‌కు పైప్ ద్వారా ఆక్సిజన్ అందించే సదుపాయం ఉంటుంది. కానీ ప్రస్తుత అత్యవసర పరిస్థితుల్లో కాలేజీలు, హోటల్స్, కళ్యాణ మండపాలు వంటి చోట్ల ఏర్పాటు చేసే ఆస్పత్రుల్లో ప్రతీ రోగికీ ఒక ఆక్సిజన్ సిలిండర్ ఏర్పాటు చేయడం కష్టంతో కూడిన పని. దీన్ని దృష్టిలో పెట్టుకుని నావల్ డాక్‌యార్డ్ సిబ్బంది ఈ ఎంవోఎం పరికరాన్ని అభివృద్ధి చేశారు. సుమారు 25 ఎంవోఎం పరికరాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఉచితంగా అందచేయాలని నేవీ నిర్ణయించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** మల్టీఫీడ్ ఆక్సిజన్ మెనిఫోల్డ్ (ఎంవోఎం) పేరుతో నూతన పరికరం ఆవిష్కరణ

**ఎప్పుడు:** ఏప్రిల్ 1

**ఎవరు:** విశాఖ నావల్ డాక్‌యార్డ్

**ఎందుకు:** అత్యవసర పరిస్థితుల్లో ఒకే ఆక్సిజన్ సిలిండర్ నుంచి ఆరుగురికి ఆక్సిజన్ అందించేందుకు

### కరోనా 8 మీటర్ల దూరం ప్రయాణించగలదు: ఎంఐటీ

ప్రాణాంతక కరోనా వైరస్ ఊపిరి వదిలినప్పుడు ఎనిమిది మీటర్ల దూరం వరకూ ప్రయాణించగలదని, గాల్లోనే నాలుగు గంటలపాటు ఉండగలద అమెరికాలోని మసాచూసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఐటీ) శాస్త్రవేత్తలు జరిపిన తాజా పరిశోధనలో వెల్లడైంది. దీంతో వైరస్ వ్యాప్తిని నిరోధించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచిస్తున్న ఒకట్రెండు మీటర్ల భౌతిక దూరం ఎంతవరకూ పనిచేస్తుందనేది ప్రశ్నార్థకంగా మారింది. జర్నల్ ఆఫ్ ద అమెరికన్ మెడికల్ అసోసియేషన్ తాజా సంచికలో ప్రచురితమైన పరిశోధన వ్యాసంలో ఎంఐటీ శాస్త్రవేత్తలు ఈ విషయాలను స్పష్టం చేశారు. దగ్గు, తుమ్ము వంటి వాటివల్ల గాల్లో ఏర్పడే మేఘాల్లాంటి నిర్మాణాలపై 1930లలో జరిగిన పరిశోధనల ఆధారంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒకట్రెండు మీటర్ల భౌతిక దూరాన్ని ప్రతిపాదించిందని, కానీ ఈ అంచనాలు ఇప్పుడు పనికిరావని పేర్కొన్నారు.

## క్రీడలు

### భారత షాట్‌పుట్ క్రీడాకారుడిపై నాలుగేళ్ల నిషేధం

డోపింగ్ పరీక్షలో విఫలమైన భారత షాట్‌పుట్ క్రీడాకారుడు నవీన్ చికారాపై అంతర్జాతీయ అథ్లెటిక్స్ సంఘం (ఐఏఏఎఫ్) ఇంటెగ్రిటీ విభాగం నాలుగేళ్ల నిషేధాన్ని విధించింది. 2018 జూలైలో జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (నాడా) నిర్వహించిన డోపింగ్ పరీక్షలో నవీన్ విఫలమైనట్లు ఐఏఏఎఫ్ మార్చి 28న తెలిపింది. దాంతో అతనిపై నిషేధం జూలై 27, 2018 నుంచి నిషేధం అమలులోకి వస్తుందంటూ ఐఏఏఎఫ్ పేర్కొంది. 'నాడా' అతని శాంపిల్స్‌ను సేకరించి కెనడాలోని అంతర్జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (వాడా)కు పంపగా... అక్కడ జరిపిన పరీక్షల్లో నవీర నిషేధిత ఉత్ప్రేరకం జీహెచ్‌ఆర్‌పీ-6 వాడినట్లు తేలింది. 23 ఏళ్ల నవీన్ 2018 ఫెడరేషన్ కప్‌లో రజత పతకంతో పాటు... అదే ఏడాది జరిగిన అంతర్రాష్ట్ర చాంపియన్‌షిప్‌లో రన్నరప్‌గా నిలిచాడు.

### టోక్యో ఒలింపిక్స్ క్రీడల కొత్త తేదీల ప్రకటన

2021 ఏడాదిలో టోక్యో ఒలింపిక్స్ క్రీడలను నిర్వహించనున్నట్లు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) ప్రకటించింది. ఈ మేరకు మార్చి 30న ఒలింపిక్స్ క్రీడల నూతన తేదీలను ప్రకటించింది. 2021లో జూలై 23 నుంచి ఆగస్టు 8 వరకు ఈ క్రీడలు జరుపుతామని టోక్యో 2020 ఒలింపిక్స్ చీఫ్ యోరో మోరీ వెల్లడించారు. వాయిదా పడక ముందు అసలు షెడ్యూల్ ప్రకారం

2020, జూలై 24 నుంచి ఆగస్టు 9 వరకు ఒలింపిక్స్ 2020 జరగాల్సి ఉంది. మరోవైపు సమ్మర్ పారాలింపిక్స్‌ను 2021, ఆగస్టు 24 నుంచి సెప్టెంబర్ 5 వరకు నిర్వహించనున్నట్లు ఐఓసీ తెలిపింది.

**6 బిలియన్ డాలర్లు అదనం..**

షెడ్యూల్ ప్రకారం 2020 ఏడాదిలో జరగాల్సిన ఒలింపిక్స్ నిర్వహణ వ్యయం 12 బిలియన్ డాలర్లు (సుమారు. రూ. 90 వేల కోట్లు)గా ఉంది. ఒపంద్పం ప్రకారం ఈ బడ్జెట్‌ను నిర్వాహక కమిటీ, జపాన్ ప్రభుత్వం, టోక్యో మహా నగరం కలిపి భరిస్తాయి. ఇందులో ఐఓసీ ఇస్తున్న 1.3 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 10 వేల కోట్లు), ప్రైవేట్ సంస్థల ద్వారా సేకరించిన 5.6 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 42 వేల కోట్లు) మినహా మిగిలినదంతా జపాన్ ప్రజాధనమే. అయితే ఏడాది ఆలస్యం ఏకంగా మరో 50 శాతం అదనపు మొత్తం మీద పడే పరిస్థితి వస్తోంది. అదనంగా మరో 6 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 45 వేల కోట్లు) కేటాయించాల్సి వస్తుందని జపాన్ ఆర్థికరంగ నిపుణుల అంచనా.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** టోక్యో ఒలింపిక్స్ క్రీడల కొత్త తేదీల ప్రకటన

**ఎప్పుడు:** మార్చి 30

**ఎవరు:** అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ)

**ఎక్కడ:** టోక్యో, జపాన్

**ఎందుకు:** కోవిడ్-19 కారణంగా ఒలింపిక్స్ వాయిదా పడిన నేపథ్యంలో

**హాస్పిటల్‌గా యూఎస్ ఓపెన్ ఎరీనా**

ప్రతియేటా ఆఖరి గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నమెంట్‌కు వేదికయ్యే యూఎస్ ఓపెన్ ఎరీనా ఇప్పుడు కరోనా ఆసుపత్రిగా మారనుంది. అమెరికాలో 2 లక్షలకు పైగానే కరోనా బారిన పడ్డారు. దీంతో న్యూయార్క్ సిటీలోని యూఎస్ ఓపెన్ స్టేడియం ఇండోర్ సౌకర్యాలను 350 పడకల హాస్పిటల్‌గా మార్చాలని అక్కడి ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఆఫీస్ నిర్ణయించింది. లూయిస్ ఆర్మ్‌స్ట్రాంగ్ స్టేడియాన్ని పాకశాలగా మార్చనున్నారు. ఇందులో రోజూ డాక్టర్లు, ఇతర సహాయక సిబ్బందితో కలిపి మొత్తం 25 వేల మందికి భోజనాలు పెడతారు.

**విదేశాల్లోనూ టీకాను పరీక్షిస్తాం: చైనా**

కరోనాను నిర్మూలించే టీకాను రూపొందించే పనిలో ఉన్న చైనా.. ఆ వ్యాక్సిన్‌ను కరోనా తీవ్ర ప్రభావం చూపిన దేశాల్లోనూ పరీక్షించాలనుకుంటోంది. వుహాన్‌లో నిర్వహిస్తున్న పరీక్షల్లో ఆ టీకా సురక్షితమేనని, ప్రభావవంతమేనని తేలితే విదేశాల్లోనూ ట్రయల్స్ నిర్వహించే అవకాశముందని చైనీస్ అకాడెమీ ఆఫ్ ఇంజినీరింగ్‌లో శాస్త్రవేత్తగా పనిచేస్తున్న చెన్ వీ వెల్లడించారు. టీకా

ప్రాథమిక స్థాయి క్లినికల్ ట్రయల్స్ మార్చి 16న వుహాన్‌లో ప్రారంభమయ్యాయన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** హాస్పిటల్‌గా యూఎస్ ఓపెన్ ఎరీనా

**ఎప్పుడు:** మార్చి 31

**ఎవరు:** అమెరికా ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఆఫీస్

**ఎక్కడ:** న్యూయార్క్ సిటీ, అమెరికా

**ఎందుకు:** కోవిడ్-19 కారణంగా

## వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నమెంట్ రద్దు

కోవిడ్-19 కారణంగా ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న అసాధారణ పరిస్థితులదృష్ట్యా... 2020, ఏడాది ప్రతిష్టాత్మక వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నమెంట్‌ను రద్దు చేస్తున్నట్లు ఆల్ ఇంగ్లండ్ లాన్‌టెన్నిస్ క్లబ్ (ఏఈఎల్‌టీసీ) ఏప్రిల్ 1న ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం 2020 ఏడాది వింబుల్డన్ టోర్నీ జూన్ 29 నుంచి జూలై 12 వరకు జరగాల్సింది. 2021 ఏడాది వింబుల్డన్ టోర్నీ జూన్ 28 నుంచి జూలై 11 వరకు జరుగుతుందని ఏఈఎల్‌టీసీ తెలిపింది.

**రెండో ప్రపంచ యుద్ధం తర్వాత...**

వింబుల్డన్‌ను తొలిసారి 1877లో నిర్వహించారు. ఈ టోర్నీని మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా 1915 నుంచి 1918 వరకు, రెండో ప్రపంచ యుద్ధం వల్ల 1940 నుంచి 1945 వరకు నిర్వహించలేదు. ఆ తర్వాత 1946 నుంచి ప్రతి యేటా వింబుల్డన్ నిరాటంకంగా కొనసాగింది. అయితే కరోనా మహమ్మారి ప్రపంచ వ్యాప్తంగా విజంభిస్తుండటంతో అందరి ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని 2020 ఏడాది వింబుల్డన్‌ను రద్దు చేయాలనే నిర్ణయం తీసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నమెంట్ రద్దు

**ఎప్పుడు:** ఏప్రిల్ 1

**ఎవరు:** ఆల్ ఇంగ్లండ్ లాన్‌టెన్నిస్ క్లబ్ (ఏఈఎల్‌టీసీ)

**ఎక్కడ:** ఇంగ్లండ్

**ఎందుకు:** కోవిడ్-19 కారణంగా

## చైనాలో 2021 యూత్ ఆసియా క్రీడలు

కోవిడ్-19 జన్మస్థానమైన చైనాలోనే యూత్ ఆసియా క్రీడలు జరుగుతాయని ఆసియా ఒలింపిక్ కౌన్సిల్ (ఓసీఏ) ఏప్రిల్ 1న

వెల్లడించింది. 2021 నవంబరు 20 నుంచి 28 వరకు చైనాలోని శాంతౌలో ఈ టోర్నీ నిర్వహిస్తామని తెలిపింది.

### రెండో ర్యాంక్‌లో రెజ్లర్ బజరంగ్

యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ (యూడబ్ల్యూడబ్ల్యూ) ర్యాంకింగ్స్ లో భారత స్టార్ రెజ్లర్ బజరంగ్ పూనియా రెండో ర్యాంక్‌లో నిలిచాడు. పురుషుల ఫ్రీస్టయిల్ 65 కేజీల విభాగంలో బజరంగ్ 59 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. 60 పాయింట్లతో ఒలింపిక్ చాంపియన్ రషిదోవ్ (రష్యా) టాప్ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. దౌలత్ నియాజ్‌బెకోవ్ (కజకిస్తాన్-56 పాయింట్లు), ఇస్మాయిల్ ముస్జుకజెవ్ (హంగేరి-41 పాయింట్లు) వరుసగా మూడు, నాలుగు ర్యాంక్‌ల్లో ఉన్నారు. తాజా ర్యాంకింగ్ ప్రకారం ఈ నలుగురికి వచ్చే ఏడాది జరిగే టోక్యో ఒలింపిక్స్‌లో టాప్-4లో సీడింగ్ లభించడం ఖాయమైంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** 2021 యూత్ ఆసియా క్రీడలు

**ఎప్పుడు:** 2021 నవంబరు 20 నుంచి 28 వరకు

**ఎవరు:** ఆసియా ఒలింపిక్ కౌన్సిల్ (ఓసీఏ)

**ఎక్కడ:** శాంతౌ, చైనా

## వార్తల్లో వ్యక్తులు

### ప్రధాని మోదీ జీవిత చరిత్ర విడుదల వాయిదా

భారత ప్రధాని నరేంద్ర మోదీ జీవిత చరిత్ర 'నరేంద్ర మోదీ హార్బింగర్ ఆఫ్ ప్రాస్పరెటీ అండ్ అపోస్టల్ ఆఫ్ వరల్డ్ పీస్' పుస్తకం విడుదల వాయిదా పడింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతుల మీదుగా ఈ పుస్తకం విడుదల కావాల్సి ఉండగా.. కరోనా వ్యాప్తి నేపథ్యంలో వాయిదా పడినట్లు పుస్తక రచయితల్లో ఒకరైన డాక్టర్ అదీశ్ సి.అగ్రావాలా తెలిపారు. ప్రత్యేకమైన సైజు, జపనీస్ కాగితంపై ముద్రించిన ఈ పుస్తకాన్ని ముందుగా ఇంగ్లిషులో ముద్రించారు. ఆ తరువాత అరబిక్, డచ్, ఫ్రెంచ్‌లతోపాటు, పది భారతీయ భాషల్లోకి అనువదించారు.

### మాజీ కేంద్ర మంత్రి బేణీ ప్రసాద్ కన్నుమూత

కేంద్ర మాజీ మంత్రి, సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపక సభ్యుడు బేణీ ప్రసాద్ వర్మ కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మార్చి 27న లక్నోలోని ఓ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. ఉత్తరప్రదేశ్ బారాబంకీలో 1941, ఫిబ్రవరి 11న జన్మించిన ప్రసాద్ 1996-98 కాలంలో అప్పటి ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ మంత్రివర్గంలో టెలికాం మంత్రిగా పనిచేశారు. అలాగే 2011, జనవరి 11 నుంచి 2014, మే 26 వరకు ఉక్కు శాఖ మంత్రిగా పనిచేశారు.

## ప్రముఖ చిత్రకారుడు సతీశ్ గుజ్రాల్ కన్నుమూత

ప్రముఖ చిత్రకారుడు, శిల్పి వేణువాద్యకారుడు, పద్మ విభూషణ్ గ్రహీత సతీశ్ గుజ్రాల్ (94) కన్నుమూశారు. మాజీ ప్రధాన మంత్రి ఐకే గుజ్రాల్‌కు సోదరుడైన సతీశ్ మార్చి 26న న్యూఢిల్లీలో తుదిశ్వాస విడిచారు. అవిభాజ్య పంజాబ్‌లో 1925లో జన్మించిన సతీశ్ నైపుణ్యం కలిగిన చిత్రకారుడు, శిల్పి, గ్రాఫిక్ ఆర్టిస్ట్ అంతేగాక దేశంలో రెండో అత్యుత్తమ పురస్కారమైన పద్మవిభూషన్‌ను పొందిన వ్యక్తి.

## బ్రహ్మకుమారీస్ చీఫ్ దాదీ జానకి ఇకలేరు

మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న అతిపెద్ద ఆధ్యాత్మిక కేంద్రం బ్రహ్మకుమారీస్ సంస్థాన్ చీఫ్ దాదీ జానకి (104) కన్నుమూశారు. శ్వాస, ఉదర సంబంధ సమస్యలతో బాధపడుతున్న ఆమె రాజస్థాన్‌లోని మౌంట్ అబూలో మార్చి 27న తుదిశ్వాస విడిచారు. పాకిస్తాన్‌లోని హైదరాబాద్‌లో 1916, జనవరి 1న జన్మించిన దాదీ.. 21వ ఏటనే ఆధ్యాత్మిక రంగంలోకి అడుగుపెట్టారు. ఆమె ఎంచుకున్న విభాగంలో ఉన్నత శిఖరాలను చేరుకున్నారు. 140 దేశాల్లో ఆమె స్థాపించిన సేవా కేంద్రాలు ఉన్నాయి. పారిశుద్ధ్య పరిరక్షణకు దాదీ చేసిన కృషిని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆమెను 'స్వచ్ఛ భారత్ అభియాన్'కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించిన సంగతి తెలిసిందే.

## బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్‌కు కరోనా

బ్రిటన్ ప్రధానమంత్రి బోరిస్ జాన్సన్, ఆరోగ్యశాఖ మంత్రి మట్ హన్‌కాక్‌కి కోవిడ్-19(కరోనా వైరస్) సోకినట్లు మార్చి 27న వెల్లడైంది. దీంతో జాన్సన్ 10 డౌనింగ్ స్ట్రీట్‌లో తన నివాసంలో స్వీయ నిర్బంధంలోకి వెళ్లిపోయారు. "మార్చి 26 నుంచి నాలో కరోనా లక్షణాలు కాస్త కనిపించాయి. వెంటనే పరీక్షలు చేయించుకుంటే పాజిటివ్ అని తేలింది. వెంటనే నా గదిలోనే నిర్బంధంలోకి వెళ్లిపోయాను. దేశ ప్రధానిగా సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి కరోనాపై తీసుకుంటున్న చర్యల్ని పర్యవేక్షిస్తాను"అని జాన్సన్ తన ట్విట్టర్ అకౌంట్‌లో ఒక వీడియో షేర్ చేశారు. మరోవైపు స్వీయ నిర్బంధంలోకి వెళ్లిన ఆరోగ్యశాఖ మంత్రి మట్ హన్‌కాక్ కూడా ఇంటి నుంచే పని చేస్తానని స్పష్టం చేశారు.

## కరోనా వైరస్‌తో స్పెయిన్ యువరాణి కన్నుమూత

ప్రాణాంతక కరోనా వైరస్ బారిన పడి స్పెయిన్ యువరాణి మారియా థెరీసా(86) కన్నుమూశారు. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో చికిత్స పొందుతూ మార్చి 26న తుది శ్వాస విడిచారు. సోషియాలజీ ప్రొఫెసర్‌గా పనిచేసిన మారియా స్పెయిన్ రాజు ఫెలిప్-6కు సోదరి. 1933 జులై 28 న ఆమె జన్మించారు. ఫ్రాన్స్ లో చదువుకున్న మారియా సామాజిక కార్యక్రమాల్లో చురుకై న పాత్ర పోషించి

'రెడ్ ప్రిన్సెస్'గా పేరు సంపాదించారు. మరోవైపు బ్రిటన్ రాజకుమారుడు చార్లెస్, ప్రధానమంత్రి బోరిస్ జాన్సన్, ఆరోగ్యశాఖ మంత్రికి కోవిడ్-19 సోకిన సంగతి తెలిసిందే.

## ఎన్‌హెచ్‌ఎస్‌లో వలంటీర్‌గా హెథర్ నైట్

ప్రపంచాన్ని విలవిల్లాడిస్తోన్న కరోనా వైరస్‌ను కట్టడి చేసేందుకు ప్రపంచవ్యాప్తంగా క్రీడా ప్రముఖులు విరాళాలు ఇచ్చేందుకు ముందుకు వస్తుంటే ఇంగ్లండ్ మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ హెథర్ నైట్ మరో అడుగు ముందుకు వేసి సేవ మార్గాన్ని ఎంచుకుంది. తమ దేశ 'జాతీయ ఆరోగ్య సేవా సంస్థ' (ఎన్‌హెచ్‌ఎస్)లో వలంటీర్‌గా సేవలందించేందుకు తన సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నట్లు మార్చి 29న ఆమె తెలిపింది. యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే)లో ప్రాణాంతక వైరస్‌ను అరికట్టేందుకు నిరంతం శ్రమిస్తోన్న వైద్య వ్యవస్థకు తన సహాయాన్ని అందించనున్నట్లు 29 ఏళ్ల హెథర్ నైట్ పేర్కొంది. ఇందులో భాగంగా ఆమె చికిత్సకు అవసరమైన మందుల రవాణా చేయడంతోపాటు కరోనా వైరస్ గురించి ప్రజల్లో అవగాహన కల్పించనుంది.

## వేదాంత నాన్-ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా అనిల్ అగర్వాల్

మైనింగ్ మ్యాగ్నెట్ అనిల్ అగర్వాల్.. వేదాంత లిమిటెడ్ నాన్-ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఇప్పటివరకూ ఈ బాధ్యతలను అనిల్ అగర్వాల్ సోదరుడు నవీన్ నిర్వర్తించారని, ఇప్పటి నుంచి ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్‌గా నవీన్ వ్యవహరిస్తారని మార్చి 29న కంపెనీ పేర్కొంది. కంపెనీ సీఈఓ ఎస్. వెంకటకృష్ణన్ రాజీనామా చేయడంతో ఈ మార్పులు జరిగాయని వివరించింది. మరోవైపు హిందుస్తాన్ జింక్‌కు హెడ్‌గా ఉన్న సునీల్ దుగ్గల్‌ను వేదాంత సీఈఓగా నియమించామని తెలిపింది. అనిల్ అగర్వాల్ ఇప్పటివరకు ఆయన లండన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న వేదాంతా రిసోర్సెస్ బోర్డు బాధ్యతలు చూశారు.

## నాట్య మయూరి అన్నపూర్ణాదేవి ఇకలేరు

ప్రఖ్యాత నాట్య కళాకారిణి లంక అన్నపూర్ణాదేవి (70) కన్నుమూశారు. నాట్యమయూరి, కళానిధి, కళాప్రపూర్ణ బిరుదులందుకున్న ఆమె విజయవాడ రామవరప్పాడులోని వృద్ధాశ్రమంలో మార్చి 31న తుదిశ్వాస విడిచారు. నాట్య కళాకారిణిగా జీవితంలో ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొని విజేతగా నిలిచి ఎందరికో స్ఫూర్తినిచ్చారు.

**అన్నపూర్ణాదేవి జీవన నేపథ్యమిదీ..**

- కృష్ణా జిల్లా గుడివాడలో లక్ష్మీనారాయణ, సుబ్బలక్ష్మి దంపతులకు 1949 మే నెలలో జన్మించిన లంక అన్నపూర్ణాదేవి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.

- చిన్నప్పుడే ఆమె చింతా సీతారామాంజనేయులు, భాగవతుల రామతారకం వద్ద భరత నాట్యం నేర్చుకున్నారు. కూచిపూడి కులపతి చింతా కష్ణమూర్తి వద్ద కూచిపూడి నత్యాన్ని అభ్యసించి దేశవ్యాప్తంగా ఎన్నో ప్రదర్శనలిచ్చారు.
- 1962లో భారత్-చైనా యుద్ధ సమయం లో దేశ సరిహద్దులకు వెళ్లి సైనికులలో ఉత్తేజం నింపేలా నాట్య ప్రదర్శనలిచ్చారు. ఇందుకు గాను నాటి ప్రధానులు నెహ్రూ, ఆయన కుమార్తె ఇందిర, రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ అభినందనలు అందుకున్నారు.
- 1973లో రైలు ప్రమాదంలో అన్నపూర్ణకు ఒక కాలు మోకాలి వరకు తెగిపోగా, మరో కాలు మడమ వరకు దెబ్బతింది.
- ఆ తరువాత కొయ్య కాలు అమర్చుకుని దేశవ్యాప్తంగా 200కు పైగా ప్రదర్శనలు ఇచ్చారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ప్రఖ్యాత నాట్య కళాకారిణి కన్నుమూత

**ఎప్పుడు:** మార్చి 31

**ఎవరు:** లంక అన్నపూర్ణాదేవి (70)

**ఎక్కడ:** విజయవాడ, ఆంధ్రప్రదేశ్

**ఎందుకు:** అనారోగ్యం కారణంగా

## కరోనా లక్షణాలతో వైరాలజిస్ట్ గీతా రామ్‌జీ మృతి

ప్రపంచ ప్రఖ్యాత వైరాలజిస్ట్, భారతీయ సంతతి శాస్త్రవేత్త గీతా రామ్‌జీ(64) దక్షిణాఫ్రికాలో ఏప్రిల్ 1న కన్నుమూశారు. ఈ విషయాన్ని దక్షిణాఫ్రికా వైద్య పరిశోధక మండలి(ఎస్ఎమ్ఆర్‌సీ) అధ్యక్షురాలు, సీఈఓ గ్లెండా గ్రే ధ్రువీకరించారు. లండన్ నుంచి తిరిగివచ్చిన గీత.. కోవిడ్-19 సంబంధిత లక్షణాలతో ఆస్పత్రిలో మృతిచెందినట్లు పేర్కొన్నారు. భారత సంతతికి చెందిన గీతా రామ్‌జీ దక్షిణాఫ్రికా క్లినికల్ ట్రయల్స్ విభాగం ప్రధాన విచారణాధికారి, ఎస్ఏఎమ్ఆర్‌సీ హెచ్ఐవీ నిరోధక పరిశోధక సంస్థ విభాగం డైరెక్టర్‌గా డర్బన్‌లో సేవలు అందించారు. హెచ్ఐవీ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళల ఆరోగ్యం పెంపొందించేందుకు పలు పరిశోధనలు జరిపారు. ఈ నేపథ్యంలో యూరోపియన్ డెవలప్‌మెంట్ క్లినికల్ ట్రయల్స్ పాట్నర్‌షిప్స్ సంస్థ ఆమెకు అత్యంత ప్రతిభ గల మహిళా శాస్త్రవేత్త అవార్డును ప్రదానం చేసింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ప్రపంచ ప్రఖ్యాత వైరాలజిస్ట్, భారతీయ సంతతి శాస్త్రవేత్త కన్నుమూత

**ఎప్పుడు:** ఏప్రిల్ 1

**ఎవరు:** గీతా రామ్‌జీ(64)

**ఎక్కడ:** దక్షిణాఫ్రికా

**ఎందుకు:** కోవిడ్-19 సంబంధిత లక్షణాలతో

**కరెంట్ అఫైర్స్ (ఏప్రిల్ 3 - 9, 2020)**

## అంతర్జాతీయం

### అడవి జంతువుల మాంసం నిషేధించిన తొలి చైనా నగరం

కరాళనృత్యం చేస్తున్న కరోనా వైరస్ మహమ్మారి భవిష్యత్తులో వ్యాప్తి చెందకుండా నిరోధించే ప్రయత్నంలో భాగంగా చైనాలోని షెన్‌జెన్ నగరం కుక్కలు, పిల్లులు, బల్లులు, పాములు, సహా ఇతర అడవి జంతువుల మాంసంపై శాశ్వత నిషేధం విధించింది. 2020, మే 1 నుంచి ఈ నిషేధం అమల్లోకి వస్తుందని షెన్‌జెన్ నగర అధికారులు వెల్లడించారు. 'ఆధునిక సమాజానికి సార్వత్రిక నాగరికత అవసరం' అని ప్రకటించారు. దీంతో పిల్లి, కుక్క మాంసం వ్యాపారం, వినియోగాన్ని శాశ్వతంగా నిషేధించిన చైనా మొట్టమొదటి నగరంగా షెన్‌జెన్ అవతరించింది. మరోవైపు ఇది చారిత్రాత్మక నిర్ణయంమంటూ హ్యూమన్ సొసైటీ ఇంటర్నేషనల్ కు చెందిన ప్రముఖుడు డాక్టర్ పీటర్ లి ఈ నిర్ణయాన్ని స్వాగతించారు.

సెంట్రల్ చైనా నగరమైన వుహాన్‌లో 2019, డిసెంబరులో మొట్టమొదట మొట్టమొదట కరోనా వైరస్‌ను గుర్తించారు. వూహాన్ నగరంలో జంతు వధశాల కేంద్రంగా ఈ వైరస్ వ్యాపించిందనే వాదనలు తెరపైకి వచ్చిన నేపథ్యంలో షెన్‌జెన్ నగరం తాజా నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా కుక్క మాంసం వ్యాపారం జరిగే చైనాలోని నగరాల్లో షెన్‌జెన్ ఐదవ అతిపెద్ద నగరం. 12.5 మిలియన్ల జనాభా ఇక్కడ నివసిస్తారు. తైవాన్, హాంకాంగ్ దేశాల్లోనూ వీటి మాంసం విక్రయాలను నిషేధించిన సంగతి తెలిసిందే.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** అడవి జంతువుల మాంసం నిషేధించిన తొలి చైనా నగరం

**ఎప్పుడు:** ఏప్రిల్ 2

**ఎవరు:** షెన్‌జెన్

**ఎందుకు:** కరోనా వైరస్ మహమ్మారి భవిష్యత్తులో వ్యాప్తి చెందకుండా నిరోధించే ప్రయత్నంలో భాగంగా

### భారత్‌కు ప్రపంచ బ్యాంకు భారీ అత్యవసర సాయం

మహమ్మారి కరోనాపై పోరుకు ప్రపంచ బ్యాంకు భారత్‌కు ఒక బిలియన్ డాలర్ల (సుమారు రూ.7,600 కోట్లు) అత్యవసర సాయం ప్రకటించింది. ఈ మేరకు భారత్ చేసిన అభ్యర్థనపై వరల్డ్ బ్యాంకు నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 2న జరిగిన బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల సమావేశం అనంతరం ప్రపంచబ్యాంకు ప్రతినిధులు ఈ విషయాన్ని వెల్లడించారు. కోవిడ్-19ను ఎదుర్కొనేందుకు వరల్డ్ బ్యాంకు ప్రపంచ వ్యాప్తంగా 25 దేశాలకు తొలివిడతగా 1.9 బిలియన్ డాలర్ల అత్యవసర సాయం ప్రకటించింది. ఇందులో అత్యధికంగా భారత్‌కు 1 బిలియన్ డాలర్లను కేటాయించింది. స్క్రీనింగ్, కాంటాక్ట్ కేసుల ట్రేసింగ్, లేబొరేటరీ డయాగ్నోస్టిక్స్,

వైద్యులకు పర్సనల్ ప్రొటెక్టివ్ ఎక్విప్‌మెంట్, నూతన ఐసోలేషన్ వార్డుల ఏర్పాటుకు ఈ నిధులు వినియోగించనున్నారు.

**పాకిస్తాన్‌కు 200 మిలియన్ డాలర్లు..**

అభివద్ధి చెందుతున్న దేశాల్లో కోవిడ్-19 నిర్మూలనకు నిధులు కేటాయించిన ప్రపంచ బ్యాంకు దక్షిణాసియాలో భారత్ తర్వాత.. పాకిస్తాన్‌కు 200 మిలియన్ డాలర్లు, ఆఫ్ఘనిస్థాన్‌కు 100 మిలియన్ డాలర్లు, మాల్దీవులకు 7.3 మిలియన్ డాలర్లు, శ్రీలంకకు 128.6 మిలియన్ డాలర్ల ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. ఆర్థిక వ్యవస్థ పురోగతికి, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు రానున్న15 నెలల్లో 160 బిలియన్ డాలర్ల ఆర్థిక ప్యాకేజీపై ప్రణాళికలు వేస్తున్నామని ప్రపంచ బ్యాంకు తెలిపింది. ఈ మొత్తాన్ని దారిద్ర్య నిర్మూలనపై, నిరుపేదలను ఆదుకునేందుకు, పర్యావరణ పరిరక్షణకు ఖర్చు చేస్తామని పేర్కొంది. భారత్‌లో ఇప్పటివరకు 2500 కరోనా పాజిటివ్ కేసులు నమోదు కాగా, 56 మంది చనిపోయారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** భారత్‌కు ఒక బిలియన్ డాలర్ల (సుమారు రూ.7,600 కోట్లు) అత్యవసర సాయం

**ఎప్పుడు:** ఏప్రిల్ 2

**ఎవరు:** ప్రపంచ బ్యాంకు

**ఎందుకు:** మహమ్మారి కరోనాపై పోరుకు

## కరోనా కట్టడిపై ఐక్యరాజ్యసమితి తొలిసారి తీర్మానం

కరోనా వైరస్‌పై పోరులో సభ్య దేశాలకు సహకారం అందించాలని ఐక్యరాజ్యసమితి నిర్ణయించింది. ఈ మేరకు ''కోవిడ్-19 వ్యాధిపై పోరాటానికి ప్రపంచ దేశాల సంఘీభావం''అన్న పేరుతో రూపొందించిన తీర్మానాన్ని ఐరాస సర్వ ప్రతినిధి సభ ఏప్రిల్ 3న ఆమోదించింది. తీవ్రంగా ప్రాణనష్టం, ఆర్థిక నష్టం కలిగిస్తున్న కోవిడ్-19పై యూఎన్ తీర్మానాన్ని ఆమోదించడం ఇదే తొలిసారి. మహమ్మారిపై పోరులో ఆయా ఆదేశాలకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో పాటు అంతర్జాతీయ సహకారాన్ని ఐరాస అందించనుంది. ఈ తీర్మానంపై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఇంకా చర్చించాల్సి ఉంది. ప్రపంచ ప్రజల ఆరోగ్య, భద్రతపై ఐక్యరాజ్య సమితిలో 193 సభ్య దేశాలు తీవ్ర ఆందోళనతో ఉన్నాయని తీర్మానం పేర్కొంది.

**గాలి ద్వారా వ్యాపించదు**

కరోనా వైరస్ గాలి ద్వారా వ్యాపించే అవకాశం లేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ స్పష్టం చేసింది. కరోనా వ్యాధిగ్రస్తుడు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు బయటకు వచ్చే తుంపర్ల ద్వారా మాత్రమే ఈ వైరస్ సోకుతుందని తన తాజా మ్యాగజైన్లలో వెల్లడించింది.

**2.5 కోట్ల ఉద్యోగాలకు కోత: అంతర్జాతీయ కార్మిక సంస్థ**

కరోనా వైరస్‌ను తక్షణమే నియంత్రించలేకపోతే ప్రపంచవ్యాప్తంగా 2.5 కోట్ల ఉద్యోగాలు ఊడిపోతాయని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఒ) హెచ్చరించింది. 1930 నాటి ఆర్థిక మాంద్య పరిస్థితులు మరోసారి తలెత్తే అవకాశాలు ఎక్కువగా

కనిపిస్తున్నాయని వెల్లడించింది. దీని ప్రభావంతో ప్రభుత్వాలు, బ్యాంకులు సంస్కరణలు చేపట్టడానికి తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటాయని పేర్కొంది.

**ఐఎల్ఓ నివేదికలోని అంశాలు..**

- అమెరికా గత దశాబ్దకాలంలో కనీవినీ ఎరుగని నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటోంది. కరోనా విజంభణ తర్వాత 7 లక్షల మంది ఉద్యోగాలు కోల్పోయారు.
- యూరప్‌లో గత రెండు వారాల్లోనే 10 లక్షల మంది తమకు బతుకు గడవడమే కష్టంగా ఉందని, తమ సంక్షేమం కూడా చూడాలంటూ బ్రిటన్ ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. బ్రిటన్‌లో ఉన్న పెద్ద, చిన్న కంపెనీలన్నీ గత వారం రోజుల్లోనే 27 శాతం సిబ్బందిని తగ్గించారు.
- స్పెయిన్‌లో ఉద్యోగాలు కోల్పోయిన వారి సంఖ్య రికార్డు స్థాయిలో ఉంది. ప్రపంచంలో అత్యధికంగా 14 శాతం నిరుద్యోగ రేటు నమోదైంది.
- చైనాలో ఇప్పుడిప్పుడే పరిస్థితులు కుదుటపడుతున్నప్పటికీ రెండు నెలలు కరోనా సృష్టించిన కల్లోలంతో దాదాపుగా 80 లక్షల మంది ఉపాధి కోల్పోయారని అంచనా.
- రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఆస్ట్రియాలో తొలిసారిగా నిరుద్యోగం 12 శాతానికి ఎగబాకింది.
- థాయ్‌లాండ్‌లో 2.3 కోట్ల మంది (దాదాపుగా మూడో వంతు జనాభా) ప్రభుతం్వ ఇచ్చే నగదు సాయానికి దరఖాస్తులు చేసుకున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** 2.5 కోట్ల ఉద్యోగాలకు కోత

**ఎప్పుడు:** ఏప్రిల్ 4

**ఎవరు:** అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ)

**ఎక్కడ :** ప్రపంచవ్యాప్తంగా

**ఎందుకు:** కరోనా వైరస్‌ను తక్షణమే నియంత్రించలేకపోతే

**జపాన్‌లో అత్యవసర పరిస్థితి విధింపు**

కోవిడ్-19(కరోనా వైరస్) తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో జపాన్‌లో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. నెల రోజులపాటు ఎమర్జెన్సీ విధిస్తున్నట్టు జపాన్ ప్రధానమంత్రి షింజో అబె ఏప్రిల్ 7న ప్రకటించారు. కరోనా వైరస్ వ్యాప్తికి అడ్డుకట్ట వేసేందుకు తీసుకోవాల్సిన నిర్ణయాలపై రాష్ట్రాలకు పూర్తి అధికారాలు ఇచ్చామని తెలిపారు. కరోనా తీవ్రత నేపథ్యంలో ఇళ్లకే పరిమితం

కావాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో కరోనాపై పోరుకు 993బిలియన్ డాలర్ల విలువైన ఆర్థిక ఉద్దీపన ప్యాకేజీకి ఆమోదం తెలిపినట్లు వివరించారు.

### భారత్‌లో కోవిడ్-19 పరీక్షలు విస్తృతంగా జరగాలి

భారత్‌లో కరోనా వ్యాప్తి, తద్వారా సమాజం, ఆర్థిక రంగాలపై పడే ప్రభావంపై కచ్చితంగా ఒక అంచనాకు రావాలంటే కనీసం 10 లక్షల మందికైనా కరోనా పరీక్షలు జరగాలని బ్రిటన్‌కు చెందిన ఏసీఏఎల్ఎమ్ సంస్థ తాజా అధ్యయనంలో వెల్లడించింది. దేశంలో సాధారణ పరిస్థితులు నెలకొనాలంటే కరోనా పరీక్షలు విస్తతంగా జరగాల్సిన అవసరం ఉందని ఆ సంస్థ సిఫారసు చేసింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** అత్యవసర పరిస్థితి విధింపు

**ఎప్పుడు:** ఏప్రిల్ 7

**ఎవరు:** జపాన్ ప్రధానమంత్రి షింజో అబె

**ఎక్కడ :** జపాన్

**ఎందుకు:** కోవిడ్-19(కరోనా వైరస్) తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో

### వూహాన్‌లో లాక్‌డౌన్ ఎత్తివేత

కరోనా వైరస్ పుట్టినిల్లుగా భావిస్తున్న చైనాలోని వూహాన్ నగరంలో 76 రోజుల తర్వాత లాక్‌డౌన్‌ను ఎత్తివేశారు. కరోనా వైరస్ విజంభణ నేపథ్యంలో వూహాన్‌లో జనవరి 23వ తేదీ నుంచి లాక్‌డౌన్ ప్రకటించారు. తాజాగా లాక్‌డౌన్‌పై ఉన్న అన్ని రకాల ఆంక్షలను ఎత్తివేయడంతో వూహాన్ ప్రజలు బయట ప్రాంతాలకు వెళ్లడం మొదలుపెట్టారు.

## జాతీయం

### కరోనాపై అవగాహనకు ఆరోగ్య సేతు యాప్

దేశంలో కరోనా వైరస్ కేసులు అధికమవుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ సరికొత్త ఆలోచన చేసింది. కరోనాను దరి చేరకుండా అడ్డుకునేందుకు రూపొందించిన 'ఆరోగ్య సేతు' యాప్‌ను ఏప్రిల్ 2న ప్రారంభించింది. ఎలక్ట్రానిక్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ పరిధిలోని ఈ యాప్ కోవిడ్-19 బారిన పడిన వారు మన దగ్గరికి సమీపిస్తే మనల్ని హెచ్చరిస్తుంది. ప్రస్తుతం ఆరోగ్య సేతు యాప్ 11 భాషల్లో అందుబాటులో ఉంది. ఈ యాప్ కేవలం కొత్త కేసులను గుర్తిస్తుందని, కరోనా సోకిన

వ్యక్తికి దగ్గరగా ఉన్న వారికి అప్రమత్తత సందేశాలు పంపిస్తుందని అధికారులు వెల్లడించారు.

**ఆరోగ్య సేతు ప్రయోజనాలు..**

- దేశంలో కరోనా కేసుల అప్‌డేట్ తెలుసుకోవచ్చు.
- కరోనా బారిన పడకుండా ఉండేందుకు సహాయపడుతుంది
- కరోనావైరస్ ఉన్న వ్యక్తికి దగ్గరగా వెళ్తే యాప్ మీ లొకేషన్ స్కాన్ చేసి.. మీ డేటాను ప్రభుత్వానికి చేరవేస్తుంది.
- కోవిడ్ -19 లక్షణాలు ఏమైనా ఉన్నాయా అని నిర్ధారించడానికి అనేక ప్రశ్నలను అడిగే ప్రత్యేకమైన చాట్‌బోట్ ఉంటుంది.
- కేంద్ర, రాష్ట్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ చేసే ప్రకటనలు, తీసుకునే చర్యలను తెలియజేస్తుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఆరోగ్య సేతు యాప్ రూపకల్పన

**ఎప్పుడు:** ఏప్రిల్ 2

**ఎవరు:** కేంద్ర ప్రభుతంవ్

**ఎందుకు:** కరోనాపై అవగాహనకు

## నగరాలు, పట్టణాల్లో మెరుగైన వాయు నాణ్యత: సీపీసీబీ

దేశవ్యాప్తంగా పలు నగరాలు, పట్టణాల్లో వాయు నాణ్యత క్రమంగా పెరుగుతోందని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) వెల్లడించింది. లాక్‌డౌన్‌తో వాహనాలు, ఇతరత్రా రూపాల్లోని కాలుష్య గణనీయంగా తగ్గిపోవడంతో గాలి నాణ్యతలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని పేర్కొంది. 2019, మార్చి 29న వివిధ నగరాల్లోని వాయునాణ్యతతో.. 2020 ఏడాది మార్చి 29న అవే నగరాల్లోని గాలి నాణ్యతను పోల్చి చూడగా పలు అంశాలు వెల్లడయ్యాయి.

**సమీర్‌యాప్ ద్వారా...**

దేశవ్యాప్తంగా ముఖ్యమైన నగరాలు, పట్టణాల్లో వాయు నాణ్యతను (ఎయిర్‌క్వాలిటీ ఇండెక్స్) సీపీసీబీ వాస్తవ సమయం (రియల్‌టైం)లో పరిశీలించి 'సమీర్‌యాప్'ద్వారా ఆ వివరాలను ఒక సూచీ ద్వారా ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు వెల్లడిస్తోంది. 2019 వేసవి సందర్భంగా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్‌లో హైదరాబాద్ మహానగరం వంద పాయింట్లకు పైబడి ఉండగా, ప్రస్తుతం వాయునాణ్యత 68 పాయింట్లుగా ఉంది.

**వాయునాణ్యత తీరు...**

ఏక్యూఐలో 50 పాయింట్ల లోపు ఉంటే స్వచ్ఛ మైన వాతావరణంతో పాటు అతినాణ్యమైన వాయువు ప్రజలకు అందుబాటులో ఉన్నట్లు లెక్కిస్తారు. 50 నుంచి 100 పాయింట్ల వరకు మంచి వాయు నాణ్యత ఉన్నట్లు అంచనా వేస్తారు.

## వ్యాధి నిర్ధారణ కిట్ల ఎగుమతులపై నిషేధం

కరోనా మహమ్మారి శరవేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ కీలక నిర్ణయం తీసుకుంది. వ్యాధి నిర్ధారణ కిట్ల (డయాగ్నొస్టిక్ కిట్ల) ఎగుమతులపై నిషేధాన్ని ప్రకటించింది. ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఏప్రిల్ 4న ఉత్తర్వులు జారీ చేసింది. కరోనా పాజిటివ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలోఈ కిట్ల అవసరం చాలా వుందని పేర్కొంది. డయాగ్నొస్టిక్ కిట్ల ఎగుమతులను (డయాగ్నొస్టిక్ లేదా లాబొరేటరీ రియాజెంట్స్ బ్యాకింగ్, ప్రిపరేషన్ డయాగ్నొస్టిక్ లేదా లాబొరేటరీ రియాజెంట్స్) నిలిపివేస్తున్నామని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్టీ) వెల్లడించింది. మరోవైపు కరోనావైరస్ నిరోధంలో అవసరమైన రక్షణ పరికరాలు, ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను పెంచడానికి కూడా ప్రభుత్వ ప్రయత్నిస్తోంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** వ్యాధి నిర్ధారణ కిట్ల ఎగుమతులపై నిషేధం

**ఎప్పుడు:** ఏప్రిల్ 4

**ఎవరు:** కేంద్ర ప్రభుత్వ

**ఎందుకు:** కరోనా మహమ్మారి శరవేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో

## ఔషధాల ఎగుమతులపై పాక్షికంగా నిషేధం ఎత్తివేత

ప్రాణాంతక కరోనా వైరస్‌తో అల్లాడుతున్న దేశాలకు అత్యవసరమైన మందులను సరఫరా చేస్తామని భారత ప్రభుత్వ స్పష్టం చేసింది. మహమ్మారిని కట్టడి చేయడంలో సత్ఫలితాలు అందిస్తున్న పారాసిటమోల్, హైడ్రాక్సీక్లోరోక్విన్‌ను ఎగుమతి చేస్తామని పేర్కొంది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి అనురాగ్ శ్రీవాస్తవ ఏప్రిల్ 7న ప్రకటన విడుదల చేశారు. కరోనాను కట్టడి చేయడం కోసం ఉపయోగిస్తున్న హైడ్రాక్సీక్లోరోక్విన్ ఎగుమతులపై నిషేధం విధిస్తూ భారత ప్రభుత్వ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అయితే దీని ఎగుమతులపై భారత్ విధించిన నిషేధాన్ని ఎత్తివేయాలని ఒత్తిడి ఎక్కువవుతోంది. ఈ నేపథ్యంలో మానవతా దృక్పథంతో క్లోరోక్విన్ సహా అవసరమైన ఇతర ఔషధాల ఎగుమతులపై ఉన్న నిషేధాన్ని పాక్షికంగా ఎత్తివేస్తున్నట్లు విదేశాంగశాఖ ప్రకటించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఔషధాల ఎగుమతులపై పాక్షికంగా నిషేధం ఎత్తివేత

**ఎప్పుడు:** ఏప్రిల్ 7

**ఎవరు:** భారత ప్రభుత్వ

## ఎంపీల వేతనాల కోత ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం

కరోనా వైరస్‌పై పోరాటంలో నిధులను సమకూర్చుకునే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు సహా పార్లమెంటు సభ్యులందరి వేతనంలో సంవత్సరం పాటు 30 శాతం కోత విధిస్తూ రూపొందించిన ఆర్డినెన్స్ కు ఏప్రిల్ 6న కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. సంఘటిత నిధిలో చేరే ఈ మొత్తాన్ని కరోనాపై పోరాటంలో వినియోగించనున్నారు. ఈ మేరకు 'శాలరీ, అలవెన్సెస్ అండ్ పెన్షన్ ఆఫ్ మెంబర్స్ ఆఫ్ పార్లమెంట్ యాక్ట్-1954'కు సవరణలు చేస్తూ ఆర్డినెన్స్ రూపొందించామని కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ వెల్లడించారు. ఎంపీల వేతనానికి, ప్రధాని, ఇతర కేంద్రమంత్రుల వేతనాలకు తేడా ఉంటుంది. ఎంపీలు నెలకు సుమారు రూ. లక్ష వేతనంతో పాటు, రూ. 70 వేలను నియోజకవర్గ అలవెన్స్ గా పొందుతారు. మంత్రుల వేతనం కూడా దాదాపు అంతే ఉంటుంది కానీ వారికి వేరే అలవెన్సులు కూడా ఉంటాయి.

### ఎంపీల్యాడ్ పథకం నిలిపివేత..

ఎంపీల్యాడ్(ఎంపీ లోకల్ ఏరియా డెవలప్‌మెంట్) ఫండ్ పథకాన్ని తాత్కాలికంగా నిలిపివేసేందుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకాన్ని రెండు ఆర్థిక సంవత్సరాల(2020-21, 2021-22) పాటు నిలిపివేయనున్నారు. ఈ మొత్తాన్ని కూడా కోవిడ్-19పై పోరుకు వినియోగిస్తారు. లోక్‌సభలో 543, రాజ్యసభలో 245 మంది సభ్యులున్నారు. ఈ మొత్తం 788 మంది ఎంపీలకు ఎంపీల్యాడ్స కింద ఒక్కొక్కరికి ఏటా రూ. 5 కోట్ల చొప్పున ఇస్తారు. రెండేళ్లకు గానూ ఈ మొత్తం దాదాపు రూ. 7,880 కోట్లు అవుతుంది. అలాగే, ఎంపీల వేతనాల్లో కోత ద్వారా ఏటా రూ. 29 కోట్లు కరోనాపై పోరాటానికి జమ అవుతాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఎంపీల వేతనాల కోత ఆర్డినెన్స్ కు ఆమోదం

**ఎప్పుడు:** ఏప్రిల్ 6

**ఎవరు:** కేంద్ర కేబినెట్

**ఎందుకు:** కరోనా వైరస్‌పై పోరాటంలో నిధులను సమకూర్చుకునే దిశగా

## కరోనా మరణాలకూ బీమా పరిహారం

జీవిత బీమా పరిహార ప్రయోజనాలను కోవిడ్-19(కరోనా వైరస్) బారిన పడిన పాలసీదారుల కుటుంబాలకు కూడా అందించనున్నట్లు లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ వెల్లడించింది. కరోనాతో మరణించిన పాలసీదారుల క్లెయిమ్స్‌కు సైతం బీమా సంస్థలు చెల్లింపులు జరుపుతాయని స్పష్టం చేసింది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బీమా సంస్థలు ఇందుకు కట్టుబడి ఉన్నాయని తెలిపింది. ఈ విషయాన్ని ఇప్పటికే కస్టమర్లకు తెలియజేశాయని లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ వివరించింది. కరోనా క్లెయిమ్స్‌కు ఫోర్స్ మెజూర్ నిబంధన వర్తింపచేయడం లేదని తెలిపింది. సాధారణంగా ఊహించని, నియంత్రించలేని కారణాలతో తలెత్తే

క్లెయిమ్‌లను ఈ నిబంధన కింద బీమా సంస్థలు తిరస్కరించవచ్చు. కరోనా వ్యాధికి కూడా ఇది వర్తిస్తుందేమోనని పాలసీదారుల్లో సందేహాలు నెలకొన్న నేపథ్యంలో లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ ఈ మేరకు వివరణ ఇచ్చింది. ప్రస్తుతం లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ సెక్రటరీ జనరల్‌గా ఎస్ఎన్ భట్టాచార్య ఉన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** కరోనా మరణాలకూ బీమా పరిహారం

**ఎప్పుడు:** ఏప్రిల్ 6

**ఎవరు:** లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్

## వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా విచారణ

కోవిడ్-19(కరోనా వైరస్) మహమ్మారి విజృంభిస్తోన్న తరుణంలో అత్యవసరమైతే తప్ప కోర్టులకు రావాల్సిన అవసరం లేదనీ, అన్ని కోర్టులు భౌతిక దూరం పాటిస్తూ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలు జారీచేసింది. టెక్నాలజీని ఉపయోగించుకుని కోర్టుల్లో విచారణ చేపట్టాలని కోరుతూ సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ రాసిన లేఖను సుమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు ఏప్రిల్ 6న ఆదేశాలను జారీచేసింది. న్యాయప్రక్రియ సజావుగా సాకేందుకు ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుని వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా విచారణ చేపట్టేందుకు దేశంలోని హైకోర్టులన్నింటికీ అనుమతినిస్తూ అత్యున్నత న్యాయస్థానం పలు మార్గదర్శకాలను విడుదల చేసింది.

## ఐసోలేషన్ కేంద్రాలుగా రైల్వే కోచ్‌లు

కరోనాను ఎదుర్కొనేందుకు రైల్వే శాఖ 2,500 కోచ్‌లను ఐసోలేషన్ వార్డులుగా మార్చింది. మొత్తం 5 వేల కోచ్‌లను ఐసోలేషన్ కేంద్రాలుగా మార్చేందుకు రైల్వే శాఖ నిర్ణయం తీసుకోగా మొదటి దశలో భాగంగా 2,500 కోచ్ లను ఐసోలేషన్ కేంద్రాలుగా మార్చినట్లు రైల్వే శాఖ తెలిపింది. వీటితో కొత్తగా 50 వేల ఐసోలేషన్ బెడ్లు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా విచారణ

**ఎప్పుడు:** ఏప్రిల్ 6

**ఎవరు:** సుప్రీంకోర్టు

**ఎక్కడ :** సుప్రీంకోర్టు, హైకోర్టులు

**ఎందుకు:** కోవిడ్-19(కరోనా వైరస్) మహమ్మారి విజృంభిస్తోన్నందున

## 18 నెలలకు సరిపడా ఆహార నిల్వలు

దక్షిణాది రాష్ట్రాలకు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) కింద పంపిణీ చేసేందుకు 18 నెలలకు సరిపడే ఆహార ధాన్యాల నిల్వలు సిద్ధంగా ఉన్నాయని కేంద్ర ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) ప్రకటించింది. తెలంగాణతో పాటు తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో కేంద్ర పథకాలైన ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన, జాతీయ ఆహార భద్రతా చట్టం కింద అవసరమైన ఆహార ధాన్యాలను సిద్ధం చేశామని తెలిపింది. ఈ మేరకు ఎఫ్‌సీఐ తీసుకుంటున్న చర్యలపై తెలంగాణ రీజియన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ విక్టర్ అమల్‌రాజ్ ఏప్రిల్ 7న ప్రకటన విడుదల చేశారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** 18 నెలలకు సరిపడా ఆహార నిల్వలు

**ఎప్పుడు:** ఏప్రిల్ 7

**ఎవరు:** కేంద్ర ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)

**ఎక్కడ :** దక్షిణాది రాష్ట్రాలకు

**ఎందుకు:** ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) కింద పంపిణీ చేసేందుకు

## అత్యంత విలువైన మూడవ కంపెనీగా హెచ్‌యూఎల్

ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స (ఎఫ్‌ఎంసీజీ) దిగ్గజం హిందూస్తాన్ యూనిలీవర్ ఏప్రిల్ 7న దేశంలో మూడవ అత్యంత విలువైన సంస్థగా అవతరించింది. హిందూస్థాన్ యూనిలీవర్ మార్కెట్ క్యాపిటలైజేషన్ లేదా మార్కెట్ విలువ మొదటిసారి రూ .5 లక్షల కోట్లను అధిగమించింది. దీంతో రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) తర్వాత మూడవ అత్యంత విలువైన భారతీయ కంపెనీగా హెచ్‌యూఎల్ అవతరించింది. గ్లాక్సోస్మిత్ క్లైన్ (జీఎస్‌కే) పీఎల్‌సీకి చెందిన ఆసియా హెల్త్ ఫుడ్ డ్రింక్స్ వ్యాపారాన్ని కొనుగోలు చేస్తున్నట్లు హెచ్‌యూఎల్ ప్రకటించింది. దీంతో భారతదేశంలో అతిపెద్ద ఆహార సంస్థగా అవతరించనుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** మూడవ అత్యంత విలువైన సంస్థగా అవతరణ

**ఎప్పుడు:** ఏప్రిల్ 7

**ఎవరు:** హిందూస్తాన్ యూనిలీవర్

**ఎక్కడ :** భారత్

## వైద్య సిబ్బంది కోసం పీఎం కల్యాణ్ బీమా పథకం

కోవిడ్-19(కరోనా వైరస్) బాధితులకు చికిత్స అందిస్తూ, లేదా అదే వైరస్ బారినపడి మృతిచెందే వైద్య సిబ్బందికి రూ.50 లక్షల ఉచిత ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. 'ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ ప్యాకేజ్ ఇన్సూరెన్స్ స్కీమ్' ద్వారా ఈ బీమాను అందించనున్నట్లు తెలిపింది. 2020, మార్చి 30 నుంచి 90 రోజులపాటు ఇది అమల్లో ఉంటుందని ఏప్రిల్ 7న పేర్కొంది. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో పనిచేసే సిబ్బంది, విశ్రాంత సిబ్బంది, వలంటీర్లు, కాంట్రాక్టు ఉద్యోగులతో పాటు... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఆరోగ్య సేవలు అందించే అవుట్‌సోర్స్, దినసరి సిబ్బందికి కూడా ఈ పథకాన్ని వర్తింపజేశారు. ఈ పథకంలో చేరేందుకు వీరెవరూ ఎలాంటి రుసుమూ చెల్లించాల్సిన అవసరం లేదు.

### క్విక్ రివ్యూ:

**ఏమిటి:** ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ ప్యాకేజ్ ఇన్సూరెన్స్ స్కీమ్

**ఎప్పుడు:** ఏప్రిల్ 7

**ఎవరు:** కేంద్ర ప్రభుత్వం

**ఎందుకు:** కోవిడ్-19(కరోనా వైరస్) బాధితులకు చికిత్స అందిస్తూ, లేదా అదే వైరస్ బారినపడి మృతిచెందే వైద్య సిబ్బందికి రూ.50 లక్షల ఉచిత ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించేందుకు

## ఉచితంగా కరోనా పరీక్షలు: సుప్రీంకోర్టు

అనుమతి పొందిన ప్రభుత్వ, ప్రైవేట్ లేబోరేటరీల్లో ప్రజలకు కరోనా పరీక్షలు ఉచితంగా నిర్వహించాలని సుప్రీంకోర్టు వెల్లడించింది. ఈ విషయంలో వెంటనే తగిన ఆదేశాలు జారీ చేయాలని ఏప్రిల్ 8న కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రస్తుత సంక్షోభ పరిస్థితుల్లో ప్రైవేట్ హాస్పిటళ్లు, ల్యాబ్‌ల పాత్ర అత్యంత కీలకమని, ప్రజలకు సేవలందించడంలో దాతృత్వం చూపాలని వ్యాఖ్యానించింది. కరోనా పరీక్షలను ఎన్ఏబీఎల్ గుర్తింపు పొందిన ల్యాబ్‌లు, డబ్ల్యూహెచ్‌వో/ఐసీఎం ఆర్ అనుమతి పొందిన ల్యాబ్‌ల్లోనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జస్టిస్ అశోక్ భూషణ్, జస్టిస్ ఎస్.రవీంద్ర భట్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది.

ప్రైవేట్ ల్యాబ్‌ల్లో కరోనా పరీక్షల పేరిట విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని, దీన్ని అరికట్టాలని కోరుతూ అడ్వోకేట్ శశాంక్‌దేవ్ సుధీ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై ధర్మాసనం తాజాగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణ జరిపింది. ప్రైవేట్ ల్యాబ్‌ల్లో కరోనా పరీక్షలకు ప్రజల నుంచి భారీగా ఫీజులు వసూలు చేస్తుండడం పట్ల కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

### క్విక్ రివ్యూ:

**ఏమిటి:** ప్రజలకు కరోనా పరీక్షలు ఉచితంగా నిర్వహించాలి

**ఎప్పుడు:** ఏప్రిల్ 8

**ఎవరు:** సుప్రీంకోర్టు

**ఎక్కడ :** అనుమతి పొందిన ప్రభుత్వ, ప్రైవేట్ లేబోరేటరీల్లో

**ఎందుకు:** ప్రైవేట్ ల్యాబ్‌ల్లో కరోనా పరీక్షల పేరిట విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని

## దేశంలో సామాజిక అత్యవసర పరిస్థితి

దేశంలో ప్రస్తుతం 'సామాజిక అత్యవసర పరిస్థితి(సోషల్ ఎమర్జెన్సీ)' తరహా అసాధారణ స్థితి నెలకొని ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. కరోనా కారణంగా నెలకొన్న ఈ స్థితి వల్ల కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తోందన్నారు. ప్రతీ ప్రాణాన్ని కాపాడటమే ప్రస్తుతం ప్రభుతంవ్ ముందున్న ప్రధాన లక్ష్యమన్నారు. కరోనా వ్యాప్తిని కట్టడి చేసేలా అప్రమత్తతను కొనసాగించాలని కోరారు. పార్లమెంట్‌లోని విపక్ష, ఇతర పార్టీల ఫ్లోర్ లీడర్లతో ఏప్రిల్ 8న ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందరంభ్గా ఆయా నేతల సూచనలను స్వీకరించారు.

## 2020-21లో వృద్ధి 1.6 శాతమే.గోల్డ్‌మాన్ శాక్స్

కరోనా వైరస్ మహమ్మారి కట్టడికి లాక్‌డౌన్ అమలు చేస్తున్న నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ వృద్ధి రేటు పలు దశాబ్దాల కనిష్ఠ స్థాయికి పడిపోనుందని అమెరికన్ బ్రోకరేజీ సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ తెలిపింది. 2020-21లో భారత్ వృద్ధి రేటు 1.6 శాతమే ఉండవచ్చని అంచనా వేసింది. సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు భారత విధానకర్తలు అవసరమైనంత దూకుడుగా వ్యవహరించడం లేదని అభిప్రాయపడింది. గతంలో వచ్చిన మాంద్యాలతో పోలిస్తే ప్రస్తుతం భిన్న పరిస్థితి నెలకొందని, అప్పట్లో లేనంతగా ప్రస్తుతం ప్రజల్లో తీవ్ర భయాందోళనలు ఉన్నాయని తెలిపింది. ఇప్పటికే పలు రేటింగ్ ఏజెన్సీలు భారత వృద్ధి రేటు అంచనాలను సుమారు 2 శాతం స్థాయికి కుదించిన సంగతి తెలిసిందే.

**ప్యాకేజీ సరిపోదు..**

కరోనా సవాళ్లను ఎదుర్కొనే దిశగా ప్రభుతంవ్ ప్రకటించిన రూ. 1.75 లక్షల కోట్ల ప్యాకేజీ, ముప్పావు శాతం మేర రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల కోత సరిపోదని.. అంతకు మించి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని గోల్డ్‌మన్ శాక్స్ తెలిపింది. స్థూల దేశీయోత్పత్తిలో(జీడీపీ) 60 శాతం ఉండే వినియోగం.. లాక్‌డౌన్ కారణంగా గణనీయంగా పడిపోవచ్చని పేర్కొంది.

# ప్రాంతీయం

## ఆంధ్రప్రదేశ్‌కు 27 వేల కోట్ల నాబార్డు రుణం

వివిధ రంగాల కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2019-20 ఆర్థిక సంవత్సరంలో రూ.27,992 కోట్ల రుణం అందించినట్లు నేషనల్

బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్(నాబార్డు) వెల్లడించింది. 2018-19 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 41 శాతం అధికంగా రుణం విడుదల చేసినట్లు నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ (సీజీఎం) ఎస్.సెల్వరాజ్ ఏప్రిల్ 2న తెలిపారు.చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల్లో తాగు, సాగునీటికి రూ.1,931 కోట్లు, ధాన్య సేకరణ కోసం పౌర సరఫరాల సంస్థకు రూ.4,030 కోట్లను రుణంగా విడుదల చేశామన్నారు. పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలుగా వివిధ బ్యాంకులకు రీఫైనాన్స్ రూపంలో రూ.20,515 కోట్ల మొత్తాన్ని అందించామన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.27,992 కోట్ల రుణం

**ఎప్పుడు:** 2019-20 ఆర్థిక సంవత్సరం

**ఎవరు:** నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్(నాబార్డు)

## ఏపీకి రూ.1,050.91 కోట్ల కేంద్ర నిధులు

2020-21 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నెలకు రెవెన్యూ లోటు భర్తీ కింద, అలాగే రాష్ట్ర విపత్తుల సహాయ నిధి అడ్వాన్స్ కింద కేంద్ర ప్రభుత్వం రూ.1,050.91 కోట్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విడుదల చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ ఏప్రిల్ 3న ఉత్తర్వులు జారీ చేసింది.

**నిధుల వివరాలు...**

- 2020-21 ఆర్థిక సంవత్సరానికి 15వ ఆర్థిక సంఘం రాష్ట్రానికి రెవెన్యూ లోటు భర్తీ కింద రూ.5,987 కోట్లను సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏప్రిల్ నెలకు రూ.491.41 కోట్లు విడుదల చేసింది.
- రాష్ట్ర విపత్తుల సహాయ నిధి కింద 15వ ఆర్థిక సంఘం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.1,491 కోట్లను రాష్ట్రానికి సిఫార్సు చేసింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.1,119 కోట్లు ఇవ్వాలని 15వ ఆర్థిక సంఘం పేర్కొంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల సహాయ నిధికి అడ్వాన్స్ గా రూ.559.50 కోట్లను కేంద్ర ఆర్థిక శాఖ విడుదల చేసింది.
- దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాలకు రెవెన్యూ లోటు భర్తీ కింద కేంద్రం ఏప్రిల్ నెలకు రూ.6,157.74 కోట్లు, అన్ని రాష్ట్రాలకు విపత్తుల సహాయ నిధి కింద అడ్వాన్స్ గా తొలి విడతగా రూ.11,092 కోట్లను కేంద్రం విడుదల చేసింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.1,050.91 కోట్ల నిధులు విడుదల

**ఎప్పుడు:** ఏప్రిల్ 3

**ఎవరు:** కేంద్ర ప్రభుత్వం

**ఎందుకు:** రెవెన్యూ లోటు భర్తీ కింద, అలాగే రాష్ట్ర విపత్తుల సహాయ నిధి అడ్వాన్స్ కింద

## ఏపీలో ఉభయతారక ప్రయోజన పథకం

కరోనా ప్రభావంతో మార్కెట్లు మూతపడిన తరుణంలో నష్టపోతున్న రైతులు, అవస్థలు పడుతున్న వినియోగదారులను ఆదుకునేలా ఉభయతారక ప్రయోజన పథకానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దేశంలోనే తొలిసారిగా ఈ వినూత్న పథకాన్ని అమలు చేసే బాధ్యతను రాష్ట్ర ఉద్యాన శాఖ తీసుకుంది. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే పండ్లు, కూరగాయలను రైతుల నుంచి నేరుగా సేకరించి.. గ్రామాలు, పట్టణ కాలనీలలో విక్రయించే నమూనాను రూపొందించి అమలు చేస్తోంది. ప్రస్తుత విపత్తు సమయంలోనే కాకుండా భవిష్యత్‌లో ఏదైనా సంక్షోభం ఏర్పడినప్పుడు ఈ నమూనాను అమలు చేసే లక్ష్యంతో రూపొందించిన ఈ పథకానికి సంబంధించి రాష్ట్ర వ్యవసాయ శాఖ ఏప్రిల్ 4న సర్క్యులర్ జారీ చేసింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఉభయతారక ప్రయోజన పథకానికి శ్రీకారం

**ఎప్పుడు:** ఏప్రిల్ 4

**ఎవరు:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**ఎక్కడ :** ఆంధ్రప్రదేశ్

**ఎందుకు:** కరోనా ప్రభావంతో మార్కెట్లు మూతపడిన తరుణంలో నష్టపోతున్న రైతులు, అవస్థలు పడుతున్న వినియోగదారులను ఆదుకునేలా

## ఆరోగ్యశ్రీ పరిధిలోకి కరోనా చికిత్స

కరోనా సోకిన వారికి ఉచితంగా మెరుగైన వైద్యం అందించడంలో భాగంగా మరో 15 రకాల చికిత్సలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెచ్చింది. ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి ఏప్రిల్ 6న ఉత్తర్వులు జారీ చేశారు. కరోనా వైరస్ లక్షణాలున్న అనుమానితులకు వైద్యమందిస్తే రూ.10,774 చెల్లిస్తారు. దీంతో పాటు వైద్యులకు పర్సనల్ ప్రొటెక్షన్ ఎక్విప్‌మెంట్ కింద మరో రూ. 5,631 చెల్లిస్తారు. అంటే మొత్తం రూ.16,405 ఆస్పత్రులకు చెల్లిస్తారు. నిర్ధారణ కేసులకు రూ.65 వేల నుంచి రూ. 2.15 లక్షల వరకూ కేసును బట్టి వైద్యానికి ప్యాకేజీ నిర్ణయించారు.

## వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు యాప్..

వ్యవసాయం, ఉత్పత్తులు, మార్కెటింగ్, ధరలపై వారంలో ప్రత్యేక యాప్ రూపొందించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కోవిడ్-19 వ్యాప్తి నివారణ నేపథ్యంలో లాక్ డౌన్ అమల్లో ఉన్నందున పంటలకు

ధరల కల్పన, రైతుల ఉత్పత్తుల కొనుగోళ్ల తీరు తెన్నులపై ఏప్రిల్ 6న ఆయన తన క్యాంపు కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, అగ్రికల్చర్ అసిస్టెంట్ల ద్వారా పంటలు, వాటి పరిస్థితి, ఉత్పత్తి, ధరలపై క్షేత్రస్థాయి సమాచారాన్ని ఎప్పటికప్పుడు రియల్ టైంలో తెలుసుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఆరోగ్యశ్రీ పరిధిలోకి కరోనా చికిత్స

**ఎప్పుడు:** ఏప్రిల్ 6

**ఎవరు:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**ఎక్కడ :** ఆంధ్రప్రదేశ్

## వైఎస్సార్ నిర్మాణ్, కోవిడ్-19 రెస్పాన్స్ పోర్టల్స్ ప్రారంభం

సిమెంట్ తయారీ కంపెనీలు, వివిధ ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసే లక్ష్యంతో రూపొందించిన వైఎస్సార్ నిర్మాణ్ పోర్టల్‌ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏప్రిల్ 8న ఆవిష్కరించారు. అలాగే వైద్య సంబంధిత ఉత్పత్తులను అమ్మేవాళ్లు, కొనేవాళ్లను ఒకే ప్లాట్‌ఫాంపైకి తెచ్చేందుకు రూపొందించిన ఏపీ ఇండస్ట్రీస్ కోవిడ్-19 రెస్పాన్స్ పోర్టల్ ను కూడా సీఎం ఆవిష్కరించారు.

వైఎస్సార్ నిర్మాణ్**..**

పోలవరం, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ పనులు, పేదల గృహ నిర్మాణం, వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో జరుగుతున్న నిర్మాణ పనులకు ఏ పరిమాణంలో సిమెంటు కావాలో వైఎస్సార్ నిర్మాణ్ పోర్టల్, యాప్ ద్వారా ఇండెంట్ చేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఈ పోర్టల్‌ను సీఎఫ్ఎంఎస్ (కాంప్రహెన్సివ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్)కు అనుసంధానం చేశారు.

**కోవిడ్-19 రెస్పాన్స్ పోర్టల్..**

- రాష్ట్రంలో ఉన్న మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎంఎస్ఎంఈ) కంపెనీలు, సరఫరాదారులు ఏపీ ఇండస్ట్రీస్ కోవిడ్-19 రెస్పాన్స్ పోర్టల్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలి.
- కోవిడ్-19 మెడికల్ రిలేటెడ్ ఐటెంలు, మాస్కులు, శానిటైజర్స్, బెడ్స, బెడ్ రోల్స్ వంటి వైద్య పరమైన సామగ్రి అమ్మేవారు, కొనేవాళ్లు ఈ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి.
- దీని వల్ల ఎవరి దగ్గరి ఎలాంటి వైద్య పరమైన, ఇతర సంబంధిత ఉత్పత్తులున్నాయన్న వివరాలతోపాటు అమ్మేవాళ్లు, కొనేవాళ్లను ఒకే ప్లాట్‌ఫాంపైకి వచ్చే వెసులుబాటు ఉంటుంది.

- దీనిని డెస్క్‌టాప్ లేదా మొబైల్ యాప్ ద్వారా అందరూ వాడుకోవచ్చు. అవసరమైన సామగ్రి కొనుగోలు చేయుటకు సౌలభ్యంగా ఉంటుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** వైఎస్సార్ నిర్మాణ్, కోవిడ్-19 రెస్పాన్స్ పోర్టల్స్ ప్రారంభం

**ఎప్పుడు:** ఏప్రిల్ 8

**ఎవరు:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

**ఎక్కడ :** ఆంధ్రప్రదేశ్

**ఎందుకు:** సిమెంట్ తయారీ కంపెనీలు, వివిధ ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసే లక్ష్యంతో, వైద్య సంబంధిత ఉత్పత్తులను అమ్మేవాళ్లు, కొనేవాళ్లను ఒకే ప్లాట్‌ఫాంపైకి తెచ్చేందుకు

## ఏపీలో కోవిడ్-19 టెస్టు కిట్ల ఆవిష్కరణ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తయారైన కోవిడ్-19 ర్యాపిడ్ టెస్టు కిట్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో ఏప్రిల్ 8న జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ... కోవిడ్-19 ర్యాపిడ్ టెస్టు కిట్ల తయారీలో రాష్ట్రం స్వయం సమృద్ధి దిశగా అడుగులు వేయడం శుభ పరిణామమని అన్నారు. విశాఖపట్నంలోని మెడ్‌టెక్ జోన్‌లో మోల్ బయో సంస్థ త్రీడీ ప్రింటింగ్ ల్యాబొరేటరీలో ఈ కిట్లను తయారు చేస్తోంది. టెస్ట్ కిట్ల తయారీ, పనిచేసే విధానాన్ని మెడ్‌టెక్ జోన్ సీఈఓ డా.జితేంద్ర శర్మ, సిబ్బంది ముఖ్యమంత్రికి వివరించారు.

**ఐసీఎంఆర్ అనుమతి...**

దేశంలోనే తొలిసారిగా కరోనా వైరస్ నిర్ధారించే ర్యాపిడ్ టెస్ట్ కిట్లను తయారు చేయడం ద్వారా ఏపీ రికార్డు సృష్టించిందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఐటీ శాఖ మంత్రి గౌతమ్‌రెడ్డి అన్నారు. విశాఖలోని మెడ్‌టెక్ జోన్‌లో అభివృద్ధి చేసిన ఈ కిట్లకు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) అనుమతి లభించిందని తెలిపారు. 'బహిరంగ మార్కెట్‌లో ఈ కిట్ ధర రూ. 4,500 ఉండగా కేవలం రూ. 1,200కే అందజేస్తున్నాం. ఒక్కో కిట్ ద్వారా రోజుకు 20 టెస్టులు చేయవచ్చు. కేవలం 55 నిమిషాల్లోనే ఫలితం తెలుసుకోవచ్చు. బ్యాటరీ ఆధారంగా పని చేసే ఈ కిట్లను మారుమూల ప్రాంతాలకు కూడా తీసుకెళ్లవచ్చు' అని మంత్రి పేర్కొన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** కోవిడ్-19 ర్యాపిడ్ టెస్టు కిట్ల ఆవిష్కరణ

**ఎప్పుడు:** ఏప్రిల్ 8

**ఎవరు:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

**ఎక్కడ :** ఆంధ్రప్రదేశ్

## ద్వైపాక్షికం

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధాని మోదీ చర్చలు

ప్రపంచానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న కరోనా వైరస్ కట్టడిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏప్రిల్ 4న ఫోన్ లో చర్చించారు. కరోనాపై యుద్ధం చేయడానికి పరస్పరం సహకరించుకోవాలని ఇరు దేశాలు సహకరించుకోవాలని మోదీ, ట్రంప్ నిర్ణయించారు. ప్రపంచ దేశాల్లో ఆరోగ్య అత్యవసర పరిస్థితి నెలకొన్న ఈ సమయంలో ప్రజల శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగ, ఆయుర్వేద వైద్య విధానం ప్రాముఖ్యతపైన కూడా ఇద్దరు నేతలు చర్చించారు. కోవిడ్-19 రోగులకు ఇచ్చే హైడ్రాక్సీ క్లోరోక్విన్ మందుల్ని అమెరికా పంపించాలని మోదీని ట్రంప్ కోరారు.

**క్లోరోక్విన్‌పై నిషేధం**

మలేరియా వ్యాధిని అరికట్టే క్లోరోక్విన్ టాబ్లెట్లు కరోనా వైరస్‌ను నిర్మూలించడంలో సత్ఫలితాలు చూపిస్తున్నాయని భావిస్తూ ఉండడంతో అమెరికా కొన్నాళ్ల క్రితమే భారత్‌కి ఆర్డర్ పెట్టుకుంది. భారత్‌లో కూడా కరోనా కేసులు ఎక్కువ కావడంతో క్లోరోక్విన్ ఎగుమతుల్ని ఏప్రిల్ 4న భారత్ నిషేధించింది. దీంతో ట్రంప్ ఫోన్ చేసి మోదీతో మాట్లాడారు. తమ కంపెనీలు ఆర్డర్ చేసిన క్లోరోక్విన్ మాత్రల్ని పంపాలని విజ్ఞప్తి చేశారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఫోన్ లో చర్చలు

**ఎప్పుడు:** ఏప్రిల్ 4

**ఎవరు:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

**ఎందుకు:** కరోనా వైరస్ కట్టడిపై చర్చించేందుకు

### భారత్ నుంచి 2.9 కోట్ల హైడ్రాక్సీ క్లోరోక్విన్ డోసులు

కోవిడ్-19 పేషెంట్లకు వినియోగించేందుకు భారత్ నుంచి 2.9 కోట్ల హైడ్రాక్సీ క్లోరోక్విన్ డోస్‌లను కొనుగోలు చేశామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. 'భారత ప్రధాని మోదీతో మాట్లాడాను. హైడ్రాక్సీ క్లోరోక్విన్‌ను పంపగలరా? అని అడిగాను. ఆయన చాలా గొప్పవాడు. చాలా మంచివాడు' అని ఫాక్స్ న్యూస్‌తో ఏప్రిల్ 8న ట్రంప్ వ్యాఖ్యానించారు. అమెరికాకు హైడ్రాక్సీ క్లోరోక్విన్‌ను ఎగుమతి చేసేందుకు భారత్ ఏప్రిల్ 7న అంగీకరించిన విషయం తెలిసిందే.

## ఆర్థికం

### ఎస్డీఆర్ఎంఎఫ్ కింద రాష్ట్రాలకు 11 వేల కోట్లు

కరోనాను ఎదుర్కొనేందుకు కేంద్రం ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు అత్యవసర నిధులను విడుదల చేసింది. రాష్ట్ర విపత్తు ప్రమాద నిర్వహణ నిధి (ఎస్డీఆర్ఎంఎఫ్) కింద రాష్ట్రాలకు రూ. 11,092 కోట్లు విడుదల చేసేందుకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆమోదం తెలిపారు. ఎస్‌డీఆర్ఎంఎఫ్‌కు తొలి విడత కింద ఈ నిధులు విడుదల చేయనున్నట్లు ఏప్రిల్ 3న హోంశాఖ పేర్కొంది. ఈ నిధులను క్వారంటైన్ కేంద్రాల ఏర్పాటు సహా ఇతర వ్యవహారాల కోసం ఉపయోగించుకోవచ్చని తెలిపింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** రాష్ట్రాలకు రూ. 11,092 కోట్లునిధులు విడుదల

**ఎప్పుడు:** ఏప్రిల్ 3

**ఎవరు:** కేంద్ర హోంశాఖ మంత్రి

**ఎందుకు:** ఎస్డీఆర్ఎంఎఫ్ కింద

### రాష్ట్రాలకు రూ 17,287 కోట్లు విడుదల

మహమ్మారి కరోనా వైరస్‌పై రాష్ట్రాలు మరింత సమర్థంగా పోరాడేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు రూ. 17,287 కోట్లు విడుదల చేసింది. ఆర్థిక మంత్రిత్వ శాఖ ఏప్రిల్ 3న విడుదల చేసిన ఈ నిధుల్లో 14 రాష్ట్రాలకు సంబంధించి 15వ ఆర్థిక సంఘం సూచించిన మేర ఆదాయ లోటు గ్రాంటు రూ. 6195 కోట్లు కూడా కలిపి ఉన్నాయి. ఆదాయ లోటు గ్రాంట్‌ను ఏపీ, అసోం, హిమచల్ ప్రదేశ్, కేరళ, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, పంజాబ్, సిక్కిం, తమిళనాడు, త్రిపుర, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్‌లకు ఆర్థిక శాఖ మంజూరు చేసింది. ఇక కరోనా మహమ్మారిని దీటుగా కట్టడి చేసేందుకు ఎస్‌డీఆర్ఎమ్ఎఫ్ తొలి వాయిదాగా అన్ని రాష్ట్రాలకు రూ 11,092 కోట్లు విడుదల చేశామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** రాష్ట్రాలకు రూ. 17,287 కోట్లు విడుదల

**ఎప్పుడు:** ఏప్రిల్ 3

**ఎవరు:** కేంద్ర ప్రభుత్వం

**ఎందుకు:** మహమ్మారి కరోనా వైరస్‌పై రాష్ట్రాలు మరింత సమర్థంగా పోరాడేందుకు

## 30 ఏళ్ల కనిష్ఠానికి భారత్ వృద్ధి రేటు: ఫిచ్

భారత ఆర్థిక వృద్ధికి కరోనా వైరస్ మహమ్మారి దెబ్బ గట్టిగానే తగలనుంది. ప్రస్తుత(2020-21) ఆర్థిక సంవత్సరంలో ఇది ఏకంగా 30 ఏళ్ల కనిష్ఠానికి పడిపోవచ్చని రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ అంచనా వేసింది. 2020-21లో వృద్ధి రేటు కేవలం 2 శాతానికి పరిమితం కావొచ్చని పేర్కొంది. గత అంచనాలైన 5.6 శాతాన్ని ఇటీవల మార్చిలో 5.1 శాతానికి కుదించిన ఫిచ్ .. తాజాగా 2 శాతానికి తగ్గించింది. లాక్‌డౌన్‌లతో ప్రపంచ దేశాలను చుట్టుముట్టిన ఆర్థిక మాంద్య ప్రభావాలు భారత్‌పైనా గణనీయంగా ఉండబోతున్నాయని ఏప్రిల్ 3న వివరించింది.

**3.6శాతమే: ఇండియా రేటింగ్స్**

మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీస్ సంస్థ ఇటీవలే 2020లో భారత వృద్ధి రేటు అంచనాలను 5.3 శాతం నుంచి 2.5 శాతానికి తగ్గించేసిన సంగతి తెలిసిందే. అటు ఎస్అండ్‌పీ గ్లోబల్ రేటింగ్స్ సంస్థ 3.5 శాతానికి, ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ సంస్థ 3.6 శాతానికి కుదించాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** 30 ఏళ్ల కనిష్ఠానికి భారత్ వృద్ధి రేటు

**ఎప్పుడు:** ఏప్రిల్ 3

**ఎవరు:** రేటింగ్ ఏజెన్సీ ఫిచ్

**ఎందుకు:** కరోనా వైరస్ మహమ్మారి కారణంగా

## ప్రపంచానికి 4.1 ట్రిలియన్ డాలర్ల నష్టం: ఏడీబీ

కరోనా మహమ్మారి కారణంగా ప్రపంచ దేశాలు 2 నుంచి 4.1 లక్షల కోట్ల డాలర్ల (ట్రిలియన్) దాకా నష్టపోవచ్చని ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) పేర్కొంది. గ్లోబల్ జీడీపీలో ఇది 2.3-4.8 శాతానికి సమానంగా ఉంటుందని వివరించింది. ఈ మేరకు ఏప్రిల్ 3న ఏషియన్ డెవలప్‌మెంట్ అవుట్‌లుక్ (ఏడీవో) నివేదికను విడుదల చేసింది. వర్ధమాన ఆసియా దేశాలు కరోనా వల్ల అత్యధికంగా నష్టపోనున్నాయని తెలిపింది. టూరిజం, వాణిజ్య, రెమిటెన్సులు వంటి విషయాల్లో ప్రపంచ దేశాలతో ఎక్కువగా అనుసంధానమై ఉండటమే ఇందుకు కారణమని పేర్కొంది.

**భారత వృద్ధి రేటు 4 శాతం..**

అంతర్జాతీయంగా హెల్త్ ఎమర్జెన్సీ అమలవుతున్న నేపథ్యంలో ప్రస్తుత(2020-21) ఆర్థిక సంవత్సరం భారత వృద్ధి రేటు 4 శాతానికి పరిమితం కావొచ్చని ఏడీబీ అంచనా వేసింది. కరోనా వైరస్ ప్రతికూల ప్రభావాలు దీర్ఘకాలం కొనసాగిన పక్షంలో ప్రపంచ ఎకానమీ మరింత మాంద్యంలోకి జారిపోతుందని, భారత వృద్ధి ఇంకా మందగించవచ్చని పేర్కొంది. స్థూల ఆర్థిక మూలాలు పటిష్టంగా ఉన్నందువల్ల వచ్చే ఆర్థిక సంవత్సరంలో భారత రికవరీ మరింత పటిష్టంగా ఉండగలదని తెలిపింది. ప్రస్తుతం

ఏడీబీ ప్రెసిడెంట్‌గా మసాత్సుగు అసకావా ఉన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ప్రపంచానికి 4.1 ట్రిలియన్ డాలర్ల నష్టం

**ఎప్పుడు:** ఏప్రిల్ 3

**ఎవరు:** ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ)

**ఎందుకు:** కరోనా మహమ్మారి కారణంగా

## సిడ్బి నుంచి అత్యవసర రుణాలు

చిన్న, మధ్య తరహా సంస్థలకు రూ. కోటి వరకు మూలధన రుణాలుగా అందిస్తున్నట్లు చిన్న పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు (సిడ్బి) ఏప్రిల్ 7న ప్రకటించింది. కరోనా వైరస్ కారణంగా అత్యవసర పరిస్థితులకు సంప్రదనగా 48 గంటల్లోనే ఈ రుణాన్ని అందిస్తామని, ఇందుకు ఎటువంటి తనఖా లేదా హామీ అవసరం లేదని సిడ్బి తెలిపింది. అలాగే, ఎంఎస్ఎంఈలకు రుణ సదుపాయాన్ని రూ.2 కోట్ల వరకు పెంచినట్లు పేర్కొంది.

## భారత్ వృద్ధి రేటు 2 శాతమే: ఇక్రా

కరోనా ప్రభావంలో 2020-21లో భారత్ స్థూల దేశీయోత్పత్తి వృద్ధి రేటు 2 శాతమే ఉంటుందని ఇక్రా రేటింగ్‌స అంచనావేసింది. ''2019-20 ఆర్థిక సంవత్సరం నాల్గవ త్రైమాసికంలో (జనవరి-మార్చి) భారత్ జీడీపీలో వద్ధిలేకపోగా 4.5 శాతం క్షీణత నమోదయ్యే వీలుంది. అయితే క్రమంగా కోలుకుని 2020-21లో 2 శాతం వృద్ధిని నమోదుచేసుకోవచ్చు'' అని పేర్కొంది.

**కేంద్రానికి అదనంగా రూ.5 లక్షల కోట్లు కావాలి**

కరోనా వైరస్ కారణంగా ఆర్థిక ప్రతికూలతలను అధిగమించేందుకు ప్రజలు, వ్యాపార సంస్థలకు సాయం అందించేందుకు గాను కేంద్ర ప్రభుత్వ జీడీపీలో 2-2.5 శాతం లేదా రూ.4-5 లక్షల కోట్ల మేర అదనంగా రుణాలు సమీకరించుకోవాల్సిన అవసరం ఉందని కేంద్ర ఆర్థిక శాఖ మాజీ కార్యదర్శి సుభాష్‌చంద్ర గార్గ్ పేర్కొన్నారు. ఈ మొత్తాన్ని మార్కెట్ నుంచి కాకుండా ఆర్‌బీఐ నుంచి నేరుగా రుణాల రూపంలో తీసుకోవాలని, ఇందుకోసం ద్రవ్య బాధ్యత, బడ్జెట్ నిర్వహణ చట్టం (ఎఫ్ఆర్‌బీఎం)ను సవరించాలని గార్గ్ సూచించారు.

# సైన్స్ అండ్ టెక్నాలజీ

## కరోనా నుంచి రక్షణకు డీఆర్‌డీవో బయోసూట్ రూపకల్పన

కరోనా బాధితులకు చికిత్స అందించే వైద్యులు, ఇతర సిబ్బంది ఆ వైరస్ బారిన పడకుండా ఉండేందుకు డీఆర్‌డీవో వినూత్న

బయోసూట్‌ను రూపొందించింది. పర్సనల్ ప్రొటెక్టివ్ ఎక్విప్‌మెంట్ (పీపీఈ) సూట్‌ను వివిధ డీఆర్‌డీవో లేబొరేటరీలకు చెందిన శాస్త్రవేత్తలు.. టెక్స్‌టైల్, కోటింగ్, నానోటెక్నాలజీ తదితర సాంకేతికతలను పరిశీలించి వినూత్నమైన కోటింగ్ ద్వారా ఈ సూట్ తయారుచేశారు. ఈ సూట్‌లను అధిక మొత్తంలో ఉత్పత్తి చేసి, వైద్యులు, ఇతర సిబ్బందిని కరోనా నుంచి కాపాడేందుకు ఎంతగానో శ్రమిస్తున్నట్టు డీఆర్‌డీవో ఏప్రిల్ 2న వెల్లడించింది. కుసుంఘర్ ఇండస్ట్రీస్ అనే సంస్థ ఈ సూట్ తయారీకి సంబంధించిన ముడి సరుకు సహా, కోటింగ్ మెటీరియల్ ఉత్పత్తి చేయడమే కాకుండా, పూర్తి సూట్‌ను కూడా తయారు చేస్తున్నట్టు వెల్లడించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** బయోసూట్ రూపకల్పన

**ఎప్పుడు:** ఏప్రిల్ 2

**ఎవరు:** డీఆర్‌డీవో

**ఎందుకు:** కరోనా నుంచి రక్షణకు

## డీఆర్‌డీవోలో శానిటైజింగ్ యంత్రాల అభివృద్ధి

కరోనా వైరస్‌పై యుద్ధంలో భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) మరో ముందడుగు వేసింది. వేర్వేరు ఉపరితలాల నుంచి వైరస్‌లను తొలగించేందుకు పూర్తి స్వదేశీ టెక్నాలజీతో శానిటైజింగ్ యంత్రాలను అభివృద్ధి చేసింది. ఢిల్లీలోని డీఆర్‌డీవో సంస్థ 'ద సెంటర్ ఫర్ ఫైర్ ఎక్స్‌ప్లోజివ్ మేనేజ్‌మెంట్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సేఫ్టీ (సీఎఫ్ఈఈఎస్)'అభివృద్ధి చేసిన ఈ యంత్రాల్లో ఒకటి అవసరమైన చోటుకు మోసుకెళ్లేది కాగా, రెండోది చక్రాలపై ఉంచి తరలించగలిగేది. మంటలు ఆర్పేందుకు పనికొచ్చే యంత్రాలను రీడిజైనింగ్ చేయడం ద్వారా తాము ఈ శానిటైజింగ్ యంత్రాలను అభివృద్ధి చేసినట్లు డీఆర్‌డీవో ఏప్రిల్ 3న వెల్లడించింది. ప్రస్తుతం డీఆర్‌డీవో డైరెక్టర్‌గా జి.సతీశ్‌రెడ్డి ఉన్నారు.

## కువైట్‌లో అత్యవసర క్షమాభిక్ష

కరోనా విజృంభిస్తోన్న ప్రస్తుత తరుణంలో కువైట్ దేశం సంచలన నిర్ణయం తీసుకుంది. తమ దేశంలో అక్రమంగా నివసిస్తోన్న, చిల్లర నేరాలకు పాల్పడిన విదేశీయులకు క్షమాభిక్ష పెడుతున్నట్లు ప్రకటించింది. స్వచ్ఛందంగా ముందుకు వస్తే వారందరినీ వారి మాతృదేశాలకు పంపేందుకు ఉచితంగా విమాన టికెట్లు ఇవ్వాలని నిర్ణయించింది. ఏప్రిల్ 1 నుంచి దరఖాస్తులకు అవకాశం కల్పించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** పూర్తి స్వదేశీ టెక్నాలజీతో శానిటైజింగ్ యంత్రాల అభివృద్ధి

**ఎప్పుడు:** ఏప్రిల్ 3

**ఎవరు:** భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో)

**ఎందుకు:** కరోనా వైరస్‌పై పోరుకు

## ఐఐటీ హైదరాబాద్‌లో జీవన్‌లైట్ వెంటిలేటర్ రూపకల్పన

కరోనా వైరస్ సోకిన వారికి చికిత్స అందించేందుకు అవసరమైన మాస్కులు, వెంటిలేటర్ల తయారీకి సంబంధించిన నమూనాలపై అనేక పరిశోధనలు జరుగుతున్నాయి. ఇటీవల తక్కువ ఖర్చుతో తయారయ్యే 'బ్యాగ్ వాల్వ్ మాస్క్'ను డిజైన్ చేసిన ఐఐటీ హైదరాబాద్.. తాజాగా 'జీవన్‌లైట్' పేరుతో అత్యవసర సమయాల్లో ఉపయోగించే వెంటిలేటర్‌ను తయారు చేసింది. ఐఐటీ అనుబంధ సెంటర్ ఫర్ హెల్త్‌కేర్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ (సీఎఫ్‌హెచ్ఈ)కి చెందిన ఏరోబయోసిస్ ఇన్నోవేషన్స్ అనే స్టార్టప్ కంపెనీ ఈ వెంటిలేటర్‌ను రూపొందించింది. తక్కువ ఖర్చుతో తయారయ్యే ఈ ఎమర్జెన్సీ వెంటిలేటర్‌లో అనేక అత్యాధునిక ఫీచర్లు ఉన్నట్లు ఏరోబయోసిస్ చెబుతోంది. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స (ఐఓటీ) ఆధారంగా పనిచేసే ఈ వెంటిలేటర్ ను విద్యుత్ సౌకర్యం లేని మారుమూల ప్రాంతాల్లోనూ బ్యాటరీ ద్వారా వాడొచ్చు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** జీవన్‌లైట్ పేరుతో వెంటిలేటర్ రూపకల్పన

**ఎప్పుడు:** ఏప్రిల్ 3

**ఎవరు:** ఐఐటీ హైదరాబాద్

**ఎందుకు:** కరోనా వైరస్ సోకిన వారికి చికిత్స అందించేందుకు

## వుహాన్ పేరుతో ఉప్రగ్రహం రూపకల్పన

రోదసి ఆధారిత 'ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స' (ఐవోటీ) ప్రాజెక్ట్ కోసం డ్రాగన్ దేశం చైనా 2020, ఏప్రిల్ రెండు ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపనుంది. ఈ రెండు ఉపగ్రహాలలో ఒక ఉపగ్రహానికి 'వుహాన్'గా నామకరణం చేసినట్లు చైనా అధికార వార్తా సంస్థ షిన్హువా ఏప్రిల్ 3న తెలిపింది. క్వాయిజౌ-1ఏ అనే రాకెట్ ద్వారా ఈ రెండు ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టనున్నారు. జింగ్‌యున్ ఇంజినీరింగ్ ప్రాజెక్టులో భాగంగా భూమికి దిగువ కక్ష్యలో ప్రవేశపెట్టే మొత్తం 80 ఉపగ్రహాల్లో ఇవి మొదటివి. సముద్రాలు, అడవులు, ఇంజినీరింగ్ యంత్రాల కమ్యూనికేషన్ల కోసం ఈ ఉపగ్రహాలను రూపొందించారు.

**వుహాన్ పేరు ఎందుకు...**

కోవిడ్-19 మహమ్మారి తొలిసారి చైనాలోని వుహాన్‌లోనే వెలుగుచూసింది. అక్కడి సముద్ర ఆహార మార్కెట్లో పుట్టిన ఈ వైరస్ నేటికి పది లక్షల మందికిపైగా సోకింది. అయితే వుహాన్‌లోనే చైనా అంతరిక్ష పరిశోధన సంస్థ (సీఏఎస్ఐసీ)కి చెందిన

సంజియాంగ్ సంస్థ ఉంది. కరోనా వైరస్ భయం ఉన్నప్పటికీ ఇక్కడి సిబ్బంది శ్రమించి ఉపగ్రహాన్ని రూపొందించారు. అందుకే దానికి 'వుహాన్' అని పేరు పెట్టారని షిన్హువా వెల్లడించింది. ఏప్రిల్ 2నాటికి చైనాలో 81,620 కొవిడ్-19 కేసులు నమోదు కాగా 3,322 మంది మృతిచెందారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** వుహాన్ పేరుతో ఉప్రగ్రహం రూపకల్పన

**ఎప్పుడు:** ఏప్రిల్ 3

**ఎవరు:** చైనా అంతరిక్ష పరిశోధన సంస్థ (సీఏఎస్ఐసీ)

**ఎందుకు:** రోదసి ఆధారిత 'ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స (ఐవోటీ) ప్రాజెక్ట్ కోసం

## ఉత్తర రైల్వే పీపీఈ నమూనాలకు డీఆర్‌డీవో ఆమోదం

ఉత్తర రైల్వే వర్క్‌షాపులో రూపొందించిన రెండు వ్యక్తిగత రక్షణ పరికరాల(పీపీఈ) నమూనాలకు భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీవో) ఆమోదం తెలిపింది. దీంతో రైల్వే యూనిట్లలో వీటి ఉత్పత్తికి మార్గం సుగమమైంది. శరీర భాగాల్లో రక్తం, ఇతర స్రావాల ప్రసరణ కోసం ఉపయోగించే ఈ పరికరాలను కరోనా వైరస్ బాధితులకు చికిత్స అందిస్తున్న రైల్వే ఆసుపత్రుల్లో ఉపయోగించనున్నారు.

**కరోనా గుర్తింపునకు సరికొత్త యాప్..**

కరోనా వైరస్ సోకిన లక్షణాలు కలిగిన వారిని ట్రాక్ చేయడం కోసం లండన్‌లో ప్రత్యేకంగా కోవిడ్ సిమ్టమ్ ట్రాకర్ అనే యాప్‌ను అభివృద్ధి చేశారు. గయ్స్ అండ్ సెయింట్ థామస్ ఎన్‌హెచ్‌ఎస్ ఫౌండేషన్ ట్రస్ట్, ఎన్ఐహెచ్ఆర్ బయోమెడికల్ రిసెర్చ్ సెంటర్, హెల్త్‌కేర్ స్టార్టప్-జో గ్లోబల్ లిమిటెడ్ సహకారంతో కింగ్స కాలేజ్ లండన్ బందం ఈ యాప్ ను రూపొందించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఉత్తర రైల్వే పీపీఈ నమూనాలకు ఆమోదం

**ఎప్పుడు:** ఏప్రిల్ 4

**ఎవరు:** భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీవో)

**ఎందుకు:** కరోనా వైరస్ బాధితులకు చికిత్స అందించేందుకు

## తొలిసారిగా పులికి కరోనా వైరస్

ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా వైరస్ మొట్టమొదటిసారి నాలుగేళ్ల పులికి సోకింది. అమెరికాలోని న్యూయార్క్‌లో ఉన్న బ్రాంక్స్ జంతుప్రదర్శనశాలలోని నదియా అనే ఆడపులి (4) ఈ వైరస్ బారిన పడింది. ఈ విషయాన్ని అమెరికా ఫెడరల్ అధికారులు

ఏప్రిల్ 5న ప్రకటించారు. రోజూ నదియా బాగోగులు చూసే ఉద్యోగి ద్వారా ఈ వైరస్ సోకినట్టుగా వైల్డ్ లైఫ్ సొసైటీ అధికారులు భావిస్తున్నారు. బ్రాంక్స్ జూపార్కులో నదియాతోపాటు మరో ట్విన్ స్టిసర్ అజుల్, రెండు అముర్ పులులతోపాటు మూడు ఆఫ్రికన్ సింహాలు కూడా అనారోగ్యానికి గురయ్యాయి. బ్రాంక్స్ జూపార్కును మార్చి 16వతేదీ నుంచి మూసివేశారు. పెంపుడు జంతువులు, పశువుల్లో కరోనా వైరస్ ప్రబలడం కొత్త ప్రశ్నలను లేవనెత్తుతుందని జూపార్కు డైరెక్టరు జిమ్ బ్రెహేనీ చెప్పారు.

**పిల్లికి కూడా...**

కరోనా వైరస్ జంతువుల నుంచి మనుషులకు సంక్రమిస్తుందనడానికి ఆధారాలు లేనప్పటికీ, పెంపుడు జంతువుల యజమానుల నుంచి వాటికి సోకే అవకాశం వుందని జంతు నిపుణులు అంటున్నారు. ఉదాహరణకు బెల్జియంలో ఒక పిల్లికి, హాంకాంగ్ లో రెండు శునకాలకు వాటి యజమానుల నుంచి కరోనా వైరస్ సోకిన విషయాన్ని వీరు గుర్తు చేస్తున్నారు.

## ఇవర్‌మెక్టిన్‌తో కరోనాకు చెక్: మొనాశ్ వర్సిటీ

ప్రాణాంతక కరోనా వైరస్‌ను ఇవర్‌మెక్టిన్ అనే మందు 48 గంటల్లోనే మట్టుబెడుతున్నట్లు మొనాశ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు నిర్వహించిన ఒక అధ్యయనం వెల్లడించింది. శరీరంలోని పరాన్న జీవులను చంపేందుకు ఈ మందును చాలాకాలంగా వాడుతుండగా ఆస్ట్రేలియాలోని మొనాశ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు దీన్ని కోవిడ్-19పై ప్రయోగించారు. పరిశోధనశాలలో పెంచిన కరోనా వైరస్‌పై ఈ మందును ప్రయోగించినప్పుడు ఒకే ఒక్క డోస్‌తో వైరస్ 48 గంటల్లో మరణించినట్లు ఈ పరిశోధనలకు నేతతంవ్ వహించిన డాక్టర్ కై ల్ వాగ్‌స్టాఫ్ తెలిపారు. ఈ మందు పరిశోధనశాలలో కరోనా వైరస్‌తోపాటు డెంగీ, ఇన్‌ఫ్లూయెంజా, జికా, హెచ్ఐవీ వైరస్‌లపై కూడా ప్రభావం చూపిందని చెప్పారు. 24 గంటల తరువాతే ప్రభావం కనిపించడం మొదలైందని పేర్కొన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఇవర్‌మెక్టిన్‌తో కరోనాకు చెక్

**ఎప్పుడు:** ఏప్రిల్ 6

**ఎవరు:** మొనాశ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు

**ఎక్కడ :** ఆస్ట్రేలియా

## గ్రిఫిత్ వర్సిటీతో ఇమ్యునోలాజికల్స్ ఒప్పందం

కరోనా వైరస్ వ్యాక్సిన్ పరిశోధన, అభివృద్ధి కోసం ఆస్ట్రేలియాకు చెందిన గ్రిఫిత్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ వెల్లడించింది. పోలియో వంటి వైరస్‌ల టీకాల రూపకల్పనలో వాడిన కోడాన్ డీ-ఆప్టిమైజేషన్ టెక్నాలజీ ఉపయోగించి కరోనా వ్యాక్సిన్‌ను రూపొందించనున్నట్లు సంస్థ ఎండీ కే ఆనంద్ కుమార్ ఏప్రిల్ 7న తెలిపారు.

పరిశోధన పూర్తయ్యాక భారత్‌లో దశలవారీగా క్లినికల్ ట్రయల్స్ నిర్వహించనున్నట్లు వివరించారు. జికా వైరస్ వ్యాక్సిన్ పరిశోధన, అభివృద్ధి కోసం ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ ఇప్పటికే గ్రిఫిత్ యూనివర్సిటీతో కలిసి పనిచేస్తోంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఆస్ట్రేలియాకు చెందిన గ్రిఫిత్ యూనివర్సిటీతో ఒపంప్పదం

**ఎప్పుడు:** ఏప్రిల్ 7

**ఎవరు:** ఇండియన్ ఇమ్యునోలాజికల్స్

**ఎందుకు:** కరోనా వైరస్ వ్యాక్సిన్ పరిశోధన, అభివృద్ధి కోసం

## ఒకరి నుంచి 406 మందికి కరోనా: ఆరోగ్య శాఖ

భౌతిక దూరం పాటించకపోతే ఒక్కో కోవిడ్ రోగి నెల రోజుల్లో కనీసం 406 మందికి వ్యాధిని అంటిస్తాడని ఐసీఎంఆర్ అధ్యయనంలో వెల్లడైంది. ఈ విషయాన్ని కేంద్ర ఆరోగ్య శాఖ జాయింట్ సెక్రటరీ లవ్ అగర్వాల్ ఏప్రిల్ 7న వెల్లడించారు. ఒక రోగి నుంచి ఎంతమందికి రోగం వ్యాప్తి చెందుతుందనేదాన్ని ఆర్-నాట్‌గా వ్యవహరిస్తారని, కోవిడ్-19 విషయంలో ఆర్-నాట్ 1.5 నుంచి 4.0 మధ్య ఉన్నట్లు అధ్యయనంలో తేల్చారని వివరించారు. ఆర్-నాట్ 2.5 మాత్రమే ఉందని అనుకున్నా భౌతిక దూరం పాటించకపోతే ఒక్కో రోగి నెల రోజుల్లో 406 మందికి వ్యాధిని వ్యాపింపజేస్తాడని ఆయన లెక్కకట్టారు. భౌతిక దూరాన్ని కచ్చితంగా పాటించి రోగి కదలికలను 75 శాతం వరకూ నియంత్రించగలిగితే మాత్రం ఒక్కో రోగి నుంచి మరో 2.5 మందికి మాత్రమే వ్యాప్తి చెందుతుందని అన్నారు.

### ఊపిరితిత్తుల్లో కరోనా లక్ష్యాలు గుర్తింపు

కరోనా వైరస్ ఊపిరితిత్తుల్లో ఏయే కణాలపై దాడులు చేస్తుందో జర్మనీలోని బెర్లిన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ శాస్త్రవేత్తలు గుర్తించారు. శ్వాసకోశ నాళంలోని ప్రొజెనిటర్ కణాలపై కరోనా వైరస్‌లోని రిసెప్టర్ దాడి చేస్తున్నట్లు తాము గుర్తించామని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ ప్రొజెనిటర్ కణాల పైభాగంలో ఉండే వెంట్రుకల్లాంటి నిర్మాణాలు బ్యాక్టీరియాతోపాటు కఫం ఊపిరితిత్తుల నుంచి బయటకు వచ్చేందుకు దోహదపడతాయన్నారు. హైడల్‌బర్గ్ లంగ్ బయో బ్యాంక్ నుంచి సేకరించిన 12 మంది ఊపిరితిత్తుల కేన్సర్ రోగుల నమూనాలతో తాము పరిశోధనలు చేశామని, అంతేకాకుండా ఆరోగ్యవంతుల శ్వాసకోశంలో ఉండే కణాలను కూడా పరిశీలించామని పేర్కొన్నారు. సుమారు 60 వేల కణాల జన్యుక్రమాలను పరిశీలించినప్పుడు కొన్ని ప్రత్యేకమైన ప్రొజెనిటర్ కణాలు కరోనా వైరస్ అతుక్కోగల రిసెప్టర్ల తయారీకి కీలకమని గుర్తించామని వివరించారు. దీనికి సంబంధించిన పరిశోధన వివరాలు ఈఎంబీవో జర్నల్ తాజా సంచికలో ప్రచురితమయ్యాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఊపిరితిత్తుల్లో కరోనా లక్ష్యాలు గుర్తింపు

**ఎప్పుడు:** ఏప్రిల్ 8

**ఎవరు:** జర్మనీలోని బెర్లిన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ శాస్త్రవేత్తలు

### కరోనా వైరస్ జన్యుక్రమం నమోదు

ప్రాణాంతక మహమ్మారి కరోనా వైరస్‌ను క్షుణ్ణంగా అర్థం చేసుకునేందుకు హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ), ఢిల్లీలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జినోమిక్స్ అండ్ ఇంటిగ్రేటివ్ బయాలజీ (ఐజీఐబీ)లు జన్యుక్రమ నమోదును చేపట్టాయి. అన్నీ సవ్యంగా సాగితే ఒకట్రెండు వారాల్లోనే కనీసం 5 ఐసోలేట్ వైరస్‌ల జన్యుక్రమాల నమోదు పూర్తి చేస్తామని సీసీఎంబీ డైరెక్టర్ డాక్టర్ రాకేశ్ మిశ్రా ఏప్రిల్ 8న తెలిపారు. జన్యుక్రమాన్ని పూర్తిగా అర్థం చేసుకుంటే ఈ వైరస్ ఎప్పుడు.. ఎలా పుట్టింది.. ఎలా పరిణమించిందన్న విషయాలు తెలుస్తాయని, తద్వారా భవిష్యత్తులో ఈ రకమైన వైరస్‌లను అడ్డుకోవడం సాధ్యమవుతుందని వివరించారు.

కరోనా బారిన పడ్డ వ్యక్తి నుంచి వేరు చేసిన వైరస్‌ను ఐసోలేట్ అంటారు. వైరస్ పూర్తి జన్యుక్రమాన్ని తెలుసుకోవాలంటే బోలెడన్ని ఐసొలేట్‌ల జన్యుక్రమాలు అవసరమవుతాయి. ఎంత ఎక్కువ సంఖ్యలో ఐసొలేట్ జన్యుక్రమాలు ఉంటే.. అంత కచ్చితత్వంతో జన్యుక్రమాన్ని నమోదు చేయొచ్చు. ఆ వైరస్ గురించి అధ్యయనం చేయొచ్చు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** కరోనా వైరస్ జన్యుక్రమం నమోదు

**ఎప్పుడు:** ఏప్రిల్ 8

**ఎవరు:** సీసీఎంబీ, ఐజీఐబీ

**ఎందుకు:** ప్రాణాంతక మహమ్మారి కరోనా వైరస్‌ను క్షుణ్ణంగా అర్థం చేసుకునేందుకు

## క్రీడలు

### థాయ్‌లాండ్ వెయిట్‌లిఫ్టింగ్ సమాఖ్యపై నిషేధం

నిర్ణీత సంఖ్యలో కంటే ఎక్కువగా వెయిట్‌లిఫ్టర్లు డోపింగ్‌లో దొరికిపోవడంతో... థాయ్‌లాండ్, మలేసియా వెయిట్‌లిఫ్టింగ్ సమాఖ్యలపై అంతర్జాతీయ వెయిట్‌లిఫ్టింగ్ సమాఖ్య (ఐడబ్ల్యూఎఫ్) నిషేధం విధించింది. దీంతో ఈ రెండు దేశాల లిఫ్టర్లు వచ్చే 2021 ఏడాది టోక్యో ఒలింపిక్స్‌కు దూరం కానున్నారు. థాయ్‌లాండ్‌పై మూడేళ్ల నిషేధం విధించడంతోపాటు 2 లక్షల డాలర్ల జరిమానా వేశామని... మలేసియాపై ఏడాదికాలం నిషేధం విధించామని ఐడబ్ల్యూఎఫ్ తెలిపింది. ఏప్రిల్ 1న నిషేధానికి సంబంధించిన సమాచారం థాయ్‌లాండ్, మలేసియా వెయిట్‌లిఫ్టింగ్ సమాఖ్యలకు ఇచ్చామని, నిషేధంపై కోర్టు ఆఫ్ ఆర్బిట్రేషన్ ఆఫ్ స్పోర్ట్ (సీఏఎస్)లో అప్పీల్ చేసుకునేందుకు 21 రోజుల గడువు ఉందని వెల్లడించింది. 2018 ప్రపంచ

చాంపియన్ షిప్‌లో థాయ్‌లాండ్‌కు చెందిన తొమ్మిది మంది లిఫ్టర్లు డోపింగ్‌లో పట్టుబడ్డారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** థాయ్‌లాండ్, మలేసియా వెయిట్‌లిఫ్టింగ్ సమాఖ్యలపై నిషేధం

**ఎప్పుడు:** ఏప్రిల్ 1

**ఎవరు:** అంతర్జాతీయ వెయిట్‌లిఫ్టింగ్ సమాఖ్య (ఐడబ్ల్యూఎఫ్)

**ఎందుకు:** నిర్ణీత సంఖ్యలో కంటే ఎక్కువగా వెయిట్‌లిఫ్టర్లు డోపింగ్‌లో దొరికిపోవడంతో

## అండర్-17 మహిళల ఫుట్‌బాల్ ప్రపంచకప్ వాయిదా

కరోనా ధాటికి మరో మెగా ఈవెంట్ వాయిదా పడింది. భారత్ వేదికగా జరగాల్సిన అండర్-17 మహిళల ఫుట్‌బాల్ ప్రపంచకప్‌ను వాయిదా వేస్తున్నట్లు అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య (ఫిఫా) ఏప్రిల్ 4న ప్రకటించింది. ప్రాణాంతక వైరస్ కారణంగానే 2020, నవంబర్ 2 నుంచి 21 వరకు జరగాల్సిన ప్రపంచకప్ టోర్నీని నిలిపివేస్తున్నామని 'ఫిఫా కాన్ఫెడరేషన్స్ వర్కింగ్ గ్రూప్' వెల్లడించింది. కొత్త తేదీలను తర్వాత ప్రకటిస్తామని పేర్కొంది. కాగా 'ఫిఫా' నిర్ణయాన్ని అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్‌ఎఫ్) స్వాగతించింది.

షెడ్యూల్ ప్రకారం ప్రపంచకప్ మ్యాచ్‌లకు కోల్‌కతా, గువాహటి, భువనేశ్వర్, అహ్మదాబాద్, నవీ ముంబై నగరాలు ఆతిథ్యమివ్వాల్సింది. మొత్తం 16 జట్లు తలపడే టోర్నీలో... ఆతిథ్య జట్టు హోదాలో భారత్ నేరుగా అర్హత పొందింది. అండర్-17 మహిళల ప్రపంచకప్‌లో పాల్గొనడం భారత్‌కిదే తొలిసారి కావడం విశేషం.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** అండర్-17 మహిళల ఫుట్‌బాల్ ప్రపంచకప్ వాయిదా

**ఎప్పుడు:** ఏప్రిల్ 4

**ఎవరు:** అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య (ఫిఫా)

**ఎక్కడ :** భారత్

**ఎందుకు:** కరోనా మహమ్మారి శరవేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో

## ఇండోనేసియా ఓపెన్ రద్దు: బీడబ్ల్యూఎఫ్

ప్రపంచ వ్యాప్తంగా కరోనా వైరస్ ఉత్పాతం కొనసాగుతుండటంతో... 2020, జూలై వరకు అంతర్జాతీయ టోర్నమెంట్‌లను రద్దు చేస్తున్నట్లు ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) ప్రకటించింది. టోర్నీ ఆతిథ్య సంఘాలతో, ఆయా దేశాల సమాఖ్యలతో చర్చించాకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఏప్రిల్ 6న తెలిపింది. రద్దయిన టోర్నీల్లో ఆస్ట్రేలియన్ ఓపెన్ (జూన్ 2-7), థాయ్‌లాండ్

ఓపెన్ (జూన్ 9-14), ఇండోనేసియా ఓపెన్ (జూన్ 16-21), రష్యా ఓపెన్ (జూలై 7-12) ఉన్నాయి.

**షూటింగ్ వరల్డ్‌కప్‌లు కూడా...**

మరోవైపు మే నెలలో భారత్‌లో జరగాల్సిన రెండు ప్రపంచకప్ టోర్నమెంట్‌లను... మ్యూనిచ్, బాకు నగరాల్లో జూన్‌లో జరగాల్సిన రెండు ప్రపంచకప్ టోర్నమెంట్‌లను రద్దు చేస్తున్నట్లు అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య తెలిపింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** 2020, జూలై వరకు అంతర్జాతీయ టోర్నమెంట్‌లు రద్దు

**ఎప్పుడు:** ఏప్రిల్ 6

**ఎవరు:** ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్)

**ఎందుకు:** ప్రపంచ వ్యాప్తంగా కరోనా వైరస్ ఉత్పాతం కొనసాగుతుండటంతో

## విజ్డన్ అత్యుత్తమ క్రికెటర్‌గా బెన్ స్టోక్స్

2019 ఏడాది అత్యద్భుత ప్రదర్శనతో ప్రపంచ క్రికెట్‌ను శాసించిన ఇంగ్లండ్ టాప్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్ ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఎంపికయ్యాడు. 2019 సంవత్సరానికిగాను 'లీడింగ్ క్రికెటర్ ఆఫ్ ద వరల్డ్'గా స్టోక్స్‌ను ఎంపిక చేసినట్లు విజ్డన్ క్రికెటర్స్ అల్మనాక్ ఏప్రిల్ 8న ప్రకటించింది. 2005లో ఆండ్రూ ఫ్లింటాఫ్ తర్వాత ఒక ఇంగ్లండ్ ఆటగాడు దీనికి ఎంపిక కావడం ఇదే మొదటిసారి. వరుసగా గత మూడు సంవత్సరాలు లీడింగ్ క్రికెటర్‌గా కోహ్లి ఎంపిక కాగా... ఇప్పుడు స్టోక్స్ ఆ స్థానంలోకి వచ్చాడు. ఇంగ్లండ్ తొలిసారి వన్డే వరల్డ్ కప్ గెలుచుకోవడంలో కీలకపాత్ర పోషించిన స్టోక్స్... ఫైనల్లోనూ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. హెడింగ్లీలో జరిగిన యాషెస్ సిరీస్ మూడో టెస్టులో 135 పరుగులు చేసి ఇంగ్లండ్‌కు సంచలన విజయం అందించాడు.

**మహిళల విభాగంలో ఎలీస్ పెర్రీ..**

మహిళల విభాగంలో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ ఎలీస్ పెర్రీ ఉత్తమ ప్లేయర్‌గా ఎంపికైంది. 2016లోనూ ఇదే అవార్డుకు ఎంపికైన పెర్రీ...రెండుసార్లు ఈ పురస్కారానికి ఎంపికైన తొలి మహిళా క్రికెటర్‌గా నిలిచింది. యాషెస్ టెస్టు రెండు ఇన్నింగ్సలలో సెంచరీ, అర్ధసెంచరీ చేయడంతో పాటు వన్డేల్లో 73 సగటుతో, టి20ల్లో 150 సగటుతో పరుగులు సాధించింది. మరో 27 వికెట్లు కూడా పడగొట్టింది. టి20ల్లో వరల్డ్ లీడింగ్ క్రికెటర్ గా వెస్టిండీస్ ఆల్‌రౌండర్ రసెల్ ఎంపికయ్యాడు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** 2019 ఏడాదిగాను 'లీడింగ్ క్రికెటర్ ఆఫ్ ద వరల్డ్'గా ఎంపిక

**ఎప్పుడు:** ఏప్రిల్ 8

**ఎవరు:** బెన్ స్టోక్స్

# వార్తల్లో వ్యక్తులు

## కరోనాతో గ్రామీ అవార్డు గ్రహిత ష్లెసింగర్ మృతి

ప్రముఖ పాటల రచయిత, గాయకుడు, గ్రామీ, ఎమ్మీ అవార్డు గ్రహిత ఆడమ్ ష్లెసింగర్(52) కరోనా సమస్యతో ఏప్రిల్ 1న కన్నుమూశారు. అమెరికాలోని న్యూయార్క్ సిటీలో 1961, అక్టోబర్ 31న జన్మించిన... ఆడమ్ 1995లో ఫౌంటైన్స్ ఆఫ్ వేన్ అనే రాక్ బ్యాండ్‌ను స్థాపించారు. హాంక్స్ చిత్రం 'దట్ థింగ్ యు డు' చిత్రానికి పాటల రచయితగా పనిచేశారు. ఈ చిత్రం ఆస్కార్, గోల్డెన్ గ్లోబ్ అవార్డుకు ఎంపికై ంది. ఆడమ్ గోల్డెన్ గ్లోబ్ అవార్డుతోపాటు అన్ని ప్రధాన అవార్డును సొంతం చేసుకున్నారు. 2009 లో 'ఎ కోల్బర్ట్ క్రిస్మస్'కి ఆడమ్ గ్రామీ అవార్డు దక్కించుకున్నారు.

**క్విక్ రివ్యూ:**

ఏమిటి కరోనాతో గ్రామీ అవార్డు గ్రహిత మతి

**ఎప్పుడు:** ఏప్రిల్ 1

**ఎవరు:** ఆడమ్ ష్లెసింగర్(52)

**ఎక్కడ :** న్యూయార్క్, అమెరికా

**ఎందుకు:** కరోనా సమస్యతో

## డీఎల్ఎస్ సూత్రధారి లూయిస్ ఇక లేరు

అంతర్జాతీయ క్రికెట్‌కు 'డక్‌వర్త్ లూయిస్ పద్ధతి' (డీఎల్ఎస్)ని పరిచయం చేసిన ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ టోనీ లూయిస్(78) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న లూయిస్ ఏప్రిల్ 1న తుదిశ్వాస విడిచారని ఇగ్లండ్-వేల్స్ క్రికెట్ బోర్డు(ఈసీబీ) ప్రకటించింది. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని స్వాన్‌సీలో 1938, జూలై 6న జన్మించిన లూయిస్.. ఇంగ్లండ్ క్రికెట్ జట్టు కెప్టెన్‌గా, మెరిల్‌బోన్ క్రికెట్ క్లబ్(ఎంసీసీ) అధ్యక్షుడిగా సేవలందించారు. అలాగే జర్నలిస్టుగానూ సేవలందించారు. 1990వ దశకంలో బీబీసీ టెలివిజన్ కామెంటేటర్‌గా ఆయన పనిచేశారు. లూయిస్ సాగించిన శోధనలకు, సాధించిన ఆవిష్కరణలకు గుర్తింపుగా ఇంగ్లండ్ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక 'ఎంబీఈ' (మెంబర్ ఆఫ్ ద ఆర్డర్ ఆఫ్ ద బ్రిటీష్ ఎంపైర్) పురస్కారంతో ఆయనను సత్కరించింది.

**డక్‌వర్త్ లూయిస్ పద్ధతి...**

క్రికెట్‌లో వర్షం కారణంగా మ్యాచ్‌లు ఆగిపోతే డక్‌వర్త్ లూయిస్ పద్ధతినే అనుసరించి విజేతను తేలుస్తారు. 1997లో ఫ్రాంక్ డక్‌వర్త్‌తో కలిసి టోనీ లూయిస్ ఈ పద్ధతిని ప్రతిపాదించారు. 1999లో అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) ఈ విధానాన్ని అధికారికంగా అమల్లోకి తెచ్చింది.

దనంతర కాలంలో ఈ పద్ధతికి ఆస్ట్రేలియన్ ప్రొఫెసర్ స్టీవెన్ స్టెర్న్ మెరుగులు దిద్దడంతో అతని పేరు కూడా కలిపి 2014 నుంచి డక్‌వర్త్-లూయిస్-స్టెర్న్ (డీఎల్ఎస్)గా వ్యవహరిస్తున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** డీఎల్ఎస్ సూత్రధారి కన్నుమూత

**ఎప్పుడు:** ఏప్రిల్ 1

**ఎవరు:** టోనీ లూయిస్(78)

**ఎక్కడ :** ఇగ్లండ్

**ఎందుకు:** అనారోగ్యం కారణంగా

## మాజీ వికెట్ కీపర్ జాక్ ఎడ్వర్డ్స్ కన్నుమూత

న్యూజిలాండ్ క్రికెట్‌లో బిగ్ హిట్టర్‌గా ఖ్యాతిగాంచిన మాజీ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ జాక్ ఎడ్వర్డ్స్(64) కన్నుమూశారు. ఎడ్వర్డ్స్ మరణించిన విషయాన్ని ఆ దేశ సెంట్రల్ డిస్ట్రిక్స్ ్రక్రికెట్ అసోసియేషన్ ఏప్రిల్ 6న వెల్లడించింది. అయితే ఆయన మృతికి గల కారణాలు మాత్రం తెలియరాలేదు. కివీస్ క్రికెట్‌లో విధ్వంసకర బ్యాటింగ్‌తో అభిమానుల్ని అలరించిన ఎడ్వర్డ్స్ 1974-85 మధ్య కాలంలో క్రికెట్‌లో తనదైన ముద్రవేశారు. ఆరు టెస్టు మ్యాచ్‌లు, ఎనిమిది అంతర్జాతీయ వన్డేలతోపాటు 64 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లను ఆడాడు. 1978లో ఆక్లాండ్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్‌సల్లోనూ హాఫ్ సెంచరీలు సాధించడం అతని కెరీర్‌లో అత్యుత్తమంగా నిలిచింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** న్యూజిలాండ్ మాజీ వికెట్ కీపర్ కన్నుమూత

**ఎప్పుడు:** ఏప్రిల్ 6

**ఎవరు:** బ్యాట్స్‌మన్ జాక్ ఎడ్వర్డ్స్(64)

## నాస్కామ్ చైర్మన్‌గా యూబీ ప్రవీణ్‌రావు

ఐటీ కంపెనీల సమాఖ్య 'నాస్కామ్' చైర్మన్‌గా 2020-21 ఆర్థిక సంవత్సరానికి ఇన్ఫోసిస్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీవోవో), నాస్కామ్ ప్రస్తుత వైస్ చైర్మన్ యూబీ ప్రవీణ్‌రావు ఎంపికయ్యారు. ప్రస్తుతం ఈ పదవిలో ఉన్న డబ్ల్యూఎన్ఎస్ గ్లోబల్ సర్వీసెస్ గ్రూపు సీఈవో కేశవ్ మురుగేశ్ స్థానంలో ప్రవీణ్‌రావు బాధ్యతలు చేపట్టనున్నారు. మరోవైపు అస్సెంచర్ ఇండియా చైర్‌పర్సన్, సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన రేఖ ఎం మీనన్ నాస్కామ్ వైస్ చైర్‌పర్సన్‌గా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి పనిచేయనున్నారు. వీడియో కాన్ఫరెన్స్ రూపంలో జరిగిన నాస్కామ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఏప్రిల్ 6న ఈ మేరకు నియామక

నిర్ణయాలు తీసుకుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** 2020-21 ఆర్థిక సంవత్సరానికి నాస్కామ్ ఛైర్మన్‌గా ఎంపిక

**ఎప్పుడు:** ఏప్రిల్ 6

**ఎవరు:** యూబీ ప్రవీణ్‌రావు

## కరెంట్ అఫైర్స్ (ఏప్రిల్ 10 - 16, 2020)

# అంతర్జాతీయం

### కోవిడ్-19 ఫండ్‌కు పాక్ 3 మిలియన్ డాలర్ల విరాళం

సార్క్ కోవిడ్-19 ఎమర్జెన్సీ ఫండ్‌కు పాకిస్తాన్ ప్రభుత్వం మూడు మిలియన్ డాలర్లు(రూ.22.81కోట్లు) విరాళం ప్రకటించింది. ఈ మేరకు ఏప్రిల్ 9న పాక్ విదేశాంగ శాఖ ప్రకటించింది. ఈ నిధులకు సంబంధించిన అన్ని ప్రక్రియలు సార్క్ కార్యదర్శి నియంత్రణలోనే ఉండాలని తెలిపింది. అలాగే, నిధుల వినియోగం విషయంలో అన్ని సభ్యదేశాలను సంప్రదించి.. విస్తృతంగా చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని కోరింది. కరోనాపై పోరుకు సార్క్ దేశాలు 'కోవిడ్-19 ఎమర్జెన్సీ ఫండ్'ను ఏర్పాటు చేయాలని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపాదించిన విషయం తెలిసిందే. భారత్ తరఫున ఈ ఫండ్ కోసం కోటి డాలర్లను(రూ.73.95 కోట్లు) మోదీ విరాళంగా ప్రకటించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** కోవిడ్-19 ఫండ్‌కు 3 మిలియన్ డాలర్ల విరాళం

**ఎప్పుడు:** ఏప్రిల్ 9

**ఎవరు:** పాకిస్తాన్ ప్రభుత్వ

**ఎందుకు:** కరోనాపై పోరుకు

### చమురు ఉత్పత్తి కోతకు ఒపెక్ దేశాలు అంగీకారం

రోజుకు 10 మిలియన్ బ్యారెళ్ల మేర (బీపీడీ) చమురు ఉత్పత్తిని తగ్గించేందుకు ఒపెక్, భాగస్వామ్య దేశాలు అంగీకారం తెలిపాయి. ఈ విషయాన్ని పెట్రోలియం ఎగుమతి దేశాల సమాఖ్య ఒపెక్ ఏప్రిల్ 10న వెల్లడించింది. డిమాండ్ పడిపోయిన నేపథ్యంలో క్రూడాయిల్ ధరలు మరింత పతనమై, తమ ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలకుండా ముడిచమురు ఉత్పత్తి దేశాలు తాజా నిర్ణయం తీసుకున్నాయని... ఇందుకు సంబంధించి ఒపంద్పదం కుదుర్చుకున్నాయని పేర్కొంది. ఈ ఒపంద్పదం ప్రకారం.. 2020, జులై వరకు రోజుకు 10 మిలియన్ బ్యారెళ్లు, ఆ తర్వాత నుంచి ఏడాది చివరి వరకు రోజుకు 8 మిలియన్ బ్యారెళ్లు, 2021 ప్రారంభం నుంచి 16 నెలల వరకు రోజుకు 6 మిలియన్ బ్యారెళ్లు చొప్పున ఉత్పత్తిని తగ్గించుకోవాల్సి ఉంటుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** రోజుకు 10 మిలియన్ బ్యారెళ్ల (బీపీడీ) చమురు ఉత్పత్తిని తగ్గించేందుకు అంగీకారం

**ఎప్పుడు:** ఏప్రిల్ 10

**ఎవరు:** ఒపెక్, భాగస్వామ్య దేశాలు

**ఎందుకు:** చమురు ఉత్పత్తుల డిమాండ్ పడిపోయిన నేపథ్యంలో

## కరోనాను ఎదుర్కొనే సన్నద్ధత సూచీలో భారత్‌కు అగ్రస్థానం

కరోనా మహమ్మారిని ఎదుర్కోవడంలో మన దేశం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తోంది. అమెరికా, బ్రిటన్ తదితర అగ్ర రాజ్యాల కంటే భారత్ ఎంతో మెరుగైన పనితీరు కనబరుస్తోందని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ అధ్యయనం వెల్లడించింది. కరోనా వ్యాప్తిని అరికట్టడంలో ప్రభుత్వపరంగా సన్నద్ధత సూచీలో మన దేశం అగ్రస్థానంలో నిలిచిందని 'ఆక్స్‌ఫర్డ్ కోవిడ్-19 గవర్నమెంట్ రెస్పాన్స్ ట్రాకర్ (ఓఎక్స్‌సీ జీఆర్‌టీ) నివేదిక పేర్కొంది. ఆ నివేదికను ఏప్రిల్ 11న విడుదల చేశారు.

**నివేదిక ప్రకారం...**

- కరోనా సన్నద్ధత సూచీలో మార్చి 9న 47.6 పాయింట్ల వద్ద ఉన్న భారత్ ఏప్రిల్ 10 నాటికి 100 పాయింట్లతో మొదటి స్థానంలో నిలిచింది.
- స్పెయిన్, ఇటలీ 95.20 పాయింట్లతో సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచాయి. 80.90పాయింట్లతో జర్మనీ మూడో స్థానం, 71.40 పాయింట్లతో బ్రిటన్ నాలుగో స్థానం, 66.70పాయింట్లతో అమెరికా ఐదో స్థానంలో ఉన్నాయి.

**6 దేశాలు.. 33 రోజులు**

- కరోనా వ్యాప్తిని అరికట్టడంలో భారత్‌తోపాటు అమెరికా, బ్రిటన్, ఇటలీ, స్పెయిన్, జర్మనీ ప్రభుత్వాల సన్నద్ధత, తీసుకున్న చర్యలపై ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ అధ్యయనం జరిపింది. ఇందులో ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి.
- వైరస్ వ్యాప్తి ప్రబలంగా ఉన్న మార్చి 9 నుంచి ఏప్రిల్ 10 వరకూ ప్రభుత్వాల పనితీరును పరిగణనలోకి తీసుకున్నారు.
- 12 అంశాల ప్రాతిపదికగా అధ్యయనం చేశారు. ఈ 12 అంశాల్లో లాక్‌డౌన్ అమలు, ప్రజలకు అవగాహన కల్పించే ప్రచార కార్యక్రమాలను చేపట్టడం, ఆర్థిక వ్యవస్థ దెబ్బతినకుండా తక్షణ చర్యలు, ప్రజలకు సహాయ కార్యక్రమాలు చేపట్టడం, వైద్య, ఆరోగ్య రంగాలకు అత్యవసర నిధుల కేటాయింపు, పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం, వైరస్ సోకినవారు ఎవరెవరిని కలిశారో గుర్తించడం వంటివి ఉన్నాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** కరోనాను ఎదుర్కొనే సన్నద్ధత సూచీలో భారత్‌కు అగ్రస్థానం

**ఎప్పుడు:** ఏప్రిల్ 11

**ఎవరు:** ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ

**ఎక్కడ:** ప్రపంచవ్యాప్తంగా

### అమెరికాలో అత్యవసర పరిస్థితి విధింపు

కోవిడ్ రక్కసి గుప్పిట్లో చిక్కుకొని అమెరికా విలవిల్లాడుతోంది. ఈ వైరస్ ప్రతిరోజూ వందలాది మంది ప్రాణాలను బలిగొంటూ తీవ్రరూపం దాలుస్తోంది. కోవిడ్ కేసులు, మృతుల సంఖ్యలో అమెరికా అన్ని దేశాలను దాటేసి పట్టికలో అగ్రస్థానానికి వెళ్లడం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. దేశవ్యాప్తంగా కేసుల సంఖ్య కూడా 5 లక్షల 50 వేలకు చేరుకుంది. కోవిడ్ మృతులు ఇటలీని మించిపోయి 20 వేలు దాటిపోవడంతో అమెరికా ప్రభుత్వం ఏప్రిల్ 12న మహా విపత్తుగా ప్రకటించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకారంతో వ్యోమింగ్ రాష్ట్రాన్ని కూడా కోవిడ్ విపత్తు పరిధిలోకి తీసుకురావడంతో దేశవ్యాప్తంగా 50 రాష్ట్రాల్లోనూ అత్యవసర పరిస్థితులు విధించినట్టయింది. అమెరికా చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి.

కోవిడ్‌ను మహా విపత్తుగా గుర్తించడం వల్ల వైరస్ ముప్పు ఉన్నంతకాలం అమెరికా ఫెడరల్ ప్రభుత్వ నిధులను అన్ని రాష్ట్రాలూ, స్థానిక ప్రభుత్వాలు వినియోగించుకునే అవకాశం ఉంటుంది. ఈ విపత్తును ఎదుర్కొనేందుకు నేరుగా వైట్ హౌస్ నిధులు అన్ని రాష్ట్రాలకు బదలాయిస్తుంది. అత్యవసర సేవల్ని కూడా ఫెడరల్ ప్రభుత్వమే పర్యవేక్షిస్తుంది.

### అమెరికాకు చేరుకున్న క్లోరోక్విన్ మాత్రలు

కరోనా వైరస్‌ను నిరోధించడంలో అత్యంత కీలకంగా భావిస్తున్న మలేరియా వ్యాధికి వాడే క్లోరోక్విన్ మాత్రలు భారత్ నుంచి అమెరికాకు చేరుకున్నాయి. అమెరికా కోరినట్టుగా 35.82 లక్షల మాత్రలతో పాటు ఇతర ఔషధాల తయారీలో వినియోగించే ముడిపదార్థం 9 మెట్రిక్ టన్నుల్ని ప్రత్యేక కార్గో విమానంలో అమెరికాకు పంపింది. అవన్నీ ఏప్రిల్ 11న న్యూజెర్సీలో నేవార్క్ విమానాశ్రయానికి చేరుకున్నట్టుగా అమెరికాలో భారత రాయబారి తరణ్‌జిత్ సింగ్ ట్వీట్ చేశారు.

### స్వైన్ ఫ్లూ కంటే 10 రెట్లు డేంజర్: డబ్ల్యూహెచ్‌వో

స్వైన్ ఫ్లూ(హెచ్1ఎన్1) వైరస్ కంటే కరోనా వైరస్ 10 రెట్లు అధిక ప్రమాదకరమని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ప్రకటించింది. కరోనా అనేది అత్యంత వేగంగా వ్యాప్తి చెందే వైరస్ అని ఏప్రిల్ 13న తెలిపింది. కరోనా నియంత్రణ చర్యలను ఒకేసారి కాకుండా, దశల వారీగా ఎత్తివేయడమే సరైందని సూచించింది. కరోనా మహమ్మారిని సమూలంగా అంతం చేయాలంటే శక్తివంతమైన వ్యాక్సిన్‌ను సాధ్యమైనంత త్వరగా కనిపెట్టాల్సి ఉందని పేర్కొంది. ప్రస్తుతం డబ్ల్యూహెచ్‌వో చీఫ్ గా టెడ్రోస్ అధనామ్ ఉన్నారు.

### డబ్ల్యూహెచ్‌ఓకు నిధులు నిలిపివేస్తున్నాం: ట్రంప్

ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ)కు అమెరికా అందిస్తున్న నిధులు నిలిపివేస్తున్నట్లు ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. కరోనా వైరస్(కోవిడ్-19 )సంక్షోభం గురించి అప్రమత్తం చేయడంలో డబ్ల్యూహెచ్ఓ విఫలమైనందున ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ఏప్రిల్ 15న వెల్లడించారు. ''కరోనా విషయంలో చైనాకు అనుకూలంగా డబ్ల్యూహెచ్ఓ వ్యవహరించిన తీరు సరైంది కాదు. అమెరికా పన్ను చెల్లింపుదారులు ఏడాదికి 400 నుంచి 500 మిలియన్ డాలర్లు డబ్ల్యూహెచ్ఓకు సమకూరుస్తున్నారు. చైనా కేవలం 40 మిలియన్ డాలర్లు లేదా అంతకన్నా తక్కువే అందిస్తోంది. భారీ మొత్తంలో నిధులు సమకూరుస్తున్న అమెరికాకు.. సంస్థను జవాబుదారీగా ఉండాలని పట్టుబట్టడం అనేది తన కర్తవ్యంలో భాగమే''అని ట్రంప్ పేర్కొన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** డబ్ల్యూహెచ్ఓకు నిధులు నిలిపివేస్తున్నాం

**ఎప్పుడు:** ఏప్రిల్ 14

**ఎవరు:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

**ఎందుకు:** కరోనా వైరస్(కోవిడ్-19 )సంక్షోభం గురించి అప్రమత్తం చేయడంలో డబ్ల్యూహెచ్ఓ విఫలమైందని

### భారత్ నిర్ణయం భేష్ : డబ్ల్యూహెచ్ఓ

లాక్‌డౌన్‌ను మే 3 వరకు పొడిగిస్తూ భారత ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రశంసించింది. 'భారత్‌లో కరోనా కేసులు ఎంతవరకు తగ్గుముఖం పడతాయో ఇప్పట్నుంచో చెప్పలేంగానీ దేశం ఆరువారాల పాటు లాక్‌డౌన్‌లో ఉండడం వల్ల ప్రజలందరూ భౌతిక దూరం పాటిస్తారని, దీని వల్ల వ్యాప్తిని నిరోధించవచ్చు'అని డబ్ల్యూహెచ్ఓ ఆగ్నేయాసియా రీజనల్ డైరెక్టర్ డాక్టర్ పూనమ్ ఖేత్రాపాల్ సింగ్ ఏప్రిల్ 14న అన్నారు. ఎన్నో రకాల సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ కోవిడ్‌ను ఎదుర్కోవడంలో భారత్ అద్భుతమైన పోరాటపటిమను ప్రదర్శిస్తోందని ఆమె కొనియాడారు.

### హాకీ చాంపియన్‌షిప్‌లు వాయిదా..

కోవిడ్-19 లాక్‌డౌన్ పొడిగింపుతో హాకీ ఇండియా (హెచ్ఐ) మరోసారి జాతీయ చాంపియన్‌షిప్‌లన్నీ నిరవధికంగా వాయిదా వేసింది. ప్లేయర్లు, కోచ్‌లు, నిర్వాహకుల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకునే ఈ నిర్ణయం తీసుకున్నట్లు హెచ్ఐ ముస్తాక్ అహ్మద్ తెలిపారు.

### ఏప్రిల్ 24 నుంచి ప్రపంచ రోగనిరోధక వారోత్సవాలు

వైరస్‌లు, అంటురోగాల బారిన పడకుండా మానవ శరీరాన్ని కాపాడే వ్యాక్సిన్ విలువ వెలకట్టలేనిదని ప్రపంచ ఆరోగ్య సంస్థ

(డబ్ల్యూహెచ్ఓ) పేర్కొంది. ప్రపంచంలో దాదాపు 2 కోట్ల మంది చిన్నారులకు అవసరమైన వ్యాక్సిన్లు అందుబాటులో లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేసింది. కరోనా ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న వేళ వ్యాక్సిన్ల విలువను ప్రపంచానికి చాటి చెప్పాలని పిలుపునిచ్చింది. 2020, ఏప్రిల్ 24 నుంచి 30 వరకు ప్రపంచ రోగనిరోధక వారోత్సవాలు నిర్వహించాలని పేర్కొంది. ఈ వారోత్సవాల్లో మానవ శరీరాన్ని రోగనిరోధకంగా మార్చేందుకు అవసరమైన చైతన్యాన్ని ప్రజల్లో తీసుకురావాలని, అందుబాటులో ఉన్న సౌకర్యాలను మానవాళికి తెలపాలని సూచించింది. 'వ్యాక్సిన్ ఫర్ ఆల్' నినాదంతో ముందుకెళ్లాలని, ప్రపంచంలో అందుబాటులోకి రావాల్సిన అన్ని రకాల వైద్య సదుపాయాలను ప్రజలకు తెలపాలని పిలుపునిచ్చింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** 2020, ఏప్రిల్ 24 నుంచి 30 వరకు ప్రపంచ రోగనిరోధక వారోత్సవాలు

**ఎప్పుడు:** ఏప్రిల్ 15

**ఎవరు:** ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ)

**ఎక్కడ:** ప్రపంచవ్యాప్తంగా

**ఎందుకు:** వ్యాక్సిన్ల విలువను ప్రపంచానికి చాటి చెప్పాలని

## కువైట్‌లో అత్యవసర క్షమాభిక్ష అమలు

కరోనా విపత్కర పరిస్థితుల నుంచి గట్టెక్కేందుకు గల్ఫ్ దేశమైన కువైట్ వలస కార్మికుల భారాన్ని తగ్గించుకోవాలని నిర్ణయించింది. అక్రమ నివాసుల (ఖల్లివెళ్లి)పై ఇప్పటిదాకా చట్టపరమైన చర్యలు తీసుకున్న కువైట్... ఈసారి అత్యవసర క్షమాభిక్ష అమలు చేయడమే కాకుండా సొంత ఖర్చులతో వారిని స్వదేశాలకు పంపేందుకు ఏర్పాట్లు చేస్తోంది. చట్టవిరుద్ధంగా ఉంటున్న విదేశీ కార్మికులను వారి సొంత దేశాలు పంపేందుకు గల్ఫ్ దేశాలు క్షమాభిక్ష(ఆమ్నెస్టీ) అమలు చేస్తుండటం తెలిసిందే. 2018 జనవరిలో దీర్ఘకాలిక ఆమ్నెస్టీని అమలు చేసిన కువైట్ ప్రభుత్వం... ప్రస్తుతం కరోనా వైరస్ విస్తరిస్తున్న తరుణంలో అత్యవసర క్షమాభిక్షను తక్షణమే అమలులోకి తీసుకొచ్చింది. ఇందులో భాగంగా ఒక్కో దేశానికి ఒక్కో టైమ్ షెడ్యూల్ ప్రకటించిన కువైట్.. భారత్‌కు సంబంధించిన కార్మికుల దరఖాస్తుల ప్రక్రియను ఏప్రిల్ 20 నుంచి మొదలుపెట్టనుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** అత్యవసర క్షమాభిక్ష అమలు

**ఎప్పుడు:** ఏప్రిల్ 15

**ఎవరు:** కువైట్ ప్రభుత్వం

**ఎక్కడ:** కువైట్

**ఎందుకు:** కరోనా విపత్కర పరిస్థితుల నుంచి గట్టెక్కేందుకు గల్ఫ్ దేశమైన కువైట్ వలస కార్మికుల భారాన్ని తగ్గించుకోవాలని

### కరోనా కాలంలో ఎన్నికలకు వెళ్ళిన తొలిదేశం

కరోనా మహమ్మారి ప్రపంచాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నప్పటికీ దక్షిణ కొరియాలో జరిగిన ఎన్నికల్లో గతమూడు దశాబ్దాల్లో ఎన్నడూలేని విధంగా ప్రజలు ఓటింగ్‌లో పాల్గొన్నారు. కోవిడ్ ప్రబలిన తరువాత ప్రపంచంలో ఎన్నికలకు వెళ్ళిన తొలిదేశం దక్షిణ కొరియానే. కోవిడ్ నేపథ్యంలో కట్టుదిట్టమైన రక్షణాచర్యల మధ్య ఓటింగ్ జరిపారు. ఓటర్లందరూ తప్పనిసరిగా మాస్కులు ధరించి, చేతికి గ్లౌజ్ పెట్టుకొని ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఈసారి అత్యధికంగా 66.2 శాతం పోలింగ్ నమోదు అయినట్టు జాతీయ ఎన్నికల కమిషన్ ఏప్రిల్ 15న వెల్లడించింది. దక్షిణ కొరియా జాతీయ అసెంబ్లీలో 300 సీట్లు ఉన్నాయి. ప్రస్తుతం ఆ దేశ అధ్యక్షుడిగా మూన్ జే ఇన్ ఉన్నారు.

### భారత్ అనుమతినిచ్చింది: మలేషియా

ప్రాణాంతక కరోనా వైరస్(కోవిడ్-19)ను కట్టడి చేసే హైడ్రాక్సీక్లోరోక్విన్‌ను తమకు విక్రయించేందుకు భారత్ అంగీకరించిందని మలేషియా మంత్రి కొముర్దీన్ జాఫర్ పేర్కొన్నారు. "ఏప్రిల్ 14న మలేషియాకు 89,100 టాబ్లెట్లు ఎగుమతి చేసేందుకు భారత్ అనుమతినిచ్చింది. మరిన్ని టాబ్లెట్లు తెప్పించుకునేందుకు మేం ప్రయత్నిస్తున్నాం. హైడ్రాక్సీక్లోరోక్విన్ లభ్యతపై ఈ విషయం ఆధారపడి ఉంటుంది"అని రాయిటర్స్‌కు వెల్లడించారు. అయితే భారత ప్రభుత్వం ఇంతవరకు ఈ విషయంపై ఎటువంటి ప్రకటన చేయలేదు. కరోనా కట్టడిలో సత్ఫలితాలు ఇస్తున్నట్లు భావిస్తున్న యాంటీ మలేరియా డ్రగ్ హైడ్రాక్సీక్లోరోక్విన్‌ను ఎగుమతి చేయాల్సిందిగా మలేషియా భారత్‌ను అభ్యర్థించింది. ఇప్పటికే అమెరికా, ఇజ్రాయెల్, మాల్దీవులు తదితర దేశాలకు భారత్ ఈ టాబ్లెట్లను సరఫరా చేసిన విషయం తెలిసిందే.

## జాతీయం

### కరోనా వైరస్ వ్యాప్తిపై జీఓఎం సమావేశం

కరోనా వైరస్ వ్యాప్తిని అడ్డుకునే దిశగా దేశవ్యాప్తంగా తీసుకున్న చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏప్రిల్ 9న కేంద్ర మంత్రుల బృందం(జీఓఎం) చర్చించింది. భౌతిక దూరం పాటించడం సహా వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు రాష్ట్రాలు తీసుకున్న చర్యలను సమీక్షించింది. కరోనాపై పోరు విషయంలో తాము చేపట్టిన, చేపట్టదలచిన చర్యలను వివరించాలని అన్ని జిల్లాల అధికారులను ఆదేశించినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి హర్షవర్ధన్ అధ్యక్షతన జరిగిన జీఓఎంకు అధికారులు వివరించారు. కరోనాను ఎదుర్కొనేందుకు వీలుగా రాష్ట్రాలకు మరిన్ని వరులను సమకూర్చే విషయాన్ని కూడా జీఓఎం చర్చించింది. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన పథకం అమలును కూడా జీఓఎం సమీక్షించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి హర్షవర్ధన్ అధ్యక్షతన జీఓఎం సమావేశం

**ఎప్పుడు:** ఏప్రిల్ 9

**ఎక్కడ:** న్యూఢిల్లీ

**ఎందుకు:** కరోనా వైరస్ వ్యాప్తిని అడ్డుకునే దిశగా దేశవ్యాప్తంగా తీసుకున్న చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించేందుకు

## కోవిడ్-19 అత్యవసర ప్యాకేజీకి కేంద్రం ఆమోదం

కరోనా మహమ్మారిపై పోరాటంలో భాగంగా దేశవ్యాప్తంగా ఆరోగ్య వ్యవస్థను పూర్తిస్థాయిలో బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయించింది. ఈ మేరకు 'భారత్ కోవిడ్-19 అత్యవసర ప్రతిస్పందన, ఆరోగ్య వ్యవస్థ సన్నద్ధత' ప్యాకేజీకి ఏప్రిల్ 9న ఆమోదం తెలిపింది. ఈ ప్యాకేజీలో భాగంగా కేంద్ర ప్రభుత్వ అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు దశల వారీగా మొత్తం రూ.15,000 కోట్లు అందజేయనుంది. వచ్చే నాలుగేళ్లలో మూడు దశల్లో ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ ప్రకటించింది.

**మొదటి దశ కింద రూ.7,774 కోట్లు..**

2020 జనవరి నుంచి జూన్ వరకు మొదటి దశ, 2021 జూలై నుంచి మార్చి వరకు రెండో దశ, 2021 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు మూడో దశ అమలవుతుంది. మొదటి దశ అమలు కోసం కేంద్రం అతి త్వరలో అన్ని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు రూ.7,774 కోట్లు విడుదల చేయనుంది. తొలి దశ కింద ఇచ్చే నిధులను కరోనా బాధితులకు చికిత్స అందించేందుకు ఖర్చు చేయాలని కేంద్ర ఆరోగ్య శాఖ సూచించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** భారత్ కోవిడ్-19 అత్యవసర ప్రతిస్పందన, ఆరోగ్య వ్యవస్థ సన్నద్ధత ప్యాకేజీకి ఆమోదం

**ఎప్పుడు:** ఏప్రిల్ 9

**ఎవరు:** కేంద్ర ప్రభుత్వ

**ఎందుకు:** కరోనా మహమ్మారిపై పోరాటంలో భాగంగా

## దేశంలో కమ్యూనిటీ ట్రాన్స్ మిషన్ లేదు: కేంద్రం

కరోనా వైరస్‌కు సంబంధించి భారత్‌లో ఇప్పటివరకు సమూహ వ్యాప్తి(కమ్యూనిటీ ట్రాన్స్ మిషన్) దశ రాలేదని కేంద్రం ప్రకటించింది. అలాంటిదేమైనా ఉంటే, ప్రజల్లో అప్రమత్తత పెంచేందుకు ముందు మీడియాకే చెప్తామని కేంద్ర ఆరోగ్య శాఖ సంయుక్త కార్యదర్శి లవ్ అగర్వాల్ ఏప్రిల్ 10న వ్యాఖ్యానించారు. కరోనా కారణంగా తీవ్ర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ బారిన పడిన 104 మందిలో 40 మందికి ఎలాంటి ట్రావెల్ హిస్టరీ కానీ, పాజిటివ్‌గా తేలిన వ్యక్తులతో సన్నిహితంగా ఉన్న చరిత్ర కానీ లేదని

తేలిందని ఐసీఎంఆర్ ప్రకటించిన విషయాన్ని ప్రస్తావించగా, లవ్ అగర్వాల్ పై సమాధానం ఇచ్చారు. మరోవైపు, కోవిడ్-9పై సమర్థవంతంగా పనిచేస్తుందని తేలిన హైడ్రాక్సీ క్లోరోక్విన్‌ను ఎగుమతి చేయాలంటూ పలు దేశాల నుంచి విజ్ఞప్తులు వచ్చాయని విదేశాంగ శాఖ పేర్కొంది. అయితే, భారత్‌కు అవసరమైన స్టాక్ ఉన్న తరువాత, మిగతా స్టాక్‌ను ఎగుమతి చేయాలని నిర్ణయించామని తెలిపింది.

## ఇండియా కోవిడ్ రెస్పాన్స్ ఫండ్ ప్రారంభం

విరాళాల ప్లాట్‌ఫార్మ్ 'గివ్ ఇండియా' రూ.75 కోట్ల ఆరంభ విరాళంతో 'ఇండియా కోవిడ్ రెస్పాన్స్ ఫండ్'ను (ఐసీఆర్ఎఫ్) ప్రారంభించింది. కరోనా కల్లోలానికి కుదేలవుతున్న వారిని ఆదుకోవడానికి ఐసీఆర్ఎఫ్‌ను ప్రారంభించామని గివ్ ఇండియా ఏప్రిల్ 14న తెలిపింది. కనీసం కోటిమందికైనా సాయమందించాలనేది తమ లక్ష్యమని పేర్కొంది. బిల్‌గేట్స్‌కు చెందిన బిల్ అండ్ మిలిందా గేట్స్ ఫౌండేషన్, గూగుల్.ఓఆర్‌జీ, హెచ్ఎస్‌బీసీ ఇండియా, మ్యారికో, ఉబెర్ ఇండియా తదితర సంస్థలు విరాళాలు అందజేశాయని గివ్ ఇండియా డైరెక్టర్ గోవింద్ అయ్యర్ తెలిపారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఇండియా కోవిడ్ రెస్పాన్స్ ఫండ్ ప్రారంభం

**ఎప్పుడు:** ఏప్రిల్ 14

**ఎవరు:** గివ్ ఇండియా

**ఎందుకు:** కరోనా కల్లోలానికి కుదేలవుతున్న వారిని ఆదుకోవడానికి

## దేశవ్యాప్తంగా రెడ్‌జోన్‌లో 170 జిల్లాలు

దేశవ్యాప్తంగా 170 జిల్లాలను హాట్‌స్పాట్(రెడ్‌జోన్) జిల్లాలుగా గుర్తిస్తూ కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఏప్రిల్ 15న రాష్ట్రాలకు సర్క్యులర్ జారీ చేసింది. ఇప్పటివరకు నమోదైన కేసుల ఆధారంగా జిల్లాలను హాట్‌స్పాట్ (రెడ్ జోన్), నాన్ హాట్‌స్పాట్ (ఆరెంజ్), నాన్ ఇన్ఫెక్టెడ్ (గ్రీన్ జోన్) జిల్లాలుగా వర్గీకరించింది. రెడ్‌జోన్లో 170 జిల్లాలు, ఆరెంజ్ జోన్లో 207, మిగతావి గ్రీన్ జోన్లో ఉన్నట్లు తెలిపింది. రెడ్ జోన్‌ను రెండు రకాలుగా ఉపవర్గీకరణ చేసింది. విస్తృతి ఎక్కువగా ఉన్నవి 143 (లార్జ్ ఔట్‌బ్రేక్) జిల్లాలు, క్లస్టర్లలో విస్తృతి ఉన్నవి 47 జిల్లాలుగా గుర్తించింది. రాష్ట్రాలు ఆయా జోన్లవారీగా నిర్దేశిత కార్యాచరణ ద్వారా వైరస్‌ను అదుపులోకి తీసుకురావాలని సూచించింది. ఇకపై కూడా కేసుల సంఖ్య రెట్టింపయ్యే ప్రాతిపదికన రెడ్ జోన్లను గుర్తించాలని కోరింది. 14 రోజుల్లో కొత్త కేసులు లేకపోతే రెడ్‌జోన్ నుంచి ఆరెంజ్ జోన్‌కు, 28 రోజుల్లో కొత్త కేసులు లేనిపక్షంలో గ్రీన్ జోన్‌కు మార్చాలని సూచించింది. కేస్ లోడ్, నాలుగు రోజుల్లో రెట్టింపు సంఖ్య నమోదైన జిల్లాలు తదితర అంశాల ప్రాతిపదికన జోన్లుగా వర్గీకరించినట్టు తెలిపింది. ఏపీలో 11 జిల్లాలు, తెలంగాణలో 9 జిల్లాలు రెడ్ జోన్‌లో ఉన్నాయి.

## ప్రాంతీయం

### టీ కోవిడ్-19 యాప్ ఆవిష్కరణ

కోవిడ్-19పై సమగ్ర సమాచారాన్ని అందించేందుకు ఉద్దేశించిన 'టీ కోవిడ్-19'యాప్‌ను తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కె.తారక రామారావు ఏప్రిల్ 11న ఆవిష్కరించారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా కోవిడ్-19 కేసుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటంతో ప్రజారోగ్య వ్యవస్థకు సవాలుగా నిలుస్తోందన్నారు. ఈ సవాలును ఎదుర్కోవడంలో ప్రజలు, ప్రభుత్వానికి ఉపకరించేలా ఏడబ్ల్యూఎస్, సిస్కోతో పాటు హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్ కంపెనీ క్వాంటెలా సహకారంతో రాష్ట్ర ఆరోగ్య, ఐటీ మంత్రిత్వ శాఖలు 'టీ కోవిడ్-19'యాప్‌ను రూపొందించాయని తెలిపారు. ఈ యాప్ ద్వారా కోవిడ్-19కు సంబంధించిన అధికారిక సమాచారం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. కాల్ హెల్త్ అనే టెలీమెడిసిన్ మాడ్యూల్‌తో ఈ యాప్‌ను అనుసంధానం చేయడంతో మారుమూల ప్రాంతాల్లో ఉన్న వారు కూడా వైద్యులతో సంప్రదింపులు జరపవచ్చని వెల్లడించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** టీ కోవిడ్-19 యాప్ ఆవిష్కరణ

**ఎప్పుడు:** ఏప్రిల్ 11

**ఎవరు:** తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కె.తారక రామారావు

**ఎక్కడ:** హైదరాబాద్

**ఎందుకు:** కోవిడ్-19పై సమగ్ర సమాచారాన్ని అందించేందుకు

### సోషల్ మీడియాలో కోవిడ్ అధికారిక సమాచారం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోవిడ్-19 నివారణకు తీసుకుంటున్న చర్యల గురించి సమగ్ర సమాచారాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకునేందుకు వాట్సప్, ఫేస్‌బుక్ మెసెంజర్ చాట్‌బాట్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏప్రిల్ 11న తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వీటిని ప్రారంభించారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు సమాచారానికి అడ్డుకట్ట వేస్తూ.. ఎప్పటికప్పుడు అధికారిక సమాచారం అందించే ఉద్దేశంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఈ ఏర్పాట్లు చేసింది.

### బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మితే శిక్ష

కోవిడ్-19 వ్యాప్తి నివారణలో రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మి వేయడాన్ని నిషేధిస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఏప్రిల్ 12న ఉత్తర్వులు జారీ చేసింది. బహిరంగ ప్రదేశాల్లో పొగాకు, పొగాకేతర ఉత్పత్తులు, ఖైనీ వంటి

ఉత్పత్తులు నమిలి ఉమ్మివేయడంపై నిషేధం విధించింది. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారికి ఐపీసీ 1860, సీఆర్పీసీ చట్టం ప్రకారం శిక్ష విధించనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** సోషల్ మీడియాలో కోవిడ్ అధికారిక సమాచారం

**ఎప్పుడు:** ఏప్రిల్ 11

**ఎవరు:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**ఎందుకు:** కోవిడ్-19 నివారణకు తీసుకుంటున్న చర్యల గురించి సమగ్ర సమాచారాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకునేందుకు

## డాక్టర్ వైఎస్సార్ టెలి మెడిసిన్ ప్రారంభం

కోవిడ్-19 నివారణ చర్యల్లో భాగంగా డాక్టర్ వైఎస్సార్ టెలి మెడిసిన్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏప్రిల్ 13న తన క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కాల్ సెంటర్ కోసం ప్రత్యేకంగా కేటాయించిన టోల్ ఫ్రీ నంబర్ 14410కు ఫోన్ చేసి డాక్టర్‌తో మాట్లాడారు. ఈ విధానాన్ని పటిష్ఠంగా, బలోపేతంగా నడపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని, డీజీపీ గౌతం సవాంగ్, వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి పాల్గొన్నారు.

**టెలి మెడిసిన్ ఉద్దేశం..**

- కోవిడ్-19 కేసులను గుర్తించడం, ఐసొలేట్ చేయడం, పరీక్షించడం, క్వారంటైన్‌కు పంపించడం.
- ఓపీ సేవలు, ఔషధాల కోసం టెలిఫోన్ ద్వారా వైద్యుల సూచనలు, సలహాలు.
- డాక్టర్లకు ఇంటర్నెట్ సదుపాయం ఉంటుంది. టెక్నికల్ అసిస్టెన్స్ టెక్నాలజీ టీం నుంచి లభిస్తుంది.

**ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్..**

- టెలి మెడిసిన్ అమలు కోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబరు 14410 కేటాయించారు.
- ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా సేవలందించేందుకు, ఈనెల 11వ తేదీ నాటికే 286 మంది వైద్యులు, 114 మంది ఎగ్జిక్యూటివ్‌స ముందుకు వచ్చారు.
- వీరంతా ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మూడు షిఫ్టుల్లో ఆరోగ్య సేవలు అందిస్తారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** డాక్టర్ వైఎస్సార్ టెలి మెడిసిన్ ప్రారంభం

**ఎప్పుడు:** ఏప్రిల్ 13

**ఎవరు:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

**ఎందుకు:** కోవిడ్-19 నివారణ చర్యల్లో భాగంగా

**జీఎంఆర్‌కు భోగాపురం విమానాశ్రయ ప్రాజెక్టు**

మౌలిక రంగ సంస్థ జీఎంఆర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు చెందిన జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్.. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రాజెక్టు అభివృద్ధి, నిర్వహణ, కార్యకలాపాలకై కాంట్రాక్టు నిర్ధారణ పత్రాన్ని (లెటర్ ఆఫ్ అవార్డ్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి అందుకుంది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో చేపడుతున్న ఈ ప్రాజెక్టుకు 2019 ఫిబ్రవరిలో జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ హైయెస్ట్ బిడ్డరుగా నిలిచింది. తొలి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే సామర్థ్యంతో దీనిని నిర్మిస్తారు. కంపెనీ ఈ విమానాశ్రయాన్ని 40 ఏళ్లపాటు నిర్వహిస్తుంది. నిర్వహణ కాంట్రాక్టును అంతర్జాతీయ పోటీ బిడ్డింగ్ ద్వారా మరో 20 ఏళ్లు పొడిగించే అవకాశం ఉంటుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** జీఎంఆర్‌కు భోగాపురం విమానాశ్రయ ప్రాజెక్టు

**ఎప్పుడు:** ఏప్రిల్ 13

**ఎవరు:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**ఎందుకు:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రాజెక్టు అభివృద్ధి, నిర్వహణ, కార్యకలాపాలకై

## ద్వైపాక్షికం

**అధునాతన మిస్సైళ్ల విక్రయానికి అమెరికా ఆమోదం**

భారత్‌కు 155 మిలియన్ డాలర్ల విలువైన హార్పూన్ బ్లాక్ 2 ఎయిర్ లాంచ్‌డ్ మిస్సైళ్లు, తేలికపాటి టోర్పిడోలు విక్రయించాలని అమెరికా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మిస్సైళ్ల విక్రయానికి ఏప్రిల్ 13న అమెరికా కాంగ్రెస్ ఆమోదం తెలిపింది. దీంతో త్వరలోనే 10 ఏజీఎం -84ఎల్ హార్పూన్ బ్లాక్-2 ఎయిర్ లాంచ్ మిస్సైల్స్, 16 ఎంకేఈ 54 లైట్‌వెయిట్ టోర్పిడోలు, మూడు ఎంకే 54 ఎక్సర్‌సైజ్ టార్పిడోలు భారత్ కు రానున్నాయి. భారత్‌కు ప్రాంతీయంగా తలెత్తే ముప్పును తిప్పికొట్టడానికి ఈ ఆయుధాలు ఉపయోగపడనున్నాయి. విమానాల నుంచి ప్రయోగించే హార్పూన్ క్షిపణులను శత్రు నౌకల విధ్వంసానికి ఉపయోగిస్తారు. వీటిని భారత నౌకాదళంలోని పి-8ఐ విమానాల్లో అమరుస్తారు. శత్రు జలాంతర్గాముల విధ్వంసానికి ఉపయోగపడే ఎంకే 54 టోర్పిడోలను

రేథియాన్ కంపెనీ తయారుచేస్తోంది. హార్పూన్ క్షిపణులను బోయింగ్ సంస్థ ఉత్పత్తి చేస్తోంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** భారత్‌కు అధునాతన మిస్సైళ్ల విక్రయానికి ఆమోదం

**ఎప్పుడు:** ఏప్రిల్ 13

**ఎవరు:** అమెరికా ప్రభుత్వం

## అధునాతన మిస్సైళ్ల విక్రయానికి అమెరికా ఆమోదం

భారత్‌కు 155 మిలియన్ డాలర్ల విలువైన హార్పూన్ బ్లాక్ 2 ఎయిర్ లాంచ్‌డ్ మిసైళ్లు, తేలికపాటి టోర్పిడోలు విక్రయించాలని అమెరికా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మిస్సైళ్ల విక్రయానికి ఏప్రిల్ 13న అమెరికా కాంగ్రెస్ ఆమోదం తెలిపింది. దీంతో త్వరలోనే 10 ఏజీఎం -84ఎల్ హార్పూన్ బ్లాక్-2 ఎయిర్ లాంచ్ మిస్సైల్స్, 16 ఎంకేఈ 54 లైట్‌వెయిట్ టోర్పిడోలు, మూడు ఎంకే 54 ఎక్సర్‌సైజ్ టార్పిడోలు భారత్ కు రానున్నాయి. భారత్‌కు ప్రాంతీయంగా తలెత్తే ముప్పును తిప్పికొట్టడానికి ఈ ఆయుధాలు ఉపయోగపడనున్నాయి. విమానాల నుంచి ప్రయోగించే హార్పూన్ క్షిపణులను శత్రు నౌకల విధ్వంసానికి ఉపయోగిస్తారు. వీటిని భారత నౌకాదళంలోని పి-8ఐ విమానాల్లో అమరుస్తారు. శత్రు జలాంతర్గాముల విధ్వంసానికి ఉపయోగపడే ఎంకే 54 టోర్పిడోలను రేథియాన్ కంపెనీ తయారుచేస్తోంది. హార్పూన్ క్షిపణులను బోయింగ్ సంస్థ ఉత్పత్తి చేస్తోంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** భారత్‌కు అధునాతన మిస్సైళ్ల విక్రయానికి ఆమోదం

**ఎప్పుడు:** ఏప్రిల్ 13

**ఎవరు:** అమెరికా ప్రభుత్వం

## చైనా నుంచి భారత్‌కు 6.5లక్షల మెడికల్ కిట్లు

కరోనా మహమ్మారిపై పోరులో భాగంగా చైనా నుంచి భారత్‌కు 6.5లక్షల మెడికల్ కిట్లు, వైద్య సామగ్రి ఏప్రిల్ 16న బయలుదేరిందని బీజింగ్‌లోని భారత రాయబారి విక్రమ్ మిశ్రీ పేర్కొన్నారు. రాబోయే 15 రోజుల్లో మరో 20 లక్షల వైద్యసామగ్రి భారత్‌కు చేరుకోనుందని తెలిపారు. రాపిడ్ యాంటీబాడీ టెస్టు కిట్లు, ఆర్ఎన్ఏ టెస్టింగ్ కిట్లు గ్వాన్‌గ్జూ విమానాశ్రయం నుంచి భారత్‌కు బయలుదేరాయని ట్విటర్‌లో పోస్ట్ చేశారు. భారత్‌లో ప్రస్తుత లాక్‌డౌన్ సమయంలో హాట్ స్పాట్లలో ప్రత్యేకంగా పరీక్షలను వేగవంతం చేయడానికి చైనా నుంచి దిగుమతి చేసుకున్న వైద్యసామగ్రి ఉపయోగపడనుంది.

**అదొక్కటే మార్గం: యూఎన్ చీఫ్**

ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా వైరస్(కోవిడ్-19)నివారణకు వ్యాక్సిన్ కనుగొన్నప్పుడే పరిస్థితులు సాధారణ స్థితికి వస్తాయని

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ అభిప్రాయపడ్డారు. 2020 ఏడాది చివరి నాటికి కరోనాను అంతం చేసే వ్యాక్సిన్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐక్యరాజ్యసమితిలో సభ్య దేశాలైన పలు ఆఫ్రికా దేశాల ప్రతినిధులతో ఏప్రిల్ 15న ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా గుటెరస్ పై వ్యాఖ్యలు చేశారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** చైనా నుంచి 6.5లక్షల మెడికల్ కిట్లు దిగుమతి

**ఎప్పుడు:** ఏప్రిల్ 16

**ఎవరు:** భారత్

**ఎందుకు:** కరోనా మహమ్మారిపై పోరులో భాగంగా

## ఆర్థికం

### మాంద్యం గుప్పిట్లోకి ప్రపంచం: ఐఎంఎఫ్ చీఫ్

**ప్ర**పంచ దేశాలు తీవ్రమైన మాంద్యం పరిస్థితులను ఎదుర్కోనున్నాయని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) చీఫ్ క్రిస్టలినా జార్జీవా అన్నారు. కరోనా వైరస్ కారణంగా 1930 తీవ్ర మాంద్యం తర్వాత మరో విడత అటువంటి తీవ్ర పరిస్థితులు 2020లో రానున్నాయని, 170 దేశాలలో తలసరి ఆదాయం వృద్ధి మైనస్‌లోకి వెళ్లిపోవచ్చన్నారు. వాషింగ్టన్‌లో ఏప్రిల్ 9న జరిగిన ఒక కార్యక్రమంలో 'సంక్షోభాన్ని ఎదుర్కోవడం: ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ముందున్న ప్రాధాన్యతలు' అనే అంశంపై జార్జీవా మాట్లాడారు. "నేడు ప్రపంచం ఇంతకుముందెన్నడూ లేనటువంటి సంక్షోభంతో పోరాడుతోంది. కరోనా వైరస్ కాంతి వేగంతో మన సామాజిక, ఆర్థిక క్రమాన్ని అస్తవ్యస్తం చేసింది" అని జార్జీవా పేర్కొన్నారు. ఫలితంగా 2020లో ప్రపంచ వృద్ధి ప్రతికూల దశలోకి వెళ్లిపోతుందన్నది స్పష్టమన్నారు. వర్ధమాన దేశాలకు ట్రిలియన్ డాలర్ల నిధుల సాయం అవసరమని, ఇందులో ఆయా దేశాలు కొంత వరకే సమకూర్చుకోగలవని చెప్పారు. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా ప్రకటించిన ద్రవ్యపరమైన చర్యలు 8 ట్రిలియన్ డాలర్లుగా ఉన్నట్టు ఆమె తెలిపారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ప్రపంచ దేశాలు తీవ్రమైన మాంద్యం పరిస్థితులను ఎదుర్కోనున్నాయి

**ఎప్పుడు:** ఏప్రిల్ 9

**ఎవరు:** అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) చీఫ్ క్రిస్టలినా జార్జీవా

**ఎందుకు:** కరోనా వైరస్ (కోవిడ్-19) విజృంభణ కారణంగా

### 50 వేల కోట్ల యూరోలతో ప్రత్యేక ప్యాకేజీ

ప్రపంచవ్యాప్తంగా కోవిడ్-19 కరాళ నృత్యం చేస్తోంది. కోవిడ్ బారిన పడి ప్రజలు విలవిలలాడుతున్నారు. ఈ నేపథ్యంలో తమ సభ్యదేశాల్లో సహాయ కార్యక్రమాల కోసం 50 వేల కోట్ల యూరోలతో ప్రత్యేక ప్యాకేజీని అందించడానికి ఈయూ ఆర్థిక మంత్రులు అంగీకరించారు. మరోవైపు కరోనా బారిన పడి మరణించిన వారి సంఖ్య ఏప్రిల్ 10 నాటికి 1,01,485కు చేరుకుంది. ప్రపంచవ్యాప్తంగా 16లక్షల 75వేల మందికిపైగా కరోనా వైరస్ బారినపడ్డారు.

## అమెరికా-చైనా మధ్య మళ్లీ చిచ్చు

కరోనా వైరస్ అమెరికాను తీవ్ర ఇక్కట్ల పాలు చేస్తున్న సమయంలో చైనాపై అగ్రరాజ్యం మరోసారి కన్నెర్ర చేసింది. అమెరికా మార్కెట్లో మొబైల్ సేవలు అందిస్తున్న 'చైనా టెలికం (అమెరికా)'ను నిషేధిస్తామంటూ హెచ్చరించింది. భద్రత, న్యాయపరమైన ముప్పు ఉందంటూ అమెరికా న్యాయ శాఖ పేర్కొంది. చైనాలో రెండో అతిపెద్ద టెలికం కంపెనీ అయిన 'చైనా టెలికం' సబ్సిడరీయే చైనా టెలికం (అమెరికా). అమెరికా నుంచి, ఇతర దేశాల నుంచి అమెరికాకు టెలికమ్యూనికేషన్ సర్వీసులకు ఇచ్చిన అన్ని అనుమతులను రద్దు చేయాలంటూ అమెరికా న్యాయ, రక్షణ, అంతర్గత భద్రత (హోం), వాణిజ్య శాఖలు ఫెడరల్ కమ్యూనికేషన్స్ కమిషన్ (ఎఫ్‌సీసీ)ను కోరాయి. కీలక శాఖల డిమాండ్‌ను ఎఫ్‌సీసీ ఆమోదిస్తే కోట్లాది అమెరికన్ల ఫోన్ సేవలకు విఘాతం ఏర్పడనుందన్నది విశ్లేషకుల అంచనా. అమెరికా తాజా చర్యలను చైనా వ్యతిరేకించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** 50 వేల కోట్ల యూరోలతో ప్రత్యేక ప్యాకేజీ

**ఎప్పుడు:** ఏప్రిల్ 10

**ఎవరు:** ఈయూ ఆర్థిక మంత్రులు

**ఎక్కడ:** యూరోపియన్ యూనియన్

**ఎందుకు:** కోవిడ్-19 కారణంగా

## భారత్‌కు ఏడీబీ నుంచి రూ.16,500 కోట్లు

కరోనా మహమ్మారిపై పోరుకు భారత్‌కు తోడ్పాటునందించేందుకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) రూ.16,500 కోట్లు (220 కోట్ల డాలర్లు) ప్యాకేజీని ఇవ్వనుంది. ఈ మేరకు భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఏడీబీ ప్రెసిడెంట్ మసత్సు అసకవ తెలిపారు. నిర్మలా సీతారామన్‌తో ఆయన ఏప్రిల్ 10న ఫోన్‌లో మాట్లాడారు. కరోనా వైరస్‌ను కట్టడి చేయడానికి భారత ప్రభుత్వం గట్టి ప్రయత్నాలే చేస్తోందని ఆయన ప్రశంసించారు.

**ఆరోగ్యరంగానికి తక్షణ సాయం...**

భారత అత్యవసరాలను తీర్చడానికి సిద్ధంగా ఉన్నామని ఏడీబీ ప్రెసిడెంట్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆరోగ్య రంగానికి తక్షణ

సాయంగా రూ.16,500 కోట్ల ప్యాకేజీని సిద్ధం చేస్తున్నామని, కరోనా కల్లోలంతో కష్టాలు పడుతున్న పేదలు, అసంఘటిత రంగ కార్మికులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థలకు, ఆర్థిక రంగానికి కూడా సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తక్షణ సాయం, విధానపరమైన రుణాలివ్వడం, బడ్జెట్ తోడ్పాటునందించడం... పలు అంశాలపై కసరత్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** భారత్‌కు తక్షణ సాయంగా రూ.16,500 కోట్ల ప్యాకేజీ

**ఎప్పుడు:** ఏప్రిల్ 10

**ఎవరు:** ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ)

**ఎందుకు:** కరోనా మహమ్మారిపై పోరుకు భారత్‌కు తోడ్పాటునందించేందుకు

## భారత వృద్ధి రేటు 1.5 శాతమే: ప్రపంచ బ్యాంకు

కరోనా వైరస్ మహమ్మారి వ్యాప్తి నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం భారత వద్ధి రేటు గణనీయంగా మందగించనుందని ప్రపంచ బ్యాంకు వెల్లడించింది. 2020-21లో ఇది 1.5-2.8 శాతం స్థాయిలో ఉండొచ్చని ప్రపంచ బ్యాంకు అంచనా వేస్తోంది. ఇదే నిజమైతే, 1991లో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టాక గడిచిన మూడు దశాబ్దాల్లో వృద్ధి రేటు ఇంతగా పడిపోవడం ఇదే తొలిసారి కానుంది. దక్షిణాసియా ఆర్థిక స్థితిగతులపై రూపొందించిన నివేదికలో ప్రపంచ బ్యాంకు ఈ అంశాలు వెల్లడించింది. మార్చి 31తో ముగిసిన 2019-20 ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి రేటు 4.8-5 శాతం స్థాయిలో ఉండవచ్చని పేర్కొంది. కరోనా వైరస్ ప్రభావాలు తగ్గే కొద్దీ 2022 ఆర్థిక సంవత్సరంలో భారత్ మళ్లీ పుంజుకోగలదన్నది బ్యాంక్ అంచనా.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** 2020-21లో భారత వృద్ధి రేటు 1.5-2.8 శాతం స్థాయిలో ఉండొచ్చు

**ఎప్పుడు:** ఏప్రిల్ 12

**ఎవరు:** ప్రపంచ బ్యాంకు

**ఎందుకు:** కరోనా వైరస్ మహమ్మారి వ్యాప్తి నేపథ్యంలో

## సభ్య దేశాలకు ఏడీబీ 20 బిలియన్ డాలర్ల ప్యాకేజీ

సంక్షోభ సమయంలో ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) భారీ ప్యాకేజీని ప్రకటించింది. కరోనా వైరస్ కారణంగా ఆర్థిక ప్రతికూలతలను అధిగమించేందుకుగాను సభ్య దేశాలకు 20 బిలియన్ డాలర్ల (1.52 లక్షల కోట్లు సుమారు) సాయాన్ని అందించనుంది. నెల రోజుల క్రితం ప్రకటించిన ప్యాకేజీ కంటే ఇది మూడు రెట్లు అధికం. మార్చి 18న 6.5 బిలియన్ డాలర్లు

(రూ.49 వేల కోట్లు) ఇవ్వాలని ప్రతిపాదించగా, పరిస్థితి తీవ్రత దష్ట్యా దానిని మూడింతలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రపంచ వ్యాప్తంగా వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు చాలా దేశాల్లో లౌక్‌డౌన్ చర్యలు తీసుకున్న నేపథ్యంలో ఆర్థిక మాంద్యం తప్పదన్న అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. సంక్షోభ తీవ్రత నేపథ్యంలో సాయాన్ని ఏడీబీ పెంచుతున్నట్లు బ్యాంకు ప్రెసిడెంట్ మసత్సుగు అసకవా ఏప్రిల్ 13న తన ప్రకటనలో తెలిపారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** సభ్య దేశాలకు 20 బిలియన్ డాలర్ల ప్యాకేజీ

**ఎప్పుడు:** ఏప్రిల్ 13

**ఎవరు:** ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ)

**ఎందుకు:** కరోనా వైరస్ కారణంగా ఆర్థిక ప్రతికూలతలను అధిగమించేందుకుగాను

## భారత్ వృద్ధి రేటు 1.9 శాతామే: ఐఎంఎఫ్

కరోనా మహమ్మారి విరుచుకుపడటంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2020-21)లో భారత్ వృద్ధి రేటు కేవలం 1.9 శాతానికే పరిమితమవుతుందని అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్) అంచనా వేసింది. 1991 చెల్లింపుల సంక్షోభం తర్వాత భారత్ వృద్ధి రేటు ఇంతటి కనిష్టస్థాయికి చేరుతుందనే అంచనా వెలువడటం ఇదే తొలిసారి. వృద్ధి రేటు దిగజారినా ప్రపంచంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని ఐఎంఎఫ్ పేర్కొంది.

**అగ్రదేశాల్లో నెగెటివ్ వృద్ధి రేటు..**

2020-21 ఏడాది అమెరికా (-5.9), జపాన్ (-5.2), బ్రిటన్ (-6.5), జర్మనీ (-7.1), ఫ్రాన్స్ (-7.2), ఇటలీ (-9.1), స్పెయిన్ -8 శాతం నెగెటివ్ వద్ధి రేటు నమోదు చేస్తాయని ఐఎంఎఫ్ వెల్లడించింది. ఇక చైనా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1.2 శాతం జీడీపీ వృద్ధి సాధిస్తుందని తెలిపింది. భారత్, చైనాలు మాత్రమే సానుకూల వృద్ధి రేటును సాధిస్తాయని వెల్లడించింది. కరోనా మహమ్మారి ప్రభావంతో పాశ్చాత్య దేశాల వృద్ధి రేటు మైనస్‌లోకి జారుకుంటుందని పలు సంస్థలు అంచనా వేస్తున్నాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** 2020-21లో భారత్ వృద్ధి రేటు కేవలం 1.9 శాతామే

**ఎప్పుడు:** ఏప్రిల్ 14

**ఎవరు:** అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్

**ఎందుకు:** కరోనా మహమ్మారి విరుచుకుపడటంతో

## లాక్‌డౌన్‌తో రూ.17 లక్షల కోట్లు నష్టం: బార్‌క్లేస్

దేశవ్యాప్త లాక్‌డౌన్ వల్ల భారత ఆర్థిక వ్యవస్థ దాదాపు 234.4 బిలియన్ డాలర్లు (డాలర్ మారకంలో రూపాయి విలువలో దాదాపు రూ.17,60,000 కోట్లు) నష్టపోతుందని బ్రిటిష్ బ్రోకరేజ్ సంస్థ బార్‌క్లేస్ అంచనావేసింది. తొలి మూడు వారాల లాక్‌డౌన్ వల్ల దాదాపు 120 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.9,00,000 కోట్లు) నష్టం జరుగుతుందని తొలుత బార్‌క్లేస్ అంచనా వేసింది. అయితే తాజాగా మే 3 వరకూ లాక్‌డౌన్ పొడిగింపు వల్ల ఈ అంచనాలను 234.4 బిలియన్ డాలర్లకు పెంచింది. వెరసి 2020 క్యాలెండర్ ఇయర్‌లో భారత స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 'సున్నా'గా ఉంటుందని పేర్కొంది. అయితే 2020-21 ఆర్థిక సంవత్సరం మొత్తంగా చూస్తే, వృద్ధి రేటు స్వల్పంగా 0.8 శాతం ఉంటుందని తన తాజా పరిశోధనా పత్రంలో అభిప్రాయపడింది. తొలి 21 రోజుల లాక్‌డౌన్ సందర్భంలో దేశంలో 2020 క్యాలెండర్ ఇయర్‌లో 2.5 శాతం వృద్ధి ఉంటుందని అంచనావేసిన బ్రోకరేజ్ సంస్థ, 2020-21లో వృద్ధి 3.5 శాతం ఉంటుందని పేర్కొంది. ఇప్పుడు ఈ శాతాలను వరుసగా 'సున్నా', '0.8 శాతాలుగా' తగ్గించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** లాక్‌డౌన్‌తో రూ.17 లక్షల కోట్లు నష్టం

**ఎప్పుడు:** ఏప్రిల్ 14

**ఎవరు:** బ్రిటిష్ బ్రోకరేజ్ సంస్థ బార్‌క్లేస్

**ఎక్కడ:** భారత్

**ఎందుకు:** లాక్‌డౌన్ వల్ల

# సైన్స్ అండ్ టెక్నాలజీ

## ప్లాస్మాతో తొలిసారిగా కొవిడ్-19 చికిత్స

కొవిడ్-19 రోగులకు చికిత్స చేయడానికి దేశంలోనే తొలిసారిగా 'కాన్వలసెంట్ ప్లాస్మా'ను ఉపయోగించాలని కేరళలోని శ్రీ చిత్ర తిరుణాల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ (ఎస్‌సీటీఐఎంఎస్‌టీ) నిర్ణయించింది. ఎస్‌సీటీఐఎంఎస్‌టీలో కాన్వలసెంట్ ప్లాస్మా పరిశోధనకు భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) ఆమోదం తెలిపిందని ఎస్‌సీటీఐఎంఎస్‌టీ డైరెక్టర్ ఆశా కిశోర్ ఏప్రిల్ 9న తెలిపారు. త్వరలో ప్రయోగాలు మొదలుపెట్టే అవకాశం ఉందని పేర్కొన్నారు. కొవిడ్-19 నుంచి పూర్తిగా కోలుకున్న రోగుల రక్తంలోని ప్లాస్మాలో యాంటీబాడీలు పుష్కలంగా ఉంటాయని, ఇవి కరోనా వైరస్‌ను సమర్థంగా ఎదుర్కొంటాయని చెప్పారు. దీంతో కరోనా బారినపడ్డ ఇతర రోగులకు వీటితో చికిత్స చేయడం తమ పరిశోధన ఉద్దేశమని వివరించారు. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో ఎస్‌సీటీఐఎంఎస్‌టీ పనిచేస్తోంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ప్లాస్మాతో తొలిసారిగా కొవిడ్-19 చికిత్స

**ఎప్పుడు:** ఏప్రిల్ 9

**ఎవరు:** శ్రీ చిత్ర తిరుణాల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ (ఎస్‌సీటీఐఎంఎస్‌టీ)

**ఎక్కడ:** కేరళ

## కోవిడ్ చికిత్సకు హెచ్‌సీక్యూ-ఐజీ

కోవిడ్-19 చికిత్సలో 'హైడ్రాక్సీ క్లోరోక్విన్- అజిత్రోమైసిన్'(హెచ్‌సీక్యూ-ఐజీ) కాంబినేషన్ ఎలాంటి సానుకూల ఫలితాలు సాధించిందనే వివరాలను వెల్లడించే అధ్యయనం ఒకటి ఫ్రాన్స్ లో తాజాగా తెరపైకి వచ్చింది. మార్సిలీలోని ఐహెచ్‌యూ, మెడిటెరేన్ ఇన్‌ఫెక్షన్ కేంద్రంలో ఈ అధ్యయనాన్ని మార్చి- ఏప్రిల్ మధ్య నిర్వహించారు. 1061 కరోనా పాజిటివ్ పేషెంట్లకు కనీసం మూడు రోజుల పాటు 'హెచ్‌సీక్యూ-ఐజీ' ట్రీట్‌మెంట్ ఇచ్చారు. వీరిలో 973(91.7 శాతం) మంది పది రోజుల్లో ఈ వ్యాధి నుంచి కోలుకున్నారు.

**అధ్యయనం వివరాలు**

ఈ స్టడీ వివరాలను మార్సిలీ(ఫ్రాన్స్)లోని 'ఐహెచ్‌యూ, మెడిటెరేన్ ఇన్‌ఫెక్షన్' సంస్థ వెల్లడించింది. 'మార్చి 3- ఏప్రిల్ 9 మధ్య 38,617 మంది పేషెంట్ల నుంచి 59, 655 శాంపిల్స్‌ను పీసీఆర్ సేకరించింది. ఆ పేషెంట్లలో కరోనా పాజిటివ్‌గా తేలిన 3,185 మంది పేషెంట్లలో 1,061 మంది మా అధ్యయనానికి సరిపోయారు. వారి సగటు వయసు 43.6 ఏళ్లు. వారిలో పురుషులు 492 మంది. వారికి హైడ్రాక్సీక్లోరోక్విన్-అజిత్రోమైసిన్ కాంబినేషన్‌తో చికిత్స జరిపి, ఈ అధ్యయనాన్ని రూపొందించాం' అని వివరించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** కోవిడ్ చికిత్సకు హెచ్‌సీక్యూ-ఐజీ

**ఎప్పుడు:** ఏప్రిల్ 10

**ఎవరు:** ఫ్రాన్స్ లోని 'ఐహెచ్‌యూ, మెడిటెరేన్ ఇన్‌ఫెక్షన్ సంస్థ

## కరోనా నిరోధానికి డీఆర్‌డీవో కొత్త పరికరం

కరోనా వైరస్ కట్టడికి డీఆర్‌డీవో మరో పరికరాన్ని అందుబాటులోకి తెచ్చింది. రోగుల నుంచి వైద్య సిబ్బందికి వ్యాధి సోకకుండా ఉండేందుకు.. హైదరాబాద్‌లోని రీసెర్చ్ సెంటర్ ఇమారత్, చండీగఢ్‌లోని టీబీఆర్‌ఎల్‌లు సంయుక్తంగా 'ఏరోసాల్ కంటెయిన్మెంట్ బాక్స్'ను రూపొందించింది. చికిత్స లేదా నమూనాల సేకరణ సమయాల్లో రోగి నోటి నుంచి వెలువడే తుంపర్లు ఏవీ వైద్య సిబ్బందికి తాకకుండా ఈ పరికరం అడ్డుగోడ మాదిరిగా పనిచేస్తుంది. రోగికి పరీక్షలు జరిపేందుకు వీలుగా ఇందులో రెండు రంధ్రాలను ఏర్పాటు చేశారు. అక్రిలిక్/పెర్స్‌పెక్స్ పదార్థంతో తయారైన ఈ బాక్స్ తేలికగానే ఉంటుంది. రెండు సైజుల్లో

లభించే ఈ పరికరం లభిస్తుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఏరోసాల్ కంటెయిన్మెంట్ బాక్స్ రూపకల్పన

**ఎప్పుడు:** ఏప్రిల్ 10

**ఎవరు:** భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీవో)

**ఎందుకు:** కరోనా వైరస్ కట్టడికి

## ముంబై ఐఐటీలో డిజిటల్ స్టెతస్కోప్ రూపకల్పన

స్టెతస్కోప్‌ని ఛాతీపై ఉంచకుండానే, దూరం నుంచే హృదయ సంపదనలను తెలుసుకునే డిజిటల్ స్టెతస్కోప్‌ని ముంబై ఐఐటీ పరిశోధక బృందం తయారుచేసింది. కరోనా పీడితుల నుంచి ఆరోగ్య సిబ్బందికి వైరస్ వ్యాప్తి ప్రమాదాన్ని తగ్గించేందుకు ఈ పరికరం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆ బందం తెలిపింది. డిజిటల్ స్టెతస్కోప్ వినియోగించడం ద్వారా రోగి హదయ సంపదనలకు సంబంధించిన డేటా బ్లూ టూత్ ద్వారా వైద్యులకు చేరుతుంది. దీనివల్ల డాక్టర్లు పేషెంట్‌ని తాకాల్సిన అవసరం ఉండదు. ఈ టెక్నాలజీ ద్వారా తయారుచేసిన 1,000 స్టెతస్కోప్‌లను దేశవ్యాప్తంగా ఉన్న ఆసుపత్రులకు పంపించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** డిజిటల్ స్టెతస్కోప్ రూపకల్పన

**ఎప్పుడు:** ఏప్రిల్ 11

**ఎవరు:** ముంబై ఐఐటీ పరిశోధక బృందం

## కరోనా టీకా రెండో దశ క్లినికల్ ట్రయల్స్ ప్రారంభం

కోవిడ్-19 మహమ్మారిని అంతమొందించే చర్యల్లో భాగంగా... కరోనా వైరస్ టీకా రెండవ దశ క్లినికల్ ట్రయల్స్‌ను చైనా ప్రారంభించింది. ఇందుకు దాదాపు 500 మంది వాలంటీర్లను నియమించుకుంది. ముఖ్యంగా వుహాన్ కు చెందిన 84 ఏళ్ల వుహాన్ నివాసి కూడా ఉన్నారు. మార్చిలో చేపట్టిన మొదటి దశ పరీక్షల్లో పరిశోధకులు టీకా భద్రతపై దృష్టి సారించగా, రెండవ దశలో దష్టి టీకా సమర్థతపై దృష్టి పెట్టారు. రెండు ప్రయోగాత్మక వ్యాక్సిన్లకుగాను మానవ పరీక్షలను చైనా ఆమోదించినట్లు చైనా మీడియా జిన్హువా ఏప్రిల్ 14న తెలిపింది.

**చెన్ వీ నేతృతంవ్లో..**

ఇన్స్టిట్యూట్ ఆఫ్ బయోటెక్నాలజీ, అకాడమీ ఆఫ్ మిలిటరీ మెడికల్ సైన్సెస్ ఆఫ్ చైనా జెనెటిక్ ఇంజనీరింగ్ పద్ధతుల్లో కోవిడ్-19 వ్యాక్సిన్ ను అభివృద్ధి చేసింది. ఈ పరిశోధనా బృందానికి పిఎల్ఎ మేజర్ జనరల్ చెన్ వీ నేతృతంవ్ వహిస్తున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** కరోనా టీకా రెండో దశ క్లినికల్ ట్రయల్స్ ప్రారంభం

**ఎప్పుడు:** ఏప్రిల్ 14

**ఎవరు:** చైనా

**ఎక్కడ:** చైనా

**ఎందుకు:** కోవిడ్-19 మహమ్మారిని అంతమొందించే చర్యల్లో భాగంగా

## అత్యంత శక్తివంతమైన తుపాకీ అభివృద్ధి

మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న మనిషిని లేదా జంతువును గురిపెట్టి సునాయాసంగా చంపేసే అత్యంత ప్రమాదరకమైన స్నైపర్ తుపాకీని రష్యాకు చెందిన లొబోవ్ ఆర్మ్స్ కనిపెట్టింది. ఎస్‌వీఎల్‌కే-14ఎస్‌గా వ్యవహరించే పది కిలోల బరువుగల ఇది తుపాకుల విభాగంలోనే విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతుందని భావిస్తున్నారు. ఈ తుపాకీలో నుంచి బుల్లెట్ సెకండ్‌కు 900 మీటర్ల దూరం చొప్పున అంటే, ధ్వని వేగంకన్నా మూడు రెట్లు ఎక్కువ ప్రయాణం చేస్తుంది. దీని ధర అంతర్జాతీయ మార్కెట్‌లో దాదాపు 29 లక్షల రూపాయలుగా ఉంది.

ఎస్‌వీఎల్‌కే-14ఎస్ నుంచి వెలువడే బుల్లెట్ మూడు సెంటీమీటర్ల మందం గల ఇనుప దిమ్మ నుంచి దూసుకుపోతుందని, ఎలాంటి బుల్లెట్ ప్రూఫ్ ధరించిన వ్యక్తి కూడా ఈ బుల్లెట్ తగిలితే మరణించాల్సిందేనని ఈ తుపాకీని తయారు చేసిన కంపెనీ చీఫ్ ఇంజనీరు యూరి సించ్‌కిన్ తెలిపారు. ఈ తుపాకీ నుంచి వెలువడే బుల్లెట్ మూడున్నర కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించగలదని, గురి తప్పకుండా ఉండాలంటే మూడు కిలోమీటర్లకు మించి లక్ష్యం ఉండరాదని పేర్కొన్నారు. ప్రస్తుతం బ్రిటీష్ సైన్యం ఉపయోగిస్తున్న 'ఎల్115ఏ3' తుపాకీ 1500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాన్ని ఛేదించగలదు. ఇదే ఇంతవరకు ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన తుపాకీగా చెలామణి అవుతోంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** అత్యంత శక్తివంతమైన తుపాకీ అభివృద్ధి

**ఎప్పుడు:** ఏప్రిల్ 13

**ఎవరు:** రష్యాకు చెందిన లొబోవ్ ఆర్మ్స్

## కరోనా నమూనాల సేకరణకు 'కోవ్‌సాక్'

కరోనా వైరస్ కట్టడికి ఉపయోగపడే అనేక టెక్నాలజీలను అభివృద్ధి చేసిన భారత రక్షణ పరిశోధన సంస్థ (డీఆర్‌డీవో) తాజాగా నమూనాల సేకరణకు ఉపయోగించే ప్రత్యేకమైన గదిని అభివృద్ధి చేసింది. కరోనా శాంపిల్ కలెక్షన్ కియాస్క్ (కోవ్‌సాక్) అని

పిలుస్తున్న ఈ గదిని హైదరాబాద్‌లోని ఈఎస్ఐ డాక్టర్లతో సంప్రదింపులు జరిపిన తరువాత రూపొందించామని డీఆర్‌డీవో ఒక ప్రకటనలో తెలిపింది. కరోనా సోకిందన్న అనుమానం ఉన్న వ్యక్తి నుంచి నమూనాలు సురక్షితంగా సేకరించేందుకు ఈ కోవ్‌సాక్ ఉపయోగపడుతుందని పేర్కొంది. బాధితుడు కూర్చునే ప్రాంతాన్ని మానవ ప్రమేయం లేకుండా డిస్ఇన్ఫెక్ట్ చేయడం దీని ప్రత్యేకత. ఫలితంగా వైద్య సిబ్బంది నమూనాలు సేకరించిన ప్రతిసారీ ప్రత్యేకంగా వ్యక్తిగత రక్షణ పరికరాలను మార్చుకోవాల్సిన అవసరం ఉండదు. నమూనాల సేకరణ తర్వాత రోగి గది నుంచి బయటకు వచ్చిన వెంటనే నాలుగు నాజిళ్ల ద్వారా డిస్ఇన్ఫెక్టెంట్‌ను 70 సెకన్ల పాటు స్ప్రే చేసేందుకు ఏర్పాట్లు ఉన్నాయని డీఆర్‌డీవో వెల్లడించింది. అవసరాన్ని బట్టి కోవ్‌సాక్‌ను బహిరంగ ప్రదేశాల్లోనూ ఉపయోగించవచ్చని పేర్కొంది.

## క్రీడలు

### పుజారాతో ఒప్పందం రద్దు: ఇంగ్లండ్ కౌంటీ జట్టు

భారత టెస్టు స్పెషలిస్ట్ బ్యాట్స్‌మన్ చతేశ్వర్ పుజారాతో గతంలో కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఇంగ్లండ్ కౌంటీ జట్టు గ్లౌసెస్టర్‌షైర్ రద్దు చేసుకుంది. ఈ మేరకు ఏప్రిల్ 9న ఆ జట్టు ఒక ప్రకటన ద్వారా తెలిపింది. ఈ ఒప్పందం ప్రకారం అతను ఏప్రిల్ 12-మే 22 మధ్య నాలుగు రోజుల పాటు సాగే 6 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. అయితే కరోనా వైరస్ (కోవిడ్-19) విజంభణతో ప్రస్తుతం ప్రపంచమంతా లాక్‌డౌన్‌లో ఉండటంతో అన్ని స్పోర్ట్స్ ఈవెంట్‌లు వాయిదా పడ్డాయి. ఇంగ్లండ్, వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) కూడా తమ దేశంలో మే 28 వరకు జరిగే అన్ని క్రికెట్ మ్యాచ్‌లను రద్దు చేసింది. ఇటువంటి పరిస్థితుల్లో పుజారాతో తాము కుదుర్చుకున్న ఒప్పందాన్ని కొనసాగించలేమని... అందుకే రద్దు చేస్తున్నట్లు గ్లౌసెస్టర్‌షైర్ పేర్కొంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** భారత టెస్టు స్పెషలిస్ట్ బ్యాట్స్‌మన్ చతేశ్వర్ పుజారాతో ఒప్పందం రద్దు

**ఎప్పుడు:** ఏప్రిల్ 9

**ఎవరు:** ఇంగ్లండ్ కౌంటీ జట్టు గ్లౌసెస్టర్‌షైర్

**ఎందుకు:** కరోనా వైరస్ (కోవిడ్-19) విజంభణతో

### భారత్, న్యూజిలాండ్ ప్రో హాకీ లీగ్ మ్యాచ్‌లు రద్దు

2020, మే 23, 24వ తేదీల్లో భువనేశ్వర్‌లో భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరగాల్సిన రెండు ప్రో హాకీ లీగ్ మ్యాచ్‌లు రద్దయ్యాయి. ఈ విషయాన్ని న్యూజిలాండ్ హాకీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇయాన్ ఫ్రాన్సిస్ ఏప్రిల్ 10న తెలిపారు. న్యూజిలాండ్ ప్రభుత్వ లాక్‌డౌన్ మార్గనిర్దేశకాలను అనుసరించి ప్రస్తుత పరిస్థితుల్లో తాము విదేశాల్లో పర్యటించే అవకాశం లేదని... అందుకే భారత్‌తో జరిగే రెండు ప్రో హాకీ లీగ్ మ్యాచ్‌లను, చైనాలో మహిళల హాకీ జట్టు పర్యటనను రద్దు చేసుకుంటున్నామని

పేర్కొన్నారు.

**డోలాయమానంలో టోక్యో ఒలింపిక్స్**

2021 ఏడాది జూలై 23కి వాయిదా పడిన ఒలింపిక్స్ అప్పుడైనా సరైన సమయంలో జరుగుతాయనే హామీ ఇవ్వలేమని టోక్యో ఒలింపిక్స్ ఆర్గనైజింగ్ కమిటీ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) తోషిరో ముటో చెప్పారు. దీంతో 2021 ఒలింపిక్స్ క్రీడల నిర్వహణపై నీలినీడలు కమ్ముకున్నాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** భారత్, న్యూజిలాండ్ ప్రొ హాకీ లీగ్ మ్యాచ్‌లు రద్దు

**ఎప్పుడు:** ఏప్రిల్ 10

**ఎవరు:** న్యూజిలాండ్ హాకీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇయాన్ ఫ్రాన్సిస్

**ఎక్కడ:** భువనేశ్వర్, ఒడిశా, భారత్

**ఎందుకు:** కోవిడ్-19 కారణంగా

## రోజర్స్ కప్ డబ్ల్యూటీఏ టెన్నిస్ టోర్నీ రద్దు

యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నమెంట్‌కు సన్నాహకంగా జరిగే రోజర్స్ కప్ మహిళల టెన్నిస్ సంఘం (డబ్ల్యూటీఏ) టోర్నమెంట్‌ను ఈ ఏడాది రద్దు చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఈ టోర్నీ ఆగస్టు 7 నుంచి 16 వరకు కెనడాలోని మాంట్రియల్‌లో జరగాల్సింది. అయితే కరోనా వైరస్ కట్టడి చర్యల్లో భాగంగా కెనడా ప్రభుత్వ ఆగస్టు 31 వరకు ఎలాంటి ఈవెంట్స్ నిర్వహించకూడదని ఆదేశాలు జారీ చేసింది. దాంతో ఈ టోర్నీ నిర్వాహకులు 2020 ఏడాది టోర్నీని రద్దు చేస్తున్నట్లు ఏప్రిల్ 12న ప్రకటించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** రోజర్స్ కప్ డబ్ల్యూటీఏ టెన్నిస్ టోర్నీ రద్దు

**ఎప్పుడు:** ఏప్రిల్ 12

**ఎక్కడ:** మాంట్రియల్, కెనడా

**ఎందుకు:** కరోనా వైరస్ కారణంగా

## భారత్‌లో ఆసియా బాక్సింగ్ చాంపియన్‌షిప్

ఆసియా బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు 2020 ఏడాది నవంబర్-డిసెంబర్‌లలో భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. భారత్ చివరిసారి పురుషుల ఆసియా చాంపియన్‌షిప్ 1980లో ముంబైలో... మహిళల ఆసియా చాంపియన్‌షిప్ 2003లో హిస్సార్‌లో

జరిగాయి. గతేడాది నుంచి వేర్వేరుగా కాకుండా ఏకకాలంలో పురుషుల, మహిళల విభాగాల్లో ఆసియా టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** 2020 ఏడాది నవంబర్-డిసెంబర్‌లలో ఆసియా బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీలు

**ఎప్పుడు:** ఏప్రిల్ 13

**ఎక్కడ:** భారత్

## టూర్ డి ఫ్రాన్స్ సైక్లింగ్ రేసు వాయిదా

కరోనా మహమ్మారి కారణంగా ప్రపంచ వ్యాప్తంగా వాయిదా పడుతున్న మెగా ఈవెంట్స్‌లో మరొకటి చేరింది. ప్రతి యేటా జరిగే ప్రతిష్ఠాత్మక సైక్లింగ్ రేసు 'టూర్ డి ఫ్రాన్స్' వాయిదా పడింది. 117 ఏళ్ల చరిత్ర ఉన్న 'టూర్ డి ఫ్రాన్స్' రేసుకు షెడ్యూల్ ప్రకారం 2020, జూన్ 27 నుంచి జూలై 19 వరకు ఫ్రాన్స్ లోని నైస్ నగరం ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. అయితే ఫ్రాన్స్ ప్రభుత్వం జూలై మూడో వారం వరకు బహిరంగ ప్రదేశాల్లో ప్రజలెవరూ గుమిగూడవద్దని ఏప్రిల్ 15న ఆదేశాలు జారీ చేసింది. దాంతో నిర్వాహకులు ఈ రేసును వాయిదా వేశారు. కొత్త షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 20 వరకు 'టూర్ డి ఫ్రాన్స్' రేసు జరుగుతుందని నిర్వాహకులు ప్రకటించారు. 1903లో తొలిసారి 'టూర్ డి ఫ్రాన్స్' రేసు జరిగింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** టూర్ డి ఫ్రాన్స్ సైక్లింగ్ రేసు వాయిదా

**ఎప్పుడు:** ఏప్రిల్ 15

**ఎక్కడ:** నైస్, ఫ్రాన్స్

**ఎందుకు:** కరోనా మహమ్మారి కారణంగా

## వన్డే ప్రపంచకప్‌కు భారత మహిళల జట్టు అర్హత

2021 ఏడాది ఫిబ్రవరి 6 నుంచి మార్చి 7 వరకు న్యూజిలాండ్ ఆతిథ్యమిచ్చే మహిళల వన్డే ప్రపంచకప్ క్రికెట్ టోర్నమెంట్‌కు భారత మహిళల జట్టు నేరుగా అర్హత సాధించిందని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఏప్రిల్ 15న ప్రకటించింది. 2017 వరల్డ్‌కప్ రన్నరప్ భారత్‌తోపాటు ఆస్ట్రేలియా, డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లండ్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్లు కూడా ఈ మెగా ఈవెంట్‌కు బెర్త్‌లు ఖాయం చేసుకున్నాయి.

ఐసీసీ మహిళల చాంపియన్‌షిప్‌లో భాగంగా 2017 నుంచి 2020 మధ్యకాలంలో ఆయా జట్ల మధ్య జరగని సిరీస్‌లకు సంబంధించి అన్ని జట్లకు సమంగా పాయింట్లు ఇవ్వాలని ఐసీసీ నిర్ణయించింది. దాంతో పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా (37

పాయింట్లు), ఇంగ్లండ్ (29), దక్షిణాఫ్రికా (25), భారత్ (23) తొలి నాలుగు స్థానాల్లో నిలిచి నేరుగా వరల్డ్‌కప్‌లో పాల్గొనే అవకాశాన్ని దక్కించుకున్నాయి. ఆతిథ్య దేశం హోదాలో న్యూజిలాండ్ పాల్గొంటుంది. జూలై 3 నుంచి 19 వరకు శ్రీలంకలో జరిగే ప్రపంచకప్ క్వాలిఫయింగ్ టోర్నమెంట్ ద్వారా మిగిలిన మూడు బెర్త్‌లు ఖాయమవుతాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** వన్డే ప్రపంచకప్-2021కు అర్హత

**ఎప్పుడు:** ఏప్రిల్ 15

**ఎవరు:** భారత మహిళల జట్టు

**ఎక్కడ:** న్యూజిలాండ్

### ఐపీఎల్-2020 నిరవధిక వాయిదా

దేశంలో లాక్‌డౌన్ పొడిగింపుతో ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)-2020 నిరవధికంగా వాయిదా వేసినట్లు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఏప్రిల్ 15న ప్రకటించింది. కరోనా మహమ్మారి కట్టడికి దేశవ్యాప్తంగా లాక్‌డౌన్‌ను మే 3 వరకూ పొడిగిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన నేపథ్యంలో బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. వాస్తవంగా మార్చి29న ఐపీఎల్ 13వ సీజన్ ప్రారంభంకావాల్సి ఉండగా దేశంలో కరోనా వ్యాప్తి నేపథ్యంలో ఏప్రిల్ 15వరకు వాయిదా వేసింది. అయితే లాక్‌డౌన్ పొడిగింపుతో తాజాగా ఐపీఎల్-13 రద్దుకే బీసీసీఐ మొగ్గు చూపింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఐపీఎల్-2020 నిరవధిక వాయిదా

**ఎప్పుడు:** ఏప్రిల్ 15

**ఎవరు:** భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)

**ఎందుకు:** దేశంలో లాక్‌డౌన్ పొడిగింపుతో

## వార్తల్లో వ్యక్తులు

### ఎమ్మెల్సీగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే

మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రేను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ చేయాలని రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. ఉద్ధవ్‌కు శాసనసభ, శాసనమండలిలో సభ్యత్వం లేకపోవడంతో ఏప్రిల్ 9న కేబినెట్ ఈ మేరకు నిర్ణయించింది. గవర్నర్ కోటాలో ఖాళీగా ఉన్న సీటును నుంచి సీఎం ఉద్ధవ్‌ను నియమించాలని గవర్నర్ భగత్‌సింగ్ కోష్యారీని కోరినట్టు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి అనిల్ పరబ్ వెల్లడించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 164(4) ప్రకారం ఎవరైనా మంత్రి ఆరు

నెలల్లోగా ఉభయ సభల్లో దేనిలోనూ సభ్యుడు కాలేపోతే ఆ పదవికి అనర్హుడవుతారు. 2019, నవంబర్ 28న ముఖ్యమంత్రిగా ఉద్ధవ్ బాధ్యతలు చేపట్టారు. 2020, మే 28 నాటికి ఆరు నెలలు పూర్తవుతుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే

**ఎప్పుడు:** ఏప్రిల్ 9

**ఎవరు:** మహారాష్ట్ర కేబినెట్

**ఎందుకు:** ఉద్ధవ్‌కు శాసనసభ, శాసనమండలిలో సభ్యత్వం లేకపోవడంతో

## ఏపీ నూతన ఎన్నికల కమిషనర్‌గా జస్టిస్ కనగరాజ్

ఆంధ్రప్రదేశ్ నూతన ఎన్నికల కమిషనర్(ఎస్ఈసీ)గా రిటైర్డ్ జడ్జి జస్టిస్ కనగరాజ్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ప్రస్తుతం ఎస్ఈసీగా పని చేస్తున్న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి నిమ్మగడ్డ రమేష్‌కుమార్ స్థానంలో జస్టిస్ కనగరాజ్ ఏప్రిల్ 11న బాధ్యతలు చేపట్టారు. హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తిని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ)గా నియమించేలా పంచాయతీరాజ్ చట్టం-1994 సెక్షన్-200కు సవరణ చేస్తూ ప్రభుత్వం ఆర్డినెన్స్ తెచ్చింది. ఆర్డినెన్స్ కు గవర్నర్ విశ్వభూషణ్ ఆమోద ముద్రవేశారు. తాజా చట్టం ద్వారా ప్రస్తుతం ఐదేళ్లుగా ఉన్న ఎన్నికల కమిషనర్ పదవీ కాలాన్ని మూడేళ్లకు కుదించారు.

తమిళనాడుకు చెందిన జస్టిస్ కనగరాజ్ మద్రాస్ హైకోర్టు జడ్జిగా పనిచేశారు. 1973 నుంచి న్యాయవాద వృత్తిలో ఉన్న జస్టిస్ కనగరాజ్ 1997లో మద్రాస్ హైకోర్ట్ జడ్జిగా నియమితులయ్యారు. హైకోర్టు జడ్జిగా అనేక కీలకమైన జడ్జిమెంట్లు ఇచ్చారు. తమిళనాడు అంబేద్కర్ యూనివర్సిటీకి సెనెట్‌గా ఆయన వ్యవహరించారు. 2006లో హైకోర్టు జడ్జిగా పదవీ విరమణ పొందారు. అప్పటి నుంచి సుప్రీం కోర్టులో సీనియర్ అడ్వకేట్‌గా ఆయన ప్రాక్టీస్ కొనసాగిస్తున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఆంధ్రప్రదేశ్ నూతన ఎన్నికల కమిషనర్(ఎస్ఈసీ)గా నియామకం

**ఎప్పుడు:** ఏప్రిల్ 11

**ఎవరు:** హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ కనగరాజ్

## ఐఎంఎఫ్ బృందంలో రఘురామ్ రాజన్‌కు చోటు

ప్రముఖ ఆర్థికవేత్త, ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ కీలక గౌరవాన్ని దక్కించుకున్నారు. కోవిడ్-19 సంక్షోభ సమయంలో భారత దేశంలో అనుసరించాల్సిన ఆర్థికవిధానాలపై పలు కీలక సూచనలు చేసిన ఆయన తాజాగా అంతర్జాతీయ ద్రవ్యనిధి

సంస్థ (ఐఎంఎఫ్) ఆధ్వర్యంలో ఏర్పాటైన సలహా బృందంలో చోటు దక్కించుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా 12మంది ఆర్థిక నిపుణులతో ఏర్పాటైన ఈ కమిటీలో రఘురామ్ రాజన్‌ను కూడా చేరుస్తూ ఐఎంఎఫ్ చీఫ్ క్రిస్టలినా జార్జీవా ఏప్రిల్ 10న ఒక ప్రకటన జారీ చేశారు. గ్లోబల్ కరోనా వైరస్ మహమ్మారి కారణంగా ఉత్పన్నమైన అసాధారణ సవాళ్లు, పరిణామాలపై ప్రపంచ వ్యాప్తంగా దృక్పథాలను అందిస్తుందని ఐఎంఎఫ్ తెలిపింది. సింగపూర్ సీనియర్ మంత్రి ,సింగపూర్ ద్రవ్య అథారిటీ చైర్మన్ షణ్ముగరత్నం, మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ క్రిస్టిన్ ఫోర్బ్స్, ఆస్ట్రేలియా మాజీ ప్రధాని కెవిన్ రూడ్, యుఎన్ మాజీ డిప్యూటీ సెక్రటరీ జనరల్ లార్డ్ మార్క్ మల్లోచ్ బ్రౌన్ తదితరులు ఈ కమిటీలో వున్నారు. 2016 సెప్టెంబర్ వరకు మూడేళ్లపాటు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గవర్నర్‌గా పనిచేసిన రాజన్ ప్రస్తుతం అమెరికాలోని ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఐఎంఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన సలహా బందంలో చోటు

**ఎప్పుడు:** ఏప్రిల్ 10

**ఎవరు:** ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్

**ఎందుకు:** గ్లోబల్ కరోనా వైరస్ మహమ్మారి కారణంగా ఉత్పన్నమైన అసాధారణ సవాళ్లు, పరిణామాలపై ప్రపంచ వ్యాప్తంగా దృక్పథాలను అందించేందుకు

## ప్రముఖ రచయిత్రి పింగళి పార్వతి కన్నుమూత

దూరదర్శన్ న్యూస్ రీడర్, ప్రముఖ రచయిత్రి పింగళి పార్వతి ప్రసాద్(70) ఏప్రిల్ 12న హైదరాబాద్‌లో అనారోగ్యంతో కన్నుమూశారు. 1947 ఆగస్టు 9న జన్మించిన ఆమె మచిలీపట్నంలోని హిందూ కళాశాలలో చదువుకున్నారు. 1980 నుంచే ఆకాశవాణిలో పనిచేసిన పార్వతి ప్రసాద్ దూరదర్శన్ వార్తలు చదివిన తొలి న్యూస్‌రీడర్లలో ఒకరు. 35 ఏళ్లపాటు న్యూస్‌రీడర్‌గా సేవలందించారు. ఆమె యోజన, ఇతర పత్రికలకు అనువాదాలతో పాటు ఎన్నో నాటికలు, వ్యాసాలు రచించారు. యునిసెఫ్, సేవ్‌ద చిల్డ్రన్ యూకే, పంచాయతీ రాజ్ శాఖ మొదలైన సంస్థలకు ప్రచార సామగ్రి తయారీలో తోడ్పాటును అందించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** దూరదర్శన్ న్యూస్ రీడర్, ప్రముఖ రచయిత్రి కన్నుమూత

**ఎప్పుడు:** ఏప్రిల్ 12

**ఎవరు:** పింగళి పార్వతి ప్రసాద్(70)

**ఎక్కడ:** హైదరాబాద్

**ఎందుకు:** అనారోగ్యంతో

### కేంద్ర మాజీ మంత్రి రాజశేఖరన్ కన్నుమూత

కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు ఎమ్‌వీ రాజశేఖరన్(92) కన్నుమూశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఏప్రిల్ 13న తుదిశ్వాస విడిచారు. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి దివంగత నిజలింగప్ప అల్లుడైన రాజశేఖరన్ 1967లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీగా గెలుపొందారు. మన్మోహన్‌సింగ్ ప్రభుత్వంలో మంత్రిగా పని చేసి గ్రామీణాభివద్ధికి ప్రాధాన్యమిచ్చారు.

### బ్రిటన్ కమెడియన్ కన్నుమూత

కరోనా వైరస్‌తో బాధపడుతూ ప్రముఖ నటుడు, బ్రిటన్ కమెడియన్ టిమ్ బ్రూక్ టేలర్ (75) ఏప్రిల్ 12న కన్నుమూశారు. బ్రూక్ టేలర్ గత నాలుగు దశాబ్దాలుగా బీబీసీ రేడియో 4కి రెగ్యులర్ ప్యానెలిస్ట్‌గా వ్యవహరించారు. 1970ల్లో బుల్లితెరపై వచ్చిన ది గుడీస్ షోతో ఆయన విశేష ప్రాచుర్యం పొందారు. కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో బ్రూక్ టేలర్ నటుడిగా తన కెరీర్ ప్రారంభించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు

**ఎప్పుడు:** ఏప్రిల్ 13

**ఎవరు:** ఎమ్‌వీ రాజశేఖరన్(92)

**ఎక్కడ:** బెంగళూరు, కర్ణాటక

**ఎందుకు:** అనారోగ్యంతో

### కరోనాతో పాక్ మాజీ క్రికెటర్ జాఫర్ మృతి

పాకిస్తాన్ మాజీ ఫస్ట్ క్లాస్ క్రికెటర్ జాఫర్ సర్ఫరాజ్ కరోనా మహమ్మారికి బలయ్యాడు. పాక్ ప్రభుత్వ వెల్లడించిన వివరాల ప్రకారం.. 50 ఏళ్ల జాఫర్ పెషావర్‌లోని లేడీ రీడింగ్ ఆసుపత్రిలో కరోనా చికిత్స పొందుతూ ఏప్రిల్ 13న కన్నుమూశారు. లెఫ్ట్ హ్యాండెడ్ బ్యాట్స్‌మెన్ అయిన జాఫర్ సర్ఫరాజ్ తన కెరీర్‌లో 6 వన్డేలు ఆడి 96 పరుగులు చేశాడు. 1988 నుంచి 94 వరకు 15 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో పెషావర్‌కు ప్రాతినిధ్య వహించి 616 పరుగులు, 1990 నుంచి 92 వరకు లిస్ట్ ఏ క్రికెట్ ఆడాడు. రిటైర్మంట్ అనంతరం జాఫర్ సీనియర్ జట్టుతో పాటు అండర్-19 జట్టుకు కోచ్‌గా పనిచేశాడు. జాఫర్ సర్ఫరాజ్ సోదరుడు అక్తర్ సర్ఫరాజ్ కూడా 1997-98 మధ్యలో జాతీయ జట్టుకు ప్రాతినిధ్య వహించాడు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** కరోనాతో పాక్ మాజీ క్రికెటర్ మృతి

**ఎప్పుడు:** ఏప్రిల్ 13

**ఎవరు:** జాఫర్ సర్వరాజ్(50)

**ఎక్కడ:** పెషావర్, పాకిస్తాన్

# కరెంట్ అఫైర్స్ (ఏప్రిల్ 17 - 23, 2020)

## అంతర్జాతీయం

### దక్షిణ కొరియాలో అధికార పార్టీ విజయం

సియోల్: కరోనా కట్టడిలో అద్భుతమైన ప్రతిభాపాటవాలు చూపించిన దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్ జే ఇన్ ఆధ్వర్యంలో అధికార డెమొక్రాటిక్ పార్టీ సార్వత్రిక ఎన్నికల్లో విజయ దుందుభి మోగించింది. మొత్తం 300 స్థానాలున్న జాతీయ అసెంబ్లీలో మూన్ నేతృత్వంలో లెఫ్ట్ పార్టీల కూటమికి 180 సీట్లు వస్తే, ప్రతిపక్ష కన్జర్వేటివ్ యునైటెడ్ కూటమి 103 స్థానాలు దక్కించుకుంది. 1987 తర్వాత దక్షిణ కొరియాలో ఏ పార్టీకి ఈ స్థాయి విజయం దక్కలేదు. కరోనాని అరికట్టడంలో అధ్యక్షుడు చూపించిన పనితీరుకే ప్రజలు మూన్‌కే మళ్లీ పట్టం కట్టారు.

**టీకా ఒక్కటే మార్గం..**

కోవిడ్ నివారణకు టీకా అభివృద్ధి చేస్తేనే ప్రపంచంలో సాధారణ పరిస్థితులు నెలకొనేందుకు అవకాశముందని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి గుటెరెస్ స్పష్టం చేశారు. 'టీకా ఒక్కటే ప్రపంచంలో సాధారణ పరిస్థితులున్న భావనను తీసుకురాగలదు. దీంతో కోటానుకోట్ల డాలర్ల మొత్తం ఆదా అవడమే కాకుండా విలువైన ప్రాణాలు మిగుల్చుకోవచ్చు"అని ఆయన ఆఫ్రికాదేశాలతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో పేర్కొన్నారు.కరోనా మహమ్మారిని ఎదుర్కొనేందుకు రెండు లక్షల కోట్ల డాలర్ల విరాళాలు సేకరించాలని తాను మార్చి 25న పిలుపునివ్వగా ఇప్పటివరకూ ఇందులో 20 శాతం మొత్తం అందిందని తెలిపారు.

**ఆఫ్రికాలో 3 లక్షల మంది మరణిస్తారు: యూఎన్**

కరోనా వైరస్‌ను పూర్తి స్థాయిలో కట్టడి చేసినప్పటికీ 2020 ఏడాది ఆఫ్రికా ఖండంలో 3 లక్షల మరణాలు నమోదవుతాయని ఐక్యరాజ్య సమితి ఆర్థిక కమిషన్ ఆఫ్రికా విభాగం అంచనా వేసింది. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే మృతుల సంఖ్య 33 లక్షల వరకు కూడా ఉంటుందని హెచ్చరించింది. భౌతిక దూరం కఠినంగా అమలు చేసినప్పటికీ 12 కోట్ల మందికిపైగా వైరస్ సోకుతుందని పేర్కొంది. ప్రస్తుతం ఆఫ్రికాలో కరోనా కేసులు 20 వేలకు చేరుకున్నాయి.

**దక్షిణాఫ్రికాకు భారత్ సహకారం: మోదీ**

కరోనాను ఎదుర్కొనేందుకు అవసరమైన మందులను తక్షణమే సరఫరా చేస్తామని ప్రధాని మోదీ దక్షిణాఫ్రికాకు హామీ ఇచ్చారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామాపోసాతో కోవిడ్ మహమ్మారిపై చర్చించినట్లు ప్రధాని ట్వీట్ చేశారు. ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దుల్ ఫతా ఎల్‌సీసీతోనూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆరోగ్య సంక్షోభం గురించి చర్చించినట్లు ప్రధాని వెల్లడించారు.

### కరోనా వైరస్ పుట్టుకపై సమగ్ర విచారణ

కరోనాతో అతలాకుతలమవుతున్న అమెరికా ఆ వైరస్ పుట్టుకపై సమగ్ర విచారణ చేపట్టడానికి సన్నద్ధమైంది. చైనాలోని వూహాన్ వైరాలజీ ల్యాబ్ నుంచి ఈ వైరస్ ప్రమాదవశాత్తూ బయటకి వచ్చి ఉండడానికే అవకాశాలు ఉన్నాయంటూ అమెరికా మీడియా కథనాలు ప్రచురిస్తోంది. ఆ కథనాల్లో లేవనెత్తిన పలు సందేహాలకు సమాధానాలు రాబట్టడానికి సమగ్ర దర్యాప్తు చేపడతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 18న ప్రకటించారు.

**వూహాన్ మార్కెట్‌లో ఆ గబ్బిలాలు లేవా ?**

కరోనా వైరస్ ఒకానొక రకమైన గబ్బిలం నుంచి సోకిందని చైనా ప్రభుత్వం చెబుతోంది. అయితే అలాంటి గబ్బిలాలు ఆ ప్రాంతంలో లేవని వూహాన్ వెట్ మార్కెట్లో గబ్బిలం మాంసం విక్రయాలు జరగలేదంటూ ఫాక్స్ న్యూస్ చానల్ ఒక కథనాన్ని ప్రసారం చేసింది. చైనా సర్కార్ చెబుతున్న గబ్బిలాలు వూహాన్‌కి 64 కి.మీ. దూరంలో ఉన్నాయంటూ తాను రూపొందించిన నివేదికలో వెల్లడించింది. అంతేకాదు కరోనా వైరస్ సోకిన మొట్టమొదటి పేషెంట్ జీరో వైరాలజీ ల్యాబ్‌లో ఉద్యోగిగా పనిచేస్తున్నారని ఆ వ్యక్తి ద్వారానే కరోనా సోకిందని చెబుతోంది.

**ల్యాబ్‌లో భద్రత కరువు?**

వూహాన్‌లో వైరాలజీ ల్యాబొరేటరీకి భద్రతా ఏర్పాట్లు తగినంత స్థాయిలో లేవని, అందుకే ఏదైనా జరిగి ఉండవచ్చునని అనుమానాలు వ్యక్తం చేస్తూ వాషింగ్టన్ పోస్టు తన కథనంలో రాసుకొచ్చింది.

**ఆ ల్యాబ్‌లో ఏం చేస్తారు?**

వూహాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (డబ్ల్యూఐవీ) ఆసియాలోనే అతి పెద్ద వైరాలజీ ల్యాబ్. అందులో 1,500 రకాల వైరస్‌లపై పరిశోధనలు సాగుతున్నాయి. వైరస్‌ల తీవ్రత అనుగుణంగా పీ1 నుంచి పీ4 వరకు ల్యాబ్‌లలో పరిశోధనలు చేస్తారు. తక్కువ హానికర వైరస్‌లను పీ1లో చేస్తే ఎబోలా వంటి అత్యంత ప్రమాదకరమైన వైరస్‌లపై పీ4 ల్యాబొరేటరీలో చేస్తారు. ఈ పీ4 ల్యాబొరేటరీని 4.2 కోట్ల డాలర్ల వ్యయంతో 2015లో నిర్మించారు. 2018 నుంచి పని చేయడం ప్రారంభించింది. గబ్బిలం నుంచి సంక్రమించే వైరస్‌లపై ఇక్కడ పరిశోధనలు నిర్వహిస్తున్నట్టుగా తెలుస్తోంది. వూహాన్ శివార్లలో ఉండే ఈ ల్యాబ్‌కి సమీపంలో వెట్ మార్కెట్ ఉంది. ఈ ల్యాబ్‌లో పనిచేయాలంటే సమర్థవంతులైన టెక్నీషియన్లు ఉండాలి. అయితే ఈ ల్యాబ్‌లో నిపుణుల కొరత ఉందన్న విమర్శలు ఉన్నాయి. అందుకే కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు ఉండాలని అమెరికా గతంలో సూచించింది. అయితే వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూహెచ్ఓ) వంటి సంస్థలు ఆ ల్యాబ్‌లో పటిష్టమైన భద్రత ఉందని, అందులోంచి వైరస్ లీకయ్యే అవకాశం లేదని కచ్చితంగా చెబుతున్నాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** కరోనా వైరస్ పుట్టుకపై సమగ్ర విచారణ

**ఎప్పుడు:**ఏప్రిల్ 18

**ఎవరు:**అమెరికా

**ఎందుకు:** అమెరికా మీడియా కథనాల్లో లేవనెత్తిన పలు సందేహాలకు సమాధానాలు రాబట్టడానికి

## వైరస్ ల్యాబ్ నుంచి రాలేదు: వూహాన్ ల్యాబ్ చీఫ్

చైనాలోని వూహాన్‌లో వైరాలజీ ల్యాబరెటరీ నుంచే కోవిడ్-19(కరోనా వైరస్) బయటకు వచ్చిందని అమెరికా చేస్తున్న ఆరోపణల్ని వూహాన్ వైరాలజీ ల్యాబ్ చీఫ్ తోసిపుచ్చారు. కరోనా వైరస్ బట్టబయలు అయ్యాక తొలిసారిగా ల్యాబ్ డైరెక్టర్ యాన్ జిమింగ్ ఏప్రిల్ 19న మీడియాకి ఇంటర్వ్యూ ఇచ్చారు. "ఈ ల్యాబ్‌లో ఎలాంటి పరిశోధనలు జరుగుతున్నాయో, ఎంత గట్టి భద్రత ఉందో మాకే తెలుసు. ల్యాబ్‌లోంచి వైరస్ బయటకు వచ్చే అవకాశం లేదు"అని స్పష్టం చేశారు. మరోవైపు వూహాన్‌లో వైరస్ అత్యంత తక్కువ ప్రమాదకరంగా ఉందని చైనా ప్రభుత్వం ప్రకటించింది.

## చైనా నుంచి మరో 3 లక్షల ర్యాపిడ్ టెస్ట్ కిట్లు

కోవిడ్-19 పరీక్షలు వేగవంతంగా జరిపేందుకు మరో 3 లక్షల ర్యాపిడ్ యాంటీబాడీ టెస్ట్ కిట్లను భారత్‌కు పంపినట్లు చైనాలో భారత రాయబారి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. ఈ కిట్లను గ్వాంగ్‌ర నుంచి విమానంలో రాజస్తాన్, తమిళనాడుకు పంపామన్నారు. చైనా గతవారం 6.50 లక్షల యాంటీబాడీ కిట్లు, ఆర్ఎన్ఏ కిట్లను భారత్‌కు పంపింది. కోవిడ్ బాధితులకు చికిత్స అందించే వైద్య సిబ్బంది రక్షణ కోసం భారత్ ఇప్పటికే 1.50 కోట్ల పర్సనల్ ప్రొటెక్షన్ దుస్తుల కోసం చైనా కంపెనీలకు ఆర్డరిచ్చింది.

## అమెరికా విచారణకు చైనా నిరాకరణ

కరోనా వైరస్ పుట్టుకపై విచారణకు తమ దేశ బృందాలను అనుమతించాలంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన డిమాండ్‌ను చైనా తోసిపుచ్చింది.మేము కరోనా బాధితులమేగానీ, నేరస్తులం కాదని ఏప్రిల్ 20న తెలిపింది. కరోనా వైరస్ చైనాలోని వూహాన్‌లో ఒక పరిశోధనశాల నుంచి తప్పించుకుందా? అనే కోణంలో అమెరికా విచారణ ప్రారంభించింది. ఈ పరిణామాలపై చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి గెంగ్ షువాంగ్ స్పందిస్తూ.. 'వైరస్ మానవాళి మొత్తానికి శత్రువు. అది ఎప్పుడైనా, ఎక్కడైనా ప్రత్యక్షం కావచ్చు. ఏ దేశంపైనైనా విరుచుకు పడవచ్చు. మేమూ బాధితులమే. నేరస్తులం కాదు. ఈ వైరస్‌ను తయారు చేసిన వాళ్లలో మేము లేము'అని అన్నారు.

## భారత్ కొత్త నిబంధనలపై చైనా అసంతృప్తి

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల(ఎఫ్‌డీఐ) విషయంలో భారత్ కీలక మార్పులు చేయడంపై చైనా అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రస్తుత కోవిడ్-19 పరిస్థితి నేపథ్యంలో చైనా సహా పొరుగుదేశాలు 'అవకాశవాద టేకోవర్'లకు పాల్పడకుండా భారత్ కఠిన చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. ఇండియాతో సరిహద్దులు పంచుకునే చైనా సహా పొరుగుదేశాలు ప్రభుత్వ ఆమోదం పొందిన

తర్వాతే పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న, లేదా భవిష్యత్తు ఎఫ్‌డీఐల (ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా) విషయంలోనూ ఓనర్‌షిప్ బదిలీలకు కూడా ఈ నిబంధనలు వర్తిస్తాయని తెలిపింది.

## తొలిసారిగా మైనస్‌లోకి ముడి చమురు ధరలు

అమెరికా మార్కెట్లో ముడి చమురు ధరలు తొలిసారిగా 'నెగిటివ్'(మైనస్)లోకి జారిపోయాయి. అమెరికాలో నిల్వ సామర్థ్యం లేకపోవడం, కరోనా వైరస్ కల్లోలంతో పలు దేశాల్లో లాక్‌డౌన్ కొనసాగుతుండటంతో డిమాండ్ బాగా తగ్గడం, లాక్‌డౌన్ ముగిసి డిమాండ్ ఎప్పుడు పుంజుకుంటుందో స్పష్టత లేకపోవడం, ట్రేడర్లు చమురు డెలివరీలకు ఇష్టపడకపోవడంతో ధరలు ఈ రేంజ్‌లో పడిపోయాయి. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూటీఐ) చమురు ధర (మే ఫ్యూచర్స్) ఏప్రిల్ 17న ఒక్క బ్యారెల్‌కు 18.27 డాలర్ల వద్ద ముగిసింది. ఏప్రిల్ 20న ఒక దశలో 220 శాతం (40 డాలర్లకు) పైగా నష్టంతో మైనస్ 28 డాలర్లకు పడిపోయింది. న్యూయార్క్ మర్కంటైల్ ఎక్స్చేంజ్‌లో డబ్ల్యూటీఐ చమురు 1983 ఏప్రిల్ నుంచి ట్రేడవడం మొదలైంది. అప్పటి నుంచి చూస్తే, ఇదే అత్యధిక కనిష్ఠ ధర. కాగా జూన్ డబ్ల్యూటీఐ కాంట్రాక్ట్ ఫ్యూచర్స్ మాత్రం 22.25 బ్యారెల్ వద్ద ట్రేడ్ అవుతోంది. మే, జూన్ ఫ్యూచర్స్ కాంట్రాక్ట్‌ల ధరల తేడా (స్ప్రెడ్) భారీగా (40 డాలర్లకు మించి) ఉండటం విశేషం. రెండు వరుస నెలల ఫ్యూచర్స్ కాంట్రాక్ట్‌ల ధరల తేడా ఈ రేంజ్‌లో ఉండటం చరిత్రలో ఇదే మొదటిసారి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** తొలిసారిగా మైనస్‌లోకి ముడి చమురు ధరలు

**ఎప్పుడు:**ఏప్రిల్ 20

**ఎక్కడ:**అమెరికా మార్కెట్

**ఎందుకు:** కరోనా వైరస్ కల్లోలంతో

## కరోనాతో ఆకలికేకలు రెట్టింపు: ఐరాస

ప్రపంచవ్యాప్తంగా ఆకలితో అలమటిస్తోన్న ప్రజల సంఖ్య కోవిడ్-19 కారణంగా రెట్టింపు కానుందని ఐక్యరాజ్యసమితి ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ అండ్ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రాం హెచ్చరించింది. ఈ మేరకు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి ఒక నివేదికను సమర్పించింది. కోవిడ్ మహమ్మారి కారణంగా కుదేలైన ప్రపంచ ఆర్థిక రంగం అంతర్జాతీయంగా ఆకలికేకలను మరింత పెంచే అవకాశం ఉన్నదని ఈ నివేదికలో వెల్లడైంది. 2019లో ప్రపంచవ్యాప్తంగా 13.5 కోట్ల మంది ఆకలితో అలమటిస్తోంటే, కోవిడ్ ప్రభావంతో 2020 యేడాదికి ఈ సంఖ్య మరో 13 కోట్లు పెరిగి, 26.5 కోట్లకు చేరుతుందని ఆ రిపోర్టు అంచనా వేసింది. 50 దేశాలకు చెందిన 2019 ఏడాది రిపోర్టులను 2020 ఏడాదితో పోల్చి చూస్తే ఆహార సంక్షోభం 12.3 కోట్లకు అంటే పది శాతం పెరిగింది.

**158 కోట్ల మంది విద్యార్థుల చదువులకు ఆటంకం**

కరోనా వైరస్ ప్రపంచ విద్యా రంగంపైనా తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇప్పటివరకు 191 దేశాల్లో విద్యాసంస్థలు మూతపడగా.. 158 కోట్ల మంది విద్యార్థుల చదువులకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. స్కూళ్లు, కాలేజీలు, వర్సిటీలు ఇలా అన్ని సంస్థల్లోని బోధన నిలిచిపోయింది. విద్యారంగంలో నెలకొన్న ప్రస్తుత పరిణామాలపై యునైటెడ్ నేషన్స్ ఎడ్యుకేషనల్, సైంటిఫిక్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్ (యునెస్కో) అధ్యయనం చేస్తూ నివేదికలను విడుదల చేస్తోంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఆకలితో అలమటిస్తోన్న ప్రజల సంఖ్య రెట్టింపు

**ఎప్పుడు:**ఏప్రిల్ 21

ఎవరు : ఐక్యరాజ్యసమితి ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ అండ్ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రాం

**ఎక్కడ:**ప్రపంచవ్యాప్తంగా

**ఎందుకు:** కోవిడ్-19 కారణంగా

**కరోనా జంతువుల నుంచే పుట్టింది: డబ్ల్యూహెచ్ఓ**

కరోనా వైరస్ పుట్టుకకు జంతువులే కారణమని, ల్యాబ్‌లో వైరస్ ఉద్భవించినట్లు ఎలాంటి ఆధారాలు లేవని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) వెల్లడించింది. అన్నిరకాల ఆధారాలు కరోనా వైరస్ పుట్టుకకు జంతువులే కారణమని రుజువు చేస్తున్నాయని ఏప్రిల్ 21న తెలిపింది. కోవిడ్-19 లేబొరెటరీలో సృష్టించింది కాదని స్పష్టం చేసింది. అయితే గబ్బిలాల నుంచి మనుషులకు కరోనా ఎలా వ్యాపించిందన్న విషయంపై ఇంకా పూర్తి వివరాలు కనుగొనాల్సి ఉందని పేర్కొంది.

ప్రపంచానికి చెమటలు పట్టిస్తోన్న కరోనా వైరస్ చైనాలోని వూహాన్ వైరాలజీ ల్యాబ్‌లో జన్మించిందంటూ అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా ఇతర నిపుణులు సైతం అనుమానాలు వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. అయితే వైరస్ తమ సృష్టి కాదని, అపనవసరంగా నిందలు వేయడం తగదని వూహాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ అధికారులు ఆ వార్తలను ఖండిస్తూ వచ్చారు. తాజాగా ఇదే అభిప్రాయాన్ని డబ్ల్యూహెచ్‌వో వ్యక్తం చేసింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** కరోనా జంతువుల నుంచే పుట్టింది

**ఎప్పుడు:**ఏప్రిల్ 21

ఎవరు : ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో)

**ఎందుకు:** కరోనా వైరస్ చైనాలోని వూహాన్ వైరాలజీ ల్యాబ్‌లో జన్మించిందంటూ అనుమానాలు వ్యక్తమైన నేపథ్యంలో

### ఇమిగ్రేషన్ వీసాలపై నిషేధం: ట్రంప్

అమెరికాలోకి అన్ని రకాల వలసలపై తాత్కాలికంగా నిషేధం విధించే అధికారిక ఉత్తర్వులపై త్వరలో సంతకం చేయనున్నట్లు ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అదృశ్య శత్రువైన కరోనా వైరస్ దాడి నుంచి దేశ ప్రజలను కాపాడేందుకు, అమెరికన్ల ఉద్యోగాలకు భద్రత కల్పించేందుకు ఆ నిర్ణయం తీసుకున్నట్లు ఏప్రిల్ 20న ట్వీట్ చేశారు.

**హెచ్1బీ పైనా ప్రభావం**

ట్రంప్ సంతకం చేయనున్న ఉత్తర్వుల్లో ఏం ఉండబోతోందన్నది, ఆ ఉత్తర్వులపై ఆయన ఎప్పుడు సంతకం చేయనున్నారన్నది ఇంకా స్పష్టం కాలేదు. ఇమిగ్రేషన్ వీసాలపైననే తాత్కాలిక నిషేధం విధించబోతున్నట్లు ట్రంప్ ట్వీట్ చేసినప్పటికీ.. అమెరికన్ల ఉద్యోగ భద్రతపై కూడా ఆ ట్వీట్‌లో ప్రస్తావించినందువల్ల నాన్- ఇమిగ్రంట్ వీసా అయిన హెచ్1బీ పైనా ఆయన నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. అదే జరిగితే.. విదేశీయులపై ముఖ్యంగా భారతీయులపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడే అవకాశముంది.

కరోనా వ్యాప్తి నేపథ్యంలో అమెరికా ఇప్పటికే యూరోప్, చైనా, కెనడా, మెక్సికోల నుంచి విదేశీయులెవరూ దేశంలోకి రాకుండా నిషేధం విధించింది. అన్ని వీసా సేవలను నిలిపేసింది. కరోనా కారణంగా అమెరికా ఆర్థికంగా భారీగా దెబ్బ తిన్నది. ఇప్పటికే 2.2 కోట్ల మంది అమెరికన్లు నిరుద్యోగ ప్రయోజనాల కోసం దరఖాస్తు చేసుకున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** అన్ని రకాల వలసలపై తాత్కాలికంగా నిషేధం

**ఎప్పుడు:**ఏప్రిల్ 21

ఎవరు : అమెరికా డొనాల్డ్ ట్రంప్

**ఎందుకు:** అమెరికన్ల ఉద్యోగాలకు భద్రత కల్పించేందుకు

## జాతీయం

### జూమ్ సురక్షితమైనది కాదు: కేంద్రం

లాక్‌డౌన్ సమయంలో వీడియో కాన్ఫరెన్స్ కోసం వ్యక్తులు, సంస్థలు విరివిగా ఉపయోగిస్తున్న 'జూమ్'ప్లాట్‌ఫామ్ అంత సురక్షితమైనది కాదని కేంద్ర ప్రభుత్వ ప్రకటించింది. ప్రభుత్వ సంస్థలు అధికారిక సమావేశాల కోసం దీన్ని వినియోగించవద్దని కేంద్ర హోం శాఖ ఏప్రిల్ 16న ప్రకటించింది. దీనికి సంబంధించిన కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్(సెర్ట్-ఇన్) హెచ్చరికను సైబర్ కోఆర్డినేషన్ కేంద్రం నిర్ధారించింది. అధికారిక సమావేశాల కోసం అధికారులు ఈ ప్లాట్‌ఫామ్‌ను వినియోగించవద్దని స్పష్టం చేసింది. అలాగే, జూమ్‌ను వినియోగించే ప్రైవేటు సంస్థలు, వ్యక్తుల కోసం కొన్ని సూచనలు చేసింది.

## కరోనా బాధితులకు ప్లాస్మా చికిత్స: ఢిల్లీ సీఎం

కరోనా సోకిన వారికి త్వరలోనే ప్లాస్మా చికిత్స ద్వారా ట్రీట్‌మెంట్ అందించేందుకు ట్రయల్స్ ప్రారంభించామని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఏప్రిల్ 16న ప్రకటించారు. దీనికి సంబంధించి కేంద్రం నుంచి అనుమతి లభించిందని తెలిపారు. రాబోయే 3-4 రోజుల్లో దీనికి సంబంధించిన ట్రయల్స్ ప్రారంభమవుతుందని, ఇది విజయవంతమైతే త్వరలోనే కరోనా రోగులకు ఈ విధమైన చికిత్స అందిస్తామని వెల్లడించారు.

కరోనా నివారణకు మందు ఇంతవరకు ఎవరు కనుక్కొలేదు. ప్లాస్మా థెరపీలో కరోనా సోకి కోలుకున్న వ్యక్తి శరీరం నుంచి రక్తాన్ని సేకరించి.. అందులో ఉండే ప్లాస్మాను వేరు చేస్తారు. ఆ ప్లాస్మాను ప్రాణాపాయ స్థితిలో ఉన్న కరోనా రోగి రక్తంలోకి ఎక్కిస్తారు. దీంతో 2 రోజుల్లోనే ఆ రోగి సాధారణ స్థితికి చేరుకుంటాడు. ఈ క్రమంలో కరోనా వచ్చి ప్రాణాపాయ స్థితిలో ఉన్నా ఈ విధానం ద్వారా రోగులను బతికించేందుకు అవకాశం ఉంటుంది. ఈ ప్రక్రియ అగ్ర రాజ్య అమెరికాతో పాటు చైనాలో సక్సెస్ కావడంతో కరోనా అధికంగా ఉన్న ఇటలీ, స్పెయిన్, జర్మనీ, బ్రిటన్ లలో కూడా ప్లాస్మా ధెరపికి వైద్యులు మొగ్గు చూపుతున్నారు. మన దేశంలో కూడా ప్లాస్మా థెరిపికి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ కేరళకు అనుమతిచ్చింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** కరోనా సోకిన వారికి త్వరలోనే ప్లాస్మా చికిత్స ద్వారా ట్రీట్‌మెంట్

**ఎప్పుడు:**ఏప్రిల్ 16

ఎవరు : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్

## టైమ్స్ ర్యాంకింగ్స్ లో పాల్గొనం: ఐఐటీలు

ప్రపంచ అత్యుత్తమ విద్యాసంస్థలకు ఇచ్చే టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్(టీహెచ్ఈ) ర్యాంకింగ్స్ ను ఈ సంవత్సరం(2020) బహిష్కరిస్తున్నట్లు భారత్‌లోని ఏడు ప్రఖ్యాత ఐఐటీ(ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ)లు ప్రకటించాయి. ఉత్తమ విద్యా సంస్థలుగా ప్రకటించేందుకు టీహెచ్ఈ అనుసరిస్తున్న ప్రక్రియ పారదర్శకంగా లేదని విమర్శించాయి. బాంబే, ఢిల్లీ, గువాహటి, కాన్పూర్, ఖరగ్‌పూర్, మద్రాస్, రూర్కీ ఐఐటీలు ఏప్రిల్ 16న ఉమ్మడిగా ఈ ప్రకటన చేశాయి. 'ఈ సంవత్సరం ర్యాంకింగ్‌సలో ఈ ఏడు ఐఐటీలు పాల్గొనడం లేదు. ర్యాంకింగ్ ప్రక్రియ విధి, విధానాలు, పారదర్శకతపై టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ వారు సంతృప్తికర వివరణ ఇస్తే 2021 సంవత్సర ర్యాంకింగ్స్ లో పార్టిసిపేట్ చేస్తాం'అని స్పష్టం చేశాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** 2020 టైమ్స్ ర్యాంకింగ్స్ లో పాల్గొనం

**ఎప్పుడు:**ఏప్రిల్ 16

ఎవరు : భారత్‌లోని ఏడు ప్రఖ్యాత ఐఐటీలు

**ఎందుకు:** ఉత్తమ విద్యా సంస్థలుగా ప్రకటించేందుకు టీహెచ్ఈ అనుసరిస్తున్న ప్రక్రియ పారదర్శకంగా లేదని

## ఆర్థిక మంత్రితో ప్రధాని మోదీ సమావేశం

కరోనా వైరస్ దెబ్బతో కుదేలవుతున్న ఆర్థిక వ్యవస్థ స్థితిగతులను సమీక్షించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ ఏప్రిల్ 16న సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎకానమీ పరిస్థితులను సమీక్షించడంతో పాటు దెబ్బతిన్న రంగాలకు మరో ఉద్దీపన ప్యాకేజీ ఇచ్చే అంశంపై చర్చించారు. అలాగే భవిష్యత్‌లో సవాళ్లను ఎదుర్కొనేందుకు అవసరమైన వనరుల సమీకరణ అంశం కూడా చర్చలు జరిపారు.

**2020-21లో భారత్ వృద్ధి 1.1 శాతం: ఎస్‌బీఐ**

కరోనా నేపథ్యంలో ఏప్రిల్‌తో ప్రారంభమైన ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటు 1.1 శాతానికి పడిపోయే అవకాశం ఉందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఏప్రిల్ 16న వెల్లడించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం

**ఎప్పుడు:**ఏప్రిల్ 16

ఎవరు : ప్రధాని నరేంద్ర మోదీ

**ఎందుకు:** కరోనా వైరస్ దెబ్బతో కుదేలవుతున్న ఆర్థిక వ్యవస్థ స్థితిగతులను సమీక్షించేందుకు

## ఆహార ధాన్యాల ఉత్పత్తి లక్ష్యం 29 కోట్ల టన్నులు

2020-21 పంట ఏడాదిలో (జులై-జూన్) ఆహార ధాన్యాల ఉత్పత్తి లక్ష్యాన్ని 29.83 కోట్ల టన్నులుగా కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ నిర్దేశించుకుంది. జూన్-సెప్టెంబరు మధ్య సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎమ్‌డీ) అంచనా వేసిన నేపథ్యంలో కేంద్రం ఈ మేరకు లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. 2020-21 పంట ఏడాది ఖరీఫ్‌లో 14.99 కోట్ల టన్నులు, రబీలో 14.84 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తిని సాధించాలని లక్ష్యం విధించుకున్నట్లు వ్యవసాయ కమిషనర్ ఎస్‌కే మల్హోత్రా వెల్లడించారు.

**మోదీ ప్రసంగానికి వీక్షకులు 20 కోట్లు**

లాక్‌డౌన్‌ను పొడిగిస్తూ ప్రధాని మోదీ చేసిన ప్రసంగాన్ని దేశవ్యాప్తంగా టీవీల్లో 20.3 కోట్ల మంది వీక్షించారని బార్క్(బ్రాడ్‌కాస్ట్ ఆడియెన్స్ రీసెర్చ్ కౌన్సిల్) వెల్లడించింది. మొదటి లాక్‌డౌన్ ప్రకటన సమయంలో దేశవ్యాప్తంగా 19.3 కోట్ల మంది టీవీల్లో ప్రధాని ప్రకటనను వీక్షించినట్లు బార్క్ తెలిపింది. దీంతో తన రికార్డును తానే అధిగమించారని పేర్కొంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** 2020-21 పంట ఏడాదిలో ఆహార ధాన్యాల ఉత్పత్తి లక్ష్యం 29 కోట్ల టన్నులు

**ఎప్పుడు:**ఏప్రిల్ 16

ఎవరు : కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ

## పారాసిటమాల్ ఎగుమతులపై నిషేధం ఎత్తివేత

పారాసిటమాల్ మాత్రల ఎగుమతులపై నిషేధాన్ని కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసింది. కరోనా బాధితుల చికిత్సలో ఈ మాత్రలు కీలకంగా పనిచేస్తున్నాయని భావించిన ప్రభుత్వం ఈ మందులను విదేశాలకు ఎగుమతి చేయడంపై ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం తగినన్ని నిల్వలు ఉన్నందున ఎగుమతులపై నిషేధాన్ని ఎత్తివేసింది. ఈ మేరకు ఏప్రిల్ 17న కేంద్ర విదేశీ ఎగుమతుల డైరెక్టర్ జనరల్ అమిత్ యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, పారాసిటమాల్‌లో వినియోగించే ముడి సరుకు ఎగుమతులపై మాత్రం ఆంక్షలు యథావిధిగా అమలులో ఉంటాయని ఆ ఉత్తర్వుల్లో స్పష్టంచేశారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** పారాసిటమాల్ ఎగుమతులపై నిషేధం ఎత్తివేత

**ఎప్పుడు:**ఏప్రిల్ 17

ఎవరు : కేంద్ర ప్రభుత్వం

**ఎందుకు:** ప్రస్తుతం దేశంలో తగినన్ని నిల్వలు ఉన్నందున

## వ్యవసాయోత్పత్తుల రవాణాకు కిసాన్ రథ్ యాప్

వ్యవసాయోత్పత్తుల రవాణా కోసం కేంద్ర ప్రభుత్వం ట్రాన్స్ పోర్ట్ అగ్రిగేటర్ మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. 'కిసాన్ రథ్' పేరుతో ఏర్పాటు చేసిన ఈ యాప్‌ను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ ఏప్రిల్ 17న ఆవిష్కరించారు. వ్యవసాయ క్షేత్రాల నుంచి ఉత్పత్తులను మార్కెట్లకు తరలించేందుకు 5 లక్షల ట్రక్కులు, 20 వేల ట్రాక్టర్లు ఈ మొబైల్ ప్లాట్‌పామ్‌లో అందుబాటులో ఉన్నాయి. 'లాక్‌డౌన్ సమయంలో రైతుల తమ ఉత్పత్తులను తరలించేందుకు అవసరమైన ట్రాక్టర్లు, ట్రక్కులు దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ ఉత్పత్తులను మండీలు, ఇతర మార్కెట్లకు తరలించడానికి కిసాన్ రథ్ యాప్ ఉపయోగపడుతుంద'ని అధికారులు తెలిపారు. రైతుల ఇబ్బందులను తొలగించడానికి కొద్దిరోజుల క్రితం ఇండియా అగ్రి ట్రాన్స్ పోర్ట్ కాల్ సెంటర్‌ను మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ ప్రారంభించిన సంగతి తెలిసిందే.

### వ్యవసాయోత్పత్తుల రవాణాపై కాల్ సెంటర్

దేశంలో రాష్ట్రాల మధ్య పండ్లు, కూరగాయలు, ఆహార ధాన్యాలు ఇతర వ్యవసాయోత్పత్తుల రవాణా సులభతరం చేయడానికి కేంద్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్టు హోం శాఖ సహాయ మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. 14488

నంబర్‌లోగానీ, 18001804200 నంబర్‌లో గానీ కాల్ సెంటర్‌ను సంప్రదించవచ్చన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** కిసాన్ రథ్ యాప్ ఆవిష్కరణ

**ఎప్పుడు:**ఏప్రిల్ 17

ఎవరు : కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్

**ఎందుకు:** వ్యవసాయోత్పత్తుల రవాణాకు

## కరోనా మహమ్మారిపై పోరుకు కోవిడ్ వారియర్స్

కరోనాపై పోరాటంలో రాష్ట్రాలకు సహకరించేందుకు కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక డేటాబేస్‌ను ఏర్పాటు చేసింది. ఆయుష్ వైద్యులు, నర్సులు, ఆరోగ్య కార్యకర్తలు, ఎన్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు, నెహ్రూ యువకేంద్ర సభ్యులు, మాజీ సైనికులు, ఎన్‌సీసీ సభ్యులు, ప్రధానమంత్రి కౌషల్ వికాస్ యోజన సభ్యుల, వాలంటీర్ల పేర్లు, వివరాలతో ఈ డేటాబేస్ సిద్ధమైంది. కోవిడ్ వారియర్స్ అని పిలిచే వీరి సేవలను రాష్ట్రాలు ఉపయోగించుకోవచ్చు. బ్యాంకులు, రేషన్ దుకాణాలు, కూరగాయల మార్కెట్లలో భౌతిక దూరాన్ని కచ్చితంగా అమలు చేసేందుకు, వయోవృద్ధులు, దివ్యాంగులు, అనాథలకు సేవలందించేందుకు వాడుకోవచ్చు. https://covidwarriors.gov.in వెబ్‌సైట్‌లో కొవిడ్ యోధుల సమాచారం అందుబాటులో ఉంటుందని కేంద్ర సర్కారు వెల్లడించింది. అలాగే డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, సాంకేతిక సిబ్బంది, స్వచ్ఛంద సేవలకు శిక్షణ ఇచ్చేందుకు https://igot.gov.in/igot అనే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ప్రభుత్వ ఏర్పాటు చేసింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ప్రత్యేక డేటాబేస్ ఏర్పాటు

**ఎప్పుడు:**ఏప్రిల్ 19

ఎవరు : కేంద్ర ప్రభుత్వ

**ఎందుకు:** కరోనాపై పోరాటంలో రాష్ట్రాలకు సహకరించేందుకు

## కరోనా వ్యాక్సిన్ అభివృద్ధికి మూడు సంస్థలకు నిధులు

కరోనా వైరస్‌కు వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేయడానికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ(డీబీటీ) మూడు కంపెనీలను నిధులు అందజేయనుంది. ఇందుకోసం క్యాడిలా హెల్త్‌కేర్, భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్, సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సంస్థలను ఎంపిక చేసింది. భారత్ బయోటెక్ 'ఇన్‌యాక్టివేటెడ్ రేబీస్ వెక్టార్ ప్లాట్‌ఫామ్'ను ఉపయోగించి టీకాను అభివృద్ధి చేయనుంది. వైద్య పరికరాల తయారీకి మరో 13 కంపెనీలను కూడా డీబీటీ ఎంపిక చేసింది. ఈ 13 సంస్థలకు కూడా డీబీటీ

ఆర్థిక సాయం చేయనుంది. నేషనల్ బయోఫార్మా మిషన్ నుంచి నిధులను అందించి, ఒక పరిశోధనా కన్సార్టియం ద్వారా వివిధ దశల్లో వీటి అభివృద్ధిని పరిశీలించనున్నట్లు డీబీటీ తెలిపింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** కరోనా వ్యాక్సిన్ అభివృద్ధికి మూడు సంస్థలకు నిధులు

**ఎప్పుడు:**ఏప్రిల్ 20

ఎవరు : డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ(డీబీటీ)

## చైనా రాపిడ్ టెస్టింగ్ కిట్స్ వాడొద్దు: ఐసీఎంఆర్

కరోనా వైరస్ సోకిందో, లేదో వేగంగా నిర్ధారించే 'రాపిడ్ టెస్టింగ్ కిట్స్'ను రెండు రోజుల పాటు వాడవద్దని భారత వైద్య పరిశోధన మండలి(ఐసీఎంఆర్) ఏప్రిల్ 21న రాష్ట్రాలను కోరింది. చైనా నుంచి కొనుగోలు చేసిన ఆ కిట్స్ ద్వారా జరిపిన నిర్ధారణ పరీక్షల్లో సరైన ఫలితాలు రావడం లేదని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. క్షేత్రస్థాయిలో ఆ కిట్స్ పనితీరును పరీక్షించి, అనంతరం రాష్ట్రాలకు వాటి వినియోగంపై సూచనలు చేస్తామంది. నిర్ధారణ పరీక్షల్లో సరైన ఫలితాలు రావడం లేదని తేలితే, ఆ కిట్స్‌కు బదులుగా, సంబంధిత సంస్థను వేరే కిట్స్‌ను సరఫరా చేయాలని కోరుతామన్నారు.

**5.4 శాతం మాత్రమే..**

చైనా నుంచి వచ్చిన ర్యాపిడ్ టెస్టింగ్ కిట్స్ వినియోగాన్ని నిలిపేస్తున్నట్లు రాజస్తాన్ ప్రకటించింది. ఆ కిట్స్ ద్వారా జరిపిన పరీక్షల్లో 90 శాతం సరైన ఫలితాలు రావాల్సి ఉండగా.. 5.4 శాతం మాత్రమే కచ్చితమైన ఫలితాలు వస్తున్నట్లు తెలిపింది.

**రాపిడ్ యాంటీబాడీ టెస్ట్ కు ఆమోదం**

ఇప్పటివరకు చేస్తున్న పాలిమెరేజ్ చైన్ రియాక్షన్(పీసీఆర్) పరీక్షల్లో గొంతు, ముక్కులో నుంచి తీసిన శాంపిల్‌ను పరీక్షించి, కరోనా సోకిందా? లేదా? అన్న విషయాన్ని నిర్ధారిస్తారు. అయితే, ఈ విధానంలో ఫలితాలు వచ్చేందుకు 5- 6 గంటల సమయం పడుతుంది. కానీ రక్త పరీక్ష ద్వారా జరిపే రాపిడ్ యాంటీబాడీ టెస్ట్‌లో ఫలితం అరగంటలోపే వచ్చేస్తుంది. హాట్‌స్పాట్స్‌లో ఈ ర్యాపిడ్ టెస్టింగ్ విధానాన్ని అవలంబించేందుకు ప్రభుత్వం అనుమతించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** చైనా రాపిడ్ టెస్టింగ్ కిట్స్ వాడొద్దు

**ఎప్పుడు:**ఏప్రిల్ 21

ఎవరు : భారత వైద్య పరిశోధన మండలి(ఐసీఎంఆర్)

**ఎందుకు:** ఆ కిట్స్ ద్వారా జరిపిన నిర్ధారణ పరీక్షల్లో సరైన ఫలితాలు రావడం లేదని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో

## యూరియాయేతర ఎరువులపై సబ్సిడీ తగ్గింపు

యూరియాయేతర ఎరువులపై సబ్సిడీని తగ్గిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ కరోనా సంక్షోభ సమయంలో ఈ నిర్ణయం వల్ల 2020-21 ఆర్థిక సంవత్సరం ప్రభుత్వ ఖజానాపై ఎరువుల సబ్సిడీ భారం రూ. 22,186.55 కోట్లకు తగ్గనుంది. ఫాస్ఫరస్, పొటాషియం ఎరువులపై సబ్సిడీ రేట్లను నిర్ణయించేందుకు ఏప్రిల్ 22న ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపిందని కేంద్ర మంత్రి జవదేకర్ చెప్పారు. నైట్రోజన్‌పై సబ్సిడీని కేజీకి రూ. 18.78కి, పొటాష్‌పై సబ్సిడీని కేజీకి రూ. 10.11కి, పాస్ఫరస్‌పై సబ్సిడీని కేజీకి రూ. 14.88కి, సల్ఫర్‌పై సబ్సిడీని కేజీకి రూ. 2.37కి తగ్గించినట్లు ఎరువుల మంత్రిత్వ శాఖ తెలిపింది. 2019-20 ఆర్థిక సంవత్సరం ఇది నైట్రోజన్‌పై రూ. 18.90గా, పొటాష్‌పై రూ. 11.12గా, ఫాస్ఫరస్‌పై రూ. 15.21గా, సల్ఫర్‌పై రూ. 3.56గా ఉంది. అలాగే, న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ(ఎన్‌బీఎస్) ఎరువుల జాబితాలోకి అమ్మోనియం ఫాస్ఫేట్‌ను చేర్చాలన్న ప్రతిపాదనకు సీసీఈఏ ఆమోదం తెలిపింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** యూరియాయేతర ఎరువులపై సబ్సిడీ తగ్గింపు

**ఎప్పుడు:**ఏప్రిల్ 22

ఎవరు : ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ

## వైద్య సిబ్బందిపై దాడులు చేస్తే ఏడేళ్ల జైలు

వైద్యులు, ఇతర వైద్య సిబ్బందిపై దాడులు చేస్తే ఏడేళ్ల వరకు జైలు శిక్ష, రూ. 5 లక్షల వరకు జరిమానా విధించేందుకు వీలు కల్పించే ఆర్డినెన్స్ కు ఏప్రిల్ 22న కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ముఖ్యంగా, కోవిడ్-19 పేషెంట్లకు చికిత్స అందిస్తున్న వైద్యులపై, కరోనా నిర్ధారణ పరీక్షలు చేసేందుకు, అనుమానితులను క్వారంటైన్ చేసేందుకు వచ్చిన వైద్య సిబ్బందిపై దేశవ్యాప్తంగా పలుచోట్ల దాడులు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. వైద్యులు, ఇతర వైద్య సిబ్బందిపై హింసకు, వేధింపులకు పాల్పడితే అది శిక్షార్హమైన, బెయిల్‌కు వీలు లేని నేరంగా పరిగణిస్తామని కేంద్ర మంత్రి ప్రకాశ్ జవదేకర్ స్పష్టం చేశారు.

**కొత్త చట్టం ప్రకారం..**

మామూలు దాడులకు మూడు నెలల నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష, రూ. 50 వేల నుంచి రూ. 2 లక్షల వరకు జరిమానా ఉంటుందని, ఒకవేళ దాడి తీవ్రస్థాయిలో జరిగి, బాధిత వైద్య సిబ్బందికి గాయాలు తీవ్రంగా ఉంటే.. ఏడేళ్ల వరకు జైలు శిక్ష, రూ. 5 లక్షల వరకు జరిమానా ఉంటుందని మంత్రి జవదేకర్ వివరించారు. ఆస్తి నష్టం జరిగితే, ఆ ఆస్తి మార్కెట్ విలువకు రెట్టింపు వసూలు చేస్తామన్నారు. కోవిడ్-19కు చికిత్స అందించే లేదా కరోనా వ్యాప్తిని నిర్ధారించే విధుల్లో ఉన్న వైద్యులు, వైద్య సిబ్బంది తమతో పాటు కరోనా వైరస్‌ను తీసుకువస్తున్నారనే అనుమానంతో వారు అద్దెకు ఉంటున్న ఇంటి యజమానులు, స్థానికులు

ఆయా వైద్యులు, వైద్య సిబ్బందిపై దాడులు చేసినా, వేధింపులకు పాల్పడినా ఈ చట్టం కింద కఠిన చర్యలుంటాయన్నారు. ఈ ఆర్డినెన్స్ ద్వారా ఎపిడమిక్ డిసీజెస్ చట్టం, 1897కు సవరణలు చేస్తామన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** వైద్యులు, ఇతర వైద్య సిబ్బందిపై దాడులు చేస్తే ఏడేళ్ల వరకు జైలు శిక్ష, రూ. 5 లక్షల వరకు జరిమానా విధించేందుకు వీలు కల్పించే ఆర్డినెన్స్ కు ఆమోదం

**ఎప్పుడు:** ఏప్రిల్ 22

ఎవరు : కేంద్ర కేబినెట్

**ఎందుకు:** కోవిడ్-19 పేషెంట్లకు చికిత్స అందిస్తున్న వైద్యులపై, కోవిడ్-19 అనుమానితులను క్వారంటైన్ చేసేందుకు వచ్చిన వైద్య సిబ్బందిపై దేశవ్యాప్తంగా పలుచోట్ల దాడులు జరుగుతున్న నేపథ్యంలో

## ప్రాంతీయం

### ఏపీకి దక్షిణ కొరియా నుంచి ర్యాపిడ్ టెస్టు కిట్లు

కోవిడ్- 19 నివారణ చర్యల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. వైరస్ నిర్ధారణ పరీక్షల కోసం ప్రత్యేకంగా చార్టర్డ్ విమానంలో దక్షిణ కొరియాలోని సియోల్ నుంచి లక్ష ర్యాపిడ్ టెస్టు కిట్లను దిగుమతి చేసుకుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏప్రిల్ 17న తన క్యాంపు కార్యాలయంలో ఈ కిట్లను ప్రారంభించారు. అనంతరం సీఎం వైఎస్ జగన్ కోవిడ్-19 నివారణా చర్యలపై సమీక్షించారు. దక్షిణ కొరియాకు చెందిన ఎస్‌డీ బయో సెన్సార్ కంపెనీ ఈ కిట్లను ఉత్పత్తి చేస్తోంది. అమెరికా, ఐరోపా లాంటి దేశాలకు కూడా ఎగుమతి చేస్తోంది. ఈ కిట్లకు ఐసీఎంఆర్ ఇప్పటికే ఆమోదం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల టెస్టు కిట్లను ఆర్డర్ చేసిందని, రానున్న రోజుల్లో వీటిని అందిస్తామని కంపెనీ ప్రతినిధులు చెప్పారు. నాణ్యతకు పెద్దపీట వేస్తున్నామని వెల్లడించారు. సాంకేతిక పరమైన సహకారాన్ని కూడా ప్రభుత్వానికి అందిస్తున్నామన్నారు.

**ట్రూనాట్ కిట్లతోనూ..**

రాష్ట్రంలో కోవిడ్-19 పరీక్షల కోసం ఇప్పటికే ట్రూనాట్ కిట్లను ఉపయోగిస్తున్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈ ట్రూనాట్ కిట్లు మన దగ్గర ఉన్నాయని అధికారులు తెలిపారు. సుమారు 240కి పైగా కిట్లను ఉపయోగించుకోవడం వల్ల పరీక్షల సామర్థ్యం గణనీయంగా పెరిగిందని వెల్లడించారు. అందువల్లే ర్యాపిడ్ టెస్ట్ కిట్ల వినియోగానికి ముందే దేశంలో జనాభా ప్రాతిపదికన అత్యధిక కోవిడ్- 19 నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన రాష్ట్రంగా నిలిచింది.

**ముఖ్యమంత్రికి కోవిడ్-19 టెస్ట్..**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోవిడ్-19 పరీక్ష చేయించుకున్నారు. ర్యాపిడ్ టెస్ట్ కిట్ ద్వారా వైద్యులు ఆయనకు పరీక్ష చేసి, నెగిటివ్‌గా నిర్ధారించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** దక్షిణ కొరియా నుంచి ర్యాపిడ్ టెస్టు కిట్లు

**ఎప్పుడు:**ఏప్రిల్ 17

ఎవరు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**ఎందుకు:** కోవిడ్- 19 నివారణ చర్యల కోసం

## కరోనా పరీక్షల్లో ఏపీకి రెండో స్థానం

కరోనా నిర్ధారణ పరీక్షలు చేయడంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రెండోస్థానానికి ఎగబాకింది. ఇప్పటి వరకూ ఏపీ కంటే ముందు వరుసలో ఉన్న కేరళను వెనక్కినెట్టి 2వ స్థానానికి చేరుకుంది.

- జాతీయ సగటులో మిలియన్ జనాభాకు 268 మందికి పరీక్షలు చేస్తుండగా.. ఏపీలో మాత్రం 539 పరీక్షలు చేస్తున్నారు.
- ఒక్క రాజస్థాన్ మినహా మిగతా రాష్ట్రాలన్నీ ఆంధ్రప్రదేశ్ కంటే వెనుకంజలోనే ఉన్నాయి.
- పెద్ద రాష్ట్రాల్లో పశ్చిమబెంగాల్ మాత్రం చాలా వెనుకబడి ఉన్నట్టు ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) ఏప్రిల్ 19న విడుదల చేసిన గణాంకాలను బట్టి తేలింది.
- బెంగాల్‌లో మిలియన్ జనాభాకు 51 మందికే పరీక్షలు చేస్తున్నారు.

**తాజా గణాంకాల ప్రకారం మిలియన్ జనాభాకు 300కు పైగా పరీక్షలు చేసిన రాష్ట్రాలు..**

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** కరోనా పరీక్షల్లో రెండో స్థానం

**ఎప్పుడు:**ఏప్రిల్ 19

ఎవరు : ఆంధ్రప్రదేశ్

**ఎక్కడ:**దేశంలో

## కరోనా పరీక్షల కోసం మొబైల్ వైరాలజీ ల్యాబ్

ఇప్పటివరకు కరోనా వైరస్ నిర్ధారణ పరీక్షలు ల్యాబ్‌లకే పరిమితం కాగా.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మొబైల్ వైరాలజీ కంటెయినర్ ల్యాబ్‌ను అందుబాటులోకి తీసుకొస్తోంది. అంతర్జాతీయ ప్రమాణాలతో బీఎస్ఎల్-3 ల్యాబ్‌ను నిమ్స్, డీఆర్డీఓ శాస్త్రవేత్తల బృందం రూపొందించింది. ఈ ల్యాబ్ రూపకల్పన, డిజైన్‌ను నిమ్స్ ఆస్పత్రి రీసెర్చ్ డెవలప్‌మెంట్ అధిపతి డాక్టర్

మధుమోహన్‌రావు అందించగా, ఈఎస్ఐ వైద్య కళాశాల డీన్ డాక్టర్ శ్రీనివాస్ దీనికి సంపూర్ణ సహకారం అందించారు. 2020, ఏప్రిల్ 22 లేదా 23 తేదీల్లో తొలుత ఈ ల్యాబ్‌ను ఈఎస్ఐ ఆస్పత్రి ఆవరణలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ల్యాబ్‌కు డీఆర్‌డీఓ శాస్త్రవేత్తల బృందం సభ్యులు డాక్టర్ వై.శ్రీనివాస్, ఎంఎస్ఆర్ ప్రసాద్, బీఎల్‌వీఎస్ నారాయణమూర్తి మొబైల్ కంటెయినర్ నిర్మాణానికి కావాల్సిన సాంకేతికతను అందించారు. దీనికి కావాల్సిన రెండు భారీ కంటెయినర్లను ఐకామ్ సంస్థ ఉచితంగా తయారు చేసి ఇచ్చింది. ఈ కంటెయినర్లలో బయోసేఫ్టీ లెవల్ (బీఎస్ఎల్)-3 ప్రమాణాలతో కూడిన ప్రయోగశాలను కేవలం 15 రోజుల్లో సిద్ధం చేసింది. సాధారణంగా ఇలాంటి ల్యాబ్‌ను రూపొందించాలంటే కనీసం ఆర్నెల్ల సమయం పడుతుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** అందుబాటులోకి మొబైల్ వైరాలజీ కంటెయినర్ ల్యాబ్

**ఎప్పుడు:**ఏప్రిల్ 19

ఎవరు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**ఎందుకు:** కరోనా వైరస్ నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం

## గచ్చిబౌలి టిమ్స్ ఆస్పత్రి ప్రారంభం

కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్పోర్ట్స్ విలేజ్ కాంప్లెక్స్ భవనంలో ఏర్పాటు చేసిన కోవిడ్-19 అధునాతన ఆస్పత్రి తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్(టిమ్స్) ఏప్రిల్ 20న ప్రారంభమైంది. 1,500 బెడ్‌లతో కూడిన ఈ ఆస్పత్రిలో ప్రత్యేక వార్డులు, వైద్య పరికరాలు, ఐసీయూ, వెంటిలేటర్ సదుపాయాలను సిద్ధం చేశారు. ఈ ఆస్పత్రిలో 468 గదులు ఉండగా 153 మంది డాక్టర్లు, 228 మంది నర్సులు, 578 మంది ఇతర వైద్య సిబ్బంది సేవలు అందిస్తారు. కరోనా పాజిటివ్ వచ్చిన వారిని ఇందులో వైద్య సేవలను అందించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ ఆస్పత్రిని సిద్ధం చేయడంలో వైద్య సిబ్బంది, ప్రభుత్వ యంత్రాంగం కృషి చేయగా, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ నిరంతరం పర్యవేక్షించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్(టిమ్స్) ఆస్పత్రి ప్రారంభం

**ఎప్పుడు:**ఏప్రిల్ 20

ఎవరు : తెలంగాణ ప్రభుత్వం

**ఎక్కడ:**గచ్చిబౌలి స్పోర్ట్స్ విలేజ్ కాంప్లెక్స్ భవనం, హైదరాబాద్

**ఎందుకు:** కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో

## ఆర్‌బీఐ నుంచి తెలంగాణకు 2 వేల కోట్ల రుణం

లాక్‌డౌన్ నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 20న మరో రూ.2 వేల కోట్లను రుణంగా తీసుకుంది. స్టేట్ డెవలప్‌మెంట్ లోన్స్ (ఎస్‌డీఎల్) కింద బాండ్ల అమ్మకాలు, సెక్యూరిటీల ద్వారా ఈ రుణాన్ని పొందింది. మొత్తం 6 రాష్ట్రాలు ఆర్‌బీఐ నిర్వహించిన వేలంలో పాల్గొన్నాయి. రాష్ట్రం తీసుకున్న రుణంలో వెయ్యి కోట్ల రూపాయలను 2026కు, మరో రూ.వెయ్యి కోట్లను 2028 వరకు చెల్లించాల్సి ఉంటుంది. 2020, ఏప్రిల్ 13వ తేదీన కూడా ప్రభుత్వం బాండ్ల అమ్మకాల ద్వారా రూ.2 వేల కోట్లు ఆర్‌బీఐ నుంచి అప్పుగా తీసుకుంది. దీంతో ఏప్రిల్ నెలలోనే రూ.4 వేల కోట్ల రుణం తీసుకున్నట్లు అయింది.

### క్విక్ రివ్యూ:

**ఏమిటి:** ఆర్‌బీఐ నుంచి 2 వేల కోట్ల రుణం

**ఎప్పుడు:**ఏప్రిల్ 20

**ఎవరు:**తెలంగాణ

**ఎందుకు:** లాక్‌డౌన్ నేపథ్యంలో

## దేశీయ థర్మామీటర్, ఫేస్ మాస్క్ ఆవిష్కరణ

ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్‌కు చెందిన గ్రీన్ ఓషన్ రీసెర్చ్ లాబ్స్ రూపొందించిన ఇన్ ఫ్రా రెడ్ నాన్ కాంటాక్ట్ ఫోర్ హెడ్ థర్మామీటర్, ప్రొటెక్టివ్ ఫేస్ మాస్క్‌లను ఏప్రిల్ 22న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ మాస్క్, థర్మామీటర్ పని తీరును ఏపీ మెడ్‌టెక్ జోన్‌కు చెందిన గ్రీన్ ఓషన్ రీసెర్చ్ ల్యాబ్స్ డైరెక్టర్స్ ఏ శృతి, ఎం సాయిరాం ముఖ్యమంత్రికి వివరించారు.

- తొలిసారి దేశీయంగా ఇన్ ఫ్రా రెడ్ నాన్ కాంటాక్ట్ ఫోర్ హెడ్ థర్మామీటర్, ప్రొటెక్టివ్ ఫేస్ మాస్క్‌లు తయారు చేస్తున్నామని చెప్పారు. అతి తక్కువ ఖర్చుతో స్థానికంగా ఉన్న ఉద్యోగులతోనే ఈ పరికరాలను తయారు చేస్తున్నామని వెల్లడించారు.
- కోవిడ్-19 వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా స్థానికంగా అందుబాటులో ఉన్న ఉద్యోగులతోనే ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు.
- ప్రస్తుతం రోజుకు 1,000 థర్మామీటర్లు తయారు చేస్తున్నామని, మన రాష్ట్ర అవసరాల అనంతరం త్వరలోనే ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే దిశగా ఉత్పత్తిని పెంచుతామని వారు ముఖ్యమంత్రికి వివరించారు.

### క్విక్ రివ్యూ:

**ఏమిటి:** ఇన్ ఫ్రా రెడ్ నాన్ కాంటాక్ట్ ఫోర్ హెడ్ థర్మామీటర్, ప్రొటెక్టివ్ ఫేస్ మాస్క్‌ల ఆవిష్కరణ

**ఎప్పుడు:**ఏప్రిల్ 22

ఎవరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

**ఎక్కడ:** సీఎం క్యాంపు కార్యాలయం, ఆంధ్రప్రదేశ్

## ద్వైపాక్షికం

### హాలీవుడ్ సంస్థ ఎస్‌టీఎక్స్‌తో ఏరోస్ విలీనం

కోవిడ్ -19 మహమ్మారి విస్తరణతో ప్రపంచ మార్కెట్లలో మొత్తం సినిమా నిర్మాణ రంగం సంక్షోభంలో వుండగా హాలీవుడ్‌కు చెందిన ఎస్‌టీఎక్స్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో విలీనం అవుతున్నట్టు బాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ ఏరోస్ ఇంటర్నేషనల్ ఏప్రిల్ 18న ప్రకటించింది. మొత్తం షేర్ల రూపంలో ఈ విలీనం జరగనుంది. ఆరేళ్ల క్రితం ప్రారంభమైన ఎస్‌టిఎక్స్ సంస్థ ఇప్పటికే హాలీవుడ్‌లో 34 సినిమాలు నిర్మించింది. ఇందులో హస్లర్స్, బాడ్ మామ్స్ సినిమాలు రెండూ కలిసి 1.5 బిలియన్ డాలర్ల(దాదాపు రూ.10,500 కోట్లు) గ్రాస్‌ను వసూలు చేశాయి.

**సీఈఓగా రాబర్ట్..**

11 సంవత్సరాల క్రితం పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా ఉన్న ఏరోస్ ఇంటర్నేషనల్ మీడియా లిమిటెడ్ కరోనా వైరస్ కాలంలో కొత్త అవతారాన్ని దాల్చింది. బద్లాపూర్, బజరంగీ భైజాన్, బాజీరావ్ మస్తానీ వంటి చిత్రాలను నిర్మించిన ఏరోస్ ఇంటర్నేషనల్, ఇప్పుడు న్యూయార్క్ స్టాక్ ఎక్స్చేంజ్లో హాలీవుడ్ కంపెనీతో కలిసి ఈరోస్ ఎస్టీఎక్స్ గ్లోబల్ కార్పొరేషన్ పేరుతో గ్లోబల్ సంస్థగా అవతరించింది. అలాగే రెండు కంపెనీల విలీనం తరువాత కంపెనీ ఫౌండర్ ప్రస్తుత సీఈఓ కిషోర్ లుల్లా ఎగ్జిక్యూటివ్ కో-చైర్మన్‌గా, ఎస్‌టిఎక్స్ సహ వ్యవస్థాపకుడు రాబర్ట్ సిమండ్‌స కొత్త కంపెనీకి సీఈఓగా వ్యవహరించనున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** హాలీవుడ్ సంస్థ ఎస్‌టీఎక్స్‌తో విలీనం

**ఎప్పుడు:** ఏప్రిల్ 18

ఎవరు : బాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ ఏరోస్ ఇంటర్నేషనల్

### ఆల్ప్స్ పర్వతశ్రేణుల్లో భారత జాతీయ పతాకం

కరోనాపై పోరులో భారత్‌కు స్విట్జర్లాండ్ వినూత్న రీతిలో సంఘీభావం తెలిపింది. భారతీయుల్లో విశ్వాసం పాదుకొల్పి, నైతిక స్థైర్యం అందించేందుకు ప్రఖ్యాత

ఆల్ప్స్ పర్వతశ్రేణుల్లో ఒకటైన మాటర్‌హార్న్ పర్వతంపై ఇలా మువ్వన్నెల కాంతులను ప్రసరింపజేసింది. స్విస్ కళాకారుడు గెర్రీ హాఫ్స్‌టెటర్ 4,478 మీటర్ల ఎత్తైన మాటర్‌హార్న్ పర్వత శిఖరంపై భారత జాతీయ పతాకంతో కూడిన కాంతులను

ప్రసరింపజేశారు. స్విస్ సంఘీభావంపై ప్రధాని మోదీ ఏప్రిల్ 18న ట్విట్టర్‌లో స్పందించారు. కరోనాపై యావత్ ప్రపంచం కలసికట్టుగా పోరాడుతోందని, ఈ మహమ్మారిపై మానవజాతి విజయం సాధించి తీరుతుందని ట్వీట్ చేశారు.

**అక్టోబర్ నాటికి వ్యాక్సిన్: ఆక్స్‌ఫర్డ్**

2020, మే నెలలోపు 500 మందిపై కోవిడ్ వ్యాక్సిన్‌ను ప్రయోగించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వ్యాక్సినోలజీ ప్రొఫెసర్ సారా గిల్బర్ట్ వెల్లడించారు. 18- 55 ఏళ్ల వారిని ఈ ప్రయోగం కోసం ఎంపిక చేసి, ప్రాథమికంగా పరీక్షించనున్నారు. 2020 అక్టోబర్ నాటికి అన్నీ అనుకూలిస్తే ఈ పరిశోధనల ద్వారా మంచి ఫలితాలు రావొచ్చనీ, భారీస్థాయిలో వ్యాక్సిన్‌ను తయారుచేసే సామర్థ్యాన్ని సాధిస్తామని గిల్బర్ట్ తెలిపారు. యూనివర్సిటీ ఆఫ్ ఆక్స్‌ఫర్డ్‌లో 1994 నుంచి గిల్బర్ట్ వ్యాక్సిన్లపై అధ్యయనం చేస్తున్నారు. నావెల్ కరోనా వైరస్‌కి వ్యాక్సిన్ పరిశోధనకు గిల్బర్ట్‌కి, బ్రిటన్‌కి చెందిన నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ హెల్త్ రీసెర్చ్, యూకే రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సంస్థలు మార్చిలో 28 లక్షల డాలర్ల గ్రాంటుగా ఇచ్చాయి. ఇమ్యునైజేషన్ దశ నుంచి క్లినికల్ ట్రయల్స్ దశకు వచ్చిన ప్రయోగాల్లో గిల్బర్ట్ బృందం ప్రయోగం మొదటిది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఆల్ప్స్ పర్వతశ్రేణుల్లో భారత జాతీయ పతాకం

**ఎప్పుడు:**ఏప్రిల్ 18

ఎవరు : స్విస్ కళాకారుడు గెర్రీ హాఫ్స్‌టెటర్

**ఎక్కడ:**మాటర్‌హార్న్ పర్వతం, ఆల్పస్ పర్వతశ్రేణులు

**ఎందుకు:** కరోనాపై పోరులో భారత్‌కు వినూత్న రీతిలో సంఘీభావం

**చైనా తాజా మ్యాప్‌లో అరుణాచల్‌ప్రదేశ్**

భారత్‌లో భాగమైన అరుణాచల్‌ప్రదేశ్ తమ దేశంలో అంతర్భాగమని పదే పదే వివాదాస్పద ప్రకటనలు చేస్తున్న చైనా తాజాగా విడుదల చేసిన మ్యాప్‌లో అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలను టిబెట్‌లో భాగంగా చూపింది. ఈ మేరకు డిజిటల్ మ్యాప్‌లకు సంబంధించి చైనా అధికారిక సంస్థ స్కై మ్యాప్ నవీకరించిన మ్యాప్‌ను విడుదలచేసింది. స్కై మ్యాప్ బీజింగ్ నేషనల్ సర్వేయింగ్ అండ్ మ్యాపింగ్ జియోగ్రఫిక్ ఇన్ ఫర్మేషన్ బ్యూరో ఆధ్వర్యంలో పనిచేస్తుంది. 1951లో టిబెట్‌ను ఆక్రమించిన చైనా.. అరుణాచల్‌ప్రదేశ్ కూడా అందులో భాగమని వాదిస్తూ వస్తోంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** చైనా తాజా మ్యాప్‌లో అరుణాచల్‌ప్రదేశ్

**ఎప్పుడు:**ఏప్రిల్ 21

ఎవరు : చైనా అధికారిక సంస్థ స్కై మ్యాప్

# ఆర్థికం

## 2020లో ఆసియా వృద్ధి జీరో: ఐఎంఎఫ్

కోవిడ్-19 నేపథ్యంలో 2020లో ఆసియా వృద్ధిరేటు 'జీరో'గా ఉండే అవకాశాలు ఉన్నాయని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) అంచనావేసింది. దాదాపు 60 సంవత్సరాల్లో ఎప్పుడూ చూడని పరిస్థితి ఇదని పేర్కొంది. అయితే ఆర్థిక క్రియాశీలత విషయంలో ఇతర ఖండాలతో పోల్చితే ఆసియా పరిస్థితి మెరుగ్గానే ఉండే వీలుందని కూడా ఐఎంఎఫ్ పేర్కొంది. ''కోవిడ్-19 మహమ్మారి- ఆసియా-పసిఫిక్ ప్రాంతం' అన్న శీర్షికతో ఒక బ్లాక్‌లో ఐఎంఎఫ్ ఈ వివరాలను వెల్లడించింది. కరోనా వైరస్ ప్రభావం ఆసియాలో తీవ్రంగా, మునుపెన్నడూ లేని విధంగా ఉంటుందని ఐఎంఎఫ్ పేర్కొంది. 1997 ఆసియన్ ఫైనాన్షియల్ సంక్షోభంలో వృద్ధి ఆసియా వృద్ధి 1.3 శాతంగా ఉంటే, 2008 అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభ పరిస్థితుల్లోనూ ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధిరేటు 4.7 శాతంగా ఉన్న విషయాన్ని ఐఎంఎఫ్ ప్రస్తావించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** 2020లో ఆసియా వృద్ధి జీరో

**ఎప్పుడు:**ఏప్రిల్ 16

ఎవరు : అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్)

**ఎందుకు:** కోవిడ్-19 నేపథ్యంలో

## ఆర్థిక వృద్ధికి ఆర్‌బీఐ రెండో ప్యాకేజీ

దేశ ఆర్థిక వ్యవస్థ గాడి తప్పకుండా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) చర్యలు చేపట్టింది. కీలక ద్రవ్య పరపతి విధాన నిర్ణయాలు తీసుకొన్న నెలరోజుల్లోపే ఏప్రిల్ 17న మరో ప్యాకేజీని అందించింది. ముఖ్యంగా బ్యాంకులు మరింత ఉత్సాహంగా రుణాలు మంజూరు చేసేలా నిర్ణయాలు తీసుకుంది. రివర్స్ రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ... లిక్విడిటీ కవరేజీ రేషియోను 80 శాతానికి సవరించింది. బ్యాంకింగ్, ఎన్‌బీఎఫ్‌సీ రంగంలో లిక్విడిటీ పెరిగేలా చర్యలు చేపట్టింది. ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఈ రెండో ప్యాకేజీ నిర్ణయాలను ప్రకటించారు.

### ఎన్‌పీఏల వర్గీకరణకు 180 రోజులు

రుణ చెల్లింపుల్లో విఫలమైతే 90 రోజుల తర్వాత దాన్ని వసూలు కాని ఎన్‌పీఏ వర్గీకరించాలన్నది ప్రస్తుత నిబంధన. అయితే లాక్‌డౌన్ కారణంగా రుణ చెల్లింపులపై 3 నెలల మారటోరియంను ఆర్‌బీఐ గతంలోనే ప్రకటించింది. ఫలితంగా మారటోరియం అవకాశాన్ని వినియోగించుకున్న ఖాతాలకు ఇది 180 రోజులుగా అమలు కానుంది. 2020, మార్చి 1 నాటికి చెల్లింపుల్లో విఫలం కాకుండా ఉన్న రుణ ఖాతాలకే ఈ వెసులుబాటు వర్తిస్తుంది. మారటోరియం వెసులుబాటు ఎన్‌పీఏలకు దారితీయకూడదని

ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకుంది.

**రివర్స్ రెపో పావు శాతం కోత**

రివర్స్ రెపో రేటును పావు శాతం తగ్గించి ప్రస్తుతమున్న 4 శాతం నుంచి 3.75 శాతానికి సవరించింది. రివర్స్ రెపో అంటే... బ్యాంకులు తన వద్ద ఉంచే నిధులకు ఆర్‌బీఐ చెల్లించే వడ్డీ రేటు. ఈ రేటు తగ్గటం వల్ల బ్యాంకులు తమ నిధుల్ని ఆర్‌బీఐ వద్ద డిపాజిట్ చేయడానికి బదులు రుణాలివ్వటానికే మొగ్గు చూపిస్తాయి. బెంచ్‌మార్క్ రెపో రేటు 4.40 శాతంలో మాత్రం ఎలాంటి మార్పు లేదు.

**ఎల్‌సీఆర్ కోత**

లిక్విడిటీ కవరేజీ రేషియోను (ఎల్‌సీఆర్) 100 శాతం నుంచి 80 శాతానికి ఆర్‌బీఐ తగ్గించింది. ఎల్‌సీఆర్ అంటే... ఏ క్షణంలోనైనా నగదుగా మార్చుకోగలిగే స్వల్పకాలిక ప్రభుత్వ బాండ్ల వంటి ఆస్తులు. 2020 అక్టోబర్ నాటికి తిరిగి దీనిని 90 శాతానికి, 2021, ఏప్రిల్ 1కి 100 శాతానికి తీసుకొస్తామని గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు.

**రాష్ట్రాలకు మరిన్ని నిధులు..**

వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సెస్ సదుపాయం కింద రాష్ట్ర ప్రభుత్వాలు 60 శాతం మేర అదనంగా ఆర్‌బీఐ నుంచి రుణాలను పొందేందుకు రిజర్వు బ్యాంకు అనుమతించింది. ఈ సదుపాయం 2020, సెప్టెంబర్ 30 వరకు అమల్లో ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయ, వ్యయాల మధ్య అంతరాలను తాత్కాలికంగా సర్దుబాటు చేసుకునేందుకు ఏర్పాటు చేసిందే వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సెస్.

**ఆర్థిక సంస్థలకు మరో రూ.50వేల కోట్లు**

జాతీయ స్థాయి ఆర్థిక సంస్థలైన నాబార్డ్, సిడ్బి, ఎన్‌హెచ్‌బీలకు మరో రూ.50,000 కోట్ల మేర రీఫైనాన్సింగ్ సదుపాయాన్ని ఆర్‌బీఐ కల్పించింది. ఈ సంస్థలు ఆర్‌బీఐ అనుమతించిన నిర్దేశిత సాధనాల ద్వారా మార్కెట్ల నుంచి నిధులను సమీకరించుకోవచ్చు. ఒక్క నాబార్డ్‌కే రూ.25,000 కోట్లు అందించనుంది. వీటిని ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, కోపరేటివ్ బ్యాంకులు, సూక్ష్మ రుణ సంస్థలకు నాబార్డ్ అందించనుంది.

**వ్యవస్థలోకి రూ.1.2 లక్షల కోట్ల నగదు**

మార్చి 1 - ఏప్రిల్ 14 మధ్య వ్యవస్థలోకి ఆర్‌బీఐ ఏకంగా రూ.1.2 లక్షల కోట్ల నగదును విడుదల చేసింది. కరోనా వైరస్, లాక్‌డౌన్ కారణంగా వ్యవస్థలో నగదుకు డిమాండ్ పెరుగుతుందని అంచనా వేసి ఈ విధానాన్ని అనుసరించింది.

**మరికొన్ని నిర్ణయాలు..**

- ఎన్‌బీఎఫ్‌సీ, మైక్రో ఫైనాన్స్ రంగం నిధుల కొరత ఎదుర్కోవచ్చని ఆర్‌బీఐ అంచనా వేస్తోంది. దీంతో ఈ రంగం కోసం లక్ష్యిత దీర్ఘకాల రెపో ఆపరేషన్స్ (టీఎల్‌టీఆర్‌వో 2.0) రూపంలో రూ.50,000 కోట్ల మేర నిధుల్ని ఆర్‌బీఐ

అందించనుంది.

- అన్ని వాణిజ్య, కో-ఆపరేటివ్ బ్యాంకులు తమ వాటాదారులకు, ప్రమోటర్లకు డివిడెండ్ చెల్లింపులు చేయకుండా ఆర్‌బీఐ నిషేధం విధించింది.
- 2021-22 ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి రేటు 7.4 శాతానికి చేరుతుందని ఆర్‌బీఐ అంచనా. 2019-20లో 1.9 శాతం వృద్ధి రేటు నమోదయ్యే అవకాశం ఉంది.

## జియోలో ఫేస్‌బుక్ 9.99 శాతం వాటా కొనుగోలు

దిగ్గజ సంస్థలు రిలయన్స్ గ్రూప్, ఫేస్‌బుక్ తాజాగా దేశీ టెక్నాలజీ రంగంలో భారీ డీల్‌కు తెరతీశాయి. రిలయన్స్ గ్రూప్‌లో భాగమైన జియో ప్లాట్‌ఫామ్స్‌లో 9.99 శాతం వాటాలు కొనుగోలు చేస్తున్నట్లు సోషల్ నెట్‌వర్కింగ్ దిగ్గజం ఫేస్‌బుక్ ఏప్రిల్ 22న వెల్లడించింది. ఈ డీల్ విలువ 5.7 బిలియన్ డాలర్లుగా (సుమారు రూ. 43,574 కోట్లు) ఉండనుంది. ఫేస్‌బుక్‌లో భాగమైన మెసేజింగ్ యాప్ వాట్సాప్ ఊతంతో దేశీ ఈ-కామర్స్ రంగంలో దూసుకుపోయేందుకు ఈ డీల్ రిలయన్స్ కు తోడ్పడనుండగా.. భారత మార్కెట్లో మరింత చొచ్చుకుపోయేందుకు ఫేస్‌బుక్‌కు కూడా ఉపయోగపడనుంది. అలాగే 2021 నాటికల్లా రుణ రహిత సంస్థగా ఆవిర్భవించాలన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ లక్ష్యం సాకారం కావడానికి కూడా తోడ్పడనుంది. 2014లో వాట్సాప్ కొనుగోలు డీల్ తర్వాత ఫేస్‌బుక్ ఇంత భారీగా ఇన్వెస్ట్ చేయడం ఇదే ప్రథమం.

### డీల్ ఇలా..

తాజా ఒప్పందం ప్రకారం జియో ప్లాట్‌ఫామ్స్.. ఫేస్‌బుక్‌కు కొత్తగా షేర్లు జారీచేయడంతో పాటు బోర్డులో స్థానం కూడా కల్పిస్తుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ సంతానం ఈషా అంబానీ, ఆకాశ్ అంబానీలు కూడా బోర్డులో ఉంటారు. తమ డిజిటల్ వ్యాపారాలన్నింటినీ కలిపి రిలయన్స్ గ్రూప్ గతేడాది అక్టోబర్‌లో జియో ప్లాట్‌ఫామ్స్‌ను ఏర్పాటు చేసింది. తాజా డీల్ ద్వారా వచ్చే నిధుల్లో రూ. 15,000 కోట్లను ఇది తన దగ్గరే అట్టిపెట్టుకుని, మిగతా మొత్తాన్ని సుమారు రూ. 40,000 కోట్ల పైచిలుకు రుణాల్లో కొంత తీర్చేందుకు ఉపయోగించుకుంటుంది. ఇది నాన్-ఎక్స్‌క్లూజివ్ డీల్‌గా ఉండనుంది. అంటే జియోతో మాత్రమే కాకుండా ఇతరత్రా భారత, విదేశీ కంపెనీలతో కూడా కావాలనుకుంటే ఫేస్‌బుక్ ఒప్పందాలు కుదుర్చుకోవచ్చు. ఈ ఒప్పందానికి కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అనుమతులు తెలపాల్సి ఉంటుంది.

### అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌కు పోటీగా జియోమార్ట్..

తాజా డీల్ సందర్భంగా జియో ప్లాట్‌ఫామ్స్, రిలయన్స్ రిటైల్, వాట్సాప్ కూడా వాణిజ్య భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆర్ఐఎల్ తెలిపింది. రిలయన్స్ రిటైల్ ఈ-కామర్స్ విభాగం జియోమార్ట్ వ్యాపార కార్యకలాపాలను వాట్సాప్ ద్వారా మరింత విస్తరించేందుకు ఇది ఉపయోగపడనుంది. అటు చిన్న వ్యాపార సంస్థలకు కూడా ఊతమివ్వనుందని ఆర్ఐఎల్

వివరించింది. ఈ-కామర్స్ దిగ్గజాలు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌కు దీటుగా ఎదిగేందుకు ఇది తోడ్పడనుంది. దీనికి నియంత్రణ సంస్థలపరమైన అనుమతులు రావాల్సి ఉంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** జియో ప్లాట్‌ఫామ్స్‌లో 9.99 శాతం వాటాలు కొనుగోలు

**ఎప్పుడు:**ఏప్రిల్ 22

ఎవరు : సోషల్ నెట్‌వర్కింగ్ దిగ్గజం ఫేస్‌బుక్

### ఇండియా కోవిడ్-19 ఎమర్జెన్సీ ప్యాకేజ్ ఏర్పాటు

కరోనాపై పోరుకు అవసరమైన అత్యవసర నిధి కోసం రూ. 15 వేల కోట్లతో 'ఇండియా కోవిడ్-19 ఎమర్జెన్సీ రెస్పాన్స్ అండ్ హెల్త్ సిస్టమ్ ప్రిపేర్డ్‌నెస్ ప్యాకేజ్' ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఏప్రిల్ 22న ఆమోదం తెలిపింది. ప్రత్యేక చికిత్స కేంద్రాలు, ల్యాబొరేటరీల ఏర్పాటుకు ఈ నిధిని వినియోగిస్తారు. ఈ మొత్తంలో రూ. 7,774 కోట్లను ఎమర్జెన్సీ రెస్పాన్స్ ఫండ్ కింద వినియోగించాలని, మిగిలిన మొత్తాన్ని ఒకటి నుంచి నాలుగేళ్లలో ఇతర అవసరాల కోసం ఖర్చు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. కోవిడ్‌చికిత్సకు వాడే వైద్య పరికరాలు, ఔషధాలను సమకూర్చుకోవడంతో ఇతర అత్యవసరాల కోసం, ప్రత్యేక లాబొరేటరీలు, పరిశోధనశాలల ఏర్పాటుకూ నిధులు వాడతారు. ప్యాకేజీ కింద అదనంగా, రూ. 3 వేల కోట్లను ప్రస్తుతమున్న వైద్య సదుపాయాలను కోవిడ్ వైద్య కేంద్రాలుగా ఆధునీకరించడం కోసం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఇప్పటికే అందజేశారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఇండియా కోవిడ్-19 ఎమర్జెన్సీ రెస్పాన్స్ అండ్ హెల్త్ సిస్టమ్ ప్రిపేర్డ్‌నెస్ ప్యాకేజ్ ఏర్పాటు

**ఎప్పుడు:**ఏప్రిల్ 22

**ఎవరు:** కేంద్ర కేబినెట్

**ఎందుకు:** కరోనాపై పోరుకు అవసరమైన అత్యవసర నిధి కోసం

## సైన్స్ అండ్ టెక్నాలజీ

### కోవిడ్ బాధితుల కోసం వార్డ్‌బోట్ తయారు

కోవిడ్-19 బాధితులకు సేవలందించేందుకు పంజాబ్‌లోని రోపార్‌లో ఉన్న ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ) శాస్త్రవేత్తలు ప్రత్యేక రోబోట్‌ను తయారు చేశారు. ఆసుపత్రుల్లో వార్డ్‌బోట్‌ల వాడకం ద్వారా వైద్యసిబ్బంది వైరస్ బారిన పడటాన్ని తగ్గించవచ్చునని శాస్త్రవేత్తలు తెలిపారు. ఇవి రోగులకు మందులు, ఆహారం అందివ్వగలవని అసోసియేట్ ప్రొఫెసర్ ఎక్తా సింగ్లా

తెలిపారు. ఇవి చేతులు ఊపడం వంటి సంజ్ఞలను అర్థం చేసుకోగలవని వివరించారు. కంట్రోల్ రూం ద్వారా ఏకకాలంలో వేర్వేరు వార్డుల్లోని రోబోలను నియంత్రించడం, ఆదేశాలివ్వడం సాధ్యమని... తరచూ తనని తాను శానిటైజర్ ద్వారా శుభ్రం చేసుకోవడం వార్డుబోట్‌కు ఉన్న మరో ప్రత్యేకత అని తెలిపారు.

**రెండు గంటల్లోనే కరోనా పరీక్ష**

తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలోనే కరోనా నిర్ధారణ పరీక్ష చేసే డయాగ్నొస్టిక్ కిట్‌ను కేరళ రాష్ట్రం తిరువనంతపురంలోని శ్రీచిత్ర తిరుణాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి చేసిందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి హర్షవర్ధన్ చెప్పారు. ఈ కిట్‌తో కేవలం 2 గంటల్లోనే ఫలితం తెలుసుకోవచ్చని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. ఒక యంత్రంపై ఒకేసారి 30 నమూనాలను పరీక్షించవచ్చని వివరించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** కోవిడ్ బాధితుల కోసం వార్డ్‌బోట్ తయారు

**ఎప్పుడు:**ఏప్రిల్ 17

ఎవరు : ఐఐటీ రోపార్

**ఎందుకు:** కోవిడ్-19 బాధితులకు సేవలందించేందుకు

## కరోనా కట్టడిలో డీఆర్‌డీవో కీలక ముందడుగు

కరోనా కట్టడికి భారత రక్షణ పరిశోధన సంస్థ(డీఆర్‌డీవో) మరో కీలక ఉత్పత్తులను తీసుకొచ్చింది. ఆటోమేటిక్ మిస్ట్-బేస్డ్ శానిటైజర్ డిస్పెన్సింగ్ యూనిట్‌తో సహా మరో రెండు ఉత్పత్తులను అభివృద్ధి చేసిందని అధికారులు ఏప్రిల్ 18న తెలిపారు. ముఖ్యంగా అతినీలలోహిత సి లైట్-బేస్డ్ శానిటైజేషన్ బాక్స్, చేతితో తాకే అవసరం లేకుండానే ఉపయోగించే యూవీసీ శానిటైజర్ క్యాబినెట్‌ను అభివృద్ధి చేసింది.

ఢిల్లీలోని సెంటర్ ఫర్ ఫైర్ ఎక్స్ ప్లోజివ్ అండ్ ఎన్విరాన్ మెంట్ సేఫ్టీ సంస్థతో కలిసి అల్ట్రాసోనిక్ సెన్సార్ ద్వారా పనిచేసే ఆటోమేటిక్ మిస్ట్-బేస్డ్ శానిటైజర్ డిస్పెన్సింగ్ యూనిట్‌ను డీఆర్‌డీవో అభివృద్ధి చేసింది. దీంతోపాటు ఢిల్లీలోని డిఫెన్స్ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజియాలజీ అండ్ అలైడ్ సైన్సెస్ (డిపాస్) ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూక్లియర్ మెడిసిన్ అండ్ అలైడ్ సైన్సెస్ తో కలిసి అతినీలలోహిత సి లైట్-బేస్డ్ శానిటైజేషన్ బాక్స్ యూవీ-సీ(254 నానోమీటర్ల తరంగదైర్ఘ్యం)ని రూపొందించింది. తద్వారా రసాయనాలను ఉపయోగించి శుభ్రపరచలేని ఏ వస్తువునైనా శుభ్రపరచడానికి ఇది ఉపయోగ పడుతుంది. చెక్కులు, పాస్‌బుక్‌లు, పేపర్ కవర్లులాంటి రోజవారీ వినియోగించే వస్తువుల నుంచి కరోనా వ్యాపించకుండా నిరోధించవచ్చు. ఈ కిరణాలు కరోనా వైరస్ లోనిని జన్యు పదార్థాలను నాశనం చేయడంలో, పునరుత్పత్తిని నిరోధిచండంలో చాలా బాగా పనిచేస్తాయిని డీఆర్‌డీవో తెలిపింది.

### కరోనా చికిత్సకు ఐకో వెంట్ వెంటిలేటర్

కరోనా రోగుల కోసమే దేశీయ పరిజ్ఞానంతో ప్రత్యేకంగా రూపొందించిన వెంటిలేటర్.. 'ఐకో వెంట్' పేరుతో మార్కెట్‌లోకి రానుంది. అందుబాటులో ఉన్న పరికరాలు, తక్కువ ఖర్చుతో రూపొందించిన ఈ వెంటిలేటర్ కరోనా బారినపడిన రోగులపై బాగా పనిచేస్తుందని దీని రూపకర్త, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఏప్రిల్ 21న తెలిపారు. ప్రస్తుతం డిమాండ్‌కు తగ్గ సరఫరా లేదని, తమ ఐకో వెంట్ వెంటిలేటర్లు ఆ కొరతను తీర్చబోతున్నాయని చెప్పారు. ఐకో వెంట్‌ను కరోనా, న్యుమోనియా, ఏఆర్‌డీఎస్ (ఆక్యూట్ రెస్పిరేటరీ డిస్ట్రెస్ సిండ్రోమ్) రోగుల కోసమే రూపొందించామన్నారు. ఊపిరితిత్తుల సాధారణ సామర్థ్యం ఆధారంగా ఆక్సిజన్‌ను కచ్చిత పరిమాణంలో ఊపిరితిత్తుల్లోకి పంపి, బయటకు వదిలే క్రమంలో కచ్చితమైన ప్రెషర్‌ను ఇది అనుమతిస్తుందన్నారు.

### చైనా వైద్యులకు కరోనా టీకా

కరోనా వైరస్ నిరోధానికి అభివృద్ధి చేస్తున్న టీకాను ఏడాది చివరిలోగా కరోనా వైరస్ బాధితులకు చికిత్స అందించే వైద్యులకు అందించాలని చైనా యోచిస్తోంది. సాధారణ పద్ధతుల్లో తయారు చేస్తే 2020, ఏడాది చివరికి టీకా అందుబాటులోకి రాదని, అయితే ఈ మధ్యలో పరిస్థితి విషమిస్తే అత్యవసర పరిస్థితుల్లో వైద్య సిబ్బందికి దీన్ని వాడతామని చైనీస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) డైరెక్టర్ గావ్ ఫూ తెలిపారు. చైనా అకాడమీ ఆఫ్ మిలటరీ సైన్సెస్ ఆధ్వర్యంలో పనిచేసే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిలిటరీ మెడిసిన్ ఓ అడినోవైరస్ సాయంతో ఈ టీకాను అభివృద్ధి చేసింది. మార్చి నెలాఖరుకు తొలిదశ ప్రయోగాలు పూర్తి కాగా, ఏప్రిల్ 12న రెండో దశ ప్రయోగాలు మొదలయ్యాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఐకో వెంట్ వెంటిలేటర్ రూపకల్పన

**ఎప్పుడు:**ఏప్రిల్ 21

ఎవరు : మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**ఎందుకు:** కరోనా చికిత్సకు

## క్రీడలు

### ప్రపంచంలోనే అతి పెద్ద ఫుట్‌బాల్ స్టేడియం నిర్మాణం

ప్రపంచంలోనే అతి పెద్ద ఫుట్‌బాల్ స్టేడియం నిర్మాణానికి చైనా శ్రీకారం చుట్టింది. 'ఫ్లవర్ సిటీ'గా పేరున్న గ్వాంగ్జౌ నగరంలో కమలం ఆకారంలో ఈ స్టేడియం నిర్మిస్తున్నారు. చైనా జాతీయ ఫుట్‌బాల్ లీగ్ చాంపియన్ అయిన 'గ్వాంగ్జౌ ఎవర్‌గ్రాండ్' టీమ్ యాజమాన్యం దీని రూపకర్త. ఈ జట్టు 2022లోగా దీనిని పూర్తి చేసి తమ హోమ్ గ్రౌండ్‌గా ఉపయోగించుకోనుంది. ప్రస్తుతం

ప్రపంచంలోనే అతి పెద్దదైన బార్సిలోనా ఎఫ్‌సీ 'క్యాంప్ నూ' స్టేడియంకు మించి దాదాపు లక్షకు పైగా సామర్థ్యంతో కొత్త స్టేడియం నిర్మితమవుతోంది. ఏప్రిల్ 16న దీని పనులు ప్రారంభం కాగా మొత్తం బడ్జెట్ 1.7 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 13 వేల కోట్లు).

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ప్రపంచంలోనే అతి పెద్ద ఫుట్‌బాల్ స్టేడియం నిర్మాణం

**ఎప్పుడు:**ఏప్రిల్ 16

ఎవరు : చైనా

**ఎక్కడ:**గ్వాంగ్జౌ, చైనా

## దక్షిణాఫ్రికా క్రికెట్ డెరైక్టర్‌గా గ్రేమ్ స్మిత్

క్రికెట్ దక్షిణాఫ్రికా (సీఎస్ఏ) పూర్తిస్థాయి డెరైక్టర్‌గా మాజీ కెప్టెన్ గ్రేమ్ స్మిత్ ఏప్రిల్ 17న నియమితులయ్యాడు. 2019, డిసెంబర్ నుంచి తాత్కాలిక డెరైక్టర్‌గా వ్యవహరిస్తోన్న 39 ఏళ్ల స్మిత్ రానున్న రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నాడు. ఈ విషయాన్ని సీఎస్ఏ తాత్కాలిక చీఫ్ ఎగ్జిక్యూటివ్ జాక్వెస్ ఫాల్ ప్రకటించారు. తాత్కాలిక డెరైక్టర్‌గా ఆరునెలల పని కాలంలో కఠిన శ్రమ, అనుభవం, అంకితభావంతో స్మిత్ అద్భుత ఫలితాలు సాధించాడని జాక్వెస్ కొనియాడారు. స్మిత్ 2003-14 మధ్య కాలంలో 117 టెస్టులు, 197 వన్డేలు, 33 టి20 మ్యాచ్‌ల్లో దక్షిణాఫ్రికాకు ప్రాతినిధ్యం వహించాడు. ఇందులో 108 టెస్టులకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. పూర్తిస్థాయి డెరైక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న గ్రేమ్ స్మిత్ వచ్చీరాగానే మరో కీలక నిర్ణయాన్ని ప్రకటించాడు. ఒత్తిడి తగ్గించాలనే ఉద్దేశంతో ప్రస్తుతం సఫారీ టెస్టు కెప్టెన్ బాధ్యతల నుంచి డికాక్‌ను తప్పిస్తున్నట్లు పేర్కొన్నాడు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** క్రికెట్ దక్షిణాఫ్రికా (సీఎస్ఏ) డెరైక్టర్‌గా నియామకం

**ఎప్పుడు:**ఏప్రిల్ 17

ఎవరు : మాజీ కెప్టెన్ గ్రేమ్ స్మిత్

## లేవర్ కప్ టెన్నిస్ టోర్నమెంట్ వాయిదా

టీమ్ యూరోప్, టీమ్ వరల్డ్ జట్ల మధ్య ప్రతి యేటా జరిగే లేవర్ కప్ టెన్నిస్ టోర్నమెంట్‌ను 2021 ఏడాదికి వాయిదా వేస్తున్నట్లు స్విట్జర్లాండ్ టెన్నిస్ దిగ్గజం రోజర్ ఫెడరర్ తెలిపాడు. ఫెడరర్ మేనేజ్‌మెంట్ కంపెనీ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా ఈ టోర్నీ జరుగుతోంది. 2020 ఏడాది బోస్టన్‌లో సెప్టెంబర్ 24 నుంచి 26 మధ్య లేవర్ కప్ జరగాల్సింది. అయితే మేలో జరగాల్సిన ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీని సెప్టెంబర్ 20కి వాయిదా వేశారు. దాంతో 2020 లేవర్ కప్‌ను

వాయిదా వేస్తూ 2021 ఏడాది సెప్టెంబర్ 24 నుంచి 26 మధ్య నిర్వహిస్తామని ఫెడరర్ తెలిపాడు. 2017, 2018, 2019లలో మూడుసార్లూ టీమ్ యూరోప్ జట్టే లేవర్ కప్‌లో విజేతగా నిలిచింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** లేవర్ కప్ టెన్నిస్ టోర్నమెంట్ వాయిదా

**ఎప్పుడు:**ఏప్రిల్ 17

ఎవరు : రోజర్ ఫెడరర్

**ఎందుకు:** కోవిడ్-19 కారణంగా

## వేలానికి లోకేశ్ రాహుల్ ప్రపంచకప్ బ్యాట్

భారత్‌లో నిరాదరణకు గురైన చిన్నారులకు చేయూతనిచ్చేందుకు భారత క్రికెటర్ లోకేశ్ రాహుల్ ముందుకొచ్చాడు. పిల్లల చదువు కోసం తనకు సంబంధించిన వస్తువులను వేలం వేయనున్నాడు. ఇందులో 2019 వన్డే ప్రపంచకప్‌లో తాను ఉపయోగించిన బ్యాట్‌తో పాటు జెర్సీలు, ప్యాడ్స, గ్లౌజులు, హెల్మెట్స్ ఉంచనున్నట్లు రాహుల్ వీడియో మెసేజ్ ద్వారా ట్విట్టర్‌లో ప్రకటించాడు. ఈ వేలం ద్వారా సమకూరే మొత్తాన్ని చిన్నారుల సంక్షేమం కోసం కృషిచేస్తోన్న అవేర్ ఫౌండేషన్‌కు ఇవ్వనున్నట్లు ఏప్రిల్ 20న తెలిపాడు.

### శ్రీలంకలో దక్షిణాఫ్రికా పర్యటన వాయిదా

శ్రీలంకలో దక్షిణాఫ్రికా క్రికెట్ జట్టు పర్యటన వాయిదా పడింది. షెడ్యూలు ప్రకారం 2020 జూన్‌లో ఇరు దేశాల మధ్య మూడేసి వన్డేలు, టి20 మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. అయితే కరోనా వైరస్ అదుపులోకి రాకపోగా... రోజురోజుకీ మహమ్మారి ఉధృతమవుతోంది. ఈ నేపథ్యంలో సింహళ దేశంలో క్రికెట్ సిరీస్‌ను వాయిదా వేస్తున్నట్లు దక్షిణాఫ్రికా బోర్డు వర్గాలు తెలిపాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** భారత క్రికెటర్ లోకేశ్ రాహుల్ 2019 వన్డే ప్రపంచకప్‌లో తాను ఉపయోగించిన బ్యాట్‌తో పాటు జెర్సీలు, ప్యాడ్స, గ్లౌజులు, హెల్మెట్స్ వేలం

**ఎప్పుడు:**ఏప్రిల్ 20

**ఎందుకు:** భారత్‌లో నిరాదరణకు గురైన చిన్నారులకు చేయూతనిచ్చేందుకు

## ఆన్‌లైన్‌లో నేషన్స్ కప్ చెస్ టోర్నమెంట్

అంతర్జాతీయ చెస్ సమాఖ్య (ఫిడే), చెస్.కామ్ సంయుక్త ఆధ్వర్యంలో దిగ్గజ చెస్ క్రీడాకారులతో కూడిన ఆరు జట్ల మధ్య ఆన్‌లైన్‌లో నేషన్స్ కప్ చెస్ టోర్నమెంట్ జరగనుంది. 2020, మే 5 నుంచి 10 వరకు జరిగే ఈ టోర్నీలో భారత్, రష్యా,

యూరప్, చైనా, అమెరికా, రెస్ట్ ఆఫ్ ద వరల్డ్ జట్లు పాల్గొంటాయి. ర్యాపిడ్ ఫార్మాట్‌లో జరిగే ఈ టోర్నీలో ముందుగా డబుల్ రౌండ్ రాబిన్ లీగ్ మ్యాచ్‌లు జరుగుతాయి. లీగ్ దశ తర్వాత తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్ల మధ్య 10న సూపర్ ఫైనల్ జరుగుతుంది. ప్రతి జట్టులో నలుగురు ఆటగాళ్లు ఉంటారు. ఇందులో ఒక మహిళా క్రీడాకారిణికి స్థానం తప్పనిసరి. మొత్తం లక్షా 80 వేల డాలర్ల (రూ. కోటీ 38 లక్షలు) ప్రైజ్‌మనీతో ఈ టోర్నీని నిర్వహిస్తున్నారు. చెస్ దిగ్గజాలు, ప్రపంచ మాజీ చాంపియన్స్ గ్యారీ కాస్పరోవ్, విశ్వనాథన్ ఆనంద్, వ్లాదిమిర్ క్రామ్నిక్ తదితరులు ఈ టోర్నీలో బరిలోకి దిగుతున్నారు. ఈ టోర్నీలో భారత బృందానికి ఆనంద్ నాయకత్వం వహించనున్నాడు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** 2020, మే 5 నుంచి 10 వరకు నేషన్స్ కప్ చెస్ టోర్నమెంట్

**ఎప్పుడు:**ఏప్రిల్ 21

ఎవరు : అంతర్జాతీయ చెస్ సమాఖ్య (ఫిడే), చెస్.కామ్

**ఎక్కడ:**ఆన్‌లైన్

## కేరళ బ్లాస్టర్స్ హెడ్ కోచ్ ఈల్కోపై వేటు

కేరళ బ్లాస్టర్స్ హెడ్ కోచ్ ఈల్కో స్కాటోరిని తప్పించినట్లు ఆ జట్టు యాజమాన్యం ప్రకటించింది. ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్) ఫుట్‌బాల్ టోర్నీలో కేరళ ఫ్రాంచైజీ తరఫున కేవలం ఒక సీజన్‌కు మాత్రమే పనిచేసిన ఈల్కో అంచనాలకు తగినట్లు రాణించలేకపోయాడు. 2019-20 ఐఎస్ఎల్ సీజన్‌లో ఈల్కో పర్యవేక్షణలోని కేరళ జట్టు 19 పాయింట్లతో ఏడో స్థానానికే పరిమితమై నిరాశపరిచింది. 'కేరళ బ్లాస్టర్ ఎఫ్‌సీతో హెడ్ కోచ్ ఈల్కో బంధం ముగిసింది. కోచ్‌గా అతను అందించిన సేవలకు ఎప్పుడూ కృతజ్ఞులుగా ఉంటాం. అతనికి భవిష్యత్‌లో అంతా మంచే జరగాలని ఆశిస్తున్నాం' అని కేరళ బ్లాస్టర్స్ యాజమాన్యం ట్విట్టర్ ద్వారా ఏప్రిల్ 22న ప్రకటించింది. నెదర్లాండ్‌సకు చెందిన 48 ఏళ్ల ఈల్కో ఐఎస్ఎల్‌లో కేరళ కన్నా ముందు నార్త్ ఈస్ట్ యునైటెడ్(2018-19)కు హెడ్ కోచ్‌గా వ్యవహరించి ఆ జట్టు తొలిసారి సెమీస్‌కు చేరడంలో కీలకపాత్ర పోషించాడు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** కేరళ బ్లాస్టర్స్ హెడ్ కోచ్ ఈల్కో స్కాటోరిపై వేటు

**ఎప్పుడు:**ఏప్రిల్ 22

ఎవరు : కేరళ బ్లాస్టర్స్ జట్టు యాజమాన్యం

## ఐ యామ్ బ్యాడ్మింటన్ అంబాసిడర్‌గా పీవీ సింధు

ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) నిర్వహిస్తోన్న ప్రచార కార్యక్రమం 'ఐ యామ్ బ్యాడ్మింటన్'కు వరల్డ్ చాంపియన్,

హైదరాబాద్ అమ్మాయి పీవీ సింధు అంబాసిడర్‌గా ఎంపికై ంది. ఈ విషయాన్ని బీడబ్ల్యూఎఫ్ ఏప్రిల్ 22న ప్రకటించింది. నిజాయితీగా ఆడటం ద్వారా ఆట పట్ల తమకు ఉన్న ప్రేమ, గౌరవాన్ని ఆటగాళ్లు వ్యక్తం చేసేందుకు ఈ ప్రచార కార్యక్రమం వేదికగా నిలువనుంది. ఈ ప్రచార కార్యక్రమానికి సింధుతో పాటు మిచెల్లీ లీ (కెనడా), జెంగ్ సీ వీయ్, హంగ్ యా కియాంగ్ (చైనా), జాక్ షెఫర్డ్ (ఇంగ్లండ్), వలెస్కా ఖోబ్‌లాచ్ (జర్మనీ), చాన్ హో యున్ (హాంకాంగ్), మార్క్ జ్విబ్లెర్ (జర్మనీ) అంబాసిడర్లుగా వ్యవహరిస్తున్నారు.

వీరికన్నా ముందు బీడబ్ల్యూఎఫ్ అధ్యక్షుడు పౌల్ ఎరిక్ హొయర్, బీడబ్ల్యూఎఫ్ పారాలింపిక్ అథ్లెట్స్ కమిషన్ చైర్‌పర్సన్ రిచర్డ్ పెరోట్, బ్యాడ్మింటన్ స్టార్లు సైనా నెహ్వాల్, విక్టర్ అక్సెల్‌సన్, హెంద్రా సతియావాన్, క్రిస్టినా పెడెర్సన్, చెన్ లాంగ్, మిసాకి మత్సుతోమో, అకయా తకహాషి 2016 నుంచి ఈ ప్రచార కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. ఈ సమష్టి ప్రయత్నం ద్వారా బ్యాడ్మింటన్ క్రీడా లోకంలో అవగాహన పెంచడమే కాకుండా ఆట సమగ్రతను కాపాడటంలో ఆటగాళ్లను చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించవచ్చు అని బీడబ్ల్యూఎఫ్ పేర్కొంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఐ యామ్ బ్యాడ్మింటన్‌కు అంబాసిడర్‌గా ఎంపిక

**ఎప్పుడు:**ఏప్రిల్ 22

ఎవరు : పీవీ సింధు

**ఎందుకు:** నిజాయితీగా ఆడటం ద్వారా ఆట పట్ల తమకు ఉన్న ప్రేమ, గౌరవాన్ని ఆటగాళ్లు వ్యక్తం చేసేందుకు

## వార్తల్లో వ్యక్తులు

### రోగులకు స్వీడన్ రాకుమారి సోఫియా సేవలు

స్వీడన్ రాకుమారి సోఫియా ఏప్రిల్ 17 నుంచి ఆస్పత్రిలో పనిచేయడం ప్రారంభించారు. డాక్టర్లపై ఒత్తిడి తగ్గించేందుకు స్వీడన్‌లోని సోఫియాహెమ్మెట్ యూనివర్సిటీ కాలేజీ వారానికి దాదాపు 80 మంది హెల్త్ కేర్ వాలంటీర్లకు శిక్షణ ఇస్తోంది. ఈ కాలేజీకి సోఫియా గౌరవ చైర్ మెంబర్. మూడు రోజుల పాటు మెలకువలు నేర్చుకున్న రాకుమారి సోఫియా సేవలు అందించడం ప్రారంభించారు. మోడల్ రంగానికి చెందిన సోఫియా స్వీడన్ రాకుమారుడు కార్ల్ ఫిలిప్ ను పెళ్లాడడంతో రాజ కుటుంబంలోకి అడుగుపెట్టారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** రోగులకు స్వీడన్ రాకుమారి సేవలు

**ఎప్పుడు:**ఏప్రిల్ 17

ఎవరు : సోఫియా

**ఎందుకు:** డాక్టర్లపై ఒత్తిడి తగ్గించేందుకు

## టామ్ అండ్ జెర్రీ దర్శకుడు జీన్ డీచ్ కన్నుమూత

చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా అందరినీ దశాబ్దాలుగా అలరిస్తున్న కార్టూన్ సీరియల్ టామ్ అండ్ జెర్రీ దర్శకుడు, ఆస్కార్ అవార్డు గ్రహీత జీన్ డీచ్ మరణించారు. 95 ఏళ్ల వయసున్న ఆయన చెక్ రిపబ్లిక్ రాజధాని ప్రేగ్ నగరంలోని తన అపార్టుమెంట్‌లో ఏప్రిల్ 16న హఠాత్తుగా కన్నుమూశారు. ఆయన పూర్తిపేరు యూజీన్ మెరిల్ డీచ్. టామ్ అండ్ జెర్రీ 13 ఎపిసోడ్లకు ఆయన దర్శకత్వం వహించారు. పొపెయి అనే సీరయల్ సైతం రూపొందించారు.

జీన్ డీజ్ మొదట ఉత్తర అమెరికా వైమానిక దళంలో పనిచేశారు. అనంతరం పైలైట్ ట్రైనింగ్ పూర్తిచేశారు. తర్వాత ఆరోగ్యపరమైన సమస్యలతో సైన్యం నుంచి బయటకు వచ్చారు. 1959లో ప్రేగ్‌కు చేరుకున్నారు. చిత్రకళలో గట్టి పట్టున్న ఆయన కార్టూన్లు గీయడంపై దృష్టి పెట్టారు. డీచ్ దర్శకత్వం వహించిన మన్రో అనే చిత్రం 1960లో బెస్టు యానిమేటెడ్ షార్టుఫిలింగా ఆస్కార్ అవార్డు గెలుచుకుంది. జీన్ డీచ్‌కు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. వారంతా కార్టూనిస్టులే.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** టామ్ అండ్ జెర్రీ దర్శకుడు కన్నుమూత

**ఎప్పుడు:**ఏప్రిల్ 16

ఎవరు : జీన్ డీచ్(95)

**ఎక్కడ:**ప్రేగ్, చెక్ రిపబ్లిక్

## ఏపీ హైకోర్టుకు ముగ్గురు న్యాయమూర్తులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టుకు కొత్తగా ముగ్గురు న్యాయమూర్తులు రానున్నారు. న్యాయవాదులు.. బొప్పూడి కృష్ణమోహన్, కంచిరెడ్డి సురేష్ రెడ్డి, కన్నెగంటి లలితకుమారిల పేర్లకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్ఏ బాబ్డే, న్యాయమూర్తులు.. జస్టిస్ ఎన్.వి.రమణ, జస్టిస్ అరుణ్ మిశ్రాలతో కూడిన కొలీజియం ఆమోదముద్ర వేసింది. వీరి ముగ్గురి పేర్లను రాష్ట్రపతి ఆమోదం కోసం కేంద్రానికి పంపింది.

### బొప్పూడి కృష్ణమోహన్

1965, ఫిబ్రవరి 5న గుంటూరులో జన్మించిన కృష్ణమోహన్ 1988లో ఆంధ్రా క్రిస్టియన్ కాలేజీ నుంచి లా డిగ్రీ పొందారు. 1989లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. గుంటూరు జిల్లా కోర్టులో కొద్ది నెలల పాటు ప్రాక్టీస్ చేశారు. 1994లో సొంతంగా ప్రాక్టీస్ మొదలుపెట్టారు. అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా పనిచేశారు. పలు కేంద్ర ప్రభుత్వ సంస్థలకు న్యాయవాదిగా వ్యవహరించారు. తర్వాత హైకోర్టులో కేంద్ర ప్రభుత్వ ప్యానెల్ అడ్వొకేట్లలో ఒకరిగా ఉన్నారు. 2019, జనవరిలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అసిస్టెంట్

సొలిసిటర్ జనరల్‌గా నియమితులయ్యారు. ఏపీ హైకోర్టు తొలి అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్ ఈయన.

**కంచిరెడ్డి సురేష్‌రెడ్డి**

అనంతపురం జిల్లా శింగనమల మండలం తరిమెలలో 1964, డిసెంబర్ 7న సురేష్‌రెడ్డి జన్మించారు. అనంతపురం ప్రభుత్వ కాలేజీలో బీఏ పూర్తి చేసిన ఆయన కర్ణాటకలోని గుల్బర్గా యూనివర్సిటీ నుంచి లా డిగ్రీ పొందారు. 1989 సెప్టెంబర్‌లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. ప్రముఖ సీనియర్ న్యాయవాది టి.బాల్‌రెడ్డి వద్ద జూనియర్ న్యాయవాదిగా వృత్తి జీవితాన్ని ఆరంభించారు. క్రిమినల్ లాలో మంచి పట్టు సాధించారు. హైకోర్టులో ఉన్న అతి తక్కువ మంది ఉత్తమ క్రిమినల్ న్యాయవాదుల్లో ఈయన కూడా ఒకరు. ముఖ్యంగా మరణశిక్ష కేసులను వాదించడంలో దిట్ట. సివిల్, రాజ్యాంగపరమైన కేసులను కూడా వాదించారు.

**కన్నెగంటి లలితకుమారి**

లలిత కుమారి స్వగ్రామం.. గుంటూరు జిల్లా బాపట్ల మండలం చెరువు జములపాళెం. 1971, మే 5న జన్మించిన ఆమె పడాల రామిరెడ్డి లా కాలేజీ నుంచి లా డిగ్రీ పొందారు. 1994 డిసెంబర్ 28న న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ, దేవదాయ శాఖ, టీటీడీ, వేంకటేశ్వర వేదిక్ యూనివర్సిటీ, శ్రీ వేంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ తదితర సంస్థలకు స్టాండింగ్ కౌన్సిల్‌గా వ్యవహరించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఏపీ హైకోర్టుకు ముగ్గురు న్యాయమూర్తులు

**ఎప్పుడు:**ఏప్రిల్ 20

ఎవరు : బొప్పూడి కృష్ణమోహన్, కంచిరెడ్డి సురేష్ రెడ్డి, కన్నెగంటి లలితకుమారి

**తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా విజయ్‌సేన్‌రెడ్డి**

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా బి.విజయ్‌సేన్‌రెడ్డిని నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం కేంద్రప్రభుత్వానికి ఏప్రిల్ 20న సిఫారసు చేసింది. న్యాయవాదుల కోటా నుంచి ఆయన పేరును రాష్ట్రపతి ఆమోదం కోసం కేంద్రానికి పంపింది. హైకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్న విజయసేన్‌రెడ్డి 1970 ఆగస్టు 22న హైదరాబాద్‌లో జన్మించారు. పడాల రామిరెడ్డి లా కాలేజీలో ఎల్ఎల్‌బీ పూర్తి చేసి 1994 డిసెంబర్ 28న న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. ఆయన తండ్రి జస్టిస్ బి.సుభాషణ్‌రెడ్డి.. ఉమ్మడి ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. తర్వాత మద్రాస్, కేరళ హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తిగా చేసి 2005 మార్చి 2న పదవీ విరమణ చేశారు.

విజయ్‌సేన్‌రెడ్డి నియామకానికి కేంద్రం సమ్మతి తెలిపి రాష్ట్రపతికి పంపాలి. రాష్ట్రపతి ఆమోదముద్ర వేసిన తర్వాత న్యాయమూర్తిగా నియమితులవుతారు. ప్రస్తుతం హైకోర్టులో 24 మంది న్యాయమూర్తుల పోస్టులకు గాను ప్రధాన న్యాయమూర్తితో

కలిపి 12 మంది ఉన్నారు. విజయ్‌సేన్‌రెడ్డి నియామకం అయితే ఇంకా 11 పోస్టులు ఖాళీగా ఉంటాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా విజయ్‌సేన్‌రెడ్డి

**ఎప్పుడు:**ప్రిల్ 20

ఎవరు : సుప్రీంకోర్టు కొలీజియం

## కిమ్ జోంగ్ ఉన్ ఆరోగ్యంపై గందరగోళం

ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ బ్రెయిన్ డెడ్ అయిందన్న కథనాలతో ప్రపంచమే ఉలిక్కిపడింది. 36 ఏళ్ల వయసున్న కిమ్ గుండెకి జరిపిన శస్త్రచికిత్స ఆయన ప్రాణం మీదకి తెచ్చిందన్న అమెరికా మీడియాలో కథనాలు వస్తుంటే ఉత్తర కొరియా నోరు మెదపడం లేదు. కిమ్ ఆరోగ్యస్థితిపై అక్కడ మీడియా వార్తల్ని ప్రచురించలేదు. రోజువారీ వార్తల్ని కిమ్ సాధించిన విజయాలు, వివిధ రంగాలపై కిమ్ గతంలో వెల్లడించిన అభిప్రాయాల్ని మాత్రమే మీడియా ఇస్తోంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కిమ్ త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. కిమ్ ఆరోగ్యంపై వస్తున్న వార్తలు నిజమో, కాదో తనకు తెలీవని చెప్పారు. కిమ్ బాగానే ఉన్నారని తాను భావిస్తున్నట్టు తెలిపారు. ఏప్రిల్ 15న కిమ్ తన తాత ఇల్ సంగ్ 108 జయంతి వేడుకల్లో పాల్గొనకపోవడంతో ఆయన ఆరోగ్యం బాగోలేదన్న వదంతులు మొదలయ్యాయి. ఉత్తర కొరియాకు అత్యంత ముఖ్యమైన ఈ వేడుకలకు కిమ్ 2011లో అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి క్రమం తప్పకుండా హాజరవుతున్నారు.

## ఆసియాలో అపర కుబేరుడుగా ముకేశ్ అంబానీ

చైనా బిలియనీర్ అలీబాబా అధినేత జాక్ మాను అధిగమించి ఆసియాలో అత్యంత ధనవంతుడిగా రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ నిలిచారు. ఫేస్‌బుక్, రిలయన్స్ జియో ఒపప్పందంతో అంబానీ సంపద 4.69 బిలియన్ డాలర్లు పెరిగి 49.2 బిలియన్ డాలర్లకు చేరుకుందని బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ఏప్రిల్ 23న తెలిపింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, అతిపెద్ద ఆయిల్ రిఫైనరీ యజమాని ముకేశ్ అంబానీ సంపద జాక్ మా కంటే సుమారు 4 బిలియన్ డాలర్ల మేర పెరిగింది. జాక్ మా సంపద 46 బిలియన్ డాలర్లు. అలీబాబా గ్రూప్ హోల్డింగ్ లిమిటెడ్ ఏప్రిల్ 22 నాటికి 1 బిలియన్ల డాలర్లను కోల్పోయింది.

మరోవైపు రిలయన్స్ జియోలో ఫేస్‌బుక్ పెట్టుబడులతో దేశంలోనే తొలి 5 సంస్థల్లో ఒకటిగా జియో స్థానం సంపాదించుకుంది. అంతేకాకుండా కొన్ని దేశాల జీడీపీ కన్నా జియో మార్కెట్ మూలధనం ఎక్కువ ఉండటం విశేషం. జింబాబ్వే జీడీపీ 19.4 బిలియన్ డాలర్లు, మారిషస్ జీడీపీ 14 బిలియన్ డాలర్లు, ఐలాండ్ జీడీపి 26.6 బిలియన్ డాలర్లు కాగా జియో కంపెనీ విలువ ఏకంగా 65.95 బిలియన్ డాలర్లు వుందని తాజా గణాంకాల ద్వారా తెలుస్తోంది.

**కరెంట్ అఫైర్స్ (ఏప్రిల్ 24 - 30, 2020)**

## అంతర్జాతీయం

### అమెరికా వీసాలపై తాత్కాలిక నిషేధం

అమెరికాలోకి కొన్ని రకాలైన వలసలను రానున్న 60 రోజులపాటు నిషేధిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. దేశ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసిన కోవిడ్ కారణంగా ఉద్యోగ భద్రత కోల్పోతున్న అమెరికన్ల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. అమెరికాలోకి ఉద్యోగాల కోసం రావాలనుకుంటున్న వారికే ఈ నిషేధ ఉత్తర్వులు వర్తిస్తాయని, ఇప్పటికే అమెరికాలో ఉంటున్న వారికి ఇవి వర్తించవన్నారు. అమెరికన్ల ఉద్యోగాల రక్షణ కోసం అధికారిక ఉత్తర్వులపైఏప్రిల్ 22న సంతకం చేశానన్నారు. కరోనాతో దాదాపు 2 కోట్ల మంది అమెరికన్లు ఉద్యోగాలు కోల్పోయారని, వారికి మళ్లీ ఉపాధి కల్పించాల్సి ఉందన్నారు. వలసలకు విరామం ఇవ్వడం ద్వారా.. కరోనా ప్రభావం అంతమై, మళ్లీ ఆర్థిక వ్యవస్థ గాడిన పడ్డాక దేశంలో ఉద్యోగ అవకాశాలు మొదట అమెరికన్లకే లభిస్తాయన్నారు. అమెరికన్లకు కాకుండా, కొత్తగా వచ్చిన విదేశీయులకు ఉద్యోగావకాశాలు కల్పించడం అన్యాయమవుతుందన్నారు. 60 రోజుల తర్వాత నిషేధం తొలగించాలా? కొంతకాలం కొనసాగించడమా? అనేది నిర్ణయిస్తామని చెప్పారు. ఈ కార్యనిర్వాహక ఉత్తర్వుల్లో పలు మినహాయింపులు ఉన్నాయి. ఇవి అమల్లోకి వచ్చిన తేదీ నాటికి అమెరికా వీసా, లేదా గ్రీన్ కార్డ్ ఉన్నవారికి ఈ ఉత్తర్వులు వర్తించబోవు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** అమెరికా వీసాలపై తాత్కాలిక నిషేధం

**ఎప్పుడు:** ఏప్రిల్ 22

**ఎవరు:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

**ఎందుకు:** కోవిడ్ కారణంగా ఉద్యోగ భద్రత కోల్పోతున్న అమెరికన్ల కోసం

### యూకేలో హ్యూమన్ ట్రయల్స్ ప్రారంభం

యూకేలోని ప్రతిష్టాత్మక ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ అభివృది చేస్తున్న కోవిడ్ వ్యాక్సిన్‌కు సంబంధించి మనుషులపై ప్రయోగాలు ఏప్రిల్ 23న మొదలయ్యాయి. ఆక్స్‌ఫర్డ్ వర్సిటీకి చెందిన సారా గిల్బర్ట్ నేతృత్వంలోని బందం ఈ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేస్తోంది. గతంలో ఈమె 'ఎబోలా' వ్యాక్సిన్ అభివృద్ధి చేశారు. తాజా కార్యక్రమానికి దాదాపు రూ.180 కోట్లను బ్రిటన్ ప్రభుత్వ కేటాయించింది.

## కోవిడ్‌పై చైనా, పాక్ ఉమ్మడి ప్రయోగాలు

కోవిడ్-19 టీకాపై ప్రయోగాల నిర్వహణకు సహకరించాలని పాకిస్తాన్‌ను చైనా కోరింది. ఇస్లామాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ (ఎన్ఐహెచ్) ద్వారా పాక్‌లో కోవిడ్ టీకా ప్రయోగాలు నిర్వహించాలని చైనా సంస్థ సైనోఫార్మ్ ఇంటర్నేషనల్ కార్పొరేషన్ నిర్ణయించింది. అయితే, ఈ విషయంపై ఇప్పటివరకూ ఒక నిర్ణయం తీసుకోలేదని, ఈ భాగస్వామ్యం అమల్లోకి వస్తే తమకు మేలు జరుగుతుందని పాక్ అంటోంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** కోవిడ్ వ్యాక్సిన్‌కు సంబంధించి మనుషులపై ప్రయోగాలు

**ఎప్పుడు:** ఏప్రిల్ 23

**ఎవరు:** కోవిడ్ వ్యాక్సిన్‌కు సంబంధించి మనుషులపై ప్రయోగాలు

## డబ్ల్యూహెచ్‌వోకు చైనా అదనపు గ్రాంట్

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో)కు ఏటా ఇచ్చే రూ.152 కోట్లకు అదనంగా మరో రూ.228 కోట్లు ఇస్తున్నట్లు చైనా ప్రకటించింది. డబ్ల్యూహెచ్‌వోకు నిధులు నిలిపివేస్తున్నట్లు ఇటీవల అగ్రరాజ్యం అమెరికా ప్రకటించిన వెంటనే తాము ఎక్కువ నిధులు ఇస్తామని చైనా ప్రకటించిన విషయం తెలిసిందే.

### చైనాలో 2.32 లక్షల కేసులు

చైనాలో కరోనా కేసులను ఆ దేశ ప్రభుత్వం తక్కువగా చెబుతోందని ప్రపంచ దేశాలన్నీ ఆరోపణలు గుప్పిస్తున్న వేళ, చైనాలో దాదాపు 2.32 లక్షల కేసులు నమోదై ఉంటాయని హాంకాంగ్ యూనివర్సిటీ నిపుణులు అంచనా వేశారు. ఫిబ్రవరి 20 నాటికి చైనా 55 వేల మందికి కరోనా సోకినట్లు చెప్పిందని, కానీ అప్పటికే దాదాపు 2.32 లక్షల మందికి కరోనా సోకి ఉంటుందని లాన్సెట్ మెడికల్ జర్నల్‌లో ఓ నివేదిక ప్రచురితమైంది. చైనా చెబుతున్న సంఖ్యకు, నిజమైన సంఖ్యకు వ్యత్యాసం ఉండవచ్చని నిపుణులు అభిప్రాయపడ్డారు. చెప్పిన సంఖ్య కంటే ఎక్కువ కేసులు నమోదై ఉండవచ్చని అభిప్రాయపడ్డారు.

### 5జీ వల్ల కరోనా సోకదు

కరోనా వైరస్ ఒకరి నుంచి మరొకరికి సంక్రమించడంలో 5జీ సాంకేతిక పరిజ్ఞానం సాయం చేస్తోందంటూ సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారాన్ని ఐక్యరాజ్యసమితి కొట్టి పారేసింది. మొబైల్ ప్రపంచంలో 5జీ హైస్పీడ్ బ్రాడ్ బ్యాండ్ టెక్నాలజీ ఓ విప్లవం లాంటిది. అయితే ఈ 5జీ టెక్నాలజీ కరోనా వ్యాప్తికి కారణం అవుతోందంటూ ఇటీవల ప్రచారం మొదలైంది. 5జీ సాంకేతిక పరిజ్ఞానం వాడకం, దీనికి సంబంధించిన తరంగాలతో మానవ వ్యాధి నిరోధక శక్తి బలహీనపడుతోందంటూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు వైరల్ అవుతున్నాయి. వైరస్ వ్యాప్తికి, 5జీ సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధం లేదని ఐక్యరాజ్యసమితి సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞాన విభాగం అధికార ప్రతినిధి మోనికా గెనెర్ స్పష్టం చేశారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** డబ్ల్యూహెచ్‌వోకు అదనపు గ్రాంట్

**ఎప్పుడు:** ఏప్రిల్ 23

**ఎవరు:** చైనా

## అత్యధిక సైనిక వ్యయం చేస్తున్న మూడో దేశంగా భారత్

ప్రపంచ దేశాల సైనిక వ్యయం గత పదేళ్లలో 2019లోనే భారీగా పెరిగిందని ఓ అధ్యయనం తేల్చింది. ఆయుధాల కోసం అత్యధికంగా నిధులు వెచ్చించిన మొదటి మూడు దేశాల్లో మొట్టమొదటిసారిగా ఆసియాలోని చైనా, భారత్ ఉన్నాయని తెలిపింది. ఈ మేరకు స్టాక్‌హోం ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(సిప్రి) అనే సంస్థ ఓ నివేదికను వెలువరించింది. ప్రపంచ దేశాల్లో ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక సంక్షోభం, కరోనా వ్యాప్తి కారణంగా మున్ముందు సైనిక వ్యయం తగ్గే అవకాశాలున్నాయని అంచనా వేసింది.

- 2019లో ప్రపంచ దేశాల సైనిక వ్యయం 1,917 బిలియన్ డాలర్లు. 2018తో పోలిస్తే ఇది 3.6 శాతం ఎక్కువ.
- మొత్తమ్మీద టాప్-5 దేశా(అమెరికా, చైనా, భారత్, రష్యా, సౌదీ అరేబియా)ల వ్యయం 62 శాతంగా ఉంది.
- సైనిక వ్యయం ఎక్కువచేస్తున్న దేశాల్లో అమెరికా టాప్‌లో ఉండగా, చైనా, భారత్ 2, 3 స్థానాల్లో, రష్యా నాల్గో స్థానంలో నిలిచాయి.
- ప్రపంచ దేశాల సైనిక వ్యయంలో అమెరికా వాటా 38 శాతం. 2019లో అమెరికా సైనిక వ్యయం అంతకు ముందు ఏడాది కంటే 5.3 శాతం పెరిగి 732 బిలియన్ డాలర్లకు చేరుకుంది.
- 2019లో చైనా సైనిక వ్యయం 261 బిలియన్ డాలర్లు కాగా, 2018తో పోలిస్తే ఇది 5.1శాతం ఎక్కువ. అదే భారత్ విషయానికొస్తే 6.8 శాతం పెరిగి 71.1 బిలియన్ డాలర్లకు చేరుకుంది.
- ఆసియాలో శక్తివంతమైన జపాన్ 47.6 బిలియన్ డాలర్లు, దక్షిణకొరియా 43.9 బిలియన్ డాలర్లు సైనికపరంగా వెచ్చించాయని సిప్రి తెలిపింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** అత్యధిక సైనిక వ్యయం చేస్తున్న మూడో దేశంగా భారత్

**ఎప్పుడు:** ఏప్రిల్ 27

**ఎవరు:** స్టాక్‌హోం ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(సిప్రి)

**ఎక్కడ:** ప్రపంచంలో

## సౌదీలో మైనర్లకు మరణశిక్ష రద్దు

నేరగాళ్లకు బహిరంగంగా కఠిన శిక్షలు అమలు చేస్తూ విమర్శలనెదుర్కొంటున్న సౌదీ అరేబియా కీలక నిర్ణయం తీసుకుంది. నేరాలకు పాల్పడిన మైనర్లకు మరణశిక్షను రద్దు చేసింది. కొరడా దెబ్బలకు బదులుగా జైలు శిక్ష, జరిమానా, సామాజిక సేవను శిక్షలుగా విధించాలని రాజు సల్మాన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే కనీసం పదేళ్లు జైలు శిక్ష అనుభవించిన వారికి సంబంధించిన కేసులను సమీక్షించాలని, శిక్షలను తగ్గించాలని సల్మాన్ ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు. దీని ఫలితంగా షియా వర్గానికి చెందిన ఆరుగురు మైనర్లకు మరణ శిక్ష తప్పినట్లయింది. సంప్రదాయాలకు, ఇస్లామిక్ చట్టాలకు పెద్ద పీట వేసే సౌదీ అరేబియాలో రాజు సల్మాన్ తాజా నిర్ణయం వెనుక ఆయన కుమారుడు, మొహమ్మద్ బిన్ సల్మాన్ ప్రమేయం ఉందని భావిస్తున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** మైనర్లకు మరణశిక్ష రద్దు

**ఎప్పుడు:** ఏప్రిల్ 27

**ఎవరు:** సౌదీ అరేబియా ప్రభుత్వం

## వైద్య పరికరాలపై కస్టమ్స్ సుంకం ఎత్తివేత: డబ్ల్యూటీవో

2020 సంవత్సరానికి వివిధ ప్రాంతీయ వాణిజ్య ఒపంద్దాల కింద డబ్ల్యూటీవో(వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్) సభ్య దేశాలు దాదాపు 84 శాతం వైద్య పరికరాలపై కస్టమ్స్ సుంకాన్ని రద్దు చేశాయని డబ్ల్యూటీవో తెలిపింది. ఈ మేరకు ఒక నివేదికను విడుదల చేసింది. తమ వైద్య పరికరాల ఎగుమతుల్లో చైనా 27 శాతం, ఇటలీ దాదాపు 75 శాతం తమతో ప్రాంతీయ వాణిజ్య ఒపంద్దాలున్న సభ్య దేశాలకు చేస్తాయని నివేదికలో పేర్కొంది. 1995 నుంచి భారత్ డబ్ల్యూటీవో సభ్య దేశంగా ఉంది. కరోనా కారణంగా ప్రస్తుతం వెంటిలేటర్లు, మాస్కులు తదితర వైద్య ఉపకరణాలకు భారీ డిమాండ్ ఏర్పడింది. వైద్య ఉత్పత్తులను ఎగుమతి చేసే టాప్ 10 దేశాలు.. ఏదో ఒక ప్రాంతీయ వాణిజ్య ఒపంద్ద పరిధిలోనే ఉన్నాయి.

## ఆరోగ్య సంక్షోభంలో దక్షిణాసియా చిన్నారులు

దక్షిణాసియాలో కరోనా వైరస్ కారణంగా చిన్నపిల్లలకు ఇచ్చే టీకాలకు అంతరాయం కలుగుతోంది. చిన్నారుల ప్రాణరక్షక టీకాలను అందించకపోతే దక్షిణాసియాలో మరో ఆరోగ్య అత్యవసర పరిస్థితికి దారి తీయవచ్చునని 'యూనిసెఫ్' హెచ్చరించింది. ప్రపంచవ్యాప్తంగా టీకాలు వేయించుకోని, లేదా అరకొరగా టీకాలు వేయించుకున్న చిన్నారుల్లో దాదాపు పావుభాగం అంటే 45 లక్షల మంది దక్షిణాసియాలోనే ఉన్నారనీ, వారిలో 97 శాతం మంది భారత్, పాకిస్తాన్, అఫ్గానిస్తాన్‌లలో ఉన్నారని ఏప్రిల్ 28న

వెల్లడించింది. రవాణాపై ఆంక్షలు, విమానాల రద్దు కారణంగా కొన్ని దేశాల్లో వ్యాక్సిన్ నిల్వలు అడుగంటిపోయాయని, వ్యాక్సిన్‌ల తయారీ కూడా తీవ్రంగా ప్రభావితమైందనీ యూనిసెఫ్ రీజనల్ హెల్త్ అడ్వైజర్ పాల్ రట్టర్ అన్నారు.

**యువతను ఆకర్షించేందుకు ఉగ్రవాదులు కుట్ర..**

యువత, శాంతిభద్రతలు అనే అంశంపై చరిత్రాత్మక తీర్మానాన్ని ఆమోదించి అయిదేళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని జరిగిన సమావేశంలో ఐక్యరాజ్య సమితి(ఐరాస) ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గ్యుటెర్రస్ మాట్లాడారు. లాక్‌డౌన్ సమయంలో పనిలేక తీవ్ర నిరాశ నిస్పృహల్లో ఉన్న యువతను ఆకర్షించేందుకు ఉగ్రవాదులు కుట్ర పన్నుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అసాధారణ పరిస్థితులున్న ఈ తరుణంలో ఒక తరాన్ని పోగొట్టుకోలేమని అన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఆరోగ్య సంక్షోభంలో దక్షిణాసియా చిన్నారులు

**ఎప్పుడు:** ఏప్రిల్ 28

**ఎవరు:** యూనిసెఫ్

**ఎందుకు:** కరోనా వైరస్ కారణంగా చిన్నపిల్లలకు ఇచ్చే టీకాలకు అంతరాయం కలుగుతునంన్నదున

## వియత్నాం యుద్ధం కంటే ఎక్కువ మరణాలు

ప్రాణాంతక మహమ్మారి కోవిడ్ అమెరికాలో వియత్నాం యుద్ధం కంటే ఎక్కువ మందిని బలితీసుకుంది. అమెరికాలో పదిలక్షలకుపైగా కోవిడ్ కేసులు ఉండగా, ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 60వేలు దాటింది. ఇది ఇరవై ఏళ్లపాటు వియత్నాంతో జరిగిన యుద్ధంలో మరణించిన సైనికుల సంఖ్య కంటే ఎక్కువని గణాంకాలు చెబుతున్నాయి. 1955లో మొదలైన వియత్నాం యుద్ధం 1975లో ముగియగా 58,220 మంది అమెరికన్ సైనికులు ప్రాణాలు కోల్పోయారు. అంతేకాదు.. పదిలక్షల కంటే ఎక్కువమంది కరోనా బాధితులున్న తొలిదేశంగానూ అమెరికా ఓ రికార్డు సృష్టించింది. ప్రపంచవ్యాప్తంగా కరోనా బాధితుల సంఖ్య 32 లక్షలకు చేరువలో ఉంది.

**నిపుణుల బృందం ఏర్పాటు**

లాక్‌డౌన్ ఎత్తివేత ఎలా జరగాలన్న అంశంపై ప్రభుత్వం ఒక నిపుణుల బందాన్ని ఏర్పాటు చేసింది. మాస్టర్‌కార్డ్ సీఈవో, భారతీయ సంతతికి చెందిన అజయ్ బంగా, టండన్ కేపిటల్ అసోసియేట్స్‌కు చెందిన చంద్రిక టండన్, హెూటల్స్ అసోసియేషన్ సీఈవో విజయ్ దండపాణిలు ఈ బృందం సభ్యులుగా నియమితులయ్యారు.

## 30.5 కోట్ల ఉద్యోగాలు పోయే అవకాశం: ఐఎల్‌ఓ

కరోనా వైరస్ కారణంగా 2020 ఏడాది రెండో త్రైమాసికంలో 30.5 కోట్ల ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఐక్యరాజ్యసమితికి

చెందిన అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) అంచనా వేసింది. లాక్‌డౌన్ పెరగడం కారణంగా ఈ సంఖ్య పెరిగిందని పేర్కొంది.. లాక్‌డౌన్ కారణంగా 19.5 కోట్ల ఉద్యోగాలుపోయే ప్రమాదం ఉందని ఐఎల్ఓ అంచనా వేసిన సంగతి తెలిసిందే.

**చైనా పార్లమెంట్ సమావేశాలు**

కరోనా నేపథ్యంలో రద్ధయిన పార్లమెంటు సమావేశాలను 2020, మే 22వ తేదీ నుంచి నిర్వహించేందుకు చైనా సిద్ధమవుతోంది. 13వ నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ మూడో సమావేశాలను మార్చిలో నిర్వహించాల్సి ఉండగా కరోనాతో వాయిదాపడ్డాయి. వైరస్ ఉధృతి తగ్గిన నేపథ్యంలో వీటిని మే 22వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు అధికారిక వార్తా పత్రిక షిన్‌హువా ఒక కథనాన్ని ప్రచురించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** 2020 ఏడాది 30.5 కోట్ల ఉద్యోగాలు పోయే అవకాశం

**ఎప్పుడు:** ఏప్రిల్ 29

**ఎవరు:** అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ)

**ఎక్కడ:** ప్రపంచవ్యాప్తంగా

**ఎందుకు:** కరోనా వైరస్ కారణంగా

## జాతీయం

### కరోనా పరీక్షలకు మొబైల్ వైరాలజీ ల్యాబ్ ప్రారంభం

కరోనా పరీక్షల నిర్వహణకు రూపొందించిన 'మొబైల్ వైరాలజీ రీసెర్చ్ అండ్ డయాగ్నస్టిక్స్ లేబొరేటరీ (ఎంవీఆర్‌డీఎల్)'ను కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఏప్రిల్ 23న లైవ్ వీడియో ద్వారా ప్రారంభించి హైదరాబాద్‌లోని ఈఎస్‌ఐ ఆసుపత్రికి అందించారు. దేశ రక్షణ పరిశోధన సంస్థ (డీఆర్‌డీవో), ఈఎస్‌ఐసీ సంస్థలు సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ ల్యాబ్.. కరోనా పరీక్షలతో పాటు వైరస్ కల్చర్, వ్యాక్సిన్ తయారీపై పనిచేయనుంది.

**రోజుకు వెయ్యి పరీక్షల సామర్థ్యం**

మొబైల్ వైరాలజీ రీసెర్చ్ అండ్ డయాగ్నస్టిక్స్ లేబరేటరీ అభివద్ధిలో ఈఎస్‌ఐసీతో కలిసి డీఆర్‌డీవో రీసెర్చ్ సెంటర్ ఇమారత్ (ఆర్‌సీఐ) కీలకపాత్ర పోషించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలకు తగ్గట్టుగా తయారైన ఈ వ్యాన్లలో బయోసేఫ్టీ లెవెల్ (బీఎస్ఎల్) -2, లెవెల్ -3 కార్యకలాపాలు నిర్వహించవచ్చు. ఇందులో అన్ని ఎలక్ట్రానిక్ కంట్రోలర్లతోపాటు కంప్యూటర్ నెట్‌వర్క్‌కు అవసరమైన ల్యాన్, టెలిఫోన్, సీసీటీవీలు ఉన్నాయి. దేశంలోనే తొలిదైన ఈ మొబైల్ ల్యాబ్‌లో వైరస్‌ను, దానికి మందులను గుర్తించేందుకు, అందుకు వీలుగా వైరస్‌ను పెంచేందుకు కూడా ఉపయోగపడుతుంది.

**ఎక్కడైనా ఏర్పాటు..**

రోగ నిరోధక వ్యవస్థ స్వరూప స్వభావాలను అర్థం చేసుకునేందుకు కావాల్సిన పరీక్షలూ నిర్వహించవచ్చు. కరోనా టీకా అభివృద్ధి, వైరస్ కల్చర్, డ్రగ్ స్క్రీనింగ్, వ్యాక్సిన్ డెవలప్‌మెంట్, ప్లాస్మా థెరపీ, ఇమ్యూన్ ప్రొఫైలింగ్ పరీక్షలతో పాటు క్లినికల్ ట్రయల్స్ నిర్వహించే సామర్థ్యం దీనికి ఉంది. అవసరాన్ని బట్టి దీన్ని దేశంలో ఎక్కడైనా ఏర్పాటు చేసుకోవచ్చు. రోజుకు సగటున వెయ్యి పరీక్షలు చేయవచ్చు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** మొబైల్ వైరాలజీ రీసెర్చ్ అండ్ డయాగ్నస్టిక్స్ లేబొరేటరీ (ఎంవీఆర్‌డీఎల్) ప్రారంభం

**ఎప్పుడు:** ఏప్రిల్ 23

**ఎవరు:** కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**ఎందుకు:** కరోనా పరీక్షల నిర్వహణకు

## ఢిల్లీ ఐఐటీ కరోనా కిట్‌కు ఐసీఎంఆర్ ఆమోదం

కేవలం వందల రూపాయల ఖర్చుతో తయారయ్యే 'కోవిడ్-19 డిటెక్షన్ కిట్'ను దేశీయ టెక్నాలజీతో ఢిల్లీ ఐఐటీ రూపొందించింది. దీనిని వైద్య పరిశోధనలో అత్యున్నత పరిశోధన సంస్థ ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) ఆమోదించింది. కోవిడ్‌ను గుర్తించడంలో ఈ కిట్ వంద శాతం కచ్చితత్వంతో పనిచేస్తున్నట్లు ఐసీఎంఆర్ ధ్రువీకరించింది. పాలిమరేజ్ చైన్ రియాక్షన్ (పీసీఆర్) ఆధారితంగా ఈ పరికరం పనిచేస్తుంది. సరైన పారిశ్రామిక భాగస్వామి దొరికితే వారం పది రోజుల్లో ఈ కిట్‌ను వాణిజ్యపరంగా అందుబాటులోకి తెచ్చేందుకు ఢిల్లీ ఐఐటీ సన్నాహాలు చేస్తోంది.

### తక్కువ ధరలో అందుబాటులోకి..

కరోనా జన్యుక్రమంలో కొన్ని ప్రత్యేక ప్రాంతాల్లో బలహీనమైన ఆర్ఎన్ఏ క్రమాలను గుర్తించారు. ఈ అంశం కోవిడ్-19ను గుర్తుపట్టడంలో కీలకంగా మారడంతో పీసీఆర్ ఆధారంగా కిట్‌ను రూపొందించారు. 2020, జనవరి నుంచి తక్కువ ఖర్చుతో తయారయ్యే పరికరాన్ని రూపొందించడంపై ఢిల్లీ ఐఐటీ బందం దృష్టి సారించింది. ఈ పరికరాన్ని ఎక్కువ సంఖ్యలో ఉత్పత్తి చేస్తే ధర కూడా తగ్గే అవకాశం ఉందని ఆయా వర్గాలు చెబుతున్నాయి. ఢిల్లీ ఐఐటీ నిధులతో రూపొందించిన ఈ పరికరంపై పేటెంట్ కోసం పరిశోధక బృందం దరఖాస్తు చేసింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఢిల్లీ ఐఐటీ కోవిడ్-19 డిటెక్షన్ కిట్‌కు ఆమోదం

**ఎప్పుడు:** ఏప్రిల్ 24

**ఎవరు:** ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్)

## తెలంగాణ సహా 4 రాష్ట్రాలకు కేంద్ర బృందాలు

తెలంగాణ సహా నాలుగు రాష్ట్రాలకు 5 బహుళ మంత్రిత్వ శాఖల బందాలను(ఐఎంసీటీ) పంపుతున్నట్లు కేంద్ర హోం శాఖ ఏప్రిల్ 24న ఒక ప్రకటనలో వెల్లడించింది. 'విపత్తు నిర్వహణ చట్టం-2005' నిబంధనలను అనుసరించి ఈ బృందాలను ఏర్పాటు చేశారు. గుజరాత్‌కు రెండు, తెలంగాణకు ఒకటి, తమిళనాడుకు ఒకటి, మహారాష్ట్రకు ఒకటి చొప్పున ఈ బందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి, కరోనా వైరస్‌పై పరిస్థితిని అంచనా వేసి, కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందజేస్తాయి. దేశంలో అతిపెద్ద కరోనా హాట్‌స్పాట్ జిల్లాల్లో ఈ మహమ్మారి వ్యాప్తి అధికంగా ఉందని కేంద్ర హోంశాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రధానంగా తెలంగాణలోని హైదరాబాద్, గుజరాత్‌లోని అహ్మదాబాద్, సూరత్, తమిళనాడులోని చెన్నై, మహారాష్ట్రలోని థానే నగరాల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉందని హెచ్చరించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** నాలుగు రాష్ట్రాలకు 5 బహుళ మంత్రిత్వ శాఖల బృందాలు(ఐఎంసీటీ)

**ఎప్పుడు:** ఏప్రిల్ 24

**ఎవరు:** కేంద్ర హోం శాఖ

**ఎక్కడ:** తెలంగాణ, గుజరాత్, తమిళనాడు, మహారాష్ట్ర

**ఎందుకు:** కరోనా వైరస్‌పై పరిస్థితిని అంచనా వేసేందుకు

## ఈ- గ్రామ స్వరాజ్ పోర్టల్ ప్రారంభం

స్వయం సమృద్ధి, స్వావలంబన సాధించాలనే పెద్ద పాఠాన్ని కరోనా మహమ్మారి మనకు నేర్పించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. సమస్యల పరిష్కారం కోసం విదేశాల వైపు చూడాల్సిన అవసరం లేదని తెలియజేసిందన్నారు. ఈ మహమ్మారిని ఎదుర్కోవడంలో గ్రామీణ భారతం చూపిన పట్టుదల, తెగువ ప్రశంసనీయమన్నారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఏప్రిల్ 24న దేశవ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీల ప్రతినిధులతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంభాషించారు. అన్ని గ్రామాలు, జిల్లాలు, రాష్ట్రాలు తమ అవసరాలను తామే సమకూర్చుకునే దిశగా స్వయం సమద్ధి సాధించాలని పిలుపునిచ్చారు.

### ఈ- గ్రామ స్వరాజ్..

పంచాయతీరాజ్ దివస్ సందర్భంగా ఏకీకృత 'ఈ- గ్రామ స్వరాజ్' పోర్టల్‌ను, మొబైల్ అప్లికేషన్‌ను, స్వామిత్వ పథకాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ- 'గ్రామ స్వరాజ్'పోర్టల్ గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి, అమలు చేసేందుకు సహాయపడుతుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఈ- గ్రామ స్వరాజ్ పోర్టల్ ప్రారంభం

**ఎప్పుడు:** ఏప్రిల్ 24

**ఎవరు:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

**ఎందుకు:** గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి, అమలు చేసేందుకు

## మే 15 నాటికి 38,220 మరణాలు?

దేశంలో కరోనా బాధితుల మరణాలు, కేసులు భారీగా పెరగనున్నాయా అనే ప్రశ్నకు అవుననే సమాధానం చెబుతున్నాయి ప్రముఖ సంస్థలు. మే 15వ తేదీ నాటి కల్లా కరోనా వైరస్‌తో మరణించే వారి సంఖ్య 38,220కు చేరుకుంటుందని, మొత్తం కేసులు 30 లక్షలకు చేరుకోనుందని ఇవి అంచనా వేస్తున్నాయి. ఈ మేరకు 76 వేల ఐసీయూ బెడ్లు అవసరం ఉంటాయని లెక్కలు తేల్చాయి. ఇప్పటి వరకు ఇటలీ, న్యూయార్క్‌ల్లో కరోనా మరణాలు, కేసులపై వేసిన అంచనాలు దాదాపు నిజమయ్యాయని తెలిపాయి. జవహర్‌లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ సైంటిఫిక్ రీసెర్చ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్(బెంగళూరు), ఐఐటీ బోంబే, ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ కాలేజీ(పుణె)ఈ మేరకు 'కోవిడ్-19 మెడ్ ఇన్వెంటరీ' పేరుతో ఈ అంచనాలు రూపొందించాయి.

### ప్లాస్మా థెరపీకి కేంద్ర ప్రభుతం్వ అనుమతి

రాష్ట్రంలో ప్లాస్మాథెరపీ ద్వారా కరోనా రోగులకు చికిత్స అందించేం దుకు కేంద్రం అనుమతిచ్చిందని తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ ఏప్రిల్ 24న వెల్లడించారు. 4రోజుల కింద ప్లాస్మా థెరపీ ద్వారా కరోనా రోగులకు చికిత్స అందించేందుకు అను మతినివ్వాలని కేంద్రాన్ని కోరగా, తాజాగా అనుమతి వచ్చిందని పేర్కొన్నారు. కరోనా పాజిటివ్ రోగుల్లో బాగా సీరియస్‌గా ఉన్నవారికి ఈ విధానం ద్వారా చికిత్స చేస్తామన్నారు.

## అనంతపురంలో రెండు భారీ పరిశ్రమలు

ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో మరో రెండు భారీ పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. గత కొన్నేళ్లుగా వీటికి అడ్డంకిగా ఉన్న జీవోను సడలిస్తూ రాష్ట్ర పరిశ్రమల శాఖ నిర్ణయం తీసుకోవడంతో ఇది సాధ్యపడింది. బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న వీర్ వాహన్ ఉద్యోగ్ లిమిటెడ్ అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేయాలనుకున్న ఎలక్ట్రికల్ బస్ యూనిట్‌తో పాటు ఏపీ ఏరోస్పేస్ డిఫెన్స్ పార్కు నిర్మాణాలు ప్రారంభం అయ్యేందుకు సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర ప్రభుతం్వ ఆదేశాలు జారీ చేసింది.

తాజా ఉత్తర్వులతో వీర్‌వాహన్ ఉద్యోగ్ లిమిటెడ్ సుమారు రూ.1,000 కోట్ల పెట్టుబడితో 120 ఎకరాల్లో ఎలక్ట్రిక్ బస్సులు తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి మార్గం సుగమమైంది. అలాగే ఏపీఐఐసీ భాగస్వామ్యంతో 246.06 ఎకరాల్లో ఏర్పాటు

చేయాలనుకున్న ఏపీ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ పార్క్‌కు కూడా అడ్డంకులు తొలిగాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** వీర్ వాహన్ ఉద్యోగ్ లిమిటెడ్, ఏపీ ఏరోస్పేస్ డిఫెన్స్ పార్కు సంస్థలు ఏర్పాటు

**ఎప్పుడు:** ఏప్రిల్ 25

**ఎవరు:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**ఎక్కడ:** అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్

## భారత్‌లో కరోనా వ్యాక్సిన్ ఉత్పత్తి

కరోనాను అంతం చేసే వ్యాక్సిన్‌ను వచ్చే రెండు మూడు వారాల్లో అభివద్ధి చేస్తామని, మనుషులపై క్లినికల్ ట్రయల్స్ విజయవంతమైతే అక్టోబర్ నాటికి మార్కెట్లోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ వ్యాక్సిన్‌ను భారత్‌లో తాము ఉత్పత్తి చేస్తామని మహారాష్ట్రలోని పుణేకు చెందిన 'సీరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా' ఏప్రిల్ 26న ప్రకటించింది. ఈ సంస్థ ఆక్స్‌ఫర్డ్ వర్సిటీతో భాగస్వామ్యం కలిగి ఉంది. తమ పరిశోధకుల బృందం ఆక్స్‌ఫర్డ్ వర్సిటీతో కలిసి పనిచేస్తోందని, కరోనా వ్యాక్సిన్‌ను ఉత్పత్తిని త్వరలో ప్రారంభిస్తామన్న నమ్మకం ఉందని, మొదటి ఆరు నెలలపాటు నెలకు 50 లక్షల చొప్పున డోసులను తయారు చేస్తామని 'సెరమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా' సీఈవో అడార్ పూనావాలా వెల్లడించారు. అనంతరం నెలకు కోటి డోసుల చొప్పున ఉత్పత్తి చేస్తామని పేర్కొన్నారు.

### వూహాన్‌లో కోవిడ్ రోగులు జీరో

కరోనా వైరస్ పుట్టిన చైనాలో వూహాన్ మరో విజయాన్ని సాధించింది. కోవిడ్-19తో చికిత్స పొందుతున్న రోగులు ఒక్కరంటే ఒక్కరు కూడా ఆస్పత్రుల్లో లేరు. వ్యాధి నుంచి కోలుకొన్న 11 మందిని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేయడంతో రోగుల సంఖ్య జీరోకి వచ్చింది. 2019 డిసెంబర్ చివరి వారంలో వైరస్ బయటపడిన తర్వాత తొలిసారిగా కరోనా రోగుల విషయంలో జీరో అన్నది సాధించామని చైనా నేషనల్ హెల్త్ కమిషన్ వెల్లడించింది. 76 రోజుల పాటు లాక్‌డౌన్‌లో ఉన్న వూహాన్‌లో ఏప్రిల్ 8న లాక్‌డౌన్ ఎత్తేశారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** కరోనా వ్యాక్సిన్ ఉత్పత్తి

**ఎప్పుడు:** ఏప్రిల్ 26

**ఎవరు:** సీరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా

**ఎక్కడ:** భారత్

## ముఖ్యమంత్రులతో పీఎం వీడియో కాన్ఫరెన్స్

రెండో విడత దేశవ్యాప్త లాక్‌డౌన్ మే 3న ముగుస్తుండటంతో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని నరేంద్ర మోదీ ఏప్రిల్ 27 వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కరోనా కట్టడికి తీసుకుంటున్న చర్యలు, లాక్‌డౌన్ నిబంధనల అమలు, ఆంక్షలపై మినహాయింపులు తదితర అంశాలపై వారు చర్చించారు. 'ఇప్పటివరకు రెండు లాక్‌డౌన్‌లను ప్రకటించాం. రెండూ వేర్వేరు తరహా నిబంధనలున్నవి. ఆ దిశగా ఆలోచించాలి. రానున్న కొన్ని నెలల పాటు కరోనా ప్రభావం ఉండబోతోందని నిపుణులు చెబుతున్నారు'అని సీఎంలతో మోదీ పేర్కొన్నారు. లాక్‌డౌన్ నుంచి దశలవారీగా బయటకు వచ్చే వ్యూహాన్ని సిద్ధం చేయాల్సిందిగా సూచించారు. కాన్ఫరెన్స్ లో హోంమంత్రి అమిత్ షా, ఆరోగ్య శాఖ మంత్రి హర్షవర్ధన్, ప్రధాని కార్యాలయంలోని, ఆరోగ్య శాఖలోని ఉన్నతాధికారులు ముఖ్యమంత్రులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(ఆంధ్రప్రదేశ్), కేసీఆర్(తెలంగాణ), కేజ్రీవాల్(ఢిల్లీ), ఉద్ధవ్ ఠాక్రే(మహారాష్ట్ర), పళనిస్వామి(తమిళనాడు), కన్రాడ్ సంగ్మా(మేఘాలయ), యోగి ఆదిత్యనాథ్(యూపీ) తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## మంగళగిరి ఎయిమ్స్‌లో ప్లాస్మాథెరపీ

మంగళగిరి ఎయిమ్స్ (ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్)లో ప్లాస్మా థెరపీకి కేంద్రప్రభుత్వం అనుమతించింది. కొద్ది రోజుల క్రితమే ఎయిమ్స్‌లో ఇమ్యునోథెరపీ, ఫార్మకోథెరపీకి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేయాలని వైద్యారోగ్యశాఖ కేంద్రానికి లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈ మేరకు కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ స్పందించింది. మంగళగిరిలో ఎయిమ్స్‌లో ప్లాస్మా థెరపీకి ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** రాష్ట్రాల ముఖ్యమంత్రులతో వీడియో కాన్ఫరెన్స్

**ఎప్పుడు:** ఏప్రిల్ 27

**ఎవరు:** ప్రధాని నరేంద్ర మోదీ

**ఎందుకు:** కరోనా కట్టడికి తీసుకుంటున్న చర్యలు, లాక్‌డౌన్ నిబంధనల అమలు, ఆంక్షలపై మినహాయింపులు తదితర అంశాలపై చర్చించేందుకు

## మైనారిటీ విద్యా సంస్థలకూ నీట్: సుప్రీంకోర్టు

వైద్య విద్యలో ప్రవేశాలు కల్పించేందుకు ఉద్దేశించిన నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ అండ్ ఎంట్రన్స్ టెస్ట్) మైనారిటీ, ప్రైవేటు విద్యాసంస్థలకు వర్తిస్తుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్ మైనారిటీ వైద్య విద్యాసంస్థలు, ప్రైవేటు వైద్య విద్యాసంస్థల్లో నీట్ ద్వారా గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలు జరపాలని ఏప్రిల్ 29న తీర్పు వెలువరించింది. కేంద్రం విడుదల చేసిన నీట్ నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ వెల్లూర్‌లోని క్రిస్టియన్ మెడికల్ కాలేజ్, మణిపాల్

యూనివర్సిటీ, ఎస్ఆర్ఎం మెడికల్ కాలేజ్ తదితర మైనారిటీ, ప్రైవేటు వైద్య విద్యా సంస్థలు దాఖలు చేసిన 76 పిటిషన్లను విచారించిన ధర్మాసనం తాజా తీర్పునిచ్చింది. వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి జరుగుతున్న అనేక అవకతవకలను అడ్డుకునే దిశగా 'నీట్'ను ప్రారంభించినట్లు జస్టిస్ అరుణ్ మిశ్ర, జస్టిస్ వినీత్ శరణ్, జస్టిస్ ఎం.ఆర్ షాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది.

## ప్రాంతీయం

### ఈ-లెర్నింగ్ యాప్ అభ్యాస ఆవిష్కరణ

ఉపాధ్యాయులు, విద్యార్థుల కోసం విద్యా శాఖ రూపొందించిన ఈ -లెర్నింగ్ యాప్ 'అభ్యాస' ను ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఏప్రిల్ 23న సచివాలయంలో ఆవిష్కరించారు. లాక్‌డౌన్ నేపథ్యంలో స్కూళ్ల మూతపడటంతో సమయ సద్వినియోగానికి, విద్యార్థుల అక్షరాస్యతను మరింత మెరుగుపర్చడానికిగాను 'అభ్యాస'ను రూపకల్పన చేసినట్లు మంత్రి తెలిపారు. ఒకటి నుంచి ఐదో తరగతులకు సంబంధించిన జనరల్ ఇంగ్లీష్, గణితం, భౌతిక, జీవ, సాంఘిక శాస్త్రాల పాఠాల వీడియోలు, ఆన్‌లైన్ పరీక్షలు ఇందులో అందుబాటులో ఉంటాయని వివరించారు.

### గన్నవరం టెర్మినల్ నిర్మాణానికి పీఐబీ ఆమోదం

గన్నవరం విమానాశ్రయంలో దేశీయ, విదేశీయ ప్రయాణికుల కోసం నిర్మించ తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ నిర్మాణానికి కేంద్ర ఆర్థిక శాఖకు చెందిన పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు (పీఐబీ) ఆమోదం తెలిపింది. సుమారు రూ.613 కోట్లతో నిర్మించనున్న ఈ టెర్మినల్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఇక లాంఛనంగా ఆమోదం తెలపాల్సి ఉంది. ప్రస్తుతం గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో పాత టెర్మినల్ భవనాన్ని ఇంటర్నేషనల్ కార్యకలపాలకు తాత్కాలికంగా వినియోగిస్తున్నారు. ఇప్పుడు దీని స్థానంలో 31 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ టెర్మినల్‌ను నిర్మించనున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఈ-లెర్నింగ్ యాప్ అభ్యాస ఆవిష్కరణ

**ఎప్పుడు:** ఏప్రిల్ 23

**ఎవరు:** ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

**ఎందుకు:** ఉపాధ్యాయులు, విద్యార్థుల కోసం

### శ్రీ రంగనాయకసాగర్ రిజర్వాయర్ ప్రారంభం

మూడు టీఎంసీల సామర్థ్యం, 1,10,718 ఎకరాలకు సాగునీరు అందించేలా సిద్ధిపేట జిల్లా చంద్లాపూర్‌లో నిర్మించిన శ్రీ రంగనాయకసాగర్ రిజర్వాయర్‌ను ఏప్రిల్ 24న తెలంగాణ ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి

తారక రామారావు ప్రారంభించారు. 'కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎస్సారెస్పీకి అదనంగా నీరు ఇవ్వగలిగాం. నిజాంసాగర్‌ను పూర్తి చేసుకుంటున్నాం. అనంతగిరి, రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ రిజర్వాయర్లు పూర్తయ్యాయి. సీతారామ, పాలమూరు ప్రాజెక్టులు కూడా పూర్తయితే రాష్ట్రంలోని 46 వేల చెరువుల్లో జలకళ ఉట్టిపడు తుంది. సాగునీటి కోసం ఇబ్బందిపడ్డ రైతుల కష్టాలు తీరి దేశానికే ఆదర్శవంతమైన వ్యవ సాయ కేంద్రంగా తెలంగాణ విరాజిల్లుతుంది' అని మంత్రులు హరీశ్, కేటీఆర్ అన్నారు.

మెతుకుసీమగా పిలిచే ఉమ్మడి మెదక్ జిల్లా పేరే మెతుకు అనే పేరు నుంచి వచ్చిందని, గోదావరి జలాలు ఉమ్మడి మెదక్ జిల్లాను ముద్దాడిన తర్వాత మొత్తం తెలంగాణకు బువ్వపెట్టే జిల్లాగా కావాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. నీటివనరులు పెరిగితే ప్రజల జీవన విధానంలో మార్పు వస్తుందన్నారు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు, పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చెందుతుందని చెప్పారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** శ్రీ రంగనాయకసాగర్ రిజర్వాయర్ ప్రారంభం

**ఎప్పుడు:** ఏప్రిల్ 24

**ఎవరు:** తెలంగాణ ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి తారక రామారావు

**ఎక్కడ:** చంద్లాపూర్, సిద్ధిపేట జిల్లా, తెలంగాణ

## లాక్సాయ్ లైఫ్ సైన్సెస్‌తో ఐఐసీటీ ఒప్పందం

ఔషదాల తయారీలో అతిముఖ్యమైన యాక్టివ్ ఫార్మాసూటికల్స్ ఇంగ్రీడియెంట్స్ (ఏపీఐ), ఇతరత్రా ముడిపదార్థాలను హైదరాబాద్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) అభివృద్ధి చేయనుంది. ఈ మేరకు హైదరాబాద్‌కు చెందిన ఇంటిగ్రేటెడ్ ఫార్మాసూటికల్ కంపెనీ లాక్సాయ్ లైఫ్ సైన్సెస్‌తో ఒప్పందం చేసుకుంది. ప్రస్తుతం కరోనా వైరస్ నియంత్రణలో వినియోగిస్తున్న ఫ్లమిఫెనోవిర్, రెమిడిసివిర్, హైడ్రాక్సీ క్లోరోక్విన్ (హెచ్‌సీక్యూ) వంటి ఔషదాల తయారీ మీద దష్టిపెడతామని ఐఐసీటీ ఏప్రిల్ 24న తెలిపింది. అయితే ఐఐసీటీలో మాత్రం ఆయా ఔషదాల మాలిక్యుల్స్, లాక్సాయ్‌లో ఫార్ములేషన్స్, డ్రగ్స తయారవుతాయని ఐఐసీటీ పేర్కొంది. లాక్సాయ్‌కు హైదరాబాద్‌లో యూఎస్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (యూఎస్ఎఫ్‌డీఏ) అనుమతి పొందిన ఏపీఐ తయారీ కేంద్రాలున్నాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** లాక్సాయ్ లైఫ్ సైన్సెస్‌తో ఒప్పందం

**ఎప్పుడు:** ఏప్రిల్ 24

**ఎవరు:** హైదరాబాద్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ)

**ఎందుకు:** ఔషదాల తయారీలో అతిముఖ్యమైన యాక్టివ్ ఫార్మాసూటికల్స్ ఇంగ్రీడియెంట్స్ (ఏపీఐ), ఇతరత్రా ముడిపదార్థాల అభివృద్ధికి

## వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం ప్రారంభం

పొదుపు సంఘాల మహిళలకు చేయూతనందించేందుకు ఉద్దేశించిన 'వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం'ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏప్రిల్ 24న తన క్యాంపు కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభించారు. కంప్యూటర్ బటన్ నొక్కి మహిళల ఖాతాల్లోకి సున్నా వడ్డీ కింద రూ.1400 కోట్లను పంపించారు. అనంతరం జిల్లాల్లో స్వయం సహాయక సంఘాల మహిళలు, కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు.

**ఆ వివరాలు ఇలా...**

- సున్నా వడ్డీ పథకంపథకం ద్వారా పొదుపు సంఘాల మహిళలు బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలపై వడ్డీ భారాన్నంతటినీ ఇకపై ప్రభుత్వమే భరించనుంది.
- కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు బ్యాంకులు రూ.3 లక్షల పరిమితి వరకు ఆరు జిల్లాల్లో 7 శాతం వడ్డీకి రుణాలు ఇస్తున్నాయి. మిగిలిన 7 జిల్లాల్లో డ్వాక్రా సంఘాలకు 11 నుంచి సుమారు 13 శాతం వరకూ వడ్డీ భారం వేస్తున్నారు. ఈ లెక్కన సున్నా వడ్డీ అమలు చేయాలంటే 7 శాతం నుంచి 13 శాతం వరకు ఉన్న వడ్డీని ప్రభుత్వమే చెల్లించాలి.
- ఈ పథకం ద్వారా 8 లక్షల 78 వేల గ్రూపుల్లోని 91 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు మేలు జరుగుతుంది. ప్రతి గ్రూపునకు కనీసం రూ.20 వేల నుంచి రూ.40 వేల వరకు లబ్ధి కలుగుతుంది. ప్రతి ఏటా ఈ పథకం ద్వారా ఆ మేరకు లబ్ధి పొందుతారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం ప్రారంభం

**ఎప్పుడు:** ఏప్రిల్ 24

**ఎవరు:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

**ఎందుకు:** పొదుపు సంఘాల మహిళలకు ఆర్థికంగా చేయూతనందించేందుకు

## కోవిడ్-19 ఏపీ ఫార్మసీ యాప్ విడుదల

రాష్ట్రంలో కరోనా( కోవిడ్-19) వ్యాధిని కట్టడి చేయడానికి ఆంధ్రప్రదేశ్ వైద్య,ఆరోగ్యశాఖ 'కోవిడ్-19 ఏపీ ఫార్మసీ' అనే పేరుతో మొబైల్ యాప్‌ను రూపొందించి ఏప్రిల్ 25న విడుదల చేసినట్లు తెలిపింది. జ్వరం, దగ్గు, శ్వాస వంటి లక్షణాలతో మెడికల్

షాపులకొచ్చే వారి వివరాల్ని ఈ యాప్‌లో పొందుపర్చాలని మెడికల్ షాపు యజమాలకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో స్థానిక ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ వచ్చి సంబంధిత వ్యక్తులకు స్వయంగా చికిత్స అందిస్తారని తెలిపింది.

**త్రీడీ ఫేస్ షీల్డ్, మాస్క్‌లు**

కరోనాను ఎదుర్కోవడంలో ఉపయోగపడేలా త్రీడీ ప్రింటింగ్ పరిజ్ఞానంతో ఫేస్ షీల్డ్స్, మాస్కులను హైదరాబాద్ జేఎన్‌టీయూ రూపొందించింది. యూనివర్సిటీకి చెందిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నానో టెక్నాలజీ విభాగం వీటిని తయారు చేసింది. మెడికల్ సిబ్బందికి, పోలీసులకు అత్యంత రక్షణగా ఉండేలా వీటిని రూపొందించారు. కేంద్ర మానవ వనరుల అభివద్ధి శాఖ టెక్విప్ ఆర్అండ్‌డీ సహకారంతో వీటిని తయారు చేశారు.

**పదివేల రూపాయలకే ఆక్సిజన్ యంత్రం**

కరోనా వైరస్‌ను సమర్థంగా ఎదుర్కొనే లక్ష్యంతో బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ (ఐఐఎస్‌సీ) శాస్త్రవేత్తలు ఓ వినూత్నమైన యంత్రాన్ని తయారు చేశారు. పరిసరాల్లోని గాల్లోంచి శుద్ధమైన ఆక్సిజన్‌ను తయారుచేసే ఈ యంత్రం గ్రామీణ ప్రాంతాల్లో అత్యంత కీలకం కానుంది. ప్రస్తుతం మార్కెట్‌లో ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేసే యంత్రాలు అందుబాటులో ఉన్నప్పటికీ ఒక్కొక్కటి రూ.40 వేల నుంచి రూ.లక్ష వరకు ఖరీదు చేస్తాయి. అయితే అందుబాటులో ఉన్న పదార్థాలతోనే చౌకైన ఆక్సిజన్ ఉత్పత్తి యంత్రాన్ని తయారుచేస్తే ఎంతో ప్రయోజనం ఉంటుందని ఐఐఎస్‌సీ శాస్త్రవేత్త ప్రొఫెసర్ ప్రవీణ్ రామమూర్తి గుర్తించారు. ఇందుకు తగ్గట్టుగా డాక్టర్ అరుణ్‌రావు, కె.భాస్కర్‌తో కలిసి పదివేల రూపాయలు ఖరీదుచేసే ఆక్సిజన్ తయారీ యంత్రాన్ని సిద్ధం చేశారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** కోవిడ్-19 ఏపీ ఫార్మసీ యాప్ విడుదల

**ఎప్పుడు:** ఏప్రిల్ 25

**ఎవరు:** ఆంధ్రప్రదేశ్ వైద్య,ఆరోగ్యశాఖ

**ఎందుకు:** కరోనా( కోవిడ్-19) వ్యాధిని కట్టడి చేయడానికి

## ఏపీలో జగనన్న విద్యాదీవెన పథకం ప్రారంభం

పేదరికం వల్ల ఏ ఒక్కరూ విద్యకు దూరం కాకూడదని, పిల్లల చదువుల కోసం కుటుంబం అప్పుల పాలయ్యే పరిస్థితి ఉండకూడదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పిల్లలకు మనం ఇవ్వగలిగే ఆస్తి చదువు ఒక్కటే అని పునరుద్ఘాటించారు. అందుకే పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం జగనన్న విద్యా దీవెన అమలు చేస్తున్నామని ప్రకటించారు. ఏప్రిల్ 28న ఆయన తన క్యాంపు కార్యాలయంలో ఈ పథకాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లాల కలెక్టర్లు, విద్యార్థులు, వారి తల్లులతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. 'రాబోయే విద్యా సంవత్సరం (2020-21) నుంచి ప్రతి

త్రైమాసికానికి సంబంధించిన పూర్తి బోధనా రుసుముల్ని విద్యార్థి తల్లి బ్యాంకు ఖాతాలో జమచేస్తాం. 2020 ఏడాది మార్చి 31 వరకూ బకాయి ఉన్న బోధనారుసుములన్నీ చెల్లించాం. 2018-19 సంవత్సరానికి అంటే గత ప్రభుత్వ ఫీజుల రీయింబర్స్‌మెంట్‌లో పెట్టిన బకాయిలు.. దాదాపు రూ.1,880 కోట్లు కట్టాము. 2018-19, 2019-20ల బోధనారుసుములు రూ.4,200 కోట్లు విడుదల చేశాం. 2019-20కి సంబంధించి ఒకవేళ తల్లిదండ్రులు ఇప్పటికే ఫీజులు చెల్లించే ఉంటే కళాశాలలు వాటిని తిరిగివ్వాలి’ అని సీఎం పేర్కొన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** జగనన్న విద్యా దీవెన పథకం ప్రారంభం

**ఎప్పుడు:** ఏప్రిల్ 28

**ఎవరు:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

**ఎందుకు:** విద్యార్థుల పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం

## ద్వైపాక్షికం

### చైనా ర్యాపిడ్ కిట్లు వెనక్కి పంపండి: ఐసీఎంఆర్

కరోనా నిర్ధారణ పరీక్షల నిమిత్తం చైనా నుంచి కొనుగోలు చేసిన ర్యాపిడ్ యాంటీబాడీ టెస్టు కిట్లను ఉపయోగించవద్దని భారత వైద్య పరిశోధన మండలి(ఐసీఎంఆర్) అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు తెలిపింది. వాటికి వెనక్కి పంపించాలని ఏప్రిల్ 27న సూచించింది. వాటిని తాము చైనాకు తిరిగి పంపుతామని పేర్కొంది. చైనాలోని గాంగ్‌జౌ వోండ్‌ఫో బయోటెక్, ఝూజై లివ్‌సన్ డయాగ్నోస్టిక్స్ అనే రెండు సంస్థల నుంచి ర్యాపిడ్ యాంటీబాడీ టెస్టు కిట్లను భారత్ కొనుగోలు చేసి, రాష్ట్రాలకు పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. వాటి నాణ్యత, పనితీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కిట్లు కచ్చితమైన ఫలితాన్ని ఇవ్వలేకపోతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా కిట్ల వాడకాన్ని వెంటనే నిలిపివేయాలని ఐసీఎంఆర్ నిర్ణయించింది. వాటిని వెనక్కి పంపాలని రాష్ట్రాలను ఆదేశించింది.

### ఇండోనేసియా అధ్యక్షుడితో మోదీ చర్చలు

కరోనా ఉత్పాతంపై ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడోడోతో చర్చించినట్లు ప్రధాని నరేంద్రమోదీ ఏప్రిల్ 28న ట్వీట్ చేశారు. కరోనా వైరస్ వ్యాప్తి కారణంగా ఉత్పన్నమవుతున్న సవాళ్లను ఎదుర్కోవడానికి భారత్, ఇండోనేషియా మధ్య సన్నిహిత సహకారం అవసరమని మోదీ ఆకాంక్షించారు. ఈ సంక్షోభ సమయంలో ఇరుదేశాల మధ్య ఔషధ ఉత్పత్తుల సరఫరాకు అంతరాయం కలగకుండా భారత్ తనవంతు కృషి చేస్తుందని ఇండోనేషియా అధ్యక్షుడికి హామీ ఇచ్చారు. ఇరుదేశాల మధ్య ఉన్న బలమైన ద్వైపాక్షిక సంబంధాలు కరోనా మహమ్మారిపై పోరాడేందుకు ఉపయోగపడతాయని ప్రధాని వ్యాఖ్యానించారు.

**వేసవి సెలవుల్లోనూ మధ్యాహ్న భోజనం**

వేసవి సెలవుల్లో కూడా విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగిస్తామని కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి రమేశ్ పొఖ్రియాల్ నిశాంక్ ఏప్రిల్ 28న తెలిపారు. అందుకు రూ.2,600 కోట్లు అదనంగా కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రాల విద్యా శాఖ మంత్రులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడోడోతో చర్చలు

**ఎప్పుడు:** ఏప్రిల్ 28

**ఎవరు:** ప్రధాని నరేంద్రమోదీ

**ఎందుకు:** కరోనా ఉత్పాతంపై చర్చించేందుకు

**భారత పీఎంవోను అన్‌ఫాలో చేసిన వైట్‌హౌస్**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'ట్విట్టర్'లో భారత ప్రధాని మోదీతో స్నేహానికి ముగింపు పలికారు. ట్రంప్ ట్విట్టర్ ఖాతాను నిర్వహిస్తున్న అధ్యక్షుడి నివాసమైన వైట్‌హౌస్ ట్విట్టర్‌లో మోదీని అన్‌ఫాలో చేసింది. రాష్ట్రపతి కోవింద్‌ను, ప్రధాని కార్యాలయం(పీఎంవో), అమెరికాలోని భారత రాయబార కార్యాలయాన్ని అనుసరించడం మానేసింది. కొన్ని రోజుల క్రితం వరకు మోదీసహా 19 మంది భారతీయులను ట్విట్టర్‌లో ఫాలో అయ్యేది. తాజాగా ఆ సంఖ్య 13కు పడిపోయింది. ఈ 13 మంది అమెరికా పరిపాలనతో సంబంధం ఉన్న భారతీయులు. వైట్‌హౌస్ ట్విట్టర్ ఖాతాను 2.1కోట్ల ఫాలోవర్లు ఉన్నారు. మూడు వారాల క్రితం మోదీ వైట్‌హౌస్ ట్విట్టర్ ఖాతాను ఫాలో అవుతున్న తొలి ప్రపంచస్థాయి నాయకుడిగా గుర్తింపు పొందారు. ఏప్రిల్ 10వ తేదీ నుంచి వైట్‌హౌస్ మోదీ ట్విట్టర్ ఖాతాను అనుసరించడం ప్రారంభించింది.

**వైట్‌హౌస్ వివరణ**

ట్విటర్ ఖాతా ఆన్‌ఫాలోకు సంబంధించి ఏప్రిల్ 30న వైట్‌హౌస్ వర్గాలు వివరణ ఇచ్చాయి. అమెరికా అధ్యక్షుడు పర్యటించే దేశాలకు చెందిన దేశాధినేతల అధికారిక ట్విటర్ ఖాతాలను వైట్‌హౌస్ అనుసరించడం సాధారణంగా జరుగుతుంటుందని తెలిపాయి. అధ్యక్షుడి పర్యటనకు మద్దతుగా.. వారి ట్వీట్స్ ను రీట్వీట్ చేసేందుకు కొద్దికాలం పాటు మాత్రమే ఆ ఖాతాలను ఫాలో అవనున్నట్లు వెల్లడించాయి.అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 2020, ఫిబ్రవరి చివరి వారంలో భారత పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే.

## ఆర్థికం

**2020-21లో వృద్ధి 0.8 శాతమే: ఫిచ్**

భారత్ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2020 ఏప్రిల్-2021 మార్చి) కేవలం 0.8 శాతమే నమోదవుతుందని (2019-20లో 4.9 శాతం) అంతర్జాతీయ రేటింగ్ దిగ్గజం- ఫిచ్ అంచనావేసింది. కోవిడ్-19 ప్రభావాలు, అంతర్జాతీయంగా మాందంద్య వంటి అంశాలు దీనికి కారణంగా తన తాజా గ్లోబల్ ఎకనమిక్ అవుట్‌లుక్‌లో పేర్కొంది. అయితే 2021-22లో వృద్ధిరేటు 6.7శాతానికి పెరుగుతుందని విశ్లేషించింది. జనవరి-మార్చి మధ్య వృద్ధి రేటు 4.4 శాతం అయితే, ఏప్రిల్-జూన్‌లో -0.2 శాతం క్షీణత, జూలై-సెప్టెంబర్ మధ్య -0.1 శాతం క్షీణ రేటు నమోదవుతుందని పేర్కొంది.

**ఆంక్షలు కొనసాగితే - 0.9 శాతం: సీఐఐ**

ఇదిలావుండగా, భారత పారిశ్రామిక వేదిక- కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) తాజాగా ఒక నివేదిక విడుదల చేస్తూ, లాక్‌డౌన్ సంబంధిత ఆంక్షలు మరింతకాలం పొడిగిస్తే, 2020-21లో భారత్ ఆర్థిక వ్యవస్థలో వృద్ధిలేకపోగా -0.9 శాతం క్షీణత నమోదవుతుందని పేర్కొంది. అయితే పరిస్థితులు వేగంగా మెరుగుపడితే 1.5 శాతం వృద్ధి నమోదయ్యే వీలుందని అంచనావేసింది.

**భారత్‌లో ఫేస్‌బుక్ మెసెంజర్ కిడ్స**

ఫేస్‌బుక్ తాజాగా భారత్‌లో మరో కొత్త సర్వీస్ ప్రారంభించింది. పిల్లల కోసం ఉద్దేశించిన మెసెంజర్ కిడ్సను ఏప్రిల్ 23న ప్రవేశపెట్టింది. తల్లిదండ్రుల పర్యవేక్షణలో మెసెంజర్ యాప్ ద్వారా పిల్లలు తమ స్నేహితులతో కనెక్ట్ కావడానికి ఇది ఉపయోగపడుతుందని ఫేస్‌బుక్ తెలిపింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** 2020-21లో భారత్ వృద్ధి 0.8 శాతమే

**ఎప్పుడు:** ఏప్రిల్ 23

**ఎవరు:** అంతర్జాతీయ రేటింగ్ దిగ్గజం- ఫిచ్

**ఎందుకు:** కోవిడ్-19 ప్రభావాలు, అంతర్జాతీయంగా మాందంద్య వంటి అంశాల కారణంగా

**ఆరు డెట్ స్కీమ్‌లను మూసివేసిన ఫ్రాంక్లిన్ టెంపుల్టన్**

కరోనా వైరస్ మహమ్మారి.. మాంద్యానికి దారితీస్తుందనే భయాలతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు తెగబడుతుండటంతో ఈక్విటీ, డెట్ మార్కెట్లు కకావికలం అవుతున్నాయి. తాజాగా దీని ధాటికి మ్యూచువల్ ఫండ్ సంస్థ ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ఇండియా ఆరు డెట్ ఫండ్‌సను మూసివేస్తున్నట్లు ప్రకటించింది. వీటి నిర్వహణలో ఉన్న ఆస్తుల పరిమాణం (ఏయూఎం) రూ. 25,000 కోట్ల దాకా ఉంటుంది. కరోనా మహమ్మారి ధాటికి ఒక ఫండ్ హౌస్ తమ స్కీములను ఈ విధంగా మూసివేయడం ఇదే ప్రథమం. ఇన్వెస్టర్ల నుంచి రిడెంప్షన్ (యూనిట్లను విక్రయించి, పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం) ఒత్తిళ్లు పెరిగిపోవడం, బాండ్ మార్కెట్లలో తగినంత లిక్విడిటీ లేకపోవడం వంటి అంశాల కారణంగా.. ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ఏప్రిల్

24న తెలిపింది.

**మూతబడిన స్కీమ్‌లు ఇవే...**

1. ఫ్రాంక్లిన్ ఇండియా లో డ్యురేషన్ ఫండ్

2. ఫ్రాంక్లిన్ ఇండియా డైనమిక్ ఎక్రువల్ ఫండ్

3. ఫ్రాంక్లిన్ ఇండియా క్రెడిట్ రిస్క్ ఫండ్

4. ఫ్రాంక్లిన్ ఇండియా షార్ట్ టర్మ్ ఇన్‌కం ప్లాన్

5. ఫ్రాంక్లిన్ ఇండియా అల్ట్రా షార్ట్ బాండ్ ఫండ్

6. ఫ్రాంక్లిన్ ఇండియా ఇన్‌కం ఆపర్చ్యునిటీస్ ఫండ్

## మ్యూచువల్ ఫండ్స్ కు రూ.50,000 కోట్ల నిధులు

డెట్ మార్కెట్లో నిధుల లేమికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) తాత్కాలిక పరిష్కారం చూపించింది. రూ.50,000 కోట్ల నిధులను మ్యూచువల్ ఫండ్స్ పరిశ్రమకు బ్యాంకుల ద్వారా అందించే ప్రత్యేక రెపో విండో ఏర్పాటును ఏప్రిల్ 27న ప్రకటించింది. డెట్ ఫండ్‌సకు ఇన్వెస్టర్ల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ పెరగడం, అదే సమయంలో మార్కెట్లో కొత్తగా వచ్చే పెట్టుబడులు తగ్గడంతో నిధుల కటకట పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఆర్‌బీఐ తాజా ప్యాకేజీ ప్రకటించింది. దీంతో ఫండ్‌స సంస్థలకు నిధుల లభ్యత పెరగనుంది. ఫలితంగా అవి తమకు ఎదురయ్యే పెట్టుబడుల ఉపసంహరణలకు చెల్లింపులు చేసే వీలు కలుగుతుంది.

**90 రోజుల కాల పరిమితితో..**

మ్యూచువల్ ఫండ్స్ కు ప్రత్యేక నిధుల సదుపాయం (ఎస్ఎల్ఎఫ్-ఎంఎఫ్) కింద ఆర్‌బీఐ 90 రోజుల కాల పరిమితితో రూ.50,000 కోట్ల మేర రెపో ఆపరేషన్స్ ను చేపడుతుంది. 4.4 శాతం ఫిక్స్‌డ్ రెపో రేటుపై ఈ నిధులను బ్యాంకులకు అందిస్తుంది. 2020, ఏప్రిల్ 27 నుంచి మే 11 వరకు ఈ పథకం (విండో) అందుబాటులో ఉంటుంది. ఈ సదుపాయం కింద తీసుకునే నిధులను బ్యాంకులు మ్యూచువల్ ఫండ్‌స సంస్థల (అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు/ఏఎంసీలు) నిధుల అవసరాలకే వినియోగించాల్సి ఉంటుంది. అంటే ఫండ్‌సకు రుణాలను అందించడం, మ్యూచువల్ ఫండ్స్ సంస్థలు కలిగి ఉన్న ఇన్వెస్ట్‌మెంట్ గ్రేడ్ కార్పొరేట్ బాండ్లు, కమర్షియల్ పేపర్లు, డిబెంచర్స్, సర్టిఫికెట్ ఆఫ్ డిపాజిట్ల కొనుగోలుకు బ్యాంకులు ఖర్చు చేయాల్సి ఉంటుంది.

**గతంలో...**

మ్యూచువల్ ఫండ్స్ కు నిధులు ఇవ్వడం ఇదే తొలిసారి కాదు. వాటి అవసరాల కోసం బ్యాంకులకు ప్రత్యేకంగా రూ.25,000 కోట్ల రుణాలను అందించేందుకు 2013 జూలైలో ఆర్‌బీఐ ప్రత్యేక విండోను తెరిచింది. అదే విధంగా లెహమాన్ బ్రదర్స్ సంక్షోభం

అనంతరం 2008 అక్టోబర్‌లోనూ ఆర్‌బీఐ ఇదే తరహా నిర్ణయంతో ముందుకు వచ్చింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** మ్యూచువల్ ఫండ్స్ కు రూ.50,000 కోట్ల నిధులు

**ఎప్పుడు:** ఏప్రిల్ 27

**ఎవరు:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ)

**ఎందుకు:** డెట్ మార్కెట్లో నిధుల కొరతను తగ్గించేందుకు

## భారత్ జీడీపీ వృద్ధి రేటు 2 శాతం లోపే

భారత్ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటు 2020-2021 ఆర్థిక సంవత్సరంలో 2 శాతం దిగువనకు పడిపోతుందని దేశీయ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్, అంతర్జాతీయ రేటింగ్ సంస్థ ఫిచ్- భారత్ వ్యవహారాల ఏజెన్సీ ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ అంచనావేశాయి. ఆయా సంస్థల తాజా అంచనాలను పరిశీలిస్తే... భారత్ జీడీపీ 2020-21 ఆర్థిక సంవత్సరంలో 1.8 శాతంగా నమోదవుతుంది. కరోనా నేపథ్యంలో ఆర్థిక సంవత్సరం మొత్తంలో భారత్‌కు రూ.10 లక్షల కోట్లు లేదా ఒక వ్యక్తికి తలసరి రూ.7,000 నష్టం జరుగుతుంది. సంక్షోభాన్ని ఎదుర్కొనడానికి ఒక్క లాక్‌డౌన్‌తో సరిపెట్టుకోకుండా కేంద్రం మరిన్ని చర్యలు తీసుకోవాలి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 29 సంవత్సరాల కనిష్టానికి పడిపోయి, కేవలం 1.9 శాతంగా నమోదవుతుంది. అయితే మే 15వ తేదీ దాటిన తర్వాతా లాక్‌డౌన్ కొనసాగే పరిస్థితి ఉంటే, ఆర్థిక వ్యవస్థలో అసలు వద్ధిలేకపోగా -2.1 శాతం క్షీణించే అవకాశం ఉంది. ద్రవ్యలోటు 4.4 నుంచి 6 శాతం వరకూ ఉండవచ్చు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** 2020-2021 ఆర్థిక సంవత్సరంలో భారత్ జీడీపీ వృద్ధి రేటు 2 శాతం లోపే

**ఎప్పుడు:** ఏప్రిల్ 27

**ఎవరు:** క్రిసిల్, ఇండియా రేటింగ్స అండ్ రీసెర్చ్

**ఎందుకు:** కరోనా నేపథ్యంలో

## రూ. 68,607 కోట్ల రుణాలు రైటాఫ్: ఆర్‌బీఐ

ఉద్దేశపూర్వక ఎగవేతదారుల జాబితా లోని టాప్ 50 సంస్థలు కట్టాల్సిన రూ. 68,607 కోట్ల మేర రుణాల బాకీలను బ్యాంకులు సాంకేతికంగా రైటాఫ్ చేసినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) వెల్లడించింది. ఈ లిస్టులో విజయ్ మాల్యా, మెహుల్ చోక్సీ వంటి వ్యాపారవేత్తలకు చెందిన సంస్థలు కూడా ఉన్నాయి. సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) కింద వచ్చిన దరఖాస్తుకు సంబంధించి ఆర్‌బీఐ ఏప్రిల్ 24న ఈ మేరకు సమాధానం ఇచ్చింది. 2019, సెప్టెంబర్ 30 నాటి వరకు గణాంకాల ప్రకారం..

టాప్ 50 లిస్టులో.. గీతాంజలి జెమ్స్ (పరారీలో ఉన్న చోక్సీకి చెందిన సంస్థ) అత్యధికంగా రూ. 5,492 కోట్ల బాకీలు చెల్లించాల్సి ఉంది. ఆర్ఈఐ ఆగ్రో రూ. 4,314 కోట్లు, విన్సమ్ డైమండ్స రూ. 4,076 కోట్లు కట్టాల్సి ఉంది. మాల్యాకు చెందిన కింగ్ఫిషర్ ఎయిర్లైన్స్ రూ. 1,943 కోట్ల బాకీలతో 9వ స్థానంలో ఉంది. ఇక డెక్కన్ క్రానికల్ హోల్డింగ్స రూ. 1,962 కోట్లు, ట్రాన్స్ ట్రాయ్ రూ. 1,790 కోట్లు బాకీ పడ్డాయి. ఆర్టీఐ కార్యకర్త సాకేత్ గోఖలే ఫిబ్రవరి 16న ఎగవేతదారుల వివరాల కోసం ఆర్బీఐకి దరఖాస్తు చేశారు. ఆ వివరాలను ఆర్బీఐ తాజాగా తెలిపింది.

**టాప్-10 ఎగవేతదారులు..**

| సంస్థ | రూ. కోట్లలో |
|---|---|
| గీతాంజలి జెమ్స్ | 5,492 |
| ఆర్ఈఐ ఆగ్రో | 4,314 |
| విన్సమ్ డైమండ్స్ | 4,076 |
| రోటోమాక్ గ్లోబల్ | 2,950 |
| కుడోస్ కెమీ | 2,326 |
| రుచి సోయా | 2,212 |
| జూమ్ డెవలపర్స్ | 2,012 |
| కింగ్ఫిషర్ ఎయిర్లైన్స్ | 1,943 |
| ఫరెవర్ ప్రెషియస్ | 1,962 |
| డెక్కన్ క్రానికల్ | 1,915 |

## సైన్స్ అండ్ టెక్నాలజీ

### ఐదు సెకన్లలో కరోనా నిర్ధారణ పరీక్ష

ఐఐటీ రూర్కీకి చెందిన ఓ ప్రొఫెసర్ కేవలం 5 సెకన్లలో కోవిడ్-19 ఉందో లేదో తెలిపే ఎక్స్ రే ఆధారిత నిర్ధారణ సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ కమల్ జైన్ దీనిని తయారు చేశారు. ఇందులో భాగంగా కోవిడ్ కేసులు సహా ఇతర ఊపిరితిత్తుల సమస్యలు ఉన్న 60 వేల ఎక్స్‌రే స్కాన్లను డేటాబేస్ రూపంలో స్టోర్ చేసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో నడిచేలా తయారు చేసినట్లు చెప్పారు. దీనిని ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) పరిశీలనకు పంపినట్లు తెలిపారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** 5 సెకన్లలో కోవిడ్-19 ఉందో లేదో తెలిపే ఎక్స్ రే ఆధారిత నిర్ధారణ సాఫ్ట్‌వేర్ రూపకల్పన

**ఎప్పుడు:** ఏప్రిల్ 24

**ఎవరు:** ప్రొఫెసర్ కమల్ జైన్

### మూడో కరోనా వైరస్ వ్యాక్సిన్‌కి చైనా అనుమతి

కరోనా వైరస్‌పై పోరాడేందుకు మూడో వ్యాక్సిన్ 'ఇనాక్టివేటెడ్'కు సంబంధించి రెండో దశ క్లినికల్ ట్రయల్స్ (మానవులపై వ్యాక్సిన్ పరీక్షలు)కు చైనా అనుమతినిచ్చింది. చైనా జాతీయ ఫార్మాస్యూటికల్ గ్రూప్ (సినోఫార్మ్), వుహాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (డబ్ల్యూఐవీ) నేతృత్వంలో వుహాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బయొలాజికల్ ప్రొడక్టస్ ఈ వ్యాక్సిన్‌ను అభివద్ధి చేసింది. అలాగే వుహాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ సైతం క్లినికల్ ట్రయల్స్ ప్రారంభించినట్లు చైనా ప్రభుత్వ జిన్‌హువా న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. తమ వ్యాక్సిన్ మూడో దశ క్లినికల్ ట్రయల్స్‌కి కూడా పంపిస్తున్నామనీ, అది పూర్తివడానికీ, ఎంత సురక్షితమైందో, సమర్థవంతంగా పనిచేస్తుందో తెలుసుకోవడానికి ఏడాది పడుతుందని సినోఫామ్ తెలిపింది.

### 5జీ ఏర్పాటుకు నోకియాతో ఎయిర్‌టెల్ ఒపంప్పదం

దేశీ టెలికం దిగ్గజం భారతి ఎయిర్‌టెల్ తాజాగా 5జీ నెట్‌వర్క్ ఏర్పాటు కోసం ఫిన్లాండ్‌కి చెందిన టెలికం పరికరాల తయారీ సంస్థ నోకియాతో భారీ ఒపంప్పదం కుదుర్చుకుంది. ఈ ఒపంప్పదం విలువ సుమారు రూ. 7,500 కోట్లుగా ఉంటుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఒపంప్పదం ప్రకారం మహారాష్ట్ర, గుజరాత్ సహా దేశవ్యాప్తంగా తొమ్మిది సర్వీస్ ఏరియాల్లో ఎయిర్‌టెల్ కోసం నోకియా 5జీ రెడీ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయాల్సి ఉంటుందని ఎయిర్‌టెల్ ఏప్రిల్ 28న తెలిపింది. ఇందులో భాగంగా ప్రస్తుత అవసరాల కోసం 4జీ సేవలకు ఉపయోగపడే 3 లక్షల పైచిలుకు బేస్ స్టేషన్లను నోకియా ఏర్పాటు చేస్తుంది. స్పెక్ట్రం

అందుబాటులోకి వచ్చాక 5జీ నెట్‌వర్క్‌కు అప్‌గ్రేడ్ చేసుకోవడానికి అనువుగా ఇవి ఉంటాయి. ఈ ప్రాజెక్టుతో ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ సామర్థ్యం మరింత మెరుగుపడుతుందని, అలాగే భవిష్యత్‌లో 5జీ సేవలకు కూడా పునాదిరాయిగా ఉపయోగపడుతుందని నోకియా ప్రెసిడెంట్ రాజీవ్ సూరి పేర్కొన్నారు.

**2025 నాటికి 8.8 కోట్లు**

అంతర్జాతీయ టెలికం సంస్థల సమాఖ్య జీఎస్ఎంఏ నివేదిక ప్రకారం ప్రపంచంలోనే రెండో అతి పెద్ద టెలికం మార్కెట్‌గా భారత్ ఉంది. 2025 నాటికి 8.8 కోట్ల దాకా 5జీ కనెక్షన్లు ఉంటాయని అంచనా.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** 5జీ ఏర్పాటుకు నోకియాతో ఒప్పందం

**ఎప్పుడు:** ఏప్రిల్ 28

**ఎవరు:** భారతి ఎయిర్‌టెల్

## టీకా ఉత్పత్తికి హెస్టెర్‌తో ఐఐటీ గువాహటి ఒప్పందం

కరోనా వైరస్‌ను నిరోధించడానికి టీకాను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఐఐటీ గువాహటి, అహ్మదాబాద్‌కు చెందిన ఔషధ తయారీ సంస్థ హెస్టెర్ బయోసెన్సెస్ ఒప్పందం చేసుకున్నాయి. రికాంబినెంట్ ఏవియన్ పారామిక్సోవైరస్ సంబంధిత సాంకేతికత ఆధారంగా ఈ సంస్థలు టీకాను అభివృద్ధి చేయనున్నాయి. ఇందులో సార్స్‌కొవ్2 ఇమ్యునోజెనిక్ ప్రొటీన్ వ్యక్తీకరణకు రికాంబినెంట్ ఏవియన్ పారామిక్సోవైరస్1ను ఉపయోగిస్తారు.

**ప్రభావవంతంగా అమెరికా ఔషధం**

గిలీడ్ సెన్సెస్ బయోటెక్ కంపెనీ అభివృద్ధి చేసిన రెమ్‌డెసివిర్ ఔషధానికి కరోనా వైరస్ బాధితులకు స్వస్థత చేకూర్చే లక్షణాలు ఉన్నాయని అమెరికా ప్రభుత్వానికి చెందిన నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ (ఎన్ఐహెచ్)నిర్వహించిన పరిశోధనలో తేలింది. కరోనా నివారణ కోసం రోగులపై జరిపిన పరీక్షల్లో ఈ ఔషధం ప్రభావవంతంగా పనిచేసినట్లు సమాచారం. ఎబోలా వైరస్ చికిత్సలో ప్రస్తుతం రెమ్‌డెసివిర్‌ను ఉపయోగిస్తున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఔషధ తయారీ సంస్థ హెస్టెర్ బయోసెన్సెస్ తో ఒప్పందం

**ఎప్పుడు:** ఏప్రిల్ 30

**ఎవరు:** ఐఐటీ గువాహటి

**ఎందుకు:** కరోనా వైరస్‌ను నిరోధించడానికి టీకాను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా

# క్రీడలు

## మహిళల యూరో 2022కి వాయిదా

2021 ఏడాది ఇంగ్లండ్‌లో జరగాల్సిన మహిళల యూరో ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ 2022 జూలైకి వాయిదా పడింది. 2020 ఏడాది జరగాల్సిన పురుషుల యూరో టోర్నీని వచ్చే ఏడాదికి వాయిదా వేయడంతో మహిళల ఈవెంట్ తేదీల్ని కూడా మార్చాల్సి వచ్చింది. దీనిపై యూరోపియన్ ఫుట్‌బాల్ సమాఖ్య (యూఈఎఫ్ఏ) అధ్యక్షుడు అలెగ్జాండర్ సెఫెరిన్ మాట్లాడుతూ మెగా ఈవెంట్లు ఒకేసారి గజిబిజీగా ఉంటే బాగుండదనే ఉద్దేశంతోనే మహిళల ఈవెంట్‌ను కూడా వాయిదా వేశామని చెప్పారు. పైగా వచ్చే ఏడాదికి మారిన టోక్యో ఒలింపిక్స్‌లో మహిళల సాకర్ మ్యాచ్‌లు ఉన్నాయని... దీంతో ఒకే ఏడాది రెండు మహిళల ఈవెంట్లు సరికాదనే ఈ నిర్ణయానికి వచ్చామని తెలిపారు. మహిళల సాకర్‌కు సముచిత ప్రాధాన్యమివ్వాలనే వాయిదా వేశామని సెఫెరిన్ అన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** మహిళల యూరో ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ 2022 జూలైకి వాయిదా

**ఎప్పుడు:** ఏప్రిల్ 23

**ఎవరు:** యూరోపియన్ ఫుట్‌బాల్ సమాఖ్య (యూఈఎఫ్ఏ)

## షెడ్యూల్ ప్రకారమే టి20 ప్రపంచకప్

**ప్ర**పంచవ్యాప్తంగా కోవిడ్-19 తీవ్రత ఇంకా తగ్గకపోయినా టి20 ప్రపంచకప్‌ను నిర్వహించే విషయం లో అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ఆశాభావంతోనే ఉంది. షెడ్యూల్ ప్రకారమే (అక్టోబర్ 18 నుంచి) పొట్టి ప్రపంచకప్‌ను నిర్వహించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ఈ విషయంలో ప్రస్తుతానికి ఎలాంటి మార్పుచేర్పులు లేవని ఐసీసీ ఏప్రిల్ 23న ప్రకటించింది. 12 మంది శాశ్వత సభ్య దేశాలు, 3 అసోసియేట్ బోర్డులకు చెందిన చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లతో ఏప్రిల్ 23న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఐసీసీ ప్రత్యేక సమావేశం నిర్వహించింది. కరోనా నేపథ్యంలో క్రికెట్‌ను మళ్లీ దారిలో పెట్టేందుకు కావాల్సిన చర్యలు తీసుకోవడంపై ఇందులో చర్చ జరిగింది.

## టోక్యో ఒలింపిక్స్‌ను వాయిదా వేయం

కరోనా కారణంగా ఇప్పటికే వాయిదా పడిన టోక్యో ఒలింపిక్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ మరోసారి వాయిదా వేసే ప్రసక్తే లేదని ఒలింపిక్స్ కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షుడు యోషిరో మోరీ స్పష్టం చేశారు. 2021 ఏడాది జూలై 23వ తేదీనే ఒలింపిక్స్ ప్రారంభమవుతాయని ఆయన పునరుద్ఘాటించారు. ప్రపంచ వ్యాప్తంగా కోవిడ్-19 వ్యాప్తి ఇప్పటికీ నియంత్రణలోకి రాకపోవడంతో 2021లోనూ ఈ మెగా ఈవెంట్ నిర్వహణ సాధ్యం కాదంటూ పలువురు నిపుణులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## మహిళల క్రికెట్ జట్టు ఇంగ్లండ్ పర్యటన వాయిదా

భారత మహిళల క్రికెట్ జట్టు ఇంగ్లండ్ పర్యటన వాయిదా పడింది. షెడ్యూల్ ప్రకారం జూన్ 25 నుంచి ఇంగ్లండ్ మహిళల జట్టుతో నాలుగు వన్డేలు, రెండు టి20 మ్యాచ్‌ల సిరీస్‌ల్లో భారత్ తలపడాల్సి ఉంది. కరోనా వైరస్ నేపథ్యంలో తమ దేశంలో అన్ని స్థాయిల్లోని ప్రొఫెషనల్ క్రికెట్‌ను జూలై 1 వరకు వాయిదా వేస్తున్నట్లు ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) ఏప్రిల్ 24న ప్రకటించింది. దీంతో అక్కడ భారత పర్యటన వాయిదా పడింది. దేశవాళీ క్రికెట్ సీజన్‌లోనూ తొమ్మిది రౌండ్ల మ్యాచ్‌ల్ని కోల్పోతున్నట్లు ఈసీబీ తెలిపింది.

### మరో రెండు నెలలు శశాంక్ కొనసాగింపు

అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) చైర్మన్‌గా శశాంక్ మనోహర్ అదనంగా మరో రెండు నెలల పాటు పదవిలో కొనసాగే అవకాశం కనిపిస్తోంది. ఐసీసీ బోర్డు సమావేశం కరోనా కారణంగా వాయిదా పడటమే అందుకు కారణం. మనోహర్ పదవీ కాలం వాస్తవానికి జూన్‌లో ముగియాల్సి ఉంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** మహిళల క్రికెట్ జట్టు ఇంగ్లండ్ పర్యటన వాయిదా

**ఎప్పుడు:** ఏప్రిల్ 24

**ఎవరు:** ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు (ఈసీబీ)

**ఎందుకు:**. కరోనా వైరస్ కారణంగా

## అథ్లెట్ జూమా ఖాతూన్‌పై నాలుగేళ్ల నిషేధం

డోపింగ్‌లో పట్టుబడటంతో భారత మహిళా మిడిల్ డిస్టెన్స్ రన్నర్ జూమా ఖాతూన్‌పై అంతర్జాతీయ అథ్లెటిక్స్ సమాఖ్య నాలుగేళ్లపాటు నిషేధం విధించింది. అంతర్జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (వాడా) నిర్వహించిన పరీక్షలో ఆమె నిషేధిత ఉత్ప్రేరకం 'డి హైడ్రోక్లోరోమిథైల్ టెస్టోస్టిరాన్' వాడినట్లు తేలింది. 2018 జూన్‌లో గువాహటి వేదికగా జరిగిన అంతర్ రాష్ట్ర చాంపియన్‌షిప్‌లో జుమా 1500, 5000 మీటర్ల విభాగాల్లో కాంస్య పతకాలు సాధించింది. ఈ పోటీల సందర్భంగా ఆమె నుంచి జాతీయ డోపింగ్ టెస్టింగ్ లేబొరేటరీ (ఎన్‌డీటీఎల్) శాంపిల్స్ సేకరించి పరీక్ష చేయగా నెగెటివ్ అని తేలింది. అయితే అదే శాంపిల్‌ను 'వాడా' పరీక్షించగా పాజిటివ్‌గా తేలడం గమనార్హం. జుమాపై విధించిన ఈ నిషేధం చీ2018 నుంచి అమల్లోకి రానుంది. ఫలితంగా 2018 జూన్ నుంచి నవంబర్ వరకు ఆమె పాల్గొన్న ఈవెంట్స్‌లో సాధించిన అన్ని ఫలితాలను రద్దు చేశారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** భారత మహిళా మిడిల్ డిస్టెన్స్ రన్నర్ జూమా ఖాతూన్‌పై నాలుగేళ్లపాటు నిషేధం

**ఎప్పుడు:** ఏప్రిల్ 25

**ఎవరు:** అంతర్జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (వాడా)

**ఎందుకు:** డోపింగ్‌లో పట్టుబడటంతో

## ఆటకు పాక్ మహిళా స్టార్ క్రికెటర్ సనా మీర్ వీడ్కోలు

పాకిస్తాన్ మహిళల క్రికెట్‌లో స్టార్ ప్లేయర్‌గా గుర్తింపు పొందిన మాజీ కెప్టెన్ సనా మీర్ అంతర్జాతీయ క్రికెట్ నుంచి వీడ్కోలు తీసుకుంది. తన 15 ఏళ్ల కెరీర్‌లో 34 ఏళ్ల సనా మీర్ పాకిస్తాన్ తరఫున 120 వన్డేలు, 106 టి20 మ్యాచ్‌లు ఆడింది. 2009 నుంచి 2017 మధ్య 137 మ్యాచ్‌ల్లో ఆమె పాక్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించింది. 'రిటైర్మెంట్‌కు ఇదే సరైన సమయంగా నేనే భావిస్తున్నాను. నా క్రికెట్ ప్రయాణంలో అండగా నిలిచిన జట్టు సభ్యులకు, ప్రేక్షకులకు నా ధన్యవాదాలు' అని సనా ఏప్రిల్ 25న తెలిపింది. వన్డేల్లో 1,630 పరుగులు చేసిన ఆమె 151 వికెట్లు కూడా తీసింది. తద్వారా పాక్ తరఫున వన్డేల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచింది. ఇక టి20 ఫార్మాట్‌లో 802 పరుగులు సాధించిన ఆమె 89 వికెట్లు పడగొట్టింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** క్రికెట్ నుంచి వీడ్కోలు

**ఎప్పుడు:** ఏప్రిల్ 25

**ఎవరు:** పాకిస్తాన్ మహిళల క్రికెట్‌లో స్టార్ ప్లేయర్ సనా మీర్

## పాకిస్తాన్ క్రికెటర్ ఉమర్ అక్మల్‌పై నిషేధం

పాకిస్తాన్ క్రికెటర్ ఉమర్ అక్మల్‌పై ఆ దేశ క్రికెట్ బోర్డు (పీసీబీ) మూడేళ్ల నిషేధం విధించింది. పీసీబీ అవినీతి నిరోధక విభాగం అతనిపై రెండు నెలలుగా విచారించింది. చివరకు ఏప్రిల్ 27న శిక్ష ఖరారు చేసింది. అయితే ఉమర్‌పై నిషేధం విధించడానికి గల స్పష్టమైన కారణాలను పీసీబీ వెల్లడించలేదు. కానీ బోర్డు నియమావళిలోని ఆర్టికల్ 2.4.4ను అతిక్రమించినట్లు దర్యాప్తులో తేలడంతో వేటు వేశామని పీసీబీ ఒక ప్రకటనలో పేర్కొంది. 2020, ఫిబ్రవరిలో ఉమర్ అక్మల్ రెండు అనుచిత, అసందర్భ ఘటనలకు బాధ్యుడయినట్లు ఆ ప్రకటనలో పేర్కొంది. అందుకే మూడేళ్ల పాటు సస్పెండ్ చేస్తున్నట్లు ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది. మాజీ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ కమ్రాన్ అక్మల్‌కు తమ్ముడైన 29 ఏళ్ల ఉమర్ అక్మల్ అంతర్జాతీయ కెరీర్‌లో 16 టెస్టులు, 121 వన్డేలు, 84 టి20లు ఆడాడు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** పాకిస్తాన్ క్రికెటర్ ఉమర్ అక్మల్‌పై మూడేళ్ల నిషేధం

**ఎప్పుడు:** ఏప్రిల్ 27

**ఎవరు:** పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)

**ఎందుకు:** బోర్డు నియమావళిని అతిక్రమించినందుకు

## ఆస్ట్రియా గ్రాండ్‌ప్రితో ఫార్ములావన్ సీజన్ ప్రారంభం

కరోనా మహమ్మారితో వాయిదా పడిన 2020 ఫార్ములావన్(ఎఫ్1) సీజన్ 2020, జూలై నెలలో ఆరంభం కానుంది. జూలై 5న ఆస్ట్రియా గ్రాండ్‌ప్రితో తాజా సీజన్‌ను ఆరంభించాలనే ఉద్దేశంతో ఉన్నట్లు ఎఫ్1 చీఫ్ చేజ్ క్యారీ ఏప్రిల్ 27న ప్రకటించారు. జూలై-ఆగస్టు నెలల్లో యూరప్‌లో రేసులను నిర్వహించి... అనంతరం ఆసియా, ఉత్తర, దక్షిణ అమెరికాల్లో పూర్తి చేసి డిసెంబర్‌లో మధ్య ఆసియాలో సీజన్‌ను ముగించే యోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. 2020, ఏడాది కనీసం 15 రేసులను నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు ఫ్రాన్స్ గ్రాండ్‌ప్రిని రద్దు చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. దాంతో ఈ ఏడాది రద్దయిన మూడో గ్రాండ్‌ప్రి జాబితాలో ఫ్రాన్స్ చేరింది. ఇప్పటికే ఆస్ట్రేలియా, మొనాకో రేసులు రద్దవగా... మరో ఏడు వాయిదా పడ్డాయి. మరోవైపు ప్రేక్షకులు లేకుండానే ఈసారి బ్రిటిష్ గ్రాండ్‌ప్రి నిర్వహిస్తామని నిర్వాహకులు ప్రకటించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఆస్ట్రియా గ్రాండ్‌ప్రితో ఫార్ములావన్ సీజన్ ప్రారంభం

**ఎప్పుడు:** ఏప్రిల్ 27

**ఎవరు:** ఎఫ్1 చీఫ్ చేజ్ క్యారీ

## అమెరికా క్రికెట్ జట్టు కోచ్‌గా అరుణ్ కుమార్

ఐపీఎల్‌లో కింగ్‌స ఎలెవన్ పంజాబ్ జట్టుకు బ్యాటింగ్ కోచ్‌గా పనిచేసిన కర్ణాటక మాజీ క్రికెటర్ జె.అరుణ్ కుమార్ అమెరికా క్రికెట్ జట్టు హెడ్ కోచ్‌గా ఎంపికయ్యాడు. ఏడాది క్రితం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) నుంచి అమెరికాకు వన్డే హోదా లభించింది. భవిష్యత్‌లో అమెరికాకు టెస్టు హోదా అందించడమే తన సుదీర్ఘ లక్ష్యమని 45 ఏళ్ల అరుణ్ కుమార్ వ్యాఖ్యానించాడు. అరుణ్ కోచ్‌గా ఉన్న సమయంలోనే కర్ణాటక జట్టు 2013-14; 2014-15 సీజన్‌లలో రంజీ ట్రోఫీ, విజయ్ హజారే ట్రోఫీ, ఇరానీ కప్ టైటిల్స్ నెగ్గి అరుదైన 'ట్రిపుల్' ఘనత సాధించింది.

## కరోనా అదుపులోకి రాకపోతే ఒలింపిక్స్ జరగవు

వచ్చే ఏడాదివరకల్లా కరోనా మహమ్మారి అదుపులోకి రాకపోతే టోక్యో ఒలింపిక్స్‌ను మళ్లీ వాయిదా వేసే ప్రసక్తే లేదని... వాటిని

రద్దు చేస్తామని ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ యొషిరో మోరి తెలిపారు. జపాన్‌కు చెందిన క్రీడాపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మోరి మాట్లాడుతూ.. మహమ్మారి అదుపులోకి రాకపోతే తిరిగి 2022కు వాయిదా వేసే ప్రణాళిక ఏదీ లేదని, టోక్యో ఒలింపిక్స్‌ను రద్దు చేయడం తప్పదని అన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** అమెరికా క్రికెట్ జట్టు హెడ్ కోచ్‌గా ఎంపిక

**ఎప్పుడు:** ఏప్రిల్ 28

**ఎవరు:** కర్ణాటక మాజీ క్రికెటర్ జె.అరుణ్ కుమార్

### థామస్ కప్-ఉబెర్ కప్ టోర్నీ మళ్లీ వాయిదా

**ప్ర**తిష్ఠాత్మక థామస్ కప్, ఉబెర్ కప్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ మళ్లీ వాయిదా పడింది. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈ మెగా ఈవెంట్ డెన్మార్క్ వేదికగా 2020, మే 16 నుంచి 24 వరకు జరగాల్సింది. అయితే కరోనా మహమ్మారి కారణంగా మేలో జరగాల్సిన టోర్నీని వాయిదా వేసి... ఆగస్టు 15 నుంచి 23 వరకు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే ఇప్పటికీ కరోనా వైరస్ నియంత్రణలోకి రాకపోవడం... ఆగస్టు చివరి వరకు బహిరంగ ప్రదేశాల్లో ఎవరూ గుమిగూడవద్దని డెన్మార్క్ ప్రభుత్వ ఆదేశాలు జారీ చేయడంతో ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య తమ నిర్ణయాన్ని మార్చుకుంది. ఆగస్టులో బదులుగా థామస్ కప్, ఉబెర్ కప్ టోర్నీ కొత్త షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 3 నుంచి 11 వరకు జరుగుతుందని బీడబ్ల్యూఎఫ్ ఏప్రిల్ 29న ప్రకటించింది. పురుషుల, మహిళల విభాగాల్లో 16 మేటి జట్ల చొప్పున పాల్గొనే ఈ టోర్నీలో రెండు విభాగాల్లోనూ భారత జట్లు అర్హత సాధించాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** థామస్ కప్-ఉబెర్ కప్ టోర్నీ వాయిదా

**ఎప్పుడు:** ఏప్రిల్ 29

**ఎవరు:** ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య

**ఎక్కడ:** డెన్మార్క్

## వార్తల్లో వ్యక్తులు

### సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్‌గా సంజయ్ కొఠారి

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కార్యదర్శిగా పనిచేస్తున్న సంజయ్ కొఠారి సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్(సీవీసీ)గా నియమితులయ్యారు. ఈ మేరకు ఏప్రిల్ 25న కొఠారీ చేత రాష్ట్రపతి రామ్‌నాథ్ ప్రమాణం చేయించారు. రాష్ట్రపతి భవన్‌లో

జరిగిన ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ప్రధాని మోదీ హాజరయ్యారు. 1978 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన కొఠారి, హరియాణా కేడర్‌కు చెందిన వారు. కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ కార్యదర్శిగా ఆయన 2016లో పదవీ విరమణ చేశారు. అనంతరం ప్రభుత్వ రంగ సంస్థల పదవుల ఎంపిక బోర్డు(పీఈఎస్‌బీ)కు ఛైర్మన్‌గా నియమితులయ్యారు. 2017లో రాష్ట్రపతి కోవింద్‌కు కార్యదర్శిగా ఎంపికయ్యారు. సీవీసీగా ఆయన 2021 జూన్ వరకు కొనసాగుతారు.

ప్రధాని నేతృత్వంలోని హోం మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష పార్టీ నేత సభ్యులుగా ఉండే కమిటీ సీవీసీని ఎంపిక చేయడం ఆనవాయితీ. సీవీసీ పదవీ కాలం నాలుగేళ్లు లేదా 65 ఏళ్లు వచ్చే వరకు ఉంటారు. సీవీసీ కేవీ చౌదరి గత ఏడాది జూన్‌లో రిటైరైనప్పటి నుంచి ఈ పోస్టు ఖాళీగా ఉంది. కాగా, రాష్ట్రపతి కోవింద్ కార్య దర్శిగా పీఈఎస్‌బీ ఛైర్మన్ కపిల్ దేవ్ త్రిపాఠీని ఏప్రిల్ 20వ తేదీన కేంద్రం నియమించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్(సీవీసీ)గా నియామకం

**ఎప్పుడు:** ఏప్రిల్ 25

**ఎవరు:** సంజయ్ కొఠారి

## కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పదవీ కాలం పొడిగింపు

కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి ప్రీతీ సుదాన్ పదవీ కాలాన్ని కేంద్ర ప్రభుత్వం మరో మూడు నెలలు పొడిగించింది. ప్రీతీ సుదాన్ 2020, ఏప్రిల్ 30న పదవీ విరమణ చేయాల్సి ఉంది. ఆమె పదవీ కాలం పొడిగింపునకు ప్రధాని నేతృత్వంలోని కేబినెట్ కమిటీ ఏప్రిల్ 26న ఆమోదం తెలిపింది. మరో 23 మంది సీనియర్ ఐఏఎస్‌లను పలు విభాగాలకు కార్యదర్శులుగా నియమించింది. పలువురి శాఖలను మార్చింది. కేంద్ర కేబినెట్ సెక్రటేరియట్‌లో అదనపు కార్యదర్శిగా పనిచేస్తున్న 1988 బ్యాచ్ ఆంధ్రప్రదేశ్ కేడర్ అధికారి గిరిధర్ అరమానె కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ కార్యదర్శిగా నియమితులయ్యారు. ప్రస్తుతం రోడ్డు రవాణా, రహదారుల శాఖ కార్యదర్శిగా ఉన్న సంజీవ్ రంజన్ నౌకాయాన కార్యదర్శిగా నియమితులయ్యారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి ప్రీతీ సుదాన్ పదవీ కాలం పొడిగింపు

**ఎప్పుడు:** ఏప్రిల్ 26

**ఎవరు:** కేంద్ర ప్రభుత్వం

## ఆక్స్‌ఫర్డ్ వ్యాక్సిన్ ప్రాజెక్టులో భారత మహిళ

ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ కోవిడ్ వ్యాక్సిన్ పరిశోధనల్లో భారత్‌కు చెందిన చంద్ర దత్తా కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈమె ప్రస్తుతం

ఆక్స్‌ఫర్డ్‌లో క్వాలిటీ అస్యూరెన్స్ మేనేజర్‌గా ఉన్నారు. వర్సిటీ పరిశోధకులు తయారు చేసిన వ్యాక్సిన్ మొదటి దశ హ్యూమన్ క్లినికల్ ట్రయల్స్ పూర్తి చేసుకుంది. ఈ వ్యాక్సిన్ 2020, సెప్టెంబర్ లేదా అక్టోబర్ నాటికి అందుబాటులోకి రానుందని భావిస్తున్నారు. చంద్రదత్తా కోల్‌కతాలో బయో టెక్నాలజీలో బీటెక్ పూర్తి చేశారు. అనంతరం ఎమ్మెస్సీ బయోసైన్స్ పూర్తి చేయడానికి 2009లో బ్రిటన్ వెళ్లారు. ఆక్స్‌ఫర్డ్‌లో వ్యాక్సిన్ ప్రయోగాల్లో పాలు పంచుకునే ముందు ఆమె పలు ఉద్యోగాలు చేశారు. ఆక్స్‌ఫర్డ్‌లో క్వాలిటీ అస్యూరెన్స్ తోపాటు, ప్రయోగాల్లో సరైన నాణ్యతా ప్రమాణాలు, విధానాలు పాటిస్తున్నదీ లేనిదీ చంద్ర దత్తా పర్యవేక్షిస్తుంటారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఆక్స్‌ఫర్డ్ వ్యాక్సిన్ ప్రాజెక్టులో భారత మహిళ

**ఎప్పుడు:** ఏప్రిల్ 29

**ఎవరు:** చంద్ర దత్తా

## బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా దిపాంకర్ దత్తా

బాంబే హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దిపాంకర్ దత్తా ఏప్రిల్ 28న ప్రమాణ స్వీకారం చేశారు. మహారాష్ట్ర గవర్నర్ భగత్ సింగ్ కొష్యారి ఆయనతో రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే హాజరయ్యారు. ఇప్పటి వరకూ పని చేసిన జస్టిస్ భూషణ్ ధర్మాధికారి ఏప్రిల్ 27న రిటైరయ్యారు. ఆయన స్థానంలో వచ్చిన దిపాంకర్ దత్తా 1965 ఫిబ్రవరి 9న జన్మించారు. 1989 నవంబర్ 14న న్యాయవాదిగా బాధ్యతలు స్వీకరించారు. కలకత్తా హైకోర్టు శాశ్వత జడ్జిగా 2006 జూన్ 22న నియమితులయ్యారు. కలకత్తాలో జడ్జి కావడానికి ముందు గువాహతి హైకోర్టు, జార్ఖండ్ హైకోర్టు, సుప్రీంకోర్టులో 16 సంవత్సరాలు పని చేశారు. రాజ్యాంగం, కార్మికులు, సర్వీసు విభాగాల్లో నిపుణులైన జస్టిస్ దిపాంకర్ సెంట్రల్ గవర్నమెంట్ కౌన్సిల్ గానూ, యూనివర్సిటీ ఆఫ్ వెస్ట్ బెంగాల్, వెస్ట్ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్లలో లాయర్ ఇన్‌చార్జిగా పనిచేశారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** బాంబే హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం

**ఎప్పుడు:** ఏప్రిల్ 28

**ఎవరు:** జస్టిస్ దిపాంకర్ దత్తా

## బాలీవుడ్ నటుడు ఇర్ఫాన్ ఖాన్ ఇకలేరు

బాలీవుడ్ విలక్షణ నటుడు ఇర్ఫాన్ ఖాన్ (54) ఇకలేరు. గత కొన్నేళ్లుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఆయన.. ఏప్రిల్ 29న

ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆస్పత్రిలో కన్నుమూశారు. రాజస్థాన్‌లోని జైపూర్ సమీపంలోని టోంక్ గ్రామంలో 1967, జనవరి 7న జన్మించిన ఇర్ఫాన్ ఖాన్, హిందీతో పాటు హాలీవుడ్, దక్షిణాది చిత్రాల్లోనూ నటించారు. స్లమ్‌డాగ్ మిలియనీర్, ఎ మైటీ హార్ట్, జురాసిక్ వరల్డ్, లైఫ్ ఆఫ్ పై వంటి హాలీవుడ్ ఉత్తమ చిత్రాల్లోనూ నటించి మంచి పేరును సంపాదించారు. చిత్ర రంగంలో ఆయన చేసిన కృషికి ప్రతిఫలంగా భారత ప్రభుత్వం 2011లో పద్మశ్రీ పురస్కారాన్ని అందజేసింది. 'పాన్ సింగ్ తోమర్' సినిమాకు జాతీయ స్థాయిలో ఉత్తమ నటుడు అవార్డు అందుకున్న ఇర్ఫాన్, చివరిగా 'అంగ్రేజీ మీడియం' అనే సినిమాలో నటించాడు. ఈయన మొదటి సినిమా 'సలామ్ బాంబే'. తెలుగులో కూడా ఈయన మహేష్ బాబు హీరోగా నటించిన సైనికుడు సినిమాలో నటించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** బాలీవుడ్ విలక్షణ నటుడు కన్నుమూత

**ఎప్పుడు:** ఏప్రిల్ 29

**ఎవరు:** ఇర్ఫాన్ ఖాన్ (54)

**ఎక్కడ:** ముంబై, మహారాష్ట్ర

**ఎందుకు:** క్యాన్సర్ వ్యాధితో

## ప్రముఖ నటుడు రిషీకపూర్ కన్నుమూత

**ప్ర**ముఖ నటుడు రిషీకపూర్ (67) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ముంబైలోని హెచ్ఎన్ రిలయన్స్ ఆస్పత్రిలో ఏప్రిల్ 30న తుదిశ్వాస విడిచారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న రిషి కపూర్ ఏడాది పాటు అమెరికాలో చికిత్స తీసుకున్నారు. 1952, సెప్టెంబర్ 4న ముంబైలో జన్మించిన రిషీకపూర్ మేరా నామ్ జోకర్ చిత్రంలో బాల నటుడుగా 'బాబీ' చిత్రంతో హీరోగా బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చారు. తొలి చిత్రంతోనే ఫిల్మ్‌ఫేర్ అవార్డును సొంతం చేసుకున్నారు. మేరానామ్ జోకర్, బాబీ, జిందా దిల్, రాజా, అమర్ అక్బర్ ఆంటోనీ, సర్గమ్, పతీపత్నీ ఔర్ ఓ..,కర్జ్, కూలీ, దునియా, నగీనా, దూస్రా ఆదీమ్ చిత్రాలు ఆయనకు ఎంతో పేరు తెచ్చాయి. రిషీ కపూర్‌కు భార్య నీతూ కపూర్,పిల్లలు రిద్ధిమా కపూర్, రణ్‌బీర్ కపూర్ ఉన్నారు. నటుడుగానే కాకుండా దర్శక, నిర్మాతగా రాణించిన రిషీకపూర్ పలు అవార్డులను సొంతం చేసుకున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ప్రముఖ నటుడు కన్నుమూత

**ఎప్పుడు:** ఏప్రిల్ 30

**ఎవరు:** రిషీకపూర్ (67)

**ఎక్కడ:** ముంబై, మహారాష్ట్ర

**ఎందుకు:** క్యాన్సర్ వ్యాధితో

## ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధిగా తిరుమూర్తి

ఐక్యరాజ్యసమితి (ఐరాస)లో భారత శాశ్వత ప్రతినిధిగా టీఎస్ తిరుమూర్తిని నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 29న ఉత్తర్వులు జారీ చేసింది. 1985 ఐఎఫ్ఎస్ బ్యాచ్‌కు చెందిన తిరుమూర్తి ప్రస్తుతం విదేశీ మంత్రిత్వశాఖలో కార్యదర్శి హోదాలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధిగా ఇప్పటివరకు సేవలందిస్తున్న సయ్యద్ అక్బరుద్దీన్ స్థానంలో ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. అలాగే ఆస్ట్రేలియాలో భారత రాయబారిగా జైదీప్ మజుందార్‌ను, జాయింట్ సెక్రటరీ దీపక్ మిట్టల్‌ను ఖతార్‌లో భారత రాయబారిగా నియమించారు.

## క్షేత్రస్థాయి స్థితిని బట్టి పార్లమెంట్

తదుపరి పార్లమెంట్ సమావేశాలు ఎప్పటినుంచి నిర్వహించాలన్న దానిపై క్షేత్రస్థాయి పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకోనున్నట్లు ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు చెప్పారు. 'మిషన్ కనెక్టు' కార్యక్రమంలో భాగంగా ఆయన ఏప్రిల్ 29న పలువురు రాజ్యసభ సభ్యులతో భేటీ అయ్యారు. కరోనా నియంత్రణ కోసం అమలు చేస్తున్న చర్యలతో సత్ఫలితాలు వస్తే షెడ్యూల్ ప్రకారమే పార్లమెంట్ సమావేశాలు జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు 2020 ఏడాది ఏప్రిల్ 3 వరకు జరగాల్సి ఉండగా, కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో మార్చి 23న ముగించిన సంగతి తెలిసిందే.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధిగా నియామకం

**ఎప్పుడు:** ఏప్రిల్ 29

**ఎవరు:** టీఎస్ తిరుమూర్తి